శ్రీ ప్రబంధరాజ
వేంకటేశ్వర విజయవిలాసము

గణపవరపు వేంకటకవి ప్రణీతము

పరిష్కర్త, పీఠికాకర్త, సంపాదకులు

వైద్యం వేంకటేశ్వరాచార్యులు

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

2023

SRI PRABANDHARAJA VENKATESWARA VIJAYA VILASAMU
Ganapavarapu Venkatakavi Praneetham

Critical Edited by
Vaidyam Venkateswaracharyulu

T.T.D. Religious Publications Series No.1443
© All Rights Reserved

First Edition : 2023

Copies : 250

Published by
Sri A.V. Dharma Reddy, IDES
Executive Officer
Tirumala Tirupati Devasthanams
Tirupati - 517 507.

D.T.P:
Publications Division
T.T.D, Tirupati.

Printed at :
Tirumala Tirupati Devasthanams Press
Tirupati - 517 507.

ముందుమాట

వేదవ్యాసులవారు అష్టాదశ పురాణాలు రచించినారు. వాటిలో ఎనిమిది పురాణాలలో, నాలుగు ఉపపురాణాలలో వేంకటాచలమాహాత్మ్యం ఉంది. వాటిలో వేంకటాచలంలోని వివిధ తీర్థాదివిశేషాలూ ఉన్నాయి; కాగా– వరాహపురాణ, భవిష్యోత్తరపురాణాలలో **వేంకటనాథ – ఆకాశరాజతనయల** వివాహగాథ ఉంది. శ్రీవారి వివాహగాథ ప్రధాన ఇతివృత్తంగ రచితమైన మహాప్రబంధం *''శ్రీ ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసం.''*

శ్రీ ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాస మహాకావ్యాన్ని రచించిన విద్వత్కవిపుంగవుడు **గణపవరపు వేంకటకవి.** ఇతడు తెలుగువాడు, విద్వత్కవి. అయితే తమిళనాడులో స్థిరపడినాడు. (ఈ మహాకవి కాలం క్రీ.శ. 1630–1680). వేంకటకవి కాంచీపురంలో విద్యాభ్యాసం చేసి అక్కడ చాలాకాలం ఉన్నాడు. ఆ తర్వాత తంజావూరు సంస్థానంలో పండితస్థానంలో ఉన్నాడు. మధురసంస్థానంలో పండితుడిగా స్థిరపడి చివరివరకు జీవించాడు. కాంచీపురం వచ్చినపుడు అనేక పర్యాయాలు వేంకటాచలాన్ని విశేషంగా దర్శించి ఉంటాడని పరిశోధకుల అభిప్రాయం. వేంకటాచలవిశేషాలు ప్రత్యక్షంగా దర్శించిన వేంకటకవి శ్రీవారి గోపురం, స్వామి పుష్కరిణి, బయకానికోన, పాండుతీర్థం, ఆకాశగంగ మొదలైన వాటిని ప్రబంధరాజంలో సందర్భోచితంగా వర్ణించినాడు.

గణపవరపు వేంకటకవి బహుగ్రంథప్రణేత. అయితే వాటిలో దాదాపు ఇరవై రచనలను గురించిన వివరాలు తెలుస్తున్నాయి. ఈ కవివర్యుడు రచించిన "సర్వలక్షణ శిరోమణి" అనే పది ఉల్లాసాల లక్షణగ్రంథానికి ఈ ''శ్రీ ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసం'' లక్ష్యగ్రంథంగా రచించబడింది.

"శ్రీ ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసం"లో పద్యరచన, గేయాదులన్నీ కలిపి 909. ఇది ఏకాశ్వాస ప్రబంధం. తెలుగులో ఐదు, ఆరు ఆశ్వాసాలు కలిగిన పద్యకావ్యాలు కూడ మొత్తం 900 పద్యాలకు దాటనివి అనేకం ఉన్నాయి. కానీ ప్రస్తుత ఏకాశ్వాస ప్రబంధరాజంలో 909 పద్యాదులు ఉండడం ఈ కావ్యానికున్న గొప్ప ప్రత్యేకత.

ప్రబంధరాజం తెలుగుకావ్యం అయినా, శ్రీహరిస్తుత్యాత్మకమైన **సంస్కృతశ్లోకం**తో కవి కావ్యారంభం చేసినాడు; కావ్యం ముగింపు కూడ స్వామివారి స్తుత్యాత్మకమైన పంచరత్న పద్యాలతో ఉంది; అందులోని మొదటిపద్యం శ్రీకారంతో ఉండడం మరో విశేషం.

కవి కావ్యకర్తృత్వాన్ని గురించి ప్రబంధాంతంలో గద్యానికి బదులు పద్యాన్నే రచించడం మరోవిశేషం. ఇందుకు శ్రీహర్షుని నైషధం కవికి ఆదర్శం కావచ్చని పరిశోధకుల భావన.

ప్రబంధరాజంలో చిత్రకవిత్వం అధికం. తెలుగు సాహితీప్రపంచంలో ఈ ప్రబంధంలో ఉన్నంత చిత్రకవిత్వం మరే కావ్యంలోనూ లేదు. అందుకే ప్రబంధరాజాన్ని పరిశోధకులు **"చిత్రకవితాకళామందిరం"** అని పేర్కొన్నారు.

ఈ కావ్యంలో అధికంగా దర్శనమిచ్చే చిత్రకవిత్వమంతా శ్రీ వేంకటనాథ స్తుత్యాత్మకమైనది కావటం వల్ల శ్రీహరిభక్తులకు ఈ పుస్తకం ప్రాతఃస్మరణీయమైనది.

చిత్రకవిత్వంలో బంధకవిత్వం ప్రబంధరాజంలో విశేషంగా, అధికంగా దర్శనమిస్తుంది. ప్రస్తుత ప్రచురణతో కీలకమైన బంధకవిత్వాన్ని సచిత్రంగా అందించిన గ్రంథపరిష్కర్త కృషి ప్రశంసనీయం. ఇతఃపూర్వం ప్రచురితమైన ఈ ప్రబంధకృతిలో బంధకవిత్వానికి చిత్రాలు లేవు.

గ్రంథపరిష్కర్త శ్రీమాన్ వైద్యం వేంకటేశ్వరాచార్యులు ప్రబంధరాజానికి గల కాగిత లిఖితప్రతులు, తాళపత్ర ప్రతులు, 1892, 1977 సంవత్సరాలలో ముద్రితమైన ప్రతులు పరిశీలించి, పాఠభేదాలను కూడ పీఠికలో ఉట్టంకించారు. బహువిధ విశేషాంశాలు పీఠికలో, అనుబంధంలో అందించారు. పరిష్కర్త తిరుపతి, మద్రాసు, తంజావూరు మొదలయిన ప్రాచ్యలిఖిత గ్రంథాలయాలకు వెళ్లి ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి విషయాన్ని సేకరించినారు. పరిష్కర్త ఈ గ్రంథాన్ని ఇలా అందించేటందుకు పడిన శ్రమ, చేసిన ధనవ్యయం వేంకటపతికి మ్రొక్కుబడిగా భావించడం విశేషం.

శ్రీ వేంకటాచలపతి పరిణయగాథను ప్రధానంగా కలిగిన ఈ ఏకాశ్వాస పద్యప్రబంధాన్ని కవి శ్రీ వేంకటాచలపతికి అంకితమీయడం కవికి శ్రీహరిపై ఉన్న అనన్య భక్తికి తార్కాణం. భక్తులు, చిత్రకవితాసక్తులు, పాఠకోత్తములు ఈ కావ్యాన్ని సమాదరిస్తారని ఆశిస్తున్నాను.

సదా శ్రీవారి సేవలో...

కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి.






షడచక్రబంధ చిత్రము


బంధచిత్రము వెలుపల నుండి 3వ వలయంలో **'కవివేంకటాద్రి'** అని, 6వ వలయంలో **'ప్రబంధరాజము'** అని ఉన్నది.

చక్రబంధ శార్దూలవిక్రీడిత వృత్తము

శా. సత్యాకల్పకప్రస్ఫుటాశరభిదాచా రావిశంకక్రమా
మత్యావిష్కృత బంధురాదరణ భూమాజంతు కూటాశ్రితా
దిత్యావేంధన ధర్మసారరత మూర్తీముత్కరా ద్రిక్షమా
మాత్యుల్లాసపదా మహావిదితధామా సాధుతారక్షమా. 883




క. సారవరహార వారా
సారహరీనరహరి హర శరకర సారా
గౌరధర ధీరచారా
సారహరీ సురహరి నరసరసారభరా. (830.36-17)



సారవరహార వారా
సారహరీనరహరి హర శరకర సారా
గౌరధర ధీరచారా
సారహరీ సురహరి నరసరసారభరా.


* శ్రీవేంకటాచలపతి పాదుకాబంధచిత్ర స్తుతి **630-36-5** *



సీ. సురభిభావగరాగ సూరాగణితధామ వర్ణితశాశ్వతైశ్వర్యధామ
వర్ధిత దానవ వారపారావార మధ్యమస్థామహామత్తవార
నమ్రతామరజాత నవ్యభవ్యయుతాసి రక్షిత తాపసరత్న వర్య
వర్ణిరూపారూఢ వాసవాదరలాప హారగౌరద్యుతి సారహార

తే. వరమురజ దమితనుతహ సరసహాస రాస లీలాభిలాష వరతమపార్థ
భద్రవస్ఫురవారణాపారభయద ఫణివరాచల పాలప్రభాతిరమ్య.

*శేషాచల నివాసస్తుత్యాత్మక శేష/మహానాగ బంధచిత్రం **853***



క. **శ్రీ మీవెంట న్నూడుక**
రా మకరిని **టె**క్కడంచి రమ్యగజేశ
గ్రామణి గావన్ లేదా
నీమాయాలీల సూవె నీలనగపతీ!

బంధకవనంలో హ్రస్వాలను దీర్ఘాలుగా, దీర్ఘాలను హ్రస్వాలుగా సందర్భానుసారంగ చదివే సడలింపు నియమం కొన్ని తావులలో ఉంటుంది. ఈ బంధంలో వెం/వేం.

*** వేంకటేశ మహోత్సవంలో రథోత్సవం ప్రముఖమైనది ***
*** వేంకటాధిప స్తుత్యాత్మక రథబంధచిత్రం-876 ***

విషయసూచిక

ముందుమాట iii-v

భూమిక xxi-lxxxii

1. ప్రవేశిక xxi

2. కవి పరిచయం xxi - xxvi

1. పేరు
2. స్వస్థలం, నివాసం
3. వంశాదికం
4. తలిదండ్రులు
5. విద్యాగురువు
6. కాలం
7. స్వీయప్రతిభ – గుణగణ విశేషాలు
8. రచనలు

3. కావ్య పరిచయం xxvii - lxxix

1. కావ్యనామాదికం : పేరు, మూలం, ఇతివృత్తం, పాత్రలు, ఆరంభం–అంకితం–ఆశ్వాసాంతం.
2. ప్రతులు, వ్యాఖ్యాన పద్యాలు
3. తెరనాటకం
4. ఛందఃశిల్పం
5. వ్యాకరణ విశేషాలు
6. అలంకార విశేషాలు
7. వర్ణనలు
8. చిత్రకవిత్వ కళామందిరం
9. కోశగ్రంథం
10. అనుకరణలు

11. పాండిత్య ప్రకర్ష
12. లక్షణ లక్ష్యగ్రంథాలుగ సర్వలక్షణ సారసంగ్రహం–
ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసం

4. ముగియిక lxxix

అవతారిక 1–22

ఇష్టదేవతాస్తుత్యాదికము 1–5
గురుస్తుతి 5
నారదపరాశరాదిక స్తుతి 5
సంస్కృత కవిస్తుతి 5–6
ఆంధ్ర కవిత్రయ స్తుతి 6
కుకవి నిరసనము 6–7
కవి స్వీయాభిప్రాయాలు – రచనలు 7–16
కవి వృత్తాంతము 16–19
షష్ట్యంతములు 19–21
వక్ష్యమాణలక్ష్య విశేషోద్దేశ వచనము 21–22

కావ్యారంభము 23

వేంకటాచల పట్టణ వర్ణనము 23–30
అలిబిలి గోపురము 30–31
అవ్వచరికోన 31
మోకాళ్లముడుపు 31–32
పెద్దతోపు 32
పాండుతీర్థము 33
ఆకాశగంగ 33
బయకాని కోన 33–38
వేంకటశైలము 39–47
వేంకటేశ్వరస్వామివారి వాహ్యాళి 48–49

ఉత్సవములు – ఆర్జితములు 49–53
సాయంకాల వర్ణనము 53
సంధ్యారాగము 53–54
నక్షత్రోదయము 55–56
జ్యోత్స్న 57–58
దీపవైభవము 58–60
చెంచులు తమ నైపుణ్యాదులను స్వామివారి
దగ్గర ప్రదర్శించుట 60–76
స్వామివారికి ఆరగింపులు – భృక్షభోజ్యాదులు 76–78
ప్రభాతవర్ణన 78–79
సూర్యోదయ వర్ణనము 79–86
తిరుమలేశ స్తుతి 86–94
చెంచులు శేషాచలపతికి తమ నివాసస్థానములు,
వేటాడు ప్రాంతాలు, తోటలు చూపించుట 95–118
స్వామివారు చెంచులకు వస్త్రభూషణాదులు బహూకరించుట 118–119
స్వామివారు వేటగాళ్లతో వేటకు బయలుదేరుట 119–120
స్వామివారు డేగను పట్టుట 120–121
డేగ ఎగిరిపోయి ఒక వనములో వ్రాలుట 121
స్వామివారు మంత్రిసహితుడై సేనలతో ఉపవనమున కేగుట 121–122
నారాయణవనమునకు ఆకాశరాజు కూతురు నాంచారు
చెలులతో వనవిహారమునకు వచ్చుట 121
మనోజపూజా వర్ణనము 122–124
వనవిహార వర్ణనము 124–129
జలక్రీడాభివర్ణనము 129–135

డేగను గురించి నాంచారు – చెలులు 136
డేగ వృత్తాంతము కోసము అంజనాద్రీశుడు మంత్రిని బంపుట 137
శ్రీ అలుమేలుమంగమ్మ దగ్గర మంత్రి డేగను చూచుట 137–138
అలమేలుమంగాభి వర్ణనము 138–155
ప్రధాని స్వామివారిని ప్రస్తుతించుట 155–186
శ్రీనివాసుడు విరహముతో సరసుచెంతకు వెళ్లి అక్కడ నాంచారును చూచుట 187–192
నాంచారుకూడ శ్రీనివాసుని సౌందర్యమును తిలకించుట 192–230
అలుమేలుమంగమ్మ వేంకటేశ్వరుల కల్యాణ వైభవము 230–239
కన్యాదానము 239
మాంగల్యధారణము 239
ఆకాశరాజు నాంచారును వేంకటనాథునివెంట బంపుట 245–247
నాగదత్తోపాఖ్యానము 248
మాధవుడను బ్రాహ్మణుని కుటుంబము 249
నాగదత్తుని జననాదికము 249–250
నాగదత్తుడు దుర్జన సాంగత్యాదికము : దొంగతనము చేయుట 250–279
నాగదత్తుని దుష్టత్వములు 279–295
నాగదత్తుడు వేంకటనాథస్వామి రథమును అడ్డగించి యుద్ధము చేయుట 295–307
నాగదత్తుడు అతని అనుచరులు ప్రాణభయముతో స్వామి పుష్కరిణిలో దుముకుట 307
నాగదత్తుడు అతని అనుచరులు పునీతులై స్వర్గమునుచేరుట 307
సకల దేవతలు శ్రీనివాసుని కీర్తించుట 308–397
ఫలశ్రుతి 399

అనుబంధాలు

అనుబంధం – 1 400–403

పూర్వ లిఖిత,ముద్రిత ప్రతుల ప్రథమపత్రాలు

1. శ్రీ వేంకటేశ్వర ప్రాచ్యలిఖిత పరిశోధన సంస్థ మరియు గ్రంథాలయంలోని ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసము – తాళపత్ర ప్రతి ప్రథమపత్రం (R129), ప్రథమపత్రం.
2. అడయార్ గ్రంథాలయం – మద్రాసులోని ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసము తాళపత్ర ప్రతి (PL74785) లోని ప్రథమ పత్రాలు
3. ప్రభుత్వ ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారం – మద్రాసులోని ప్రబంధరాజీయ్యము (D573) కాగిత ప్రతిలోని ప్రథమపత్రం.
4. అముద్రిత గ్రంథచింతామణి పత్రికాధిపతి పూండ్ల రామకృష్ణయ్యగారు 1892లో ప్రచురించిన శ్రీ ప్రబంధరాజ వేంకటేశ్వరవిజయవిలాసము ముఖపత్రము.
5. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి – హైదరాబాదు వారు 1977లో వేదము వేంకటరాయశాస్త్రిగారి సంపాదకత్వమున ప్రచురించిన ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసము – ముఖపత్రము.

అనుబంధం – 2 404–493

1. అముద్రిత గ్రంథచింతామణివారు1892లో ప్రచురించిన ప్రబంధరాజ వేంకటేశ్వరవిజయవిలాసమునకు పూండ్లరామకృష్ణయ్య సంతరించిన 'పీఠిక'.
2. ఆం.ప్ర.సాహిత్య అకాడమివారు 1977లో ప్రచురించిన శ్రీప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసమునకు వేదంవేంకటరాయ శాస్త్రిగారు (జూనియర్) రచించిన 'ఉపోద్ఘాతము'.

అనుబంధం - 3 496-498

1. పూండ్లరామకృష్ణయ్య
2. వేదంవేంకటరాయశాస్త్రి (జూనియర్)

అనుబంధం - 4 499-504

వ్యాఖ్యానం ఉన్న పద్యాల సూచిక

1. పూర్వకవుల వ్యాఖ్య ఉన్న పద్యాలు (పూండ్లవారు 1892లో ప్రచురించిన ప్ర.రా.వేం.వి.వి.లో వ్యాఖ్య ఉన్న పద్యాలు)
2. వద్దన రత్నాకరంలో గ్రహించిన ప్ర.రా.వేం.వి.విలో పద్యాలకు ఆచార్య బేతవోలు రామబ్రహ్మంగారు వెలువరించిన వ్యాఖ్యాన పద్యాలసూచిక.
3. డా॥ ఏల్చూరి మురళీధర రావుగారు తమ వ్యాసాలలో వ్యాఖ్యానించిన ప్ర.రా.వేం.వి.వి.లోని పద్యాల సూచిక.

అనుబంధం - 5 505-510

ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసము - ఛందస్సూచిక

అనుబంధం - 6 511-522

గణపవరపు వేంకటకవి రచనలు

అనుబంధం - 7 523-526

గణపవరపు వేంకటకవికి సంబంధించిన ప్రత్యేక / ప్రస్తావిత వ్యాసాదుల సూచిక. (కాలానుక్రమంగ)

అనుబంధం - 8 527-533

ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసము - బంధచిత్రాలు (కొన్ని)

అనుబంధం - 9 534-553

చిత్రకవిత్వ, అలంకార లక్ష్యాదిక పద్యానుక్రమసూచిక

అనుబంధం - 10 554-574

ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసములోని పద్యవచనాది అకారానుక్రమసూచిక

సాంకేతికాక్షర వివరణ

అధో	-	అధోజ్ఞాపిక
అను	-	అనుబంధం
అము	-	అముద్రితం
అవ	-	అవతారిక
ఉపో	-	ఉపోద్ఘాతం
కా.లి.ప్ర	-	కాగితలిఖిత ప్రతి
గర్భ	-	గర్భస్థపద్య
తా.లి.ప్ర	-	తాళపత్ర లిఖితప్రతి
ప.సం	-	పద్యసంఖ్య
పూ.రా	-	పూండ్ల రామకృష్ణయ్య
ప్ర.రా.వే.వి.వి	-	ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసం
ప్రా.కా	-	ప్రాచ్యలిఖిత గ్రంథాలయం-కాకినాడ
ప్రా.తి	-	ప్రాచ్యలిఖిత గ్రంథాలయ పరిశోధన సంస్థ-తిరుపతి
ప్రా.మ	-	ప్రాచ్యలిఖిత గ్రంథాలయ పరిశోధన సంస్థ-మద్రాసు
ము.ప్ర	-	ముద్రిత ప్రతి
వేం.వేం	-	వేదం వేంకటరాయశాస్త్రి (జూనియర్)

* * *

శ్రీ అలుమేలు మంగమ్మ వేంకటేశ్వరుల పరిణయపురం

నారాయణవరం



కల్యాణ వేంకటేశ్వర ఆలయం – నారాయణవరం

క. నారాయణవనమున భుజ
సారుం డాకాశరాజ చంద్రుని సుతనాం
చారుం నెచ్చెలులుం శృం
గార వనమ్మునను బగులగారవమెసగన్. – ప్ర.వేం.వి.వి.251

వేంకటాచలం ఎంతటి ప్రాచీనమైందో, అంతే ప్రాచీనమైన పరమ పావనక్షేత్రం నారాయణవరం. వేంకటపతి వేంగటగిరిని వచ్చి, ఆకాశరాజు పుత్రిక అయిన అలుమేలుమంగను ప్రేమించి, పరిణయమాడినపురం నారాయణవరం.

భూమిక

శ్రీరామానయనోత్పలోత్సవ శరత్ స్మేరాస్యతారాధిపం
రారాజజ్జలదేంద్రచాపమతి కృద్రమ్యాంగ దివ్యస్రజమ్,
సారజ్ఞద్విజరాజ సత్ఫలదసాక్షాత్కల్పవృక్షాకృతిం
క్షీరాంబోధిసముల్ల సద్గృహమహం శ్రీవేంకటేశం భజే.

భావం : లక్ష్మీకాంత యొక్క నయనోత్పలాలకు పండువుగా ఉండే శరత్తువంటి నవ్వులతో కూడిన చంద్రుడు కలవాడు, ప్రకాశించే మేఘమందలి మెరుపుతీగె అనిపించే అందమైన తనువుమీద దివ్యమాల కలవాడు, సారమెరిగిన ద్విజ (బ్రాహ్మణ) పక్షిశ్రేష్ఠులకు సత్ఫలాలను ఇచ్చే కల్పవృక్షంలాంటివాడు, పాలకడలియే అందమైన గృహంగా కలవాడు అయిన వేంకటేశ్వరుని సేవిస్తున్నాను.

ప్రవేశిక

ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసం అలుమేలుమంగ వేంకటేశ్వరుల పరిణయం ఇతివృత్తంగ కలిగినకావ్యం. ఇది తెలుగు సాహిత్యంలో చిత్రకవిత్వం ఉన్న కావ్యాలలో ప్రథమస్థానంలో ఉన్నది. ఈ కావ్యోత్తంసాన్ని రచించినది గణపవరపు వేంకటకవి.

కవి పరిచయం

పేరు ఈ కవివర్యునికి వేంకటార్యుడు, వేంకటకవి అని వ్యవహారం. పేరునకు తండ్రిపేరును ముందుంచి వ్యవహరించడం దశరథరాముని కాలంనుంచీ ఉంది. అప్పనార్యలక్షణ వేంకటార్య[1], అప్పయామాత్య కవివేంకటార్య, గణపవరమప్పనార్య వేంకటకవీంద్ర[2] అనికూడ ఈ కవిపేరు వ్యవహారంలో ఉంది.

1. ప్ర.రా.వేం.వి.వి. అవ. 43 పద్యం 2. ప్ర.రా.వేం.వి.వి. అవ. 35.

వంశాదికం, స్వస్థలం, నివాసం ఇంటిపేర్లు – గ్రామనామ, వ్యక్తినామ, పౌరుష/బిరుదనామ సూచకంగా ఉంటాయి.

వేంకటకవి నందవరీక బ్రాహ్మణుడు, అశ్వలాయనసూత్రీయుడు. నందవరీకులలో పదమూడు గోత్రాలు ఉన్నాయి. పదమూడు గోత్రాలవారిలో ఐదువందల ఇంటిపేర్లు ఉన్నాయి. ఇంటిపేర్లే వంశం పేర్లుగా కూడ వ్యవహారంలో ఉన్నాయి.

నందవరీకి అయిన వేంకటకవి వసిష్ఠగోత్రీయుడు. ఈ గోత్రం వారిలో అరవై ఇంటిపేర్లు గల కుటుంబాలవాళ్లు ఉన్నారు, అరవై ఇంటిపేర్లలో గణపవరం ఒకటి.[1]

వేంకటకవి ఇంటిపేరు / అన్వయం పేరు గణపవరం. ఈ విషయాన్ని ప్ర.రా.వేం.వి.వి. లోని కింది పద్యపాదాలు ధ్రువీకరిస్తున్నాయి –

'నందవరాన్వయాబ్ధి చంద్రాయమాన' – అవ.43 పద్యం

'నందవరాన్వయాంబునిధి కైరవబాంధవుఁడు' – ప్ర.రా.వేం.వి.వి. 909 పద్య.

1. ఈ ఉపశీర్షికలో నందవరీక – వసిష్ఠగోత్ర – గణపవర విషయాలకు ఆధారం

i. 'నందవరీక ప్రశంస' తాళపత్ర ప్రతి; పరిష్కరణ, సంపాదకత్వం : వైద్యం వేంకటేశ్వరాచార్యులు, ప్రచురణ : నందవరీక సంఘం – నందవరం (కర్నూలు జిల్లా).

ii. A Tretise on Nandavariks, by Rayasam Viswanatha Rao, Asst. Director Archives, A.P. Retd. in 1977.

iii. 'తెలుగు సాహిత్యంలో శ్రీ చౌడేశ్వరీదేవి చరిత్ర' పిహెచ్.డి; సిద్ధాంత గ్రంథం, రచన: డా॥ అల్లమరాజు విజయేంద్రనాథరావు, ప్రచురణ : నవంబర్ 1999, ప్ర.ము.

వేంకటకవి పూర్వులు గణపవరంవాసులు. కనుక పూర్వులనుండి పరంపరగా అప్పయామాత్య వేంకటకవులకు ఇంటిపేరుగ/వంశంపేరుగ గణపవరం అని ఉంది. వసిష్ఠగోత్రీయులు అయిన నందవరీకులలో ఒక కుటుంబం ఇంటి/వంశం పేరు పూర్వం నుండీ గణపవరం అని ఉండడం ప్రస్తుతం స్మరణీయం.

వేంకటకవి కుటుంబంవారు ఎప్పుడో గణపవరం వదలి రాజామాత్యులై మదరాసు ప్రాంతానికి వచ్చియుండవలె.[1]

వేంకటకవి ఇంటిపేరైన గణపవరం అనే ఊరు ఎక్కడ ఉందో సరిగా నిర్ధారణ కాలేదు. గణపవరాలు ఆంధ్రప్రదేశమును ఏడెనిమిది ఉన్నాయి. 1. కాటేపల్లి మజరా గ్రామమైన గణపవరం, 2. నెల్లూరు మండలంలోని ఉదయగిరి ప్రాంతాన ఉన్న గణపవరం, 3. కందుకూరు తాలూకాలో కామెపల్లి దగ్గర ఉండే గణపవరం, 4. గోదావరి జిల్లా వీరవాసరం దగ్గర ఉన్న గణపవరం, 5. కృష్ణా మండలంలో కామెపల్లిసీమలోని గణపవరం, 6. చిలుకలూరిపేట దగ్గర ఉండే గణపవరం, 7. నరసరావుపేట తాలూకాలోని కామేపల్లి దగ్గర ఉండే గణపవరం. ఇన్ని గణపవరాలలో వేంకటకవి పూర్వులు ఉండిన గణపవరం తెలియడం లేదు. అయితే నరసరావుపేట ప్రాంతంలో ఉండే గణపవరమని భావించడం సరైనది.

వేంకటకవి ఆంధ్రుడైనా కూడ ఆయన తండ్రి అప్పయామాత్యుడు, ఆయన – దక్షిణ భారతంలో ఉన్నారు. వేంకటకవి బాల్యంలోనే శ్రీ పెరుంబూదూరులో విద్యాభ్యాసానికి వెళ్లి అక్కడ అనేక సంవత్సరాలు ఉండినట్లు ఆయన వివిధ రచనలవల్ల, వాటిని రచించినపుడు వేంకటకవికి ఉన్న వయస్సువల్ల తెలియవస్తోంది. వేంకటకవి దక్షిణాది సంస్థానాలనేకం

1. ప్ర.రా.వేం.వి.వి. అకాడమి ప్రచురణ 1977. వేదంవారి ఉపోద్ఘాతం, పుట ix రెండవ పేర చివర.

దర్శించి సత్కారాలు పొంది చివరకు మధురలో జీవితాంత నివాసంగ ఉండినట్లు తెలియవస్తుంది.

తలిదండ్రులు వేంకటకవి తల్లి మంగమ్మ, తండ్రి అప్పయామాత్యుడు[1], ఇతడు లక్షణ గ్రంథాన్ని రచించినాడు. కనుక లక్షణ అప్పయామాత్యుడని వ్యవహారం. అప్పయామాత్యుల వారు కూడ గణపవరవాసి కాదు. అది కేవలం ఇంటిపేరే. ఇతడు కూడ దక్షిణభారత సంస్థానాలలో ఉన్నవాడు.

విద్యాగురువు చెన్నైకి – కాంచీపురానికి మధ్యన శ్రీపెరంబూదూరు ఉంది. ఆ స్థలం శ్రీవైష్ణవులకు ఉనికిపట్టు, భగవద్రామానుజులవారి జన్మస్థలం కూడ కావడం స్మరణీయం, శ్రీ పెరుంబూదూరు చెంజి (తుండీర) రాజ్యంలోనిది. అక్కడ ఉండిన యతిరాజాచార్యులవారు వేంకటకవి గురువు.[2]

కాలం ఈ కవికాలాన్ని గురించి భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. అయితే 17వ శతాబ్దం మధ్యకాలాన ఉండినవాడనడంలో అభిప్రాయభేదాలు లేవు. కవిగారి కాలాన్ని నందవరీకులలో పరిశోధకులు ఆర్కియాలజీ డైరెక్టరుగా ఉద్యోగించిన రాయసం విశ్వనాథరావు గారు క్రీ.శ. 1630–1680గా పేర్కొన్నారు[3]; ఇది సరైన కాలనిర్ణయం.

స్వీయప్రతిభ – గుణగణాది విశేషాలు వేంకటకవివర్యుడు కార్యఖడ్గ ప్రవీణుడు, కామినీ జనపంచబాణుడు, కర్ణాట తుండీరపాండ్య మండలాధీశ ప్రముకాఖిల మహీమండలాఖండల దత్తమత్తసింధుర సైంధవాందోళికా చిరత్న రత్నాంబరాది వస్తుప్రశస్త మందిరనిరంతర వసంతేందిరుడు. సకల

1. ప్ర.రా.వేం.వి.వి. అవ. 43పద్య.

2. ప్ర.రా.వేం.వి.వి. అవ. 13వ పద్యం – గురుస్తుతి

3. A Tritise on Nandavariks, page 57, Print : 1986, Published by : Nandavarika Sangham, Nandavaram.

కలావిచక్షణుడు, నిఖిల శుభలక్షణుడు; వింశతి (20) అవధానాలను చేసిన ఆశుకవివర్యుడు. త్రింశతి (30) గ్రంథరచనాప్రావీణ్యుడు. తెలుగు సాహితీప్రపంచంలో చిత్రకవితాకిరీటాన్ని వాగ్దేవికి అలంకరించిన శబ్దసంపద గల కవివర్యుడు.[1]

కవిగారి రచనలు గణపవరపు వేంకటకవి ముప్పది రచనలు చేసినాడు.[2] వాటిని ఇలా వర్గీకరించవచ్చు –

నామమాత్రంగా తెలియవస్తున్న అలభ్య రచనలు – 22

అసమగ్రంగా లభిస్తున్న లిఖితప్రతి – 1

సమగ్రంగా లభిస్తున్న లిఖితప్రతులు – 2

ముద్రితప్రతులు – 5

అస్తిత్వ రూపాదికాన్నిబట్టి పై వర్గీకరణ జరిగింది.

వివిధ అంశాలకు సంబంధించిన కవిగారి రచనలను స్థూలంగా ఇరవై సాహిత్య ప్రక్రియలకు చెందినవిగా గుర్తించడమైనది. ఆ వివరాలు–

1. అవధానాలు – 20
2. తారావళులు – తారావళి, చక్రవాళతారావళి
3. శతకాలు – యమకశతకం, కఠినప్రాసశతకం
4. ద్విపదలు – బాలరామాయణం, యతిరాజు ద్విపద, రమణ ద్విపద
5. ఉదాహరణ
6. మంజరి – శృంగారమంజరి

1. వివరాలకు చూడు : ప్ర.రా.వేం.వి.వి. అవ. 27 వచనం.

2. వివరాలకు చూడు : అనుబంధం–6.

7. మాలికా – పెద్దళగిరి విజయం
8. చాటువులు – బహుచాటువులు
9. దండకం – విద్యావతీదండకం
10. గద్య – బిరుదుగద్య
11. చిత్రకవితలు – కృష్ణమల్ల కథ చతుర్భద్ర, కల్పితకల్పవల్లి, జాంబవతీవిలాసం
12. బాణం – వసంత తిలకబాణం
13. వ్యాకరణం – లింగానుశాసనం, ఆంధ్రకౌముది, ఆంధ్రప్రయోగరత్నాకరం
14. అలంకారం – అలంకారసారం
15. ఛందస్సు – ఇరువదారు ఛందముల వచనం, షట్ప్రత్యయముల ప్రస్తారసరళి ఆంధ్రప్రయోగరత్నాకరం
16. నిఘంటువు – అభినవాంధ్ర నిఘంటువు (వేంకటేశాంధ్రము), ద్విరూపకోశం
17. రసం – తెలుగు రసమంజరి
18. పురాణం – అఖిలపురాణసారం
19. ప్రబంధం – ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసం[1]
20. నాటకం – ప్రతాపరుద్రీయం

1. సర్వలక్షణ శిరోమణి అనే లక్షణగ్రంథానికి ప్ర.రా.వేం.వి.వి. లక్ష్యగ్రంథం. వేంకటకవి గారి రచనలన్ని దాదాపు సర్వలక్షణ శిరోమణి గ్రంథంలోని భాగాలే. చూడు ఈ భూమికలోని ముగియకకు ముందున్న శీర్షిక.

కావ్యపరిచయం

కావ్యనామం ఈ కావ్యం పేరు ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసం.[1] అయితే విలాసం, వేంకటేశవిలాసం, విలాసరాజం, ప్రబంధరాజియ్యం, ప్రబంధరాజం మొదలయిన సంక్షిప్తమైన పేర్లతో కూడ వ్యవహృతం.[2]

ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసం అంటే – సంకలన గ్రంథ లక్షణాలు కలిగి ఉండడంవల్ల *ప్రబంధరాజం*, కావ్యకథానాయకుని పేరునుబట్టి *వేంకటేశ్వర*, కావ్యంలోని నాగదత్తోపాఖ్యానంలో నాయక నిష్ఠమైన వీరరసభావం కలిగి ఉంది కాబట్టి *విజయ*, కావ్యంలో అంగిరసమై ఉన్న శృంగారభావాన్నిబట్టి *విలాసం*. ఈ పదాల భావాలన్నీ ఇమిడేటట్లుగా సముచితంగ *ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసం* అని తన కావ్యపుత్రికకు కవిగారు నామకరణం చేసినారు.[3]

సంక్షిప్తంగ కావ్యంపేరు, కవిపేరు, మూలగ్రంథమైన పురాణకర్త పేరు ఉండేవిధంగ కవిగారు అక్షరచమత్కార పద్యాన్ని ప్ర.రా.వేం.వి.వి.లో (867) రచించినారు. ఆ పద్యం –

సీ. **వెం**టాడియసురుల – విదళించుదేవ **వేం**
కటరాజితాభిద – గ్రావ తిల**క**
టిక్కెన వేల్పుల – సొక్కించు నెఱజూ**ట**
శయబలాతి శయాస్త – శంభుచా**ప**

1. చూడు : ప్రస్తుత ప్రతిలోని అవ. 64 వచనం చివరన.
2. ఒక వ్యక్తి పేరు వేంకటసీతారామయ్య అని ఉంటే – వేంకటా, వేంకటసీతా, సీతారామా మొదలైన రకాలుగ పిలువడం మనకు కొత్త పద్ధతి కాదు.
3. ఈ అర్థాలు ఇచ్చినవారు డా॥ ఏల్చూరి మురళీధరరావు గారు, వ్యాసం : 'సాహిత్య చరిత్రలో అపూర్వమైన పర్యాయకావ్యం : గణపవరపు వేంకటకవి ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసము–1', *ఈమాట* ఎలక్ట్రానిక్ మ్యాగజైన్, జూలై 2015.

విబుధా సుధాహృతి – విశ్రుతనిజవీ**తి**
లావణ్యకారంబు – లలిత తిల**క**
సకల భక్తవ్రాత – సారసోదితర**వి**
మునిజనానంద కృ – న్ముఖ్య చరి**త**

తే. **వ్యా**సనిగమోక్త దశశతా – హ్వయధురీ**ణ**
సమర భుజ్మానికీర్తన – సారరా**గ**
పువ్వుదీపించు విల్లల – ప్రోడతా**త**
రావణాహిత దయమమ్ము – బ్రబలగను**ము**.

పై పద్యంలో ప్ర.రా.వేం.వి.వి. పేరును సంక్షిప్తంగ చిత్రపద్ధతిలో *వెంకటేశవిలాసము*[1] అని పేర్కొన్నాడు కవి. సీసపద్యం పూర్వార్ధం ఉత్తరార్ధంలోని మొదటి అక్షరాలను వరుసగా చదివితే *వెంకటేశవిలాసము* అని ఉంటుంది. అదే పాదాలకు ఈవలివైపు చివరి అక్షరాలను నిలువుగా చదివితే *వేంకటపతికవి* అని ఉంటుంది. ఇక కావ్యంలోని కథ *వ్యాసపురాణగతము* అని ఎత్తుగీతి పద్యపాదాలు ఆద్యంత అక్షరాల క్రమంలో ఉంది. అంటే పై పద్యంలో కావ్యనామం, కావ్యకర్తనామం, కావ్యంలోని గాథకు మూలం ఏ పురాణంలో ఉన్నది అనే విషయాలను కవిగారు తనదైన చిత్రపద్ధతిలో తెలిపినారు.

కావ్యస్థగాథకు మూలం ఈ కావ్యగాథకు మూలం వ్యాసకృత పురాణం. వ్యాసులవారు రచించిన అష్టాదశపురాణాలలోని ఎనిమిది మహాపురాణాలలోనూ, మూడు ఉపపురాణాలలోనూ హరివంశ పురాణశేషంలోనూ వేంకటాచల మాహాత్మ్యం ఉంది. సంక్షిప్తంగ ఆ వివరాలు–

1. చిత్ర కవిత్వంలో ఎత్వాక్షరాలు వీలునుబట్టి దీర్ఘంగ, హ్రస్వంగ ఉచ్చరించే వెసులుబాటు/సడలింపును పూర్వ చిత్రకవులు కల్పించినారు.

పురాణం	అధ్యాయాలు	అధ్యాయాల సంఖ్య
1. వరాహపురాణం (ప్రథమభాగం)	33–62	30
2. పద్మపురాణం	24–34	11
3. గరుడపురాణం	63	1
4. బ్రహ్మాండపురాణం	1–12	12
5. మార్కండేయపురాణం	1–5	5
6. వామనపురాణం	20–44	25
7. బ్రహ్మపురాణం	1–10	10
8. స్కందపురాణం–వైష్ణవఖండ ఉపపురాణం	1–40	40
9. బ్రహ్మోత్తరఖండ	50–51	2
10. ఆదిత్యపురాణం	1–5	5
11. భవిష్యోత్తరపురాణం– రహస్యాధ్యాయం	80	1
12. హరివంశగత శేషధర్మం	48	1

8 పురాణాలు+నాలుగు ఉపపురాణాలు కలిసి మొత్తం అధ్యాయాలు 157

వ్యాసప్రోక్తమైన పై పురాణాలలోని 157 అధ్యాయాలలో వేంకటాచల మాహాత్మ్యం ఉంది. అందులో వివిధ పురాణాలలో వేంకటాచలంలోని వివిధ తీర్థాదులను గురించి, వరాహ భవిష్యోత్తర పురాణాలలో శ్రీ వేంకటేశ ఆకాశరాజతనయల వివాహగాథ ఉంది. అయితే వేంకటకవి విరచిత

ప్ర.రా.వేం.వి.వి. లోని శ్రీ వేంకటేశ ఆకాశరాజతనయల వివాహగాథలో చాలా మార్పులు ఉన్నాయి. వేంకటాచల మాహాత్మ్యంలో ఉన్న వేంకటేశ్వరుని పత్ని పద్మావతి అనేపేరు ప్ర.రా.వేం.వి.వి.లో పేర్కొనలేదు. ఆ పేరుకు బదులు ఆకాశరాజతనయగా అలిమేలుమంగ/నాంచారు అనే పేరు ఉంది.

కావ్యేతివృత్తం శ్రీ వేంకటేశ్వర అలుమేలుమంగల పరిణయగాథ ప్ర.రా.వేం.వి.వి.లోని ఇతివృత్తం కావ్యంలోని ఉపకథ నాగదతోపాఖ్యానం. కావ్యేతివృత్తం సంగ్రహంగ ఉంది. వేంకటాచలం అలరారుతూ ఉంది. అక్కడ అలిబిలిగోపురం, స్వామిపుష్కరిణి, బయకానికోన, పాండుతీర్థం ఆకాశగంగ మొదలయినవి ఉన్నాయి.

వేంకటాచలంలో వేంకటేశ్వరస్వామివారు వెలసినారు. స్వామివారి తిరునాళ్లు మహోత్సవం వర్ణనాత్మకంగ జరుగుతుంది. సాయం సమయాన జాతివార్తాచమత్కారాలు అక్కడివారు చేస్తుంటారు. స్వామివారి సన్నిధానంలో సంగీతమేళాదులు నిర్వహిస్తుంటారు.

ఒకరోజు ప్రభాతసమయంలో చెంచునాయకులతో వేంకటేశ్వర స్వామివారు వేటసన్నాహం చేస్తారు. ఆ సమయాన *కేలిడేగ* ఆకాశరాజు తనయ అయిన నాంచారుదేవి ఉండే ఉపవనానికి వెళ్లి వాలుతుంది. అక్కడికి వేంకటాచలపతి మంత్రిసహితుడై వెళుతాడు. స్వామివారు అక్కడకు సమీపాననే ఉన్న ఉవిద (నాంచారుదేవి) ఉదంతాన్ని తెలుసుకుని రమ్మని మంత్రిని పంపుతాడు. అక్కడ ఆ (నాంచారు) వనిత తండ్రి ఆకాశరాజు కూడ ఉంటాడు. అక్కడకు వెళ్లిన స్వామివారి మంత్రివలన ఆకాశరాజు వేంకటేశ్వర వృత్తాంతాన్ని తెలుసుకుంటాడు. ఆకాశరాజు వేంకటేశ్వర స్వామివారి అభిప్రాయాన్ని తెలుసుకుని తన తనయ నాంచారుదేవిని స్వామివారితో పెళ్లి చేస్తాడు. శ్రీ స్వామివారిని నాంచారుదేవిని శుభలాంఛనాలతో ఆకాశరాజు వేంకటాచలానికి పంపిస్తాడు.

దారిలో నాగదత్తుడు అనే చోరుడు పెళ్లివారికి తారసపడతాడు. అపుడు స్వామివారి సైన్యం నాగదత్తుని అణచివేస్తారు. నాగదత్తుడు సపరివారంగ స్వామివారి పుష్కరిణిలో పడి సారూప్యం చెందుతారు.

అష్టదిక్పాలకులు శ్రీ వేంకటేశ్వరస్వామివారిని స్తుతిస్తారు.

ఇంత సంక్షిప్తంగా ఉన్న గాథను, వివిధ సందర్భోచిత వర్ణనలతో ఒక చిత్రకవితా కళామందిరంగా ప్రబంధాన్ని రచించినాడు వేంకటకవి.

కావ్యగాథలోని పాత్రలు వ్యక్తులు : శ్రీ వేంకటేశ్వర/శ్రీనివాసస్వామి, (స్వామివారి) మంత్రి, శివుడు, ఆకాశరాజు, చంద్రకళ (ఆకాశరాజు భార్య), నాంచారుదేవి/అలుమేలుమంగ/జలజనయన, కనకమాలిక/కాంచనమాలిక (నాంచారుదేవి చెలికత్తె), నాగదత్తుడు (ఒక దుష్టుడు), మాధవుడు (నాగదత్తుని తండ్రి), నాగదత్తుని తల్లి, నాగదత్తుని భార్య, మోహిని (వేశ్య), మోహిని తల్లి, సామంతులు, సకల దేవతలు. స్థలనామాలు : అలిపిరిగోపురం, అవ్వచరికోన, మోకాళ్లపర్వతం, పాండవతీర్థం, గోగర్భం, ఆకాశగంగ, బయకానికోన, శేషాచలం, నారాయణవరం, అలిమేలుమంగాపురం/చిరుతనూరు, పద్మసరస్సు, పుష్కరిణి, తిరుపతి ఆళ్వారుతీర్థం. ఈ స్థలాలను గురించి సందర్భోచితంగ కొంత అభివర్ణితం, తదితరాలు కేలిడేగ.

వేంకటాచలమాహాత్మ్యంలో కనకమాలిక, నాగదత్తుడు, మోహిని, కేలిడేగ పాత్రలు లేవు.

నాంచారుదేవి (అలుమేలుమంగ) పేరు వేంకటాచల మాహాత్మ్యంలో పద్మావతి అని ఉంది. అయితే ప్ర.రా.వేం.వి.వి.లో పద్మావతి అనే పేరును ఉపయోగించలేదు (కనపడలేదు).

కావ్యం – ఆరంభం, అంకితం, ఆశ్వాసాంతం

ఆరంభం శ్రీకారంతో తెలుగుకావ్యాలు ప్రారంభించడం ఆదికవి నన్నయ నుండి అదొక సంప్రదాయంగ వచ్చింది. గణపవరం వారుకూడ

ప్ర.రా.వేం.వి.వి. కావ్యాన్ని శ్రీకారంతోనే గాక నన్నయవలె శార్దూలవిక్రీడిత వృత్తం – సంస్కృత శ్లోకంతో ఆరంభించినాడు. అయితే ఇదివరకు ముద్రితమైన ప్ర.రా.వేం.వి.వి. ప్రతుల కావ్యారంభంలో శ్లోకం లేదు. పూండ్ల వారికి లభించిన లిఖితప్రతులలో ఆ శ్లోకం లేదో ఏమో! మదరాసు, తిరుపతి గ్రంథాలయాలలో ఉన్న లిఖితప్రతులలో కావ్యారంభ శ్లోకంగ శార్దూలవిక్రీడిత వృత్తం దర్శనమిస్తుంది. ఆ శ్లోకం ప్రస్తుత ప్రతిలో సముద్ధరితం.

కావ్యారంభ వృత్తం సంస్కృతశ్లోకమైనా కూడ వేంకటకవి తెలుగులో వృత్తరచనవలె యతిప్రాసలతో రచించడం విశేషం.

వేంకటేశ్వర భక్తుడు, నందవరీకి అయిన వేంకటకవివలెనే తదనంతర కాలంలో నందవరీకి, వేంకటేశ్వర భక్తురాలు అయిన తరిగొండ వెంగమ్మ వేంకటాచలమాహాత్మ్యం తెలుగు కావ్యాన్ని సంస్కృతంలో, శార్దూలవృత్తంలో, శ్రీకారంతో తెలుగుపద్యంవలె యతిప్రాసలతో రచించడం ప్రస్తుతం స్మరణీయం.

వేంకటకవి కావ్యారంభ శ్లోకంలో శ్రీరామానయనోత్పలోత్సవ అని ప్రారంభించి తర్వాతి పద్యాన్ని *ఉత్పలమాలను* రచించడం రమణీయం.

శ్రీకారంతో, మగణప్రయోగంతో కావ్యారంభం చేయడం శుభదాయకమని కొన్ని పూర్వ ఛందోగ్రంథాలు తెలియజేస్తున్నాయి. ఆ సంప్రదాయ నియమాన్ని పు.రా.వేం.వి.వి.లో గణపవరం వారు పాటించినారు.

అంకితం ప్ర.రా.వేం.వి.వి. అవతారిక (54–63) లోని షష్ఠ్యంత పద్యాలు – ఈ కావ్యం వేంకటపతికి అంకితంగ రచితమని స్పష్టీకరిస్తున్నాయి.

తిరుమలలో వెలసిన వేంకటభర్తకు అంకితమీయబడిన తొలితెలుగు పద్యకావ్యం శ్రీకృష్ణదేవరాయలవారు రచినిచిన ఆముక్తమాల్యద. కాగా – శ్రీ వేంకటేశ్వర ఇతివృత్తం కలిగిన తొలితెలుగు పద్యకావ్యం ప్ర.రా.వేం.వి.వి.

కూడా వేంకటేశ్వరస్వామి వారికే అంకితం. రాయలవారు ఆముక్తమాల్యదను ఉత్పలమాలతో ప్రారంభించడం, గణపవరంవారు ప్ర.రా.వేం.వి.వి. కావ్యారంభ శ్లోకంలో *ఉత్పల* పదప్రస్తావన చేయడం స్మరణీయం, తదుపరి పద్యం ఉత్పలమాలనే ఉండడం విశేషం.

ఆశ్వాసాంతం గణపవరం వారు ప్ర.రా.వేం.వి.వి. ఆశ్వాసాంతంలో సీసపద్యరత్న పంచకంతో (903–907) వేంకటేశ్వరుని స్తుతించడం విశేషం. చిట్టచివర ఆశ్వాసాంతంలో గద్యానికి బదులు పద్యం ఉండటం మరొక విశేషం. సంస్కృతంలో హర్షుడు నైషధంలో, తెలుగులో రాయలవారు ఆముక్తమాల్యదలో కావ్యం చివరన గద్యానికి బదులు పద్యం రచించినారు. ప్ర.రా.వేం.వి.వి.లో వేంకట కవికూడ వారి మార్గాన్నే అనుసరించి చంపకమాల వృత్తంతో కావ్యాన్ని ముగించినాడు. కావ్యారంభంలో ఉత్పలమాల ప్రస్తావన/రచన, కావ్యాంతంలో చంపక దర్శనం మనోహరం.

ప్రతులు, వ్యాఖ్యానాలు

ప్ర.రా.వేం.వి.వి. కావ్యానికి తెలియవచ్చినంతలో 11 ప్రతులు ఉన్నాయి. తాళపత్ర లిఖితప్రతులు 8+ కాగితలిఖిత ప్రతి 1+ముద్రిత ప్రతులు 3=మొత్తం 11. వీటిలో కొన్ని అలభ్యాలు, కొన్ని లభ్యాలు. ఆ వివరాలు –

తాళపత్ర లిఖితప్రతులు :

1. మహారాజ రాజశ్రీ వేంకటగిరి ప్రభువుగారి ప్రతి
2. మహారాజ రాజశ్రీ నూజివీడు రాజాగారి ప్రతి
3. మహారాజ రాజశ్రీ బుచ్చిరెడ్డిపాలెం జమీన్‌దారుగారి ప్రతి
4. మహారాజ రాజశ్రీ సి.వేంకటరామానుజరావు నాయుడు బి.ఏ. గారి ప్రతి
5. మహారాజ రాజశ్రీ గురుజాడ శ్రీరామమూర్తి పంతులుగారి (కాకినాడ) ప్రతి

6. మహారాజ రాజశ్రీ పొన్నాడ భానుమూర్తి (రాజోలు-గోదావరి జిల్లా) గారి ప్రతి

పై ఆరు ప్రతులు అముద్రిత గ్రంథ చింతామణి పత్రికాధిపతి శ్రీ పూండ్ల రామకృష్ణయ్య (నెల్లూరు) గారికి లభించినవి. ఈ ప్రతుల ఆధారంగానే పూండ్లవారు ప్ర.రా.వేం.వి.వి.ను పరిష్కరించి ప్రప్రథమంగ 1892లో ప్రచురించినారు. అయితే నేడు ఈ ఆరుతాళపత్ర ప్రతుల ఉనికికూడ తెలియడం లేదు. ఇవి నేడు అలభ్యం. ఇక నేడు లభిస్తున్న తాళపత్ర లిఖితప్రతులు రెండు. అవి –

7. ప్రాచ్యలిఖిత పరిశోధనాలయము మరియు గ్రంథాలయం – తిరుపతిలో ఒక తాళపత్ర ప్రతి ఉన్నది. ప్రస్తుత గ్రంథపరిష్కరణలో పూర్తిగా ఉపయోగపడినది దాని స్టాక్ నెం. ఆర్.1291.

8. అడయార్ లైబ్రరీ – మద్రాసులో ఒక తాళపత్ర ప్రతి ఉన్నది. దాని నెం. పి.యల్.74785. దీనికే మరొక నెం.1-123. గ్రంథంపేరు *ప్రబంధరాజ వేంకట విలాసము* అని ఉన్నది. ఈ తాళపత్ర ప్రతి (స్కానింగ్ కాపి) ప్రస్తుత పరిష్కరణ ప్రతిని రూపొందించడంలో ఉపయోగపడినది.

9. కాగిత లిఖితప్రతి, ప్రాచ్యలిఖిత పరిశోధనసంస్థ మరియు గ్రంథాలయం – మద్రాసులో ఒక కాగిత లిఖితప్రతి ఉన్నది. ఆ ప్రతిలో గ్రంథంపేరు *ప్రబంధరాజీయ్యము* అని ఉంది. గ్రంథపరిచయ సంఖ్య – డి.573 (బి.220)

ముద్రితప్రతులు : శ్రీ ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాస ముద్రిత ప్రతులు రెండు. వాటి సంక్షిప్త సమాచారం – 1) అముద్రిత గ్రంథ చింతామణి ప్రచురిత ప్రతి, 2) ఆం.ప్ర. సాహిత్య అకాడమి ప్రతి.

10. అముద్రిత గ్రంథ చింతామణి ప్రచురిత ప్రతి : పూండ్ల రామకృష్ణయ్య గారు (నెల్లూరు) 'అముద్రిత గ్రంథ చింతామణి' పత్రికాధిపతి. వారు తేది 1-8-1892 నాటికి శ్రీ ప్రబంధరాజ వేంకటేశ్వరవిజయ విలాసమును పైన చెప్పిన మొదటి ఆరు తాళపత్ర (1 నుండి 6) గ్రంథాల సహాయంతో పరిష్కరించి 'శ్రీ సరస్వతీ నిలయ ముద్రాక్షరశాలలో ముద్రించి ప్రకటించిరి. పీఠికను (35 పుటలు)[1] సంతరించినారు, మూలగ్రంథం 253 పుటలు కాగా 5 పుటలు టీకానుబంధము, 8 పుటలు తప్పొప్పుల పట్టిక పుస్తకం చివరన అనుబంధంలో ప్రచురితం. (ఈ గ్రంథం ప్రప్రథమంగ అముద్రిత గ్రంథచింతామణి పత్రికలో సీరియల్‌గా ప్రచురితమైనదట. ఆ తర్వాతే పుస్తకంగా ప్రచురితం. ఇది పూండ్లవారి పద్ధతి. అయితే పత్రికలో ప్రచురితమైన సీరియల్ ప్ర.రా.వేం.వి.వి. మాకు అలభ్యం)

11. ఆం.ప్ర. సాహిత్య అకాడమి – హైదరాబాదు ప్రచురిత ప్రతి : 1977 (నల) సంవత్సరంలో ఆం.ప్ర. సాహిత్య అకాడమివారు ప్ర.రా.వేం.వి.విను 1500 ప్రతులు ప్రచురించినారు.[2] సంపాదకులు

---

1. చూడు అనుబంధం-2లో పీఠిక ముద్రితం.

2. అకాడమివారు మళ్లీ ఒకటి రెండు పర్యాయాలు ఏ మార్పులేకుండ ప్ర.రా.వేం.వి.విను ముద్రించినారని డా॥ ఏల్చూరి మురళీధరరావు గారు "అపురూపమైన బహుభాషామిశ్ర చిత్రం' అనే వ్యాసంలో పేర్కొన్నారు. అయితే ఎంత ప్రయత్నించినా 1977 తర్వాత మళ్లీ ఒకటి రెండు పర్యాయాలు ముద్రితమైన ప్రతులు అలభ్యం. ఏల్చూరివారిని సంప్రదించినా కూడ ప్రతులు లభ్యం కాలేదు. వాటి ముద్రిత సంవత్సరాదులు కూడ లభ్యం కాలేదు. ఆచార్య టి.యస్.గిరిప్రకాష్ గారి సిద్ధాంతగ్రంథం 'గణపవరపు వేంకటకవి కృతులు సవిమర్శక పరిశీలనము'లో కూడ 1977 తర్వాత ప్ర.రా.వేం.వి.వి. ముద్రితమైనట్లు ఎక్కడ పేర్కొనలేదు.

వేదం వేంకటరాయశాస్త్రి గారు. వీరు గ్రంథానికి 'ఉపోద్ఘాతము'ను రచించినారు.[1]

ప్రస్తుత పరిష్కరణకు పైన పేర్కొన్న 7,8,9,10,11 ప్రతులు ఉపయోగపడినవి.

తెరనాటకం

ప్ర.రా.వేం.వి.వి. రచనాకాలానికి ముందు ఆ తర్వాత కూడ తెరనాటకాలు ప్రదర్శించేవారు.[2]

తెరనాటకాన్ని ప్రబంధం అనికూడ అంటారు.[3] ఉత్తమమైన పెద్ద తెరనాటకాన్ని *ప్రబంధరాజం* అనవచ్చు.

విలాసం అనే పదాన్ని కూడ తెరనాటకం పేరుకు చివరన పేర్కొనడం వ్యవహారంలో ఉంది.[4]

తెరనాటకంలో వివిధ కావ్యాలలోని పద్యగద్యగేయాదులు చిరుమార్పులు చేస్తూ గానం చేసే సంప్రదాయం ఉండేది.[5]

1. చూడు : అనుబంధం-2లో పీఠిక.
2. చూడు : ఆంధ్ర యక్షగాన వాఙ్మయ చరిత్ర, డా॥ యస్వీ జోగారావు, ఆంధ్ర విశ్వకళాపరిషత్ప్రకాశితము, 1961.
3. రుద్రకవి ప్రభృతులు తమ కృతులను యక్షగాన ప్రబంధములని పేర్కొన్నారు. నాటకగేయ ప్రబంధము (పుట 136). తెరద్విపదలు (పాత్రలు ప్రవేశించుటకు ముందు ప్రదర్శన ముఖ్యనిరెఁ బృచ్ఛింపఁబడి తెరలో నుండియే స్వీయోదంతము సభవారికెరుపడఁజెప్పు ద్విపదలు)
4. *విజయం, విలాసం* పదాలు కూడ యక్షగానాది తెరనాటకాల పేర్లచివర ఉపయోగించినారు. చూడు : యక్షగాన వాఙ్మయచరిత్ర, పుట 213.
5. ప్రస్తుత గ్రంథ సంపాదకుడు చిన్నతనంలో తెలంగాణ, రాయలసీమలో చూచిన తెరనాటకాలలో పూర్వకవుల పద్యగద్య గేయాదులు చిరుమార్పులతో గానం చేసేవారు.

గణపవరపు వేంకటకవి రచించిన ప్రధాన కావ్యం వేంకటేశ్వర విజయం అది సంకలన గ్రంథం, తెరనాటకం కూడ. కనుకనే కవిగారు దానిని *ప్రబంధరాజ* వేంకటేశ్వర విజయవిలాసం అని పేర్కొన్నారు.

వేదం వేంకటరాయశాస్త్రిగారు[1], డా॥ టి.గిరిప్రకాష్ గారు[2] ప్ర.రా.వేం.వి.వి.ను తెరనాటకమని భావించినారు.

గ్రంథంలోని అనేక లక్షణాలను పరిశీలించే వేదంవారు ప్ర.రా.వేం.వి.వి.ను తెరనాటకమని తద్గ్రంథానికి సంతరించిన ఉపోద్ఘాతంలో పేర్కొన్నారు.

ఆచార్య గిరిప్రకాష్ గారి సిద్ధాంతగ్రంథరచనలో 'ప్రతిపదమునను పరమచోదకశక్తిగా పనిచేసి గ్రంథానికి స్వారస్యాన్ని కల్గించిన ఆచార్య తిమ్మావజ్ఝల కోదండరామయ్య గారు, ఆచార్య చల్లా రాధాకృష్ణ గారు, రావూరి దొరసామి శర్మ గారు 'తెరనాటక' శీర్షికారచనను వ్యతిరేకించలేదు. అంటే ఈ పండితత్రయం కూడ ప్ర.రా.వేం.వి.వి. తెరనాటకమని అంగీకరించినారు.

పూండ్ల రామకృష్ణ గారు ప్ర.రా.వేం.వి.వి. ముద్రించుటకు ఆరు పూర్వలిఖిత ప్రతులు ఆధారం లిఖితప్రతులలో తెరనాటక పదం ఉన్నందుననే పూండ్లవారు ఆ పదాన్ని ముద్రించినారు. ఏ ఒక్క ప్రతిలోనైనా తెరనాటక పదానికి బదులు వేరుగా ఉండింటే పాఠాంతరం కూడ ఇచ్చేవారు. కనుక పూర్వలిఖిత ప్రతులలోని పాఠం *తెరనాటకం* అనడం సిద్ధాంతం.

1. చూడు : ప్రస్తుత గ్రంథం అనుబంధం-2లో ప్ర.రా.వేం.వి.వి. కావ్యానికి వేదంవారు రచించిన ఉపోద్ఘాతము - 4 కావ్యస్వరూపము.
2. గణపవరము వేంకటకవి కృతులు సవిమర్శక పరిశీలనము (పుట 152-156 : ప్ర.రా.వేం.వి.వి. తెరనాటకము)

ఇక మద్రాసు – అడయారు గ్రంథాలయంలోని లిఖితప్రతిలోను, మద్రాసు ఓరియంటల్ లైబ్రరి లిఖిత ప్రతిలోను, తిరుపతి – ఓరియంటల్ లైబ్రరి లిఖిత ప్రతిలోను "భువన" పద్యం ఎత్తుగీత (34 ఆవ)లో తెరనాటక పదమే ఉంది.

సీ. భూరిశృంగారంబు–పొడగట్టి నిలిచిన, పోలికఘనరస–స్ఫూర్తి జెలఁగ
వలపు బోవనినీటి–పైఁదేలు పూవుఁజ,ప్పరము దెఱంగున–భావమలర
వనధివీచికమీఁద–వచ్చువాలుగ విధం,బుననొకమిన్న గ–మ్ముకొనిరాఁగ
నాడెమైననుగాంచు–ననుఁగాంచుమనుచును, బ్రాణముల్గలపద–రాజిమెఱయ

తే. మునుపునిపుడుఁ గవులొనర్చు–ననువుఁదెనుఁగు
గబ్బములలోనఁ *దెరనాటకంబు* లెస్స
గా వినికి సేయుగతి నలం–కారసరణి
వెలయ రచియించు యప్పయ–వేంకటార్య!

పైన పేర్కొన్న మూడు లిఖితప్రతుల (7,8,9) ప్రతిబింబాలు (స్కానింగ్ కాపీస్) ప్రస్తుత సంపాదకుని (వైద్యం వేంకటేశ్వరాచార్యుల) దగ్గర ఉన్నాయి. పూర్వోక్త *తెరనాటక* పదానికి ఏ ప్రతిలోనూ పాఠాంతరాలు లేవుగాక లేవు.

అలుమేలుమంగ వేంకటేశ్వరుల పరిణయగాథ ప్రధాన ఇతివృత్తంగా కలిగినది ప్ర.రా.వేం.వి.వి. పెళ్లిలో వధూవరులను ఎదురెదురుగా ఉంచి తెరనాటకం జరపడం ఒక సంప్రదాయం. ఆ సందర్భం ప్ర.రా.వేం.వి.వి.లో–

కన్యను

తే. దారబోసియున్న తదనంతరంబున
బంధుజనులు మోదభరితులగుచు
నిరువురకును సిగ్గుతెరజాలదేయంచు
నవ్వుకొనుచుఁ *దెరనొనర్చిరంత* – 612

ఇది అలుమేలుమంగ – శ్రీనివాసుల పెళ్లిలో తెరనాటకం

తెరనాటకాలలో సర్వసాధారణంగ ప్రారంభంలోను ముగింపులోను ఒక సుదీర్ఘమైన గేయం ఉంటుంది. ప్ర.రా.వేం.వి.వి. కథారంభంలో వేంకటశైలవర్ణనం (గేయచ్ఛందం–హరిగతిరగడ 39 పాదాలు) ఉంది. ముగింపులో శ్రీ స్వామివారి స్తుతి (గేయచ్ఛందం–ద్విరదగతిరగడ 24 పాదాలు) ఉండడం సందర్భోచితం, తెరనాటక సంప్రదాయం.

తెరనాటకాలు తెల్లవారు వరకు ప్రదర్శితమయ్యేవి. అందుకే తెరనాటకంగా కూడ ప్రదర్శనయోగ్యంగ రచితమైన ప్ర.రా.వేం.వి.వి. 1065* పద్య గద్య గేయాలతో ఏకాశ్వాసంగ విరచితం.

ప్ర.రా.వేం.వి.వి.లో కేవలం 830** సీసపద్యంలో గర్భితంగ గేయచ్ఛందం ఉంది. ఇదొక్క సీసపద్యంలోనేగాక ప్ర.రా.వేం.వి.వి.లో ఆదిమధ్యాంతాలలోనూ సందర్భోచితంగా గేయచ్ఛందం ఉంది. ఉదాహరణకు–

చౌపదులు (36), హరిగతిరగడ (39), లయగ్రాహి (46), దండకం (148), చేపదులు (257), వితాళచౌపది (258), కర్ణాటచౌపది (259), మధురగతిరగడ (266), వృషభగతిరగడ (268), వృషభగతిరగడ (276), సీసగర్భిత గేయాలు (830), శృంఖలితరగడ (827), లయగ్రాహి–జంపె (857), తురగవల్గనరగడ (894), ద్విరదగతిరగడ (899) మొదలయినవి ఉండడం స్మరణీయం.

ఇక నాటకాలలోవలె కైవారగద్య (392), దండక (సీస), 0 (829), సమగణ దండకం (854), చూర్ణిక (897), మొక్కుబడి వచనం (902) ఉండడం స్మరణీయం, హర్షణీయం.

---

*చూడు : అనుబంధం – 5 లోని ఛందస్సూచిక చివరిభాగం.

**పూర్వ ముద్రిత ప్రతిలో 808

పూర్వోక్త విషయాలన్నీ నిశితంగా పరిశీలిస్తే ప్ర.రా.వేం.వి.వి. తెరనాటకంగా కూడ విరచితమనడం సత్యం*

ఛందఃపరిశీలనం శ్రీకారం, మగణప్రయోగం కావ్యాదిలో ఉండటం శుభకరమని ఛందశ్శాస్త్ర గ్రంథాలు కొన్ని చెప్తున్నాయి. ప్ర.రా.వేం.వి.వి. సంస్కృత శార్దూల విక్రీడిత శ్లోకంతో, శ్రీకార, మగణ ప్రయోగాలతో ప్రారంభమైనది.

కావ్యారంభంలోని శార్దూల విక్రీడితవృత్త శ్లోకం సంస్కృతంలో రచించినా కూడా, దానిలో యతిప్రాసలు పాటిస్తూ తెలుగుదనాన్ని గర్భితం చేసినారు చిత్రకవి వేంకటకవి.

వేంకటకవి నందవరీకి, తరిగొండ వెంగమ్మ నందవరీకి. ఆమె రచించిన వేంకటాచల మాహాత్మ్యం కావ్యంకూడ శార్దూలవిక్రీడిత వృత్తంలో సంస్కృతంలో రచించింది. ఆమెకూడ వేంకటకవివలెనే సంస్కృత శార్దూల వృత్తంలో యతిప్రాసలను తెలుగుపద్యంవలె పాటించడం ప్రస్తుతం స్మరణీయం. వేంకటకవి, వెంగమ్మ నందవరీకులు కావడం, ఇరువురూ వేంకటేశ్వర కావ్యం రచించడం, ఆ ఇరువురి కావ్యాలలోనూ సంస్కృతంలో రచించిన వృత్తం తెలుగుదనంతో యతిప్రాసలు ఉండేలా రచించడం పునఃస్మరణీయం.

గణపవరం వారు కావ్యారంభంలోని శార్దూల విక్రీడితంలో తర్వాతి పద్యం ఉత్పలమాల ఉంటుందని చెప్తున్నట్లు 'శ్రీరామానయనోత్పలోత్సవ' అని సూచించడం విశేషం.

---

* 'ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసం – తెరనాటకం' అనే సిద్ధాంత గ్రంథరచనకు సహేతుక ప్రామాణిక విశేషాలు సమకూర్చినాను – వైద్యం.

శ్రీకారంతో కావ్యం ఆరంభించి, శ్రీకారారంభం కలిగిన సీసపద్య పంచరత్నాలతో కావ్యం పరిసమాప్తమౌతుంది. ఆ తర్వాతి పద్యాలు (గద్యకు బదులు) రెండింటితో కావ్యం సంపూర్ణమైంది.

సంస్కృత–సామాన్య, విశేష, దేశి–జాతి, ఉపజాతి పద్యాలను ప్రయోగించడమే గాక సంగీతసంబంధి అయిన గేయచ్ఛందఃప్రయోగం కూడ ప్ర.రా.వేం.వి.వి.లో ఉంది. గర్భిత పద్యాలతో కలిపి ఈ ప్రబంధంలో మొత్తం 1067 (పద్య+గద్యవచన+గేయ) ఉన్నాయి.

ప్ర.రా.వేం.వి.వి. ఛందఃసూచిక, విశేషాలు ఈ గ్రంథం అనుబంధ–5లో చూడగలరు.

పద్యప్రయోగాన్ని సందర్భోచితంగ హృద్యంగా ఉపయోగించడంతో గణపవరం వారు నైపుణ్యులు, ఛందోమర్మజ్ఞులు.

ప్ర.రా.వేం.వి.వి. – యతిభేదాలు :

క్ష–స , త్యే–దీ , లె–లం , ంద్ర–ందు ,

మ్రో–పు , ర–ఱ

ప్ర.రా.వేం.వి.వి. – ప్రాసభేదాలు :

డ–ల , క్ష–త్ర , ద–ధ , న–ణ ,

ల–ళ , త్ర–తృ , త–త్ర , క–క ,

స–శ , థ–ద

పద్యంపేరును అదే పద్యంలో ఔచిత్యద్యోతకంగ రచిస్తే అది ముద్రాలంకారం. పద్యనామం విశేషార్థంగా అదే పద్యంలో ఉంటుంది. ఇది అలంకారాలకు సంబంధించిన విషయం. అయితే ఛందోమర్మజ్ఞుడే

అలా ప్రయోగాలు చేస్తాడు. కనుక ఈ విషయం ఇక్కడే ప్రస్తావితం.[1] ముద్రలంకార పద్యాలు –

అర్ణవదండకం : సంసార ఘోరార్ణవోత్తారణా – 148 పద్య

మత్తేభవిక్రీడితం : వన... *మత్తేభవిక్రీడితన్*–275 పద్య

వనమయూర : చండగతి... *వనమయూరముల* రీతిన్–278 పద్య

ఉత్పలమాల : ఏమని... *ఉత్పలమాలికాకృతిన్*–548 పద్య

మానిని : నిబ్బరమైనది... మానిని, గన్గొనిపల్కిరి కర్జముగాన్ 552 పద్య

మత్తకోకిల : గానవైఖరి... ... మత్తకోకిలరీతిగన్–607 పద్య

ఆలవెలది : వింగళించి *యాటవెలఁది* చందంబున–812 పద్య

భాస్కరవిలసిత : పంకజదళ... భాస్కరవిలసిత లగదరిహస్తా– 847 పద్య

తిరుపతివర్ణనం సుదీర్ఘవచనంలో వృత్తరత్నాకరంవలె దర్శనమిస్తుంది. అంటే వృత్తాల పేర్లతో తదనుగుణార్థంగ తిరుపతిని వర్ణించడం స్మరణీయం– (వచనం 2)

వ్యాకరణ విశేషాలు ప్ర.రా.వేం.వి.వి. వ్యాకరణ విశేషాలను గురించి చర్చిస్తే ఒక గ్రంథమే అవుతుంది. గణపవరంవారు రచించిన ఆంధ్రకౌముది వ్యాకరణ గ్రంథం. ఇది గణపవరంవారి సర్వలక్షణశిరోమణిలోని తృతీయోల్లాసంగ విరచితం.

1. ఈ సమాచారం అలంకారాల శీర్షికలో ఉండవలె. అయితే ఒక విద్వద్వర్యుడు ఛందశ్శీర్షికలో కూడ ప్ర.రా.వేం.వి.వి. ముద్రాలంకారాలను పేర్కొనమని సూచించినారు.

ఆంధ్రకౌముదిలో వేంకటకవి తనకు పూర్వం ఉండిన వ్యాకరణాలలో లేని అనేక విషయాలను పేర్కొని ఒక విశిష్ట స్థానానికి అర్హుడైనాడు.[1] ఆంధ్రకౌముదికి లక్ష్యంగా ప్ర.రా.వేం.వి.వి.లోని వ్యాకరణ విశేషాలు పరిశీలించవలసి ఉన్నవి. మచ్చునకు ప్ర.రా.వేం.వి.వి.లోని కొన్ని వ్యాకరణ విశేషాలు –

క్త్వార్థేకార సంధి

తొడిగొకటి : సీ. అవ్వేటు పడిపయి–నంటి *తొడిగొకటి*... – 246

కూర్చొండొకింత : శా. ఆరీతిన్వినువీధి... *కూర్చొండికింతోరై*–248

ఉనిచటు : క. కనుగొని... *ఉనిచటు* చనికనియెనొక్క – 249

పెంచటు : ఉ. పేర్చికరంబుమచ్చరము *బెంచటు* పచ్చని – 249

చూచంతటన్. మ. కొసరున్బల్కులు... క్రొంబసపు... నీబాల్యంబుఁ *జూచంతటన్* – 665

తత్సమసంధి

వికలమంది : సీ. కంబుకంధర... శుకమును ముఖవర్ణ *వికలమంది* – 441

కనకమాలికనియె : క. అనిసంశయంబు... జర్చింప *కనకమాలికనియె*–465

ఆవేళచటికి : క. *ఆవేళచటికి* శేషగ్రావ – 570

1. చూడు : ఆంధ్రవ్యాకరణ వికాసము. ఎ.రాజేశ్వర శర్మ – 1970 ఉస్మానియాకు సమర్పించిన సిద్ధాంతగ్రంథం. ఇందులో ఆంధ్రకౌముదిని గురించిన (103–145 పుటలు) పరిశీలన ఉన్నది.

టుగాగమం

గొప్పటాకులు : మ. నెలఱా... మగఱానీరాళపుం గొప్పటాకుల–130
నిండుటేఱు : సీ. ఇటుగొల్చు... *నిటునిండుటేటి* పాలిటి – 154

టుగాగమలోపం

చ. చలువలుదెచ్చి... నొక్కచెలి *నిండెదగందమలందెనొక్క* – 283
ఉత్సాహయుక్తగీతి : అందమైన కీలుగొప్పు...
హొంనందెలుంగడెంబు–286
కందం : మీ–నమ్ములు మంజులతరనయ–నమ్ములు
తళుకూనమ్ములు–411

పదమధ్య స్వరలోపం

కందం : ఎనిమిది తొమ్మిది పదియుc *బదనకొండ్రంద్రెండుగా*c
గల–171
సీసం : వెన్కజిక్కిన... కానుకజేసి *కాత్రేనిగొలిచి* – 216
కందం : అని చింతనూరి *నాంచార్వనితామణి* – 294
మత్తేభ : నిలుచున్... తత్తరము గొన్గన్ వ్రాల్చు జిత్తంబునన్–357

నగాగమాభావం

జోదుకు – , రేకుకై – , దరమెల్లఱుcగు ,
అందుకు – , రాజుకు – , పాటుకోర్చి ,
మురువుకు –

నుగాగమాభావం

తనదు దరస్ఫూర్తి – , మ్రొక్కొయారము – ,
తనరియుండవ్వచరియు – , మోమందము – ,
ఆ నెదునికి –

వర్ణలోపం

ఆంధ్రనిఘంటు (వు వర్ణలోపం) –
సువస్తులు – (”) –
భూషణల్ – (ము ”) –

వైరిసమాసాలు

గళకత్తెరలు – , మానవకన్నె – ,
దినవెచ్చము – , చిత్రబిడారములు – ,
మేఘువన్నె –

మిశ్రసమాసాలు

కపురతాంబూలము , ఆకసవిభుని –

బహువచన రూపాలు

వీలు – (వీనులకు – , కొద్దులు (కొద్ది+లు) –
చెవులు – 2 , మీసలు –
చండ్లు – , కాళ్లు – , కండ్లు –

అన్యదేశ్యాలు

పఠాణి – , తుపాకి – , సలాము –
తిరుకాసె – , మాష్టీలు – , రుమాలు –
బిసనీరు – , తిరువీధులు – , భాయీ

వ్యవహారికరూపాలు / గ్రామ్యాలు

సంగడాలు – , మొగానకు – , సుట్టలు –
విధాన – , వద్దు – , ముత్తేలు –
ఆడ –

వైకృతరూపాలు

పరామరిసింప – , చనుపకము – , తిరసకరింపుదుర–

'కాని' కి 'క'

ఆక్రమించుక – , డుస్సుక – , పూనుక –
కూడుక – , పట్టుక – , అంటుక –
తోడక – , ఎత్తుక – , సేకరించుక –

ఇతరపదాలు

పోణిమి – , పుష్పవంతబింబము –
బోయగమి – , జాతిటు –
చేతుము –

పాత్రోచితగ్రామ్య భాష

సీ. బాసఁదప్పకబూమి – రాసబాపనికిచ్చి
నిజముసేకొన్న మ–న్నీని కతలు
... ...
నేళముగసూపి సిత్తాన నెంచకయ్య! –

సీ. ఏనాదిరాయ నీ వీకోనలోరమ్ము
ముతరాచ నీవల్ల పొదను నిలుపు
వేకరిసామి నీవీపట్టుసూడుము
బోయ నీవాసలచాయ కావు
మెఱుకుల ఱేఁడ నీవీనెప్పు సూడుము
సెంచ నీదౌ పొగయంచ కదలు
వేస మన్నీఁడ నీవీకాన వెరజుము
గైత నీవాజాడ గనగజూపు

తే. తాచురారూపు చట్టు నేస్తంపుజియ్య
యయిన రాససక్కరపతి యదె పిరపడ
సూపి బందుగులిటురాఱ్ఱ జోస్తిననుచు
పలికి యావల వలవేటరులను గలిసి. 198

ప్ర.రా.వేం.వి.వి.లో మరింకెన్నో వ్యాకరణ విశేషాలు ఉన్నాయి. అదొక ప్రత్యేక పరిశోధనాంశంగ పరిశీలించి గ్రంథరచన చేయవచ్చు.

అలంకారాలు

అలంకారాలు శబ్ద అర్థ సంబంధంగ ఉంటాయి. అలంకారభూషిత అయిన కావ్య కన్య శ్రవణానందాన్ని, హృదయాహ్లాదాన్ని కలిగిస్తుంది. గణపవరం వారు అలంకారసారం అనే లక్షణగ్రంథాన్ని రచించినారు. అయితే ఆ గ్రంథం అలభ్యం. ఆ గ్రంథానికి లక్ష్యగ్రంథంగా ప్ర.రా.వేం.వి.వి.లో అలంకారాలు ఉంటాయని భావించవచ్చు. వేంకటకవి ప్రధాన పద్యాదులలోనేగాక గర్భస్థపద్యాలలో కూడ కడు రమ్యంగ అలంకారాలు దర్శనమిస్తాయి.

మచ్చునకు కొన్ని అలంకారాలకు ఉదాహరణ పద్యాలు –

అత్యుక్త్యలంకారం : చ. కొలని కెలంకులన్ జెలులుకోమలి – 555

అద్భుతోపమాలంకారం : క. చీకటివెన్నెలయెండయు – 825

అనుమానాలంకారం : సీ. బిత్తరినెమ్మోము నెత్తమ్మిగాదేని భ్రమరకమ్ములు పైని బరగుటెట్లు – 311

ఉత్ప్రేక్షాలంకారం : క. పరిభాజలగత కైరవ, సరసిజములు గగనతార – 9

పరికరాలంకారం : చ.గిరిజ యురోజదుగ్ధములు క్రేవలజాఱఁగ–10 అవ

విరోధాభాసాలంకారం : సీ. సరసామృతాహార నిరతినియ్యదుగాని సరసామృతాహార నిరతినిచ్చు – 372

ప్ర.రా.వేం.వి.వి.లో అలంకార భేదాలు అనేకం. వాటికి వందలలో ఉదాహరణలు దర్శనమిస్తాయి. విస్తరభీతిచే అన్నిటినీ పేర్కొనటానికి వీలుకాలేదు.

ముద్రాలంకార ఉదాహరణలు ఛందఃపరిశీలనం శీర్షికలో ఇచ్చినందుకు ఇక్కడ వాటిని గురించి చెప్పలేదు.

ప్రస్తుత ప్రతిలో కొన్ని పద్యాలదగ్గర అవి ఏ అలంకారానికి సంబంధించినవో తెలుపడమైనది. అనుబంధం-9లో కూడా ప్ర.రా.వేం.వి.వి. లోని కొన్ని అలంకారాలు ప్రస్తావితం.

కవి చిత్రకవితాప్రియుడు, విశారదుడు కనుక శబ్దాలంకారాలు ప్ర.రా.వేం.వి.వి.లో విశేషంగా విరచించినారు.

వర్ణన విశేషాలు

ప్రబంధం వర్ణన విషయంలో ముఖ్యమైనదిగాను, కథావిషయంలో గౌణంగాను కనపడుతుందని పరిశోధక పండితుల పరిశీలన వాక్కు.[1]

ప్రాచీనాలంకారికుడు దండి రచించిన కావ్యాదర్శంలో –

శ్లో. నగ, రార్ణవ, శైలర్తు, చంద్రార్కోదయ వర్ణనం,
ఉద్యాన, సలిబక్రీడా, మధుపాన, రతోత్సవాః
విప్రలంభో, వివాహశ్చ, కుమారోదయ వర్ణనమ్.
మంత్ర, ద్యూత, ప్రయా, ణాజి, నాయకాభ్యుదయానిచ
ఏతాని యత్ర వర్ణ్యంతే తన్మహాకావ్యమిష్యతే.

అని నగర, సముద్రాదులగు పద్దెనిమిది వర్ణనలు కలిగినది మహాకావ్యం అని చెప్పినారు. 'ఏషాదష్టాదశానాం యైుఃకైశ్చిదూన మపీష్యతే'

1. వెంపరాల సూర్యనారాయణ – మనుచరిత్ర పీఠిక (పుట 122).

అని పద్దెనిమిది వర్ణనలలో మూడు నాలుగు లేకున్నా మహాకావ్యమనే పండితులు చెప్పినారు. కొందరు పరిశోధక పండితులు ప్రధానమైన వర్ణనలు ముప్పై ఎనిమిది అనీ అందులో ముఖ్యమైనవి పద్దెనిమిది ఉంటే సరిపోతుందని అభిప్రాయం వ్యక్తపరచినారు.

ప్రబంధరాజ.వేం.వి.వి.లో గల దాదాపు ఇరువది నాలుగు వర్ణనలను గురించి సూచనప్రాయంగా ప్రస్తావించుకుందాం –

1. నగర / పట్టణ వర్ణన : వేంకటాచల పట్టణ వర్ణన కావ్యారంభ పద్యంతోనే మొదలయినది (1-21, 624)
2. సముద్ర వర్ణన : –
3. శైలవర్ణన : 35-39 రగడ, 40
4. ఋతువర్ణన :
5. చంద్రోదయ వర్ణన :
6. సూర్యోదయ వర్ణన : 116-123
7. ఉద్యానవన వర్ణన : 43, 250-269
8. జలక్రీడ : 270, 276
9. మధుపానం :
10. రతోత్సవం : 643, 692
11. విపులంభం :
12. వివాహం : 578
13. కుమారోదయం : 627
14. మంత్రవర్ణనం : 577 (మంత్రవర్ణన వచనం)
15. ద్యూతం :
16. ప్రయాణం :

17. యుద్ధం : 793-809
18. నాయకాభ్యుదయం :
19. వేట :
20. మున్యాశ్రమం :
21. కన్యాంగ సౌందర్యం :
22. దౌహృదం :
23. సంధ్యాకాలం :
24. ధ్వాంతం :
25. వాసరం :
26. రాజవర్ణన :
27. గ్రామవర్ణన :
28. నదీవర్ణన :
29. సరోవరం :
30. అరణ్యం :
31. అశ్వములు :
32. గజాలు :
33. పుష్పోపచయం :
34. కల :
35. వయస్సంధి :
36. ధాతువులు :
37. వృక్షాలు :
38. అభిసారికలు :

చిత్రకవిత్వ కళామందిరం

సాహిత్యంలో చిత్రకవిత్వం ఒక విశిష్టమైన ప్రక్రియ. అభివృద్ధి చెందిన అన్ని భాషలలోనూ ఏదో ఒకరూపంలో చిత్రకవితా ప్రక్రియ ఉంది. చిత్ర శబ్దానికి అర్థాలు అనేకం. ఒక నియమబద్ధమైన క్రమంలో వర్ణాలను ప్రయోగించి ఆశ్చర్యాద్భుతాలను కలిగింపజేసే ప్రక్రియను సాహిత్యంలో స్థూలంగ చిత్రకవిత్వం అన్నారు. కవిత్వం కాని కవిత్వం చిత్రకవిత్వం అన్నారు ఒక ఆచార్యులు. చిత్రకవిత్వం చెప్పినవారే కవులు అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసినారు కొందరు పూర్వకవులు, కవయిత్రులు. మచ్చునకు –

'కవులమంచంతింతగా నల్లితేగాదు–చిత్రప్రబంధముల్ సేయవలయు'
– పోలిపెద్ది వేంకటరాయకవి, వేణుగోపాల శతకం

'ఆశుకవిత్వంబు నల్లితేనే సరా–చిత్రప్రబంధముల్ సేయవలదె'
– ముద్దుపళని, రాధికాస్వాంతనం

'ఉ. ఏ కవితావధూమణికి – నెంచగభూషలు శ్లేషముఖ్యముల్
ప్రాకటమైన నాగముఖ – బంధములా రతికాలబంధముల్
స్వీకృత గర్భధారణము – శ్రీకర గర్భకవిత్వ విభ్రమం
బా కవితావధూమణికి – నారయ కబ్బము సంతుకాదొకో!
– విక్రాల శేషాచార్యకృత శ్రీ వేంకటేశ్వర చిత్రరత్నాకరం* ఉ.భా–8

---

* శ్రీ వేంకటేశ్వర చిత్రరత్నాకరమును విక్రాలశేషాచార్యులవారు మూడు భాగాలుగ ముద్రించినారు. ఆ వివరాలు –

ప్రథమభాగం – 1968 – ప్రథమ ముద్రణ (83 పుటలు)
1981–ద్వితీయముద్రణ–తి.తి.దే. ఆర్థిక సహాయంతో ముద్రితం
ద్వితీయభాగం – 1978 – (86 పుటలు)
తృతీయభాగం – 1978 – (22 పుటలు)

మూడు భాగాలు కలిసి 191 పుటలు. మొదటి రెండు భాగాలలో 25 బంధచిత్రాలు ఉన్నాయి.

అయితే చిత్రకవిత్వం సామాన్యులకు అర్థం కాదు. అందువల్ల వాళ్లకు ఆనందాన్ని పంచదు. విద్వద్దంతపటుత్వం కలిగిన ధీమాన్యులే ఉక్కుశనగల లాంటి చిత్రకవిత్వ పదార్థాన్ని ఆరగించి ఆనందించగలుగుతారు.

కావ్యాలలో సందర్భోచితంగ చిత్రకవిత్వాన్ని ప్రయోగించి పాఠకుల చిత్తకల్హారాలను ఆకర్షించి, వారిలో ఉత్సాహాన్ని కలిగించి చమత్కారాని అందించి ఆహ్లాదపరుస్తారు చిత్రకవితా నైపుణ్యాలైన కవిచంద్రులు.

కవనం నాటకంలా నవరసాలనూ ఆవిష్కరిస్తుంది; చిత్రకవనం సర్కస్‌లా కేవలం అద్భుతరసాన్ని ఆవిష్కరిస్తుంది.

శ్రీ వేంకటేశ్వరస్వామివారికి అంకితంగా స్తుత్యాత్మక చిత్రకవిత్వంగ వెలసిన గ్రంథాలలో ప్రప్రథమస్థానం గణపవరపు వేంకటకవి విరచిత ప్ర.రా.వేం.వి.వి. కాగా ద్వితీయస్థానం విక్రాలశేషాచార్యులవారు విరచించిన శ్రీ వేంకటేశ్వర చిత్రరత్నాకరము.

చిత్రకవిత్వాన్ని స్థూలంగ మూడు రకాలుగ వర్గీకరించవచ్చు. అవి :

1. శబ్దార్థాది చిత్రకవిత్వం – దీనినే సర్వసాధారణంగ చిత్రకవిత్వం అనికూడ అంటుంటారు.

2. బంధకవిత్వం – ఆకారచిత్రాలు, గతిచిత్రాలు (పద్మబంధ, గోమూత్రికా బంధాది చిత్రాలు) కలిగినది బంధకవిత్వం.

3. గర్భకవిత్వం – దీనినే కొందరు గూఢచిత్రకవనం

శ్రీ ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసంలో పూర్వోక్త చిత్రకవన విశేష కళాఖండాలు దర్శనమిస్తాయి. కనుక ఈ ప్రబంధాన్ని *చిత్రకవిత్వ కళామందిరం* అనవచ్చు. ఈ చిత్రకవితా కళామందిరంలోని విశేషాలన్నింటినీ వివరిస్తే అదొక బృహద్గ్రంథమౌతుంది. భారతీయ చిత్రకవన సాహిత్య గ్రంథాలలో ఇదొక బృహత్తర చిత్రకవితా కళామందిరమని

చిత్రకవన పరిశోధకులు గుర్తించినారు.[1] ప్రస్తుతం ప్ర.రా.వేం.వి.వి.లోని చిత్రకవిత్వ విశేషాలను గురించి నామమాత్రంగా వరుసగా తెలుసుకుందాం–

శబ్దాది చిత్రకవిత్వం

కేవలం చిత్రకవిత్వంలో (బంధ, గర్భ కవిత్వాలు మినహా) శబ్దచిత్రం, అర్థచిత్రం, ఉభయచిత్రం అని స్థూలంగ మూడుబేదాలు. ప్ర.రా.వేం.వి.వి.లోని చిత్రకవితావిశేషాలు వివరిస్తే అదొక బృహద్గ్రంథమౌతుంది. ప్రస్తుత గ్రంథం అనుబంధం–6లో చిత్రకవిత్వ సంబంధిత సూచిక ఉంది. ఇక్కడ చిత్రకవనం పేరు, పద్యాదిభాగం, పద్య క్రమసంఖ్య ఉంటుంది.

ఏకాక్షరి : క. కైకోకీకాకెకుకై ... ... – 220
క. లోకాళి లాలిలీలా ... ... – 233

ద్వ్యక్షరి : క. నిను నెమ్మనమున ... ... – 232
ఎత్తుగీతి. మున్నుమునిమనమ్మున ... – 829
సీ. భాభీరు భీభరభారబేరీరేభి ... – 900 (ద్వితీయపాదం)

గుణితం : క. గడిగాటపు గిరిగీముల 153
వ. భవాకారబోద్ధగ మోద్ధారణాభాన

నిరోష్ఠ్యం : రగడ. కలికి కలికి తనాన నానదిగట్టి, గట్టిగ – 268

అచలజిహ్వ : భుజంగప్రయాత. వయోముగ్విభా

నిరోష్ఠ్యాచలజిహ్వ : ప్రగ్విణి. నారదారాధనా

శృంఖలిత వచనరగడ : శ్రీ విహారహార కీర్తితాబ్జపుణ్య – 827

ఆద్యక్షర వృత్తి : ककారాద్యక్షర కం.కలకంఠము – 240

1. తెలుగులో చిత్రకవిత్వము, డా॥ గాదె ధర్మేశ్వర రావు, ప్రచురణ 1986–జనవరి (పుట 38).

అనుప్రాస కందం : తళుకులుగని చిలుకలకొలి కలరులగుది – 310
అనుప్రాస కందం : చిలుకల కొలుకుల బిత్తరి – 267
అనుప్రాసదళ వచనం : అట్టిగట్టున జడుల తుదల మొదలబొదలు–40
అనుప్రాస వచనం : ఇవ్విధంబున నక్కాంతా తిలకంబు – 556
ద్విప్రాస కందం : వనము నిఖిల జనసంజీవనము – 41
ద్విప్రాస కందం : విభవ రమణీయ నాటక – 862
త్రిప్రాస కందం : క్షీబాళి కబరి చెందిర శాబాళిక – 448
దుష్కరప్రాస కందం : వజ్రాభరణ ధరరమా, సజ్రాయత – 887
దుష్కరప్రాస కందం : దంష్ట్రి శరీరమాధవ, దంష్ట్రభినవ – 886
దుష్కరప్రాస కందం : అర్ఖేచరవరదాయక, తర్ఖర – 889
దుష్కరప్రాస శార్దూల : సేర్ష్యాదిత్య విరోధినాథ దళనా – 890
ప్రతిచరణత్రిస్తుబక యమ కనియమసీసం:కవనమా భువనమా–39 అవ.
యమకవచనం : అప్పుడప్పన్నగ నగవిభుండానందమందిరంబైన–52
ఆదియమకం : క. బలుపంది పందికదుపులు – 175
మధ్యయమకం : క. సుందరి గళకుచనాభీ – 312
ఆద్యంతయమకం : క. నాళీకవనాళీ కలనాళీకకువేల పాల – 299
అంత్యయమకం : స్రగ్విణి. పావనాత్మాళి సంపత్ప్రదానాశ్రయా–869
మధ్యాంతయమకం : చ.నిగుడెడిభూతి కాంతిజయ – 342
ద్వ్యయమకం : ఉ. తారలగోరుగేరు వెలితామరగేరుట – 329
త్రయయమకం : చ. పొలతుకజాను కౌనుహరి – 331
చతురక్షరయమకం : ఆలపనంబుతేనె జడియాలపనంబు – 421
అనేకాక్షరయమకం : ఆ. కలికిమెయి మెఱుంగు – 440
యమకం : క. నేనిక నేనిక యౌదలమానిక
యమకం : క. సుందరి దళకుచనాభీ
యమకగీతి : మావిభుండు యశోస్థమా విభుండు
సర్వయమకం : క. నెమ్ములు గమనమ్ములు మనమ్ములు
చతుష్పాద్యమకం : క. కుందరమా విలసనమున కుందరమా
మధ్యయమకం : క. నిగురాలగు మగఱాలను

వర్ణ వృత్తి : శా. వేదోద్ధారక వేదనాద కుతుకా ... 393
మ. కరిసంరక్షణ కామపాలసహితా ... 394
చ. శరధిశయాన శార్ఙ్గధర ... 395
చ. నరసఖ నవ్యరూపనరనాథ ... 396
చ. వరదవరాహరూప వసువాస ... 397

శబ్దచిత్రం : క. అరికుచ జంఘుల మకరి ... 323
సీ. తన సుదర్శన లీల ... 40
తే. నలువనలిన కువలయు ... 328
క. కొమగుబ్బలతోఁ బోర ... 435
సీ. వనితవేనలి జూచి ... 438
తే. సతికి వనజ దర్పణ ... 493

ద్విరుక్త కందం. తళతళమను జెక్కుల ... 355
” క. నకనకని నడుము ... 50
” క. తొకతొకల నుడికి ... 817

త్రిదళయుక్త క. నిగరాల మగఱాల నిగరాలు ... 417
” క. అందపుజడ గందపుమెడ మందపునడ ... 513

ఏకసమాసచిత్ర సీ. కలిగెనా నిప్పుడబ్జ దళగళన్మ కరంద ... 841

సర్వలఘు సీ. నిఖిలసురదనుజ నికరమధిత ... 76
” వచనం. అపుడు సచివుడు గరుడగిరి విభు ... 406
” ద్విరదగతి రగడ. భువిభువిభ భవభవభ ... 899

సర్వ గురువచనం : ఆవేళం దాశ్చర్యారూఢా ... 463
ఛన్న కందం : నమ్రాదిత్యా ధీశా, కమ్రాస్యాస్తేందు – 366

క. మందగమననెమ్మోమునందలి
చరణాద్యంత చతురక్షరనియమ యమకం : కప్పురాలమించు
అనుప్రాసద్వయ మధ్యయమకం : చ. అరికుచతావిమోవితొగరా
తొగరా–433
ద్విపాద పంచమవర్ణయమకం : క. బాలికసిబ్బెపు గుబ్బలు,
తాలసమానములు – 431
యమకసీసం : తులకించువాలుగన్నులు – 439
యమకం : ఆ. ఆకలికిమెయి మెఱుంగు కలికిమెయి మెఱుంగు
యమకం : క. తాననయని చంద్రోపమి తానన
యమకం : సీ. రేలుబగళ్లుదా రేలుబల్ – 460
మధ్యయమకం : క. నావిని యావని తలముననావనితల
యవకత్రయం : చ. అళికచ కుల్కుపల్కుల
యమకం : క. ఈలేమమోవి చెఱకుం బేలే బాలేందు
యమకం : సీ. తరముగుబ్బలు ధరాధరము
యమకం : ఔనెలో నానాట నానాట నీవంటి
యమకం : క. నలినమ్ముల నలినమ్ముల జెలికేల్
యమకం : మ. రమణీ హీరమణి ప్రభాపటలి
యమకం : ఉ. మించును చూపు చూపు విరిమించుగ
యమకం : సీ. వనితమెయి రకమ్ము కనకమ్ము
యమకం : తే. కాంత నగవెంచ దిలజాలగప్పురాల కప్పురాల
యమకం : తే. తమ్ములందును గాజుటద్దమ్ములందు
యమకం : క. ఇలకోయిలకో బలు కొలకులకో
యమకం : పాయము బాలికలకు నవపాయము
యమకం : సీ. ఈవనినిటులుండ నేటికి నేటికి
యమకం : సీ. దరము కంఠంబు మందరము

యమకం : తే. శోభనాభీష్ట దానాభిశోభియైన
యమకం : ఉ. వాలుమెఱుంగుమేని జిగివాలు
యమకం : క. పారావార గభీరయుదారోదారోదారోర్జిత
యమకం : క. ఔరా మాధవయజ్వ కుమారా
యమకం : క. ధారాధర రుచివంశాధారాధర
సర్వత్రయమకం : మ. వలనాంచద్విజ రాజగోత్ర
చతుర్దళయమక చూర్ణిక : శ్రీహరేసర్వలోక శరణ్య సింధో – 875
శ్లేషచిత్రం : సీ. నారీమణి ముఖంబు తారాస్ఫురణమించు
హరిహరాభేద / ద్వ్యర్థి : సీ. అవిరళరుచికలాపవతంసుడగువాని
హరిహరాభేద శ్లేష : సీ. రమణీయ కమలధారణచేరాణించు
త్రిమూర్త్యాత్మక త్ర్యర్థి : క. స్థిరసత్యాసక్తాశయ నరకచ్ఛేదన
హరిహరవర్ణన అనులోమ ప్రతిలోమ : క. మారవిభావా భవన
శ్లేషోద్భాసిత సీసం : కలికివేనలి సోగ గననొంచి పించంబు
శ్లేష : తే. తెలిదళముఱూపుఁజూపుట జలజమగును
భాషాశ్లేష : క. మేలానాయక బలిరాయేలా – 830–39
చతుర్విధ కందం : వనజాయతాక్ష
ఉరగేంద్ర
వినతా
తిరువేంకట
గూఢదశకం : క. ఈధరచంద్రక గురువిభగోధర – 341
గూఢషష్ఠి : సీ. బలభూతిశాంతిరూప వితీర్ణ రణరూఢి – 566
గూఢతృతీయ : సీ. జవరాలి చిరునవ్వు చవిమోవినెమ్మోము – 689
గూఢచతుర్థ (పాదగోపనం) : చ. మెలగిన బాలికన్ రెయితమిన్–230
కావ్యకర్తృ నామగుప్త పూర్వకవిగుప్త సీసం : వెంటాడి యసురుల–867
ద్వితీయోపమానగోపన సీసం : తర్కింప జిక్కని

అక్షరచ్యుతకం : సీ. భూరిపున్నాగంబు
మాత్రాచ్యుతకం : మ. వనమేలా వనమేల
ఇచ్ఛావాక్య సంఘటనం : తే. నమరు మరుగన్న
భాషాచిత్రాలు : తెనుగు మరుగు – సీ. పయ్యరమేపరి
దేశ్యపు తెనుగువచనం.
అచ్చతెలుగు పంచరత్నాలు : సీ. కలిమివాలంటి–223
సీ. తులనేని పెందళ్లు–224
సీ. గుడుసుపాల్‌మబ్బు–225
సీ. చాగపుపొలదిండి – 226
సీ. బలితంపు వలపు – 227
అచ్చ తెలుగుప్రాస : క. చిలుకల కొలుకుల
క. చికిచికి నరసిగ బాములు
క. బాకడిదపుచేకత్తియు
సంస్కృత సీసం : తావకనగజల
అష్టభాషాసీసం : ణాయమాణస్సినీ

కొన్ని పద్యాలు రెండు మూడు చిత్రకవనాలకు ఉదాహరణలుగ ఉన్నవి.

బంధకవిత్వం శ్రీ ప్ర.రా.వేం.వి.వి. చిత్రకవిత్వ కళామందిరంలో బంధకవిత్వ కళసమధికంగ దర్శనమిస్తునిది. ఆ వివరాలు తెలుసుకునేముందు బంధకవిత్వం అంటే ఏమిటో తెలుసుకుందాం –

బంధకవిత్వం అంటే –

ఆత్మ అక్షరం, శరీరం ఒక చిత్తరువు / బొమ్మ. ఇలాంటి అక్షర చిత్రబంధాలను భగవానుడు విశ్వమహాచిత్రకావ్యంలో అసంఖ్యాకంగ రచించినాడు.

విశ్వమంతట వ్యాపించినవాడు విష్ణువు (సర్వం వ్యాప్నోతీతి విష్ణుః) అందుకే సహస్రనామంలో *విశ్వం – విష్ణుః* అనే నామాలు మొట్టమొదట చోటుచేసుకున్నాయి. అంతటా వ్యాపించిన వానికి ఒక ఆకారం లేదన్నమాట. నిరాకారమైన దైవాన్ని కూడ భక్తితో సుందరాకారంగ *'బంధించడం'* భారతీయులకు బాగా తెలుసు.

ఖేదాలన్నిటికీ కారణం భవబంధాలే. అయితే సాహిత్యంలో మాత్రం విద్వాంసులకు అద్భుతరసాన్ని ఆవిష్కరించి మోదాన్ని కూర్చేది *చిత్రబంధాలే,* చిత్రబంధ కవిత్వం అంటే ఏమిటో తెలుసుకుందాం –

పూర్వాలంకారికులు చిత్రబంధాలను గురించి తమ సంస్కృత అలంకారాది గ్రంథాలలో ఎందరో తెలిపినారు. వాటిలో కొందరు తెలిపిన కొన్ని వాక్యాలు –

ఆచార్యరుయ్యక : 'వర్ణనాం ఖడ్గాద్యాకృతిహేతుత్వే చిత్రమ్'
– అలంకార సర్వస్వం – 10

ఆచార్య జయదేవ : 'కావ్యవిత్ ప్రవరై చిత్రం ఖడ్గంబంధాదిలక్ష్యతే'
– చంద్రాలోకః – 5–9

ఆచార్య విద్యానాథ : 'వర్ణనామథ పద్మాద్యాకృతి హేతుత్వముచ్యతే చిత్రమ్' – ఏకావలీ

ఆచార్య విశ్వనాథ : 'పద్మాద్యాకృతి హేతుత్వేవర్ణనాం చిత్రముచ్యతే'
– సాహిత్య దర్పణం – 10–13

సుప్రసిద్ధ పరిశోధకులు యం. కృష్ణమాచారియర్ గారు – 'Bandha is name given to verses in which the letters arranged in the form of sword, car, serpent etc.' – అని (History of Classical Sanskrit Literature - P. 375)

ఇలాటి విషయాలన్నీ పరిశీలిస్తే తెలిసిన సారాంశం – పద్మం, ఖడ్గం మొదలయిన ఆకారాల రేఖాచిత్రాలు నిర్మించి అందులో పద్యాల అక్షరాలను నియమబద్ధంగ కూర్చడం బంధకవిత్వం / చిత్రబంధం.

బొమ్మ పోకడనుబట్టి అంటే బొమ్మయొక్క రేఖాచిత్రంలో కూడలి/ సంగమ స్థానాలలో ఆవృత్తి అయ్యే అక్షరాలను (Repeated letters) ఎంపిక చేసుకుని పద్యరచన సాగుతుంది. అలా రచించిన పద్యాలను బంధకవిత్వం అంటారు. *'బంధకవిత్వం'* అనే పదబంధంలో కవిత్వం శబ్దం *గౌణం.* ఇక్కడ కవిత్వం అంటే పద్యం అని భావించడం సబబు. కవి అంటే పద్యం చెప్పేవాడు అనే భావన ఉండేది. బంధంగా పద్యం ఉంటుంది కనుక దానిని బంధకవిత్వం అన్నారు.

It is a happy marriage of picture and poetry. చిత్రానికీ పద్యానికీ ఉన్న ముడి బంధం. అది ఆనందవివాహబంధం.

అలుమేలుమంగమ్మ వేంకటేశ్వరుల వివాహబంధం ఇతివృత్తంగా ఉన్న ఈ *ప్ర బంధ రాజం* లో విరచితమైన బంధాలను గురించి సంక్షిప్తంగా తెలుసుకుందాం –

ప్రబంధరాజంలో బంధకవిత్వం 830వ 'పద్యంతో ప్రారంభమౌతుంది, 899 రగడతో ముగుస్తుంది. వీటి మధ్యనగల పద్యాలలో అక్కడక్కడ బంధచిత్రాలు దర్శనమిస్తాయి.

ఒకే పద్యం – ఒకే బంధం : ఇలాటి బంధాలకు ఉదాహరణ పద్యాలు 830–38వ పద్యం–ఆందోళికాబంధం, 852వ పద్యం–కటారి బంధం, 875వ పద్యం–శంఖబంధం, 876వ పద్యం–రథబంధం, 877వ పద్యం–ఖడ్గబంధం, 878వ పద్యం–పట్టిసబంధం, 879వ పద్యం–మురజబంధం, 880వ పద్యం–త్రిశూలబంధం, 881వ పద్యం–ఛత్రబంధం, 883వ పద్యం–చక్రబంధం, 884వ పద్యం–నాగబంధం.

ఒకే పద్యం – బహుబంధాలు : ఇలాటి పద్యాలకు ఈ ప్రబంధరాజంలో ఉదాహరణ – 830–36వ పద్యం, వింశతి బంధకందం, 873వ పద్యంలో పుష్పమాలికా, గోమూత్రిక, గుచ్ఛ, హల, ఛత్రబంధాలు ఉన్నాయి. 874వ పద్యంలో చతుర్దళగర్భిత ద్వాదశదళ పద్మబంధం, పాదకాబంధద్వయం ఉన్నాయి. 889–9 రగడలో గోమూత్రిక, పతక, షట్త్రింశతి చక్రబంధాలు ఉన్నాయి.

చిత్రకవిత్వ విలసిత బంధకవిత్వం : బంధకవిత్వంలో ఇతర చిత్రకవిత్వం కూడ చోటు చేసుకున్న పద్యాలు ప్రబంధరాజంలో ఉన్నాయి. ఉదాహరణకు 864వ పద్యం గోమూత్రిక బంధంగా మాత్రమేగాక చక్రవాళ చిత్రరచనగా కూడ దర్శనమిస్తుంది. 873వ కందపద్యంతో పుష్పమాలిక, గోమూత్రిక, గుచ్ఛ, హల, ఛత్రబంధాలు దర్శనమివ్వడమేగాక ఈ కందం నిరోష్ఠ్యంగా కూడ ఉండటం విశేషం.

గర్భకవిత్వ విలసితబంధాలు : 853వ సీసపద్యం మహానాగబంధంగ రచితం. అంతేగాక ఈ సీసంలో మంజరి, ఆటవెలది కూడ గర్భితం. 885 పద్యం స్రగ్ధరతో పుష్పమాలికాబంధం రచితం, అయితే స్రగ్ధరవృత్తంలో కంద, మదనవిలసిత పద్యాలు కూడ గర్భితం. 893వ పద్యం స్రగ్ధరవృత్తంలో కంద, మదనవిలసిత పద్యాలు కూడ గర్భితం. 893వ పద్యం స్రగ్ధరావృత్తంలో అష్టదళపద్మబంధం రచితం, ఈ వృత్తంలోనే విద్యున్మాలావృత్తం కూడ గర్భితం కావడం విశేషం. 830వ సీసపద్యంలో కందం గర్భితం. ఆ కందంలో వింశతిబంధాలు గర్భితం కావడం విశేషం.

ఇవి ప్ర.రా.వేం.వి.వి.లోని బంధకవిత్వ విశేషాలకు మచ్చునకు ప్రస్తావితం *గర్భకవిత్వం* చిత్రకవిత్వంలోని ప్రధాన భాగాలలో గర్భకవిత్వం ఒకటి. మాతృమూర్తిలో శిశువుగర్భితం. వృక్షంలో బీజంగర్భితం. బీజంలోనూ వృక్షం గర్భితం. ఇది పరిణామదశలో కనిపించే వైచిత్రి.

వాక్కులో అర్థం గర్భితం. కావ్యంలో పద్యం గర్భితం. పద్యంలో పాదం గర్భితం. పద్యంలో మరో పద్యం గర్భితం కావడం గర్భకవిత్వం.

తెలుగు ఛందస్సులో ప్రత్యేక ప్రక్రియ గర్భకవిత్వం.[1] పద్యంలోని గణక్రమాన్ని బట్టి ఒక పద్యంలో మరొక పద్యం ఇమిడించవచ్చు. అయితే గర్భితపద్యానికి కూడ యతిగణప్రాసలు సరిపోయేలా పద్యరచన చేయడం ఈ ప్రక్రియలోని కీలకాంశం.

ప్ర.రా.వేం.వి.వి.లోని గర్భకవిత్వ సంబంధితమైన పద్యాలు 28+వచనం1=29. వీటిని వర్గీకరించి భేదాలను గురించి సంక్షిప్తంగ తెలుసుకుందాం –

1 కేవలం గర్భకవిత్వ పద్యాలు : చిత్ర, బంధ కవిత్వాలు లేని గర్భకవిత్వ పద్యాలు కేవలగర్భ కవిత్వ పద్యాలు. ఇవి ఏకపద్య గర్భితకవనం, బహుపద్యగర్భిత కవనం అని రెండు శీర్షికలుగ వర్గీకృతం.

ఏకపద్య గర్భితకవనం : ఒక పద్యంలో ఒకే పద్యం గర్భితం.

1. 'పావనాత్మాళి సం–పత్ప్రదానాశ్రయా
… … … శీలాజయా! – 869*

1. ఆచార్య దేవళ్ల చిన్ని కృష్ణయ్య పర్యవేక్షణలో ఆర్.జి.బాబ్జీ 1988లో *తెలుగులో గర్భకవిత* అనే అంశాన్ని గురించి లఘుసిద్ధాంత గ్రంథాన్ని రచించినారు. ఆ గ్రంథంలో ఏఏ పద్యాలలో ఏఏ పద్యాలు గర్భితం కాగలవో పట్టిక ఇచ్చినారు, ఉదాహరణలూ ఇచ్చినారు. ప్ర.రా.వేం.వి.వి.లోని పద్యాలు కూడ ఆ సిద్ధాంత గ్రంథంలో ఉన్నాయి. చతుర్విధ కందాలు, భాషాశ్లేష కందాలు, అనులోమ విలోమకందాలు మొదలయినవి కూడా గర్భకవితాభేదాలుగ ఆ సిద్ధాంతగ్రంథంలో గ్రహించినారు. ఆచార్య దేవళ్ల చిన్నికృష్ణయ్య అందుకు అంగీకరించినారు.

* పూర్తి పద్యాలను కావ్యంలో సంబంధిత క్రమసంఖ్య దగ్గర చూడగలరు.

పై పద్యంలో 'జయాపావనాత్మాళి – సంపత్ప్రదానా!' అనే పద్యం గర్భితం. స్వగ్విణీవృత్తంలో భుజంగ ప్రయాతవృత్తం గర్భితం. అంటే కేవలం ఒకే వృత్తంలో మరో ఒకే వృత్తం గర్భితం.

2. 'రవిచంద్రనేత్రసుర – రాజవరా!' – 375 అనే ప్రమితాక్షర వృత్తంలో 'రవి చంద్రనేత్ర సురరా–జవరా' అనే కందపద్యం గర్భితం. ఇక్కడ సంస్కృతవృత్తంలో జాతిపద్యం గర్భితం.

3. 'కలువలదొర మానికముల
దళంపు తళుకులనెపుడును – దగలోగొనగన్ – 143 అనే కందపద్యంలో

'కలువలదొర మాని – కములదళంపు
తళుకుల నెపుడును – దగలో గొనగను' అనే ద్విపద గర్భితం. కందం, ద్విపద రెండున్నూ జాతిఛందాలే.

4. 'నిగమకవి పవిహరణ – నిఖిల వివదహరణ' అనే సీసపద్యం (380) లో తురగవల్గన రగడ గర్భితం. ఉపజాతికి చెందిన సీసంలో జాతికి చెందిన రగడగర్భితం.

5. 'ధరణి ధరభరణ తతకర
సరసా శరవర' – (870) అనే జాతి కందంలో –

'ధరణి ధరభరణ – తతకరసరసా
శరవర' – అనే మణిగణనికరవృత్తం గర్భితం

6. 'విరివిగా నెలపండు వెన్నెలలుగాయ' అనే 259 కర్ణాటక చేపదిలో డిండిమవృత్తం ఉంది.*

* డిండిమవృత్తయుక్తంగ చౌపది ఉందనటం పరిశీలించవలసి ఉంది.

ఇక ఒక పద్యంలో రెండు అంతకన్న ఎక్కువ పద్యాలు గర్భితమైన వాటిని గురించి తెలుసుకుందాం –

1. "నరసఖ నారశాయి నరనాథ నతామర నారదస్తుతా' – 844 అనే చంపకమాల వృత్తంలో –

'నరనాథ సతామర – నారదస్తుతా' – అనే శ్లోకం

'నారదస్తుత నరనాథ – నారశాయి' – అనే గీతిపద్యం గర్భితాలు.

2. 'పంకజ దళ నిభలోచన – శంకాభా మునిహృదయ సతతవిహారా' అనే భాస్కరవిలసిత వృత్తం (847)లో 'పంకజదళనిభలోచన' అనే కందం, 'లంకృత మణిగణభూషణ' అనే రెండవకందం గర్భితం.

3. 'నలిననయన సదయజలధి వరవాగు

జలదళచణ ఘనాఘన రుచిలలిత శుభాంగా' అనే లయవిభాతి (381)లో 'సదయజలధి వరవాసక' అనే కందం, 'నదరజలజ భవపాలన' అనే మరోకందం వెరసి రెండు కందాలు గర్భితంగా ఉన్నాయి. ఒక ఉద్ధురమాలా వృత్తంలో రెండు కందాలు గర్భితం.

ఇక గర్భ కవిత్వంలోనూ చిత్రకవిత్వం ఉండే పద్యాలను తెలుసుకుందాం – 854వది గణసమకదండకం. 'జయహరి గిరిపా... పయోముగ్విభా... నారదారాధనా... నమస్తే హరే!' ఈ సమగణ దండకంలో– 'పయోముగ్విభాభవ్య – బాబాగ్ని భావా!' – అనే భుజంగ ప్రయతవృత్తం గర్భితం. అలాగే –

'నారదా రాధనా – నారతాహ్లాదితా' – అనే స్రగ్విణీవృత్తం గర్భితం. అంటే ఒక ఉద్ధురమాలా వృత్తంలో రెండు వృత్తాలు గర్భితం. గర్భితమైన రెండువృత్తాలు కూడ శబ్దచిత్రాలతో రచితం. మొదటివృత్తం అచలజిహ్వ ఓష్ఠ్యవర్ణాలతోను, రెండవవృత్తం నిరోష్ఠ్య చలజిహ్వాక్షరాలతోను రచితం.

901వ పద్యం సీసం. ఆ పద్యం –

'వారణా వారణా వక్రసన్నక్రసత్పాదనా పాదనాగ్రారధార' అనే పాదంతో ప్రారంభమౌతుంది. ఈ పద్యంలో –

వారణా వారణా వక్ర సన్న క్రస – (త్కార) అనే స్రగ్విణీకృత్తం గర్భితం, అలాగే 'వక్రసన్నక్రస త్పాదనాపాద' అనే మంజరి కూడ గర్భితం.

'సారహంకార సం – సారధామార' అనే ద్విపద కూడ గర్భితం. అంటే ఉపజాతికి చెందిన సీసంలో ఒక వృత్తం, జాతికి చెందిన ద్విపద, ఉపజాతికి చెందిన మంజరి, ఉద్ధురమలావృత్తాలకు చెందిన దండకం గర్భితం. గర్భిత ద్విపద ముక్తపదగ్రస్తం చిత్రకవితలో భాగం.

829 'పూతనా దానురభ్రాతృ సంత్రాణసూర్య ప్రకాశాకృతీయప్రమేయ' అనే సీసంలో గర్భితంగ 'సురభ్రాతృ సంత్రాణ – సూర్యప్రకాశా!' అనే భుజంగ ప్రయాతవృత్తం, 'భ్రాతృసంత్రాణ సూర్యప్రకాశాకృతీ' అనే స్రగ్విణీవృత్తం గర్భితం. సీసపద్యంలోని ఎత్తుగీతి 'మున్ను ముని మనమ్మున నెమ్మినోమి' అంటూ ద్వ్యక్షరిగ రచితం. ద్వ్యక్షరి చిత్రకవిత శబ్దచిత్ర సంబంధి. సీసపద్యం దండకరూపంగ విరచితం.

379. క. మారవిభావా భవన ప
చార ధరజ యాదరవని – జనునుత యజరా
వారధి ధర పరపురహర
సారగ కజరామ సువన జనయన జేజే.

ఈ కందంలో మరొక కందం గర్భితం. పద్యాన్ని విలోమక్రమంగ చదివితే మరొక గర్భిత కందపద్యం ఉంటుంది. ఆ పద్యం –

క. జేజే నయనజ నవసుమ
రాజకగరసార హరపుర పరదధీరవా

రాజయ తను నజనివరద
యాజర ధర చాపనవభవాభావిరమా!

ఇలాంటి పద్యాన్ని అనులోమ విలోమ చిత్రపద్యం అంటారు.

4. 'మహితనానాముని మండలీవిరచితాహీనాతివేల్ల త్ప్రవానుగంగ' అనే సీసపద్యం 832లో –

'హితనానా మునిమండలీ విరచితౌ' అనే మత్తేభవిక్రీడిత వృత్తం', 'నిరుపమకృపా' ఒక వృత్తపద్యం, ఒక జాతిపద్యం గర్భితం.

5. శ్రీవైకుంఠమందలి వాసుదేవునకు మ్రొక్కు... కరిమేషమహిష... యమరప... భక్తజనవ్రాతం బిట్లని స్తుతియించె' అనే వచనం 902లో 'కరిమేష మహిష నృమకర' అనే కందం, 'యమరప కుశలమే' అనే కందం అనగా రెండు కందాలు గర్భితం. వచనంలో రెండు జాతిపద్యాలు గర్భితం.

6. 'శ్రీలోలాచంద్రాలయ చేలాశ్రితసురచయ తమజిత సజలఘనా' అనే సరసిజ వృత్తపద్యం 840లో 'శ్రీలోలా చంద్రాలయచేలా' అనే నవాక్షరపాద సమవృత్తం, 'శ్రీలోలాచంద్రాలయ' అనే కందం, 'బాలార్కాభా శైలద' అనే మరొక కందం, 'శ్రితసురచయ తనుజిత సజలఘనా' అనే మణిగణ నికరవృత్తం – అంటే మొత్తం నాలుగు పద్యాలు గర్భితం. ఒక వృత్తంలో రెండు వృత్తాలు రెండు జాతిపద్యాలు వెరసి నాలుగు పద్యాలు గర్భితం.

7. 'సారసోద్భవ శర్వసన్నుత సారవారణ రక్షణా వసురమ్యనేత్ర' అనే సీసపద్యం 843లో 'సారసోద్భవశర్వ – సన్నుతసార' అనే ద్విపద, 'సారసోద్భవ శర్వసన్నుత – సారవారణ రక్షకా' అనే మత్తకోకిల వృత్తం, 'వసురమ్య నేత్ర తతరూపసార' అనే కందపద్యం, వెరసి మూడుపద్యాలు గర్భితం. అంటే ఒకే సీకంలో రెండు జాతిపద్యాలు (ద్విపద, కందం), ఒక వృత్తం వెరసి మూడు పద్యాలు గర్భితం.

8. 'సవినయాచార తత్పర మహావేదాంత విద్వద్వందితాదేవ' అనే సీసపద్యం (831)లో 'వినయాచారవిచార' అనే మత్తేభవిక్రీడిత వృత్తం, షడరసమవృత్తం, 'గురుతర దయాసముజ్జ్వల' అనే కందం, మొత్తం మూడుపద్యాలు గర్భితం. అంటే ఒక ఉపజాతి పద్యంలో రెండువృత్తాలు, ఒక జాతిపద్యం వెరసి మూడు పద్యాలు గర్భితం.

9. క. [1]వనజాయతాక్ష! వాసవ
[3]వినుతా! [2]యురగేంద్రశయన! విశ్రుతచరితా!
వనధీ! [4]తిరువేంకటేశ! వారణవరదా!

పై పద్యంలో 1, 2, 3, 4 అంకెలు గల పదాలనుంచి పద్యం ప్రారంభించి వరుసగా పద్యమంతా చదివితే 4 కందపద్యాలు ఉంటాయి. అంటే ఒక కందంలో మరొక మూడు కందాలు వెరసి చతుర్విధకందాలు.

830–39. ఒకే పద్యంలో సంస్కృతశ్లోకం, తెలుగు పద్దెం గర్భితమయ్యేలా భాషాశ్లేష కందం –

క. మేలానాయక బలిరా
యేలా చలమానగానదేరాలి వల
న్నీలాగీ తీరగునా
వేలముదయ కావగదర వేంకటరమణా![1]

పై కందాన్ని తెలుగు పద్యంగ చదివితే అర్థం సుగమం. అయితే ఇది సంస్కృత శ్లోకమైతే ఎలా అర్థాలను సాధించవలె –

1. ఈ పద్యాన్ని చౌషష్ఠిసీసం 830 (808)లో చేర్చినారు. అయితే ఆ సీసపద్యానికీ ఈ పద్యానికీ అక్షరాలు సరిపోవు. పూండ్లవారు కూడ ఈ విషయం గుర్తించినారు. అయితే సూటిగ ఈ విషయాన్ని చెప్పలేదు.

వేలానాయక, మా= లక్ష్మికీ, ఇలా= భూమికీ, నాయక= ప్రభువైనవాడా! బలిరా, బలి= బలివద్ద నుండి, రా= గ్రహించినవాడా!, ఏలా చల మానగానదేరాలివలత్, ఏలా= ఏలకి తీగెలచేత, అచల= నిశ్చలమైన, మ= కాంతియే, అ= భూషణంగ కలిగిన, నగ= పర్వతం యొక్క, అ= అంగణమందలి, నద= నదం యొక్క, ఇరా= జలం యొక్క, ఆలి= సమూహమందు, వలత్= సంచరించువాడా!, నీలాగీతరగు, నీలా= నీలాదేవి యొక్క, గీతి= గానాన్ని, ఇర= ప్రేరేపించినట్టి, గు= వాక్కు కలిగినవాడా!, నావేల ముదయ, నా= జ్ఞానంచేత, అవేల= అధికమైన, ముత్= సంతోషం కలవారలకు, అయ= శుభావహమైనవాడా!, కావగదర, క= బ్రహ్మయొక్క, అవ= రక్షణంగ, గ= పొందిన, దర= శంఖం కలవాడా!, వేంకటరమణ= వేంకటనాయకా!, అ= విష్ణువా!

గర్భకవిత్వంలో బంధకవిత్వ చిత్రాలు

830 చౌషష్టి సీసంలో 41 పద్యాలు గర్భితం. అవి – వృత్త, జాతి, ఉపజాతి, గేయసంబంధితాలు. ఈ సీసపద్యంలో వింశతి (20) బంధకందం గర్భితం. ఈ కందంతో ఇరవై బంధాలు ఏర్పడతాయి. బహువిధ చిత్రకంకణ బంధాలు, సర్వతోభద్ర, ఆందోళికాబంధం⁺ మొదలైనవి సీసంలో గర్భితం.

848వ చంపకమాల పద్యంలో ప్రమితాక్షరి, కందం గర్భితం అంటే ఒక వృత్తంలో మరొక వృత్తం, మరొక జాతిపద్యం గర్భితం. ఈ చంపకమాలా వృత్తం నాగబంధం కూడ.

849. ఇది చతుష్కందం. అంటే ఒకే కందం నాలుగు కందాలుగ విరచితం. చతుష్కందాలలోని మొదటి రెండు కందాలు గోమూత్రికాబంధాలుగ కూడ నిబంధితం.

853 సీసపద్యంలో మంజరి, ఆటవెలది గర్భితం. కాగా ఈ సీసం మహానాగబంధంగ కూడ నిబంధితం.

885. స్రగ్ధరావృత్తంలో కందం, మదనవిలసిత వృత్తం గర్భితం, ఈ స్రగ్ధర పుష్పమాలికాబంధంగ కూడ విరచితం.

892. ఇది స్రగ్ధరావృత్తం. ఈ వృత్తంలో విద్యున్మాలావృత్తం గర్భితం. ఈ స్రగ్ధరావృత్తం అష్టదళపద్మ బంధంగ కూడ విరచితం.

ప్ర.రా.వేం.వి.వి. లోని గర్భకవిత్వంలో అనేక పద్యాలు గర్భితం కావడంతోపాటు, చిత్రకవిత్వం, బంధచిత్రాలు కూడ వాటిలో చోటు చేసుకోవడం విశేషం.

ప్ర.రా.వేం.వి.వి. సాహిత్య ప్రపంచంలో 'చిత్రకవితా కళామందిరం'గా వేంకటేశ్వరస్వామి వారిని కీర్తిస్తూ భాసిస్తూనే ఉంటుంది.

కోశగ్రంథం

ప్ర.రా.వేం.వి.లో అనేక విషయాలకు సంబంధించిన పదాలు ఉన్నాయి. వాటిలో కొన్ని అపూర్వమైనవి కూడ. సమగ్రమైన తెలుగుభాషా కోశనిర్మాణానికి ఈ పదాలు ఉపయుక్తాలు. అలాటివాటిని క్రమంగ ఇవ్వడమైనది. ఆయా విషయాలకు సంబంధించిన పదాలు సంబంధిత పద్యం/వచనంలో చూడవచ్చు. అందుకోసం సూచికలో సంబంధిత పదాలు గల పద్య/వచన క్రమసంఖ్య ఇవ్వబడింది. ఈ సూచిక సమగ్రం కాదు, విస్తరభీతిచే మాదిరికి కొన్ని మాత్రమే ఇవ్వబడినవి.

అశుభశకునాలు	...	ప్ర.రా.వేం.వి.	–781 పద్య.
ఆభరణాలు (18)	...	”	–623 పద్య.
కవిత్రయం (3)	...	”	–16 పద్య.అవ.
గ్రహాలు (9)	...	”	–32 అవ.
చేపలు (13)	...	”	–200 పద్య
డేగలరకాలు (6)	...	”	–196 పద్య

దర్శనాలు (6)	...	”	-577 వచన.
దశావస్థలు (10)	...	”	-571 పద్య.
దివ్యతిరుపతులు (108)	...	”	-902 వచన.
నమస్కార పర్యాయపదాలు	...	”	-881 వచన.
నిధులు (9)	...	”	-31 అవ.
నియోగులు (72)	...	”	-79 వచన.
పురాణాలు (18)	...	”	-577 వచన.
పక్షిజాతులు (36)	...	”	-244 పద్య.
పచారణ్య వ్యాపారాలు (32)	...		
పీతాంబరాలు (14)	...	”	-623 పద్య.
బాలక్రీడలు (24)	...	”	-632 పద్య.
భక్ష్య భోజ్య లేహ్య చోష్య పానీయాలు (91)		”	-115 వచన.
మదాలు (8)	...	”	-577 పద్య.
రత్నాలు (9)	...	”	-32 అవ.
రాగాలు పురుష	...	”	-95 పద్య.
రాగాలు స్త్రీ (24)	...	”	-97 పద్య
రాగాలు నపుంసక (32)	...	”	-99 పద్య.
రాజులు (16)	...	”	-572 పద్య.
వగపైరులు (104)	...	”	-115 వచన.
వన్యమృగాలు (18)	...	”	-208 పద్య.
విద్యలు (64)	...	”	-277 వచన.
వృత్త పద్యనామాలు (120)	...	”	-2 వచన.
శుభశకునాలు ...	...	”	-782 పద్య.
షట్చక్రవర్తులు (6)	...	”	-235 పద్య.
సంగీతవాద్యాల పేర్లు	...	”	-93 పద్య.

పూర్వకవికృతపద్యాచర్వణం

మునుపటి కవులు రచించిన పద్యఫలాలను బాగ నమలి/భక్షించి అలాటి/అలాగే పద్యాలను రచించి ప్ర.రా.వేం.వి.వి.లో అందించినారు గణపవరం వారు. ఈ విషయాన్ని ప్ర.రా.వేం.వి.వి. కావ్యావతారికలో చివరి వచనంలో *‘చిరంతనాంధ్ర ప్రబంధ జాలంబుల కాలవాలంబును’* అని చెప్పటం సునిశితంగ పరిశీలిస్తే ఫలితాంశంగ ప్ర.రా.వేం.వి.వి. ఒకవిధమైన సంకలన గ్రంథమని తెలియవస్తుంది. సంలన గ్రంథరాజం కనుకనే దీనికి ప్రబంధరాజం అని గ్రంథనామ ప్రారంభంలోనే పేర్కొన్నాడు కవి. సంకలన ప్రబంధరత్నాకరం, ప్రబంధరత్నావళి మొదలయిన గ్రంథాలవలె సంకలనం కాదు. ఇది పూర్వకవుల కవితాచర్వణ సంకలనం. మొదటినుంచి తెలుగులో గల ప్రబంధాలలోని పద్యాలు/పాదాలు యథాతథంగ, చిరుమార్పులతో, బింబకల్పన పద్ధతిలో అంటే పూర్వ పద్య పాదాలలోని పదాలను మార్చి పర్యాయపదాలతో లేదా పద్య ఛందస్సును మార్చి రచించడం. భావగ్రహణ రూపకంగ పూర్వకవుల కావ్యాలలోని పద్యాలు ప్ర.రా.వేం.వి.వి.లో సంకలితం కనుక దీనికి ప్రబంధరాజం అనే పేరు కావ్యనామ ప్రారంభంలోనే కవి పేర్కొన్నారు. అయితే ప్రబంధ రత్నాకరాది సంకలగ్రంథాలవలె మూలపద్య రచన చేసిన కవి పేరుగాని ఆ పద్యం గల కావ్యం పేరుగాని గణపవరం వారు పేర్కొనలేదు. వాటిని లోతైన పరిశీలన దృక్పథంతో పాఠకులు గుర్తించగలగాలి. ఇది పాఠకులందరకూ సాధ్యమైన పనికాదు. ఎందుకంటే బహుగ్రంథ పఠనం, పరిశీలనం చేసిన వారికి మాత్రమే అది సాధ్యం. అందుకే గణపవరం వారు ప్ర.రా.వేం.వి.వి. అవతారికలోని 64వ వచనంలో *విద్యాధికులకు హృద్యంబు* అని చెప్పినాడు. ప్ర.రా.వేం.వి.వి.లోని పద్యాలు ఏఏ పూర్వకవుల పద్యాలకు అనుకరణమో గుర్తించి పేర్కొంటే అదొక బృహత్పరిశోధన గ్రంథమౌతుంది. ప్రస్తుతం ఏఏ పూర్వకావ్యాల నుంచి ప్ర.రా.వేం.వి.వి.లోని

పద్యాలు స్వీకరించి సంకలనం చేసినాడో కేవలం కావ్యనామ సూచికను కొంత దిగువన అందించడమైనది –

ప్ర.రా.వేం.వి.వి.లో పూర్వకవికృత కవితాచర్వణం

మంచెన – కేయూరబాహు చరిత్రం
ఎఱ్ఱన – నృసింహపురాణం
నాచన సోమన – ఉత్తర హరివంశం
చిమ్మపూడి అమరేశ్వరుడు – విక్రమసేనం
హుళక్కి భాస్కరాదులు – భాస్కర రామాయణం
వేములవాడ భీమకవి – చాటువు
శ్రీనాథుడు – చాటువు, పలనాటి వీరచరిత్ర
జక్కన – విక్రమార్క చరిత్ర
వల్లభామాత్యుడు – క్రీడాభిరామం
పిల్లలమర్రి పినవీరభద్రుడు – శాకుంతలం
నందిమల్లయ ఘంటసింగనలు – వరాహపురాణం
మొల్ల – రామాయణం
కొరవి గోపరాజు – సింహాసన ద్వాత్రింశిక
హరిభటు – ఉత్తర నారసింహపురాణం
అల్లసాని పెద్దన – మనుసంభవం
శ్రీకృష్ణదేవరాయలు – ఆముక్తమాల్యద
అయ్యలరాజు రామభద్రుడు – రామాభ్యుదయం
పింగళి సూరన – కళాపూర్ణోదయం, ప్రభావతీ ప్రద్యుమ్నం
తెనాలి రామకృష్ణ – ఉద్భటారాధ్య చరిత్రం
భట్టుమూర్తి – కావ్యాలంకార సంగ్రహం, వసుచరిత్ర, హరిశ్చంద్ర నలోపాఖ్యానం
పొన్నిగంటి తెలగన్న – యయాతి చరిత్ర

తెనాలి రామభద్రుడు – ఇందుమతీపరిణయం
తరిగొండ మల్లన – చంద్రభాను చరిత్రం
ప్రౌఢకవి మల్లన – రుక్మాంగద చరిత్రం
రఘునాథ నాయకుడు – వాల్మీకి చరిత్రం
పసుపులేటి రంగాజమ్మ – మన్నారు దాసవిలాసం
ధరణి దేవుల రామయమంత్రి – దశావతార చరిత్రం
కట్టా వరదరాజు – రామాయణం, శ్రీరంగ మాహాత్మ్యం
చింతలపల్లి ఛాయాపతి – రాఘవాభ్యుదయం
మోచర్ల నన్నయ – సాంబోపాఖ్యానం

ఇంకా కొన్ని కావ్యాలు ఉన్నాయి, విస్తరభీతిచే పేర్కొనలేదు. ఇక కొన్ని పద్యాలనుమాత్రం అనుకరణ విధానం తెలుపుటకు ఉదాహృతం

క. ఔరా! యోబనృపాలకు–మారా! మనుమదనసమర–మాధుర్యుఁడవై
ధీరా! నృసింహ కూడితి–మా రామను మదనసమర–మాధుర్యుడవై 1
– నరసభూపాలీయం

క. ఔరా! మాధవయజ్వ కు–మారా! మనుమదనసమర మాధుర్యుఁడవై
ధీరా వితార్య యేలితి–మారామనమదనసమర–మాధుర్యుఁడవై
– ప్ర.రా.వేం.వి.వి.

తే. ఆత్మఁబ్రహ్లోదు రుక్మాంగ–దాంబరీషు, శౌనకవ్యాసుశకపరా–శరవిభీష
ణార్జున వసిష్ఠపుండరీ–కాఖ్య భీష్మ, దాల్భ్య నారదముఖ్యుల–దలఁతుభక్తి 2
– హంసవింశతి 1–19

క. స్మరియింతు నారదుఁబరా–శరు రుక్మాంగదువసిష్ఠ–శౌనకు దాల్భ్యు
న్నరుఁబుండరీకు శుకునం–బరీషుబ్రహ్మోదుభీష్మ–వాసుదనుజపున్
– ప్ర.రా.వేం.వి.వి. 14 అవ.

మ. ఎకతాళంబున వీరమద్దెళరవం–బేకంబుగానట్టువాల్
ధికతో తొత్తక ఝంకు ఝంకు కిణతాం–ధిత్తాంగి నాలోధికం

ధిక తత్తెయ్యదిధిక్కు ధిక్కు ధికతా–ధిత్తాది తాళంబులన్
కకుబంతంబులు మారుబల్కుకొనగో–ల్గశ్యందమున్నాడఁగన్. 3
– శ్రీరంగ మాహాత్మ్యము 4–161

మ. ఎకతాళంబున వీరమద్దెళరవం–బేగంబుగానట్టువుల్
ధికతోం తత్తక ఝుంకు ఝుంకు కిణతాం–ధిత్తాంకియల్లో ధికు
ద్ధికు తత్తెయ్యది ధిక్కు ధిక్కు ధికతా–ధిత్తాది తాళంబులన్
గకుబంతంబుల మాఱుబల్కు కొనుగో–ల్గన్నట్ట నప్పట్టునన్. 3
– ప్ర.రా.వేం.వి.వి. 96

సీ. పద్మరాగార్క ప్ర–భా భయానకములు, హిమకరతారాద్భు–తముషటించి
నీలాప్తగురుచక్ర–నిభరౌద్రగతిమించి, శంఖవజ్రోత్తమో–జ్జ్వలత నవ్వి
విద్రుమాళి ముకుంద–వీరకేతువుమీఱి, కుందతారామంద–కోపమూని
రక్తాంగవరపుణ్య–రాగభీభత్సమై, కలివిదూరజిసూత్ర–కచ్ఛపాసి

తే. వక్తరుచులను గరుణించి–వసుధవెలయు,
తనప్రతాపయశంబులఁ–దనరువిబుధ
నుతమహాపద్మగోమేధి–కతరళస్ర,
గంగశృంగారుఁడగువేంక– టాద్రివిభుఁడు 4
– బహుళాశ్వ చరిత్ర 1–44

సీ. పద్మాప్త విద్రుమ–ప్రభగరుణగనిహి; మకరతశృంగార–మహిమ వెలసి
ఘననీల గురుమణి–ఖగరౌద్ర తనుగేరి, శంఖజకవుల హా–స్యంబుఁజేసి
క్ష్మాజ విదూరజౌ–ఘముకుందభయమిడి, కృతవజ్రవరతమఃస్థితిశమమయి
బుధపుష్య రాగసా–ద్భుతకచ్ఛఁబరగించి, భానీలకుందభీ–భత్సమందఁ

తే. దగిమహా పద్మగోమేధి–కగరిమహర, వీరకేతుద్యుతి జయించి–మేఱువేఱి
నీప్రతాపంబు సత్కీర్తి–నెగడెనౌర, యప్పయామాత్య కవివేంక–టార్య వర్య
– ప్ర.రా.వేం.వి.వి. 32 అవ.

పాండిత్య ప్రకర్ష

ప్రతి పద్యచమత్కృతిగా, ప్రతిపదమూ ప్రౌఢంగా ఉండేలా కృతిని రచించగల సర్వసమర్థుడు గణపవరపు వేంకటకవి, బహువిధాలంకారాలతో పరిపూర్తిగా చెలువలరారి, కమనీయమైన శబ్దసంగతులు కలిగి, వృత్త సౌభాగ్యం సద్వృత్తిరూఢిగా ఉండి, బహుళార్థ సంగ్రహమైన భావంతో చిత్రబంధాల సోయగాలతో లలిత కలధ్వనులతో, జాతివార్తలు – పాకరీతులు శయ్యలు బాగా ఉండి, సుధీజన రంజకంగా దర్శనమిచ్చే కవితాంగనారత్నం కలవారు వేంకటకవిగారు.

ఇలువేలుపు వేంకటేశ్వరుని మహిమతో నవనవోన్మేష వర్ణనలు చేసి ప్రతిభల గల కవివర్యునిగ విరాజిల్లిన పండితవర్యుడు వేంకటకవివర్యుడు.

లక్షణ, లక్ష్య శబ్దార్థ చిత్రరాజిత కవితాసామ్రాజ్యాన్ని పాలించినవారు గణపవరపు వేంకటకవి గారు.

విన్నకోట పెద్దనార్యులవారి లక్షణజ్ఞత, శబ్దశాసనుని శబ్దశుద్ధి, ప్రబంధపరమేశ్వరుని అర్థమహిమ, ఉభయకవి మిత్రుని పదలాలిత్యం, శ్రీనాథుని వార్తాప్రసిద్ధి, నాచన సోముని భూరికాఠిన్యం, బమ్మెర పోతనగారి బహుయమకచిత్ర నైపుణ్యం, మల్లయ మనీషి చిత్రాలు, పింగళి సూరన శ్లేష, ఆంధ్రకవితాపితామహుని అల్లికబిగి, ముక్కు తిమ్మన తేట, రామరాజభూషణుని అలంకృతి కలిగిన కవిపండితవర్యులు వేంకటకవి. త్రింశత్కృతులు రచించిన సుధీశాలి. ఆశు, మధుర, చిత్ర, విస్తర చతుర్విధ కవనాలు చెప్పగల మేటి వేంకటకవి. అవధానాలు చేసినారు, నిఘంటువులు నిర్మించినారు. బహువిధ చమత్కారబంధురంగా సుందరంగా సత్కవన వైభవంగా పాండితీమండనంగా ప్ర.రా.వేం.వి.వి. రచించినారు వేంకటకవి.

చిత్ర, బంధ, గర్భ కవిత్వ కళామందిరంగ భాసించే ప్ర.రా.వేం.వి.వి. వంటి గ్రంథం తెలుగులో నభూతో నభవిష్యతి.

ఇందాక తెలిపిన విషయాలు తక్కువగానే ఉన్నాయి, తెలుపవలసినది ఎంతో ఎక్కువగానే ఉంది; అయితే విస్తరభీతివల్ల విరమణ.

వేంకటకవి గారి పాండిత్య ప్రకర్ష ప్ర.రా.వేం.వి.వి.లోని ప్రతి పద్య/గద్య రత్నంలోను దర్శనమిస్తుంది.

వేంకటకవిగారు జీవితంలో చేసిన బృహద్రచనలు రెండు – 1. సర్వలక్షణ శిరోమణి – లక్షణగ్రంథం, 2.ప్ర.రా.వేం.వి.విలాసం – లక్షణ గ్రంథం. ఇవి కవిగారి పాండితికి నిలువుటద్దాలు.

వేంకటకవి కవనవైభవానికి పాండిత్య ప్రకర్షకు వందనాలు.

లక్షణగ్రంథం – లక్ష్యగ్రంథం :

సర్వలక్షణ శిరోమణి – ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసం

తెలుగు సాహిత్యంలో ఛందోవ్యాకరణాలంకారాదులను గురించి తెలియజేసే సర్వసమగ్రమైన బృహద్గ్రంథం లేదు. అంతటి గొప్ప లక్షణగ్రంథం, దానికి లక్ష్యగ్రంథం రచించాలంటే విద్వత్పండిత పరిశోధకవర్యులు విశేష పరిశ్రమచేసి రచన సాగించాలి. అలాటి పరిశ్రమ చేసిన మహావిద్వన్మణి, కవిరత్నం గణపవరపు వేంకటకవి.

గణపవరపు వేంకటకవి *సర్వలక్షణశిరోమణి* అనే బృహద్రచనను పది ఉల్లాసాలుగ రచించినారు. దాని లక్ష్య గ్రంథంగ ప్రబంధరాజవేంకటేశ్వర విజయవిలాసం రచించినారు.

సర్వలక్షణ శిరోమణి పది ఉల్లాసాలుగల లక్షణగ్రంథం. దాని స్వరూపం ఇలా ఉంటుంది –

క్రమ సంఖ్య	ఉల్లాసం	విషయం	లభ్యాలభ్య ముద్రితా ముద్రిత వివరాలు
1.	ప్రథమోల్లాసం	గణయతిలక్షణ సీసమాలిక	ఆంధ్రప్రయోగరత్నాకరములో కలదు.[1]
2.	ద్వితీయోల్లాసం	అభినవాంధ్ర నిఘంటువు (వేంకటేశాంధ్రము)	ముద్రితం[2]
3.	తృతీయోల్లాసం	ఆంధ్రకౌముది (వ్యాకరణము)	ముద్రితం[3]
4.	చతుర్థోల్లాసం	షట్ప్రత్యయ ప్రస్తారసరణి ఇర్వదారుఛందముల వచనం	అలభ్యం[4]
5.	పంచమోల్లాసం	నిఖిలరేఫరకారనిర్ణయ పద్ధతి	అసమగ్రలిఖిత ప్రతిలభ్యం[5]
6.	షష్ఠోల్లాసం	కవితాలక్షణము కావ్యలక్షణము	వీటిలో ఏ ఉల్లాసంలో ఏ రచన ఉందో తెలియదు[6]
7.	సప్తమోల్లాసం	నాయికానాయక లక్షణము	
8.	అష్టమోల్లాసం	కావ్యదోష ప్రకరణము	
9.	నవమోల్లాసం	రసమంజరి (రసప్రకరణం)	
10.	దశమోల్లాసం	ద్విరూపకోశము	సమగ్రంగ లభ్యం, లిఖితప్రతి[7] అముద్రితం

1. ఇది ఆంధ్రప్రయోగరత్నాకరము లిఖితప్రతిగ ఉంది.
2. చూడు : అనుబంధం-6లో 12వ క్రమసంఖ్య.
3. చూడు : అనుబంధం-6లో 13వ క్రమసంఖ్య.
4. చూడు : అనుబంధం-6లో 16, 17వ క్రమసంఖ్య.
5. చూడు : అనుబంధం-6లో 15వ క్రమసంఖ్య.
6. చూడు : ఈ రచనలు అలభ్యం. ఇవి ఏ ఉల్లాసాలలో ఏది ఉందో తెలియదు. అయితే 6-9 ఉల్లాసాలలో ఈ రచనలు ఉండాలి.
7. చూడు : అనుబంధం-6లో 19వ క్రమసంఖ్య.

గణపవరపు వేంకటకవి సంకల్పించి రచించిన సర్వలక్షణ శిరోమణి సంపూర్ణంగ లభించడం లేదు. అయితే దీనికి లక్ష్యగ్రంథమైన ప్ర.రా.వేం.వి.వి. మాత్రం ప్రస్తుతం లిఖితప్రతులు లభించడమేగాక, (ప్రస్తుత ప్రతితో) మూడు పర్యాయాలు ముద్రితమైన ప్రతులు కూడ ఉన్నాయి.

సర్వలక్షణ శిరోమణి (స.శి)లో లభించిన ఉల్లాసములను లక్ష్యగ్రంథమైన ప్ర.రా.వేం.వి.వి.తో సరిచూసి పరిశీలించవలసి ఉంది. ఆ పరిశీలన ఇంతవరకు ఎవరూ చేయలేదు, ఊహించనూ లేదు.

స.శి.లో ప్రథమోల్లాసంగా ఉండిన గణయతి ప్రాసలక్షణ సీసమాలికలోని లక్షణాలతో ప్ర.రా.వేం.వి.వి.లో లక్ష్యంగా ఉన్నవాటిని పరిశీలించవలసి ఉంది.

న.శి. ద్వితీయోల్లాసంలోని అభినవాంధ్ర నిఘంటువు (వేంకటేశాంధ్రము) లోని పదాలకు ప్ర.రా.వేం.వి.వి.లో లక్ష్యంగా ఉన్న ప్రయోగాలు పరిశీలించవలసి ఉంది.

స.శి. తృతీయోల్లాసంలోని ఆంధ్రకౌముది వ్యాకరణ లక్షణాలను ప్ర.రా.వేం.వి.వి.లోని లక్ష్యాలతో పరిశీలించవలసి ఉంది.

స.శి. చతుర్థోల్లాసం అలభ్యం.

స.శి.లోని పంచమోల్లాసమైన నిఖలరేపు రకారనిర్ణయం అసమగ్రంగా లభ్యం. లభ్యమైన దానిప్రకారం ప్ర.రా.వేం.వి.వి.లోని రేపురకార ప్రయోగ లక్ష్యాలతో సరిచూడవలసి ఉన్నది.

స.శి.లోని షష్ఠ, సప్తమ, అష్టమ, నవమ ఉల్లాసాలు – కవిలక్షణ, కావ్యలక్షణ, నాయికా నాయక లక్షణ, కావ్యదోష ప్రకరణ, కావ్యదోష ప్రకరణ, రసమంజరి రచనలు అలభ్యం.

స.శి. దశమోల్లాసంలోని ద్విరూపకోశం లభ్యం. అయితే అముద్రితం. దీని లిఖితప్రతిలోని ద్విరూప పదాలకు ప్ర.రా.వేం.వి.వి.లోని లక్ష్యంగా ఉన్న ప్రయోగాలను పరిశీలించవలసి ఉంది.

ఇదంతా బృహత్కార్యక్రమం. కొందరు పరిశోధక పండితులు కొంతకాలం పరిశ్రమిస్తే గణపవరం వారి లక్షణ–లక్ష్యగ్రంథ సమన్వయ పరిశీలనం సాగుతుంది. అందువల్ల తెలుగుభాషలోని ఎన్నెన్నో విశేష విషయాలు తెలియవస్తాయి.

ముగియిక

ప్ర.రా.వేం.వి.వి. గురించి ఎంత చెప్పినా ఇంకా చెప్పవలసినది మరెంతో ఉంటుంది.

ప్రస్తుత పుస్తకం నూత్నంగ విషయసూచికతో, వినూత్న భూమికతో, సచిత్ర బంధాలతో, విశేష విషయభరిత అనుబంధాలతో అందించడమైనది.

ఈ మహాసాహితీయజ్ఞ నిర్వహణలో సహకరించిన మహానుభావులు, సహృదయులు ఎందరో ఉన్నారు.

ప్రాచ్యలిఖిత గ్రంథాలయ పరిశోధన సంస్థ – తిరుపతి, అడయార్ గ్రంథాలయం – మద్రాసు, ప్రాచ్యలిఖిత గ్రంథాలయం – మద్రాసు – ఈ మూడు గ్రంథాలయాలవారు కాగిత, తాళపత్ర లిఖితప్రతుల ప్రతిబింబాలను (స్కానింగ్ కాపీస్) నేను గ్రహించడంలో సంపూర్ణంగ నియమ నిబంధనల మేరకు సహకరించినారు.

‘గణపవరపు వేంకటకవి కృతులు సవిమర్శక పరిశీలనము’ అనే తమ సిద్ధాంత ముద్రితప్రతిని బహూకృతిగ పంపిన సహృదయులు ఆచార్య టి.యస్.గిరిప్రకాష్ గారు.

'గణపవరపు వేంకటకవి ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసం సాహిత్య లక్షణ చిత్ర కవిత్వానుశీలన' అనే తమ సిద్ధాంతగ్రంథం అముద్రితం కనుక దానికర్త డా॥ ఏల్చూరి మురళీధరరావు తద్గ్రంథాన్ని చూసే అవకాశాన్ని నాకు కల్పించలేకపోయారు. వారి వ్యాసాలు కొన్ని నేను నెట్‌లో సంపాదించి చూడగలిగినాను. అయితే వాట్సాప్, ఫోన్ల ద్వారా డా॥ ఏల్చూరి వారితో బహు సంవత్సరాల నుంచీ చర్చలు చేసే అవకాశం లభించింది.

డా॥ బి.అశోక్ వంటి శిష్యతుల్య మిత్రులు సహకారం అందించినారు.

ప్రస్తుత గ్రంథసంబంధిత బంధచిత్రాలు కొన్నింటిని నేను ఊహించిన రీతిగ చిత్రించి ఇచ్చినవారు విద్వాన్ పుల్లూరి మాతయ్య, బి.రాజశేఖర్.

తి.తి.దే. ప్రచురణల విభాగం అధికారులు, ఉపసంపాదకులు డా॥ నొస్సం నరసింహాచార్య, అక్షర సంయోజకురాలు యం.సుబ్బరత్నమ్మ ఎంతో సహకారాన్ని అందించినారు.

బృహద్బంధరాజాన్ని ఇలా అందించడంలో ఎందరెందరో ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించినారు.

పైన పేర్కొన్న అందరకూ కృతజ్ఞతాభివందనమందారాలు.

శ్రీ ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసాన్ని ఈ పద్ధతిలో తయారు చేసేటందుకు సమయాన్ని, సొమ్మును వ్యయంచేసి ఎంతో పరిశ్రమించినాను. ప్ర.రా.వేం.వి.వి. సంవర్ధిత ప్రతిగా రూపొందించి నా మొక్కుబడిగా శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్య పాదారవిందాలకు సమర్పించినాను, దేవదేవునికి సాష్టాంగ దండప్రణామాలు.

*చిత్రకళామందిరం*గా వాసికెక్కిన ఈ గ్రంథాన్ని ప్రప్రథమంగ సచిత్రంగ అందించే భాగ్యాన్ని శ్రీస్వామివారు నాకు కల్పించినారు. ఈ గ్రంథం విద్వజ్జనులను తప్పక అలరిస్తుందని భావిస్తున్నాను.

సహృదయ రసజ్ఞ పండితాదుల హృదయోత్పలాలను సరస చమత్కృత *చిత్రకవితాజ్యోత్స్న* అలరిస్తూనే ఉంటుంది.

నడుచుచునుండువాని చరణంబులకేకద రాళ్ల తాకుడుల్ అనే అనుభవజ్ఞుల వాక్యాన్ని మరచిపోను. తెలియక దోషాలు దొరలి ఉంటాయి.


తే. తప్పుగలిగిన చోటనె – యొప్పుగలుగు
సరస కవితాచమత్కార – సరళియంచు
గప్ప గలిగిననీహార – కరుణివలన
నమృతధార ప్రవృద్ధమై – యలరినట్లు

– ప్ర.రా.వేం.వి.వి.

చంద్రునిలో మచ్చ ఉన్నా కూడా వెన్నెల వెదజల్లుతూనే ఉంటాడు.

– వైద్యం వేంకటేశ్వరాచార్యులు

* * *



శేషాద్రి నిలయం

ఓం నమో వేంకటేశాయ

శ్రీ ప్రబంధరాజ
వేంకటేశ్వర విజయ విలాసము

అవతారిక

- ఇష్టదేవతాస్తుత్యాదికము -

*శ్రీరామానయనోత్సలోత్సవ శరత్స్మేరాస్యతారాధిపం
రారాజజ్జలజేంద్ర చాపమతి కృద్రమ్యాంగదివ్యస్రజమ్,
సారజ్ఞద్విజరాజ సత్ఫలద సాక్షాత్కల్ప వృక్షాకృతిం
క్షీరాంభోధి సముల్లసద్గృహ మహం శ్రీవేంకటేశంభజే. 1

శ్రీలలనామణీ ముఖ విశేష వికస్వరలోచనాబ్జ వీ
క్షాళి మదాళి మేచక విభాన్వితమై తగు పారిజాతపు
న్మాలిక గల్పపూసరము మాడ్కి భుజాంతరపాళి మీఱ ను
ద్వేలదయాసనాథుఁడగు వేంకటనాథుఁడు మమ్ముప్రోవుతన్. 2

ద్రాక్షాపాకము

సీ. రతికి భారతికి మేరలు నియోగింప నె
చ్చరిక నెమ్మదిఁగొన్న గరితమిన్న
గారాబమునఁ బాలకడలి ముద్దులు సేయ
నలరు నిల్లంట్రపు టాఁడుబిడ్డ
కలుములు వెదచల్లు కడగంటి చూపుల
మగని ఱొమ్మొక్కిన మాయలాడి
చెలికత్తెయగు మంచుమలపట్టి పోరామి
గీలుఁగొల్పిన రాయగేస్తురాలు

---

* ఈ శ్లోకం 1892, 1977 ముద్రిత ప్రతులలో లేదు; ప్రా.తి. ప్రా.మ. కాగిత తాళపత్ర ప్రతులలో ఈ శ్లోకం ఉంది. ప్రస్తుత ప్రతిలోని భూమిక ప్రారంభంలో ఈ శ్లోకం దీని భావం ఉంది.

తే. తనకడుపు[1] చల్లఁగా జగత్త్రయముఁ గన్న
తల్లి జాబిల్లికినిఁ గూర్మి చెల్లెలయిన
మంగళాకార యలమేలుమంగ[2] నాదు
తలఁపు లీడేర్చి మాయింట నిలుచుఁ గాత. 3

సీ. శ్రీకరభోగంబు సింహాసనంబుగాఁ
జుట్లుక్రొమ్మగఱాల మెట్లుగాఁగ
ఘనఫణాశ్రేణి ముక్తా ఛత్రరాజిగాఁ
జెలఁగు తన్మణులుపై కలశములుగ
వెలయునిట్టూర్పులు వీచోపగములుగా
వినుతులు కాహళధ్వనులు గాఁగ
మేనితళత్తళ ల్మేలుకట్టులుగ నా
నందాశ్రు లభిషేచనంబుగాఁగ

తే. నీలనీలాంబరము జముకాళముగను
జలరుహాక్షునకెల్ల రాజసము లొసఁగఁ
జాలి సురనుతిగను భోగిసార్వభౌము
శేషు శ్రీభాష్యరచనా విశేషుఁ గొలుతు. 4

సీ. వినతాప్త చిరదాస్య విశ్రాణనోదగ్ర
నిష్కురాహిత కవినిగరణములు
సద్యోతిగమన వేళోద్యక్షతగ్రావ
తీవ్ర సంస్కృత భిదురవ్రణములు
మహనీయతర మేరుమందరోపమ గజ
కచ్ఛప గ్రహణ కర్కశకిణములు

1. సల్లగా – పూ.రా.ము. 2 యలమేలు – పూ.రా.ము., యలిమేలు – ఆం.ప్ర.సా.ము
2. యలుమేలుమంగ, ప్రా.మ. కా.లి.ప్ర.

శక్రనియంత్రితావక్ర యక్షాధ్యక్ష
రక్షితైక సుధాహరణ చణములు

తే. దనుజరాణ్మీరసారణ్య దావశిఖలు
దాసజన కల్య కల్యాణదాయకములు
పన్నగశయాన రథరాజ పన్నగములు
దురిత పత్రభిదాక్రీడఁ బరఁగు గాత. 5

ఉ. చిత్రచరిత్రుఁడైన సరసీరుహనేత్రుని యాజ్ఞచే మణీ
వేత్రము పద్మజాండములు వేగలిగింప నణంప బ్రహ్మగాఁ
బాత్రముఁ జేసి మించిన కృపాజలరాశిని సైన్యనాయకు
న్యాత్రవతీకళత్రుని విశుద్ధచరిత్రుఁ బవిత్రుఁ గొల్చెదన్. 6

చ. శ్రితహితభోగద న్గదను సేవకశంఖము శంఖము న్సము
న్నతి దిగధీశనందకము నందకము న్గుణజాతటంక్రియా
సతత హతోగ్రదైత్యవర శార్ఙ్గము శార్ఙ్గముఁ బాలితత్రయీ
శతధృతి ముఖ్యదేవమునిచక్రముఁ జక్రము నాశ్రయించెదన్. 7

ఆశీర్వచనము

ఉ. తమ్ములకెల్ల విందగు నిధానముఁ దమ్ముల యిండ్లకొమ్మకు
న్దమ్ముఁడు కన్నులైన గుణధన్యుని పొక్కిటఁ బుట్టినట్టి పొం
దమ్మిఁ జనించి మించిన విధాతకృపారసమొల్కు దచ్చి కం
దమ్ములమాకు నీవుత నుదారతమీఱఁ జిరాయు రున్నతుల్. 8

క. వీణా సరోజపుస్తక
పాణిన్, శుకవాణిఁ, బద్మభవురాణిన్, సు
శ్రోణిన్, బంభరవేణి
న్వాణి న్వినుతింతు మిగుల వాగ్వైఖరికిన్. 9

పరికరాలంకార సహితాశీర్వచనము

చ. గిరిజ యురోజదుగ్ధములు క్రేవల జాఱఁగఁగ్రోలి బొజ్జపై
వఱదలు బాఱు చాఱ లహివల్లభ హారము జోడుకోఁడెగా
మెఱయఁగ బాలలీలలను మేలములాడుచు ముద్దుఁ జూపునా
కరిముఖుఁ జూచి నవ్వు శితికంఠుఁడు మాకొనఁ గూర్చు సంపదల్. 10

భ్రాంతిమ దద్యుక్తి సంబంధాతిశయోక్తి రూపకాలంకార సంసృష్టిసీసము

సీ. లఘుపదాహతి నిర్దళద్రసాతలరవా
శని సద్భ్రమ జపద్భుజంగరాజ
ముక్షిప్తకృత్తివాతోత్పతత్కాతుకీ
కంతుకీభవదద్రి గణరవమ్ము
మండలక్రమ చరన్మకుటగంగావర్త
మార్గభ్రమన్మరు మండలంబు
హస్తవిన్యాసవేగాభ్రగాశాకుంభి
మక్షికాక్రాంతేందు మధుపదంబు

తే. సప్తపాతాళ సుగుణవజ్జలధిపటహ
మంబికాధవ తాండవాడంబరంబు
పుత్రపౌత్రాయురారోగ్య భోగభాగ్య
శాశ్వతైశ్వర్యములు మా కొసంగుఁగాత 11

సీ. జానకీ రఘురామచంద్ర ఘోరవియోగ
కాండాకరప్లవదండవరము
మాల్యవదాది సమస్త దానవపత్ర
రథకంఠపటు వాగురాగుణంబు

సంజీవనిగ్రావ[1]జలరుహోత్పాటన
నిరుపమ గంధసింధురకరంబు
లంకాపురీ మహాలంకారమణి గృహా
హుతిసమిద్ధర వీతిహోత్రముఖము

తే. శస్త్రశౌర్యప్రశస్త ప్రహస్తతనయ
ధారుణీధర విదళనోద్ధత భిదురము
వాయుతనయ మహోత్తాలవాలమెపుడు
దండనాధార దండమై దనరుఁగాత. 12

- గురుస్తుతి -

క. రతిరాజ జనక తుల్యుని
మతి రాజీవ ప్రభవుని మహనీయ గుణా
రతిరాజ దంతరంగుని
యతిరాజాచార్యుఁ గొలుతు నస్మద్గురునిన్. 13

- నారద పరాశరాది స్తుతి -

క. స్మరియింతు నారదుఁ బరా
శరు రుక్మాంగదు వసిష్ఠ శౌనకు దాల్భ్య
న్నరుఁ బుండరీకు శుకునం
బరీషుఁ బ్రహ్లాదు భీష్మ వ్యాసు దనుజపున్. 14

- సంస్కృత కవిస్తుతి -

సీ. వాగ్వధూ భోగినీ వల్మీకు వాల్మీకు
వరపురాణాగమవ్యాసు వ్యాసు

---

1. సంజీవనిగ్రాహ – ఆం.ప్ర.సా. ము.ప్ర.

నవవచశ్చాతురీ భవభూతి *భవభూతి*
శారదాహృద్ధన చోరుఁజోరు
సూరినీలాభ్రమయూరు మయూరు స
త్ప్రజ్ఞా సతీపంచబాణు *బాణు*
సారథీలోల మురారి మురారి ను
ద్దండ విలోకనదండి *దండిఁ*

తే. గావ్యరచనా మహోల్లాసుఁ *గాళిదాసు*
బహువిచిత్రకళాహర్షు *భట్టహర్షు*
సత్కవీశ్వర సంతతశ్లాఘు మాఘు
నభినవప్రీతి నెంతయు నభినుతింతు. 15

- ఆంధ్ర కవిత్రయ స్తుతి -

క. అనవద్యశబ్దశాసను
ఘను నన్నయభట్టు, నుభయకవిమిత్రునిఁ *ది*
క్కనమఖిఁ[1], బ్రబంధపరమే[2]
శు నెఱ్ఱప్రగడను దలంతు సూక్తి ప్రౌఢిన్. 16

- కుకవి నిరసనము -

సీ. జల్లిమాటలు నపశబ్దములును[3] జజ్జ
టల్లికల్ ప్రావలం దతుకుఁ బలుకు
లును పునరుక్తములును వట్టి పూదెలుఁ
గాకుదెనుంగులుఁ గటువు లీఁచ
లును ప్రాలుమాలికలును సందియము లేమ
అఁపులు మఱఁగులు వ్యర్థపదములు ర

1. తిక్కనకవి – అ.గ్ర. తా. పాఠం.
2. ప్రబంధ పరమేశుని నెఱ్ఱనపెగడ – పా. అ.గ్ర.తా.

వణమీఱు బదునైదు వాక్యదోషములు గ
నక యవి సరవిగనక మినుకులు

తే. జిగిబిగి మెఱవడియు వడి సొగసు లంద
చందములు నందచందము ల్సందులు తెలి
య కవితాకవితల రాజహంస కవులఁ
గదసి కావుకావనెడి కాకవులు కవులె. 17

ప్రతిజ్ఞాదికము

వ. అని నిఖిల[1] దైవతాచరణంబును, ఆచార్య చరణ స్మరణంబును, సుకవి బహూకరణంబును కుకవి నిరాకరణంబునుం గావించి 18

- కవి స్వీయాభిప్రాయములు, రచనలు -

క. సాహసమునఁ గృతిసేయఁగ
నూహించితి రసికసుకవి యూథము విని సం
దేహము గలిగిన నధిక
స్నేహమ్మునఁ దీర్చి మేలుఁ జేకొనవలయున్. 19

[2]తే. తప్పుగలిగిన చోటనె యొప్పుగలుగు
సరస కవితా చమత్కార సరణియందుఁ
గప్పుగలిగిన నీహారకరుని వలన
నమృతధారప్రవృద్ధమై యలరినట్లు. 20

1. నిఖిలదేవతా – అడ.తా.ప.ప్రతి. పాఠం
2. ఈ పద్యాన్ని (సీనియర్) వేదంవారు విమర్శవినోదములో ప్రస్తావించినట్లు (జూనియర్) వేదంవారు 1977 ముద్రిత ప్ర.రా.వేం.వి.వి. 19వ పద్యం అవ. అథోజ్ఞాపికలో పేర్కొన్నారు.

తే. తప్పులనితోఁచునవియెల్ల యొప్పులగును
మధుమధుర మత్కవిత్వ చమత్కృతిఁ గన
రీతిరీతిగఁ గన్పట్టు జాతికనక
మొరయఁబదియాఱు వన్నెయై యున్నయట్లు. 21

క. ప్రతిపద్యంబుఁ జమత్కృతి
బ్రతిపదమును బ్రౌఢి మివులఁ బరగిన కృతి స
త్కృతిగాక జల్లిమాటల
యతకడపుం దడిక సభల కర్హఁబగునే. 22

క. [1]మునివచనంబులు[2] లెస్సగఁ
దెనుఁగించెద మనుచు వానిఁ దెలియక బెనుప
న్దెనుఁగును సంస్కృతమును గా
కెనసిన కబ్బములు సుకవు లెంతురె సభలన్. 23

ఉపమాలంకారము

సీ. బహువిధాలంకార పరిపూర్తిఁ జెలువొంది
కమనీయశబ్ద సంగతుల నలరి
వృత్తసౌభాగ్య సద్వృత్తి రూఢిగఁజెంది
బహుళార్థసంగ్రహ భావమలరి
చిత్రబంధమ్ములచే సోయగము మించి
లలితకలధ్వనులను జెలంగి
జాతివార్తా పాకరీతి శయ్యలమీఱి
నయమును జవరదనమ్ము గలిగి

1. మును వచనంబులు – అ.గ్ర. తాళప్ర. పాఠ.

తే. నట్టి కవితాంగనారత్న మలరు వార
కాంతకైవడి బ్రౌఢిమ కతన దనదు
తలఁపు గీల్కొల్పి బుధులను వలవఁజేయ
మేలని రసజ్ఞులగువారు మెత్తురెపుడు. 24

క. చెఱకుతుదనుండి మొదటికిఁ
బరగఁగ రుచిగొన్నయట్టి భంగిని గృతియున్
సరణి విన మఱియు మఱియును
సరసత మధురిమము మీఱి చవు లీవలయున్. 25

క. తోఁచిన వగ రచియించెదఁ
దోఁచనిచోఁ జిలువగట్టుదొరతోఁడై వా
యాచకనె యానతియ్యఁగఁ
దోఁచ దసాధ్యంబు కవనధోరణి పట్లన్. 26

పంచపాదినీసము

సీ. శ్రీకరంబుగఁ బదిరెండవయేఁటఁ దా
రావళు ల్ఘటియించి ప్రౌఢిఁగన్న
మునిమునిమీసంబు [1]మొనయు[2]నేఁట యమక
శతకమొనర్చి కౌశలముఁగన్న
నిరువదియేఁటను శృంగారమంజరి
యు నుదాహరణఁజేసి ఘనతఁగన్న
నిరువదేనవయేఁటఁ గృష్ణమ్మల్లకథ చ
తుర్భద్ర జెప్పి సంతుష్టిఁగన్న

1, 2. పూ.ము.ప్ర. 1892, 1977. మొనయు నేటనెయమశతక
"యమకశతకము" – ప్రా.మ, కా.లి.ప్ర.

మఱియును *బాలరామాయణ* ద్విపద పొ
సంగించి బహువిధచాటుకవిత.

తే. నతిశయముఁగన్న నాదుజిహ్వించలంబు
తనివినొందదు కులదేవతావతంస
వేంకటేశ్వర చరణారవిందమహిమ
నవనవోన్మేషలేశవర్ణనలఁగాక. 27

వ. అని తలంపుచు నొక్కనాఁడు కర్ణాట తుండీర చోళ పాండ్యదేశాధీశ ముఖనిఖిలధరణీవరమణిదత్త మత్తేభ మత్తలాణిక[1] పల్యంకి కాందోళికాది చిరత్న రత్నఖచిత రుచిరాభరణ గణప్రకాశిత విభవుండును, సద్గుణ ప్రభవుండును; కార్యఖడ్గపటిమధురీణుండును, చతుష్షష్టి విద్యాప్రవీణుండును; సనక్షత్రాత్రినేత్రోద్భవోపమానాచ్ఛ ముక్తాగుళుచ్ఛచ్ఛవి సంకీర్ణకర్ణభూషావిశేష వదనుండును, దిగంతాయాత విద్వత్కవి వ్రాతబంధు జనావన నదనుండును; నిరంతరాభ్యాగత భూసురాన్నదాన[2] నిష్ఠాతురుండును[2]; ధర్మరహస్య పరిశీలన కళావిఖ్యాతుండును; దైనందినాజ్ఞాన ప్రాపితపాపహరణ చుంచు చంచ దష్టాక్షరమంత్ర పఠనాసారుండును, ప్రభుసందేశ సకల లోకోపకార కృత్ప్రచారుండును, సత్యవాక్య ప్రతిష్ఠాగరిష్ఠుండును, సదాచారనిష్ఠుండును; అసాధారణ మేధాఘటిత మంత్ర తంత్ర సంధానబంధన గంధవాహ[3] బాంధవ నిర్గంధిత గంధాంధ దండనాధ యూధ స్కందాపార పారావారుండును, శారద శారద నారద నారద పారదా పారద శార సౌరాహారచల నీహార మందార వనీసార [4]వనివంచితసమంచిత శాశ్వత విశ్వజనీనకీర్తి విహారుండును, పరస్త్రీ పరధన పరాఙ్ముఖశీలుండును, దీనదయాళుండును, కాశీసేతు మధ్యస్థల ప్రసిద్ధ

1. ప్రా.మ.కా.లి.ప్ర. పాఠం (ముద్రిత ప్రతులు – ఖత్తలారిక)
2. నిష్ఠాతురుండును. పా.భే. ప్రా.మ.

నిజచరిత్రుండును, కృతసుధీజన[5]స్తోత్రుండనగు నేను నిత్యకృత్యం బులఁ దీర్చి, నిశాసమయంబునఁ గర్తు మకర్తు మన్యథాకర్తు మతి సమర్థ హరికృపాపాణింధమాపాంగలబ్ధ బహువిధ భోజనామూల్య జాంబూనదాంబర సార గంధసార రుచిర విచికిల ఘనసార తాంబూల ప్రియకామినీ సంగీతగోష్ఠి సుమశయ్యాష్టభోగాభోగ సంగతుండనై హంసతూలికాతల్పంబున వేకువఁదేఁకువగల సుఖసుప్తి[1]నున్న సమయంబున. 28

సీ. చక్రిదంష్ట్రోధృత సర్వంసహా చక్రి
చక్రివిదారణాశ్వంబువాఁడు
దాని రమావధూమాన ధనాదాని
దానిరాద్వరద సద్గరిమవాఁడు
మాలితనుద్యు[2]తి మర్దితఘనమాలి
మాలిన్యవిరహిత మహిమవాఁడు
హారినీలాహ్వయధారుణీధ్రవిహారి
హారిద్రరుచి నిచయంబువాఁడు

తే. పాలమున్నీటి[3]దొలఁకులఁ దేలువాఁడు
లీలఁ బొలదిండి మూఁకలఁ ద్రోలువాఁడు
వేలుపులచాలునేవేళ నేలువాఁడు
బాలవేంకటశౌరి నామ్రోలనిలిచె. 29

తే. నిలచి జలధర గంభీర నిస్వనమునఁ
బలికె నాతోడవీనుల పండువుగను
మాకు నంకిత మొనరింపుమా కుమార!
యీ విలాసంబునకు సాటి యెందులేదు. 30

1. గన్న – అ.గ్ర.తా. పాఠం

శబ్దచిత్రసీసము

సీ. సుకవిరాజులుగాని సుకవిరాజులుగారు
పోలిక నయభూరి భూరిగరిమ
గురుచంద్రములుగాని గురుచంద్రములుగారు
తరము బుద్ధినిదాన దానపటిమ
సద్బుధేంద్రులుగాని సద్బుధేంద్రులుగారు
ప్రతియుక్తి సౌభాగ్యభాగ్యమహిమ
రాజభద్రులుగాని రాజభద్రులుగారు
పాటిగీత్యనుభావ భావకలన

తే. క్షితి నితని కని ఘనులెంచఁ బ్రతిభ గాంచి
తౌర! లక్షణ లక్ష్యశబ్దార్థ చిత్ర
రాజితాంధ్రకవిత్వ సామ్రాజ్య సతత
పాలనాప్పయ *వేంకటపతి కవీంద్ర!* 31

నవగ్రహ నవరత్న నవవిధ నవరస ప్రతిపాదకప్రతాప సత్కీర్తిసీసము

సీ. పద్మాష్ట విద్రుమప్రభఁగరుణఁగని హి
మకరత శృంగార మహిమ వెలసి
ఘననీలగురుమణి ఖగరౌద్ర తనుగేరి
శంఖజకవుల హాస్యంబుఁజేసి
క్ష్మాజవిదూరజౌఘ ముకుంద భయమిడి
కృతవజ్రవరతమస్థితి శమమయి
బుధపుష్యరాగ సాద్భుతకచ్ఛఁ బరగించి
భానీలకుంద భీభత్సమందఁ

తే. దగి మహాపద్మ గోమేధిక గరిమ హార
వీర కేతు ద్యుతి జయించి వేఱువేఱ

నీ ప్రతాపంబు సత్కీర్తి నెగడె నౌర
యప్పయామాత్య కవివేంకటార్యవర్య! 32

సీ. క్షితిలోన రాజగోపతి కృష్ణ కృష్ణగో
పతిరాజు లీడని పలుకవచ్చుఁ
జింతింప సోమకౌశికభద్ర భద్ర కౌ
శిక సోము లెదురని చెప్పవచ్చు
బాగొప్ప హరిహరి నాగారి నాగారి
హరిహరులుద్దని యాడవచ్చు
నలువొంద శుక్రవ నవధర్మ ధర్మవ
నవ శుక్రులెన నీకనంగవచ్చు

తే. ధనధృతి ధృతిజయోక్తిగీత వితరణ వి
భవగుణవిలాస శక్తిమాబలరుచిజవ
శౌర్యమతి దయాశుచితాంగశాంతిసత్య
భావనీతుల *వేంకటపతికవీంద్ర!* 33

సీ. భూరి శృంగారంబు పొడగట్టి నిలిచిన
పోలిక ఘనరసస్ఫూర్తి జెలఁగ
వలపుబోవని నీటిపైఁదేలుపూవుఁ జ
ప్పరము దెఱంగున భావమలర
వనధివీచికమీఁద వచ్చువాలుగవిధం
బున నొకమిన్న గమ్ముకొనిరాఁగ
[1]నాడెమై ననుఁగాంచు ననుఁగాంచు మనుచును
బ్రాణముల్గల పదరాజి మెఱయ

---

1. నాణెమై. ప్రా.మ. తాళప్ర. పాఠ

తే. మునుపు నిపుడుఁ గవు లొనర్చు ననువుఁదెనుఁగుఁ
గబ్బములలోనఁ దెరనాటకంబులెస్స
గా వినికిసేయుగతి నలంకార సరణి
వెలయ రచియించు యప్పయ[1] వేంకటార్య! 34

సీ. అల విన్నకోట పెద్దన లక్షణజ్ఞత
శబ్దశాసనకవి శబ్దశుద్ధి
బ్రాబంధిక పరమేశ్వరు నర్థమహిమం బు
భయకవిమిత్రుని పదలలితము
శ్రీనాథువార్తా ప్రసిద్ధి నాచనసోము
భూరికాఠిన్యంబు, *పోతరాజు*
యమకవిధము మల్లయమనీషి చిత్రంబుఁ,
బింగళసూరకవివరు శ్లేష

తే. *నాంధ్రకవితాపితామహు* నల్లికబిగి
ముక్కుతిమ్మన తేటయు భూషణుని య
లంకృతియు, నీకె గలదౌ తలంప లక్ష
ణకవి *యప్పయవేంకటసుకవిచంద్ర!* 35

తే. జగతిఁ *బాణిని లింగానుశాసనంబు*
రామకవి లింగనిర్ణయక్రమ మొకటిగఁ
జేర్చి తెనుంగుఁగబ్బంబుఁ జేసితౌర
గణపవరవార్ధిచంద్ర! వేంకటకవీంద్ర! 36

క. అతులిత *విద్యానాథ*
ప్రతాపరుద్రీయ భాసుర రసమంజరులన్
గృతులెంచ నాంధ్రకృతులుగ
వితముగఁ జేసితివి సరస వేంకటసుకవీ! 37

1. మప్పయ – ము.ప్ర. పాఠం

సీ. అమరమునకు బదు *లభినవాంధ్రనిఘంటుఁ*
గౌముదికెన *యాంధ్ర కౌముదియును*
[1]*గణయతిప్రాసలక్షణ సీసమాలికఁ*
నాంధ్రప్రయోగరత్నాకరంబు
నిఖిలరేఫఱకారనిర్ణయపద్ధతి
షట్ప్రత్యయముల ప్రస్తారసరణి
దగనిర్వదాఱుఛందములకు వచనంబు
సమధికాలంకారసారమను మ

తే. హోకృతులు సేయ మాపేర నీకె జెల్లుఁ
గాక వేఱకవులకునెట్లు గలుగఁ నేర్చు
నౌర నీశక్తియొక్కడనైనఁ గలదె
గణపవర మప్పనార్యవేంకటకవీంద్ర! 38

ప్రతిచరణ త్రిస్తుబక యమకైకనియమ భాసమాన సీసము

సీ. కవనమా భువనమా నవనమా నయహారి
నయహారి భయకారి జయము దయము
లవనమా యవనమా నవనమా నలభాతి
నలభాతి కలరీతి నానుమేను
భవనమా సవనమా న్యవనమా యవికాసి
యవికాసి పవిభాసి నదము మదము
జవనమా పవనమా నవనమా సుకృతిత
సుకృతితత్వకృతి విత్సుగతి జగతి

1. గణనీయ సర్వలక్షణ శిరోరత్నంబు – పాఠాంతరం
చూడు : పూ.రా. ము.ప్ర. పుట 8.

తే. వదన మామద మాతుల సదన మనుచు
ననుచు ఘనులెంచి పొగడఁగ వినుచుఁ గవుల
మనుచు దయమీఱ నప్పయార్యునికుమార
లక్షణకవి వేంకటమంత్రి లలితతంత్రి. 39

ద్రాక్షాపాకము

శా. ఔరా! హారివచోరసస్థితి, యహా! హా! శబ్దదాంపత్య, మ
య్యారే! పాకబుజుక్రమంబు, భళి శయ్యారీతు, లోహో! చమ
త్కారం, బద్దిఱ! జాతివార్తలు, పురే! ధారాసమారూఢి, మ
మ్మా! రారాజదలంక్రియల్, కవులలో మాన్యుండ వీ వన్నిటన్. 40

క. అనియానతిచ్చి నను [1]ది
గ్గనమేల్కని యద్దిఱయ్య! గలిగెఁగదా! నేఁ
డనుకూల నాయకుఁడు మో
హన మత్కృతి యనెడి కన్నెకని ముదమందన్. 41

క. నేనా దేవుని పేరను
నానావిధ శబ్ద గుంభన చమత్కృతిఁ గాఁ
బూనితి నొకకృతిఁ దద్దే
వానుమతిం దత్కటాక్ష మాధారముగాన్. 42

- కవి వృత్తాంతము -

సీ. శోభిత రామాయణోభయ పరమభా
గవత చరిత్ర ముఖ ప్రబంధ
బంధుర వచనానుబంధ *నందవరాన్వ*
యాబ్ధి చంద్రాయమా నప్పనార్య

1. గ్రక్కున - ప్రా.తి. తాళపత్ర పాఠం; యతిభంగం

నందన వేంకటనాథ వర ప్రసా
ద ప్రసాదిత కవితా విలాస
[1]*కామేపలీ ముఖ్య గణపవర గ్రామ*
శేఖర శిష్ట వసిష్ఠ గోత్ర

తే. *శోభమా నాశ్వలాయనసూత్ర మంత్రి*
వర్య లక్షణకవి వేంకటార్య ఘనుఁడ
మంగమాంబామణీ గర్భ మహితశుక్తి
మౌక్తిక ప్రతిమానసమాన తనుఁడ. 43

క. అమితాశువు మధురము చి
త్రము విస్తారము చతుర్విధ కవితలను చి
త్రముగను వింశ త్యవధా
నమున నట్టియించు *లక్షణకవివరుండన్*. 44

క. పంకజ భవ భార్యాకర
కంకణ ఝణ ఝణ నినాద కవితాపటిమన్
బొంకంబగు *లక్షణకవి*
వేంకటపతి మంత్రి యనఁగ వెలసినవాఁడన్. 45

క. మును *శ్రీహర్షుఁడు* సంస్కృత
మునఁజేయు *ద్విరూపకోశమునకు* దినుసుగాఁ
దెనుఁగున *ద్విరూపకోశము*
ఘను లెన్నఁగఁ జేసినట్టి కవిచంద్రుండన్. 46

క. జగతి న్వృత్త చతుష్టయ
మగణితముగఁ జిత్రకవిత లై దిర్వదిలోఁ

1. కామేపలీ - అని కొన్ని ప్రతుల పాఠం.

దగ మెప్పుగనం దగురూ
ఢిగఁ గల్పిత కల్పలత ఘటించిన ప్రౌఢన్. 47

క. వాణీవీణానిక్వణ
పాణింధమ పదనిబంధ బంధుర ఫణతుల్
రాణింప వసంతతిలక
భాణముఁ దెనుఁగించి కీర్తిబడసిన సుకవిన్. 48

క. సుకవులు పొగడంగను మా
తృకలన్నియు వరుస నెసఁగనే దొలుదొలుతన్
జికిలిగఁ గఱిన ప్రాస శ
తకరాజము సేసినట్టి ధన్యుఁడఁ బుడమిన్. 49

తే. రహిగఁ బాణిని యాచార్య రచితమైన
ప్రక్రియా కౌముదిని యాంధ్రరచన చేత
సీసమాలికఁ జేసి ప్రసిద్ధిఁగాంచి
నట్టి యప్పయకవి వేంకటార్యమణిని. 50

క. ఎన్నఁ దెనుఁగునకు రాజను
గ్రన్నన యతిరాజునకును రమణయకును నే
జిన్నను ద్విపదనొనర్పను
జిన్నన్నను బిరుదుగద్యఁ జెప్పిన ఘనుఁడన్. 51

సీ. [1]నవనవముగను జాంబవతీ విలాసమన్
చిత్రకావ్యము విరచింపవశమె
చండవిద్యావతీదండకరాజంబు
సులభమే రసము హెచ్చుగనొనర్ప

1. ప్రాసంబులిర్వదేఁ బదియతుల్లక్షణం । బుగసీసమాలికఁ బూన్పవశమె, పాఠం. పూ.రా.ము. ప్రతి.

లాలితచక్రవాళాకృతి దారాళిఁ
దరమె యన్యులకు వింతను ఘటింప
నఖిల పురాణ సారాంశ మిట్లలవియే
యిలవిలాసంబుగాఁ దెలుఁగుజేయ

తే. వేంకటేశప్రసాదప్రవృద్ధ సుప్ర
సిద్ధ సారస్వతోద్బోధ సిద్ధికతనఁ
గలిగె నీభాగ్యమని యెల్లకవులు నన్ను
నెన్ననే నెన్నుకొనుటెన్నఁ జిన్నగాదె. 52

మ. అనివార్యస్థితి ధారుణీసురులు మృష్టాన్నంబు లాదిత్యనం
దను వారమ్ముల ద్వాదశీవ్రతములన్ దర్వీకరేంద్రాద్రి రా
యనికిన్ ప్రీతిగ నారగించగను నిత్యాశీర్వచోన్వీత శో
భన మంత్రాక్షత వర్ధమాన విభవ ప్రాప్తుండనై భక్తితోన్. 53

- షష్ఠ్యంతములు -

క. విద్యాగరిమ నిరస్తా
విద్యాగత వాసనాత్మ విద్యాగునకున్
సద్యోగర్భజ హృదయ ల
సద్యోగున కవనకేళి సద్యోగునకున్. 54

క. శరదాగమాబ్జతులితా
శరదారుణ నేత్రయుగళ శరదాభునకున్
వరదానవేంద్రనందన
వరదానునకున్ఖల ప్రవరదానునకున్. 55

క. కమలాసనాది విభునకుఁ
గమలాసన కార్యమిత్ర కమలాసన హృ

త్కమలాకరలీలాకర
కమలాక్షునకున్ నతైక కమలకరునకున్. 56

క. నిగనిగ చిలువమల వెలుం
గ గని దనరు సంతసంపుగని నిండిన ప్రే
మ గని యెడఁదెగని మదిగ్ర
మ్మగ నిలిచిన చిన్ని కల్మిమగువ మగనికిన్. 57

క. పుడమి గరికడుగని తొడుకు
నడగని నడగను నొడయని నాణెపుముంజే
కడియంపు బాస గుబ్బలి
నడవడగల వడదనలరు నలనాయనికిన్. 58

క. స్నేగ్రాత్మకత్వ విరహిత
దోగ్రాశరహరణచండ దోశ్చక్రునకున్
వాగ్రావావక్రునకమ
నాగ్రావళి స్వపదభక్తి నతచక్రునకున్. 59

క. ఘృణికిన్ ఘృణిజిత ఘృణికిన్
ఘృణికిన్సతతాను వృత్తి హితఫణిగుణికిన్
గుణికిన్ దురగవిమణికిన్
మణికిన్ నిత్యసకల నిగమవిపణిపతికిన్. 60

క. భార్జ్జోపమానకంధర
శార్జ్జామర్దన నిరూఢ సారభుజబలో
పార్జ్జాస్రవప్ర[1]భునకున్
శార్జ్జిష్టల్యధిక శేషశైల విభునకున్. 61

1. ప్రభువునకున్– పూ.రా. అచ్చుతప్పుల పట్టిక (స్రవప్రభు – నలమైతే సరిపోతుంది)

క. దక్షాహిత రక్షాయత
వీక్షాయతి భువనభరణ విభవున కసురా
ధ్యక్షోధరవక్షోవర
శిక్షాకరభయదచక్ర శీలభవునకున్. 62

క. లంకానాయక లలనా
లంకారాపహజయాకలంకరతికి[1] మీ
నాంక సహస్రాకృతికిన్
వేంకటపతికిన్ గటాక్ష విభవోన్నతికిన్. 63

– వక్ష్యమాణలక్ష్యవిశేషోద్దేశ వచనము –

వ. అంకితంబుగాఁ బంకజాసన విలాసినీకరాంచల మణివిపంచికా ఘుమ ఘుమార్భటి నిర్భరసుధాప్రా[2]దుర్భావాస్పద నవరస గర్భసందర్భంబు గుబాళింప విభవంబులకుఁ బ్రభవంబును, విద్యాధికులకు హృద్యంబును, విన్నాణంబులకుఁ జెన్నును, వింతలకు బొంతనంబును, వితవితీజనంబులకు బుటపుటయును, విరహులకు మెఱమెఱయును, వీటికి నీటును, శబ్దశాస్త్రరీతికి విఖ్యాతియును, ధ్వనుల కునికియును, *ఉక్తాత్యుక్తాదిగాగల యిరువదాఱు ఛందంబులకుఁ* జందంబును, *కావ్యాలంకారచూడామణికిఁ గావ్యాలంకారసంగ్రహమ్మును,* సకలాలంకారమ్ముల కలంకారమ్మును, లక్షణసారసంగ్రహ సరస్వతీవిలాస *సాహిత్యచింతామణి సత్కవిజన సంజీవని భీమానంత ఛందోముఖ్యాదష్టాదశ* లక్షణంబులకు లక్ష్యమును, *రేఫఱకార నిర్ణయమ్మును,* అమరామరశేష విశ్వశాశ్వత శబ్దార్ణవ యాదవ వైజయంతికాకార నానార్థరత్న మాలికాకార హలాయుధ వాగురి కేశవ తారపాల ధరణి ధన్వంతరి ధనంజయ రభస

1. జయాకలంకరతిక – పూ.ము. 1892, 1977.

2. ప్రాదుర్భావనవరస. ప్రా.మ. పాఠం.

విశ్వప్రకాశ మాధవ చింతామణి జయప్రతాప శుభాంగవిజయపాల క్షీరస్వామి ప్రణీత చతుర్వింశతి వివిధ నిఘంటు పదమ్ములకుఁ బదమ్మును, షష్ఠివిధయతి చమత్కారముల కాధారమును, చతుర్వింశతి ప్రాసమ్ముల కాధారమ్మును ప్రౌఢికిఁ బ్రౌఢియును, తేటకుఁ దేటయును, చిరంతనాంధ్ర ప్రబంధ జాలంబుల కాలవాలంబును, సనాతన విద్వత్కవి వితాన రచనావిధంబునకు ఘంటాపథంబును, ఇదానీంతన సత్కవినికాయంబునకు సహాయంబును, భవితవ్యకవికలాపంబునకు నాచార్యరూపంబును, నిఖిల భాషా విశేషంబుల కున్మేషణంబును, మూఢజాతులకు బోధహేతువును, ప్రౌఢతతికి సమ్మతియును, సర్వజనకరంబున కాశ్చర్యకరంబును, బహువిధోచుంబిత కవితాచమత్కృతికి వసతియును, నగరార్ణవశైలర్తు చంద్రసూర్యోదయోద్యాన సలిలకేళీ మధుపాన సురత వియోగ వివాహ కుమారోదయ మంత్ర ద్యూత ప్రయాణ రణనాయకాభ్యుదయ వర్ణనాతి శయంబున కాశయంబును, అన్యానధీన సుధీన వనవస్తవ్య సర్వపధీన పాండితీ మండిత చమత్కారంబుగా నా రచియింపంబూనిన రసికజన హృదయోల్లాసంబైన *ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసంబు*నకుఁ గథా[1]క్రమంబెట్టిదనిన – 64

1. ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసంబునకు – ప్రా.తి.ప్రతి. పాఠం.
ప్రబంధరాజ భూషణ వేంకటేశ్వరవిలాసంబునకు – ప్రా.మ. ప్రతి. పాఠం.

కావ్యారంభము

– వేంకటాచల పట్టణ వర్ణనము –

అనుప్రాసయుక్త అక్కిలివడిసీసము

సీ. సింధురచితపాన బంధురాభ్రవితాన
సింధురకటదాన గంధలీన
మారవ పవమాన సారవజ్జవమాన
గౌరవ హయమాన సారమాన
మసమాన శరమాన లసమాన తేజోన
లసమాన ధరణీనరసనిధాన
మమరనాథ విమాన సమరజయనిధాన
సమరధాత్యుద్ధాన కమనయాన

తే. మమిత గోస్పర్ధి ఘనగోపురాగ్రభాగ
నిరత రమణీయ హీరమణీకదంబ
విశదకాంతి వినిర్మిత దశదిశాంత
ఘట్టనము వేంకటాచలపట్టణంబు. 1

ముద్రాలంకారయుక్త వింశత్యుత్తరశతవృత్త గోపనోదాత్తవచనము

వ. మఱియు నప్పురవరంబు[1] మందాక్రాంత ఫలసదన మంజరీమందార సరసి జోత్స్నల మాలికా సుగంధి సుందరీకనకలతామణి భూషణ ప్రభాకలితంబై రుచిరప్రభాత భాస్కర విలసిత మణిదీపికా మణివితానకాంతి చామర పుష్పదామ చంద్రకళవంశస్థాన మణిమాలికా సుందరంబై, భూతిలక

1. ప్రా.మ. ప్రతి ప్రారంభంలో పదములు అటునిటుగలవు. అయితే పూర్వముద్రిత ప్రతిపాఠము సరైనది. కనుక స్వీకృతం.

వసంతతిలక, కుసుమితలతావేల్లిత మనోహర వాతోర్మినదీ ప్రఘోష పణవ ద్రుతవిలంబిత లయగ్రాహి విహితోజ్జ్వల హరవర్తన వనమయూర మత్తకోకిల భ్రమరవిలసిత హంసశ్రేణి క్రౌంచ ఖచరప్లుత మనోజ్ఞంబై, మేదినీ జలధరమాలా కేతు మన్మహాస్రగ్ధర భాసురోత్తమాంగ భద్రక మత్తేభవిక్రీడితంబై, భూమత విభూతికాంత వినయ కవిరాజితంబై, సింహరేఖోత్సాహ శరభ క్రీడా శార్దూలవిక్రీడిత ప్రహరణోత్సుక వీరవిలసిత మత్తాపరాజితేంద్ర శ్రీకుమారలలిత తురగ త్వరిత పదగతి బంధురంబై, మేఘవిస్ఫూర్జిత తరల విద్యున్మాలా సుకాంతి మానినీ మదనవిలసిత ప్రముదితవదన రతిప్రియకాంతంబై, చంద్రికానిశావిచిత్ర భుజంగప్రయాతంబై, ప్రగుణమృగనాభిశాలినీ మాలినీ భుజగవిజృంభిత వీణారచన మధురోద్గత గీతాలంబన మణిరంగ చిత్ర పదంబై, మదరేఖాలసగతి గజవిలసి తాశ్వలలిత రథగమన మనోహరంబై, వంశపత్ర పతిత జలోద్ధతగతి కమఠవిలసిత హరిణీకవికంఠ భూషణ హంసరుత భ్రమర విలసితక్ష్మాహార బింబపద్మ సుకేసరంబై, సింహోన్నత వరవక్త్ర పలాశదళ పృథివీభుజంగంబై, క్షమాలక్ష్మీ కళాజిత ప్రతాప పద్మనాభ ప్రియంవదాష్టమూర్తియై, సర్వతోముఖ మంగళమంగళమహాశ్రీ కలితంబై వృత్తరత్నాకరంబుంబలెనలరుచుండు, వెండియు. 2

ఉ. జాతులమించి పల్లవరసస్థితియున్ సుమనోవితాన వి
ఖ్యాతివహించి శాఖలఁ బ్రకాశమునొందు సుభాషితద్విజ
వ్రాతముఁ గల్గి కాంచనపరంపరలన్ గణికా నికాయసం
భూతవిలాసమున్ వెలయఁ బొల్చుఁ[1] బురమ్మఁ బురీవనమ్ములున్. 3

ఉపమాలంకారము

సీ. కమనీయ యంత్రతంత్రములచే విలసిల్లి
సన్మార్గలంఘన సరణిఁ దనరి

[1]పైపూఁతవన్నియల్ పచరించి యంచిత
మణిమాలికాస్ఫూర్తి గణనకెక్కి
చిత్రాంశుక నిరూఢిచే సోయగము మించి
పరిఖాప్తి నెంతయుఁ బరిఢవిల్లి
జోకమీఱ భుజంగ లోకసంగతిఁ గాంచి
ప్రద్యుమ్న లీలల రహి వహించి

తే. శోభమానకవాటంపు సొంపుమిగిలి
సతత ముఖ్యాతి మహిమల సంతసిల్లి
వెలయు విటవర్యురీతి నవ్వీటికోట
కదియు[2] కొమ్మల సాంగత్యగరిమ వలన. 4

వ. అట్టివిశాలంబగు సాలంబునకుఁ గ్రొత్తడంబు ఘటించు కొత్తడంబున. 5

ప్రకృతాప్రకృతశ్లేష

సీ. అల నృసింహునియుద్ధి నాగ్రహదశనొంది
యుగ్రునివలెఁ జాలనుక్కుమీఱి
నలినసంభపు మాడ్కి నలుముఖంబులనాని
తమ్మియందమున నాళమ్ముఁ గాంచి
సత్ప్రబంధము పోల్కి సారధ్వని నిగుడ్చి
శక్తిభృద్గతి శిఖియుక్తినొంది
సూకరపతిమేరనేక పద్ధతిఁ బూని
యలరువిల్తునిభంగి నతనుతఁగని

తే. ద్రుమము వహినున్నచోటఁ బాదుకొనియుండి
తురక కైవడి నల్లమందు పొడిమెక్కి

---

1. పయిపూత – అ.గ్ర. తాళప. పాఠ

రాజువిధమున నరిపురిరాజివేచి
వఱలునోడక నెపరంగి వగపిరంగి. 6

తే. అన్నమున సున్నమున నృపుల్ బన్నమొంద
నెన్నిమందు లిడుదు రౌర యెన్నిమందు
లట్టి దొక శూరకర్మమె యనుచు నెట్టి
యెల్లమందుల గెలుపొందునల్లమందు. 7

పంచచారము

కుఱంగటన్భిరంగిగుండు గుండువారి దారిమే
దురంబునౌ దురంబులో నెదుర్కొ నం బెనంగుచోఁ
బరస్ఫురత్తురంగపాళి బాళిఁదాఁకి దాఁకిత
చ్ఛరీర పారవశ్యకృత్ప్రసంగి సంగతిందగున్. 8

ఉత్ప్రేక్షాలంకారము

క. పరిఖాజలగత కైరవ
సరసిజములు గగనతార సమితియుఁ దనరన్
బురవప్రలక్ష్మిపదముల
శిరమున నర్పించువిరుల చెలువంబనగన్. 9

రూపకాలంకారము

చ. పరిఖను వార్ధిలోఁ గలయ పారతరంబగు స్వర్ణముల్పయో
ధరవరతస్కరుండు గొని దాటఁగఁదత్పురలక్ష్మి గాంచి భీ
కరమణి గోపురోపరిముఖధ్వజహస్తము సాఁచి మోద పాం
డురకరకాళిదంతములు దుల్లఁగ నీరదసంజ్ఞ వర్తిలున్. 10

క. ప్రాసాదకేతువులు మరు
దాసాదనమునఁ జరించనది మత్పురికిన్

వాసవపురి యెనయే [1]వివి
ధాసమవైభవములందు ననుగతిఁదెలుపున్. 11

అక్కిలివడిసీసము

సీ. సురవైరి సోమకాసుర హరణాత్త భా
సుర వేద ముఖర భూసురగుణంబు
జన్యకుంభిన్య సౌజన్యాభి యాతి ప
ర్జన్యోగ్ర పవన రాజన్యకంబు
భవసఖనిధి పరాభవ చమత్కృతి పటూ
భవదమిత ధనూరుభవకులంబు
ధరవహాగ్రజ బలోద్ధరణకేళి విధాన
ధర శక్తియుత హలధరజనంబు

తే. చతుర కవిబుధగాయక సచివ రసిక
నటవిటీ వీరరాహుత్త భటచయంబు
దనరు నప్పురి మహిమంబు ధాతకైన
భుజగకులనేతకైనను బొగడఁదరమె. 12

తే. పుష్కరస్ఫూర్తిఁ జెన్నొంది భూరిదాన
పటిమచే మించి వైరిప్రభంజన ప్ర
శక్తిఁగని, నీలరుచిఁ బొల్చి సరసగతుల
ఘనములన మీఱు నప్పురి గజచయంబు. 13

తే. అమరలక్షణములను ఛందముల మీఱి
యతులగతులను బదచమత్కృతిఁ జెలంగి
కందముల మించి సత్కవికావ్య సరణిఁ
బొలుచు నుత్తమహయములప్పురమునందు. 14

చ. చిలుకపఠాణియు న్జెఱకుసింగిణియు న్విరియంపకోలలున్
దొలఁగఁగఁజేసి తత్పురము తోయజగంధులతో విహారము
ల్సలుపఁగ వేడ్కతోడ బలుజాడల రూపులు దాల్చినట్టి పూ
విలుతుని మూర్తులోయనఁగ వీటవిటుల్ జరియింతు రెప్పుడున్. 15

రూపకాలంకారము

చ. అలకలె జాలసూత్రములు హారసమంచిత రత్నరాజి య
వ్వలయము పూస లాత్మచెలువంబగు పుట్టికగాఁగఁ గామినీ
కులమును ధీవరవ్రజము కూరిమిచేష్టలమేఁత చేతఁ జూ
పులవలఁ జిక్కఁజేయు విటపుంగవ మత్స్యములన్ బురాంబుధిన్. 16

అపూర్వ ప్రయోగము

చ. అలుగు[1]వహిన్ వెలార్చు పొగ రందము మీఱుచు స్నేహమాను ప
ట్టుల నొరపైదలిర్చి యుదుటున్ గనుచున్ నసమాస్రుకేళిలోఁ
బలుమొనలాని మాఱ్ఱగల పగ్గెలు తగ్గులుజేసి ప్రోలునన్
గలసి చరింతు రవ్వలువకత్తెలు మారునికత్తులో యనన్. 17

రసప్రాధాన్యరూపద్విరుక్తి సీసము

సీ. మిలమిల బెళుకుచూపులు పేరెములు బాఱ
గలగల గజ్జెలు గులుకరింప
ఝణఝణహస్తకంకణములు మ్రోయంగ
గణగణ మొలనూలు గంట లులి యఁ
దళతళకమ్ములు తళుకుఁజెక్కులు డాయఁ
గిలకిలనగవులు సొలపులీన

1. రహిం వెలార్చు – ప్రా.మ. కా.లి.ప్ర.

గమగమ మైకదంబములు గుబాళింప
[1]రివరివ గుచ్చెల రవణ మెసఁగ

తే. [2]మిల మిల నవరత్నభూషలు మేన మెఱయ
రవరవల గుబ్బ లొండొంటి రాయుచుండ
నిగనిగఁగడానికాసెలు జిగిదొలంక
మినమినమెఱుంగురంగు నెమ్మేను లలర. 18

సీ. తులకించు జిలుఁగుదువ్వలువపైఁటచెఱంగు
జాళువాపొళ్లు వసంతమాడఁ
జెమట కస్తురిబొట్టు చెమరి ఫాలములపై
నలకంబులకు వింతచెలువుఁ దెలుప
జడల నల్లిన మల్లెసరులఘుమ్మని తావి
మిండతుమ్మెదల కామెతలు సేయ
బిరుదందెల ఝళంఝళరవమ్ములుత్రిదండి
సమితిగుండెలు ఝల్లుఝల్లు మనఁగ

తే. సొలపునడపుల గౌనులు నులివడంగ
బిరుదులకు గాఁగ నొరయుచుఁ బురమువీథి
మేళములగూడి విటులతో మేలమాడి
కొనుచువత్తురు వెలజాతి కొమిరె లెపుడు. 19

ఉ. వాడఁగనీకఁగ్రొవ్విరులు వాసనకు న్బరువంపు సంపదల్
వీడఁగనీకఁ బుప్పొడులు వేమఱు సోమరిగాడ్పు సోకులన్

1. ఇది ప్రా.మ. పాఠం.
పరిపరి గుచ్చెలన్ రవణ – పూ.ము.ప్ర. యతిభంగం.
2. మిసమిసల రత్నభూషణ ల్మెఱయ మెఱయ పూ.ము.పా.

గూడఁగనీకఁ బల్లవుల కోరిక లీరికలెత్త క్రేవలం
[1]బూడఁగనీక నమ్ముదురు బోటులు దత్పురిఁ బూవు లెప్పుడున్. 20

సీ. ఇందు రమ్మనుచుఁ జోటిచ్చి తివాసిపైఁ
జెయివట్టి గూర్చుండఁ జేసి యతనిఁ
దొడతోడఁ దొడఁజేర్చి గడుమంచి బుక్కాముఁ
జూతుగాకంచు ముంజేత నునిచి
కఱ్ఱజవ్వాజి చొక్క మటంచుఁ జెవులందుఁ
జేర్చి చెక్కుల గోరఁ జేరఁదీసి
గంబురాయిట్టి దెక్కడలేదు చూడుమా
యని రవ కనురెప్పలందుఁ జరిమి

తే. యిట్టిచెయ్యులఁ గూరిమిఁ బుట్టఁజేసి
పల్లవుల చేతిరొక్క మప్పరిమళములు
వెలల పేరిఁట దోచి యవ్వీటఁ బొల్తు
రలరుసరులమ్ము ప్రాయంపు టలరుఁబోండ్లు. 21

- అలిబిలి గోపురము -

నారికేళపాకము

సీ. సారవత్పారవోజ్జ్వల దంఘ్రిశృంగార
నూపురం బలిబిలి గోపురంబు
గణనదుర్లభమణి గణ ఘృణి చుంబిత
గోపురం బలిబిలి గోపురంబు
ఘనమునిజన చిరంతన పుణ్యసరణికి
దాపురం బలిబిలి గోపురంబు

1. జూడగనీక – పూ.ము.ప్ర. పాఠం. యతిభంగం.

కీర్తిత మోక్ష లక్ష్మీ పక్ష్మ లాక్షికిఁ
గాపురం బలిబిలి గోపురంబు

తే. కాంతి చిత్ర వర్ణ నితాంత కాంతియుత వ
నీపధ మధులిట్చుకపిక నికర కలక
లారవావృత వృషభాచలాగ్రమునకు
మూపురంబైన యలిబిలి గోపురంబు. 22

- అవ్వచరికోన -

వృత్త్యనుప్రాసము

తే. హరియు హరియును హరియుఁగా సరియు గరియుఁ
గిరుయుఁ గరియును బలునెమ్మి పురియు దరియు
దరియు ఝరియును జమరియు విరియు సురియు
నరియుగంబును ధనరియుం డవ్వచరియు. 23

- మోకాళ్ల ముడుపు -

సీ. కొండలరాయనిఁ గొలుచు కవులకు బం
గారంపు ముడుపు మోకాళ్లముడుపు
పరమదాసవ్రాత పాపంబులెల్లను
గడలకుఁ దుడుపు మోకాళ్లముడుపు
దిటమున నెక్కు నెంతటివారి కొదవించుఁ
గన్నంత ముడుపు మోకాళ్లముడుపు
నానాదిగాగత నరసంతతికిఁ బున
ర్గమనంబు లుడుపు మోకాళ్లముడుపు

తే. తడుపు లిడనట్టి మేనులు విడుపుఁ జూపు
నొడుపు మదినెంచి తపములు గడుపు మునుల
పొడవు లెఱిఁగించు జీఁకటి నిపుడు గుహల
కడు పొలుపలరు నిడుపు మోకాళ్లముడుపు. 24

యతిభేదము

ఉ. స్వామి తమోపహారి కురుసారస సారస సారసారజా
తామిత భంగ చారికి మదానవ దానవ దానవర్ధిత
శ్యామతనూ విహారి కళిజాలక జాలక జాలకాతి ద
క్షామల కైరవారిక విసార విసార విసార ధారికిన్. 25

క. హారి కిరి నేత్రపాలిత
వారికి నిజదాస దురితవారణ రాజీ
వారికి శ్రితకవిరాజికి
వారికిఁ గోనేరి కతుల మగసిరులిడుచున్. 26

- పెద్దతోపు -

సీ. వెలసి పూదేనెకాల్వల నిగుడ్చును రేపు
నెత్తావి తెమ్మెరల్ నినుచు మాపు
వలకారి దొమ్మితేఁటుల నల్లడల రేపు
మరున కందిచ్చు ముత్తరము తూపు
సంజీవనీ ముఖౌషధుల నెల్లెడఁ జూపుఁ
బుణ్యంపుఁ బ్రోవకుఁ బూటకాపు
శుకపిక శారికా నికరంబులకుఁ బ్రాపు
బడలిక లన్నియుఁ గడల బాపుఁ

తే. జిన్ని చిగురుల నింగిని జేయు తోపు
తేటకొమ్మల *కొనల మిన్నేట దోపు
పువుల వెలయుచుఁ వాసనల్ దివియు **తోపు
లుద్ధి లేదనఁదగు తోపు పెద్దతోపు. 27

---

* ననల ప్రా.మ. కా.లి.ప్ర.

** దోపు ప్రా.మ. కా.లి.ప్ర.

- పాండుతీర్థము -

ఉభయస్ఫురితము

చ. కనక నగాధినాయక శిఖా ముఖ జాగ్ర దుదగ్ర శీఘ్రులం
ఘన ఘన కాంచనాబ్జ కళికా తిలకాళి గరుద్గురు స్ఫుటాం
జన జనక ప్రభాసిత లసత్సిత సారససంగ భంగ మ
జ్జన జన కల్పితాభి మతసత్పురుషార్థము పాండుతీర్థమున్. 28

- ఆకాశగంగ -

సీ. సంతత పనిత సజ్జన వృజిన విభంగ
ముహుర జహజ్జహద్బహు విహంగ
లసిత సముద్ర భటి సముద్ర వరసంగ
సకల తీర్థైక నిజప్రసంగ
యుత్ప్రతి ధ్వని దదర్యుభయ పార్శ్వ రథాంగ
గౌరీశ వినుత మనోరథాంగ
మృదుల వాసిత గంధ కదళికేక్షుల వంగ
ధరణీ రుహాగ్ర పతప్లవంగ

తే. యూర్ధ్వ సారంగ సారంగ యుక్కుడుంగ
కలిత సారంగ ముఖ విహంగమ పతంగ
పుంగవ గరుద్గణా నిల భంగురాంబు
కణమణి ఖచిత శృంగ యాకాశగంగ. 29

- బయకాని కోన -

సీ. కాండ పాండిమహారి గగన ధున్యుపమాస
హాటక పంకేరుహ ప్రసూన
కమనీయ నవనీత ఖండ హాసన ఫేన
మహనీయ తరజీవ మణినిధాన

నాగాహిత ప్రాహుణక నిమంత్రణ మీన
పులిన భూ నానాగ ఫలవితాన
సతత నిజస్నాత సాధుకిల్బిష దాన
తతవీచికా తిరస్కృత నదీన

తే. దానవారాతి పాద పద్మ భరలీన
మాన సానూన దోదూయమాన దీన
మానవాళికిc గురియు హేమంపుసోన
వానమాపు మొకము బయకాని కోన. 30

శబ్దార్థోభయశ్లేష

మ. తనులావు ల్బుకటించుచున్ మొగములం దట్టంపుc గెంపుల్ జనిం
ప నుదారమ్ముగ రాజహంసతతి పద్మవ్యూహమున్ జొచ్చి నే
ర్పునc దద్వాహినియం దమందతరి వారుల్గాంచుచున్ జోడు వీ
డని మత్తారికులంబు తోరణము జంటన్ జేయు లీలా గతిన్. 31

గౌడరీతి

చ. అగ మహిమావ లోకన సహర్షఘనాఘనఘోటకీ భవ
త్ప్రగుణ ఘనాఘనౌఘ నిభ భద్రఘనాఘనసంఘ చంకన
ద్గగనధునీపనీప తదఖండఝరీలహరీ పరంపరా
త్యగణిత ఘుంఘుమార్పిత గుహాప్రతిఘోషము ఘోష మొప్పగున్. 32

క. ఏతాదృశ విభవమ్ముల
శీతాచల సేతుమధ్య సీమోర్జిత వి
ఖ్యాతావినూతన హరి ని
కేతన సువిశేష[1]శేషగిరివర మలరున్. 33

1. శేష – పూ.ము.ప్ర. ఈ పదం విస్మృతం.
కాగితలిఖిత ప్రతి నుండి ప్రస్తుతం గ్రహీతం.

సీ. నకులకులమ్ము లుత్సుక ఫణిఫణముల
చాయcజాయల గొండ్లిసేయునపుడు
గన్నెలేళ్లకు నెల్లc జన్నుబాలెంతయు
బాలెంత పులినంపు లీలనొసcగు
నెమలికీరము బిడారముల మెలcగుసారె
కీరముల్ చిత్రబిడారములును
ముదినాగములు సింగములు తోపుcదోపుల
జోడుగాcగూడియే నాడునాడు

తే. భయద రభసశరభ సముదయముc బ్రోచు
సాహసోదార భూదార చక్రమచట
జాతివైరంబులేక మజ్జాతిగాcగc
గన్ను విన్కరిదిన్నె లేc డున్న కతన. 34

వ. అయ్యహిమహీధరంబు హిమధరంబు విధంబున [1]సర్వమంగళకాభ్యుదయ విధానంబును, మేరుశిఖరిగరిమ ధర్మస్వరూప రంజితంబును, రాఘవ సైన్యంబులేవ సుగ్రీవ నీల గజ గవయ పనస రమణీయంబును, శ్వేత ద్వీపంబునుంబలెc బ్రధాన పురుషశోభితంబును, కృష్ణనిపగిది వేణునాద విలసితంబును, దానవారి వక్షంబుడంబున వనమాలికావీక్షణీయంబును, నలువనలువగు నలు వదనంబుల నలువున బహుశ్రుతులచే విశ్రుతంబును, నీలగళు జటాజూటంబు నీటున నాకాశగంగా ప్రసిద్ధంబును, ధనదాస్థానంబు పోలికc బుణ్యజనానందకరంబును, పురందర పురంబువైఖరి సుమనో మందిరంబై, పంక్తిరథ సంపదుపలాలితంబై యయోధ్యా నగరిగరిమc దనరియు, ఆరామాభిరామంబై విభ్రమ బహులతా లక్ష్మణద్యుతి నలరియు, శుభశరభరతాస్పదంబై, శత్రుఘ్నమహిమ నమరియు ప్రకటరాజస

1. మంగళాభ్యుదయ. కాగితలిఖిత ప్రతి. ప్రా.లి.గ్రం.మ.

గుణోన్నతంబయ్యు లోకేశ్వర శోభితంబై, సత్ప్రబంధంబును వరారోహాంగంబునుంబోలె నానా విధాలంకార వస్తుధ్వనిరుచిరంబై విలాసంబుల నొప్పుచు, రాకానిశీథియును రంభా కదంబంబునుంబోలి చంద్రానుగమంబై ప్రసన్నతాకారంబున నమరుచు, మందరాస్థలంబును శంకర సుఖపురంబులు వనంబునుంబోలె విలసద్గం ధర్వనికరంబై లతావితానంబును, వనేచరమందిరంబును రాజసౌధంబునుంబోలె జాలకావృతంబై, వీణాకల్పనంబును వసంతాగమనంబును, సముద్రంబునుంబలెఁ బ్రవాళాంతరంబై భాగ్యవంతుని శాంతంబును నందనంబును, రాగంబునుంబోలె సంతానకాంతంబై పద్మాకరంబును కువలయంబును, విష్ణుపదంబునుంబలె రాజహంస మంజులంబై శంఖచక్రాది సాధనంబును గురతరవారి వాహినీనివహంబును నిజాంతస్థ భూభృద్వారంబును ఘనాగమనంబును రాజాభ్యుదయంబును బాడ బోదారతేజంబును మహామందరాగాభంగస్ఫూర్తియు నమరి అన్వర్థ కమలాధిపాహ్వయంబై, సురశాసనాస్పదంబయ్యు నసురశాసనాస్పదంబై, ఏకశరభమహావన దుర్యంబయ్యు ననేకశరభ మహావనధుర్యంబై, నిశాధిక జ్యోతిర్లతాధామ రూఢంబయ్యు ననిశాధిక జ్యోతిర్లతాధామ రూఢంబై, నవరతాహీన శృంగారోన్న తంబయ్యు ననవరతాహీన శృంగారోన్నతంబై, వారణగంధంబయ్యు నవారణగంధంబై, సమంబయ్యు నసమంబై, ఒక్కొక్కదిక్కున శతసహస్రారామ నదనదీఝరీపరీతంబును, ఒక్కొక్కచాయ ననపాయచిత్రవర్ణ శ్రీపర్ణకుముద సముదాయ సముద్యన్మకరందస్యందిబిందు బృందాస్వాదతుందిలేం దిందిర సందోహ సంగీత భంగీతరంగితానషంగాఁ బులోల నాళీకజాల డోలాందోళన ఖేల ద్బాలమరాళ చంచూపుటతృటదరాళ మృణాళవిశాల ప్రభానిస్తంద్ర చంద్రికా సారంబులగు కాసారంబుల నలరుచు నొక్కక్క చెంతఁ గాంతలతాంత కుంతాక్రాంత నితాంతతాంతాబ్జ కాంతకాంత వేదికాంతారామరకాంతాకాం తైకాంతరతాంతశ్రాంతి వారక

చేలాంచల జాయమాన పవమాన వలమాన విటపిపటలంబులం గనుపట్టుచు నొక్కొకవంకఁ బొంకంబగు నేణాంక పంకజాప్తోపలోపలాలిత సారహీరపద్మరాగ మరకత ప్రముఖ మణిఘృణి రమణీయంబగుచు, నొక్కొక్కయిక్క దహరాకాశ విహారమాణ పరమాత్మానుసంధాన సమింధాన పరమానందానుభవ పరిపాక తృణీకృత లౌకికవ్యాపార పారీణ ప్రసిద్ధులగు సిద్ధులు వెలయుచు నిప్పగిది నలరుచుండు వెండియు – 35

చౌపదములు

1. సతతభక్తియుత సన్మునిజాలా
   కృత నుతులను రాగిలు పృథుశీలా
   కృతయుగమునను సుకృతమయిలీలా
   క్షితి వృషగిరియనఁ జెలగును జాలా.

2. సీతావరుఁ డూర్జితముగఁ జేరున్
   రీతిఁ గనిన దారిని బొల్పారున్
   ద్రేతను హరిని ధరించిన చారు
   ఖ్యాతిని *గరుడనగంబున* మీఱున్.

3. వెలయు జవ్వనఁపు వ్రేతల పొందుం
   గలిగిన కృష్ణుని కత లెందెందు
   దళముకొనఁగనగు ద్వాపరమందు
   నల *శేషాచలమనఁ* జెలువొందు.

4. కలియుగమునఁ జేకాన్కల నలరుఁ
   గొలిచి యిచ్చునక్కొలఁదిని సిరులు
   బలువిడి నొసఁగెడు బహు వైఖరులు
   నలువుగ *వేంకటనగమన* వఱలు. 36

సీ. కలికాల కలుషాంధకార ఖండన చండ
పటిమ ఖగంబు వేంకటనగంబు
సాధ్వాళి సాధ్వస సర్పదర్పాదైక
గరుడఖగంబు వేంకటనగంబు
కవిదీనతాబ్ద సంఘాత ఘాతానల్ప
కల్పాశుగంబు వేంకటనగంబు
పర తురుష్కాశర హర రాఘవామోఘ
నటదాశుగంబు వేంకటనగంబు

తే. ప్రబల కన దీషణత్రయ భావముక్త
సూక్తి సక్త విరక్తి సచ్ఛక్తి యుక్త
భక్త జన చిత్త చింతిత ముక్తిద ఘన
చటుల భావనగంబు వేంకటనగంబు.

సీ. గురు దరీముఖ ఝరీ వరలహరీ వార
ఘుమఘుమ నిస్వన క్రమ నిగాఢ
మగమాంత కాంత నిష్యంది సన్మకరంద
తుంది లేదిందిరామంద గీత
మా పద్మిదోల్లసదప వర్గకామినీ
ప్రాపక జపశీల తాపసగణ
మదితిజేక్షణ హర్షకృద దభ్ర శుభ్రాభ్ర
సఖమహాభ్రంకష శిఖర నికర

తే. మబ్ధినిస్తబ్ధి ఘనసత్వహతి విచల ద
భంగరంగ దుత్తుంగ తరంగ వర్గ
ఘళఘుళార్భటి సందర్భ కవన కవిజ
నామిత తపఃఫలంబు శేషాచలంబు.

- వేంకటశైలము -

హరిగతి రగడ

1. శ్రీ లసదల మేల్మంగా సంగీ – స్థేమ విశాలము వేంకటశైలము
నాళీక భవాది వినిర్మిత స – న్మణిమయసాలము వేంకటశైలము.

2. జలయంత్ర ఘనా ఘన ధారా – స్రవదబ్జాలము వేంకటశైలము
కలకల రవయుతశుకపిక నికర – గ్రసిత రసాలము వేంకటశైలము.

3. తాలతమాల క్రముక లకుచముఖ – దాడిమసాలము వేంకటశైలము
సాలఘుమతియతి చింతిత కైవ – ల్యఘటనలోలము వేంకటశైలము.

4. నానాసూన రసోద్భవ కుల్యో – న్నత కల్లోలము వేంకటశైలము
మానవనాయక దీయమాన స – న్మద శుండాలము వేంకటశైలము.

5. జాత పాపనాశన పాపవినా – శన కీలాలము వేంకటశైలము
ధాతురూప వంశవివరభవ శ – బ్ద వరాభీలము వేంకటశైలము.

6. సంసారచ్ఛల బలవద్దహన – జ్వలన జ్వాలము వేంకటశైలము
కంసాహిత కలహంత కంద సం – ఘాత వినీలము వేంకటశైలము.

7. ప్రకటిత కుంద ముకుంద మకరవర – పద్మ సునీలము వేంకటశైలము
మకరధ్వజ తోరణ చామర పర – మ పదోత్తాలము వేంకటశైలము.

8. బంధుర శిఖరోపరి పరిశోభిత – బల భిన్నీలము వేంకటశైలము
గంధద్రుమ సంవేష్టిత భుజ గా – గ్రజ కాకోలము వేంకటశైలము.

9. శ్యేనానూనాళీఖగ కబళన – చిరకాకోలము వేంకటశైలము
దానవభేదన తల్ప వికల్ప వి – ధాయక తూలము వేంకటశైలము.

10. కంతు సమంధన చందన పరిమళ – ఖని వాతూలము వేంకటశైలము
సంతత సేవిత భాగవతావే – శ సువాచాలము వేంకటశైలము.

11. గంధగజాసుర హరణార్పిత మ – గ్రద్యుతి శూలము వేంకటశైలము
అంధుప్రస్ఫుట మర్కట కీటకృ – తాతత జాలము వేంకటశైలము.

12. మహనీయ చతుర్ధశ భువనావన – మందిరజాలము వేంకటశైలము
గుహపుష్కరిణీ చరజల కరణీ – గురుతరజాలము వేంకటశైలము.

13. రాజిత రాజీవ కుముద సముదయ – రంజకజాలము వేంకటశైలము
నైజ పుణ్య భూమ్య వినిర్మిత తత – నాళీనాళము వేంకటశైలము.

14. సార రసాభవకిటి దంత విభా – సారసనాళము వేంకటశైలము
దారుణ కేసరి కాసర సంయుత – తత భూగోళము వేంకటశైలము.

15. కకుబంత నిరంతర పరిమళకృ – త్యనద మృణాళము వేంకటశైలము
ప్రకటఫలిత కదళీ జంబూముఖ, భాసురకోలము వేంకటశైలము.

16. ధవశిఖి ధూమిత కౌశిక తరుచయ – దారుణ కోలము వేంకటశైలము
కవిదారిద్రోదద నామక భి – ఙ్ఞర కుద్దాలము వేంకటశైలము.

17. అతుల పురజన వృజిన ఘన హనన స–దాదిమ కోలము వేంకటశైలము
పతిత యవనపుర లంకాపురహ్వా – త్పావని వాలము వేంకటశైలము.

18. కాండ వికాండ తరీకృత సరసీ – ఘనశైవాలము వేంకటశైలము
తాండవ వేళోద్దండ లాసికో – క్త భరతతాళము వేంకటశైలము.

19. జన భోజన దర్శన భయద సుద – ర్శన కరవాలము వేంకటశైలము
ఘనపులినావృత దీర్ఘ్ఘ్ఘుల్లరీ – కల్పితవాలము వేంకటశైలము.

20. హరి దురువాసిత కుంకుమకస్తూ – ర్యతి జంబాలము వేంకటశైలము
పరిపరి విధములc బెనగొనియెడు పా– పంబుపరాళము వేంకటశైలము.

21. మకరీపత్ర కనద్రామామణి – మంజుసలీలము వేంకటశైలము
సకల జననికర భవహృద్ది వ్యై – షది కత్తైలము వేంకటశైలము.

22. చమరీవాలజ పవన రణిత వం – శ విలస ద్దైలము వేంకటశైలము
అమర భ్రమరకచా గీత ప్ర – త్యారవ ద్దైలము వేంకటశైలము.

23. కాకోదరతతి పతినామ విశృం – ఖల కృత్కీలము వేంకటశైలము
లోకేశ్వర నిర్జరవరసన్నుత – లోలుపశైలము వేంకటశైలము.

24. ప్రాభవ భవమృదు శైత్య మాంద్యసౌ – రభయుగ్వేలము వేంకటశైలము
వైభవహవ ధూమ శ్యామలతా – వాటి స్థూలము వేంకటశైలము.

25. కందర బృంద రటన్నిర్ఝర లం – ఘన జంగాలము వేంకటశైలము
స్యందన కరి తురగ గరుడవాహన – సంభ్రమహేలము వేంకటశైలము.

26. అతుల బహిర్ద్వార వితానక కృత – హాటక చేలము వేంకటశైలము
గతి సురభీకృతనైక దిగంతర – గంధబిడాలము వేంకటశైలము.

27. కమల భవాకర కలిత విహరణో – త్కంఠ మరాళము వేంకటశైలము
అమిత విమత పాషండ మదాప న – యన నారాళము వేంకటశైలము.

28. వరవన తుందిల భద్రోన్ని ద్రా – వనశార్దూలము వేంకటశైలము
గురుతర శాఖిశిఖోద్యద్రిం ఖ – ద్గోలాం గూలము వేంకటశైలము.

29. సింధుర కందర సంఛన్నోపల – శేఖర కూలము వేంకటశైలము
సైంధవ సింధుర చంద్రమణి విలా –స జనన మూలము వేంకటశైలము.

30. అనయ పులింద పురందర నిర్మిత – హారి కుకూలము వేంకటశైలము
అనయము తపసుల కనుపును కజ్జా–యపు కండోలము వేంకటశైలము.

31. మొక్కు వరాలందిడును వరాలు క, పురతాంబూలము వేంకటశైలము
గ్రక్కున తనుబొగ డర్థుల కొసఁగును కనక దుకూలము వేంకటశైలము.

32. తవులఁగఁ గనరేల పగళ్లు దివిజ – దనుజులయాలము వేంకటశైలము
అవిరళమృగయోత్సవధావచ్ఛా – గాదిసృగాలము వేంకటశైలము.

33. సూటిగఁబొగడని ఖలులల నీలకు – జొక్కపుగాలము వేంకటశైలము
ఏటను బ్రహ్మోత్సవమునసుజనుల – కిచ్చువిరాళము వేంకటశైలము.

34. ప్రాకటచతురాస్యోక్త నిగమ సా – రంపు నిరాళము వేంకటశైలము
ఏకాంగులకును వైష్ణవులకు సిరు – లిడు హేరాళము వేంకటశైలము.

35. నార్ఖాదాధిపు పట్టిన హరియం – దపు వింటాలము వేంకటశైలము
ఆర్ఖేలనవర్జిత విగ్రహమగు – హరిమణికీలము వేంకటశైలము.

36. ఎసక మెసఁగ దిశ ఘూర్ణిలు వేలుపు, టింతులమేళము వేంకటశైలము
వసుధాధీశాంతఃపురకాంతా, వారనిచోళము వేంకటశైలము.

37. లంబుగ నెలకొన పసులకుఁ దాపసు – లకు ననుకూలము వేంకటశైలము
అంబరచుంబి కదంబ కదంబ మ – హాహింతాళము వేంకటశైలము.

38. శోభిత విద్వత్కవి రచితాకృతి – స్తుతిధారాళము వేంకటశైలము
ఆభపదోన్నతి పెరిగానుక యు – న్నది పాతాళము వేంకటశైలము.

39. గజహయ పుష్కల ముష్కరతౌరు – ష్కబలవిఘాళము వేంకటశైలము
భజియింపని జనులకుఁ జూపును ద – ప్పక గోపాలము వేంకటశైలము.

40. కొలిచినవారల కనువారము నొన – గూర్చు సుమాళము వేంకటశైలము
తలఁచినభక్తుల కభిమత శుభమతి – దయనిడు వేళము వేంకటశైలము.

41. ఇరువుగ నుండెడు నరులకుఁ గోర్కుల – నిడు ఫలకాలము వేంకటశైలము
పరిపరిగతులను యతు లాత్మలఁదలఁ – ప గదగు శీలము వేంకటశైలము.

42. హరినతఫాలము వేంకటశైలము – హరులదువాళము వేంకటశైలము
దొరువులతాళము వేంకటశైలము – దొరులకు మేళము వేంకటశైలము.

43. వేంకటశైలము విబుధావాలము – వేంకటశైలము వినమితనీలము
వేంకటశైలము విగతికరాళము – వేంకటశైలము వెన్ననిపాళెము. 39

అనుప్రాసదళ వచనము

వ. అట్టి గట్టునుఁ జదలతుదల మొదలఁబొదలు విరిబొదలరొదల వదఱుచుఁ, గదలెడు కొదమతుమ్మెద కదుపుల నెదుగఁ, బదిలముగఁ గుదురుఁగనిన నిరుకప్పుకప్పుట కొప్పులగు గొప్ప కొప్పులు, పున్నమవెన్నెల చిన్నెల మిన్నల మిన్నెల్లఁ జెన్నలర న్నెలకొన్న క్రొన్నెల నెలయించ నెదురు నెన్నుదురులు, రేరాఱుల తెలిడాలు నగఁజాలు వాలుగన్నుల జిగిగల వాలుగన్నులు, పొంకంబగు జింకల జంకించు బింకముఁజూపు చూపులు, శంపాలతికల సొంపునింపు సంపంగిసంపద గుంపులఁ బెంపుపెంపున స్ఫుటమ్ములయిన నాసాపుటమ్ములు, శ్రీవర్ణసవర్ణంబులగు కర్ణంబులు, నిద్దపుటద్దపుటుద్దుల తళకులఁ జెక్కుఁజెక్కులు, నిగరాలమగఱాల నిగరాల గను నితాంతకాంతదంతంబులు, పగడంబుల జగడంబులపై జగడంబులు సేయ విడంబించు విడంబించు పదవుల పదవులగు పెదవులు, వలమురి మురువుల చలమరితనంబున, జయించ నగ్గలంబుగల గళంబులు, చొక్కపుఁ జక్కదనంబుల జక్కవకవఁ గవకవ నవ్వు నిబ్బరపు సిబ్బెపుటుబ్బు గబ్బిగుబ్బలు బిసమ్ముల వసమ్ముగాని వెక్కసమ్ములాడ నారజమ్మగు భుజమ్ములు, ఆకసంబుఁగేకల్కొట్టి కాకుసేయుట కౌనను కౌనులు, అవక్రచక్రంబు నాక్రమించిన ఘనజఘనంబులు, రంభాస్తంభ సంరంభంబు వెడలం గడలకు గడలుకొలుపు దొడలు, నాణెంబులగు తూణంబుల జాణతనంబులాడి ధిక్కరించుక్కులకిక్కులౌ పిక్కలరు పిక్కలు, సరససారసవిసరంబుల పసదనంబుల నిరసించు టొసపరి మిసమిసలు దెసల నెసఁగ నాస్పదంబులగు పదంబులు గలిగి వాలుగంట్ల పడగ కొమరమరు మరువెలిదమ్మి వాలుగంట్లకైపు సొలపు మెలపుల వలపుగొలుపు వాలుగంట్లకింపులునింపు నవ్వనంబు సురపతి యాస్థానంబు కైవడి సుమనోవిరాజితంబై, రాజానుగ్రహంబు లీల నపరిమిత ఫలానుకూలంబై, అనుకూలాంగనారత్నంబు విధంబున ననవరతోత్సవకరంబై,

పారావారంబుమేర వాహినీసమాగమస్థలంబై, మార్తాండునిరీతిఁ గమలా నందకరంబై, కంఠీరవంబుచాడ్పునఁ గందరమావిలసితంబై, భారతంబు చందంబున భీమార్జున నకులసహదేవ శోభితంబై, వినాయకుని పగిది సువర్ణపత్రమంజులంబై, మహానటుని జటాజూటంబువైఖరి యహీన భోగాస్పదంబై, నిగమనికరంబుతేవ నిరవద్యజటాధరంబై, కుకవిప్రబంధంబు మర్యాద జాతి వార్తాశూన్యంబై, దూతికల తెఱంగునఁ బల్లవ రాగంబొనగూర్చుచు, సాదిపోలిక తావుల మావుల బ్రోదిసేయుచు, సౌర భావరణంబున కళికామి తోత్కర్షఫలంబున కరంబుసొంపు సంపాదింపుచు, భాసురకేసరంబులు రాజితాక్షతలును, అసమానసార లసమాన పరాగ పవమాన డింభములు చెలువలరు చలువతెరలను, శారికావార సుకర కలకల రవంబులు క్రొత్తముత్తైదువ పాటలును, ఫలాపేక్షాయాత నూతన రాజకీరావళులు నిచ్చలపుఁ బచ్చతోరణంబులును, కేకికేకా రావంబులు వందిమాగధ బృందమంగళాష్ట కంబులును, కోకనద సముదయంబులు మెట్టుఁబట్టికలును, కింశుకముకుళంబులు సురుచిరదీపంబులును, పికకులకలకుహూకారంబు లవార్యతూర్యరావంబులును, కిసల యవితానంబు వితానకపుఁ దానకంబును, కుందకళికా సందోహంబు మీసరపుసేస ముత్తెంబులును, జనులు ప్రియంపడి చూతమను జూతంబు నవకఁపుఁ బెండ్లి చవికయును, తత్సుమవిసర రసలుబ్దంబులై చుట్టుసోలి వ్రాలిన మదాళినీశ్రేణి నల్లపూసల చాలును, తన్మధ్యభాగలంబమానఫల గుచ్ఛంబు తాళియుంగా వనేందిరా మాధవు కల్యాణమందిరంబు తెఱంగునం దఱంగలించు, మఱియును 40

ద్వంద్వప్రాసము

క. వనము నిఖిలజన సంజీ
వనము సకృద్దర్శనాభివర్ధిత పుణ్యా

వనము నిరంతర మునిసే
వన ముపగతజీవనము సువనపావనమై. 41

వ. వెలయుం దత్ప్రదేశంబున. 42

ప్రకృతాప్రకృతశ్లేషయుక్త సాగరోపమానవన వర్ణనసీసము

సీ. అశ్రాంత సౌమనస్యామోదకృద్రస
సారముద్భవరస కారణంబు
తారప్రవాళశితద్రుప్రవాహస
ద్రాహభ్రమోత్కళికాకరంబు
గోధికాహరిశంఖ కోలపోతస్థల
రాజీవరాజీవరాజితంబు
బ్రహ్మకళాగూఢ బాడబరాగప్ర
కాండవిఘోషరంగత్తటంబు.

తే. నగుచు శంకరవరబాణహారిపవన
శశధరాభ్యుదయాన్విత శ్యామలాభ్ర
సహితకమలాదిజన గురుస్థానమ య్యె
సంగు రంగుగ వనరాశి సరణి వనము. 43

రూపకాలంకారము

సీ. వనమహీస్థలికొల్మిఘనకింశుకప్రసూ
నంబు లంగారవారంబు లచటి
యళిసమూహంబు నల్లలు మందపవనుండు
చర్మభస్త్రికమూతిచయము తలిరు
టాకుజొంపములు తీవ్రానలజ్వాలలు
వనపక్షిరవము తజ్జనితరవము

కమలకర్ణికఠాయికడునొప్పు కేతకి
ప్రసవదళంబులు పట్టుగార్లు

తే. గాఁగ నామనియను లోహకారకుండు
మదనునకు జిగురువాలును మంచివిరుల
శరములును వాడిగాఁజేసి బిరుసుపదను
పువ్వుదేనియ నించె నాఁ బొల్చు నచట. 44

మధుమాసవర్ణనము, సప్తానుప్రాసచరణ సీసము

సీ. ఒకమేర మృదుసౌరభ కిశోరకసమీర
మొకయోరవరకీరపికవిహార
మొకచోటనాఖేట సకలాట పికకూట
మొకబాట వనఘోటక కుల ఝూట
మొకపొంత సులతాంత నికరాంతరప్రాంత
మొకచెంత ఫలసంతతి కుజకాంత
మొకలోయ ఖగనాయక కుదాయ సముదాయ
మొకచాయ సురగాయక కృతగేయ

తే. మమిత సారస సారస కుముద నికర
మధురసాసార మధురసా మధురసార
భృంగసంగీత భంగీ తరంగితాఖి
లాగమంబు దలిర్చు చైత్రాగమంబు. 45

లయగ్రాహి

అంత ముదిత ప్రసవకుంతము విచిత్ర సుల
తాంతము నిరస్తము నిశాంతము తరుశ్రీ

మంతము గళన్మదు వసంతము పికోల్లసదు
దంతము ఘనర్తురసవంతము రసాలా
క్రాంతము విటీవృత వనాంతము హితానిల ని
శాంతము కనచ్చుకశకుంతము నికుంజో
ద్భ్రాంతము కరాళికులకాంతము సమంచిత వ
సంతము తనంతన నిశాంతము చెలంగెన్. 46

మందానిల వర్ణనము – ప్రాసనీసము

సీ. ఔరగంధపు మెట్టుదారిఁదారెడు పాఁప
కోరసోకిన సెకయూరుటకును
తీరైన పాండ్యరాణ్ణారీకుచోదార
హారావళీయుక్త చారుగంధ
సారపంకవిహార హారియై నిబిడ శృం
గారవనంబులఁ జేరి మీఱి
సారస సారస సార సౌరభవములు
చూరలు గొనుచు గర్పూరముల దు

తే. మారములు దూఱి హిమవారి పూరమాని
పేరెములుబాఱి మిగులగంభీరము గను
సారెపురవీథి గడిదేఱి స్వారిదిరుగు
మేర నందందమందసమీరణంబు. 47

రూపాలంకారము – అపూర్వ ప్రయోగము

ఉ. ఆననతేఁటిమ్రోఁతయె యుపాంగముగాఁగఁ బికాగ్రనాదమే
గానముగాఁగ నామ్రగశుకస్ఫుట పత్రరవంబు మర్దల
ధ్వానముగాఁగ లేఁజివురు బాహులు ద్రిప్పులతాంగనాళి నెం
తేనియునాడఁ జేయుఁ బురితెమ్మెరనట్టువ పూవుఁదోఁటలన్. 48

- వేంకటేశ్వరస్వామివారి వాహ్యాళి -

శబ్దచిత్రసీసము

సీ. తన సుదర్శనలీల తన సుదర్శలీల
కరణిపుణ్యజన వర్గంబుబెంపఁ
దనవిగ్రహోన్నతి దనవిగ్రహోన్నతి
వలెనసమాయుధపటిమ జెలఁగఁ
దనదుశ్రీవత్సంబు తనదు శ్రీవత్సమ
ట్లఘనమా సంగతి లలిఁ దలిర్పఁ
దనదుదరస్ఫూర్తి తనదు దరస్ఫూర్తి
గతిశరజాతాచ్ఛకాంతులెసఁగఁ.

తే. బరిధవిలు సిద్ధ సాధ్య సుపర్వశర్వ
విధివిధుబ్రధ్న పాధోధి విబుధనాథ
భావనుతి రూఢిగూఢపాత్పరిబృఢాఖ్య
భూరిధరణీధర విహారహారి శౌరి. 49

క. తురగావరూఢుఁడై భూ
భరముడిపెడు నపయశంబు పరిహారముగా
నరలోకరక్షణార్థము
తురగము నెక్కెనని జనులు తొడరి నుతింపన్. 50

సీ. ప్రణవంబు రమణీయమణి ఖలీనముగాఁగఁ
బ్రొద్దునిద్దామొగముట్టు గాఁగ
దపసికన్పాపముత్తెపుఁ దలాటముగాఁగఁ
బండువెన్నెల దృష్టి దండగాఁగ
బలుసఁజిడంబు కెంబట్టు పల్లముగాఁగ
మొదటి పల్కులు మువ్వపదువుగాఁగ

వినువాఁక తరగలు వెల్లజల్లులుగాఁగ
వాల్మించు కెంపు హబాయిగాఁగ

తే. జోడ నలమీఱి లేదెందు జోడనంగఁ
బరుగుచున్నట్టి గరుడుఁడన్ గరుడునిపయిఁ
జేరి నందిత ధారా విహారహారి
సరణి వాహ్యాళి వేంకటస్వామి దలఁచి. 51

- ఉత్సవములు - ఆర్జితములు -

షడ్రుతూపమానాద్యంత యమక వచనము

వ. అప్పు డప్పన్నగనగ విభుం డానందమందిరంబైన యానంద మందిరంబు ప్రేమం దిరంబుగా నొయ్యన వెడలి కడలి కడలెత్తి మొరయ వడువున నడవడిగల నడవడిని యడుగడుగు వెంబడిబొడము బడలిక లడంచి తడబడక బుడిబుడి మొక్కులిడి యెడనెడఁ బొగడు పౌరజన జయజయ నినదంబు మతకరించు భూరిభేరీ మృదంగ కాహళపటహ డెంకణధక్కాహుఁడుక్కాది నాదంబుల లోఁగొను నిద్దపుఁ బెద్ద మద్దెలల మొఱఁపుటుఱుములకు నెఱమెచ్చి పురివిచ్చియాడు నెమ్మికొమ్మల యొమ్మిక సమ్ముఖంబునం గమ్మిక ముమ్మరమ్ముగా వరుస బురుసాకాశలాశలం బసిఁ డిపొడివసంతంబులాడ జోడుల కోలాటంబులు వేయు కైలాటకపు మిటుకులాంద్ర జాఱుజడల నల్లిన మల్లెపూసరుల వఱలు గమగమ వలపుల విటులకుఁ దలదిమ్మి పుట్టించునట్టి వెట్ట దినంబులయ్యును పార్శ్వ నిస్తద్ర చంద్రశిలామయ చంద్రశాలోపరి భాగాభోగ వలభి దువల వలభిపాళీకీలితచిరత్న రత్నకోరక వారక ఫలదీ బహుధావన సమాగతంబులగు కలికిచిలుకల కులుకుపలుకుల కులుకు కలరవంబుల కలరవము కింకుర్వాణ మానసలై మను తలంపులు నుతించు ప్రోషిత భర్తృకల దృక్తారకంబుల కీలెఱింగి తదుచిత శయ్యాతలంబునకుందార్చి

కూర్చు నెచ్చెలులు నేర్చు కైవడి కెలన నమర్చినతేఁట పన్నీటి ధూమ్రంపు భస్త్రికలముంపున ననమయ హేమంత సమయుంబయ్యును, మహోత్సవాలోకన కుతూహల నిఖిల దిశానిశాయాత మనుజ పరంపరా ప్రయత్న సంపాదితా లేపనాపకరణ క్రియోపార్జిత గ్రామీణ కుమార కటితట లంబమానంబులై యత్తలిరుగుత్తి గుత్తంపు మొత్తంబులతో నెత్తంబులఁ దత్తరంబుల తత్తద్గతుల నత్తమిల్లి క్రొత్త దళుకొత్తు మెత్తని తన్నీరు తిత్తుల యొత్తుల ధారాళంబులగు సలిలాసారంబుల నకాండ కాండదాగమం బయ్యును, మధ్యరంగ ప్రదేశ పురోగామి గణికాపాళిగల్ల పాళికా శ్రమకణ నిర్వాపణ రసిక కర నికర చల ద్వ్యంతోశీర తాలవృంత సంజాత సుగంధ బంధుర వాతపోత సంచారంబున నవ్వేళ వసంతవేళయయ్యును, అధికారి నియమితంబులైయప్రతిప్రతిత ప్రతి భవనద్వారంబుల కురుంజులక్రింద రంజిల్లు నపరంజి కొప్పెరల దెప్పరంబగు నిరంతర పరిమళవంతంబైన కుంకుమ రసవంతంబుకాంతావిజయోదంతంబున నింతింతనరాని సంతసంబున మంతుకెక్కినకంతుని కరాంతంబున నెంతయు వింతగాని లతాంత కుంతంబున సంతసంపు దొంతర పికిలి పూబంతుల నతివిచిత్రంబులగు నేత్రంబుల మెండగు నందెల యొమ్మైన చిమ్మనగ్రోవుల మించిన యగ్గిలికల ముంచిన తడిసి జడిసికడానినీరు పాపల రూపుల నొంటి జిలుగు తడివలువ లంట వడవడవడంకు కామినీ కాముకుల వలన నకాలశీతకాలంబయ్యును, కౌశికాగరు కర్పూర సాంద్రాణి ధూపమ్ములు ఘుమ్మన గ్రమ్ముకొను పూచప్పరంబుల నుప్పరంబులు నిగనిగ వెలుఁగఁ గల జిలుగుజిగివగ బిగిసరుగ నిగుడి నెగడు పొగరు వగల మిగుల మదిదిరుగ దిరుగు తేఁటి మగువల తెగల తగులుగ తగిన జిలిబిలి తేఁటపాటల వాటిలు సొంపు సంసాదించు తెలిదామర గుంపుల నింపు నింపు చికిలి మకర తోరణంబుల ధోరణిగా మిటారించు నిద్దపు టద్దంపుఁ జకచకల మొలక వెన్నెలల వలన ననవసర శరదవసరంబయ్యును నొప్పునట్టి

బ్రహ్మోత్సవంబునఁ దత్సేవాపరాయణ భూపాలక కుమార కాగ్రభాగ సంస్థాపిత నూతన కేతనవ్రాత పటాపటాత్కార గంధసింధుర ఘంటికా ఘణఘణాత్కార దుర్దమ సమ్మర్దోన్నమిత సుభట పటలి హస్తాగ్ర విన్యస్తశాత కుంభశుంభత్సరు ప్రభాసమానాసమాన నానావిధాయుధ సంఘర్షణోత్కర్ష జాయమాన ఘణఘణాత్కారది శబ్దకోలాహలంబున సకలలోక లోచనానంద కరుండయ్యెఁ దత్సమయంబున – 52

జాతిసీసము

సీ. జంపుసూరెపుటంపు కెంపునిద్దపు తేవ
గుత్తంపు బంగరు కొమ్ముకట్లు
డంబుమించిన పగడపు తలమాళిగ
నాణెంపు పెద్దకట్టాణి గద్దె
జాతికిరీటి పచ్చలరావిరేకలు
గమకపు పోలాతి గంటజోళ్లు
నిండు చందురునిగ్గు వెండిమేలందెలు
కప్పురాసంతన యొప్పుటొరిజ

తే. సానదీఱిన వజ్రాంకుశంబుబారి
నిగళమష్టమదములు గుడుగుట యేక
సరముఁ గంబాటమును నిజచాయల ప్రతి
కరులని గరి బడుటగల్గు గంధకరులు.

ఉ. ఆవులు దివ్యవస్త్రములు నాభరణంబులు వెండిపైఁడియున్
గావడినేతులున్ బునుఁగు కప్రము కస్తురి గంధమింతులున్
బూవులు వీవనల్ ముకురముల్ ముడుపుల్ గొఱియ ల్ఘలావళుల్
దేవశిఖావతంసునకుఁ దెచ్చిరి కానుక లెల్లవారలున్. 54

క. కోరి తలయింప్లు దాల్చిన
వారును నడుగడుగు మ్రొక్కువారును ప్రాణా
చారము లెల్లెడ నొరిగెడు
వారిలు తీర్థములు వచ్చువారైరెందున్. 55

సీ. అభయంబులిచ్చు మాయిభరాజవరదున
కుభయంబు లొనరింపుచున్నవారు
వెఱవులు మాన్పుమా వేంకటేశ్వరునకుఁ
జరువులు భయభక్తి జరుపువారు
ఘనయోగిజన సమావనయోగి కనుమ్రోల
వినియోగములు సేయుపనులవారు
దురితరుజౌఘవైద్యునికి హృద్యంబుగా
నునివేద్యము లొసంగఁ గనెడువారు

తే. పరులఁ బొరిఁగొను జోదుకు పరులు నరుల
దోసములు దోసునయ్యకు దోశ లలరు
నప్పనికి నప్పము లతిరసాధిపతికి
నతిరసంబుల నిచ్చువారైరి వరుస. 56

సీ. బడలినవారికి వడపప్పుపానకా
లనఁటిపం డ్లొపిన యన్నిగలవు
యెళనీరు బిసనీరు లెందుహేరాళంబు
నీరుచల్లయుఁబెరు గపార మచటఁ
గప్పురగంధంబు కైరవల్పట్టీలు
తట్టుపునుంగును జుట్టుపూవు
లెందువేడినవెల్ల యేచప్పరంబున
విప్పైన గొడుగులు విసనకఱ్ఱ

తే. లేలకులు శొంఠియును లవంగాలు పనస
తొలలు చెఱకులు ఖర్జూరఫలము లెన్ని
వేడినను గొండనుచు జాటు వేంకటేశు
భక్తజాలంబు తిరునాళ్ల ప్రజకు నపుడు. 57

- సాయంకాలవర్ణనము -

మ. అపరాహ్ణంబను వర్ణకారుఁడు ప్రతీచ్యంభోజపత్రాక్షి క
చ్చుపడన్ జందురుకావి యంబుద పటస్తోమంబు నన్నించఁగా
నపరాద్ధిస్థలినుంచు కుంకుమరస వ్యాకీర్ణకుంభంబునాఁ
దపనుం డస్తవసుంధరాధరము చెంత న్నిల్చి గ్రుంకెన్వడిన్. 58

సీ. గఱులు చుఱుక్కన నెఱసంజకాకసోఁ
కిన వెఱఁగంది యాకియలు ముడుచు
ముడిచి కౌఁగిలి పెంటిసడలించి నిట్టూర్పు
నిగుడ మోమీక్షించి దిగులుఁ జెందుఁ
జెంది వాపోవుచుఁ జెంతఁద్రిమ్మరుపెంటి
దఱిమి మెట్టగఁ జేరి వెఱచి మరలు
మరలి బిల్చుచు తొల్లి మమతఁ గూడిన తన
నెలవులు మూర్కొని కలఁకి యొరలు

తే. యొరలి తూఁటలు కసిగాట్ల కొఱికి నిలుచు
నిలిచి పెనఁగొన్న నాచుతీఁగలను డాఁగు
డాఁగి విరహభరమ్మునఁ గాఁగి కుందు
కుంది యబ్బుర మొందెను గోక మొకటి. 59

- సంధ్యారాగము -

సీ. అఖిల ప్రపంచ మహాభూత మోహిని
మునిజనానుష్ఠాన ముఖ్యవేళ

స్వైరిణీ పుణ్య సాక్షాత్కార దైవంబు
చోరావళీభావి శోభనంబు
కలితనిశీథినీ కాళికా జనయిత్రి
కమలామయావహక్షతజ పూర్తి
మందేహ గృహ కుంకుమ స్థానకసమృద్ధి
యస్తా గదావానలాభివృద్ధి

తే. ఘనపలాశ కుసుంభ కోకనద బాల
కిసలబంధూక హల్లక విసర గైరి
క చపలాదాడిమీ సుమకాంతి యనఁగ
గగనతలమున సాంధ్యరాగంబు దనరె. 60

యతిభేదకందము

క. వలసినమేపులు గొని కా
ళ్లు లావులును నిక్కులించి డుక్కెగరిపయిన్
బులుగులు చట్టుపలార్చుచుఁ
గొలకొలమని కూఁత లిడుచు గూడులు సేరెన్. 61

ఉత్ప్రేక్షాలంకారము

క. అరబాలు సంజకెంపున
నిరవై దనరారి కడమయిరులను సాబాల్
కరిబరగుచుఁ జద లత్తఱి
గరిగల గురువిందగింజకైవడిఁ దనరెన్. 62

క. కాకోల ఘనాఘనఘన
కాకోల ఘనాఘనౌఘ కలహంస శిఖి
శ్రీకంఠ కంఠ భానిభ
ఘూకప్రియతమతమ మలఘు దిశలఁ బర్వెన్. 63

- నక్షత్రోదయము -

స్వరూపోత్ప్రేక్ష

సీ. ఇనుఁడు గన్పడ నిసుళ్వెఱిఁగి మందేహులు
కొంచక నిల నల్లుకొని రనంగ
సకలంబు నాక్రమించుక నొక్క రూపమై
పరఁగిన మాయాప్రపంచ మనఁగ
జారవాంఛిత మహీ జాతముల్ శోభిల్లఁ
బ్రాపించు దోహద ధూప మనఁగ
విరహులపై దాడి వెడల వేయించిన
మారుని నీలగుడార మనఁగఁ

తే. గటికి చీఁకటి పుడమి యాకసము జత యొ
నర్చి కాటుకబరిణచందమునఁ జేసి
చెలఁగు నభిసారికల దీవనలనఁ బెరిగి
సూదిమొన కెడమీక హెచ్చునను నెరసె. 64

తే. రాజు చనుదెంచునని నిశారమణి యప్పు
డింద్రనీలఁపుమణిపాత్ర లిడిన సోబ
నంపుటారతి తెలిముత్తియంపు గుంపు
లనఁగ నభమునఁ దారక లతిశయిల్లె. 65

అపూర్వ ప్రయోగము - స్వరూపోత్ప్రేక్ష

సీ. నిక్కుతమశ్శాఖి నెగసి యంతట నుండి
పొడచూపు మిడుగురు పురువులనఁగఁ
గాల కృష్ణ మృగాంక కలితమై గనుపించు
బెడిదంపు తెలిచాయ పొడలనంగ
యజ్ఞావరాహదేహనిశాతరోమజా
త స్యూత గగనరంధ్రము లనంగ

దట్టంపుతీవలుచుట్టుకయున్నట్టి
పొదలపైఁ జూపట్టు పూవులనఁగ

తే. దేవతల వీటివాకిట దివ్వెపండు
వులకుఁ బెట్టిన దీపాలకళిక లనఁగ
నాకసంబెల్ల మెల్లన యావరించి
మినుకు మినుకునఁ జుక్కలు మెఱయఁ దొణఁగె. 66

అపూర్వ ప్రయోగము – ప్రకృతాప్రకృత శ్లేషసీసము

సీ. నీలాంబరాన్విత లీలచే రాణించి
సద్బలాధ్యతను నిచ్చలు వహించి
యాశ్రిత ద్విజరాజి ననయమ్ముఁ బోషించి
పాండుతనూజ సంపత్తి గాంచి
పరచక్ర భేదన పటిమను గనుపట్టి
పంకజాతమ్ముల బస నడంచి
అతులితోత్తాలాంకగతిని చాలఁ జెలంగి
శీతోల్లసత్కర ఖ్యాతిఁ దనరి

తే. రేవతీపతి సంజ్ఞ ధరించి మఱియుఁ
గమలజుండునుఁ హరియు శంకరుఁడనంగ
బుధభృతిఁ దగి సుదర్శన స్ఫురణఁ జెంది
కృత్తికా యోగమున మించి యిందుఁ డలరె. 67

- జ్యోత్స్న -

హేత్వాలంకారము

క. కమలములకుఁ గుముదంబును
గుముదములకు ముదము మదచకోర వితతికిన్

బ్రమదంబు కోకముల క
ప్రమదంబును గాఁగఁ దుహినభానుఁడు వొడమెన్. 68

క. తనయుఁడు గలిగిన ముదమున
వినుముట్టె సుధాబ్ధియందు విలసిల్లెడి య
వ్వనజాయతాక్షుఁ డోయనఁ
గనుపట్టిన చందునందుఁ గందు జెలంగెన్. 69

సమాసోక్త్యాలంకారము

మ. రవి యస్తాద్రికిఁ జేరె నంత శశియున్ రాగాత్ముఁడై తమ్మిలే
నవలాశీత కరంబులన్ దొడరినన్ నాథుండు గామీనుదోఁ
చు విధంబున్ దగమోద్చెఁ దమ్మి విరులచ్చో నవ్వెనాఁ బూచె గై
రవిణుల్ తానవమానియైనగతి రేరాజొప్పె వెల్వెల్లనై. 70

ప్రకృతాప్రకృత శ్లేష వ్యతిరేక యుక్తహేతూ త్ప్రేక్షాలంకారము

సీ. పద్మాప్తతనయా కబంధ రోచుల మించి
నీలాంబరద్యుతి నికర మడచి
పటుతరానంత భాషాలి బిట్టదలించి
నారద స్ఫుటకాంతి నగుచుఁ ద్రుంచి
నీలకంఠ ప్రభాజాల మంతయుఁ గేరి
దాక్షాయణీ విభాతతిని మీఱి
భీమకర్బుర గురుధామరేఖ నదల్చి
హరిమణి దీధితిఁ గరము గెల్చి

తే. జారచోరాదర స్థితిఁ దేరె దీని
కనుచు తా నిత్యపరిశుద్ధ మగుట చటుల
భయనిధానాంధతమసకబళనమునఁ బి
చండిలంబగు పండు రేయెండ గాసె. 71

క. కందు బలుకాపుఁ బెట్టుక
జెందొవరా మాంత్రికుండు చీఁకటిదయ్యా
లందఱుమఁ బూది జల్లిన
పొందిక వెన్నెల జెలంగె బుధులు నుతింపన్. 72

క. అంతట జంద్రాతపము ది
గంతము లన్నిండఁ బద్మజాండము తళుకున్
దంతపుబరిణ విధంబున
వింతై కనుపట్టె భువన విస్మయలీలన్. 73

- దీపవైభవము -

వ. ఆ సమయంబున - 74

సీ. జీవరత్నప్రభ జెలఁగు దివ్యవిమాన
పంక్తినాఁదేరు దీపములు వెలుఁగ
ఘన పద్మరాగ మకరతోరణములు నాఁ
దిరుదండె దీపముల్ దేజరిల్ల
నిజవాహఫణి ఫణా నిర్యన్మణి ద్యుతు
లనఁగ నిచ్చెనపంజు లతిశయిల్ల
నిర్జరార్పితమణి నీరాజనములు నా
నేనికపంజు లెన్నేనిఁ జెలఁగఁ

తే. బ్రతిమగమి చేతి దీపికల్ బరిధవిల్లఁ
గొలువుదివిటీల కోటానుకోటు లమరి
వరుస గన్పట్ట నుభయపార్శ్వముల భక్త
దత్త సామ్రాణి ధూపముల్ దనరెనపుడు. 75

సర్వలఘురూప సమసీసము

సీ. నిఖిల సురదనుజ నికరమథిత జల
నిధిభవ ఘుమఘుమ నినద మనఁగ
నభినవ ఘనసమయ సముదయ దశ ని
లసదమిత పెళపెళ రవ మనఁగ
నహరహగమనట దభవకర ధృత ప
రధమరు ధమ ధమ రణిత మనఁగ
ఖల కనకకసిపుదళన విహరణ నృ
హరి భయద కహకహ రుత మనఁగ

తే. దతతుహిన మహిధదర తటపదతులిత
గగన సరిదిదుత బహుళ ఘళఘళ మహి
మ యనఁగ దివిభువి నెనయు రయము మెఱయ
రహి వెనుకొని నిజపటహరభటి నిగుడ. 76

శబ్దస్ఫురణము - అపూర్వ ప్రయోగము

ఉ. వేంకటశైలభర్త తిరువీధుల రా వినిచెన్ దృఢంబుగాఁ
బంకజసంభవాండ ఘటపంక్తి హటద్దళ నోగ్రబాణ యం
త్రాంక ఫెడీల్ ఖణీల్ ఫెళఫెళాదిధమింధమి డబ్బుడబ్బు ధాం
ధంకరణ ప్రచండిమ విడంబిక డంభ విజృంభితార్భటుల్. 77

సీ. ప్రళయభైరవ హస్తపటహపటపటధ్వ
నులు బలుపెట్లు గ్రోవుల తతులును
మహిడిగ్గి సేవించి మరలు నింద్రునిఁ గొల్వు
పంజులౌ నక్షత్ర బాణములును
పనిబూని చక్రంబు బహురూపలాస్యవి
భ్రమమందె ననఁ జక్ర బాణములును

పరిచరణాయాత తరణి చంద్రప్రభ
లన తదీయజ్యోతుల గణములను

తే. రోదసీ సరసీజాలపాదపద్మ
కుముద రూపము లొకుంచ కోలగముల
చెలఁగు బిరుసులు పగలు వత్తులుగ నమర
బరఁగు బహుచిత్ర బాణవైభవము గనుచు. 78

- చెంచులు తమ నైపుణ్యాలు స్వామివారి దగ్గర ప్రదర్శించుట -

జాతివార్తావచనము

వ. వేంచేయు నవసరంబున గురు మహాప్రధాన మాండలిక సామంత సేనాపతి ద్వారపాల కావసరిక ఘటికా నిర్ధారక గణక లేఖక పౌరాణిక పురోహిత జ్యోతిషక కావ్యజ్ఞ విద్వద్దేవార్చక మాల్యాకార పరిమళాకార గోష్ఠాధికార, గజాధికారాశ్వాధికార వస్త్రాధికార భాండాధికార ధాన్యాది కార్యంగరక్షక సూతసూద చాణూర భేతాళ మల్లతాంబూలిక తాళవృంతిక నరవాహక ఛాత్రిక చామరిక కాళాచిక కరదీపికాధారక కఠారిక కారవాలిక పాదుకాధారక నర్తక గాయక వైణిక శాకునిక మాగధ వైతాళిక స్తుతిపాఠక పరిహాసక క్షౌరక రజక సౌచిక చర్మకార ముద్రాధికార పురపాలక వనపాలక నరవైద్య గజవైద్యాశ్వవైద్య పసువైద్య భేరీవాదక మురజవాదక కారక స్వర్ణకారక శిలాచ్ఛేదక కాంస్యకారక కుంభకారక చిత్రకార వ్యావహారిక జాలిక మృగయార్థి పక్షిపోషకులును, ఫణిహారులు రాయబారులు సుగ్రాణంపు తెగలు కెవనిబంటులు వేశ్యాజనంబులనియెడు డెబ్బదిరెండు వినియోగంబుల వారలు నలు చెఱఁగుల గొలచిరా, బహువిధచిత్రబాణ యంత్ర ప్రావీణ్యాలోకన కనత్కౌతుకాయత్త చిత్తులై తొలంగంద్రోయరాని సందడి దలంగి చన నియమించు కాంచన కలధౌత వేత్రపాణుల మునుకొను వింజామరల క్రోవుల యంత్రధారుల వలనఁ గలగుండువడు వారును,

వేఱొక్క దిక్కున కోరనేల కోరనేల యనిపించు వీక నుదురుల నున్నవి సన్నపుఁబూదిరేకలు జందెపువాటుగా నీటుగానఁబడ మెడల వెండి గొలుసుల సజ్జగుసజ్జలు, జవ్వాది మెఱుంగేర్పడఁ గనిపించు పడగల బెడఁగు క్రొమ్ముడులు దాడిమపూవిత్తులపై దాడిమీఱు వీడెంపు బలుకెంపు నింపు పలువరుసలు ముక్కుల తళుకులు పొదలికల నెన్నడల కులుకులు గల బలిజకన్నడ మిటారులు, కుందనపు బిందియల యందంబు క్రిందుపఱచి పచారించి సరిబిత్తరిద్రోయు క్రొంబసపు మిసిమి నిబ్బరపు టుబ్బుసిబ్బెపు గబ్బిగుబ్బలు యపరంజి నక్కులవలె రంజిల్లు మంజరి కాపురూపు చెక్కులు, యలరుటమ్ముల రుటమ్ముల యలరుటమ్ములు చూపుఁజూపువాలిక చూపుచూపులు చికురాకు పొగరు జిగివగ తొగరు నూకుటడుగుల జోడించిన పాలవెండి పాగడమ్ములు మినుమినుకను పెనుమిణుగురుఁ బురువులు గిరికొన్న తాపించ గుచ్ఛంబుల దినుసున నెఱసంజజిగి గురుగింజల మెండుకొను కొండెలు గల చోళ విలాసినులు, పంజులవలె వెలుంగు మానికపు పంజుల కమ్మలు యరికమ్ముల గోరజపు టారజంపు తిలకంబులు కప్పురాల బరణుల యొప్పురాలజేయు నిడుదవేనలి నూనెముడులు చూచువారి పెదవులకుఁ జవులొదవించు నాణంపుటాణి సుప్పాణి ముఁగురులుగల గుజరాతి హొంతకారులను, మకరధ్వజుని కొంపయొక చెంప జీరుమడిచారలమీఱు జిలుగుటంచు మణుంగు కుడివంకపైటచెఱంగులు పంచబాణుని యర్ధచంద్ర బాణంబులన శోభిల్లు నాభినామంబులు చిక్కెంటలఁ జిక్కెడలించిన నూనె నీటు మెఱుంగు కొనవాడి చిలుకముక్కుం గోళ్ళదువ్వి పొంకపఱచిన డావంక చెవిగప్పుజాఱు గొప్పుల పూసరంబులు మగల గికురించ కంకణంబులు గట్టినరీతి నత్తమిల్లు పుత్తడి కంకణంబులుగల సాతనిజాతి నీటుకత్తెలాదిగా నేతెంచిన నాయావిలాసవతులు నాలిమగనాలి గుంపులొకరికొకరు కేలుకేలున గీలించి తమతమ చెంగటి కోడెప్రాయంపు గోవాళ్లకుఁ దిరునాళ్లచూచు వేడుకలలోఁ

బిసికిళ్లఫలము కల్పించ నుపాయంబు లెంచి తళుకుబెళుకు చూపులసైగల బెదరి బెదరిచూచి చెరువుల మెరుపుల బోల్ప పట్టయిన మేరువులంగట్టిన కదళికా తరు ఫలముల జతగూర్చు పుండ్రేక్షు కాండంబులంగని యవురా చెఱకులఁ బండ్లు బండెన్ గంటిరేయనిన నచ్చెంతనె జేరి జారుబాటుగా నోరమోముల దెలియవేడి యేమేమి యెక్క డెక్క డనిన నచ్చిలుకలకొలుకులు వలకారి కలికి కపురపుఁ బలుకుల జలజలన యొలుకు బలుకులును బంగారు బొంగరంబుల హోరంగుల రంగుల తురంగలించు పొంగారు చన్నుంగవల తెఱంగులును, రత్నాంకిత తాటంక రుచులు తలంకక లంకెలు గొన నుంకించు నకలంక సాంకవ పంక సంకలిత సంకుచిత రేఖాలంకరణంబులై యిరుగెలంకుల కుంకుమపు సుంకుల వెదచల్లు బింకపు చంకల పొంకంబును, చూచునాసల పైకొని యిట్టట్టు నెడతెగిపోలేక పునుఁ గు పిల్లులవలె చుట్టునుందిరుగుచు నఱచేతుల కసిదీరఁ దోపుదోపుల బాలికల పాలిండ్లు పిసికిళ్లంబట్టి నొక్కుచు గ్రుక్కిళ్లజిక్కు సుకుమార విటకుమారుల వలనను, మఱియు నొక్కయెడ నెడమీనిమానిసి యుక్కలజిక్కి యువ్వ పాతఱలను మక్కినక్రియనూర్పు గాడ్పులకవకాశంబు లేకునికి తమలోదారొకరికొకరు పదరికొని పట్టునూలియల్లిక చేత్రాళ్లగమకంబులును కటిసూత్రంబుల రసఘటికల డంబులును సందిళ్ళ మణుల తాయెత్తులును, జరాసులాయెత్తులును, గచ్చు కేడెమ్ములును మచ్చు వీడెంబులును నిలుపు మందుల కరాటంబులును, బయిటి బరాటంబులును నులిగొన్న కోఱమీసాల కనుంగొను గిరువు చూపుల కోపులును, మచ్చు వగలుజేయు మబ్బురాయుంటల మేపులును, మెలిబెట్టిచుట్టిన ముంజేకోకలును అగ్గలికలవేయు కేకలును, అంకుశపు టలుగుల క్రింది కొంకుల ములుకులుగ తగులుకొనిన యినుప సరిపెణల పెనఁకువగల యిట్టికొమ్ముసింగోటుల గుప్పుడులును కొండబూరుగ మాని చేవ కొఱడుల ద్రిప్పుడులును, పూలతురాయాల రాణించు చేకత్తుల గిలగిలలును,

ఢీకెంచపాయంచు నగెడి పొగరు నగవుల కిలకిలలును వన్నెలాడాపట్టంపు జూపట్టు పటికెంపు జంబువాలును, పెక్కు లొక్కని పలుకు పికిళుల కేలును మడిమలు సోఁకనేగు పుటము లెగరుట వలనం బటువులగు పిరుదుల మురువు నగం బిరుదుగాఁ గనుపింపఁ బిక్కటిల్ల తొడగినట్టి నరిగకంగుల కూరుపునికవురు పరకాళి యొంటి పొర బిగువు నిడుదకాసెల రాగిల్లు గుల్లకావిగోచి చల్లడంబులపైఁ జుట్టిన గంధకావిదట్లు పొరలవరలు ముదురు బదనికల దనరు నరపెట్టులును నెన్నుదురుల వలపుల గొలుపు జేగుఱుకాము బొట్టుల చిట్టెలును పెద్ద గోతమ్ము మురళించుట కతన టోడుగ్రమ్మును రమ్ములమీఁద ననుపు వెలవెలు మోదుగమొగ్గచాయ నిగ్గెడి కురువంపు మొనవాడి గోరంట నొత్త లత్తుకకెంపు నెరసిన యలతి గాయమ్ములు మాయుటకుఁ దీఱిచిన తమ్మిమొగడ లందపు గందపుపట్టెల హరువులును, చెవులుకుం జవుల నించు ముత్యాలయొంటుల కమరిన మగఱాల మురువులును, కెమ్మోవుల పచ్చిగంటుమాటుటకు వహణించిన రవిక సరవిమణుచు మడుపులు సగము మునిపంటగొఱికి నెక్కుటెక్కులును చదరువదరుల పిక్కలును నిడురలేమిందేలగిలు కడకన్నులంగనుపట్టు కట్టెఱ్ఱ మఱుంగుపరచుటకు ఘటియించిన చలువ కలువ విరిబంతులు హత్తించు దత్తులును యెదుర వారలుబలిమి వళుకులవైచిపంతముల కొలారికలంపెడి జిత్తులును చంపల జాఱుసిగల కులీశముల ముళ్ల నావరించిన కత్తెర వరుస పూవుటెత్తుల పైని బొమలఱనిక్క గట్టిన జిలుఁగు కురుమాలదంపు దసిలీక సీదురుమాలు ముచ్చుంగుల మురుసాకుచ్చురింగులును, జంట నేస్తగాండ్రచేతి తిపిరి కిన్నెరల టింగుటింగరులును, చౌశీతి బంధపు వ్రాతపని ప్రతిమల చుట్టంచు చందురుకావి దువ్వటి బంగరు చెఱంగులవలెవాటులును, బింకపు నెమ్మేనుల నీటులును, బేరజపు టారజపు తందనాల పదమ్ములును, వింతవింతలుగాఁ జూపట్టిమీఱ రంగారు బంగారు సింగారపు గొలుసుల దండమానపు పదమ్ములును, టెక్కగు చెక్కుల

జవ్వాదిమేలు మేలు పట్టీలును, నెడనెడ నడుగులు తడబడ తొడలనడుమ తడిబట్ట మేలివట్టు కీలుకీలును, హొంతకారులపై బడి ముడిగి రెండుమోచేతుల పోటుల గరిబడు రీతులును, గర్వాలాప సదనవదన ఛూత్కారంబుల గంధసింధురంబుల కైవడుల ననుకరించి సమదండ గజదండ భృంగిదండ యెడమయోరభృంగి కుడియోరభృంగి భృంగపటలముపై సరపుదండ సింగపుదండ పొదలి దండ యడుగడుగు పొదలికదండ మద్దెలసంచు కుక్కుటపుదండ మొదలుగాఁగల పదిరెండుదండలును; యెడమడుగు పరువడి కుడియడుగుపరువడి కదలుపరువడి దాటడుగుపరువడి కోవుపరువడి యొంటియదగుకత్తెర సర్పబంధకత్తెర జాగెనకత్తెర పొదలిక కత్తెర చిట్టడుగుకత్తెర పావుపావు జోగినపావు మొదలుగాఁగల పదిరెండు పరువడులును; హరిగతి గజగతి వ్యాఘ్రుగతి మహిషగతి జంబుకగతి మర్కటగతి మార్జాలగతి హరిణగతి చటకగతి పక్షిగతి తాండవగతి సరసగతి మొదలుగాఁగల గతులు పదిరెండును; విష్ణుచక్రంబు రామబాణంబును నాగబంధంబును తొలకరివెఱుపును అల్లినుత్తును విస్సందు హస్తాభరణంబును పదఖండనంబును నురిత్రాడును లోబిత్తరియు వెలిబిత్తరియు సర్పాంకుశంబును మొదలుగాఁగల పదిరెండు గాయమానంబులును, లోమొన వెలిమొన యుశిమొన చదురుమొన పుణ్యంపుమొన పాపంపుమొన చాటడుగుమొన దాటడుగుమొన కదలుమొన యురమీటుమొన నెరమీటుమొన సరితాళంబుమొన లాదిగాఁగల పదిరెండు మొనలును, లోవెలి గజ్జుదుముకు చూరణనఱుకు మొదలయిన యిరువగల నఱుకులు; దారుధాణు దధ యుద్ధడ అంత్రటీక టీకనాట్యము ధారుధాణ ఝాటుధాణు కపాలు దారుగపాలు ధాణు ధారుకధాకు ధాణుదారు ఝాటు మొదలు పదునాల్గు విసరులు, కత్తి కొనడొక్కర ముత్తరడొక్కర కుమ్మరింబు జోడింపు సందుసీసంబును కొంతుమారును సమసీసమ్ము సురాటమ్ము చేబయు

కందనంబును కర్లనంబును తొట్టను కిల్లియు బలిబడుటయు రొండివేటును పణంబును కర్నాతును భారంబును చొంగణయు పెట్లాగును రూణింపును సరిబిత్తరంబును లాగును వింటాలంబును తిణింగియు పాదనివారణము పదగళాప్తియు గళకత్తెరయు నృసింహంబును కాశినిలుకడయు ననుముప్పదిరెండు విన్నాణంబులును; దండనిల్కడ కదలుదుటు కలయు మెలఁకువ వింగళింపు దిశాపదిశలు పాదపుపారువ హస్తపుపారువ దేహపుపారువ నయనపుపారువ లివరాకడ యేకసరవైసర ఝంపు పిక్కు కరలాఘవంబు మొదలగు వితమ్ము లెఱింగి; అసి ముసల ముద్గర ప్రాసరోహణ కణయ కంపణ ముసుంఠి భల్లాతక భిండివాల పరశు గదా కుంత కోదండ కఠారిక తోమర త్రిశూల వజ్ర ముష్టి పరిఘాతల చక్రపట్టె పంపకూర్మ నఖర యోదండ నారాచంబులు లౌడి వంకిణి సబళ యీటె సెలకట్టె శిల్లను ద్వాత్రింశదాయుధంబులు, విచ్చలవిడి తచ్చెన కచ్చెలు దీసియు పెచ్చుమల్లాడియు గచ్చులు సేసియ హెచ్చుకత్తులు దూసియు ఘల్లుఘల్లురన నొకటిరెండు మొనలు బయలు చిమ్ములు చిమ్మి కమ్మిన ఝల్లుఝల్లురన గుండెలదరి బెదరి ఝల్లున సందడివిరియ తెఱపిగని యిట్టలగు పట్టుల నిలిచి వీచు రొమ్ముమొట్టెలును కావి దట్టీలును పులులెక్కిన యంగములు దుఱంగలింప జూపట్టు కరమ్ము కరంబుల నిలువు సానకత్తుల నెగుభుజంబుల నొక్కనొరిగి పెక్కుబెరిగి యిక్కువెఱిగి మాయామోహిని వర్గంబునుంబోని వారాంగనల కటాక్ష మార్గంబపేక్షించు బిరుదు కెంచపుమాష్టిచాలును, మఱియు నొక్క చొప్పున నుప్పరిగల ముంగని చప్పరంబుల మధ్యరంగంబుల నొప్పులకుప్పలై ముత్యపుఁ జిప్పల చొప్పున విప్పులగు కనురెప్పల కప్పు దప్పనురికి బవరి తరితీపు చూపు చూపు తీరువుల తదీయముఖ పంకరుహ భ్రమద్భ్రమర విభ్రమంబు పుట్టించు ప్రతి భవనభూపాలకావరోధ కన్యకల కరాంచల హేమపాత్రికల దేజరిల్లు కర్పూర నీరాజనంబులవలనను, నేత్రోత్సవంబై వెలయు వలయు వైఖరీ మండలాకారంబుగాఁ జుట్టును దిరుగు వీణావేణు

శంఖకాహళ పటహ ఘనధక్కా పటహ డమరు డిండిమ నిస్సాణ జర్ఝరీభేరీ మర్దళ మురజ తుత్తుంబికాది బహువిధ నిరవద్య వాద్య నిర్ఘోషంబును, శశిముఖీశయకుశేశయాధిష్ఠిత శాతకుంభకుంభ ప్రదీప్తదీపంబును ఆరాత్రిక పాత్రధారిణి పరంపరామంజుమంజీర సంజాత సింజానుపుంజరంజిత మణిమేఖలా ఝణఝణత్కారంబునునై జూపట్టు తటిత్తు వేడుకల గైకొని గోవిందలిడుచు యెద్దులపై తమ్మటమ్ములు తిడిమి తిడిమని మ్రోయవేయుచు వచ్చు కోణంగి దాసరుల గంతులుగని నిజదివ్య త్రిభువనావన భవనాం గణంబున వేంచేసి తదనంతరంబున. 79

సీ. అలమేలుమంగా మనోబ్జ భృంగపరాకు
యహ రహర్దానవ హరపరాకు
శ్రీ తిరుపతి మనోసింహాసన పరాకు
దివిజాధినాథ వైభవ పరాకు
సకల భక్తజన రక్షణ విచక్షణ పరాకు
జరవందిత పదాంబుజ పరాకు
కమనీయ సందీప్త గరుడవాహ పరాకు
శతకోటి మన్మథాకృతి పరాకు

తే. దేవర పరాకు తిరుమలాధిప పరాకు
మాయురే స్వామి చాఁగు భళా యటంచు
మాగధులు చేరి సముఖంబు వేగవిప్ప
నలువుమీఱంగ నిజవాహనంబు డిగ్గి. 80

సీ. ఒకచోట మునికూట సకలప్రణుతి ఝూట
మొకమేర నతిధీర సుకవిదార
మొకదండ వేదండ నికురుంబ హయకాండ
మొకచాయ ఘనగాయ కకృతగేయ

మొకసీమ నిజధామ చకచక ద్యుతిభూమ
మొకమూల భూపాలమకుటజాల
మొకపొంత శశికాంత నికరాజిత ప్రాంత
మొకక్రేవ నటదావ సుకరరావ

తే. మమర నమరీశయ కుశేశయాభిరామ
చామర సమీరణార్భక చలిత కైశ్యఁ
డగుచువేంకటభర్త సింహాసనమున
నిండు కొలువుండెఁ గన్నుల పండువుగను. 81

అపూర్వ ప్రయోగము

చ. సరిగ సలాము చేసి ముదిసన్నపుత్రాళ్లు ధరించి మల్లుకై
బిరబిర తానకంబు లిడి పేర్కొని మీసలు దువ్వి బిత్తరిన్
జొరవకు చొచ్చి వ్రేసి బరి చొంగణసీసమశక్తి చేబయిన్
గరవళము న్నృసింహమును గైకొనిజెట్లను గాంచి వెంబడిన్. 82

సీ. కంబము కొణిదెలాగను డొల్ల తాటిదం
డములు త్రోయంగ రెట్టల గమకము
సంగడాల్ బూనబుజాలపు రాయంబు
బరిలోడు ద్రిప్పు మేల్బరుల యుబ్బు
బలుగోతమయి రళింపగ నురంబులటోకు
పడి తాళములు సేయు తొడలకంటె
మొరపుగ తిరుపట్టె కురుచలెత్తఁగ పొంచ
ములలాడు డంకల బొరల మెడల

తే. బలిమి గనిపెట్టి గంధపట్టె లెట్టి
కావి తిరుకాశదట్టులు గావుబొటు
మొల్ల సరులొప్పు చరిత్రాటిపిల్ల జుట్లు
పెద్ద చేత్రాళ్లుగల జోడు బిరుద జెట్లు. 83

తే. కడఁగి దిశలు ప్రతిధ్వనుల్ బొడము నటులు
గా మిగులు మల్ల జఱచి సలాము లిడుచు
ముందఱను నిల్వఁగా డసదంది తత్క
రమ్ము లిరుగేలఁ బూని పరాకటంచు. 84

చ. విడిచినయంత మల్లులటు వెన్కకుఁ జెంగున వింగడింపుచున్
బడిబడి మీసలంటి మెలిబట్టుచు దండలనిల్చి కమ్ముచున్
బిడికిళులూది పట్టుకొని బిట్టుగఁ గేకలు వేయుచున్ బొమల్
ముడిగొనఁ బండ్లుగీటుచు సముద్ధతి చేఁజెయిసోఁక మీఁటుచున్. 85

క. భాయీ యిదెయొక నుడిలో
మాయనుపించెదను చూడుమాయని కరిమై
చాయఁగని తొమ్మ గ్రుద్దిన
చాయగ గ్రుద్దుటను పెట్లు సరిగాఁ దాఁకెన్. 86

సీ. అత్తఱిఁగల బడిబిత్తరులను హత్తి
చేతుల దట్లకాసెలను జేర్చి
సుడిగాలి తిరిగెడు వడుపున వడిజుట్టు
కొంచు వైలాన లాగించివ్రేయు
వ్రేటులో లాగించి వ్రేసి సమమ్ముగాఁ
బుడమిపైఁ బడియంటు లిడకలేచి
మెడలపైఁ గర్నాదులిడి పులుల్ వలెత్రొటఁ
జిక్కి నఖమ్ములఁ జిమ్ముకరణి

తే. రెమ్ముచును పొంచములు గూర్చి రెండుకడల
నిరికి గళకత్తెరలు గట్టు టెఱిఁగి కూడ
తిరుగఁబడి కురుల తగరుల్ ఢీకొనుగతి
నురిది తలఁదలఁ దాఁకించు నొకరినొకరు. 87

ఉ. కొక్కెసచే బిగింప మెడ గొబ్బున కేల్వడిఁ బెట్టి దీసి మే
ల్కక్కితబట్టి త్రిప్పి చెయి లావును డుస్సుక రెండు ప్రక్కలన్
డొక్కరసందువ్రేయఁ దొడనొక్కుచుసందెడఁ జేసి త్రోసి వెన్
జక్కి సురాట మెక్కివడి జాఱి గడంబడ డింక బొర్లఁగన్. 88

సీ. వడిగకర్లమునకువచ్చి చక్కఁగ కాళ్లు
వెనుకకు నిగుడింప వెంబడిగను
మోకాళ్లువంచి తెప్పున బొటవ్రేళ్లచే
తిరుకాసె దూర్చి యెత్తి పొరలించి
సరసుక యోర రాఁ బరిబడి పొరలించి
యొకకేలఁ గుత్తుక నొడిసిపట్టి
ముడిగి గడ్డముక్రింద ముడ్డి యాడించి యం
కిణిగొట్టి సీసాన కినిసి నిలువఁ

తే. జంకలను చేతు లునిచి పై చక్కి నెత్తి
తలకు సందిలి తప్పించి తొలఁగిలేచి
వివసమాయించఁ జూచి యావీణ జెట్ల
కెలమి బిరుదులొసంగి వీడ్కొలిపి యంత. 89

క. బిరుదుగల తులువ లిరువురు
నెఱమట్టి మెఱుంగు దట్టు లెగుచల్లడముల్
బరగంగ బొందెకోలల
హరిగలు తాటించి మ్రొక్కొయారము మీఱన్. 90

క. పొదలుచు నొండొరు చలమునఁ
బెదమీసల దీటుకొనుచుఁ బెట్లాటకు బె
ట్టిదమగు గేకలు వ్రేయుచు
కదియుటకై దండబూని కలనిల్చి తమిన్. 91

ఉ. పెట్టినదండ దియ్యకొక పెట్టునఁ బై బడనియ్య కోరఁగా
గట్టిగ బట్టినట్టి హరిగల్ వెలిలోనుగ ద్రిప్పి యొడ్డి కేల్
బొట్టిలకోలలన్ మొనలు బోరకు ఱొమ్మునకున్ మొగానకున్
బిట్టుగఁ దాఁకఁగా బొడిచి పేరమువారుచు హెచ్చరింపుచున్. 92

ఉ. గిబ్బ లెదిర్చి కొమ్ములు ధకీలుధకీలునఁ గుమ్మలాడు దా
రబ్బికయైన చిత్తరులహత్తి బెనంగుచు బొందికోల బల్
దెబ్బలు ఖేటకోపరి తతిన్ గళిపెళ్లుగదాఁకఁ బోరిపె
ల్లుబ్బుచు వింగళించి తగనుద్ధిగ నిల్వ బహూకరింపుచున్. 93

వ. తదనంతరంబు. 94

క. సంగీతఁపు మేళఁపు జత
సంగతి తాళములు నాగసరములు ధక్కీల్
చెంగులు ముఖవీణియలు ను
పాంగము తప్పెటలు గజ్జలందుక చేరన్. 95

మ. ఎకతాళంబున వీరమర్దళరవం బేకంబుగా నట్టువుల్
ధికతోంతత్తక ఝంకు ఝంకు కిణతాం దిత్తాంకియల్లో ధికు
ద్దికు తెత్తెయ్యధిమిక్కు తక్కుధిగుతాంధిత్తాత్త తాళంబులన్
గకుబంతంబుల మాఱుఁబల్కు కొనుగోల్గన్పట్టనప్పట్టునన్. 96

సీ. భైరవ శ్రీరాగ బంగాళ హిందోళ
మాళవులును రాగమంజరియును
భూపాళ గౌళు లన్భురుష రాగాష్టకం
బహిరి లలిత బిలాహరులును
గుజ్జరి మలహరి గుండక్రియ వరాళి
దేవగాంధారియు దేశతోడి

దేవక్రియ కురంజి దేశాక్షిరామ క్రి
యాంధాళి నాట ధన్యాసి పూర్వ

తే. గౌళ సారంగ మంగళ కౌశికులును
కన్నడయును చాయగౌళ కడు నపూర్వ
మైన భల్లాతకియును నారాయణియును
గ్రమత నిరుపది నాల్గు స్త్రీ రాగములును. 97

సీ. కాంభోజియును గుమ్మకాంభోజియును సింధు
రామక్రియయు నాదనామక్రియయు
రామక్రియయు మేళరామక్రియ వసంత
సామంత శుద్ధవసంత మధ్య
మాదులు సామంత మలహరులును చెంచు
మలహరియు ముఖారి మాళవియును
గౌళనారాయణ గౌళవసంత వ
రాళిపున్నాగ వరాళిశంక

తే. రాభరణమును శోకవిరాళి మేఘు
రంజి గుజ్జరి పంతువరాళి నాట
జౌళి దేశాక్షి తోడివరాళి శ్రీవ
రాళి హెజ్జజ్జ కేదార గౌళిపాడి. 98

తే. రీతిగౌళయు నీలాంబరియును ఘనము
దనరు హంవీరనాటయునని నపుంస
కములు ముప్పదిరెండు రాగములు మఱియు
దేవ మలహరి సాహరి రేవగుప్తి. 99

తే. మాళవశ్రీయు సాకొండు మలహరియును
కోనమలహరి నానైదు గూర్చిపంతు

లాదిగాఁగల మిశ్రంబు లన్నిమదికి
నరిదిగన్పట్ట వినికి సేయంగఁ దెలిసి. 100

సీ. గానంబునకుఁ బ్రతిగానమెందునఁజతు
ర్దశ రాగదోషముల్ రహిని విడిచి
సరవి ముప్పదిరెండు సంచారములెఱింగి
పదునార్గు మూర్ఛనల్ పరిహరించి
దైవతషడ్జ గాంధార నిషాద పం
చమమధ్యమ ఋషభస్వరగణముల
క్రమముతో మంద్రమధ్యమ తారకంబుల
మెఱయింపుచును శత్రుమిత్రరాగ

తే. విధములను వేళలను జతుర్విధ సులక్ష
ణములు భరతము ఛందఃక్రమమును దెలిసి
పొసఁగఁ జంచత్పుటము చాచి పుట ముఖముల
మేర నూటొక్క తాళంబు లేఱుపఱచి. 101

సీ. ఘుమఘుమ మధుర నిర్ఘోషంబు రాణింప
ననురాగమున మైత్రు లనుసరింప
స్థాయీక్రమగ్రామ సరణి నిరూపించి
ఘనదేశ్య శుద్ధ వైఖరి నటించి
సమయోచితప్రాణ సంవిధాన మెఱింగి
యంగచేష్టా దోష మపనయించి
పవనజయవ్యాప్తి భావంబు సమకూర్చి
ముఖ వికాసా రూఢి మొనయఁజేసి

తే. ఛత్రకత్ర జౌధారణి ఝంకె సరళి
పాటసైసిక యుపఝంకె మీటుకంపి

తాహతంబులు హుళియుఁ బత్యాహతమును
స్ఫురితములు వాద్యము లనయ సరణి మీఱి. 102

చ. సొలపుగ నిర్వ్రైదు విడిచూపులు నాల్గుమొగంబు త్రిప్పుతీ
డలవడ బొమ్మసన్న లొక యర్వదినాలుగుహస్త చేష్టలున్
వలనుగ కేకిహంసవృష వారణ కేసరి శుద్ధ సంగతుల్
వెలయుచు ముట్ట నేర్చిసరిలేమలలో బిరుదంది పొందికన్. 103

సీ. తనమ్రోల డిండిమధ్వనిమ్రోయ నలుగడ
బెళుకుచూపుల భుజంగులను గాదఁ
గులుకు నెన్నడల రాగిలుకుటందెలసద్దు
నటుల కాదిమతాపటిమఁజూపఁ
జెలులకు నర్మోక్తిఁదెలుపుచు చేయుకేల్
కదలిక తచ్ఛాస్త్ర గరిమ నెఱప
నీటుసింగారఁపు నెమ్మేనిమై సరి
విరివింటి దొరనైన మరులుకొలుపఁ

తే. బట్టుచాలని అవిక చన్గట్టుదెగడు
బిగువు సిబ్బెపుగుబ్బచన్నుఁగవ యుబికి
పైఁటజార్పఁగ నుడిగపుఁబడతి దీర్ఘ
మురువుగ నెసంగె నొకజగన్మోహనాంగి. 104

క. బురుసాకాశరువారపు
నెఱికలు కొనఁగోరఁ దీర్చి నీలాంబుద భా
సురచంచల యనఁ దనరుచుఁ
దెరలోన న్నర్తనాధిదేవతలీలన్. 105

వ. నిలిచిన 106

సీ. మునుమున్ను భువనమోహనరంగమర్దళ
ధీరస్వరమ్ములు దిమ్ము మనియె
నావెంబడిగను గాయనగాయనీమణి
గానమ్ము ఘమ్మన గ్రమ్ముకొనియె
నావెంటనె విచిత్ర యవనికాగ వసంత
కుసుమముల్ ఝల్లన ముసురు చూపె
నావెనుక నటిపదాంగుష్ఠ విన్యాస
మునగజ్జియలు ఘల్లుమనుచు మ్రోసె

తే. నంతఁ గనుపట్టెఁ గల్పశాఖాగ్ర కిసల
నవ్యమణిముద్రికా కంకణ ప్రదీప్త
కోమలకరాంగుళీ కటకాముఖైక
చతురలీలాభినయము విస్మయముగాఁగ. 107

క. తెర యించుక పంచినఁ జం
దురుకావి రుమాల ముసుఁగుతో నింటిమొగం
బరతోఁచ నపుడు తళతళ
మెఱుపుందీఁగె యనఁగాను మేసిరి యమరన్. 108

విలాసము

తే. సొగసు తెలివాలు నును సోఁగ సొంపు తళుకు
బెళుకు చికిలి యొయారంపుఁ బేరెముదుటు
సొలఁపు విడియంబు దేలింపు చుఱుకు టోర
కలికి బెదరెచ్చు చూపుల కలికిఁ జూచి. 109

తే. హరుని మున్నేయ మఱచిన యరిది శరము
మరుఁడు సమ్మోహమంత్రాభి మంత్రితముగ

నేసెనోయనఁ దెరయోరఁ జేసి వెడలెఁ
దన్మయావస్థ జనుల చిత్తముల ముంప. 110

క. లయకోపు దృష్టియును నభి
నయ ముదుటుదరమ్ము మోడి నయ మున్నతిరే
కయును బ్రమాణము హరువున్
మెయిసిరి యవళఘము మురువు మెలకువ యమరున్. 111

సీ. దిరదిరఁ జక్రంబు దిరుగు చందంబున
లగువు గన్వడ నడ్డలాగు లెత్తి
కడలినీటను పెంటికరుడు బొర్లు విధాన
కుఱుచగా ముంగలి మెరుముపైచి
కీల్బొమ్మరము జాట గిఱ్ఱున ద్రిమ్మరు
తెఱఁగున వేడెపు తెరువుగట్టి
నేల యురుమురుము లీల పేరిణి వగ
పదఘాతమున శబ్దమొదవఁ జేసి

తే. యొరపుగాఁదీగె మెరుపాని మెఱయుకరణి
కోపు పొదలిక విడుదల కోపుదీఱి
తమ్మి చిరువలిగదలు విధాన మే నొ
కింత యిటునటు బెళికించి యంతమఱియు. 112

సీ. కయ్యడ కట్టిన క్రమములు వినుపించి
దేశి శుద్ధాంగముల్ దేటపఱచి
తొలుత సూళాదుల కొలవణి మెప్పించి
జక్కిణిగతుల నొసంగులంది
మండల నృత్తసంభ్రమ సంగతులు జూపి
చిందుల వంద మందంద నెరపి

తిరువుల లాగుల తరితీపు గల్పించి
దళచంచు గతుల బిత్తరము మెరసి

తే. దండపాద వినోదావధాన కరణి
విభ్రమములన నాయాస విధముదాల్చి
మాయురే యన వాడెరంభా తిలోత్త
మాఘృతాచి ముఖుల కవమానమొదవ. 113

అపూర్వ ప్రయోగము

క. ఏణీలోచన యీగతి
నాణెముగా నాడునట్టి నాట్యం బార్త
త్రాణ పరాయణుఁ డటుగని
పోణిమి బహుమాన మొసఁగి పుత్తెంచి వడిన్. 114

- స్వామివారికి ఆరగింపులు - భక్ష్యభోజ్యాదులు -

వ. అంత నేకాంతంబున కాంతంబుగా మోహినీరూప వంచమానా పంచశరుండును, సప్తపాలభేదన చణశరుండును, విహంగేశయానుండును, భుజంగ శయానుండును, మహాభ్యుదయుండును, సదయుండును, సారసోదరండును, సాదరండును, యర్చితోమాధవుండును, భక్తజన వ్రాతచూత మాధవుండును, గుణుండును, నిర్గుణుండునునైనవందారు మందారుండు తిరుపనిపిళ్లలు పొందళిహలనమర్చి తెచ్చిన బంగారుతీఁ గలిప్పపూరాజనాలు పుష్పమంజరులు కస్తూరినగరాలు ముత్తెసరు లేనుఁగ కొమ్ములు గంగాజలములు కేసరులు చంద్రవంకలు వెన్నముద్దలు దాళువాలు నారళ్లు రామబాణాలు కటకసరులు రత్నసరులు జీనిసరులు, రాయసరులు పచ్చదినసరులు గంధసరులు మద్దిగండ్రలు రేఖాములు కాంభోదులు మదన సరులు జలమబుడతలు వెలవడాలు మల్లెశ్రీగంధులు కుసుమపూరాజనాలు కృష్ణనీలాలు ముద్దుఁబ్రాలు కస్తూరిపట్టెలు చెన్నుంగులు శ్రీరంగాలు

చింతపూలు గోరోజనాలు సన్నెమణ్ణెంగులు జీఱకఱబ్రోలు పోతుగంటరాజనాలు సీతాభోగాలు గౌరీకుంకుమలు నాగమల్లెలు గొబ్బికాయబలుగుత్తులు రణముబెండ్లికొడుకులు ఈశ్వరప్రియములు యేలకిరాజనాలు పిచ్చికగోళ్లు వంగాకుబుడుమలు ప్రయాగలు పసుపుగన్నేర్లు గుత్తిబలుగుత్తులు రావిపూరాజనాలు పొన్నశ్రీరాజనాలు నివ్వరులు నీరు కావులు రెడ్డివంకెలు చౌటవరులు తీగమల్లెలు సుఖభోగులు సన్నసూదులు గొరవంకరాజనాలు కాటుకరేకులు ముంగుర మొటికలు పసుపుముద్దలు మంచివిరులు రంభచెక్కిళ్లు చిలుకముక్కులు మధురములు చామరాలు పెండెముడువులు రాచవన్నెలు తులసివనమాలికలు సింధుకర్పూరాలు రాయమెచ్చులు యేరుమల్లెలు మునిమనోహరాలు వెండిగుండ్లు బొంతమడమలు కూటికుప్పలు కాఱుసంపెంగలు కందర్పభోగులు గజపతిలాగీలు బొందడీలు పునుఁగుఁదావులు తేనెతొలలు మోసనాలు గుఱ్ఱపుతోఁకలు తేటచలములు ఊదుఘటికలు గాజుకడియములు జాజి కుసుమలు దూసలు భీమగుదెలు యేడాకుములకలు గుజ్జరులు బిరుసులు జున్నుఁబ్రాలు చిన్నిచుక్కలు కళింగలు వంగవరులు జగన్నాథప్రియములు రామలక్ష్మణులు కలియుగమహిమలు కాసరులు కాశీప్రయాగలు షష్టికములు గమ్మసరులు ననునూటనాలుగు వగల పైరుల చేరుడు బియ్యంపువట్టి ప్రసాదంబులు కలమాన్నంబులు కలవంటకంబులు పొంగలి పులియోగిర దధ్యోదనంబు తిరువీసంబు పరమాన్నం బానపాలు జున్నులు మీగడ తెరలు నవనీతంపుఘుటిక లొలుపుం బప్పు లప్పడంబులు వరుగులు వడియములు శాకవ్రాతంపు బజ్జులు చారులు శిఖరులు పచ్చళ్లూరుబిం డ్లావకాయ మొదలూఱుఁగాయలు చక్కెర ఖండచక్కెర జీనిచక్కెర కల్కడంబు పుల్ఖండంబు ద్వీపద్రాక్ష పనస కదళీచూత ఖర్జూరనాళికేళాది ఫలంబులు ముసురు దేనె పూఁదేనె జుంటితేనె పుట్టతేనె పెరతేనె కఱ్ఱతేనె కురుజుతేనె పుండ్రేక్షు రసపానకంబులు వడంబలి బేడలు వేపుడు శనిగ లనుప గుగ్గిళ్లు

చలిమిడిముద్దలు కాయంబులు చిమ్మిలి యడుకలు పోరులు నుండ్రంబులు కుడుములు దోసెలు నిప్పట్లు రొట్టెలు వడ లతిరసంబులు యప్పములు వెన్నప్పములు సుకియ లమృతకలశంబులు లాగులు చక్కెరబురులుక్కెరలు కరిజలు పొరివిళంగాయలు తిమ్మనంబులు పాలకాయలు చక్కిలంబులు మోరుండలు మనోహరంబులు గారెలు బూరెలు మండెంగలంగరొల్లెలు మణఁగుఁబువ్వులు ఫేణీలొబ్బట్లు కడియపుటట్లు చాపట్టు లిడ్డెనలు తేనెతొలలు గురుగు లేలకికాయలు వెన్న మెఱంగులు నిడికుండుకలు లడ్వాలు ముత్తెపుఁజిప్పలు చంద్రకాంతంబులు మణతలు సారెసత్తలు చలువమజ్జిగ లెళనీరు శొంఠి కషాయంబు మొదలుగాఁగల నిఖిల భక్ష్య భోజ్య లేహ్య చోష్యపానీయాదులు ధ్యానావాహనార్ఘ్య పాద్యాచమనీయ స్నానవస్త్రోపవీత గంధాక్షత పుష్పధూపదీప నివేద్య తాంబూలంబులును షోడశోపచారంబులు సన్నిధినంబులొసంగ నంగీకరించి యారగింపునం దృప్తి జెంది సుఖసుప్తినున్న సమయంబున. 115

- ప్రభాత వర్ణన -

క. కోరి చకోరక దంపతు
లారసి గుమిగూడి పొట్ట లాకలి దీఱన్
బారణసేయుచు వెన్నెల
నీరము తమి మీఱఁ బెంట్ల నిమురుచునంతన్. 116

ఉ. చక్కని చొక్కు వెన్నెలరసంపు బిరంజి ప్రియాంగనాళికిన్
గ్రక్కున నోరికిచ్చి తమిఁగౌఁగిటఁ జేర్చుచు ఱెక్కలార్చుచున్
ముక్కున ముక్కుఁ గూర్చిరవముల్ నిగుడింపుచుఁ దోన పాయుచున్
మక్కువ డాయుచున్ గలసిమంపిలు నౌర చకోర దంపతుల్. 117

చ. సలలిత కాలసింహ పటు శాతనఖాంకుశ ధారణన్ దమో
జ్జ్వలదురుకుంభి కుంభభవ శస్తసుమౌక్తిక రీతివేగుఁ జు

క్కలరెను బ్రాఙ్ముగంబుసుత నమ్మెయి బుట్టిన రక్తపాళినా
వెలువడి క్రొత్త కెంపు జిగి విన్నున వన్నియ నించెఁ జెన్నుగన్. 118

యతిభేదము

క. గ్రావవసదు ఊ ఊ ఇ
త్యేవంకాలాక్రమ లఘుదీర్ఘప్లుత స
ద్భావ జ్ఞాంగ్ర్యాయుధ సం
భావోదాత్తానుదాత్త మధ్యమరవముల్. 119

వ. వెలయుఁ దత్ప్రదేశంబున. 120

అనుప్రాసవర్ణనివృత్తి యమకవృత్తము

ఉ. జాతి తొగల్ నలంగ జలజాతములెల్లఁ జెలంగ బాంధులన్
భీతి తొలంగఁ బైట నళిబృందము లుప్పతిలంగ నెమ్మిసం
గాతిగలంగఁ బుప్పొడులు కంతుని పావడలై వెలుంగఁ బ్రా
భాతదిశన్ మెలంగె ననపాయ బలాతత వాతపోతముల్. 121

చ. భవనములందుఁ దమ్ము వసు భారమునన్ వెలయంగఁ జేయు రే
కువలయనేత్రకార్య్యమునకున్ దగ విన్నదనంబు నొందెనా
సవసవ దీపపంక్తులు వెసన్ దెలుపెక్కెఁ దలంప మిత్రులం
దవిలినయార్తి డెందములఁ దాల్పరె స్నేహదశాను వర్తనుల్. 122

- సూర్యోదయ వర్ణనము -

బహువిధోల్లేఖాలంకారము

సీ. జేజేల సభను రంజిలు వెలిమావు వె
డఁ దపికి ల్భాతలాటం బనంగఁ
దూరుపు వెలఁది నిద్దురఁ బోవునట్టివి
న్నాన్పుపైఁ గెంబట్టు బటు వనంగ

సాముసేయుచును వాసవియెత్తు వలకేలి
కడిఁది మానికపు సంగడ మనంగఁ
గడలిరాజు హరికి గైగాన్క నిచ్చిన
బటువు క్రొంబగడాల బంతియనఁగఁ

తే. బాలితాంభోరుహ నికురుంబంబు ముదిత
నిఖిలలోకకుటుంబంబు నిబిడతిమిర
కుధరశంబంబు దీధితి మదిత మృదుల
పక్వబింబంబు తపన బింబంబువొడమె. 123

క. తొలిమల గుహయను గొలిమిని
గలితోదయ సమయలోహకారుఁడు రాగా
నలమునను గాచి యెత్తిన
బలులోహపుముద్దయనఁగ భానుఁడు దోచెన్. 124

ఉపమాలంకారము

ఉ. ఆవనజాప్తుఁ డద్రిపయి నంబుధి స్వప్రతిబింబముం దగన్
గేవలమైన యద్భుతము గీల్కొను చక్రయుగంబుగా మయూ
ఖావళిసూత్రసంహతియుగా భువిబాంధుల మేలుతూరుపన్
జావిలి దెల్పు దక్కయను చాడ్పున నొప్పె విచిత్రభంగియై. 125

ఉత్ప్రేక్షాలంకారము

మ. జగదాశాబహుదైన్య వారణవిరాజద్వీక్షణాన్వీతయౌ
గగనశ్రీ కిరుచక్కి ప్రాగపరదిగ్రావద్విపద్వంద్వ హ
స్త గతాంచద్వసురౌప్యకుంభములు నా సంధిల్లె సత్కాంతులన్
మిగులన్ సూర్యసుధాంశుబింబములు నెమ్మిన్ దద్దిశాంతంబులన్. 126

రూపకానుప్రాణితోత్ప్రేక్షాలంకారము

తే. పూర్వశైలాస్తనగములఁ బుష్పవంత
బింబములువొల్చె సమముగా నంబరమునఁ
గాంచనాంబరధరు కరాగ్రములయందు
నమరియుండెడి శంఖ చక్రము లనంగ. 127

అపూర్వ ప్రయోగము

సీ. తొలిబల్కు చెలులాడు తలిరాకుటుయ్యెలఁ
గూర్చిన పవడంపుగొలుసు లనఁగఁ
బ్రాచీదిశాలక్ష్మి పట్టుమేలిమితామ
రను మించు మించుపత్రము లనంగ
రాజు పైనెత్తిన ప్రత్యూషనృపుతోఁపు
దళుకొత్తుఁ దేరి జద్రాడులనఁగఁ
దూరుపుగుబ్బలిదొర చెంతఁజేర్చిన
సూరెపుటపుటల్లి జొంపములన

తే. నగ్రజన్మకరాబ్జ దత్తార్ఘ్యతోయ
నిశిత నారాచదళితమందేహదేహ
దారుణస్రవదస్రోరుధార లనఁగ
నవ్యఖద్యోతకాంతులు నభముఁబ్రాఁకె. 128

చ. జలరుహమిత్రుఁ డయ్యుదయశైలము పై నటదోచుఁగంటెముం
గలసమయోచితజ్ఞ పటుగాయక మంగళగీతికాచయ
మ్ములు తనునిద్రమేల్కొలుపఁ బొల్పగ మేల్కొని నిత్యకృత్యముల్
వెలయఁగఁ దీర్చి శౌరినృపవేషముఁబూనక రాజసంబునన్. 129

తెనుఁగు సమాసము

మ. నెలఱాతీనియ సంతసంపుమగఱా నీరాళపుంగొప్పటా
కులనిద్దంపు బసిండినున్నవికె నిగ్గుల్ దొట్టుకట్టాణి పూ
సల మేల్బొబ్బ మెకంబు చెక్కడపుజాగాజగాగద్దియన్
జెలువెచ్చ న్గొలువుండె నెల్లరులు జేజేయంచుఁ దన్గొల్వఁగన్. 130

వ. అట్టిపట్టున 131

స్వభావోక్త్యలంకారము, జాతి

సీ. జొత్తు దళ్కొత్తు జుంజురు ముంగురులు కోర
సిగలపై తలముళ్లు చేరఁజుట్టి
వనమృగంబులుజేర ననువైన మొగసిరి
తిలకము ల్పాలసీమల నమర్చి
ముంజేతవాకట్టు మూలిక ల్గట్టిన
పులుగుపూసలు చాల నలువరించి
కరదండమధ్యభాగమ్ముల గురుగింజ
పట్టియల్ నీటుగాఁ బరిఢవించి

తే. నీలికాసెల పిడియమ్ము లోలిజేర్చి
గూర్చికర్ణంబులను కొండగోఁగుఁబూవుఁ
జేర్చి జేగురునామముల్ దీర్చిచెంచు
నాయకులు వచ్చి రధికసన్నాహములను. 132

క. అందు నొకకొంద అడవుల
యందులవలెఁగాక పురమునందుల వింతల్
డెందమలర నందఱువెర
గందుచుఁ గనుఁగొనుచు మోదమందుచుఁ జనుచున్. 133

అపూర్వ ప్రయోగము

సీ. మణిసౌధములఁజూచి మాభూమికొండల
నీరీతిని మెఱుంగు లెఱుఁగమనుచు
ఘనకుడ్య చిత్రముల్ గాంచి జేజేలంచు
ముదమంది చెయ్యెత్తి మ్రొక్కులిడుచు
సభలోని కలకలస్వనములు విని భీతి
నొండొరుమాటున నొదుగుకొనుచుఁ
గలవడంబులుగాంచి కళుకెంత యాసీమ
పారటతలిరుజొంపముల కనుచు

తే. బెక్కువన్నెల పులుఁగులు పెంచఁదగిన
యడవిమెకములు మఱియు వనాంతరముల
గలుగువస్తువు లచ్చట గాంచి నవ్వి
వటుఁ డయిన భుజగారిరావటుని యెదుట. 134

జాతి

సీ. మెడతెరువులు నల్లిపొడలు కాలీకలు
సోగ లాగలు నిక్కు రాగికాళ్లు
బిల్లికన్నులు మొనపిచ్చికపల్లులు
సన్నపు పొలికలు చిన్ని తలలు
బూరుగకాయబోల్ బోరలు లవిటిల
కొనకత్తెరలకట్లు కొంకిగోళ్లు
గరెలమేల్ నిడుదసైకపుటత్తెవ్రేళ్లుక
ప్పు మెఱుంగు గొప్పరూపులును నుదుట

తే. మలపములు కేరకొట్టుటల్ చలము గలిగి
కుమ్ముపురువు చిక్కుపురువు గుంతపురువు

నుడిపురువు నుస్తెపండులు మిడుతమెదుకు
చెఱుకుపాల్ పాలెరకుఁ గ్రోలి యరితిఁగెరలి. 135

తే. ఎదటి కురుఁజులఁగని తూరి పొదివిపట్టి
ఱెక్క తుదబోర మెడతోడ ప్రక్క పెంచె
మెరిఁగి బిరబిరఁ జుట్టుచు కరచి తరము
బిరుదుకురుజు పికిళ్ల పంజరపు గూళ్లు.

సీ. వడిపెద్దరెక్కలు పొడియాకె జడకాళ్ళు
దురుసుటీకలు సోఁగ తోఁకచాలు
బలితపుఁ గుఱుచమెడలు జేగురుమొగముల్
లావు నడుములు నల్లనిమెఱుంగు
వన్నెలు పింగాణి కన్నులు తిరిబొమల్
మిడిడేగచాఱలు మిద్దెజుట్లు
మొగ్గారెలును కొద్ది మొనగట్టి పల్లులు
మందపు ఱొమ్ములు మట్టురూపు

తే. లమరికలఁగల్గి సంకటి తమిదరొట్టె
వేఁటపొట్టజన మినుపపిండిమెఱిక
లొడికముగ బొక్కి దగదీరఁ బడ్డకోళ్లఁ
గఱచి కాటులగెల్చు రక్కాముకోళ్ళు. 137

సీ. ఎఱజర్ల మిడిగుడ్ల నెగుపెడతల చండ్లు
పలుచని డొక్కలు బలుపుఁ బరులు
నలుపు జుంజురు రోమముల బల్మి కందముల్
దురుసుమొగములు సత్తువయొడళ్లు
విప్పు జబ్బలకాళ్లు వ్రేల్మట్టు తోకలు
గురువర్తు లాండముల్ కొద్ది చెవులు

బలుపెనగూడిన మెలిగట్టు కొమ్ముల
తలలును మదము చెంపలు మొదలగు

తే. నంగములు గల్గి వారిజపాకు లులువ
తొక్కుమిరియాలు మెతకాయ మెక్కిసెలఁగి
కుఱుచనిది నన్నలుబడ డీకొని తమి నెదు
టి దగరులఁగెల్చు గురుబపొట్టేళ్ల జోళ్లు. 138

జాతి

తే. మేను తల తోక కాళ్లు పల్ మించుగలిగి
రెట్టమెడనెత్తి తొడప్రక్క పొట్టపెంచ
మఱచికాటున విడువక తఱమిగెల్చు
దొడ్డపికిలి పిట్టల బిరుదుకురుజులును. 139

సీ. గందపుమ్రాఁకులు గపురంపుటనఁటు లే
న్గుతలముత్తెములు జేగురు చిలుకలు
గోరంకిదిమ్ము కస్తూరిమెకమ్ములు
వెదురుబియ్యము కొండ వెలఁగపండ్లు
చాఱపప్పు సితఖర్జూరముల్ ద్రాక్షలు
తేనెకావళ్లు రాతిబదనికెలు
నెమ్మిపురులు నక్కకొమ్ములు తలముళ్లు
పారుటాకులు మణుల్ కేరిజములు

తే. గసగసలు వీకవిండ్లు సోగ చిలుకలును
సింగములు పులిపిల్లలు జింక లేడు
గములు మానిసికోతులు కాఱుపోఁతు
లేడికదుపులు పులిజున్ను పాడిపసులు. 140

మ. సెలవిం డేనుఁగుదంతముల్ పికిలిపూచెండ్లున్ బునుంగిట్టిమై
యెలపున్ గస్తురి కప్పురంబు పులితోళ్లొడ్డీలు జవ్వాది పి
ల్లలు పిల్కుంచెలు పుట్టతేనె సవరాలున్ జల్లులుం బందికొ
మ్ములు ఱాబువ్వను జీడిపప్పు మయినంబున్ గోరజం బాదిగన్. 141

- తిరుమలేశ స్తుతి -

అపూర్వ ప్రయోగము

తే. కానుక లొసంగి ప్రణతులై కడను జంక
చేతు లిడి నిల్చి రప్పుడా చెంచుదొరల
యందుసడిసన్న ప్రోడ మాటాడసభల
దిట్టయగు ఠింగణాశౌరి కిట్టు లనియె. 142

ద్విపదకందగుప్తము

క. కలువలదొర మానికముల
దళంపు తళుకులనెపుడును దగలోఁగొనఁగన్
గల తరగల పాలకడలి
చెలంగు చెలువుని నినుఁ గొలిచెద లోకమునన్. 143

ద్విపద

కలువల దొరమాని కముల దళంపు
తళుకులనెపుడునుదగలోఁగొనఁగను
గలతరగల పాల కడలి చెలంగు
చెలువుని నినుఁగొలిచెదలోకమునను.

లాటానుప్రాసము

క. నినుగను కన్నులు కన్నులు
నినుఁ బేర్కొని పలుకు పలుకు నీపుణ్యకథల్

వినియెడువీనులు వీనులు
నినుఁ దలఁచిన తలఁపు తలఁపు నీరజనాభా! 144

అస్ఖుటకందము

క. శ్రీనాయక తావకభుజ
మానిత ఖడ్గంబు సకల మహిమండలిలో
నానాసురసేనా సం
తాన యశస్స్నిగ్ధ దుగ్ధధారలు గ్రోలున్. 145

పరిణామము

క. వేలుపుటింతుల కౌఁగిటఁ
బాలుపడం దివికిఁ బోవు పగతురకెల్లన్
నీలాల నిచ్చెనాయెను
నీలాలిత బాహుహేతి నీలాద్రిపతీ! 146

ఉపాత్తక్రియానిమిత్త జాతిభావ స్వరూపోత్ప్రేక్ష

క. ధరణిభరణ దీక్షకు వా
విరిఁ బూనిన గెలుపు లచ్చి వేనలి లీలన్
బరఁగు కరాళభవచ్ఛుభ
కరనందన మబ్ధికన్యకా చిత్తేశా! 147

ముద్రాలంకారరూపార్ణవదండకము

కలితభువనయోగ జీమూత గోత్రావలీ శాత్ర వాశ్మద్యుతిచ్ఛేద నోద్దామ ధామాభిరామాకృతీ! విలసితమునిభావ షట్కోణపంకేరుహాంతస్థ సత్కర్ణికాపార సంచారిభృంగానుకారీస్థితీ! ఘనవిపిన సరోంబుపాన ప్రభిన్నా గ్రపాదస్థుర ద్గ్రాహకగ్రాహ మస్తాగ్ర బిద్ధీమ చక్రాయుధా! వినుత జనదురంత సంసార ఘోరార్ణవోత్తారణాకారణాభూతనౌకా ప్రతీకాశనైకాభిదా! 148

ఆర్యాగీతి రూప కందము

క. వ్యాళాధిప నగనాయక
నీలధరాధారినేత నీడజకులరాట్
శైలప శ్వేతక్ష్మా భృ
త్పాలా వృషభగిరినాథ! ధరరాజవరా! 149

అభేదబేధాతిశయోక్తి – అపూర్వ ప్రయోగము

క. ఈతేజోనిధి కర్ష్మై
రాతిరి సత్కాంతిఁ జెందరామి యనుచు ఖ
ద్యోతు రెయి సరుచి జేయు వి
ధాత కరింగడచి నీప్రతాపము శౌరీ! 150

ధ్వని

సీ. తలయెత్తుటకుఁ గల్లెఁ దనజాతి వారిలోఁ
దెలి వేయిపడగల చిలువసామి
కనయంబు చాయపొం దొనరింపఁగాఁ గల్గె
గటికిచీఁకటి పాఱ గదుము ఱేని
కలరు విల్తునిదాయ యౌదల నిలఁగల్గె
జల్లని వెల్గులేజందమామ
కలదచ్చి దెసల కొండలను నిల్కడగల్గె
నింగినంటకయున్న నీటిదారి

తే. కపుర భువనాతిశాయి వైభవ విభూతి
బూని సుజ్ఞాన జేగీయమానుఁడవయి
పిట్టగమి పాదుశాబాసుగట్టు మీఁద
నెలకొనఁగ మెల్చి దేవర వెలసియుండ. 151

జాత్యభావఫలోత్ప్రేక్ష

క. తగవరు లిలలో వెలఁదులఁ
దెగటార్పరు గాన మిమ్ము ఢీకొను పగరల్
దిగవిడుచు రనుచుఁ గాదా
వగభీరువులైరి లచ్చి వలపులరాజా! 152

గుణితాసాధారణానుపమాన కందము

క. **గడి**గాటపు గిరిగీముల
గుడిగూలం గెబ్బుగైత **గొ**ల్లలు **గౌ**లన్
దడలుచు **గం**డరిగర్వము
విడుతురు నీరిపులు జేరి వేంకటశౌరీ. 153

అనుపాత్తవాచకధర్మోపమానలుప్త వృత్తప్రాససీసము

సీ. ఇటు గిబ్బతేజి యెక్కటిరౌతు చేపట్టు
గరితగాంచిన గట్టుగాంచినాడ
నిటు జోడువీడని బటువు పుల్గుటనుంగు
చుట్టుపుట్టువు మెట్టుఁ జూచినాఁడ
నిటు నిండుటేటిపాలిటి కలంకులు దీర్పు
గేస్తు గుబ్బలిఁ దిలకించినాఁడ
నిటు వల్లెతాటి మిక్కుటపు టెక్కురికీబు
కెడగొప్పతిప్ప వీక్షించినాఁడ.

తే. జియ్య యేమందుఁ గొదునాల్గు చెఱఁగులందుఁ
దిరిగి కనుఁగొననెందు దేవరకు దొరయు
పురుడు నేగాన నీబంబుబురుకగాన
చామనమెఱుంగు తిరుమేని సామిగాన. 154

క. ఉల్లము పొడుపు దొరయ్యా!
చల్లని నీయసము పాలసంద్రములోనన్
దొల్లిటి సాముల యసముల
నెల్లను బుద్బుదములట్ల నిల గన్పట్టన్. 155

సమత

సీ. వితరణంబులు లేవె వివిధ పంగ్వంధ వం
ధ్యల కభీష్టములు సంధిలవుగాక
నుత్సవంబులు లేవె యురు హరిదాగత
ప్రభుదత్త విత్త మేర్పడదుగాక
గిరిదుర్గములు లేవె పరమోత్తమ సమస్త
తీర్థరాజాప్తి వర్తిలదుగాక
నెఱతనంబులు లేవె నిరుపమ పారసీ
కచ్ఛేదనోద్భత్తిc గనదుగాక

తే. ధరణి పుణ్యస్థలముల దేవరలు లేరె
నీవలెను దివ్యతిరుపతి నిలిచి భక్త
వారములc బ్రోను సాములు వేరుగాక
పంకజాతాప్త నీకాశ వేంకటేశ! 156

శయ్య

క. వలరాజcట కొమరుcడు చి
ల్వలరాజcట పాన్పు ముద్దులమఱcది చెంగ
ల్వలరాజcట కావుననే
వలరాజని నిన్నుc బొగడ వసమే సామీ! 157

అపూర్వ ప్రయోగము – తెనుcగు మఱుcగు

సీ. పయ్యరమేపరి నెయ్యంపు బోనంపు
తెలిమెకం బెకిరింత గలుగు సామి
రెంటత్రాగుడు చట్ట రెట్టింపు తాలుపు
తలపువ్వు తండ్రిలోనిలుచు జియ్య
బొక్కలాయపు జక్కి యెక్కటితోడెక్కు
తత్తడి పురసికc దాల్పువేల్ప
మబ్బు పూబుట్టువు మాళిగలోనుండు
గుబ్బెత నెదజేర్చి యుబ్బుజేజె

తే. సంజ జగడంబుకాక రాచాయమించు
తలcపు మానిక మరచేత నిలుపు రాజ
డాలు తులకించు బేడెస టెక్కియంపు
సాహెబును గన్న చొక్కపుc జక్కనయ్య. 158

అపూర్వ ప్రయోగము

శా. కేలన్‌గూcతలు వెట్టువాలు పులిచక్కిన్మించు పావాలు మున్
గాలంజాలు జెలంగుడాలు మొనకెక్కన్ బక్కిరాడాలు ని
ర్మేలన్ బేర్కొనువేల్పుచాలు నెదనెమ్మిన్నిల్వ బూచాలు నే
వేళం బూతల మేలు మేలును గలా వెన్నుంనినుం గొల్చెదన్. 159

జాతివార్తలు

సీ. చలిగాలి దిండిమేతల జాతికొమ్మల
యాటల కిరవైన యట్టి సెలలు
గుఱ్ఱపు మూతుల కులము పొల్తుల తేట
పాటలకునికైన మేటిచరులు

నిసుమంతమాన్సివంగసము బాలల కిన్నె
రల మ్రోతలకు మారువలుకు గవులు
తెలిసుద తెరగంటి తెరగంటి తెఱవల
రచ్చపట్టగు నెలఱాతిగములు

తే. జంట ముక్కాలి తెక్కడాలంటు చేత
మలినమౌ నలినము లుండు బలుకొలఁకుల
గలిగి చెంచులకెల్లను నిలుక డయిన
పొన్నవలిమల చెంత మా బూమిసామి. 160

తే. అట్టి సలిమల సేరువ యడవి నున్న
చెంచులెల్లను మాపని సేయనుండి
కోరి దేవర యడుగులు కొలువవేడి
యరుగుదెంచితి దామకుఁ డంద్రు నన్ను. 161

ఉ. ఈ దివసంబునందుఁ దగనిచ్చటి కోనల యీ కిరాంద్రనం
బేదలు మామలల్లుడులు పెద్దలు సుట్టలు నల్లిబిల్లిగాఁ
బ్రోదిగ వేఁటలాడి కడుపు ల్దనియించుచు నిల్లుముంగిలై
సోదెము జూచువారలకు జూపుచునుందుము నాడునాటికిన్. 162

క. సామీ సల్లని ప్రొద్దున
నేము దలంచవలె మిమ్ము నిట జేజే రా
గీములపట్లను బీళ్లను
నేమును మీ సలువ వలన నెమ్మది నుందున్. 163

అపూర్వ ప్రయోగము

క. పురిమీసల నెపుడే ను
య్యెల లూఁగుచు విల్లుపూని యెదటన్‌గిదటన్

బలమున్ గిలము న్వెలయఁగ
నలుగుల నెలుగులను ద్రుంతునలవోని తఱిన్. 164

సీ. గెలుపుపేరు వజీరు గినిసిన కప్పుటై
దువరాచ సెంచు మాదొడ్డివేల్పు
సతబాసవాల్దంట కతలాని పాఱు వే
సముఁగొన్న బోయ మాజాతిపెద్ద
సురఁటివీఁచుల పుట్ట దొరమొక్క రానేస్తి
జంగిలి యెఱుక మాసంగడీఁడు
దరమంపుటొజ్జకు తనవ్రేలొసంగిన
యానాది మాకితవైన తేఁడు

తే. వేయునేటికి తరిమల వెండికొండ
తావిగుబ్బలి కడగట్టు ఠావులందు
నప్పసం బుప్పతిల్లుచు మెప్పుగన్న
యట్టికొరవంజులెల్ల మాసుట్టలయ్య. 165

సీ. బలితంపు వణఁకుగుబ్బలిక్రింది నాడెల్ల
కేతిగా మాపెద్దకైరఁడేలు
గందపుఁగట్టి దుర్గపుఠాణములనెల్ల
పట్టుగా మాసిన పాపఁడేలు
బొడుపుకొండకు సెల్లుబడి కోనలవి యెల్ల
కొమరు మీఱంగ నాకొమరుఁ డేలుఁ
గవ్వంపు వెంబ బంగరు గ్రుంకు మలలెల్ల
దేవరబంటు సాధించి యేలు

తే. నిండె కొంచెపు సక్రమయీదరములు
మత్తు బొత్తిల్లు తనకేలుసత్తి దనర

నాదు పినమన్మఁ డేలల్ల నాటనుండి
చిలువమలవాఁడయో రాచకలువఱేఁడ. 166

సీ. డంబెచ్చు తపసికన్నుంబాప పేరెక్కు
నందలి కుందేటి కందు నొకటి
చాయజక్కవ చంటి సాహేబు పాపని
తురకమానికమగు దుంత యొకటి
ముక్కంటి పండుల మ్రొక్కు లీడేర్చు నా
యంకుని తండ్రి చేసింక యొకటి
జాళువా పరపయ్య జంపి యీపట్టికి
మేలిచ్చు సామేని మెకము నొకటి

తే. నీటియెకిమీని మొలనూలు బోటిమిన్న
నొంటిపంటనుగల కిటి యొకటి నిక్క
కలను నెమకిన మెకముల పొలపుఁగాన
మేము జేజేల గాచిన సామిసంద. 167

సీ. మా వేటలకుఁదప్పి వేవచ్చినదిగదా
మెలఁగెడి యీనేల మెకములెల్ల
మాసెలవిడి పారవేసిన యదిగదా
యిమ్మైన యీయేన్గుకొమ్ములెల్ల
మేము వాసవి సూడ మిగిలినయదిగదా
యీ నెలవున దెచ్చు తేనెలెల్ల
తొలుత మాపోగు కట్టల రాలినదిగదా
యిందు గల్గిన హరిబీకలెల్ల

- చెంచులు శేషాచలపతికి తమ నివాస స్థానములు, వేటాడు ప్రాంతము, తోటలు చూపించుట -

తే. యేమునెప్పిన సుద్దుల యింత గలుగ
దితవుగాఁ బల్కు యీ సోటుకతలదెల్ల
కాన యీకాన నాకెనగాన మేటి
నల్లయెఱుకాన యెఱుకాన నల్లసామి. 168

ఆ. మేముగలుగు పజ్జ మీకొక వేఁట దో
టలను వేడ్కఁ జూపవలయుఁ గాక
నురకయింద్ల కడను నుందుమే మీసొమ్ముఁ
దినిన ఋణముదీర్తు మనుచుఁ బలికి. 169

క. వేయేల జియ్య విన వ
య్యా యిఁక మా వినప మొకటి యటు కనుఁగొనఁగా
నేయెడఁ జూచిన నడవిలు
లాయంబులు వెలయు జముని లాయములనఁగన్. 170

క. ఇనుమణియవిగాకాచెం
తనయొక్కటి రెండుమూఁడు నాల్గయిదాఱే
డెనిమిది తొమ్మిది పదియుఁబ
దనకొండ్బండ్రెండుగాఁగల దగనేర్పడుచున్. 171

జాతివార్త

సీ. కోనము న్వెలువడి ఘుర్ఘురధ్వనులతో
దారిముస్తెలు మోర లోరసిలగ
నేల జల్లెడువలె నెలకొల్పి పొలమెల్ల
పోడు గొట్టిరన గోరాడి చప్ప

రింపుచు పైవేరు దెంపుల దంష్ట్రలు
నూరిజాల్సెలవుల నురుగు బిరుదు
జల్లులగతినొప్ప దుల్లుచు నవ్వాడి
కోఱల నరవాడుదేరు చీఁక

తే. దిగుబురుత్తరింపుచు వెదురుగడలువడ
రాచి తుదలెల్ల ఝాడించి రాలుబియ్య
మెరకుగొని పెంట్ల గూడిమై నెరులు నిక్క
నేన్గు దోమగఁజూచు నయ్యేకలములు. 172

క. ఇది పొల మిది బిల మిది చే
నిది బైరిది కుంజ పుంజ మిది చె
ట్టిది ఝరి యిది దరియని తెలి
యదుమెకములు నేలయీనినటుల మెలంగున్. 173

క. కైవాలుపండు పంటల
కైవాలు మెకమ్ములామి కైవాలుటచో
నీవాలున నీవాలున
నీవాలున నీప్రశస్తి నెఱపఁగవలయున్. 174

ఆదియమకము

క. బలుపంది పందికదుపులు
పులు లెలుఁగులు సిలుగు చిఱుతపులులేనుఁగులున్
గలయడవుల గలకొలఁదుల
దులదుల వేటాడగాక దులవలయు హరీ. 175

ఆద్యంతైకనియమ ఛేకానుప్రాస యమకరూపకందము

క. నేనిక నేనికయౌదల
మానిక మానికరమైన మానికడెంబుల్

పూనిక పూని కరంబుల
కానిక గానికగ నిచ్చుఁ గానిక యిత్తున్. 176

ఉ. రమ్ము మురారినిన్ను సుకరమ్ముగఁ దోకొనిపోయి నేడు నా
యమ్ములచేత జంతునిచయమ్ముల నెల్లవధించి మావినో
దమ్ములు జూపి నీమది ముదమ్మలరింతుము నాదుజోడు లో
కమ్ములయందు సెంచుకులకమ్ముల గానము సాము సత్తునన్. 177

క. ఇడుమలబడి మెకములవలె
యడవులను జరించునట్టి యదము లటంచున్
గడు చుల్కజూడకే మె
ప్పుడును పురండములు విన్న ప్రోడల మనుచున్. 178

అపూర్వ ప్రయోగము

సీ. బాసఁదప్పక బూమి రాసబాపని కిచ్చి
నిజముసేకొన్న మన్నీనికతలు
నలకిపుట్టువు గ్రోలనరచేతను గలాని
చిలుకుమక్కున నిల్పు బలియుకతలు
కంపటీలను పసిగాపరులకు గొండ
వేలనెత్తిన గొల్లబాలుకతలు
నలుమాఱుమనువుబిడ్డల బిడ్డలాటకై
నేలకు జేయు కయ్యాలకతలు

తే. కులముపెద్దలు రచ్చల గుంపుగూడి
చేరగావచ్చి కోయితల్ జెప్పుకొనఁగ
సకలమును విన్నవారము సామి మమ్ము
నేళముగ సూసి సిత్తాన నెంచకయ్య. 179

చ. అనవుడు వానివాక్యముల కయ్యెడ మిక్కిలి సంతసించి నె
మ్మనమున నుగ్రవన్య మృగమండలి హింసవిలాసధర్మమౌ
నని పరికించి వారికిఁ బ్రియంబునఁ గట్నముల్చి దూతలన్
బవిచి దిగంతశైల వన పక్కణ భూముల కాక్షణంబునన్. 180

క. కమ్మలు కైరాతకకుల
కమ్ముల రమ్మనుచుఁ గౌతుకమ్ములరారన్
సమ్మతి బనిచిన నొకదివ
సమ్మతి గడవక విదమకు సమ్మతిగాఁగన్. 181

అపూర్వ ప్రయోగము

క. అయ్యెడ నడవిని నొండొరు
కుయ్యిడి పిలుచుచును లుబ్ధకులు హరిపనుపుల్
సెయ్యుచు గనుగొని బాగెము
నెయ్యంబున మనకు గల్గెనే యని చేరన్. 182

క. ఆసమయంబున నొకశుభ
వాసరమున నంజనాద్రి వాస్తవ్యుండు
ద్భాసురతరచిత్రమృగ
వ్యాసక్తి మనంబు విలసి తానందముగాన్. 183

సీ. మును చెవిబాయజాఱిన యోరసికను క
సీదురుమాలు భాసిల్లగట్టి
సరిలేని కట్టాణి చౌకట్లు ధరియించి
కస్తూరికా తిలకంబు దిద్ది
తలిరుచందురుగావి దట్టిగట్టిగజుట్టి
వలవంక రతనంపు వంకిజెక్కి

కుంకుమ రసమునఁ గూర్చుగంధ మలంది
వలిపెదుప్పటి వలెవాటు వైచి

తే. సకలభూషణమణిరుచినికర కిరణ
రాజి గడుమించ నిజమందిరంబు వెడలి
పొపుడ గుబ్బలి నడుమను వెడలునట్టి
వనజబాంధవ వైఖరి వనర నపుడు. 184

జాతి

చ. గొరిజలయుబ్బు మేనిజిగి గొప్పయురంబు వెడందపంచకం
బెఱుపగు వన్నె చిన్ని చెవులెక్కువమైసిరసెత్తు మెట్టువాల్
కొరసగిలింతగట్టి మఱికొంచెము కండముకాళ్లవేగమున్
మెఱుఁగుగనుల్ సుదేవమణి మెత్తనిరోమము లొప్పమెప్పుగన్. 185

సీ. తగినట్టి మాష్టీని దండపోల్కిమెఱుంగు
మెఱయుకైవడి బిసమీటినగతి
కీల్బొమ్మతెఱఁగున గిణిబెళ్కు చాడ్పున
లకుముకి పోలిక లాగుసారె
ద్రిమ్మరు మేర రసంబు కదలుమాడ్కి
నీటమునిఁగి లేచు సూటిత్రాటి
బాణవితానపు పటము విడచినట్లు
రిక్కతెగిపడిన రీతి మింట

తే.గీ. చిల్కబాఱినవైపున జింకదాటు
పగిది బంతియెగయుదారి పాపములకు
సరవి యంతరపల్లటి వరుస బిరుదు
పాత్రవలెనాడగల జిత్రపత్రమునకు. 186

ఉ. బంగరుజల్లులున్ బికిలి బంతితలాటము ముత్తియంబులున్
రంగుగ మోముపట్టు నపరంజి బలీనముపట్టు పల్లమున్
సింగిణి విండ్లు తూణములు చిల్కల కోలలు పట్టియంబులున్
సంగతి పార్శ్వభాగముల జక్కఁగఁ బూనిచి సాది నిల్చినన్. 187

తే.గీ. వాజిగుణమును రాగేయు వాగెభూమి
మానమును శరశస్త్ర సంధానములును
జోడు పరశస్త్రముల రాక సూటివిధము
ననెడి యష్టావధానము లాత్మ నెఱిఁగి. 188

తే.గీ. బిగువు పదిలంబు చూచి గంభీరవృత్తి
మ్రొక్కి పొన్నంకి వన్నియు ద్రొక్కి నిక్కి
సరవి కైరని నెక్కి యుత్సాహ లీల
పిక్కటిల్లఁగ దుమికించి యెక్కువగను. 189

పంచధారాయుక్తసీసము

సీ. వలయాద్రి పరిమిత వసుమతి గైకొన్న
గమనిక చుట్టు వ్రేడెములు ద్రిప్పి
విరసించు నసురుల శిరముల మెట్టింతు
ననెడు చందముల జోడనలుబట్టి
నిజకీర్తి చంద్రికల్ నిగుడి యంబుధులెల్ల
గడచెనన్న విధాన నిడివిదోలి
యిలమీఁద తనయాజ్ఞ చెలియలికట్టగా
నిలిపినగతి కుఱుచలను మలచి

తే. తనకు ప్రతిదేవుఁ డెందు లేఁడనుచు నెమకు
పగిద తగు నడ్డవేడెము ల్బరపి మఱియు

భంజళి మురళి ఝిలిపి ఝంపయి సుధాల
మనఁ గతు లెసఁగఁ జూపుచు హోళిమీఱి. 190

వ. అప్పు డయ్యాటవిక నికరంబుతో నారాయణవన ప్రాంతంబున మృగశరణ్యంబగు నమ్మహారణ్యంబు సొత్తెంచు నత్తఱి ముత్తెపుఁదేటనీటి చొక్కాటంపు సెలయేటి దరుల వఱలు చలువల బోదన నేదిన పంటవలంతి నెమ్మేన శృంగారరసం బుప్పొంగిన తెఱంగున చెంగలించిన నిచ్చలపు పచ్చికల మచ్చికల విచ్చలవిడి మెసవి మిసమిసల మసలుచు నీఁగవ్రాలిన జరీనజీరుకు బారు నునుపుతనువులం దనరుచు వలికరువలి బొలసిన సొలసి బెగడి మిడిగొరిజల వడిచివుకు చివుక్కున నుప్పరంబులు గుప్పించుచు తళుకు బెళుకు చూపులనేపు జూపుచు కుఱంగట లొద్దుగు మోదుగ కంకేళి దాడింబ దాసన బంధు జీవనం బాదిగాఁగల చెట్టుల నిట్టలంబుగ నగ్గలికల నలరు కలికల నమరు సుమనికరంబుల దూరంబులం గనుంగొని కారుసొదయను బమ నెదల నెదుగ నెదగదుర తండంబులుగ నడ్డంబులుగ నుండు గుండుల గండు మీఱి జంఘాలత నుల్లంఘించి పొదలెడు కన్నెలేడులును, రావి మఱ్ఱియందగు వెలఁగ వెదురునంటుల నంటులైన చిగుళ్ళు కంటికంటికంటినని కంటికి నింపుగా నాకంటికి మెసవి వేసవి తేటనీట నీటగు కొలంకులం జేరి నీరంబులు జల్లుకొని పొరలి కెరలి మరల తామరల పరంపరల వెంపరలాడి తుండంబుల తండంబులు పొడవులెత్తి భూత్కారంబులుచేసి చల్లని తావులకు తావులగు మావుల క్రేవలకైవశంబులయి వశాళితో గొండ్లిసలుపు దంతావళావళులం దిలకించి వేసటగొనక సటలమెకంబులు గమకంబగు తమకంబులపైకి దుమికి నఖముఖంబులన్ గుంభంబులు సంరంభంబున చక్కులుగా వ్రక్కలించి జొత్తిల్లు నెత్తుటంబొదలు మెదడు పొలసొంపొలయ మెక్కిపుక్కిళ్లకు కక్కసంబైన కోరల యోరలం జిక్కిన పెక్కుదొర ముత్తెంబుల నుమియ దానపుడమికి జగ్గుమను నిగ్గులుదేరు వన్నెమ్రుగ్గుల సింగారంబుల తెఱంగులును, యర

చిచ్చులకై పెచ్చుగాఁ జూపట్టు పుట్టపట్టులు గొట్టి గుడ్డుచీమల బారువాముల మిలమిల మొదలు చెదలు కదుపుల లెస్సగా బుస్సుబుస్సున గూర్చి యెగబీర్చుచు ముసముసన ముసరు కటికచీఁకటి తుటుముల నందంద గ్రందుకొని యందలి తేనియలాని గుటగుటార్భటుల నటునిటు ద్రిమ్మరు బల్లిదంపు బొల్లిమొకము మెకంబులును, తరవుల మెండుకొని యుండు కొండగొఱియల మురియలుగ నఖరశిఖరంబుల విదళించి కుత్తుకలొత్తి నల్లలుగావు బట్టియెరగొని గవులుచుట్టుకొన గవులమివుల నిదురగదుర పొగరున గురువెట్టుచు చిత్రవర్ణ కంబళంబుల డంబువిడంబించు చాపులగు వీపుల రూపుల నేపుదనరు చిఱుఁతపులులును, నిర్ఝరంబుల జర్ఝరితంబుగా నూరునీరంబుల మెరసినిరవుకొనిన సమ్మర్దంబున కర్దమంబు గావించు దుర్దురంబుల నిర్దయత మార్దవంబు పొసంగమెసంగి కుబుసంబులూడ్చి బుసకొట్టుచు మీఱు సరీసృపనారీవారంబులతో మసకముల తనివి సనక సంచరించు నాచుతాచులంగాంచి మేను లుప్పొంగ చెంగుచెంగున దాఁటుచు దగ్గరి వావిప్పి తెప్పున కబళించి చప్పరింపుచు నొప్పు పొడదుప్పులును నిండారుగండశైలంబుల డాలీను గైరికంబుల నిజాంగంబులు, ప్రతిబింబితంబులయినం గనుంగొని మదులనెదురుగ రోసంబుల భాసిల్ల పిఱిఁదికి సని బిరబిరన ఢీకొని మొకంబులు వంచి రెండిమ్ముల ఢకాఢకి దాఁకి, సెలగభంగంబులైన యుత్తుంగ శృంగంబుల మీసరంబులగు కాసరంబులును, ఎందెందు సంచరించు నందందు కమ్మతావులు ముమ్మరంబుగాఁ గ్రుమ్మరింప నింపగు గస్తూరికా మృగవారంబులు వెన్నెల జెన్నెలరు వెన్నెలకువ్వల మవ్వంబున నివ్వటిల్లు తెల్లజల్లుల నుల్లసిల్లు బల్లిదంపు జల్లివెకంబులును, పదయుగ నఖాంచలంబులఁ జంచచ్చంచూపుటంబుల రెట్టిత్రావుడు బెబ్బమెకము దచ్చి కాళ్ల మెకంబుల నిరికించి కఱచుక యుప్పరంబున కుప్పరం బెగసి మలలసెలయేళ్ల పులినతలంబుల నజ్జునజ్జుగాఁ జెండుగండభేరుండకాండంబులును,

చిమ్మనక్రోవుల వెలువడు జలంబుల కరణి తరునికర కర్షణంబుల చిల్లున చమురుగారు శరీరంబుల మత్తిల్లుచు క్రేళ్లురుకు పాకానీకంబుల దోకొని ఘుర్ఘురారావంబుల మీఱుచు గములుగట్టి గట్టి మొనయై దులదుల మెలఁగు నలుగులజుట్టు చుట్టును వేండ్రంబునం దీండ్రించు జండ్రనిప్పుల కుప్పయెప్పున దేజరిల్లు బిల్లికన్నులు నలుదెసలం గలయఁ జూచుచు నల్లనల్లన బలగంబుల నెలయించికొనుచు కురువింద బృందంబులు గల కెలంకుల ముట్టెల నట్టిట్టుగాఁ బెట్ట గలిగించి చప్పరించి రొప్పుచు కోనల డొంకలం జెఱువుల దొరువుల పడియల మడుఁగుల నెలవుల చలువల పజ్జల నజ్జులుసేయుచు నీరంబులు దూరుచు పేరెంబులు వాఱుచు ఘోరాకారంబుల మీఱుచు పారంబుల దాటుచు నింపారు నుదార భూదారంబులును, లేవెలుంగు మినుకు శకలకు గాక చలువఱాతి పడగల రంజల్లు బిల్లులు బెల్లుగాబట్టి గరగరఁగొరికి బిరుసులేని నునుగళ్ళల నెళ్ళగా జవ్వాది యొత్తి యెమ్మెరం ద్రిమ్మరు జవ్వాదిపిల్లులును పిల్లల నక్కునందు నొక్కొననిల్పి నిక్కుగల కొమ్మలనెక్కి పచేళిమంబులైన క్రొమ్మావి పండ్లుమెక్కి గ్రక్కున నిక్కడక్కడ దాఁటుచు నందునిందు మాటుచు నిక్కినిక్కి వెక్కిరింపుచు చెవులు రిక్కరింపుచు పండ్లిగిలింపుచు గండ్ల బెదరింపుచు కిలకిలారావంబులు నింపుచు గలగలన చెట్లు గదలించుచు వెనుక ముందఱఁ జూపి మెలఁగుచు పెనఁగులాటలం జెలంగుచు పిక్కటిల్లు మర్కటంబులును గలిగి విలసిల్ల విలోకించి యంత యక్కాంతారంబున నొక్క సెలయేటి కెలన నిలిచి యచ్చిలువ మలఱేఁడు శేనం పాత మొదలగు వేఁటలాడుఁడని లుబ్ధుల కానతిచ్చిన. 191

క. పులియెలుగు పొడల చల్లడ
ములు దట్టులు నీలిగోణములు పీకల దం
డలు కావుబొట్లు మెట్లును
గలిగి చెలగునట్టి బోయగమి యవ్వేళన్. 192

క. బలువిండ్లు చిలుకుటమ్ములు
మొలిదట్టులు నీలిగోణములు కురుచపిడె
మ్ములు పీకలు చేకొమ్ములు
నలరఁగ బోయదొరబిడ్డ లాహరి యెదుటన్. 193

ఉ. కొంచెపువాలముల్ గురుచగోళ్లను గొప్పశిరంబు కాళ్లమే
ల్మించిన నాల్క డొక్కజిగి మిట్టయురంబు వెడందకండ్లు మై
పెంచిచెలంగు భీముఁడు తుపాకి లకోరి కరాళిగొంటు క్రొ
మ్మించు తలారి జీడిపులి మేఘము నాఁదగు జాగిలంబులున్. 194

యతి

మ. సెలకట్టెల్ తడువిండ్లు నుర్లుతెరలున్ జేకత్తులున్ చల్దిపా
దులు పందీటెలు దీమముల్ చిలుకులూదుల్ చిక్కముల్ మోటక
త్తులు బోనుల్ బడెగండ్లు ముంగిసలు నెద్దుల్ పొగులున్ బోటుకో
లలు జాలంబులు గంటలున్ దివెలు గాలంబుల్ జిగుర్మీటలున్. 195

జాతి

సీ. అన్నువతల గొప్ప కన్నులు నల్ల నా
లుక తెరిపి మెడగులు కరివన్నె
తెల్లబొమల్ జట్టతిరులు నిక్కగు మెడ
లెల్లబాణీలును నల్లిపొడలు
వెడఁదసన్నపుటత్తె వ్రేళ్ళుబ్బు చెక్కిళ్ళు
రెట్టకట్టెదురీక మిట్ట బోర
కురుచలవిటిమచ్చు గొరవంక కాళ్లెఱ్ఱ
బాణీలు మొనపండ్లు పరుపు గలుగు

తే. వారణంబును జలకట్టె బైరిగిద్దు
చంచడము సాళువము శనిశరము మించు

యాష్టమును తళుకాదిగాఁగ వేరవేర
నొప్పు డేగల జతగూర్చుకుండుటయును. 196

అజహల్లక్షణము

సీ. ముందరవిలు చాలు మొనసితుపాకీల
బారు లాతరువాత బలసికురుచ
బల్లెంపు గుంపు లాపజ్జదెప్పరమైన
గడలపౌజులు నిరుగడల నడుమ
మదగజంబులు వాటి గదిసి యరదములా
పార్వంబులందు బాబాల తుటుము
లావెన్క హితులు ధరాధిపుల్ మంత్రులు
గొల్వ వెన్నుని వెంట గూనివీపు

తే. లిఱుకు భుజములు కెంజాయ కఱుకు మీస
లుఱంకు కనుగ్రుడ్లు మిట్ట పండ్లుఱుకు నెఱులు
బెఱుకు చూపులు పరువుల విఱుపులగల
యెఱుకల దొరదామకుఁడు కొందఱిని యందు. 197

సీ. ఏనాదిరాయ నీవీ కోనలో రమ్ము
ముతరాచ నీవల్ల పొదను నిలువు
వేకరిసామి నీ వీపట్టు సూడుము
బోయనీ వాసలచాయ కావు
మెఱుకులఱేఁడ నీవీనెప్పు సూడుము
సెంచనీదౌ పొగయంచకదలు
వేసమన్నేఁడ నీవీకాన వెరజుము
గైతనీవా జాడ గనగ చూపు.

తే. తాచురారూపు చట్టునేస్తంపు జియ్య
యయిన రాససక్కరపతి యదె పిరపడి
సూసి బందుగు లిటురాఱ్ఱ జోస్తి ననుచు
పలికి యావల వల వేటరులను గలిసి. 198

క. వలలం గాలంబుల గొడ
మల సూదుల జువ్వలను గ్రమంబున సుడుగే
రుల యడలవ్రేసి యెడ్డియు
బలువిడి నూదియును దొడఁగి బారలుమీరన్. 199

ఉ. వల్లికతట్ట మావురము వాలుగ బేడస కొఱ్ఱమీను పెం
జెల్లయు పక్కెపారియును నీచును ముచ్చగ బొమ్మడాయముల్
డొల్లిక తేలుమీని సుకదొంతును పిత్తడికాసుమల్లు మీ
నల్లెయు గండెరొయ్య పరకాదిగ చేపలబట్టిబెట్టుగన్. 200

వ. అంత నయ్యెఱుకలుగల యెఱుకుఱేఁడు ప్రేమంది తన మందిని గూడి శౌరి కనుఁగొన లటహ పటహంబులు కటంబుల నడర చరపించి. 201

తే. వలలు వేయించి తడికలు వంచి యడుగు
జాడలెత్తించి బోనలు సంఘటించి
పోగువారించి గసికలు పొసగనుంచి
మినుకు లరయించి తడికలున్మీటి యచట. 202

తే. పాదులను దీముగువ్వల పాదుకొల్పి
జిగురు గండెలు నురులును జిప్పతుదల
నిల్పి మీటలు తరుపుల నిగుడజేసి
పట్టి మృగముల పిట్టల గొట్టియందు. 203

తే. ఒకటి తొలు వేఁట జిక్కిన మెకముఁదెచ్చి
నెత్తి నీటను గడిగి చేకత్తి చేత
ముంచి కనుగ్రుడ్లు బెఱికి తన్నెంచ చెంచు
లంచ తమ్మి కంటికి నివాళించి చెలఁగె. 204

వ. అట్టిపట్టున. 205

చ. కని చిగిరింతయున్ గదుడు కారయు కోరిక చేరి బోడయున్
గునుకును సొంటి చిప్పరయు గోఁగడ యూదరనక్క తోఁకయున్
బెనుకెడ పీరితోణగియు పొత్తర మల్లవ మారువెల్లియున్
వెనుతరు ప్రొల్లబూదియును వీడలి పిచ్చుకబియ్య మెండ్రయున్. 206

తే. కనుము కందురు గరిమిడి గఱికె పొలికి
లొప్పరంత్రింత సాలువ యుప్పు గడ్డి
పరిక ముల్లూచి మొదయము బైటి తుంగ
మొదలుగాఁ బూరి రవలింప పొదలు వెడలు. 207

సీ. శార్దూల గజసింహ శరభ సంఘంబుల
సమయించి కణతుల జక్కుసేసి
భల్లూకశల్య శంబర లులాయంబుల
దునిమి సివంగుల దూల బొడిచి
సారంగ గండక చమరీ మృగంబుల
నురుమాడి కొర్ణగండుల వధించి
గవయ జంబుక ఖడ్గ గండభేరుండ ప
టలి గూల్చి మన్ను పోతులనుఁ జంపి

తే. యేదులను నొంచి దుప్పుల నేపణంచి
శశకముల ద్రుంచి యిఱ్ఱుల సంహరించి

యితర వన్యమృగావలి నెల్ల విశిఖ
చాతురిని గెల్చి ఫణిగిరి స్వామి మఱియు. 208

క. కాయంబులు గాయములై
యాయంబులు పగుల మిగుల నాయంబులచేఁ
దోయంబుల టింకిని బలు
తోయమ్ముల మృగకులమ్ము దూలించెవడిన్. 209

క. సామికిటికటము నేసిన
యా ముత్తియమమ్ము సుదనయమ్మున దనరె
న్రాముని కృపగలిగిన రఘు
రాముని తూపుతుద నీటి రాజుండువహిన్. 210

తే. అంతట నిఖిల మృగయా విహారలీల
సలుపుచును వచ్చి యాదైవసార్వభౌముఁ
డఖిల పరిజన పరివృతుఁ డగుచు వేఁట
సరవి చేయెండ సోఁకునఁ జాల బడలి. 211

యతి భేదము

సీ. మునుపుష్యరాగంబు మొదల రక్కొని మించు
వైడూర్య శాఖల పచ్చరాద
డమ్ముసందుల పగడంపు సైకపు సుడి
తలిరుల తుదల నిద్దపు సుపాణి
మ్రుగ్గుల నొరయు క్రొమ్మొలఱా లిరుల క
డాని పుప్పొడి రాల్పడో నన వగ
చిందు గోమేధిక సీధువునకు మూగు
తీండ్రనీలపుఱాతి గండుదేఁటి

తే. మ్రోఁతలకు సొక్కు బంగరుపులుఁగు లెఱుకు
పలుమొనల చించు రతనంపు పండ్లవడియు
రసము బ్రవహించు సెలయేటి యిసుము దిబ్బఁ
గలుగు చిత్రతరుచ్ఛాయ కెలవఁ జేరిన. 212

క. అటు ముందట పటుశైత్యో
ద్భటమయి దిటమయి నిగాఢ దళసంతతి వి
స్ఫుటమయి రుటమయి కడునా
వటమయి బటువయిన దొక్కవటముం గనియెన్. 213

చ. కనునెడ మంత్రియో సురశిఖామణి చూచితె యెంతవింత యీ
జననుత భోగికంకణత సద్విజరాజ సమాశ్రయత్వమున్
ఘనతరజూట భాసురత గన్గొన నప్రసవాయుధారి యో
యనఁ జెలువొందె నివ్వట మహర్నిశ మందు విలాసవైఖరిన్. 214

తే. పలుకు నమ్మంత్రి కూడుక ఫణిగిరీశుఁ
డత్తరుచ్ఛాయ కలరు నెయ్యంబు మీఱ
వచ్చి శ్రమమార్ప నొకకొంతవడి ప్రియంబు
వెలయఁగా విశ్రమించిన వేళయందు. 215

సీ. వెనుకజిక్కిన మెకంబును దెచ్చి తలనీట
దడిపి పువ్వులు సుగంధంబువేసి
కొనతోక తెగగోసి మునిమీసలు పెకల్చి
కానుకజేసి కాట్రేని గొలిచి
క్రొవ్విన పందుల కొన్నిటిగ మలిచి
కత్తిఱాలను చివ్వి కౌచుగడిగి
తాలిచి కఱుకుట్లు గాలిచి యుప్పును
మిరియంపు పులుసును మేళవించి

తే. చలువగల మఱ్ఱి తొఱ్ఱ క్రీచట్టు మీఁద
నిలుప నందఱితోఁ గూడ పొలుసుమెసవి
కోరకైదువదునెదారి గుఱుతుగట్టి
సామి సంతోషముననున్న సమయమునను. 216

సీ. తొగరు జుంజురుకురుల్ తొలఁగదిద్దిన గొప్ప
కొప్పుల నెమలీక లొప్పజెరివి
సొగసుగా నుదుట కస్తురి నామములు దీర్చి
పొసఁగ జేగురుచుక్క బొట్టువెట్టి
పాఱుటాకు చిగుళ్ల పయ్యెదల్ సవరించి
యురమున గురిగింజ సరులమర్చి
సరిగణ్పు పండువెదురు వీఁకగల విండ్లు
లెక్కించి చిలుకమ్ములేర్చిపట్టి

తే. మెకము వాకట్టు వెలిబూది మేళవించి
కరిమదం బంగములయందు గలయ నలఁది
నీటు మెఱయంగ నందంద నిలిచి మ్రొక్కి
కొమరు చెంచెత లాసామి కొమరుగాంచి. 217

సారాలంకారానుప్రాణితైకావళ్యలంకారము

క. గిరికలు కిరులను మించును
కిరుల శరీరముల బోలు కెరలెడుకరులున్
గరుల పొడవులున్నతములు
గిరుల గడవ గిరులు మిన్ను గెంటించు హరీ. 218

అలంకారకృతవస్తుధ్వని

తే. సామినీయసపు చెలికి చందుమొకము
చుక్కచాల్ గోళ్లు వెండి మంచు మలలు జిగి
దొరయు గుబ్బలు తెల్లదామరల తళుకు
కలుకు నిడువాలుగన్నులు దలఁచి చూడ. 219

అంత్యచరణయతి భేదయేకాక్షరకందము

క. కైకోకీకా కెకుకై
కోకాకా కింకకూకి కూకకు కోకీ
కాకుకకు కేకికేకిక
కూకోకొక్కొక్కాకకింకకో కైకొకా. 220

విస్మయము

క. హరినీదు ప్రతాపాతప
మరరేబ్రహ్మాండకర్ప రావృతమగుటన్
బరులు వడకుదురు గొడుగులు
తిరసకరింపుదురు గంట తిమిరము గప్పన్. 221

దేశ్యపు తెనుఁగు వచనము

వ. కంటి విన్కలి దంట పేరింటి గుంటియెకిమీఁడ, యీరైదు తూపుల నెసఁగు దునేదారీ తెల్లదీవిరాజ, సుడివాలుకేలున దనరిన యొడయ, కాకరా వెన్నెలగుత్తి కన్దోయి మన్నీఁడ తీవంచ మిన్కుల దొంగ నడంచిన సామీ, పున్నెంపుప్రోదియై చూపట్టు తిరుపతి ప్రోలునేలు రామిన్న మబ్బు పూవిడుపు నిద్దాకప్పు కప్పు నెమ్మేనికాఁడ, పాలసంద్రంపు బిడారంపు దేవర, కన్నులీకలతమిన్న నాయక, పులుగు సాహేబు బాబారాయఁడ, మొసలివాయెంటుల నాయఁడ, బూరగొమ్ముగల తుపాసి, జాలువాసాలు తాలుపు జియ్య, మోదుగ మొగ్గనిగ్గు చొక్కాటంపు ముక్కుమిటారంపు పటాని నెక్కువాని నెక్కు తండ్రి, పొలదిండి గొంగదొర, యుంగుటంబునజాలు గన్నయ్య, కఱివేల్పు, ముక్కంటి పండుల మెక్కు మొక్కళిని గన్న ముక్కంటి

పొగడిక నమరిన ప్రోడ, వ్రేతల యీలువులు కొల్లలాడిన నెఱవాది, చాగపు మ్రాన్మ్రుమిచ్చిలించిన దంట, రెంటత్రావుడు మొరాలించిన దిట్ట, కట్టినేస్తి, తరిమల మోపరి, తమ్మికంటి, కయ్యపు టోగిరంపు టయగారి పాట వినుజాణ, జడదారి డెందంబు నెలవరి, పది నూఱుపేరుల దిరుగు జేజే, కలుగు లాయంపు టెకిరింత నెఱరౌతు గన్న దేవర, నెలంత కొమరు మామడాచిన రతనంపుగని కొడుకు బోనంపు గుంపు వజీరు, నీటికందుపాపని పినతండ్రి, మూకల సూడు పొలదిండి రాయని పట్టి దురము బన్ను నెలవు పెనురాయనిసువుబంటు పాలించు పాదుషా పదియాఱువేల నూట యెనమండ్రు జవరాండ్ర నేలిన మాయదారి, యలమేలు మంగమఱేఁడ, బారదుగ జగములానిన బొజ్జగలాఁడ, చౌవంచదుగ కొండల కాణాచి కాఁడా. 222

అచ్చతెనుఁగు పంచరత్న సీసములు

1.సీ. కలిమివాల్గంటితోఁ జెలిమి వాయని మేలు
జులిమి వావిరి జూపు బలిమివాఁడ
మెడద వాటిలు కిత్తు వెడదవావడి గ్రోలి
బెడదవాపెడు గొప్ప యెడదవాఁడ
పులుఁగువార్వము నూని యలుగు వారలజెండ
గలుగు వాటంపు చుట్టలుగువాఁడ
కరమువాదిడు మామ యురము వాలించు మొ
క్కరము వారని మేలికరము వాఁడ

తే. జారిపోరోగిరపు జడదారిమన్నె
పాట పాటాన విని సొక్కు బోటువాఁడ
సొగసుకాటుక పేరి గొండగవిదారి
నోమి నెక్కొన్న నలరూపు సామిమిన్న. 223

2.సీ. తులనేని పెందళ్కు నలుమోము జిగిపిల్ల
తుమ్మెదఁ గల బొజ్జ తమ్మివాఁడ
జగబోతిచే బొక్క సాదరమిడి వేడి
చూపులమై సొమ్ము లేపువాఁడ
యిర్తిగతల నెన్ను నీను చూలాలు వా
విరి బూచు తఱిరెప్ప విప్పువాఁడ
తావితాల్పరి పగదాయకూటపు దిండి
రెక్కకట్టెర పక్కి జక్కివాఁడ

తే. నెగడు తిగలేని తపసికంటి పొరబువ్వ
మన్నె వారిడు పొగడిక గన్నవాఁడ
సొగసుకాటుక పేరి గొండగ విదారి
నోమి నెక్కొన్న నలరూపు సామిమిన్న. 224

3.సీ. గుడుగువాల్ మబ్బుఱాపిడుగు వానకుగట్టు
గొడుగు వాటము దాల్చు వడుగువాఁడ
నుడుగువాల్ గుమిమైల గడుగువారి మెఱంగు
లుడుగు వారని వేలిమడుగువాఁడ
పడుగు వాలికనని చెడుగువారిని చెండ
పొడుగువాయగుకత్తి దొడుఁగువాఁడ
వడుగుపాకుగ బలి నడుగు వాకిటఁ జేరి
యడుగువాలఁగ ద్రొక్కు నడుగువాఁడ

తే. నడుగు వదలని జగజెట్టి ముడుగుటకును
చిడుగుడు నగరిడి నడ టెక్కుగడగువాఁడ
సొగసుకాటుకపేరి గొండగవిదారి
నోమి నెక్కొన్న నలరూపు సామి మిన్న. 225

4.సీ. చాగపు పొలదిండి సాహెబు తలమాని
కపు వినుకొమరు పొగడ్తవాఁడ
నునుమీను మనుమని నుడిపంట వ్రాయుమేల్
దంటగన్న తుపాసి బంటవాఁడ
మోదుగ నునుమొగ్గ ముక్క చక్కని పక్కి
నెక్కు నెక్కటి గేరు టెక్కువాఁడ
తపసిరా చందుడెందపు తమ్మి గద్దియ
పయి నంగుగ మెలంగు మయిమవాఁడ

తే. కోరి యనయంబు ప్రామిన్కు కొనలుదెల్ప
లేని వలకారి జిగిరూపుమేనివాఁడ
సొగసుకాటుకపేరి గొండగవిదారి
నోమినెక్కొన్న నలరూపు సామిమిన్న. 226

5.సీ. బలితంపు వలపు దాల్పరిదిండిగమి తావు
గల దొరవాకిట నిలుచువాఁడ
చాగపు ననదోఁట సామింట జాలీను
బాలెంతయగు బొటవ్రేలివాఁడ
పాలేటిరాయని పాపనిసైఁదోడు
పెద్దకొల్విడు రొమ్ము గద్దెవాఁడ
బెడఁగు చెంబడిబిడ్డ కడుపున బొడమిన
జడదారి వడిసుడి నడరువాఁడ

తే. వెల్లసుడి చుక్క తలగోము బొల్లిమోము
పక్కిరా మూపు నడిచక్కి నెక్కువాఁడ
సొగసుకాటుకపేరి గొండగవిదారి
నోమినెక్కొన్న నలరూపు సామిమిన్న. 227

అభేదరూపకా లంకారము

సీ. కలచి సంద్రము బయల్ సెలసికొట్టిన కోఱ
తుద చుట్టికొను నాచు మొదలితాచు
చప్పరింపఁగ జాఱి చక్కఁగా సెలవిని
బిందు నురుగు బుగ్గ చందమామ
కొప్పరింపఁగ రోమ కోటివింటను దుయ్య
బొడమిన బెజ్జమ్ము లుడుగణములు
రిక్కించి వీనులు దిక్కులదరఁ జేయు
ఘుర్ఘురధ్వని ప్రతి ఘోషమురువ.

తే. పొరలి కలనంటు మున్నీట బురదతోడి
యొడలు ఝాడింప కడనూడి పడిన పెల్ల
లబ్జజాండంబు వీవు మహావరాహ
రూపమందిన వేళ గారుడగిరీశ. 228

మ. వనమేలా వనమేల పట్టణగణా వాసప్రవాస ప్రరం
జనమేలా జనమేల రాజగృహసంచార ప్రచార ప్రసా
దనమేలా ధనమేల ఘోటక భటాధార ద్విదారద్వి పాం
గనమేలా గనమేలనిన్ గనఁబరా కారూపకారూపకా. 229

గూఢచతుర్థపాది

చ. మెలఁగిన బాలికన్ రెయితమిన్ డిగనీక వరాల్గురించిమేల్
గలరవనాదముంచి యెద లాగెదు పౌరుషమాముఱారి సా
గుల మిడిగాక నీపనికి గోవెల చానఁగ బొట్టుకట్టిలో
గిలియిడి గల్గు మేరదయ గేరుముసామిక నీవెనట్టులో. 230

సమానాక్షరనకారయుక్త ప్రాసావకలి ప్రాససీసాను ప్రాణిత సర్వలఘుసీసము

సీ. తనువును దనువును పెనఁగొన నెనసిన
మినమిన మను నును చనుమొనలును
చనువున నినిచిన తనివిని దనరును
మును నిను జెనకిన వనితను గన
కనునను నెనరెన యని కినుకను పని
గొని కినుకను దనియ నతనుఁ డని
మొనలను పొనపొన గునగున మునుకొని
దినదినమును గొనబున ననిచిన

తే. ననయను ధనువున గినిసిన వెనుక చి
న వనటను గనుట నికను ననువున దను
న నెల నెలను మనసున ఘనతను గనుచు
నెనను మనుపొనర నవని వనజనయన. 231

ద్వ్యక్షరి

క. నిను నెమ్మనమున నమ్మిన
ననుమానము మాన మాననని నేమమునన్
మన నీనామము నూనె
న్ననుమానిన నిన్ను మాన నానేమేనా. 232

ఏకాక్షరనామకందము

క. లోలాళి లాలి లీలా
ళీలాలీలాల లేల లీలలు లలులే
లోలోలై లాలలల
ల్లీలై లల లాలలోల లేలో లేలా. 233

ద్వాత్రింశదనుప్రాసయుక్త ప్రాససీసావకలిప్రాస సీససంసృష్టి

సీ. జాలువ్రేలును సంకు గ్రాలుడాలును బిల్ల
రాలు కేలునుగల బాళివాఁడ
పాలుప్రోలును పుల్గుడాలు మేలును పచ్చ
దేరు సాలునుగల హాళివాఁడ
మేలుకోలును జగమేలుకీలును కల్మి
జాలునాలును గల లీలవాఁడ
వాలుడాలును ముస్గు చేలుప్రాలును వేల్పు
చాలుమేలునుగల వేలవాఁడ

తే. రేలును బగళ్లు నెఱజగడాలు బన్న
పాలువడు గాణ పొగడత సోలువాఁడ
బేలుపోవని పొలదిండ్ల నూలుకొనుచు
దీలువడ గొట్టునట్టి గగ్గోలువాఁడ. 234

షట్చక్రవర్తి షోడశ రాజనామాభిరామప్రాసభేద భాసమానవృత్తము

చ. పృథివిఁ బురూరవు న్సగరు హైహయజున్ బురుకుత్సుఁ జంద్రమ
త్యధిపు నలుం దిలీపు యవనాశ్వభవుం భరతున్ గయు న్భగీ
రథుని మరు త్తనంగు శిబి రాము సుహోత్రుని నంబరీషునిం
బృథుని యయాతి రంతి శశిబిందుని భార్గవు మించవే హరీ! 235

క. దేవర చూడని వేఁటలు
లేవే మిము మెచ్చజేయ లేమేయైనన్
మా విలువిద్యల నేరుపు
నీవించుక చూడవలయు నేడని కడఁకన్. 236

క. వాలమ్మున నొకచమరీ
వాలమ్మున నేసి భిల్లవల్లభ యవనిన్

వాల మ్మనువుగ మృగయా
వాలమ్మునఁ బట్టి శౌరివైపు గనంగన్. 237

క. జాలమ్ము వెడల శబరీ
జాలమ్ములయం దొకర్తు జవమున ఖగరాట్
శైలపతి మెచ్చనేసెను
కోలెమ్మునఁ గాడ యేరు కోలె మ్మొకటన్. 238

- స్వామివారు చెంచులకు వస్త్రభూషణాదులు బహూకరించుట -

క. ఈ విధ మొనరఁగ మృగయా
ప్రావీణ్యము నెఱపఁ గాంచి ఫణిగిరిరాయం
డావల వస్త్రమణీభూ
షావళు లిప్పించి యున్న యత్తఱి మిగులన్. 239

కకారాద్యక్షరకందము

క. కలకంఠము *కరెపులుగును
కలవింకము కంకణంబు కహ్వము కరుడున్
కలరవము కనకభుక్కును
కళకును కంకమును గాకి కక్కెరకైదున్. 240

మ. మొదలైనట్టి ఖగవ్రజంబు తగస
మ్మోదంబుతో వేటయం
దదనౌ డేగల ముష్టిబట్టి గములై
యంతంత చప్పుళ్లు బె
ట్టిదమై యుండఁగఁ జెట్టు చెట్టుసెలక
ట్టెన్ గొట్టి బెట్టేయుచున్

1. వర్ణనరత్నాకము 22-381 కరపులుగు, పాఠభేదం

మది నుప్పొంగుచునున్న యా మృగయులన్
మన్నించుచున్ శౌరియున్. 241

తే. అఱుత దోరెపు త్రాడుచే నత్తె మమర
దళుకుచేఁ దొల్త వానకోయిలల దునిమి
బైరిచే వెన్క కొంగలబాఱు గొట్టి
సాళువముచేత గుందేళ్ల జీరెనంత. 242

- స్వామివారు వేటగాళ్లతో వేటకు బయలుదేరుట -

సీ. చెంగావి చాయ హొరంగు మీఱిన దట్టి
చుంగులువార చెఱంగు జెక్కి
అపరిమిత ప్రభా తపనీయ కటిసూత్ర
వలయంబుపై చిక్క మలవరించి
వలచేత మణిముద్రికల కాంతి దిశలందు
మొనయు వేష్టపు డేగ ముష్టి బట్టి
డాకేల పచ్చరాడంబైన చోపుడు
గోలనెల్ల విహంగకొలము జోపి

తే. వెన్కకును జాగి యూకించి వ్రేసివేటు
తోన చెంగున లంఘించి దాని దిగిచి
హస్తమును పూని పక్షి సంహారమునకు
వేఁటకాండ్రను దోడ్కొని విపినభూమి. 243

సీ. లావుక పసిరిక లకుముకి గిజిగాడు
పూరేడు జీనువు కారుకోడి
గువ్వ గుంకన కోడి గోర్వంక కోయిల
భరతము జక్కువ పావురమ్ము

పొటిపిట్ట యుల్లంకి పొన్నంగి తీతువ
గున్నంగి యేత్రింత కొక్కరాయ
పిచ్చుక కేరిజ బెగ్గురు వడ్లంగి
చీడ చెమరుగాకి చిల్క పెడిచె

తే. పికిలి పాల కూకటి గువ్వ బెళవజిట్ట
కక్కెరవెలిచె గొఁగడ కన్నె లేదు
పాలజీనువ డాబయుఁ బైఁడి కంటె
నీళ్లముచ్చును నుల్లంకి చల్లపిట్ట. 244

*క. తమిహెచ్చ పొదలకైదుల
గుమిగని యాకెలును డేగకును డిండివడిన్
చమరుం బాతని పిడికిట
నమరంగా బట్టి యేయనది యవ్వేళన్. 245

- స్వామివారు డేగను పట్టుట -

సీ. కైదుబారెగరిపో గనుగొని క్రిందుగా
చివచివ మెఱుఁగుతీగవలె సాఁగి
యవ్వేటుపడిపయి నంటి తొడిగొకటి
విఱిగిపడగ నట్టె వెంబడిబడి
పాటున నొక్కటి బట్టుక యటుతారు
బిరికైదు నొక్కటి గఱచి తొంటి

---

* పాఠాంతరము

క. చమరుంగాకిని శ్రీహరి
కొమరుగ నీకియలు డేగకును దడివడిగన్
చమరందంబుగ ముష్టిని
యమరంగా బట్టియేను నా సమయమునన్. – పూర్వముద్రిత ప్రతులు

పలుమొన దిగియుచు ప్రక్కలఁ బాఱుకొఁ
జుల రెక్కలను గొట్టుచును పొదలును

తే. గలగలన మెల్లనే మువ్వగదల కొదవ
పులుగులదర గూయుచు నుండ దెలసిశౌరి
కదసి యాడేగ చేనుంచి కైదు తలలు
నొక్కి కొనగోట మెదడెల్ల చెక్కిమెసఁగి. 246

- డేగ ఎగిరిపోయి ఒక వనములో వ్రాలుట -

*తే. కాళ్లుకైదులు నెడమచే కడకు దివియ
నంతట నదను దప్పిన దగుటఁజేసి
తేలి గుడిజుట్టి యాసామి కేలిడేగ
నొయ్యనొయ్యన జుక్కలనొరయ నెక్కె. 247

శా. ఆరీతి న్వినువీధి నెక్కి నను డాయన్ లేక యా శౌరి యొ
య్యారం బొప్పఁగ నెండమాటుగను చే యడ్డంబుగా మోమునన్
జేరంజేయుచు దృష్టినిల్పి వెనుకన్ జేయాది కూర్చుం డొకిం
తోరై చూచుచు నంతనొక్కవనికై యొయ్యొయ్య కేడించినన్. 248

- స్వామివారు మంత్రిసహితుఁడై సేనలతో ఉపవనమునకేగుట -

క. కనుఁగొని యచ్చట వ్రాలుట
మనమున నిశ్చయముచేసి మంత్రి సహితుఁడై

---

* పాఠాంతరము

తే. పిట్టపిట్టకు చిక్కంబు పెట్టినట్టి
యదను ననదను దప్పిన దగుటఁ జేసి
తేలిగుడిసుట్టి యాసామి కేలిడేగ
యొయ్య నొయ్యన జుక్కల నొరయనెక్కె – పూర్వముద్రిత ప్రతులు

తన సేనల నచ్చోట నె
యుని చటుచని కనియె నొక్క యుపవన మెలమిన్. 249

వ. అంత 250

- నారాయణ వనమునకు ఆకాశరాజు కూతురు చెలులతో వనవిహారమునకు వచ్చుట -

క. నారాయణవనమున భుజ
సారుం డాకాశరాజచంద్రుని సుత నాం
చారున్ నెచ్చెలులుం శృం
గారవనమ్మునను మిగుల గారవ మెసఁగన్. 251

- మనోజ పూజాభివర్ణనము -

అపూర్వ ప్రయోగము

సీ. విరివియౌ తరులక్రొవ్విరి తేనె మురువైన
కరువలి వీచు చెంగల్వ కొలని
కెలన రేజోతి రాచలువతిన్ని యపొంతఁ
బరువంపు పూలచప్పరము బన్ని
కురువేరు పెడవెట్టి మరువంపు దడిగట్టి
ముంగిట కపురంపు మ్రుగ్గుబెట్టి
గురుతర కౌశికా గురు ధూప ధూమము
లిచ్చి సూనాసవ మెదుట నుంచి

తే. మదనురతి యుక్తముగ మృగమదమునందుఁ
జేసి తత్పీఠమున నిల్పి భాసురముగఁ
జందన సుమాక్షతములఁ బూజలు ఘటించి
బహువిధోపాయనమ్ములు వహి నొసంగి. 252

సీ. ధ్యానమాత్మభవున కావాహనములోక
చారి కాసనము ద్వక్ష్ణా యికర్ష్ణ
మంబుదాప్తునకుఁ బాద్యము వార్ధిమన్మని
కాచమనీయ మబ్జాంబకునకు
స్నానంబు శంబరాసనునకు వస్త్రము
ప్రకటాంబరతనుధారి కుపవీత
మద్విజరాజు మేనల్లునకు సుగంధ
మతిశీతగంధవాహరధి కక్ష

తే. తముల విహతశౌర్యునకుఁ బుష్పము విరివిలు
తునకు ధూపము సురభి మిత్రునకు దీప
మల రవీంద్వక్ష సుతునకు ఫలనివేద్య
ము శుకబలునకుఁ దాంబూలము రతిపతికి. 253

తే. అనుచు సకలోపచారంబు లర్థిఁజేసి
మకరచిత్ర పతాకాయ మదకరాయ
మత్త హంస గజేంద్రాయ మన్మథాయ
మానినీమానహరణాయతే నమోస్తు 254

వ. అని వెండియు 255

శా. జేజే యిక్షుశరాసనా శరణు రాజీవధ్వజా మ్రొక్కు భ
ద్రాజీవేశకుమారకా వినుతి సారంగీ గుణా డెంకణల్
రాజీవాది శిలీముఖా భజనమో రాజాప్త కొల్వోశుకీ
రాజాదండము దర్పకా ప్రణుతులో రామామనోహారికా! 256

చౌపదము

అదనిదె మముఁబ్రోవతులోన్మదన
మదనమోహన చమత్కృతి సదన

సదనానిల కౌశల శరమదన
మదనటనస్థితి మదిని వలదనా. 257

వితాళచౌపది

కమ్మని చిటిపొటి కరువలి తేరు
తుమ్మెద బలగపుఁ దొలఁగిన బాఱు
కొమ్మల దళములఁ గూర్చువజీరుఁ
డొమ్ముమదన నియ్యెణి కెవ్వారు
పచ్చవింటిచే పంతముతోడ
మెచ్చుల గెలుపుల మించులఱేఁడ
హెచ్చుకంటిదొర నేఁడిన ప్రోడ
పొచ్చెము లెంచక పూవిలుకాఁడ. 258

డిండిమవృత్తయుక్త కర్ణాట చౌపది

విరివిగానెల పండువెన్నెలలుగాయ
పురివిచ్చి నెమ్మిగుంపు తటానడాయ
మురువౌ చిలుకవార్వము దువాళిసేయ
తరిగాదు మనుపు మందఱిని రతిరాయ. 259

చ. అని వినుతించి మ్రొక్కి కమలానన లా వివిధోపహారముల్
గొని తమలోన భక్షణలకుంబ్రియమైన ఫలాదులన్ రుచుల్
గొనుచు మనోవికాసములకుం దగు జాజరపాట లుబ్బుమే
లెనయఁగఁ బాడి సోలుచు రహిం దమలోనని దారు మెచ్చుచున్. 260

- వనవిహారవర్ణనము -

చ. మదనునియిట్లు నోమియల మానిను లెంతయు సంభ్రమంబునన్
బొదలుచు నాసవం బనఁటి పూవుదళంబుల ముంచిముంచి మె

చ్చుదనర నొండొరుల్ చవులు చూచి భళీ సొగసయ్యె నంచు స
మ్మద ముదవంగఁ ద్రాగుచును మాటికిఁ గేరుచు నుండ నయ్యెడన్. 261

క. ఆసవములు చవిగ్రోలెడి
యాసవసవ లెఱిఁగి తేటు లలరులగమిపై
యాసవదలి పొదలికదలి
యాసవరన గాంచి చెంత నాడ రయమునన్. 262

దశదోహదయుక్తకందము

క. పలుక కొరవి గోగిర వా
విలి మూర్కొన పొన్నఁదన్నఁ బ్రేంకణము మిపా
టలఁ గ్రోవినగ చనుపకము
తిలకము గన మావినంటఁ దెగడన్ బొగడన్. 263

వ. పువ్వఁజేసి యాపువ్వారుఁ బోడులు వెండియు. 264

సీ. తిలకంబు నొకతె చూపులసన్న గావించెఁ
జాంపేయ తరువోర్తు జంకజేసె
గోగు నొండొకతె యెగ్గులు బల్కుచును దూరెఁ
గడుఁజేరి యొకతె ప్రేంకణమువాడె
నొకతె డాయుచుఁ గురవకము గౌగిటఁజేర్చె
వకుళంబుపై మించ నొకతె యుమిసె
లేమావి చేనంటి ప్రేమనొక్కతె యూఁచె
నొకతె వావిలి మీఁద నూర్పు లొసఁగె.

తే. గడిమి నొకతె పొన్నఁ గనికి కాకిక నవ్వేఁ
బ్రకటముగ నశోకమొకతె తన్నె
నిట్లు పానవశత నింతులు మెలఁగ నా
తరులు సరవి విరులఁ దనరె నంత. 265

వనకేళి మధురగతిరగడ

సారసవదనలు సారపదమ్మున
గారవముగ శృంగారవనమ్మున
తములెచ్చిన చిత్తములను వేడుక
గములైతగు పూగములను గూడుక
యెదల పొదలు పయ్యెదలును జాఱఁగ
మెదలు చూపు తుమ్మెద లటు జేరఁగ
బలువిడి జిగిగుబ్బలు జిగి దేరఁగఁ
దలతలమను వార్తలు ముదమారఁగ
నలుపుమీఱ వేనలు లలరింపుచుఁ
గులుకు నడల బెళ్కులు గన్పించుచుఁ
బలుకుల కపురఁపు బలుకులు నింపుచుఁ
జెలరేఁగుచుఁ గుచ్చెలల బిగింపుచుఁ
బకపక నగి చంపకముల కరుగుచు
శుకములె గరకింశుకములు దిరుగుచుఁ
బరువపు ననకా పరువని దిరుగుచు
గురువిందలపొద గురువని మఱుఁగుచు
నిమ్మరువము దన కిమ్మనువారును
రమ్మదె కర్పూరమ్మును వారును
సహకారమ్ములు సహకారమ్ములు
మహిళకుఁ బ్రియమీ మహి సుఫలమ్ములు
నారికెడంబులు నారికెడంబులు
వేరులుంచ కుర్వేరువటంబులు
పొన్నదేవి దా పొన్నకు డాయకు

సన్నజాజికై సన్నలు చేయకు
నలగని సురపొన్నల చే నదుమకు
చులకనగా వంజులకము జిదుమకు
యీకుందము చెలి కీకుందము నిలు
మాకందంబులు మాకందంబులు
కదలి చూతమీ కదలి వికాసము
పొదల గంటె పూపొదల విలాసము
వెదకు మిపుడు క్రొవ్వెదకును మల్లెలు
మెదలెనిందు తుమ్మెదలకుఁ బిల్లలు
మరల గంటితామరల కొలంకుల
గురులనెతగవా గురులు కెలంకుల
మలయఁగ జొచ్చెను మలయసమీరము
కళికలకేన నగ్గళికల మీరము
కలికతనముగల కలికికుచమ్ములు
తుల యనఁదగు పంక్తుల లకుచమ్ములు
నలరుగొన్న తరు లలరుల నాగము
చెలువరొ చేయుము చెలువగు గానము
నని వనితలువని ననితర రతులను
వనమయూర దావన మృదుగతులను. 266

అచ్చతెనుఁగు ప్రాసకందము

క. చిలుకల కొలుకులు బిత్తరి
సొలుపుల మెలపులను గరికి సొబగుల ముద్దుల్
గులకఁగఁ బలుకుల కపురపు
బలుకులు జలజలనె యొలుక బలుకుచు మఱియున్. 267

అచుంబిత రచిత చతుర్దశ యమకాంత్యనియమ భరణ చరణ గరిష్ఠ నిరోష్ఠ్య విరాజిత వృషభగతి రగడరాజము, అపూర్వప్రయోగము

కలికి కలికితనాన నానది గట్టి, గట్టిగ నంటి నంటిని
కలికికలికచ నిన్న నిన్ననగాక, గా కడకంటి గంటిని
జాలి జాలిచెనంత నంతట, జాల జాలకనీతి నీతిగ
నేల నేలకిలతిక లతికన నీక, నీకడజాతి జాతిగ
సారసారస రాజిరాజిల సరస, సరసత చల్లచల్లగ
కేరికేరిస దాడి దాడిలకింక, కింకల నెల్ల నెల్లగ
నాడనాడగ నాగనాగజయాన, యానన గట్టగట్టగ
నీడనీడగ నేలనేలకి నెచ్చ, నెచ్చెలి దిట్ట దిట్టగ
దరిని దరినిల లేక లేకల దండ, దండన నంగనంగన
సరసి సరసిని సన్న సన్న నెసంగ, సంగతి నంగనంగన
నిచ్చనిచ్చన నయ్యనయ్యెడనెన్న, నెన్నడరేక రేకగ
నచ్చినచ్చిక కాని కానిగయాళి, యాళిది సాకసాకగ
కన్నెకన్నెరికాన కానల గన్నె, గన్నెర చాయ చాయగ
నెన్నెనెన్నిన దాస దాసనకింత, కింతగ డాయ డాయగ
గదలి గదలిక నలరె నల రెయిగాయ, గాయక నీడ నీడగ
నదిరి నదిరహి సరిగసరిగయి సందె, సందెల జూడఁజూడఁగ
రాగ రాగతలంకెలంకెగ రాక, రాకడ లెక్క లెక్కడ
తీగతీగడి నీవ నీవనదేట, దేటకి నిక్కనిక్కడ
నీటనీటన ననియెనని యెంతేని, తేనియతేర తేరకె
చాట చాటన కాదకాదయ సంది, సందిడ చీర చీరకె
నాతి నాతిలకాళికాళిది నాగ, నాగకి కానకాననె
నీతినీతిల కానకాన జనించ, నించదె నాగనాగనె
లలన లలనలతతిని తతినిల లాగి, లాగి గడించ డించగ
నలిని నలినిడ నిగ్గనిగ్గెడ నాట, నాటల నంచనంచగ

ననల ననలన గతిగగతిగన నాచె, నాచెయి గట్టగట్టగ
ననిచె ననిచె ననంగ గంగజయంత, యంతట జిట్టజిట్టగ
చక్క జక్కనిడంట దంట లెసంగ, సంగతి దాట దాటది
అక్క అక్కడిలీల లీలతనంట, నంటని చాట చాటది
నీలినీలిని నాడనాడన నీదె, నీచెన దాయ దాయగ
రాలరాలగ నేయనే యలరంగ, రంగర కాయ కాయగ
యింతి యింతియె యేనయేనల నింద, నిందగ నేన నేనన
కాంతకాంతత తాళితాళిచె కలసి, కలరి సితాన తానన. 268

సీ. ఏలాలతలు దూర నేలాలతాతన్వి
ననలేవి కోయ క్రన్నన మృగాక్షి
మరువబోకింత యేమరువంబు జానన
జాతిటు బెనుపుటే జాతినాతి
గోరంట పూగొమ్మ గోరంటకే కొమ్మ
కేళిగైకొమ్ము కంకేళి బాల
వాదులేటికి విరవాదులకై లేమ
పొగడదండల కెంత పొగడె దబల

తే. కన్నె గేదఁగిరేకుకై కన్నె వలన
వలని మచ్చరమేల యేవలన ననుచు
నోజమై గూడి యపుడు పయోజముఖులు
చయము వేడుక పుష్పాపచయము జేసి. 269

- జలక్రీడాభివర్ణనము -

ప్రాసభేదము

క. ప్రీడావతులయ్యెడనీ
లీలం బుష్పాపచయ కలిత ఘనకేళీ

లాలిత జనితశ్రములై
యాలో జలకేళి కాంక్ష నటు చన నెదుటన్. 270

క. అంభోజోత్పల కైరవ
బంభరకలహంస చక్రబక వివిధరవా
రంభ విజృంభణ సంభ్రమ
గంభీరంబైన కొలను గనుఁగొని యచటన్. 271

మాధుర్యము

క. నారీమణు లయ్యెడ దమ
సారపు మణిభూషణములు సడలించు నెడన్
గారా కెడలిన లతలన
తీరై కనుపట్టి రధికతేజం బలరన్. 272

క. అక్కొలను జేరి దిగునెడ
చక్కఁగ సోపానములను జాఱి యహా యో
యక్క యిది యెంత జర్కని
యొక్కసఖియ తనదు చెంత యూతఁగ నిల్చెన్. 273

క. నీకును నాకును జోడ
ల్లా కిన్నెరకంఠికామృగాక్షికి సరియౌ
నాకొమ్మకు దానికి సా
టీకలికికి నుద్ది యల్ల యింతి యటంచున్. 274

ముద్రాలంకారము – అపూర్వ ప్రయోగము

మ. వనజాతాక్షి యురోజకుంభములతో వర్తించు రోమావళీ
ఘనహస్తస్థితోఁ గనన్మకరిల్ ఘర్మాంబులన్ దోఁగ జా
ఱిన గస్తూరి మదంబుతోఁ దళుకు మీఱెన్ హారపద్మాభతో
మన ముప్పొంగఁగ డిగ్గెఁ దత్సరసికిన్ *మత్తేభవిక్రీడితన్.* 275

జలకేళి, వృషభగతిరగడ

చలువ పలువగ మించ నంచను సరసి, సరసిజముఖులు వీడక
నలుపు వలువలు గట్టిగట్టి మనంబు, నం బురికొనెడు వేడుకఁ
దరిని సరినిల నమరి మరితమ తమక, తమకము లొనర డిగ్గుచు
మెఱసి యొరసి యొకళ్లొక ళ్లిటుమెట్టు, మెట్టుచు మిగుల మ్రొగ్గుచు
ఘనత గను తమివలపు గలపము కరగ, కరగత జలము చల్లుచుఁ
దనువులనువుగ డయ్య నొయ్యన తరగ, తరగక నిలిచి మళ్లుచు
యెలమి బలిమిగ నీదవే దుడుకేల, కేలటు సాచకానవు
లలన యెలనగ వొమ్మరమ్మొకలాగు, లాగున నెంతదానవు
రావకా వగ ననుచు మనుచు బిరాన, రానను తొడిగి గ్రమ్ముచు
తీవరేవల ననఁగి పెనగుచు తెలివి, తెలివిరిదమ్మి రెమ్ముచు
కుసుమరసములు విసరుపస గై కోక, కోకనదంబు గాంచెదు
వసము బిసములక్రేవ నావగవారి, వారిని దనుప నెంచెదు
కప్పుపుప్పొడి వ్రేయ నాయమె కంట, కంటటు బెంచివేగమె
యప్పమెప్పుగ తోవకలనీ వాడ, వాడకయుండలాగమె
మరలి పొరలుచు నలికతిలకము మాయ, మాయలు గొన్ని సేసెదు
తరలికెరలుచు తోన వేనలి తరమె, తర మెఱుఁగకయ తీసెదు
వద్దు రాగతనాలు వలుకకు, వాదులాడగ తగునె వారికి
యద్దిరా దొరసాని విటు, రానగునె పొమ్మటు నీదుదారికి
యనుచు నుండఁగ నేచియొక చెలియందు, నందఱు జాచి కొందఱు
దనర నోహో రంతు సేయఁగ, తగునె యిటు నెఱబిరుదుముందఱు
యెల్లవారికి నోలపెట్టెద, నీదులాటకు బిరుదు గట్టెద
నొల్ల ననియెడివారి దిట్టెద, నొనరమన్మదు నానబెట్టెద
నెందు జునిగెద రంచుబెట్టుగ, నేచి చే సుమరజము నొట్టుగ

యందరలపై జిల్కిపట్టుగ, నాడి సఖియకు బ్రియము పుట్టగ
నోల యాచిగురాకు బోణికి, నోల యాయంబురుహపాణికి
నోల యాయలినీలవేణికి, నోల యీమదకీరవాణికి
నోల జక్కవ బాలకిప్పుడు, నోల తామరగోల కిప్పుడు
నోల తుమ్మెద నారిమీఁదను, నోల యంచయొయ్యారిమీఁదను
నోల యాకసవిభుని నందన, నోల యోషాకలిత చందన
యనిన సతులందఱును భళియో, యతివ నేర్పరి వని రయంబున
వనరుహాకరసీమసుద్దులు, వరుస నిడిన యనంతరంబున. 276

ఉత్ప్రేక్షాలంకారము

చ. అలయక వెన్కయీత నొక యంబురుహానన క్రీడ సల్పుచో
వలిపెపు పైటమాటునను వట్రువచన్మోన లొప్పెఁగాంతి తా
వలపుబ్రవాళవల్లికల వ్రాలిన కోకయుగంబు మారుచే
వలబడి ముక్కులెత్తుకొని వైఖరి జూడఁ జెలంగెఁ జిత్రమై. 277

ముద్రాలంకారము

వనమయూరము

చండగతి పెన్నెఱులు జాఱి కటిసీమన్
మెండుకొని గప్ప కడుమీఱి జలకేళిన్
దాండవము సల్పెడు విధంబునను నీటై
యుండి రబలల్ వనమయూరముల రీతిన్. 278

రూపకాలంకారము

సీ. తళుకుపెన్నెరి ముంగురులు గండు తుమ్మెదల్
సోగకన్నులు కప్పుచూపు తొగలు
తరులతల్ మొగములు తగు తెల్లదామరల్
గబ్బిపాలిండ్లు జక్కవల జోడు

లడుగులు బెడగల య్యరుణాంబుజంబులు
మీఁగాళ్లు మేటి తాఁబేటిచాలు
చేతులు తూండ్లు రాజిల్లు నాభులు సుళ్లు
సోలుచూపులు బెళ్కు మీలుగాఁగ

తే. లలన లెసఁగిరి కాసార లక్ష్మి లనఁగ
సుడియు నడుములు వడవడవడక జడత
నడల నడుగులు తడబడ తొడలు జడియ
నెడలి బడలిక లెడనెడ నడల నపుడు. 279

సీ. చిలుకలకొలికి తొయ్యలి యింతి యుగ్మలి
మగువ పైఁదలి బోడి మచ్చెకంటి
యెలనాఁగ వెలఁది కన్నుల కలికి నవలా
మెలఁత మెఱుఁగుబోడి నెలఁత పడఁతి
చెలువ జక్కవచంటి చేడియ లతకూన
పొలఁతి ముద్దులగుమ్మ పువ్వుఁబోడి
జవ్వని బిత్తరి చాన ప్రోయా లన్ను
కన్నె లేమ తెఱవ కలిగి గోల

తే. ముగుద కొమ్మ సకియ ముద్దియ జవరాలు
నతివ గోఁతి కొమిర యందకత్తె
యెరపులాడి బోటి యువిద బంగరుబొమ్మ
తలిరుబోడి మొదలు చెలులతోడ. 280

క. వేళంబె సలిల విహరణ
కేళిరతిం దేలి యామృగీలోకనతా
చాల ముదమంది యొండొరు
కేలూదుచు సరభసమునఁ గేరుచు నగుచున్. 281

తే. జిలుఁగు వలిపెంపు మైనెల్లఁ గలయనంటి
యంగరుచి చేలమున మించి రంగు మీఱఁ
గొలను వెలువడు నప్పు డాకొమ్మ యొప్పెఁ
బటిక నార్చిన యపరంజి ప్రతిమ బోలి. 282

చ. చలువలు దెచ్చియిచ్చె నొక చాన నెరుల్ తడియార్చె నొక్కతొ
య్యలి నెఱిగొ ప్పమర్చె నొక యంగన వెంబడి పూలమేల్ తురా
నెలకొన నిల్పె నొక్కచెలినిండెద గందమలందె నొక్కపైఁ
దలి మెలిసొమ్ము లుంచె నొక తన్వి నభోవిభు గూర్మిపుత్రికిన్. 283

క. అరయ నపరంజి ప్రతిమకు
మెఱుఁగిడి చొక్కమగు జాజు మెయి జరమిన యా
యిరువున యాకాశమహీ
శ్వరసుత తగనెరుల చూడ్కి వహి నింపెసఁగన్. 284

సీ. సంపంగికావులు చందురుకావులు
వెలిపట్టుజీబులు వేఁట చాళ్లు
బొమ్మంచు ముయ్యంచు పొప్పళి హోంబట్టు
నుదయరాగము కందులు రతవన్నె
ముత్తెలపందిళ్ళు నుత్తరగోగ్రహ
ణంబులు కరకంచు నాచువన్నె
నిండువన్నెలు మంచినిగమగోచరులు సా
మంతవీథులు ప్రతిమలును బొగడ

తే. పచ్చలును మేఘవన్నెలు పచ్చపట్టు
గరుడపచ్చలు నేత్రముల్ తురగవళ్లు
హంసవళ్లును పద్మాలు హరిణవళ్లు
మొదలుగా వల్వలు ధరించి ముదిత లపుడు. 285

ఉత్సాహయుక్తగీతి / విషమసీసము

ఉ. అందమైన కీలుగొప్పు లందుఁ బూలుతేనియల్
చిందనీక యుంచి నిగ్గు చెంగళించు జాళువా
సందిదండ లుంగరాలు సన్నబన్నసరులు హొం
నందెలుం గడెంబు లచ్చహారముల్ తురాలు క్రొం.

తే. బసిఁడి గంటల మొలనూళ్లు బాహుపురులు
సరిపెణలు ముత్తియంపు ముంగరలు తాళి
పతకములు దాల్చి పన్నీట పదనుమించు
చందన మలంది రంతట సంతసమున. 286

క. ఈరీతి వారి భూరి వి
హారానంతరమునందు నతి చతురగతుల్
మీఱఁ గయి జేసి మనమొక
మేరన్ క్షణమాత్ర విశ్రమింతమె యనుచున్. 287

క. ఒకవంకఁ బువ్వుతేనియ
నకలంకనంబైనవంక యండను మెలఁగన్
బికశారిక శుకనికర
ప్రకటరవంబు విని సతులు పరమోత్సవలై. 288

ఉ. కేవలమైన నుంజిగురు కెంజడమై సుమనఃపరాగమే
తావి విభూతియై పికవి తాననినాదము సింగినాదమై
క్రేవలఁ బూవుదీవియలు గీల్కొన దాల్చిన యోగపట్టియై
మావివిలాస మింపెసఁగ మన్మథ మోహనసిద్ధుఁ డోయనన్. 289

- డేగను గురించి నాంచారు - చెలులు -

క. ఆచూతము చెంగటఁ గని
*నాంచారును దొడుక చెలులు నయమార్గాతి
ప్రాచుర్య ప్రౌఢోక్తి
శ్రీ చాతురి మనము బొదలఁ జేయుచు డాయన్. 290

క. లలనామణు లా వేళనె
యెలమామిడి కొమ్మ వదలి యిటునటు జన రా
గులుకుచుఁ బలికెడు డేగను
గలకలమని మువ్వ గదలగాఁగని వేడ్కన్. 291

ఉ. కాంతలతో నభోవిభు శిఖామణి పుత్రిక వేగడేగ న
త్యంతరయంబునం బొదివియత్తరుశాఖల నెక్కి మిక్కిలిన్
సంతసమంది పట్టుకొని చాలప్రియంబున గారవించి యం
తంతకు నుబ్బి భూషణమయంబగు హస్తముచేత దువ్వుచన్. 292

ఉ. ఎవ్వరిదొక్కొ యివ్వలన నివ్వని కెవ్వలనుండి వచ్చెనో
జవ్వనులార యిప్పులుఁగు చందము నందము డెందమందునన్
నివ్వెరగందఁజేసి నిఁక నేటికి మాటికిమాట లేటికిం
దెవ్వతెయైన యిట్టిచెలువెన్నను విన్ననుఁ గన్నఁ దెల్పరే! 293

క. అని చిరతనూరి నాంచా
ర్వనితామణి చెంతనున్న వామాక్షి కరం
బున కావేసడము నొసం
గిన యత్తఱి నంజనాఖ్యగిరివరుఁ డచటన్. 294

* ప్రాస? (నాఁచారు?)

- డేగ వృత్తాంతము కోసము అంజనాద్రీశుఁడ మంత్రిని బంపుట -

తే. ఎండచేఁ గంది దండనాథుండు దాను
నందనమునకు వెడలి యానందలీల
వచ్చి వనిఁ జొచ్చి చల్లనివసతు లందు
బడలికలఁ దేలి వయ్యార మడర నపుడు. 295

తే. తళుకు గులుకంగ ననుచు మావులను బెనుచు
కొనిన పూదీవ లునుచు వాసనల గొనుచు
మలయు నీడల నిలుచు జల్వలను మనుచు
మెలఁగు నలులను బెనుచుఁ దెన్నులను జనుచు. 296

తే. మిసిమిరాచిల్కతెక్కల పస నదల్పఁ
బూను నచ్చపు బచ్చఱాతీనెజూచి
యాత్మ నరుదంద దందశూకాద్రినేత
సచివుఁడును దాను గూర్చున్న సమయమునను. 297

- శ్రీ అలువేలుమంగమ్మ దగ్గర మంత్రి డేగను జూచుట -

అపూర్వ ప్రయోగము

సీ. వేగమె మదినెంచి వేంకటనాథుండు
తనదు నెయ్యంపుఁబ్రధాని జూచి
యివ్వని మనడేగ యెచ్చట నున్నదో
నెమకు పొమ్మన రమారమణునాజ్ఞ
జవదాట కవ్వేళ జని యమాత్యవరుండు
చిరతనూరను పద్మసరసిచెంత
నెచ్చెలు ల్గొల్వఁగా హెచ్చిన నాంచారు
దేవిని గనుఁగొని భావమునను

తే. సంభ్రమంబు ముదంబు నాశ్చర్య మొకటి
పెనఁగొనఁగ నప్పు డౌరౌర యనుచు మెచ్చు
దొరలగా నొక్కు ఘనసార తరువునీడ
నిలిచి యచ్చెంత నున్న నెచ్చెలులఁజూచి. 298

అపూర్వ ప్రయోగము – యమకము

క. నాళీక వనాళీ కల
నాళీకకువేలపాలహారిముఖాళీ
పాళీదృక్పాళిం గని
బాళిం బడెనేని మౌని బద్ధుఁడు గాఁడే. 299

వ. అని తన మనమున నుతియించి యయ్యలరుంబోండ్ల నెయ్యంపుటేలిక సానియైన తొయ్యలిం గనుంగొని. 300

– అలమేలుమంగాభివర్ణనము –

అపూర్వ ప్రయోగము – యమకము – ద్రాక్షాపాకము

క. బెళికియు బెళుకని చూపుల
మొలచియు మొలవని యురోజముల తేనియలన్
జిలికియుఁ జిలుకని పలుకులు
చెలిమై నూనుఁగువయసు చికిలి దనర్చెన్. 301

చ. పలుచనగాక మిన్నదయి బర్వకయుండెడి చిన్ని మోవియున్
దెలుసుటెగాక పల్కుగడి దీరి నెఱుంగని క్రొత్తసిగ్గునన్
మెలఁగుటెగాక గుల్కు వగ మించఁగనేరని నెన్న డెందమున్
జలజదళాక్షి కింపెసఁగె శైశవ యౌవన సంధి వింతగన్. 302

స్వభావోక్త్యలంకారము

సీ. ఎడఁదమ్మి లేమొగ్గ లెనసి పైనిల్పెనో
యనఁ బూఁపచన్నులు నునుపుదేర
వెడఁదగూడులనుండి వెన్నెల పులుఁగులు
తెమలెనా నేత్రాంచలముల బెళుక
గలదు లేదనువాద కలితోక్తిమార్గము
నఁగ కడుసన్నపు నడుము చెలఁగె
బాల్యపు టేటింకిబాఱఁ గన్పట్టెడు
యిసుము దిన్నియనాఁగ నెసఁగెబిఱుఁదు

తే. కొదమరాయంచ యంచల మెదలె ననఁగఁ
గులుకు నడ యందమయ్యెఁ జెంగల్వనేస్తి
సిస్తుఁగనె మోము నెమ్మేను మస్తు మీఱెఁ
గంబుకంఠికి మొదలి ప్రాయంబునందు. 303

క. ప్రియ మొనరించెను సతి ప్ర
త్యయ కారక గుణ సమాస తద్ధితవృత్య
వ్యయ వర రూపక వృధ్యా
శ్రయభావమువలన శబ్దశాస్త్రము భంగిన్. 304

ఉపమాలంకారము

క. మొలకవలె నింత గదలెడి
తలిఱు మఱుంగునను దోఁచు తళుకగులుకు మొ
ల్లలవలెను మోవిమాటున
నలరెడు పల్వరుస దనరె నబలకు ....గులన్. 305

క. తొలుతటి శ్రీవర్ణంబులు
చెలివీనుల నొక్కపోల్కి చే నగులేదా

తలఁపఁగను కమ్మ లంటుక
నలవడు నక్షరనిరూఢి యబ్బుట గనునే. 306

క. తమివయసు వచ్చుటకు బా
ల్యము వాయుట కాత్మజన్యుఁ డాశుగపంచాం
గ మరసి యట పైఁగాఁ బో
ల్రమణికి నెమ్మేన నొక్క లగ్నం బునిచెన్. 307

అపూర్వ ప్రయోగము

క. రోమలతా రాహువదన
యామవతీనేత బొదువు ననుచు దురాగా
కామాహితుఁ డీకుండెఁడు
నామెరవెలఁదికినిఁ ద్రివళు లతిశయ మయ్యెన్. 308

ఉపమాలంకారము

సీ. జలదంబుపయి మెఱుఁగులు మెఱసినరీతిఁ
గ్రొమ్ముడిమొగలిఱేకులుజెలంగ
లతను గెంజిగురులుల్లసిలు చందంబున
నెమ్మేన రతనంపుసొమ్ము దనర
మంచుగప్పినగట్ల మర్యాద మొగలిఱే
కులపైఁటలో గబ్బిగుబ్బలమర
దొనలలో సానబట్టిన తూపులిడుమాడ్కి
విప్పుఱెప్పలవాడివీక్ష లమర

తే. డాలుపగడాల భరణిక్రొమ్మ్యూలఱాలు
పరగు గతి కావి మోవిపల్బంతి యనఁగఁ
బొసఁగియున్నట్టి పొన్నారి పొగడఁ దరమె
నలువకైనను వేనోళ్ల చిలువకైన. 309

అనుప్రాసకందము

క. తళుకులుగని చిలుకలకొలి
కలరులగుది వలపులనెల కళికులకచ వె
న్నెలగల తొలుకరి మెఱుఁగెల
నెలడాలున నన్నుమిన్న యీ చెలిభళిరా. 310

అనుమానాలంకారము

సీ. బిత్తరి నెమ్మోము నెత్తమ్మి గాదేని
భ్రమరకమ్ములు పైని బరఁగు టెట్లు
కలికిచూపులు దీపకాంతులు గాదేని
కలితకజ్జలరేఖ గలుగు టెట్లు
జవరాలిపాలిండ్లు జక్కవల్‌గాదేని
గవగూడి తముదామె గవయు టెట్లు
జవ్వని నాభికాసారంబు గాదేని
యనయంబు తుఱులండ దనరు టెట్లు

తే. గాక యీయింతి సౌందర్య గరిమ చిలువ
కన్నెకైనను మానవకన్నెకైన
వేల్పుకన్నియకైన భావింప లేదు
పొసఁగ నాసామికే తగు వసుధలోన. 311

మధ్యమయమకము

క. సుందరి గళకుచనాభీ
సందీపిత నిగనిగ చకచక ధళధళ లెం
దుందరమున్ మందరమున్
గందరమున్ దరము కరము గౌరవలీలన్. 312

అచ్చతెనుఁగు యమకము

క. మిన్నా నడుమల కలువల
మిన్నా నెఱిచూపుమేలి మిన్నలు వెన్నన్
వెన్నా పలుకులు చక్కని
వెన్నాయనటాకు కలిమివెలఁదికి గనఁగన్. 313

చక్రవాళసీసము

సీ. కన్నెనాసిక చంపకము గెలుచుట కోపు
కోపుమై క్రొమ్మెఱుంగు జిగిచూపు
చూపునీలంపు గచ్చుగల కలువరూపు
రూపు వాతెఱ చిగురుగమితోపు
తోపు నమ్మోము చందురు మిన్నలును మాపు
మాపు బొమ్మమరుకమ్మ విలుకోపు
కోపు నెన్నడ యంచకొదమ గడకుఁ బాపు
బాపు నా దగు కొను బయలుదాపు

తే. దాపు తానయ్యె కీల్జడతాచుదొరకు
దొరకునే యన గంఠంబు దరము దరము
తరము పల్జిగి మొల్లల తరము తరము
తరువు వారువున పిఱుఁదిల మురువు గన్నె. 314

ప్రతిభేదధ్వని వ్యతిరేకాలంకార ధ్వనిద్వయ యుక్త సంభావనాలంకారము

సీ. అంటితో గౌరు కేలంటి యుండినగాక
పడఁతి తొడల సాటి నుడువ వశమె
యెలదమ్మితో నెల యెలమి బొందినగాక
యింతిమొగము సవ తెన్నదరమె

చిలువతో నెమ్మిమచ్చిక జేసినను గాక
యన్నువేనలి కెన యెన్నవశమె
వెన్నలతో నిరు ల్వెలసి నిల్చినగాక
పొలఁతిచూపుల సరిబోల్పఁ గలమె

తే. యెనయు గా కేమి యవి పొర యొత్తి ముడిఁగి
విరిసి కంది పడగ మోడ్చి పురి విదిర్చి
వెల్లనై మూలఁబడి పోవె విలసితోరు
వదనకచవీక్షణావళి యెదిరినంత. 315

పాదత్రయయమకోదాహరణము – అపూర్వ ప్రయోగము

క. యువతీమణి తనురుచిగనె
నవతారుణ్యాప్తి విలసనమ్మున వీనుల్
నవతాస్థితిఁగనె నవతల
నవతనుగనె కౌను నౌననవతంసముగన్. 316

వరవృత్తి ముక్తపదగ్రస్తగీతి

తే. తళుకు చిలువచెలువ జడములుకు కులుకు
కులుకు కొరపల్కు కపురపు పలుకుచిలుకు
చిలుకువడికోపు విడిచూపు బెళుకు కళుకు
కళుకువాతెఱ పెరతేనె లొలుకు ములుకు. 317

తే. గోలకొనునభంబు నిజాలకొను
బోటి చూపు మెఱుంగుల సాటి చూపు
చెల్వగోరు సదావళి గెల్వగోరు
కాంతరూపు రమాకృతి నంత రూపు. 318

పూర్వగీతి శబ్దచిత్రయమకము – సొమ్ము

క. చెలికి రతనాలకమ్ములు
వెలసెన్ దెసగెలుపుటచ్చ వెడవిల్తుఁడు చూ
పుల ములుకులు పదనుగలుగ
వలవడ రతనంపు శాణయంత్రములనఁగన్. 319

యథార్థ ప్రతిపాదకపద తదాద్యక్షర నిర్ముక్తార్థంతర సూచక పద్య తదాక్షర వినిర్ముక్త వర్ణాంతర గ్రాహి సీసము – అపూర్వము

సీ. భూరిపున్నాగంబు పొక్కిలి నాగంబు
గతి గంబురాపల్కు కళుకు చెక్కు
లవిరళ రాంశుకం బవయంబు శుకంబు
కలిత వాక్యనిరూఢికంబు వరుత
ఘనవసుధాస్థితి కటిమండలము సుధా
రీతి యధరము ధాకృతికుచములు
నవచకోరకములు నయనముల్ కోరక
ములు దంతములు రకము పురివేణి

తే. అలప్రవాళముకేలు వాలమ్ము చూపు
నభము నెన్నడుము భములు నఖరపంక్తి
ధనువు కనుబొమ నువుబువ్వు తళుకునాస
వెన్నెల నగవు నెలమోము వెలఁది కలరె. 320

రూపకాతిశయోక్త్యనుప్రాణిత గమ్యోత్ప్రేక్షాలంకారము

సీ. జగిమోము నెత్తమ్మిజేసి యచ్చటితేనె
తియ్యనిగచ్చువాతెఱను నునిచి
మెఱుఁగుమీఁగాళ్లు తామేళ్లనుజేసి త
త్కఠినతపాలింద్ల గలుగనునిచి

నునుపు మీఱిన తొడ లనఁటుల జేసి యం
దలి కపురమ్ము పల్కులను యునిచి
పొక్కిలి గవిఁజేసి యక్కటి యిరులచాల్
పొందుగా నవలగ్నమందె యునిచి

తే. గళము దరమునఁజేసి యక్కళుకు మొలక
నగవుననె యుంచి మేను మించుగను జేసి
దాని బెళుకులు చూపులలోన యునిచి
జగతి నీకొమ్మ నలువవింతగ సృజించె. 321

త్రిప్రాసము

క. చిందమ్ముల చందమ్ముల
కెందమ్ముల జిగి దెగడు సకియ మెడకేల్ మా
రందమ్ముల చెందమ్ముల
యందమ్ములగు మహిళాధరాస్యేక్షణముల్. 322

శబ్దచిత్రకందము

క. అరికుచ జంఘుల కళిక మ
కరి యాదిమవర్ణ ముడిగి కరియై గతి నే
పరికాంత సానుబంధత
సరియయ్యును బాహులతకు సరిగాదయ్యెన్. 323

శ్లేషవిశేషఘటక చరణసీసము

సీ. నారీమణి ముఖంబు తారస్ఫురణమించుఁ
గొమ కటి చక్రమార్గము భ్రమించు
రమణి చన్నుఁగవ తాళముల నీతి హరించు
సతిపల్కు మధురసాకృతి భరించుఁ

గలకంఠి కన్దోయి కమలవైఖరి మించుc
జెలిచూపు వాలుగతుల గడించు
గజయాన నెమ్మేను కనక స్థితి హసించు
లేమవేనలి ఘనాళిని గ్రసించు

తే. ముత్తియము జక్కబండికల్ పుడమి తాటి
పండుకైవడి ద్రాక్షాసవములు తమ్మి
మృగము మీనల్గు పైడి సంపఁగయుc దేఁటి
మొగులు కవగూర్చి నలువ నేర్పున సృజింప. 324

శ్లేషోద్భావితోపమాలంకారవిశేషఘటక దుర్ఘటచరణ సీసము

సీ. కలికివేనలి సోగ గననొంచి పించంబు
కడుతోకచాలయి కానఁబడఁగఁ
గన్నియ క్రొవ్వెద కప్పుకొన గడంగి
యిరులెల్ల గహ్వరమెడలఁ జొరఁగఁ
గప్పురగంది నున్గొప్పుమెఱుంగు లా
గఁగఁజేరి మొగులుc బల్‌గట్ల బ్రాఁక
నీరజాస్యతుఱుము నెఱిఁబూన మార్కొని
కఱిత్రాచు పుట్టమల్కలను దాఱ

తే. భళి కలాపంబునకుc గలాపంబు నుత్త
మమ్మునకు నుత్తమమ్ము ఘనమ్మునకు ఘ
నమ్ము చక్రికిc జక్రియై నాచు నళి య
మునను నీలము నలము పూబోణివేణి. 325

నియమయుక్త శ్లేషానుప్రాణితోపమావిఖ్యాతగీతి

తే. తెలిదళము రూపుఁజూపుట జలజమగును
వాలుమించుహించుట వాలుగయగు

రెంటఁదగు పేరు కందోయి నొంటికతన
నాతి రాజిల్లె రాజీవనయన యనఁగ. 326

శ్లేషవిశేషపోషిత పాదాదికేశాంత కేశాదిపాదాంత ఉపమేయావ యవ తద్గుణ ఘటనభాసుర సీసరాజము

సీ. అళికచపాదద్వయము పద్మపాళికి
మదకంబు గళజంఘు మకరపతికిc
గందరనాభిక కటిశ్రీకనదరికి
నాగారిమధ్యయార్ భోగిపతికి
రంభోరుకుచము ధరాధినాథునకుc గూ
ర్మ విభుప్రపద వాతెఱ సురమణికి
తారకానఖర వక్రస్థితి విధునకు
గజయాన ముంగురు ల్ఘనున కైన

తే. కరమెదువు సుడిరేక సైకమ్ములోఁతు
వలుదనుడు సోగజిగి వట్రువ నునుమెఱుపు
తెలుపుతేట కులుకుముల్కుతీరు పొగడ
దరమె యనఁ బొల్చె ధరణి నత్తరళనయన. 327

శబ్దచిత్రము

తే. నలువ నలినకువలయ మీనపదముల తు
దలఁ దనరు వర్ణము ల్దివిచి లలన తెలి
కళుకు బెళుకు తళుకుగ కన్నులు సృజింప
నది మొద ల్నయనాభిద విదితమయ్యె. 328

ఛేకానుప్రాస నియమద్వయ యమకవృత్తము

ఉ. తారల గోరుగేరు వెలితామర గేరుటc జూపుజూపు బం
గారము రూపురూపు లతికాతతి నెంతన కేలుఁగేలు క

ర్పూరపుఁబల్కుపల్కు తెలిపువ్వులమిన్నల నవ్వునవ్వు శృం
గారపువేణివేణి యొడికంబగుఁ గంబుగళంబు కొమ్మకున్. 329

అధికాద్యేకాద్యక్షర యోగోపమాన గోపనచరణ సీసము

సీ. తర్కింపఁ జక్కని తలిరాకుఁబోణికి
ధరము చన్దోయి కందరము వేణి
అరయంగఁ జిన్ని పాయపుటన్నుమిన్నకు
సరము లేగెలు శ్రీసరము నాభి
పరికింప సామి శుభ్రకరనిటాలకు
దరము కంఠంబు ప్రదరము చూపు
భావింప గంధ దంతావళయానకు
రస మధరంబు సారసము కరము

తే. అమరు మంజుభాషకు నలసములు గమన
ములు గురునయనములు మీనములు గణింప
గామినికి జంఘిక మకరగతి హిమకర
గతి వదనమయ్యెఁ జిత్రసంగతి గజగతి. 330

విచిత్రయమకత్రయ దీపితోపమాద్వయ నియమోదాత్తవృత్తము

చ. పొలఁతుక జానుకౌనుహరి బోదగమిన్ దగమింగమించు లే
నెలఁతుక యౌరుసౌరు జిగి నీలహరిన్ లహరిన్ హరించు నె
మ్మెల చెలిమిన్నకన్నుఁగవ మీల్దొగలన్ దొగలన్ గలంచు మె
ప్పుల కొమతేటమాటనగు బూరసము న్రసమున్సమున్నతిన్. 331

సభంగాభంగశ్లేషానుప్రాణితోపమాలంకారాంత్య నియమ ఘటక పాదసీసము

సీ. సుందరిపొక్కిలి సుమసరమ్మును గెల్చు
రమణికురులు కప్పుఱాలఁగెల్చు

భామకన్నులు మహోత్పలముల నిరసించుఁ
జెలిగోరు తారకముల హసించు
మగువచన్దోయి మన్మథఫలంబులఁ గేరుఁ
గాంతమై పద్మరాగముల మీఱుఁ
గన్నెనగవు సదాకాశాకృతినిఁ గొట్టు
నింతి పల్కెన్నగోయిలల మెట్టు

తే. లలన కేల్సూటి కొమ కపోలములసాటి
కలికిముఖరీతి కామినీగళముభాతి
వనితచూపుల రహినాతి వాతెఱ నహి
తెఱవనడుము సరణిబోణిపిఱుఁదు కరణి. 332

ఆద్యంతద్విప్రాసైకనియమముక్తపదగ్రస్తానందకరకందము

క. పొలతోరచూపు వలతో
వలతోదక నీలపున్నవలకమ్మలతో
మలతోరపుఁబిఱుఁదులతోఁ
దులతొయ్యలిలేక గజగతులతో నలరెన్. 333

ఆద్యేకాక్షరలోపప్రాణితోపమేయ భావభావితోపమాన గర్భిత చరణ దుర్ఘటసీసము

సీ. మానినికి సునితంబంబు నితంబంబు
కుందరదనకు వాగురులు కురులు
చిన్నికన్నియకు వాల్గన్నులు కన్నులు
కలువకంటికుచములు లకుచములు
బాలికామణికి శైవాలమ్మువాలమ్ము
పాటలాధరకు శ్రీపదము పదము

కైరవేక్షణకు రంభోరులు భోరులు
కొమకుఁగ్రొమ్మెఱుఁగు మెయిమెఱుఁగుమెయి

తే. పూర్ణచంద్రాననకుఁ దలిర్మో విమోవి
భద్రగజగామినికిఁ దేనె పలుకు పలుకు
పూవుఁబోడికి మిన్నఖములు నఖములు
గాఁదగె లతాంగి చిత్రసంగతి నెసంగె. 334

తే. అనుచు వెఱుఁగంది పన్న గాహార్యవిభున
కీతలోదరి యూరుపేరెఱుక పడఁగఁ
దెలిసి యెఱింగింతునని మదిఁ దలఁచి యధిక
సంభ్రమంబున జేరంగఁ జని యతండు. 335

ఉ. కాంత విలాసవైఖరులు కన్నులపండువు గాఁగఁ జూచియే
కాంతలచేత నీ యబల కార్యములెల్ల నెఱుంగువాఁడ నీ
చెంతకు నెట్టిమార్గమునఁ జేరెద నింకిట నెద్దిబుద్ధి యీ
యింతిని మావృషాద్రిపతి కెవ్విధిఁ గూర్తు నటంచు నెంచుచున్. 336

క. నావచ్చిన పనియైకద
కావలె నఁట మీఁదవలయుఁ గార్య మటంచున్
దేవకరస్థస్యేనము
దావెదకుచు నింతనంతఁ దరుణీమణులన్. 337

ఆ. డాయనేగి యొక్క తోయజముఖితోడ
నున్న డేగఁగాంచి యుత్సహించి
మంత్రివర్యుఁ డపుడు మానినీమణితోడఁ
బలికె స్వామికార్య పటిమదెలియ. 338

క. ఏవిధమున నీడేగిపు
డీవనిలో మీకు దొరికె నిది మాహరిచేఁ

దావలమైనది మీరా
దైవం బెవ్వరని యడుగఁ దలఁచితి రేనిన్. 339

చతుర్వర్ణయమకగీతి

తే. మావిభుండు యశస్థ హిమావిభుండు
మావిధుండాస్య జితపూర్ణిమావిధుండు
మా విలాసి తనూసుషమావిలాసి
మాగురుండు నితాంతక్షమాగురుండు. 340

గూఢదశకందము

క. ఈధరచంద్రక గురు విభ
గోధర భవమణిగ తిన్నగుకళాతేజో
మేధాజవన యశమధృతి
బోధవితరణాత్మ విహృతి మురరిపు డెపుడున్. 341

ఏకవింశతి వర్ణయుక్త మధ్యాంతయమకవృత్తము

చ. నిగుడెడి భూతికాంతి జయ నీతి కృపావన సారశుద్ధి ధ
న్విగతి విలాసవైఖరుల నీడజరాణ్ణగభర్తగెల్చు ప
న్నగధర రేవతీధవ ధనంజయ భార్గవ రామచంద్రులన్
నగధరరేవతీధవ ధనంజయ భార్గవ రామచంద్రులన్. 342

సీ. వనధి నొంచినయల్గు తను ధరించిన పుల్గు
గలుగుఁవాఁడు తనంత వెలుఁగుఁవాఁడు
కలువదట్టినరూపు చిలువమెట్టినయేపు
గన్నవాఁడు విధాతగన్నవాఁడు
గిరినిమోచినసత్తి కరినిగాఁచిన బత్తి
దనరువాఁడు గిరీశు నెనరువాఁడు

కరువలియెరసజ్ఞ ముఱువుతామర బొజ్జ
నెసఁగువాఁడు శుభంబు లొసఁగువాడు

తే. వాలుగనులవాఁ డలబిల్లవాలువాఁడు
మేలు వాడిందిరకు జగమేలువాఁడు
జాళువా సాళువాఁ డంఘ్రిజాలువాఁడు
డాలుగలవాఁడు దనుమచ్చడాలువాఁడు. 343

గూఢాష్టమిగీతి

తే. ధరణి శత్రుఘ్నులక్ష్మణ భరత రామ
భద్ర గురుమణి స్థితి గేరుప్రధనచాప
నీతిబలధర్మవాగ్వితీర్ణి మహిమగతి
శాశ్వతంబుగ శ్రీవేంకటేశ్వరుండు. 344

ఆ. అనుచు సచివుఁ డిట్టు లాశౌరి ఘనతర
విభ్రమప్రతాప విధులుదెలిపి
రమ్ము లెమ్ము తెమ్ము నెమ్మి డేగను గొని
చనఁగవలయు ననినఁ జాన యపుడు. 345

వ. అయ్యానందనిలయునియందు డెందం బానందంబునం బొందుపఱచి, కురుపతి మనోన్నతి నతకరించి నరపతియగు తిరుపతివేంకటేశ్వరుని యందుఁగల కూరిమి పరుల కెఱకపడకయుండునట్లుగానుండియు మోహం బెచ్చరించి నిలుపోపకయతని వాక్యంబుల కుత్తరం బిచ్చుట కులకాంత ధర్మంబుగాదనియు నూరకుండిన తిరస్కారంబై తోఁచుననియు విచారించి కించిద్దరహాసప్రతిశిరోల్లాసంబున నిజసఖీజన వితానమ్ము క్రేగంటఁ జూచి లజ్జాభరైకతానమతిఁదానతాసనయై యూరకున్న నమ్మోహసంచారచారు నాంచారుదేవి యభిప్రాయం బెఱింగి. 346

అపూర్వ ప్రయోగము

తే. తోడిచేడియలందుల రూఢికెక్క
నింగితాకారచేష్టల నెఱుగఁ నేర్చు
కనకమాలికయగునొక్క కనకగంధి
సచివుఁ గనుఁగొనె దరహాసరుచులు మెఱయ. 347

క. అనియెఁ దనస్వామి కార్యం
బనుకూలము సేయ బొంకు టదియెల్లను మీ
కును సహజము పదివేలై
నను నమ్మఁగలేము దండనాయక నిన్నున్. 348

అపూర్వప్రయోగము

చ. జగతి నరుండు బొంకి సరసజ్ఞత దప్పున కీర్తిజేకురున్
మొగసిరిబాయు నాపదలు ముంచు శుభంబు దొలంగు వీడు న
మ్మిగ జెడు ధర్మ మెల్లణఁగు మేలిమి నాశము నొందు నాయు వ
మ్మగు కలిదోషమందు భయ మంటదు నేస్తము బాయుసద్గతుల్. 349

వ. అదియునుంగాక. 350

అభేదప్రాసము

ఉ. ముందుగ తావకీన హరిమోహనరూపము చూడలేదు నీ
వందుకు దేనె లుట్టిపడ నాడుచు నావిభుఁ డుప్పులేక ము
ప్పుందుము గంజి త్రాగునని పల్కెదుగా యెటులైనచూత మిం
కందఱిచేతనున్న మణికంకణమున్ గన నద్ద మేటికిన్. 351

క. నే వచ్చి చూచి మీహరి
కీవలసినయేని డేగనిచ్చెద బద మం

చావెలఁది మంత్రివర్యుని
భావంబు కళంకు దేర్పఁ బలికెన్ మగుడన్. 352

ఉ. నీవు మహానుభావుఁడవు నిన్నిటు నమ్మకయుంట గాదు నే
నావిభు జూచుముచ్చటల నాటకుదోడ్కొని వేడ్కమీఱఁగాఁ
బోవలె నంచు నిన్ను పొరపొచ్చెములాడితి నింతెగాక యీ
భూవలయంబునందుఁ గడు పూజ్యులు మంత్రులుగారెయెంచఁగన్.
353

చ. అనవుడు మంత్రివర్యుడు ప్రియంబు నయంబును మీఱ నప్పు డా
వనితను దోడితెచ్చి యొకవంకను బూపొద చెంత వేడ్కతో
నునిచి నిజేశుఁ డున్నయెడ కొయ్యనఁ జేరగనేగునంత న
య్యనఘుఁడు పచ్చఱాజగతియందుఁగడు న్సుఖసుప్తుఁడౌ నెడన్. 354

ద్విరుక్తకందము

క. తళతళమను జెక్కులనెల
గలకలనగు ముద్దుమొకముఁ గవజక్కవలన్
దలతలమను వలిచన్నులు
కలిగిన యొకసకియ శౌరి గలలో గనియె. 355

తర్కము

చ. కలఁగని లేచితాఁగలికిఁ గాంచుట నిక్క మెయంచు నిక్కమై
వెలసినకాంత యొక్కడికి వేచనె నంచు నిదేమి చూడఁగా
గలయును గాదు నిక్కువముగాదిదియంచు దలంచి యేక్రియన్
గలఁ గనుఁగొన్ననాతి బిగికౌఁగిట నుండెదనంచు నెంచుచున్. 356

మ. నిలుచున్ నిల్చినచోట నిల్వ కరుగున్ నిర్వీణుఁడౌ నూరకే
దలయూఁచున్ దనలోననవ్వు గడుసంతాపించు నల్దిక్కులన్

గలయన్ జూచు దలంకుఁ దత్తరము గొన్గన్ వ్రాల్చుఁ జిత్తంబునన్
దలచుంబాలిక నిట్లు శౌరి మదిలోనన్ వంతచేఁ గుందుచున్. 357

వ. ఇవ్విధంబునఁ బ్రపంచత పంచపంచశరాశుగ నిర్భిన్న
ధైర్యకంచుకంబు గల యవ్వేంకటాచలపతిం గనుంగొని యమ్మంత్రిచంద్రుం
డాశ్చర్యంబును భయంబును మనంబునంబెనంగొన. 358

క. ఇపుడు హరిస్వాంతం బొక
నెపమున నున్నదని తడయనేరము లేకే
యపరాధముఁ జేసితినో
చపలతనని వెన్నుఁజేరఁ జని యిట్లనియెన్. 359

– ప్రధాని స్వామివారిని ప్రస్తుతించుట –

హరిహరాభేదసీసము

సీ. అవిరళరుచి కలాపవతంసుఁడగు వాని
సుమకరకుండలీ శ్రుతులవాని
అతులితాసిత కంధరాభఁ గాంచినవాని
వరసువర్ణ ధరచాపంబువాని
తనువిలేపన భాసిత కదంబకమువాని
కల్యాణకృత్త్యంశుకంబువాని
అనుపమాన వృషాచలారూఢుఁడౌవాని
ధరను మాధవనామ గరిమవాని

తే. యెడతెగని మిన్కులీను పేరెడఁదవాని
వేంకటేశ్వర పదనిజద్విధరూప
వేషరహిత పదార్థ సంశ్లేషవృత్తి
నలరు నిను నెంతు దేవదేవాదిదేవ! 360

ప్రాసభేదము

క. పక్షీశ్వర తుఖ్కార భ
వత్తేమంకర గభీర పాధోధి మహో
క్షాక్షీణధ్వజనుత దయ
రక్షింపుము వలదుపేక్ష రాజీవాక్షా! 361

గూఢదశమి

తే. ఋతు బలాజి హయ కళార్య నతికళార్థ
యాశమరమాప్తి ధర్మ భీమార్జును నకు
ల సహదేవ రాజవరపాళి సుగుణ మహి
మాద్యత హసింతువౌ వేంకటాద్రినిలయ. 362

ద్విరుక్తి త్రికనితాంతానుప్రాసైక ప్రాససీసము

సీ. సార సారసభవో దార దారఖ నదీ
తారక తార కర్పూరసార
తార తారవిధునీహారహార తురంగ
శార శారద ఘనసారహార
భార భారకులిశా పారపారదసురా
హీరహీర సురభిక్షీరపూర
గౌరగౌరవపద్మమారమారకభ మం
దార దార మరాళ వారణార

తే. నారద పటీర డిండీర సార దంతి
కైరవ కరక ముకుర విస్ఫార మల్లి
కారములతోడ నీకీర్తి తారసించు
నౌరగాచలభూరివిహారహారి. 363

విశేషాద్యక్షరనామకందము

క. **భు**వన జఠర **జ**యసన్నుత
గవాధిపా**ధ**న్యకలిత కారుణ్య **ర**మా
ధవ **ప**రమపురుష **తీ**వ్ర రి
పువిఫాల మహోవిశాల ***భుజగధరపతీ!*** 364

గుణస్వరూపోత్ప్రేక్ష

క. హరి నీదు భాగ్యసూచన
కర గురు దృక్కోణ శోణకాంతి చెలంగెన్
శరణాగత భరణాయతి
కరుదుగ సాకారమౌ దయారస మనఁగన్. 365

వృత్త్యనుప్రాసము

క. చందన హరిచందన శర
కుందేందుపురందరాశ్వ గోబృంద శతా
నందస్యందన తారా
సందోహసితారవింద సత్కీర్తిహరీ. 366

కవిప్రౌఢోక్తి సిద్ధార్థశక్తిమూల వస్తుకృతాలంకారధ్వని

క. జలజాక్ష నీదు తేజో
నల మిల వెలయఁగ నభిందన జ్వలనుం డా
జలరాశిఁ బట్టె దావా
నలము మహారణ్య ఘోర నగములఁ జెందెన్. 367

శబ్దశక్తి వస్తుమూల ధ్వని

తే. అతులిత మహేంద్రపదగుణ ఖ్యాతిఁ జెంది
కలిత గంగౌఘపదవృద్ధి గాంచి మిగుల

వెలయ శుత్రి సతి సీమంతవృత్తి సుపథ
రూపమును గన్న శౌరి పాపాపహారి. 367

సంబంధాతిశయోక్తి

సీ. శక్రవిలాస సంచార సద్రచిత సై
కత సంగతి నెసంగె గగనగంగ
సాలమూలాతి విశాలవేదిక దీర్చె
రమణీయ నందనారామసీమ
భూరి పార్థివలింగ పూజామహత్త్వంబు
తగ సమకూర్చె సప్తర్షులకును
భువి తెఱం గమరంగఁ బొసఁగించె వింతగా
బయలాని తిరుగు దేవతల కెల్ల.

తే. కదనమదవద సురవరహృదయ భయద
భవ దురుతర బిరుద భటపటల జలద
నిబిడ రజములు దిశలను ప్రబలు తఱిని
యంజనాద్రి నివేశ సూర్యప్రకాశ. 369

శ్లేషానుప్రాణిత కార్యకారణ విపర్యయాతిశయోక్త్యలంకారము

సీ. అని నీదు కోపంబు ఘనతఁ జెందకమున్నె
తత శరవర్ష మంతటను వెలయుఁ
దతశరవర్ష మంతట వెలయకమున్నె
ఘనరసాధి వరవాహినులుబాఱు
ఘనరసాధి వరవాహినులు బాఱకమున్నె
యరిజీవనోన్నతి యందుఁ దేలు
నరిజీవనోన్నతి నంది తేలకమున్నె
బహుతర తత్ప్రతాపంబు నిలుచు

తే. నరరె వినుతాద్భుతాధాన పరివిధాన
సదవ ధానప్రధాన దిగ్జయ నిధాన
దాన సంధాన మేధా నవీన విభవ
విలయ చండార్క సంకాశ వేంకటేశ! 370

తాద్రూప్యాభేద రూపక సంసృష్టి

సీ. అవిరళ నిజకీర్తి ధవళాంబుజమునకు
గగనమండలము భృంగంబు గాఁగ
అసదృశ దోఃప్రతాపసమీర బంధు న
కాశరతతి శలభాళి గాఁగ
నతులిత దాన ధారాంభోధిరాజుకు
*చంద్రికావళి ఫేన సమితి గాఁగ
ననుపమ సౌందర్య ఘనజాల సరణికి
మెలఁతల చూడ్కులు మీలుగాఁగ

తే. నెగడఁగాఁ జేసి భాసిలు నీకు దొరయు
దొరను నేగాన తావక చరణమాన
కోరకైదువు దునెదారిపేరి పుడమి
దారిగవిదారి చారుమందారి దారి. 371

విరోధాభాసాలంకారము

సీ. సరసామృతాహారనిరతి నియ్యదుగాని
సరసామృతాహార నిరతి నిచ్చు
బరమసంతానసౌభాగ్య మియ్యదుగాని
పరమ సంతానసౌభాగ్య మిచ్చు

---

* చంద్రికాధవళిపేన సమితి – గణభంగం, 1977 ము. ప్రతి

హరివాహనాది రోహణము నియ్యదుగాని
హరివాహనాధి రోహణము నిచ్చు
నమరభామా సుఖావాప్తి నియ్యదుగాని
నమర భామాసుఖావ్యాప్తి నిచ్చు

తే. ని న్నని నెదుర్చు ప్రత్యర్థినికరము గని
దారి మొనజూపి నీహేతి దానరీతి
కంటి విన్కలి దంటి పేరింటి గుంటి
చక్కి నెక్కొన్న నలరూపు సామిమిన్న. 372

ప్రకృతా ప్రకృత శ్లేషసీసము

సీ. శ్రీకరమైన హేవాకభాగ్యము నొంది
వరకచ్ఛపాద్య విస్ఫురణఁ జెంది
యచ్ఛభూదార సమాఖ్యచే నలరారి
నరసింహ మహిమను నలువుమీఱి
యతివిక్రమత మే లతిశయంబు వహించి
యతుల భార్గవగురు ప్రతిభఁ గాంచి
శ్రీరామభద్ర ప్రసిద్ధిని విలసిల్లి
బలభద్రవైఖరిఁ బరిధవిల్లి

తే. యలఘు సర్వజ్ఞతా స్థితి వెలయఁ గాంచి
కలికి రూపున జగ మెఱుఁగంగ బోల్చి
దనరు విఖ్యాతిగ దశావతారరీతి
శేషశైల నివాస కౌశేయవాస. 373

వకారాది నియమ శబ్దార్థాలంకారశ్లేష

సీ. వజ్రిభిన్నగరుచి వైఖరిని విదల్చి
వరశరజాతాభవహి నదల్చి

వాణీవరద్యుతి వారక నిరసించి
వనజ విశదదీప్తి వడి వహించి
విజయపత్రవిభను వేడుకగా జీరి
విపులాజి దీధితి వేగ జీరి
విధుకాంతమణి కాంతి వేటాడి పైదూరి
విమల చంద్ర ప్రభ వెరజ దూరి

తే. విభవవీరత్వ వాగ్వర్ణ విజయ విహృతి
విశ్రుత దయావితరణాప్తి వెలయ మీఱు
భవదుదార యశః ప్రతాపరమజెంద
భేదరీతి ప్రబలును దిగ్బృందమందు
నందితానంద నిలయ! యానందకంద! 374

కందగర్భిత ప్రమితాక్షర వృత్తము

రవిచంద్రనేత్ర సుర రాజవర
స్తవనీయచక్ర శర జాతసరోం
బువిహారనిర్భరస ముత్సవచి
త్తవనద్వీపేంద్రదర దాతిశయా! 375

గర్భితకందము

రవిచంద్రనేత్ర సుర రా
జవర స్తవనీయ చక్ర శరజాత సరోం
బువిహార నిర్భరస ము
త్సవచిత్త వన ద్వీపేంద్రదర దాతిశయా.

త్రివిధాపహ్నవ లక్షణము

మ. స్థిర చక్రం బిదిగాదు బాహుజమహాశ్రీగాని శంఖంబుగా
దురుకీర్తిద్యుతిగాని దేహరుచిగా దుద్యర్ఘ నౌఘంబుగా

ని రహిన్ జూడఁగనంచు నీదు నెఱచిన్నెల్ ధన్యులెన్న న్భణా
ధర గోత్రంబునఁ గానుపింపవె రమాధ్యక్షా! జగద్రక్షా! 376

అశ్లిష్టమాలికా పరంపరితము

మ. వనితాదృ క్కుముదేందు బింబము యశోవల్లీ వసంతాగమం
బనిరా పూర్వకథాసుధాంబుధి భుజౌ జోర్కోదయాక్ష్మాధరం
బన రాజద్గుణ రత్నరోహణము నీ యాకార మెవ్వారికిం
జనునే సన్నుతిసేయ శ్రీహరి దయా సంత్రాతమాద్యత్కరీ! 377

ఛేకానుప్రాస పంచచామరము

ఘనాఘనాభిరామధామ కంధిజా దరీదరీ
వనావనాభిలాకలాదవైణవా హరీహరీ
వినావినామదైత్యదంత వీరకేసరీసరీ
దినాదినారజాక్ష సమ్యదృక్సుధాకరీకరీ. 378

హరిహరవర్ణనాయుక్తానులోమ ప్రతిలోమ కందద్వయము

అనులోమకందము

1.క. మారవిభావాభవన ప
చారధరజయాదర వనిజననుత యజరా
వారధిదర పర పురహర
సారగకజరామ సువనజనయన జేజే. 379

ప్రతిలోమకందము

2.క. జేజే నయనజ నవసుమ
రాజకగర సారహరపుర పరదధిరవా
రాజయతనునజనివరద
యాజరధర చాపనవభవాభా విరమా!

ఆదిచరణద్వయగుప్త గీత్యుపరిచరణద్వయ సంబుద్ధికలికా తురగ వల్గన రగడసంయుక్త సర్వలఘ్వంత నియమకలిత సీసము

సీ. నిగమకవి పవిహరణ నిఖిల వివదహరణ
సతతచతుర విహరణనుత వితరణ
కపటదవిధినిగరణ కనదవితతరువరణ
జలరుహ సదృశ చరణ శరధిశరణ
విదితదితమురసురణ విధివిశదనఖకిరణ స
నయజగదవతరణ జననభరణ
గజవరదబుధశరణ యజవిభస దరికరణ
సమదచలదనుసరణ సముపచరణ

తే. నిరత గిరిరిపు శిఖి యను నిఋతి వరుణ
పవన ధనద హరమకుట పటుమణిగణ
ఘృణి పరివృత భుజగ పరిబృధనికషణ
వికసిత తనువర కుమతి విదళనచణ 380

దకార ప్రాస కందద్వయ గర్భిత త్రిస్తుబక రూపక లయవిభాతి

లయ. నలిననయన సదయజలధివరవాస
ఖలదళచణ ఘనాఘన రుచి లలిత శుభాంగా
విలసితగుణ విదితబల గరిమసాల
లలదలకవిభ గోపజన ఫలదసదపాంగా
కలితనయ ధీనదర జలజభవపాల
నలదవలవగ నికాయమణి వలహృదనుషంగా
తులిత మహిమచిదుదయ లపనసదావిచల
దలఘుతరమానస సకలనుతరథాంగా

గర్భిత ప్రథమకందము - 1

సదయ జలధి వరువాసక
లదళచణఘనా ఘనరుచి లలితశుభాంగా
విదితబలగరిమసాల ల
లదలక విభ గోపజన ఫలదసదపాంగా!

గర్భిత ద్వితీయకందము - 2

నదర జలజభవపాలన
లదవలవగ నికాయమణి వలహృదనుషంగా
చిదుదయ లపన సదావిచ
లదఘు తర మానస సకలనుతరథాంగా! 381

సంబంధాసంబంధాతిశయోక్తి

క. మురహరతావక వితరణ
చరితము విని వితరణంబు చాలించెను కి
న్నరనాథుఁడు గాంచును జై
త్రరథ*విహారంబున వితరణ మొకవేళన్. 382

వ్యతిరేకరూప సంభావనాలంకారము

సీ. సతతంబు కువలయాహిత మొనర్పకయున్న
నతిరతాళావృత్తి నందకున్న
దోషోదయంబునఁ దొలఁగి పోవకయున్న
క్షితినందఱకుఁ బగల్ సేయకున్న
వారుణీ నిత్య సేవనము జెందకయున్న
ద్విజరాజభావంబు దివియకున్న

* త్రరథవిహారంబు - పూర్వముద్రిత ప్రతి - గణభంగం.

ఘనసమాగమవేళ గని చాటుగాకున్న
గ్రహముల కెకిమీడు గాకయున్న

తే. యప్రతిమమైన నీదుభుజప్రతాప
మునకు దీటనవచ్చు నవ్వనజహితుఁడు
కంటివిన్న రిదంట పేరింట గుంటి
నడుమ నెలకొన్న వేంకటనాథశౌరి. 383

రూపకశ్లేషముద్రా సంసృష్టి

సీ. నీయాదరోన్నతి నిఖిలసజ్జన విప
ద్వారిధికిఁ దరణీవారమయ్యె
నీకీర్తివిస్ఫూర్తి నీరేజభూతాండ
వరపేటికకు నిందువారమయ్యె
నీవితరణప్రౌఢి నిర్నిద్ర సేవకా
వళికిఁ గల్పక కుజవారమయ్యె
నీనీతిమార్గంబు నిందితమూఢధా
వనబోధకా బుధవారమయ్యె

తే. నీరుటము నరులకు గురువారమయ్యె
నీరుచితరాటవికి శుక్రవారమయ్యె
నీయభిద కలుషాద్రికిని దలఁప శని
వారమయ్యను దేవదేవాదిదేవ! 384

అపహ్నవాను ప్రాణిత కావ్యలింగము

సీ. తీరైన మెయితావి తెలిగందపొడిగాదు
చేతోజ తనుజాత భూతిగాని
నుదుటఁ బెట్టిన మృగమదతిలకముగాదు
గొప్పయెక్కువ కనుఱెప్పగాని

గళమున గప్పు ఱాకంఠసరముగాదు
కమనీయ గరళలక్షణముగాని
కటి తటి గురుచిత్రపట విశేషముగాదు
డాలీను బెబ్బులితోలుగాని

తే. వాలుపై నిల్చియున్న దా శైలపుత్రి
ధరణి నీశ్వరుఁడవు నీవె తలఁచిచూడఁ
గంటి విన్నలిదంట పేరింటి గుంటి
నడుమ నెలకొన్న వేంకటనాథ శౌరి. 385

ఛన్న కందము

క. నగ్రాదిత్యాధీశా
కగ్రాస్యాస్తేందు బింబగంగాభృత్కీ
రాగ్రక్షోణీజాతా
సాగ్రాజ్యాపేక్ష శేషశైలాధ్యక్షా. 386

త్రిస్తుబక ముక్తపద గ్రస్త చరణ యోజాలంకారసీసము

సీ. భండన జ్యాఖండ ఖండపరశుకాండ
కాండహారిపిచండచండ చక్ర
ధ్యానభక్తనిదానదాన గజాదాన
దాన మకరమాన మానదాన
నాగారికృతరాగ రాగకాళియభోగ
భోగనర్తనయోగ యోగచరణ
భీమాశరదధామ ధామమహాధామ
ధామకృత్యభిరామ రామఖేల

తే. గండమండిత కుండల కంపమాన
మస్తకాఖండల ముఖప్రశస్తవినుత

వనచరద్వయ మృగయుగ మనుజషట్క
తా సముజ్వల లీలావతారవిభవ. 387

సీ. భావత్కథానాంబు భవతటినీసంఖ్య
భద్రాయితగుణ సముద్రుఁ డెఱుఁగుఁ
దావకీన రథాంగ దళితాశరేట్సంఖ్య
భాస్కరపంకేజ బంధుఁ డెఱుఁగుఁ
దావకకీర్తి సద్వ్యాజగత్సంఖ్యను
గాయకసారస్వతేయుఁ డెఱుఁగు
భవదాకృతిఁ దలంచు యువతీమణులసంఖ్య
మాన్యసంకల్పసంభవుఁ డెఱుంగు

తే. సారవత్పజ్ఞయాంకితస్తంభ సంఖ్య
రూఢిగా దచ్చి దిక్కు లెఱుంగుఁగాక
నితరు లొక యింతయైన దారెఱుఁగఁ గలరె
శేషశైలనివాస కౌశేయవాస. 388

సీ. భోగీంద్రశైల బోభూయమానోత్సవ
వైయాసకి సదుక్త వరపురాణ
ప్రణయినీ సంపనీపద్య మానోరస్క
నోనువన్మాన హనూన వరద
దేదీప్యమాన మధ్యేసముద్రశయాన
మఘువాది రాజాయమానరూప
కీర్తియన్నారద క్షేమదాయికటాక్ష
యతిమనోబ్జ విజరీహద్విరేఫ

తే. అవితరూపవతీ చతురాంబికముఖ
వల్లవీహృదాచిత్త సుపల్లవమణి

ఖగవ రాశ్వోరసోడ్డీన గతివిశేష
కింకరీకృతబాణేశ వేంకటేశ. 389

బహువిధోల్లేభాలంకారము

సీ. ప్రాగ్దిశాపరివృధ భామినీకబరీషు
జ్వలనసీమంతినీ గళతటేషు
ధర్మరాజాంగనోదారవక్షోజేషు
నైఋతికాంతాఘనజఘనేషు
వరుణసతీమణి వరకర్ణ పత్రేషు
హరిణాశ్వవనితారుణాధరేషు
యక్షకులాధినాయకవధూనిటలేషు
పురహరమానినీ కరతలేషు

తే. మానసూనంతి హారంతి మలయజంతి
ధవళచేలంతివజ్రంతి దరహసంతి
నవసితాభ్రంతి ముకురంతి తవయశాంసి
పంకరుహబంధుసంకాశ వేంకటేశ. 390

క. హరయే దుష్టక్రవ్యా
దరయే దానవమదేభహరయే ధృత స
ద్గిరయే పరిపాలితశాం
కరయే తుభ్యం నమోర్యకలయే యనుచున్ 391

ముక్తపదగ్రస్తనిస్తుల్యకైవారగద్య

శ్రీమద్రమారమణీమణీ సముజ్జ్వల హృజ్జల జాతమార్తాండ తాండ వాడంబర సంభృతానల్పాకల్ప జటాకుటీర జటాజూట కోటీర నానట ద్గగనగంగా తరంగాభంగుర ఘుమఘుమారావ చమత్కారధిక్కార గంభీర వచోనిగుంభిత పదబంధానుసంధానబంధుర ప్రబంధ ధౌరంధర్య

వామలూరుద్భవ వ్యాసప్రముఖ కవిరాజసంస్తూయమాన గుణప్రకాండ కాండముక్సముద్భూత గర్జా నిర్ఘోష భీషణదరీ ధ్వాకమాన భూరిఝరి సముత్పతక్షిప్రావసరోద్ధ గుబగుబచ్ఛంద్రైందమాన బుద్బుద పానింధమ శీతల కబంధవిధూతా ఘౌఘతీర్థరాజకాండ కాండచ్ఛటా సంభరణోదర ద్వతీయ మహిమోల్లంఘన విజృంభ మాణాంభోనిధాన ఖర్వగర్వ నిర్వా పణోద్దండార్దేందు కాండ కాండగీవావతార సాధారణ మేధాసంవిధాన ప్రదాహృద్యానవద్య విద్యానుబోధితామేయ వాచంయమవేదండ దండ ధర ద్రుహిణాఖండల త్రిపాద్విభావసూద్భవ నార్కాదార్ణోధి పాశుగైల బిలోక్ష ప్రముఖ కకుప్పరివృధార్జున కిరీట ఝాటస్థగిత చిరత్న రత్న నిర్యత్న ప్రభానీరాజితాంఘ్రి పంకేజ దేదీప్యమానాతపత్రీకేతనా హలకులిశ కలశాంకుశ రేఖాప్రచండచండ రేఖావిరాజత్పాదీనకమఠస్తబ్ధరోమ నృహర్యక్ష త్రివిక్రమ కుఠారభృద్ధాశర ప్రలంబజిత్ప్రబుద్ధ గంధర్వ రూప శ్రీకృష్ణాద్యవతారాఖండపరశు ప్రేయస్యహల్యా ద్రౌపద్యాటవిక పాటలాధరాదేవ భూతిక్ష్మాసుర భార్యాత్రివిక్రా భీరికాగణ్య పుణ్యప్రమదా మోక్షభోగప్రదాన శౌండపాపర్యమాననిజ కథాతుంబురు నారదగాయ కాభిధేయళిమతాపత్రయ వైయాసక ప్రభృతి భక్తజనవిధేయక వక్షస్థల ప్రాలంబమానకౌస్తుభగ్రైవేయక, కటీరన్యస్త కౌక్షేయక ప్రహ్లాదాది పరమభాగవత చింతిత ఫలదాయక వేంకట శైలనాయక పాహిమాం పాహిమాం పాహి. 392

వర్ణవృత్తి వృత్తములు, కదళీపాకము ప్రాసభేదము

శా. వేదోద్ధారక వేణునాదకుతుకా వేల్లత్కృపావీక్షణా
వేదాంతాటన వేదనావిరహితా వేశ్మీకృతాబ్ధిస్థలా
వేదిశ్రోణిరమేశ వేషదశకా వేదస్ఫురదిద్వికమా
వేధోండావన వేంకటాచలపతీ వేదండరక్షాకృతీ. 393

మ. కరిసంరక్షణ కామపాలసహితా కంజాక్షకాకోదరే
శ్వరతల్పా కమనీయరూప కనకాక్షధ్వంసకారుణ్య సా

గర కల్యాణమయాంబరాంత కటిభాగా...ంస సంహారకా
తరసందోహ భయాపహారి కలితా తార్ప్యాఖ్య గోత్రాధిపా 394

చ. శరధిశయాన శార్ఙ్గధర శంఖశశాంక దివాకరాక్షశం
బరహర శౌరి శుక్రమణి భాసురభాసితతాటకేయ శం
కరసఖ శాశ్వతాశరవిఖండితవాసవిశౌర్యధుర్యశం
బరజభవాండపాలిక శమప్రదభద్రమహీంద్రవల్లభా. 395

చ. నరసఖ నవ్యరూపనర నాథశరీరగ నక్రకుండ లా
భరణ నగాత్యజావినుత పావననామక నందనందనా
నరహయమిత్రచాపహర నారదగాన సకౌతుకానతా
దర నవీతచోర నయదానవినోదర నాగభూధరా. 396

చ. వరదవరాహ రూపవసు వాసవశీకృత లోకవార్ధి భూ
వర వరుణాలయోన్మద నివారణవందిత మౌనిజాల వా
సరమణి పుత్రికాహృదయ శాసనసోదరవాసుదేవ వా
ర్ధరతను కాంతిశోభివన దంత్యవనావరనీలశైలపా! 397

ధ్వని – అపూర్వప్రయోగము

క. అమితమృగాటన రమణీ
యమహారణ్య సరసీతరాలయ నక్రో
ద్గమిత గజత్రాణసుధా
ను మహిమ మహనీయుఁడౌ నిను భజింతు హరీ! 398

అంత్యప్రాస నియమ చరణగుప్త ద్విపదతాళవృత్తగీతి

తే. దమిత కంసవిపక్ష! దంతావళోక్ష!
యమితసేవక రక్షణాయత్తతీక్ష!
సమరభుజ్మునిదక్ష! శశ్వత్కటాక్ష!
యమరనాయకపక్ష! యబ్జాయతాక్ష! 399

ఆరభటీవృత్తి

ఉ. చండమయూఖ సంహనన సంభవభంజన భూరిఘోర కో
దండవిఖండనోజ్జ్వల దుదారపరాక్రమ వీర్యధుర్య దో
ర్దండ ధనుర్విముక్తశర దారితమేరుధరాధరోన్న తా
ఖండల విద్విషత్ప్రబలకాయఘనాంజన శైలనాయకా! 400

ముక్తపదగ్రస్తసీసము

సీ. శ్రీమత్కటాక్షరక్షిత వనద్విపరాజ!
రాజవిభూషణ ప్రణుతసార!
సారంగరూపరాక్షసదాన చణబాణ!
బాణరాత్రించరప్రాణహరణ!
రణభోజనాత్ర మార్కండేయ నుతిబృంద!
బృందావనాంతర ప్రియవిహార!
హారకోటీరకేయూరముఖ్యాకల్ప!
కల్పాగసుమధరానల్ప మహిమ!

తే. హిమమయూఖాబ్జ బాంధవకమలనేత్ర!
నేత్రవల్కలధారణ నృపతిధామ!
ధామవిదళిత రావణదస్యుసార!
సారఘననామ! వేంకట శైలధామ! 401

కవిప్రౌఢోక్తిసిద్ధార్థశక్తి మూలవస్తుకృతవస్తుధ్వని

సీ. మడిగాసుమలనొంటి యడుగునిక్కున నిల్చి
బెడిదమౌ కెంజాయ జడలు దాల్చి
యనయంబు నౌదల వినువాక ధరియించి
తెలిమేనిపై బూదికలయ నలఁది

బలితంపుపొడల బెబ్బులితోలు కటిఁ జుట్టి
మిసిమిగాఁ గుత్తుక విసము నించి
యఱచేత ముమ్మొన కఱకువా ల్గీలించి
యొడలఁ బాములు బ్రాక నోర్పు గలిగి

తే. నీసమాఖ్యనుబోల పూనికలను తప
మిపు డొనర్చుచున్నాఁ డుమేశ్వరుండు
కానిచో వానికేల యీగతిమెలంగ
సన్మునిసనాథ వేంకటనాథశైల! 402

సంవత్సర యుక్తసీసము

సీ. శ్రీముఖప్రభవ సుస్మేరాభకౌస్తుభ
సర్వజిద్విక్రమ చక్రహస్త
సౌమ్య భావ మునీంద్ర సన్మనోంబుజ భృంగ
యవ్యయానంద హృద్భవ్యరూప
ధాత్ర సాధారణస్తవనీయ నిజచర్య
విభవప్రమోదాప్త విబుధనాథ
జయదుందుభిధ్వాన చకితాసురాధ్యక్ష
దుర్మతి రాక్షసశర్మహరణ

తే. చిత్రభాను స్వభాను జిత్సద్ధతేజ
విజయనందన ఖరసూత విధివినోద
మన్మధ క్రోధి ధర్మనిర్మధనసార
వృషగిరీశ్వర సంకాశ వేంకటేశ! 403

సీ. శృంగారరసము మూర్తీభవించినయట్ల
యతసీలతాంత దేహంబు దనరఁ
గరుణారసంబు సాక్షాత్కరించినరీతిఁ

గనుఁగొనలను రాగగరిమ మొనర
శాంతరసంబు ప్రసన్నమైన విధాన
నెడఁ గౌస్తుభప్రభ కుదురుకొనఁగ
నద్భుతరసము ప్రత్యక్షమైనకరణిఁ
గటితటిఁ గనకాంశుకంబు చెలఁగ

తే. గరచతుష్టయ విలసితదరరథాంగ
ఖడ్గశార్ఙ్గముఖాయుధకాంతు లెసఁగ
మొసలివామేలి తమ్మెట్ల మిసిమి బొసఁగఁ
దపసి డెందాన నెలకొన్న తమ్మికంటి 404

సీ. దేవరపంపున నీవేళ నటకేఁగి
విలసితంబగు నొక్క కొలనుగంటి
నక్కొల నండఁ బెక్కబలలు గొలువంగ
గడునొప్పు నొక రాజకన్యఁ గంటి
నక్కన్యఁ జేరఁగా నరుగుచో నందొక
సకియచేనున్న వేసడముగంటి
నావేసడము మాదియని మిమ్ముఁ గీర్తించి
పలికిన నలరి యా కలువకంటి

తే. తనదు కూరిమి సఖియచేఁ బనుప డేగఁ
దెచ్చి యాకాంత యిట నొక్క దిక్కునందు
నున్నదని పల్కఁ జిలువరాదిన్నెఱేఁడు
విని ప్రియమ్మునఁ దోడి తెమ్మనుచుఁ బలుక. 405

సర్వలఘు వచనము

వ. అపుడు సచివుఁడు గరుడగిరివిభు సముఖమున నునిచిన నుడధిపవదన ముదమున మును వినినది గనుక సరసిజనయన

యరిదరవరకర యసుర కరహరణ మునిజన వినుత చరణ తన వచన మొకటి వినుము దయ జిలుకు గనుఁగొనల ననుఁ గనుఁ గొనుము, భవదుపవనమున నొక పురమున కినుఁడయి గగనపతి యనఁగనొక నృపుఁ డు గలఁ డతఁడు తనకు సుతులఁ బడయుటకు బహుదినములు దపములు సలిపిన నతని తపమునకు నతికృపుఁడయి వలిమలసుతమొగఁ దెదుటనిలిచి, నృపవర! యిహపరముల కయిన సుతనొసఁగెదనది యెటు లనిన భుజగనగమున కిరుదల దొరదెసను జిరుతనగరమున జలజసరసిని గములము నడుమ నొక సిసువు దనరెడు నది తనయఁగఁగయికొని విషధరధర పతికిఁ బరిణయ మొనరుపుమని పలికి చనిన తఱిఁ దదనుమతిని ముదితను దొడుక ముదితహృదయుం డయిపొనపొన నచటికిఁ జని దనకు నుడువు శివుని వచనసరణిఁ గమలసరసిని నిలచిన నిసువు నరసి, కని కుతుకమునఁ దన తనయఁగ గయికొని, సకల విభవము లొనరిచి మఱియు నొక శుభదినమున జలజనిలయయని యభిధయిడి సుముఖుఁ డయి నిలిచిన సమయమున నతనితనయ దినదిన మధికముగఁ బెరిగినదయి, వయసు బొడమినదయినతఱి నొకదినమునఁ జెలులఁ దోడుకొని యుపవనముననలు దునిమి వెనుక నియముగఁ గొలకుల జలవిహరణ మొనరిచి వెలువడి యుచటఁ గనుగగలిగివినయము బ్రియము బెనఁగొనఁగ ననుఁజెఱకు విలునళిగొనయము కఱకఱి గరిగరి గఱవదురుసున బరుపుట కొరవుగను గఱకు టరవిరిశరములు శుకపిక నికరముఖ బలములు గలిగిన మదనునిగని గొలిచితనకుఁ జిలువమల దొరను మగనిగ నొనరుపుమని మదినిఁ దలఁచు నవవరమున జతనమున మిముఁ గొలుచు సచివుఁడు పులుఁగును వెదకికొనుచు ముముఁగని పొనపొన గినిసి బహువిధముల మిముఁ బొగడినవిని యపుడె చెలువలతల రతనము నెఱతనముఁ దనరిన దొరతనముఁ గలిగిన దవుట నను బిలిచి

పులుఁగు నొక చలువ కలువసర మవసరమున నొసఁగి సచివుని వెనుకొని మిముఁగని యెఱుక పఱపుమని యనినిన ననిచిన మనమున ననుచు వనిత పనుపున నిచటికి నడచితిని ననుఁ గనకపు సరమనుదు రని హరిపదములకు నొరఁగి తెలియఁ బలికి పులుఁగును గలువసరమును నొసఁగి యచటి కలికి చెలువము బొగఁడగ నలువకు నలువి యగునె యయిన నెఱిఁగిన తెఱఁగునఁ దెలియఁ బలికెద. 406

క. సిరిసుగుణ పంక్తి తదుదా
హరణ త్తారావళి నఖముల మంజరి చ
న్నరి యాకందముల ప్రబం
ధరీతిఁ గచ మింతి వింత ధరలోఁ గలదే! 407

తే. రహి మది యయోధ్య వాతెఱ రక్తి మధుర
కౌను మాయా కబరి కాశి కటియు కాంచి
గాంచి వెలయు నవ్వెలఁదిని గాంచినంత
యబ్బురమె క్షేత్రఫలము మీకబ్బు టెల్ల. 408

సర్వయమకరూప త్రిప్రాసకందము

క. సరమాకే లనఁటికి మీ
సరమా మెఱుఁగుఁ దొడ నాభిసరమా జలజా
సరమా ముఖరుచిభసలవి
సరమా కురుల జిగి కొమ సుసరమా పొగడన్. 409

అనుప్రాస

ఆ. వాలుమీలు డాలు నేలింతి కన్గవ
సోము గోము నోము రామ మోము
మించుమించు సంచు మించు బాలికమేను
మిన్ను చెన్నుఁ దన్నుఁ గన్నె నడుము. 410

యమకము

క. నెమ్ములు గమనమ్ములు మీ
నమ్ములు మంజుల తర నయనమ్ములు తళుకూ
నమ్ములు దృక్చలనమ్ములు
నెమ్మిగ నమ్మెఱుగుబోణి కిమ్మెయిఁ దనరున్ 411

ద్వాత్రింశదవయవ వర్ణన రూపకాలంకారము

సీ. తుఱుమహిమోము చంద్రుఁడు నుదు రఱనెల
బొమలు విండ్లక్షు లేణములు ముక్కు
నువుఁబువ్వు చెవులు శ్రీల్ నునుబండ్లు మొల్లల
ధర మిగుర్చెక్కులద్దములు గవుద
తాటిగింజమెడ చిందము వ్రేళ్లు పగడముల్
కరము లబ్జములు కక్షములు దిరుగు
దులు కేలు తూండ్లు గుబ్బలు గిరు ల్వళు లల
లారు వాల్ నాభి గుహ నడుము వినుఁ

తే. కటు లరులు తొడ లంట్లు మోకాళ్లు బొంగ
రములు పిక్కలు బొదులు గుల్భము లరడలు
ప్రపదములు కూర్మములు నఖరము లుడు లడు
గు లెడదమ్ములు వెనుపల్క వెలఁది కొప్పు. 412

సభంగాభంగశ్లేషానుప్రాణితోపమాలంకారము

సీ. సకియవేణి ఘనాళి నొకమూలకును దెచ్చు
రమణియానము కలభముల నిమురు
యువతి వాతెఱ శోభన వసుధఁ బాలించు
నతివ పొక్కిలి సుడినంటి మించు

ననఁబోఁడి మెడ యలనవకంబు నిరసించు
నబల మై వాల్మించు నతిశయించు
వెలఁది సిబ్బెపుగుబ్బ లలరు బంతులఁ గొట్టుఁ
గొమ చెక్కు చంద్ర ఖండము హసించు

తే. నాతిచూపులక్రియ బోటినఖములవలె
నువిదకటిపోల్కి నెలఁత యూరువుల పగిది
యన్ను వళిగతి మగువ నూగారు కరణి
ముదిత పలుమాడ్కి యెలనాగ నుదురు తేవ. 413

ఆ. నెలఁత కొమిరె వయసు నెమ్మేను మోము గో
మించు మించుఁ జందు మించు మించు
మగువకేలు తుఱుము మదను మొదటియాన
వాలువాలు గుహరవాలు వాలు. 414

క. మగతేఁటి కలువవెన్నెల
నిగళంబల మెఱుఁగుశరము నీలము వలలన్
జగడించి గెలుచు చూపని
దుగి నుండెడున నవ సంఖ్య తొయ్యలివీనుల్ 415

చతుష్పాద్యమకము

క. కుందరమా విలసనమున
కుందరమా చెలినఖాళి గుఱినెన్నఁగ నా
కుం దరమా యని యపు డళు
కుందరమా కొమ గళమునకుం గనుచోటన్. 416

త్రిదళయుక్తకందము

క. నిగరాలగు మగఱాలను
నిగరాలుగఁ జేయు నౌర నెలఁత రదనముల్

పగడంబుల జగడంబుల
జగడంబు లిడు న్మిటారి చవిలమోవిరుచుల్ 417

మధ్యమ యమకము

క. మందగమన నెమ్మోమున
నందలి తిలకమున దృష్టినలకమ్ముల లీ
కందమ్ముల కుందమ్ముల
కందమ్ములఁ గేరు మీఱు గరసించ నగున్. 418

క. విమలరుచి రుచిరతర హీ
రమణిన్ నో రదుము రదము రంజిల్లెడు సం
జ మెఱుంగుఁ దొగరుఁ జిగురున్
గొమరున కాస్పదము పదము కొమిరెకు నమరెన్. 419

చరణాద్యంత చతురక్షర నియమ యమకము

ఆ. కప్పురాల మించు కప్పురాల దలంచు
కోపుచూపు చెలువ కోపుచూపు
కుందరాజిమిన్న కుందరాజిలుచున్న
సన్న నవ్వు కన్నె సన్ననవ్వు. 420

చతురక్షర యమకము

ఉ. ఆలపనంబు తేనె జడియాలపనంబు శశాంకబింబ మా
వాలుగదా బెడంగు జడ వాలుగదాయల వాలుఁగన్నులా
జాలపదమ్ముల ల్గెలువఁ జాలపదమ్ములు బొల్చుమేలుమే
లాలత కూనయైన నుతు లాలతకూనవెలంది మేనికిన్. 421

క. కందమ్ముల చిందమ్ముల
చందముఁగని గెలుచు చెలువజడ మెడ బెదరిం

దిందిరములఁ జెందిరముల
యందమగున్ మగువవీక్షణాధరకాంతుల్ 422

సావయవరూపకాలంకారము

సీ. నిద్దంపు నెమ్మోము నిండుచందురునకుఁ
దెలినవ్వు వెన్నెల తెలివిగాఁగఁ
దిలకించు కోపుచూపుల తూపుగములకు
నెఱికప్పు ఱెప్పలు గరులుగాఁగఁ
బొఁగారువలిగుబ్బ బొంగరములకు నా
పై మొన ల్ములుకుల బాగుగాఁగ
నతులితకాంతి వాహోమృణాలములకుఁ
గరములు మెట్టదామరలు గాఁగ

తే. మించుక్రొమ్మించులీను నెమ్మేనులతకు
మంచివయసు వసంతాగమంబుగాఁగఁ
దను గనినవారి చూపులు తమకు మఱల
చనినరూపున దనరె కడానిపొలఁతి. 423

ఆదివర్ణవృత్తికందము

క. ఆమో మాకురు లానొస
లామెడ యాకుచయుగంబు నాతఱు లాయ
రామధ్యం బాకటి తటి
యామోకా ళ్లాయడుగులు నాచెలి కలరెన్. 424

ముక్తపదగ్రస్త ద్వ్యక్షరయుతిత చరణసీసము

సీ. మించు లందున మించు మించువైఖరినింపు
నింపునెమ్మేని నిద్దంపు సొగసు

బువ్వులజిగినవ్వు నవ్వుచొక్క పుడాలు
డాలువేలార్చు కపోలపాళి
సరసభావ మమరు మరువిల్లులకు నేర్పు
నేర్పు సోయగమన నెగడు బొమలు
గండుతేఁటులకప్పు కప్పురీతులఁజూపు
జూపుసింగారంపు చుఱుకునిగ్గు

తే. పద్మినీవైరితోఁబోరు పడఁతిమోము
మోముగోమును శిరము కప్పురముబల్కు
కళుకుగననీని కనుఁగవ తళుకు గలుగు
చెలువ చెలువంబు వర్ణింప నలువ తరమె. 425

ధ్వని

చ. వెలితిగ నవ్విన న్మొలుచు వెన్నెలమిన్నక యూర్పులంట మో
మలతివడన్ గొనుం జిలుక యల్లనవ్రాలిన నెఱ్ఱనౌ కర
మ్ములు పలుకంగ వాడధరమున్గనుచోటను దృష్టిదాకుమై
కొలదడు గిడ్డ కందు నడుగు ల్బళి పైఁదలకన్నె గాఁదగున్ 426

కైశికీవృత్తి

ఉ. కొంచెపువ్రేళ్ల సోయగము గొప్పపిఱుందును వెన్ను చెల్వమున్
మించునమించు కన్నులటు మీటిన ఖంగను గుబ్బదోయి బొ
మ్మంచు వెలందిమోవి యసియాడెడు కౌ నలతాచు నీగిఁ బొ
మ్మంచను నూగుటారు నడలందము చందనగంధి కేతగున్. 427

లాటీరీత్యుదాహరణము

తే. తామరబిడారుకొమ్మ నెమ్మోమునకును
సారచంద్రబింబస్ఫూర్తి సాటియగునె

నాతితల మిన్న నున్నవి వాతెఱకును
సారచంద్రబింబ స్ఫూర్తి సాటియగునె 428

త్రివర్ణ నియమ యుక్త ముక్త పదగ్రస్తము

క. శ్రీసతి సన్న పునడుమున
కేసరికే సరి రదాళికి గణింపఁగ ము
క్తాసరి తాసరి ఘన మహి
మాసరి మాసరిత జఘన మహిమకు నరయన్ 429

లాటీరీత్యుదాహరణోపమాలంకారము

తే. పదము లంబుజభవకాంతిఁ బరిధవిల్లు
గుబ్బ లచ్యుత దీధితి గ్రుమ్మరించు
కబరి నీలకంఠద్యుతిఁ గాంచుఁ గాన
యలరుమేల్మంగకన్న సాములు గలారె. 430

శ్లేషరూపవైదర్భీరీతిభేదవృత్తము

ఉ. ఆజగడాలు మోముసొగ సాతెలిగన్నుల కోపుచూపు తీ
రాజిగితీవిమోవిపలు కానునుగొప్పు మెఱుంగుసోయగం
బాజవసందులే నిఱుకుఁజన్నులు సిబ్బెపుటుబ్బు గబ్బిసొ
రాజవరాలికేతగు నయమ్ముగ నబ్జదళాయతేక్షణా. 431

ఉ. ఆ లలితాంగి యావెలఁది యాజిగి తానక మాపడంతి యా
బాలిక యామెఱుంగు విడిపాళెము యా చిగురాకుఁబోఁడి యా
గోల మిఠారి యాకులుకుగుబ్బెత యాకలకంఠియా
మేలిమిబొమ్మ యాకలికిమిన్న తలంపఁగ స్వామికే తగున్. 432

అనుప్రాసద్వయమధ్యయమకవృత్తము

చ. అరికుచ తావిమోవి తొగరాతొగ రాచమొగంబు డంబునా
యరవిరి తేనెసోన పులకా బలుకాకల చెన్ను పొన్ను తో
సరియగు మేనునైన ఘనమా ఘన మాస్థితి నొప్పుకొప్పు నా
యరివికఁ జూపు చూపు మెఱుఁగా మెఱుఁ గారయ నెన్నశక్యమే. 433

ద్విపాదపంచమ వర్ణయమకము

క. బాలికసిబ్బెపు గుబ్బలు
తాలసమానములు కుటిలతాలసమానం
బాలేమ తళుకు కురు లా
బాలేందుఁడు ముదిత నుదురు పద్మదళాక్షా 434

శబ్దచిత్రము

క. కొమ గుబ్బలతోఁ బోర న
గములా వృద్ధిఁగని యూరుగమనములకు లో
గి మొదట పుంభావంబై
క్షమ పొక్కిలి కోడె గతులు గలుగని కతనన్. 435

ఉ. ఎక్కడకాంతి మిన్న దన మెంత నుతించిన నంతయొప్పు మా
చొక్కపుమోము నానడుము సోయగ మాసొగసైనకొప్పు నా
చక్కెరమోవి యామెఱుఁగుఁజన్నులు నానిదువాలుఁ గన్నులా
చక్కనిజెక్కు లాపిఱుఁదు చందము నందము దానికే తగున్. 436

శ్లేషము క్తవైదర్భిరీతి

శా. ఆ లావణ్య మగణ్య మాగుణ మనన్యశ్లైణసామాన్య మా
శీలం బప్రతిమాన్య మావినయ మక్షీణోదయం బాకళా
జాలం బుజ్జ్వల మావచోవిభవమాశ్చర్యావహం బావయ
శ్రీలాలిత్య మనర్ఘ్య మాకులమతి క్షేమంకరం బచ్యుతా. 437

బహువిధశబ్దచిత్రము

సీ. వనిత వేనలిఁ జూచి వనధర మవనత
గతిఁ జెంది ధరమయి కదిసి నిల్వ
గురునితంబం బొత్తుకొని పోవ దరమయి
దొరయ గళ మెదిర్చఁ దులకురాక
తిరిగి రదమ్మయి దినుసైన కోర క
మరగతి నొందించి యంతగోక
మై యుండఁ గుచమున కోయని యట్టె పైఁ
గని పైకమై నుడి నెనయ వాణి

తే. కినియ నది రాజదేశమునన వెలుంగ
నానన మెదురన జతమై రాది తా మె
లంగి తారా స్థితి గడు జెలంగ నఖము
గెలిచె గనుక నాకనకాంగి తలమె పొగడ. 438

యమకానుప్రాణిత రూపకఘటక దుర్ఘట చరణసీసము

సీ. తులకించు వాలుగన్నులు వాలుగన్నులు
నలుపు నాచుగురులు నాచుగురులు
చుక్కన గోరును చుక్కన గోరునున్
గుబ్బలు గుబ్బలు యబ్బురంపు
పల్లవములు పల్లవములు మెఱుఁగుకోపు
చూపు మెఱుఁగుకోపు చూపు చాలి
మూలరాబలరూపు మూలరా బలరూపు
మేలిమిమెయి మేలిమి మెయి నెల ను

తే. దురు నెలనుదురు మెట్టదామరల గరము
మెట్టదామరల గరము మెఱయు నెమ్మి

నడపు నెమ్మినడుపు కడుబెడఁగగు నెల
మోము నలమోము భామాలలామ కరయ. 439

అనేకాక్షరఘటిత దుర్ఘట యమకవిఖ్యాతగీతి

ఆ. కలికి మెయి మెఱుంగు కలికిమెయి మెఱుంగు
కులుకు చూపు తేటి కులుకు చూపు
వెలఁది యలరు నవ్వు వెలఁదియలరునవ్వు
తళుకు చెక్కు పసిఁడి తళుకు జెక్కు. 440

ప్రతీపానుప్రాణిత శబ్దచిత్రరూపకోపనీత ప్రతిపద దీపితోపమాలంకార సంసృష్టి చరణసీసము

సీ. కంబుకంధర నితంబంబుతో మార్కొని
పాదము ల్ముఖవర్ణ భంగ మొంది
తరళాయతాక్షిముంగురులతో డగ్గరి
యళులు సమ్ముఖ వర్ణహాని జెంది
కువలయనేత్ర చన్గవతో నెదిర్చి భూ
ధరము విముఖవర్ణ సరణిబొంది
భద్రేభయాన నున్బలుకుతో ఢీకొని
శుకమును ముఖవర్ణ వికలమంది

తే. వహి తదీయాంగ సముచిత వర్ణ ధర భ
రమున పదములు వళు లధరము మొకమున
యి సరి దొరయ తమ్మిల నల నిగురునెలను
దగుజడత తగ్గు వడక కందు గనజేసె. 441

త్రిప్రాసాద్యంతైక నియమ యమక కందళిత కందము

క. తాననయని చంద్రోపమి
తానన యెలుగెత్తి యే కతానన నిడు పం
తానన విలుతుఁడు మెచ్చఁడె
తానన నానొకతె యేకతానన యౌరే. 442

శబ్దశక్తిమూలాలంకారధ్వని

క. తరుణీరత్నము పద్మిని
పరికింపఁగ నినుఁడ వీవు భామినికి భవ
త్కర సంగతి చేకూరక
దొరుకునొఁకో సంతసము చతుర్ముఖ జనకా 443

తే. భాగ్యముల యిక్క యొరుల కా పడఁతి యందు
దొరకుటలు పుణ్య మెటువంటి దొరకు దొరకు
నొక్కొ యనుచును నృపశౌరి దిక్కుఁజూచి
యక్కలికి పెక్కు గతుల బెంపెక్క బొగడి. 444

చ. ఎనయఁగ డేగ నయ్యబల యిచ్చిన వాడిన గల్వదండయున్
గొనియట జేరివేగఁ గయికొమ్మని యిచ్చి యనంతరంబ నే
పనివిని వత్తు మా పయిని బక్షముతోఁ గృపయుంచు మన్న నా
వనిత వచోవిశేషముల వైఖరికి స్రుమదంబు నొందచున్. 445

తే. తొలుతఁ దావచ్చు తెఱఁగెల్లఁ దెలుపు మనుచు
మగువ నటు బంపి తనకూర్మి మంత్రిఁ జూచి
దాను కలగన్నయట్టి యాతన్విరూప
విభ్రమంబుల వర్ణించి వేడ్కనుండ. 446

క. చనియచట సరసి చెంతను
తనరాకకు నెదురుజూచు దరుణీరత్నం
బును గని ప్రమదముఁ గూర్మియు
మనమునఁ బెనఁగొనఁగఁ గనకమాలిక బలికెన్. 447

త్రిప్రాసకందము

క. క్షీబాళి కబరి చెందిర
శాబాళిక కేళినీకు చక్కని బాబా
యేబాలిక తలఁపుననిడు
నీబాళికిఁ దగిన యినుని నేదెల్పెదనే. 448

ఉ. ఏమని యెంతునో చెలియ యేనిపుడా జలజాక్షువిభ్రమ
శ్రీమహితాకృతిన్ వినుతిఁ జేసి నలున్ నలకూబరు న్మరు
న్వేమఱు నెన్న నందునకు వేయవపాలికి సాటిరాదనన్
భూమిపశేఖరాత్మజులఁ బోల్పగ వచ్చునె యీడు జోడుగన్. 449

బిబ్బోకము

ఆ. అనుచు మఱియుఁ గరతలామలకంబుగాఁ
దెలుప వినిన యంతఁ దలిరుఁ బోడి
కపుడె యతని మూర్తి యద్దంబులోఁ గానఁ
బడినయట్ల మదిని బొడమునంత. 450

క. కొమ గళ శంఖము కటి చ
క్రము జంఘాగదయు రోమరాజీ ఖడ్గం
బమితభ్రూచాపము బూ
న్కి మహాచ్యుత రూపమందెఁ జెలు లరుదందన్. 451

వ. అట్టిపట్టున 452

క. ఖరకరుఁ డంబరమధ్య
స్థిరుఁడై గనుపట్టె రుచిర దీధితిని విియ
ద్విరదమున కంశురజ్జువు
గరమొప్పఁగఁ గట్టు బొడ్డుఘంటయ పోలెన్. 453

- శ్రీనివాసుఁడు విరహావస్థతో సరసుచెంతకు వెళ్లి అక్కడ నాంచారును చూచుట -

అపూర్వ ప్రయోగము

ఉ. ఆరవి రశ్మిచేత విపినాంత విహారమునందు డప్పి లో
నారమి మంత్రిఁ జూచి సఖియా శ్రమ మెల్లను దీర్పనొక్క కా
సారము లేదె యన్న గడుఁ జల్లని నిర్మలతోయ మున్నదీ
చేరువనంచు నాహరిని శీఘ్రుమె దోకొని వచ్చునయ్యెడన్. 454

ప్రాసానుప్రాసగీతి

తే. కేళికా శారికా సురసాలసాల
పాళికా శారికాసార మౌలికాబ్జ
ధూళికా మాలికాత్త మధూళికాళి
బాలికా హేళికా ధ్వను ల్బరగుచోట. 455

అపూర్వ ప్రయోగము

సీ. వలెవాటు వైచిన జిలుగు జందురుకావి
మేలిపయ్యెదకొంగు దూలియాడ
జవ్వాది మెఱుఁగిచ్చి దువ్విన వేణికా
భార మించుక వలపలికి జాఱ
నిఱిగబ్బిగుబ్బ పాలిండులపొంగున
గడుసన్నమైనట్టి కౌనుగదలఁ
దొలకరి మెఱుపనఁ దులకించు నెమ్మేని
తళుకులు దిశల బిత్తరము జిమ్మఁ

తే. దరుణి గైదండఁ బూని జిత్రంపుఁ బనుల
పసిఁడి పాదుక దనవామ పదమునందు

నోరగాఁ ద్రొక్కి కొంతయొయ్యార మెసఁగ
నిలిచి యున్నట్టి నృపకన్య చెలువుఁ గనియె. 456

వ. కనివెండియు 457

రత్నావళ్యలంకారయుక్తకేశాది మధ్యపర్యంత పాదాదిమధ్య పర్యంతావయవవర్ణనము

సీ. కంద ధమ్మిల్ల నఖశ్రేణితార ల
ర్థమృగాంక ఫాలపాదములు కిసము
లేణాక్షిజంఘలు తూణీర యుగళంబు
తిలసుమనాస యూరులు కదళులు
విద్రుమాధరకటి విశ్వంభరాస్థితి
కంబుకంధరవలగ్నము నభంబు
నవలతికా హస్త నాభికాసారంబు
శైలవక్షోజ రోమాళి ఖడ్గ

తే. మనఁగ నెఱులు గోళ్లడుగులును నుదురుకను
గవయు బిక్కలు దొడలు ముక్కధరమును బి
ఱుఁదు నడు మఱుతకేలు సొరుఁగను పొక్కి
లారుగుబ్బలు పదియాఱు నలరె ననుచు. 458

క. కనుఁగవ విందుగ మును దనుఁ
గనుగొను శ్రీహరిని వేడుకలు మదిబొదలన్
వనిత దిలకించెఁ గేళీ
వనితలమునఁ దమిని తెప్ప వ్రాలని చూడ్కిన్. 459

యమకత్రయఘటిత చరణసీసము – అపూర్వ ప్రయోగము

సీ. రేలుఁ బగళ్లుఁ దారేలు బల్ మిన్నుల
రేలు గన్గవనొప్పు లీలవానిఁ

గరి మొఱాలించి మకరి వధించుటకును
కరియైన నరిబూన్చు కరమువానిఁ
గాఱుంబుదంబులు కారంబుఁ గలమై చొ
కారంబు నెప్పుడుఁ గాంచువాని
మేలి మించుల కన్న మేలి మించులు గన్న
మేలి మించిన జిల్గు సాలువాని

తే. దరము దరము దరము జిగి హరువువాని
విజయ విజయ విజయమతి వెలయువాని
సాల సాల సాలఘు దయాశయమువాని
కాండ కాండ కాండరుహ మార్తాండ గాంచె. 460

స్తంభము

చ. నెలఁతుక వేంకటేశ్వరుని నీటు గనుంగొని నిశ్చలాంగియై
వెలసె విలాస చేష్టలను వేఁగలయంగ నటింపఁజేయు న
వ్వలపుల సూత్రధారి మురవైరి తనూరుచిఁ జూచి దానఁ జం
చలత వహింపఁగా గదలజాలని జంత్రపుబొమ్మ కైవడిన్. 461

ముక్తపదగ్రస్తఘటిత మద్యవృత్తము

చ. దులదులమించు కన్దోగలతోఁ గల తోరపుచందుమోముతోఁ
దుల ఫణిగాఁగ మించు జడతో జడతో రుపద క్రమంబుతోఁ
దొలఁకెడు వీక్షణాంచ దళితో దళితోడు నఖప్రభాశితో
తొలగకఁ గొల్చు కోపనలతో నలతొయ్యలి చాల లోలయై. 462

సర్వగురువచనము

వ. ఆవేళం దాశ్చర్యారూఢాత్మాంభోజాతోద్యత్కందర్పాటోపస్పాయన్నా రాచస్తోమ వ్రేష్మోద్బోధాధీనాం చ ద్బోధానై పుణ్య ప్రౌఢి శ్రీ నారీరత్నం బిట్లూహించెన్. 463

సంశయాలంకారము

సీ. రతినాథుఁడో కాఁడు రతినాథుఁడైన న
య్యలరువిల్లును బువ్వుటమ్ము లేవి
నలకూబరుఁడొ కాడు నలకూబరుండైన
రహిఁ గూడి బాయని రంభయేది
చంద్రుఁడొ కాఁడల్ల చంద్రుఁడైనను మేన
ననువైన నేణలాంఛన మదేది
యింద్రనందనుఁడొ గాఁ డింద్రనందనుఁడైన
ననిమిషత్వము కన్నులందు నేది

తే. యలరు విలుఁదీసి రంభను దొలఁగఁజేసి
కందు కడనుంచి యనిమిషగతి నడంచి
యవనికై వచ్చు నీ నల్వురందు నొకఁడు
గాక నృపుడైన నీ సోయగంబు గలదె. 464

ప్రాసభేదము

క. అని సంశయంబుతోఁ దన
మనమునఁ జర్చింపఁ గనకమాలి కనియె నే
నినుఁగని దెల్పిన నారా
యణుఁ డితఁడే జక్క జూడవమ్మా కొమ్మా! 465

ద్వంద్వప్రాసము

క. సవరాలఁ దెగడి నీలపు
సవరాలుచు కుఱులు దనరు జవరాలి కొలం
బు విరాలి గొలుప వచ్చెను
తొవరా వియ్యంపు మోము దులకింపంగన్. 466

మధ్యమ యమకము

క. నావిని యావనితలమున
నావనితల మిన్న గన్ను లల్లార్చి హరిం
భావ నితాంతా వనతాం
తావనతాంతాక్షి వీక్షణావళిఁ జూచెన్. 467

విలాసము – అపూర్వప్రయోగము

క. ఇరుదెసల వెలఁది గిరిగొని
తరళములై వెలికి బెళికి తళతళ మనుచు
న్చెరసిన జూపుల నిందిర
హరికి నివాళి యొనరించె నత్తఱి మఱియున్. 468

అనుభావము

క. అలసములు జంచలమ్ములు
నలఘువ్రీడా భరమ్ము లతినిశితమ్ముల్
గలితానురాగములునై
జెలఁగెన్ రమ హరిని జూచు జిగిబిగి చూపుల్. 469

రోమాంచము

తే. పెన్నిధానంబుఁ గనుఁగొన్న పేఁదకరణి
నలరి హర్షాశ్రు జలము గన్నులను గ్రుక్కి
కళుకు నెమ్మేనఁ బులకలు గడలు కొనఁగ
విరహ పరితాప భరమున వెచ్చనూర్చి. 470

అంత్యప్రాసము – ఆటతాళార్ధపు తేకు

క. పలుకులఁ దేనెలు జిలుక
న్సలలితముఁగ నధరమునను జక్కెరలొలుక

న్గలికి మొగము సిరి దొలుకన్
నిలువున శృంగార రసము నిగ్గులు గులుకన్. 471

- నాంచారు కూడ శ్రీనివాసుని సౌందర్యమును తిలకించుట -

వ. అటుల నెంతైన సేపు నిలిచి మదిని ముదంబు గదుర నెదుట దానంత వడి యచ్చోట నున్న సవతులేని విలాసవతులగు యువతులు నిచ్చలపు నిచ్చ నేమందురోమున్ను నేనోచిన ఫలం బీడేరె నిప్పట్టున నుండరా దని యొకమేరగా నాంచారున్న యెడ నచ్చెలువపై చెలువలరు ప్రేమ నచ్చోటు కదలి చెంగుట నిలిచి శాత్రవ లలాట తమఃప్రభార్కప్రభా విభానురుండైన యచ్చిలువ మలఱేఁడు గమకంబగుతమకంబున నప్పుడు. 472

రూపకచిత్ర సీసము

సీ. పడతుక పొక్కిలి సుడియౌననే గదా!
యావర్తమాన మెం తబ్బురంబు
సకియ వట్రువగుబ్బ చక్రమౌనని గదా!
యల్ల వృత్తాంత మెం తక్కజంబు
గన్నె చెక్కిలి చంద్ర ఖండమౌనని గదా!
యీపల్కు జందమే యద్భుతంబు
జవ్వని నెమ్మేను చపలయౌననె గదా!
యీ మించు వైఖరి యేమి చిత్ర

తే. మౌరచెలి ముగ్ధయగుట యీ యన్ను చెన్ను
మున్ను నాతోన గానక నెన్నెగాక
దీని యవయవములకు నెంతైన దెలియు
సాటి గలుగునె వలవని మాటలేల. 473

అభంగశ్లేష ద్వయాను ప్రాణి తాభేద రూపకాలంకారము

సీ. ఈ లేమ నెఱిగొప్పు నీలాంబు వాహంబె
యనఁ జెల్లునది ఘన మౌట కతన
యీపడంతుక బెళ్కుచూపు సోగ మెఱుంగు
యనఁ జెల్లు నదియు మించౌట కతన
యీ యింతి కన్నెమ దోయి సింగాణి వి
ల్లన జెల్లునది ధర్మమౌట కతన
యీ నాతి చక్కని మేను బంగరు తీఁగ
యనజెల్లు మేలిమి యౌట కతన

తే. యీనెలంతుక గళము హెచ్చైన చింద
మన మిగులఁ జెల్లునది దరమౌటకతన
భళి భువనరూఢి మేల్తళ్కు బాపువీక
యద్దిర చొకాటపుంబసి మవుర రేక. 474

శ్లేషానుప్రాణితా సంబంధాతిశయోక్త్యలంకార కందము

క. లికుచ కుచ మొకమ్ము నకున్
జికురములకు సరియడంచు జెప్పంగలరా
యొకనెల యొక యబ్ధము కొం
కక జతగా సోముఁడేని ఘనుఁడే యెదుటన్. 475

యమకత్రయ గోపనోపమాన యమక యుక్తపృత్తము

చ. అళికచకుల్కుపల్కులు పికాంగనలన్‌గనల న్గలంచు వ
ర్తులకుచకోపు చూపు విరితూపగలన్‌బగల న్బగల్చు మేల్
చెలువపుటన్ను చన్నుగవ చెంగమలన్‌గముల న్మలంచు ము
ద్దులకొమరంగు ముంగురులు తుమ్మెదలన్మెదల న్దలంచునే. 476

శ్లేషానుప్రాణితోపమాలంకార విశేషఘటన చరణసీసము

సీ. రాకేందుముఖి తనూరాగస్థితి నెదిర్చి
పొగరు క్రొమ్మించులు పుట్టజనఁగఁ
దరలాక్షి నెమ్మేని తావు లానఁగఁ జేరి
పువ్వులు విరియుచు పొదలకరుగ
నెలఁతమే న్పెక్కువన్ నెగడి గొల్వఁగ నెంచి
తీవియ ల్తరువుల తివిరిసురుగ
నన్నులమిన్నమై మిన్నలాగఁ గడంగి
గట్టిబంగారంబుకాక కరుగ

తే.గీ. రూఢిగా మెఱుఁగునకు మెఱుఁ గలరునకు
నలరు మంజులతకును మంజులత మేలి
మికిని మేలిమియై సరి మెఱయు దలిరు
నందలి రువార మూను నీయతివ మేను. 477

ఆద్యంతైకనియమ ముక్తపదగ్రస్త నిస్తులకందము

క. ఈలేమ మోవిచెఱకుం
బాలే బాలేందు తీరు ఫాలపు మేలే
మేలే జిగి గుదిరికి జగ
డాలే డాలేపురుషుని డాలే గన్నుల్. 478

ఆద్యంతైక నియమ ముక్తపదగ్రస్త చక్రవాళ సీసము

సీ. తరము గుబ్బలు ధరాధరము గేరఁగఁ గోరు
గోరముత్యము గెల్వ బారు దీఱు
దీరుగాఁ జీమచాల్ వారించు నూగారు
గాఱుమబ్బును గెబ్బుఁ గబరిసౌరు

సౌరుచ్యమున మోవిచవి తేనె వగ నూరు
నూరు లంటుల మీఱి దారి తారుఁ
దారుణ్య మబ్జజాకారము పై దూరు
దూరునెమ్మోము చందుపలుమాఱు

తే. మారుతేజీల నగఁ బల్కుఁ బోరువారు
వారిరుహముల బదములు మేరజీరు
జీరుపల్జిగి మగఱా మిఠారి పేరు
పేరుగల కన్నె నెన్న నెవ్వారి తరము. 479

తే. మంచి గంధంబుఁ గనుట సంపంగి యగును
మేలియంశుక మానుట మేలిమియగు
రెంటగలుగు సమాఖ్యమైనంటి యుండె
గనుక కనకాంగి యనుట యీకలికి కలరు. 480

సార్వత్రిక నియమక తత్పూర్వోపరియమక రూపనియమక ద్వయ ఘటకవృత్తము

ఉ. మించును జూపు చూపు విరి మించుఁగ నవ్వును నవ్వు యాన మ
మ్మించును నెమ్మి నెమ్మిజడ మించును దాచును దాచు గోరు రె
మ్మించును దారదార గతి మించును నంచల నంచ గుబ్బ న
మ్మించును చెండు చెండును భ్రమించు నను న్గొమ రూపు బాపురే.
481

శబ్దభ్రమకానుప్రాణిత నియమ యమక గీతి గర్భిత చరణ దుర్ఘటసీసము

సీ. వనిత మెయిరకమ్ము కనకమ్ము నణఁగించుఁ
దిరుగ నదియు నాస దెగడు నాస
చంద్రముఖిగళమ్ము జలజమ్ము నణఁగించు
మఱల నదియు గేలు మాటి కేలు

గన్నెరూపపుప్రభ కాళికాభ నదల్చు
మగుడ నదియుఁ గొప్పు నగుట కొప్పు
పడతి నఖముఖమ్ము భవిభపార విదల్చు
మఱల నదియుఁ జూపు మెఱయజూపు

తే. రూఢి గాదనులోమ విలోమసరణి
నైన నేకసరణి నైన నళుదులైన
జంట చవుకపుపేరుల సరవితోన
గాన నీనాతి బ్రతినెన్నగాన జగతి. 482

తే. కలికి వదనాంఘ్రి రోమాళి కాంతి కలికి
తొగల చెలగందుచుఁ బదాఱు తునక లయ్యెఁ
ద్రమ్మివిరియుచు నూఱు ఖండమ్ము లయ్యె
జిలువ దల వంచుకొనుచు వేజిదుప లయ్యె. 483

క. బాలాదృగీక్షణాలక
జాలాభకు నోడి దొనల శరములు దుమికెన్
మీలలుగుల మొనల బడెన్
నీలాభ్రము విషము గ్రోలె నిజముగ ననుచున్. 484

తే. తరుణి చన్దోయి సౌరు మందరముఁ దఱుము
దరము నవకమ్ము గ్రమ్ము బిత్తరము తరము
తరము కంఠమ్ము శుభవిభాకరము కరము
కరముగొను తమ్మిచే ప్రియకరము కరము. 485

క. ఆనిమ్మపండ్ల నలచుట
యానికయే బొమ్మరముల నలతాళములన్
దీని కఠిన స్తనద్వయి
కానిమ్మని నలము త్రాటగట్టుం గొట్టున్. 486

సార్వత్రిక నియమ యమకాంత్య ప్రాసభాసమానవృత్తము

ఉ. నూరును మారుకైదువ తనూరుచి దాపలుమాఱు రంభ చె
న్నూరులు మారుమోవిచవి నూరును తేనెకు మాఱు శీతభా
నూరుత గోరు మోముడుల నూరుచు తీరగు గోరుమేన దీ
నూరువుజేరుచో మిగుల నూరుట నెమ్మదిఁ జేరు నద్దిరా. 487

ఆద్యంత యమక రూప ముక్తపదగ్రస్తము

తే. కాంత నగ వెంచ దిల జాల గప్పురాల
కప్పురాల సరము గేరు గలికి యూరు
మేటి చెలిమేనునగు నల మించులతల
మించులతలను దగనేలు మెలఁతకేలు. 488

విరోధాభాసాలంకారము

సీ. అలగౌను కలిమి మిన్నంది మిన్నందియు
నాలోన ముష్టికి బాలుపడియె
ఘనకుచశ్రీలు దుర్గమదుర్గముల నేలి
ననుదినం బుపవాసమునకు జిక్కె
భువి కటి రమ భూరి భూరివేది గని య
నిశ మమిత క్షామదశను జెందె
గళలక్ష్మి శంఖ శంఖమ్మును మించియుఁ
దగు గొంటు పోకల దారి గాంచెఁ

తే. గటకటా ధాత కొకయింత గరుణ లేదె
గాక యౌగాము లెఱుఁగఁడెఁ గడఁగి దలఁప
నవతఁ గని సిరు ల్పానగా నవునుగాని
సంపద వహించి లేమి భరింపుటెట్లు. 489

మ. కళకు ల్జిమ్మెడుమేను బంగరు సలాకన్మీఱు నయ్యారె యొ
ప్పుల కుప్పా చలితోరు తత్తరపు జూపుల్ కారుక్రొమ్మించు ని
గ్గులు మాధుర్య ఘనోక్తి గప్పురపు బల్కుల్ రాలు గెమ్మోవి తే
టలు ఝల్లుల్లున కండచక్కెరలు వేడ్కన్ జిల్కు నిక్కల్కికిన్. 490

ఉభయచిత్రోత్ప్రేక్షాలంకారము

క. సిరిమొగమునను నలువ య
క్షరావధాన జననముగ గ్లౌస్థితి దలఁచన్
గురువౌత్పము లత్పంబు నౌ
నరించె నన నుదురు గురు లెనయు బొమ లమరెన్. 491

తే. నిక్కు నెఱిగొప్పుకందము ముక్కు చంప
కంబు నేత్రద్వయం బుత్పలంబు వదన
మంబుజంబు నితంబ బింబంబు పృథ్వి
తరమె యీలేమవృత్త తత్తము నుతింప. 492

శబ్దచిత్రము

తే. సతికి వనజదర్పణ నలాహిత పదత్ర
యాదివర్ణముల్ గ్రహించి యబ్జసూతి
కళుకు నెమ్మోము నిర్మించు కతన సూనె
నదిమొదల్ వదనాహ్వయ మద్దమయ్యె. 493

ఉపమే యోపమానవాచక నకారాది పదగుణితాసాధ్య మత్తేభ విక్రీడిత వృత్తము

మ. **న**నలన్ **నా**గము నిప్పు **నీ**ళ్లను**డు**గున్ న్వామాక్షి **నూ**త్నాసి నె
మ్మన పున్నెశము**నో**మ**నౌ** కళల **నం**టౌతమ్మి **న**ర్మన్న గం
గన సహ్యోసయు **ని**గ్గు **నీ**టు మడి **నూ**గార్నెన్నడ న్గల్గు తి
న్నన **నై**జాంగము **నో**ము నా కనదురున్నవ్యాంఘ్రి నర్మోక్తియున్. 494

ఉపమానోపమ శబ్దైక్యాపహ్నవరూపకాలంకారము

సీ. పరికింప జాతరూపము జాతరూపము
మొగినెల మేలిమోము నెలమేలి
మోము నాభ్రమరకములు భ్రమరకములు
కననంబకము లంబకములు తనకుఁ
జెక్కుతళుకుఁ బెక్కు నక్కరములు చిగు
రులు కరములు చిగురులు పృథుల కు
చమ్ములు పృథులకుచమ్ములు భద్రక
రోరులు భద్రకరోరులొగిని

తే. తంబము నితంబము నలపదములు నలప
దములు గణియింప నఖవిభదానఖవిభ
కొప్పు ఘనమును కొఱఁత లేకొప్పు ఘనము
పాలకడలిని బొడమిన బాలకౌర. 495

ఫలోత్ప్రేక్షాలంకారము

సీ. బలునీచుకంపుమేనుల దాల్చు సడి తెఱ
గంటి వంగసమునఁ గలుగు కొదవ
వడిజాలములఁ దగుల్పడి పోవు నారడి
వలవంతలను గుంది నిలుచు నింద
బవరాల మరుఁ డోరపడఁగసేయు కొఱంత
యలుఁగుల పాలుగానైన దూఱు
జీవనమున కొడ్డఁ జెఱచిన యాడిక
పొరలెత్తి పోడాఁగి పోవుఱట్టు

తే. నరుల కెంతగాలములకు నగప డసదు
మదినిఁ దలపోసి యవియెల్ల మాన్పనెంచి

పండు వెన్నెల జిగిఁ జెందు గండు మీలు
బాల తెలివాలుఁగన్నులై బరిధవిల్లె. 496

ప్రతీపాలంకారము – అపూర్వ ప్రయోగము

సీ. రామవేనలిమాద్రి చామరస్తోమంబు
డాయునంతనె తోఁక గోయరాదె
పడఁతి యూరులు తోడఁబ్రతి నెన్ను ననఁటులఁ
గొంచకఁ జర్మ మెత్తించరాదె
వనిత చూపులకుఁ దిర్వళిక నిగ్గులు సరి
గాంచవచ్చిన నివాళించరాదె
యువిత బొమ్మలసాటి నొందు చెఱకు విండ్ల
మించి పిచ్చలుగ ఖండించరాదె

తే. వెలఁది గుబ్బలతోడను దుల యటంచు
డీకొనినఁ బుట్ట చెండ్లఁ గొట్టించరాదె
యన నగణ్యైక లావణ్య యౌవనాభి
రామయై యొప్పె నాకాశరాజ పుత్రి. 497

కైశికీవృత్తి వృత్తము

చ. తళుకుఁ బదమ్ము లందపు రదమ్ములు కౌను బెడంగు గబ్బిగు
బ్బల యుదుటారజంపు నునుబల్కులు లత్తుకమోవి చిన్ని క్రొ
న్నెల నుదురద్దము ల్దెగడు నిద్దపుఁ జెక్కులు మోము తేట ముం
గల తలఁజుట్టి వచ్చు కనుగల్వలు చెల్వకు నొప్పు మెప్పుగన్. 498

తే. నలువ తమ్ముఁడు ముక్కంటి గెలువనెంచి
కలికితలమిన్న నెమ్మేనిఁ దలిరు వింట
జేరిచిన సోగ కురువేరు నారిగాఁగ
మడిమ లానిన తెగ కీలుజడ జెలంగె. 499

ద్రాక్షాపాకము

మ. అవురా వాతెఱ తేటఖూబు పిఱుఁ దొయ్యారంపు మజ్జారె చ
న్నవ తళ్కుల్ బళిదంతకాంతు లరెరే కన్బెళ్కు లప్పప్ప కొ
ప్పువిలాసం బహహా తనూరుచి బలా బొమ్మంద మయ్యారె యూ
రు వికాసంబు శబాసు చెల్వమని బేర్కో గల్గెనిక్కామినిన్. 500

యమకగీతి

తే. తమ్ములందును గాజు టద్దమ్ములందు
మెఱుఁగు గానమి యీజగ మెఱుఁగుఁగాన
నిందు నందననేల లేదిందునందుఁ
గందధమ్మిల్ల మొగము చక్కందనమ్ము. 501

కైశికీవృత్తి

ఉ. మాటల తేనెగాఱు కటి మందము చక్కనిమేను మించులో
తేటమొగంబు చందురుని తీరగు చక్కెరలప్పమోవికన్
నూటి తలంతజుట్టును మినుక్కను మాత్రమెగౌను పిక్కలన్
దాటును సోయగంబు జడ దర్పకు చూపులు జూపు లింతికిన్. 502

ఏకార్థ ప్రతిపాదక పదవిముక్త ప్రాథమిక వర్ణార్ధాంతర నిరూపక పదఘటిత సీసము

సీ. దరకుందరదకుఁ గందరముపెన్బొక్కిలి
దరము కంఠంబు కుంజరగమనకు
విధుబింబముఖికి శ్రీబింబంబు శ్రుతిరీతి
బింబంబు పెదవి రోలంబకచకుఁ
గమఠ ప్రపదకు గుంభములు వక్షోజముల్
భములు నఖమ్ములు పద్మపదకు

నీలకుంతలకు శైవాలమ్ము నూగారు
వాలమ్ముచూపు శంపాలతాంగి

తే. కన్నుమిన్నకు కేసరి యసదుగౌను
సరియలరుఁగేలు నెలఁతకు సిరివెలఁదికిఁ
గోయిలల నుడి యిల కటి కొమిరెవయసు
సొగసువగలాడి కలరె నీ జగములోన. 503

అనుమానాలంకారము

సీ. కళుకుటద్దము మోము గావవెఁ గాకున్న
జోడుపట్టుపిడి యాచుబుక మగునె
ఘనశంఖము గళంబుగావలెఁ గాకున్న
జిన్ని పూసరములా చేతులగునె
గౌరుకేల్నాగారు గావలెఁ గాకున్నఁ
గుంభంబు లాచనుగబ్బ లగునె
కడుచివురులు వ్రేళ్లుగావలెఁ గాకున్న
నవకోరకమ్ము లానఖము లగునె

తే. తళుకు సింగిణిబొమలు గావలెను గాని
చోఁ లకోరులు క్రొవ్వాఁడి చూపులగునె
యని వినుతిసేయఁ దనరె మోహన విలాస
ఖావధూర్వహయై యిందిరావధూటి. 504

విషమాలంకారము

సీ. చక్కని నునుముక్కు సంపంగి మొగ్గపైఁ
బొదలెడి చూపుఁ దుమ్మెదులనిలిపి
తిన్ననితావి వాతెఱ దొండ పంటిపైఁ
గులికెడు బలుకు రాచిలుక నిలిపి

నిండుమెఱుంగుఁ బూనినమోముఁ దమ్మిపైఁ
బొందుగా నుదురు లేజందు నిలిపి
వెలిబర్వు చిఱునవ్వు వెన్నెల నిగ్గుపై
నురుతరాక్షి చకోరయుగము నిలిపి

తే. నిజబలాన్యోన్యవైరంబు నిగ్రహించి
కాయజుఁడు నేర్పు చేఁగూర్చెనో యనంగ
నిద్దపుఁ బసిండి నెత్తమ్మి మిద్దెనడుమ
మొలచిన నెలంత తలమిన్న నిలువు దనరె. 505

ద్విరుక్తికందము

క. నకనకని నడుము నక్కులు
చకచకల వెలార్చుతొడలు జక్కనితొగలన్
వికవికనగు తెలిగన్నులు
వికచ కమలవదన కొనరె వేడుక మీదన్. 506

క. తిలకంబు ములికి నాసాం
చలకాంచన శరగృహీత శార్ఙ్గంబునబొ
మ్మలకోపులవ్రేల్తెలి జ
ల్లు లనఁగఁ జెక్కులనగవు తళుకమరె రమకున్. 507

విభావనాలంకారము – అపూర్వప్రయోగము

సీ. ఒదవుఁబోనొక చక్కిఁ గదళికాస్తంభంబు
లాపయి నిసుము దిబ్బరిదిగాదె
మొలుచుఁ బో నొకమేరఁ దళుక దొంతరకర
ళ్లాపయి గుబ్బలు లరిదిగాదె
గలుగుఁబో నొకచెంతఁ గనకారవిందంబు
లాపయినిబిసమ్ము లరిదిగాదె

బుట్టుఁ బో నొక చోటఁ బున్నమచందురుఁ
డాపయి నిరు లుంట యరిదిగాదె

తే. ధాత్రిఁ జిత్రతపుష్పకోదండ నేతృ
నూతన విధాత సృజియించెనో యనంగఁ
గలికి యూరులు గటివళుల్ గబ్బిచనులు
కరములు భుజమ్ము లాస్యంబుఁ గబరియొప్పె. 508

కైశికీవృత్తి

చ. పెలుచగువీలు శ్రీలు గడు బేడస లాడ సలాము సేయు క
న్నులు దెగబారకెచ్చు జడ నున్దలిరాకు వెలార్చు మోవి చెం
డులవడిఁ జెండు గుబ్బల పటుత్వము నూరుల తీరుగాఁక వె
గ్గలపుబసిండిమైజిగి చొకారము నియ్యెలనాఁగ కేదగున్. 509

యతిభేదము

క. మారనరేంద్రుఁడు నెఱినూ
గారను బెనుబాము వెడలగాఁ దిగి నెదుటన్
జేరుపనగు నఱ పెట్టియ
సౌరునఁ బొక్కిలి దనర్చెఁ జంద్రాననకున్. 510

ఉ. ఆనునుఁగొప్పువ్రేఁకదన మాతెలిగన్నుల బెళ్కు సోయగం
బానగుమోము చొక్కటము నాబిగిగుబ్బల యుబ్బు నిబ్బరం
బానులిగౌను తిన్నదన మాకటి మిక్కుట మావినూత్న పా
దానుగతాబ్జరేఖలు నయారె యొయారికి దీనికే దగున్. 511

కైశికీవృత్తి

ఉ. సోఁకినఁ గగ్గుమేను నగు జొప్పున త్రెవ్వెడు గౌనుచంద న
ఱ్ఱాకులఁ బెట్టు నెమ్మొగము యారె యొయారపు బెళ్కుజూపుపెన్

జీఁకటి గప్పు కొప్పు తొలుచిందము చందముకంటమందమున్
వీఁకగ మచ్చరించి సరి నిక్కుచనుంగవ బొల్చె నింతికిన్. 512

సమాసాలంకారము

సీ. పలుచని యడుగులు పద్మవైఖరిఁ జెందె
నానన మబ్జవిఖ్యాతి నలరె
బెళుకు చూపులు మహోత్పల రీతిఁ జెన్నారెఁ
బొక్కిలి సారసస్ఫూర్తిఁ దనరె
బాహువులు బిసప్రభవకాంతిఁ జెలువొందెఁ
గన్నులు రాజీవ గణన నొనరె
లేఁ గౌను బుష్కర లీలచే రాణించెఁ
గంఠంబు జలజసంగతిఁ దనర్చెఁ

తే. గరము జిగిరూపు కమలాళి గరమి గాంచె
నలరుమేల్మంగ గనుక తత్ఫలము బొందె
గాన బొగడఁగ నెవ్వారికైన వశమె
కంటికింపుగఁ గంటి వాల్గంటి నిపుడు. 513

త్రిప్రాసయమకకందము

క. కుందమ్ములు పలుకుదురున
కుం దమ్ములు, తెలిగల తళుకుందమ్ములు మో
మందమ్ములు, నడుపులు బలు
మందమ్ములు, ములుకు లౌర మానిని చూపుల్. 514

ఉభయచిత్రశీసము

సీ. పడఁతి దేహము కుసుంభము నడంచుటయ కా
దువిద వక్షోజంబు లోటుపఱచు

రమణి పల్జిగి కోరకముల రాల్చుటయ కా
దింతి సిబ్బెపుగుబ్బ లెగరఁదోలు
వెలఁది నవ్వు గుళుచ్ఛము లదల్చుటయకాదు
మదిరాక్షి పాలిండ్లు చిదిమివైచుఁ
జెలియారు శైవాలములఁ గొట్టుటయకాదు
ముదితచన్నులు ఱాల మోఁదఁజేయు

తే. నవుర మధ్యమ వర్ణంబు దివియ నుత్త
రార్థకథితోక్తి కుపమలై యవియె మదిని
గోరి యెన్నెడుచోటుల కుంభ కోక
గుచ్ఛ శైలంబు లగుచు నిజేచ్ఛఁ దనరు. 515

ఆదియమకము – అపూర్వ ప్రయోగము

క. నలినమ్ముల నలినమ్ములఁ
జెలికేల్ నూగారు నడుపు చెలువము నగు వె
న్నెల మించుల నెలమించుల
నెలఁత నగవు మొగము మేని నిగనిగ దెగడున్. 516

శ్లేష పరికరాంకుర హేత్వర్థాంతరన్యాసాలంకార సంసృష్టిసీసము

సీ. ప్రతినచేఁ గృష్ణ సర్పమునుబట్టి శిఖండి
మలసి తమ్ములదాటి మధుపసమితి
పదిరి గొబ్బున విష్ణుపదమంటి విషదుండు
నీటమునిఁగి బైట నిలిచినాఁడు
మునుమున తారకల్ ముట్టి తమస్థితి
కడఁక సోమునిగొట్టి ఖలతముండు
నాజ్యార్ద్రతాస్ఫూర్తి నలరి చిలువ చాలు
బలిపీఠ మొనసి తప్పక భుజంగి

తే. సంపద లొసంగి వెండి దండింపసాఁగె
సర్వమును మిథ్యగా నెంచి చక్కనివని
త జలుజడతా నబద్ధ మూర్ధన్యబుద్ధ
మగుటను మలీమసుల కెందుఁ దగవు గాదె. 517

శ్లేషానుప్రాణి తానుమానయుక్త పరికరాలంకారము

సీ. హరిమధ్య పాలిండు లాగట్లు గాఁబోలు
గాకున్న శృంగార గరిమ దగునె
పొన్నారి కన్నెమ పూవిల్లు గాఁబోలు
గాకున్న మాధుర్యగతి గలుగునె
కొమ్మనుడి వనఃప్రియమ్ము గాఁబోలును
గాకున్నఁ బల్లవగ్రాహి యగునె
కమలాకరమ్ము లబ్జములు గాఁబోలును
గాకున్నఁ గంకణకాంతిఁ గనునె

తే. పటుకళానిధి గాఁబోలు పాపమోము
గానిచోఁ గౌముదీహరికాంక్షఁ బడునె
యలరు మించులు గాఁబోలును లతకూర
చూపు లటుగానిచోఁ గడి రూపు లగునె. 518

ఉభయ స్ఫురణము

సీ. కలికి కంఠము సొరు కలికి చూపుల బాఱు
కంబుజాలము జాలకంబు గేరుఁ
జెలువ కౌనుహోరంగు దెలిగన్నుల తెఱంగు
మృగరాజమును రాజమృగము నణఁచు
వెలఁది మొకము సొంపు వెలఁదివా తెఱకెంపు
రాజబింబము బింబరాజ మెనయు

బొలఁతి నెన్నడలాగు తళుకు కీల్జడబాగు
మునునాగమును నాగమును జయించు

తే. నాతి ముంగుఱుల కళుకు నగవు కులుకు
సారఘనమును ఘనసార సరణిమించు
ననుచుఁ దనమనమునఁ గను విన కలిదొర
కొండరాయుండు గొనియాడుచుండు నపుడు. 519

క. మును వనితలమున నిలిచిన
వనితను పొనపొనను జేరి వలపు సొలపునున్
గని వినయము నయభ్రియమును
మనసునఁ బెనఁగొనఁగఁ గనకమాలిక బలికెన్. 520

మధ్యమ యమక ద్వయఘటిత చరణసీసము

సీ. ఔనెలో నానాట నానాట నీవంటి
వనిత లివ్వనిత లివ్వనిని మెలఁగ
నీ వీశుప్రేమాన నేమాన నేజూచు
కలనమ్ము కలనమ్ము తెలివిగాదె
వలపు నీకును చలచ్చల దళాంచల దళా
రహిమాని రహిమాని బ్రబలమగునె
మరుఁ డేయు నిన్ను దామరలఁ దామరల పూ
వింట పూవింటను విడియఁదగునె

తే. సరవిగా రామగారామలర వెలసిన
పనులు నీవేళ నీవేల మనమునందు
దలఁచ వింతైన వింతైన దానఁ గాను
గనుక నాయాన నాయాన వినఁగదమ్మ. 521

త్రివర్ణ యమక వృత్తము

మ. రమణీ హీరమణీప్రభా పటలిఁ గేరంజాలు నీ దంతముల్
బ్రమదాదీ ప్రమదావళ ప్రతిభఁ బెంపంబూను నీ యానముల్
గమలా సత్కమలారుణ స్ఫురణవీఁకం గెల్చు నీహస్తముల్
సుమతీ శ్రీసుమ తీక్ష్ణగంధము వహించు న్నీతనూ వాసనల్. 522

అనుప్రాసవర్ణవృత్తి నియమవృత్తము

ఉ. కౌనుహొరంగు, చెక్కుల చొకాటపురంగు, నొయారమైన నె
మ్మేని మెఱుంగు, పల్కు నడిమించు మఱుంగు, మిటారి గుబ్బలం
దానికరంగు కస్తురి పయంట చెఱంగు జెలంగ నీవు డెం
దాన వరుం గుఱించు టది దైవ మెఱుంగుఁ గురంగలోచనా! 523

చ. తగునె నృపాలకన్యలకు దవ్వుల నవ్వుల పువ్వులాట లీ
వగలఁ జరింప నిందుఁదగవా మగువా మగవార లుండగా
మగుడి పురంబుఁజేరఁ జనుమా వినుమా యనుమానమేల నీ
సొగసు విలాస మందమును సొంపును నింపును బెంపుమీఱఁగన్. 524

త్రిదళయుక్త చతుర్థి ప్రాసార్ధ కందము

క. తారకముల గోరకముల
వారకముల కెల్లనెల్ల వారకము లిడున్
శ్రీరమణీ హీరమణీ
భారమణీయత్వదీయ పదనఖరంబుల్. 525

అపూర్వప్రయోగము

క. తమ్ముల ఘనవిద్రుమ జా
తమ్ముల విడికెంపు జిగి వితమ్ముల చివు ర

త్తమ్ముల వరలాక్షా జా
తమ్ముల నిరసించు నీ పదమ్ముల కాంతుల్. 526

క. అని యీ గతిని యొక నెపం
బున నా భామినికి మదిని బుట్టిన ప్రేమం
బును భయమును నడఁగు నటం
చును బలికెడు నట్టి సఖినిఁ జూచుచు నచటన్. 527

వృత్త కందగీత శ్లోక గోపనవచనము

వ. కొంత తడవుండి యంతట కలరవశుకీ శిఖావళ కలహంస రథాంగ భృంగ కహ్వ బలాకా కలకంఠి శారికాముఖ కలకల కలరవ కమనీయంబై మధూక మాలూర మహీరణాసహా మండూకపర్ణి మధుశిగ్రుమాలతీ మధూళికా మన్మథ మాతులుంగ మాకంద సమ్మార్జున మాధవీలతా కీరసహకార సహకార నారికేళ పూగ ఘనసార ఘనసారభూజమధ్య కుముదవనజాత వనజాత కుందబృందగళిత సుమధూళి సుమధూళి కలితమైన తత్సరోవర ప్రాంతంబునకుం జేరి, తారకాసుర హర గురుకంటె నసాధారణాధారణాధారధీర పారీణ విహరణుండై నయార్భవ ద్రుమాంతాపశక్తిహరణుండు, ప్రసృతి నయనన్గనుంగొని మోహంబున నిట్టట్టుఁ బోలేక, గుట్టువీడక నదరక, ధైర్యంబువదలకఁ దన మంత్రినింజూచి మదినొక తంత్రంబుఁ బన్ని, నిజసైన్యంబు దోడుకరమ్మని కర మ్మనిచియుండె; నంత నారామ యారామాభిరామ సహకార కోరకములం గోరక నమరాళినుత మరాళీ వరాళి రాజరాజీవ రాజన్మానసమాన సమాన సరోవరతీరంబున నొక్క బువ్వుటీరంబున నుండి యా హరిపై మోహంబున మన్మథతాప పరిపాకభరంబున వాడుదేర గూర్చున్న సమయంబున – 528

1. గోపన వంశస్థ వృత్తము

మధూక మూలూర – మహీరణా సహా
మండూక పర్ణీ – మధు శిగ్రుమాలతీ
మధూళికా మన్మథ మాతులుంగ
మా కంద సమ్మార్జునమాధవీలతా

2. గోపన కందము

కలరవశుకీ శిఖావళి
కలహంస రథాంగభృంగ – కహ్వబలాకా
కలకంఠశారికాముఖ
కలకల కలరవనితాంత – కమనీయంబై

3. గోపన గీతము

కీర సహకార సహకార – నారికేళ
పూగ ఘనసార ఘనసార – భూజమధ్య
కుముద వనజాత వనజాత – కుందబృంద
గళిత సమధూళి సమధూళి – కలితమైన

త్రిదళయుక్త కందము

క. అందపు జడ, గందపు మెడ,
మందపునడ, గలిమి కలిమి మగువను నేయన్
సందువగని, కందువగని
చెందు వఁగని కని, మరుండు జెలఁగుచుఁ గడకన్. 529

ఉ. సొద్దెపుఁదేఁటి తెక్కకొన సోఁకులచే రవళించు తమ్మిపూ
ముద్దెడ మావిసద్దఁడర మోదుగునేజయుఁ గల్వకేడెమున్

గద్దువలాను పూబొమిడికంబు దవిర్చిలుకొత్తుఁ దాల్చి తా
గద్దఱి చిల్కనెక్కి పిక కాకలికాహళి మ్రోయ డాయుచున్. 530

అపూర్వ ప్రయోగము

ఉ. పేర్చి కరంబు మచ్చరము బెంచటు పచ్చని వింటఁదేఁటి నా
రేర్చి రయమ్మునన్ మెఱయ నెక్కిడియందుఁ బ్రసూన బాణముల్
గూర్చి గరిన్ గడవ గుప్పలుగా గుఱినాతిఁజేసి పె
ల్లార్చి మెఱుంగ నాగమదిగాడఁగ నేయుచునుండె నయ్యెడన్. 531

ఆద్యంత రమణీయ దుర్ఘటానుప్రాసభాసిత కందము

క. కలకోమల కోకిలకో
టుల కొల్తలకో చిలుకనుడుల కోపులకో
పులకో దులకో తలకో
తలకొందల కొమ్మవిరిఁ బొదల కొమ్మలకో. 532

ఏకనియమత్ర్యక్షర యమక సంధానిత కందము

క. ఇలకోయిలకో బలుకొల
కుల కోరులకో యిగురులకోరుల వె
న్నెలకో నెలకో యళికో
పులకో పులకోత్కరంబు బొడమెన్ గొమకున్. 533

సీ. అరియయ్యె సారసాస్యకుఁ జక్రవాకంబు
పరభృతమయ్యెఁ గోపనకుఁ బికము
పుండరీకంబయ్యెఁ బొల తికి వెలిదమ్మి
గ్రహమయ్యె మహిళకుఁ దుహినకరుఁడు
పున్నాగమయ్యెఁ గర్పూరగంధికిఁ జొన్న
పగలయ్యె మగువకుఁ బ్రతిదినంబు

బర్హియయ్యెఁ బ్రవాళపదకు మయూరంబు
విషధరమయ్యెఁ దన్వికి ఘనంబు

తే. కుముదమయ్యెను దెలిగల్వ కుందరదకు
మానసాసియయె మరాళి మంజువాణి
కంగదంబయ్యెఁ గేయూర మళి చికురకుఁ
కాని చెఱకయ్యె నించు విల్మానవతికి. 534

విప్రలంభోదాహరణ సీసము

సీ. కమలాకరాంతర భ్రమణోరు మదశిలీ
ముఖములు పటుశిలీముఖములయ్యె
మలయాచలేంద్ర కోమల శీతవిహరణ
సురుచిరాశుగము లాశుగములయ్యెఁ
గాశ్మీరసాంకవ కస్తూరికాయుక్త
చందనశరములు శరములయ్యెఁ
జారు రంభాఘనసార కాండంబులు
నవఘనసార కాండంబులయ్యె

తే. ఫలరసములాను చిలుకలు చిలుకలయ్యె
నమిత వాలమ్ము లొఱపు వాలమ్ములయ్యె
విరహమున నేఁగు నింతికి విశ్వమంత
నతనుమారపంజరం బనఁగఁ బరఁగె. 535

ఉద్దీపన విభావైకనియమ దుర్ఘటన చరణసీసము

సీ. కలహంస రత్నంబు కాదంబమయ్యెను
బొగరుమించిన శుకంబు చిలుకయయ్యె
హిమవారి యదిక శైత్యమ గుణంబయ్యెను
బగటువా కోయిల పత్రియయ్యె

విడిమించు గొరవంక విశిఖాగ్రమయ్యెను
రేకనెత్తమ్మి నాళీకమయ్యె
బలితంపు నల్లమొగులు ఖగం బయ్యెను
దళుకు నెత్తమ్మి పతంగమయ్యెఁ

తే. దీరుఁగల పావురంబు లకోరియయ్యె
మ్రోలఁ గనుపట్టు నలగోల గోలయయ్యె
విరహ పరితాపభరమున వేఁగు కొమకు
భువనమంతయు మరునంపపొదిఁగఁ దోచె. 536

తే. తోఁచి చూపులఁ జెలులను జూచి చూచి
క్రమ్ము కన్నీరుఁ గొనగోరఁ జిమ్మి చిమ్మి
తలఁచి వెన్నునిఁ దనమదిఁ దలఁచి తలఁచి
నొగులు మిగులను వగలను బొగలి పొగలి. 537

అపూర్వ ప్రయోగము

క. ఫుల్లార వింద లోచనఁ
బల్లవపాణులు మనోజ్ఞభాష లలరనా
యల్లక పరితాపంబునఁ
దల్లడఁ బడఁగాంచి మఱియుఁ దలఁచుచు మదిలోన్. 538

శా. రామన్ గూడుక మేమువేడుకలు మీఱ న్మున్వనాంతాళికై
పోమో పువ్వులఁ గోయమో సరసి నంబు క్రీడఁ గావింపమో
రామోక్రమ్మరి వెన్నుఁ డిచ్చటికినై రానేల నేఁడీక్రియన్
బ్రేమంజూడఁగనేల బాలననుచున్ బ్రీతిన్ సఖీరత్నముల్. 539

క. నీవింత దాఁకనెన్నడు
నీవింత నెఱుఁగకుండి నేఁడిపు డకటా

నీవింత వగలఁ బొగలఁగ
నీవింతలు నృపతివిన్న నేమను మనలన్. 540

యమకము

క. పాయము బాలికలకు నన
పాయముగాదమ్మ వలపుఁ బసచే నీకున్
నాయమ్మ యిట్టి బుద్దులు
నాయమ్మా విన్నవారు నగరే జగతిన్. 541

మధ్యమచరణ యమకసీసము

సీ. ఈవని నిటులుండనేటికి నేటికిఁ
గ్రమ్మరుమనుచనఁ గానవైతి
వల్ల నాజలకేళి నాడనేవాడనే
యెరుఁగించుకీలేమి యెరుగవైతి
రమ్ము నామాట గైకొమ్మనే కొమ్మ నేఁ
జెప్పిన యటులను జేయవైతి
చూడవద్దనుచు నీతోడనే తోడనేఁ
బలికినయదియును దెలియవైతి

తే. వకట నిఁక నిన్ను నేరమేమైన నెంచి
బలుకు టదియెల్ల *గతజలబంధనంబు*
గాన నెటులైన మా నేర్పుకలిమి బలిమి
తాపమెడలింతు మిపుడింత దలఁకకమ్మ. 542

సీ. మాలతీలతికాంగి మధుపరాగంబన్న
ననుపయోగంబని యాడఁదగునె
వరపల్లవాధర వాపికావళి యన్న
నదియ నది యవాహితమని యాడదగునె

కృష్ణాహినిభవేణి కేతకి యనినంత
నదియుక్తమని పోనాడ దగునె
కమలాస్య చంద్రఖండ మనిన యంతన
నది యేకమనుచుఁ బోనాడఁ దగునె

తే. యన్నుదణమిన్న నీకింత వెన్ననెదల
వేఱు సేయుచు మామాట మీఱితేని
దెలియ మధుపిక కేకి చంద్రులకు నీకు
వైర మొదవును నీ పేరుఁ బేరుకొనిన. 543

ఉ. బోటి విచారమేల మముబోటి సఖీమణు లుండ నీకు నో
పాటలగంధి యాటలును బాటలు మాని వియోగజాతమౌ
హాటకమేల కాంతిజిత హాటక పెద్దల చాలుకన్నె వే
నాటను మారుతూపు లెదనాటను మోహము బెంపఁ జెల్లునే. 544

క. ఇన్నాళ్లను విరహిణులగు
గన్నెలఁ గని నగెడు నీవు ఘనతవిరహ వా
రాన్నిధిఁ బొఱలఁగ నగరే
యన్నెలఁతలు నీకు నాయ మగునే యనుచున్. 545

క. అందలి సుమకుంజము దిగు
వం దవిరుల సెజ్జ నునిచి వనితలు చెలి కిం
పొందఁ నెద గందమిడు తఱిఁ
దెందెగపైఁ బైని పూలతేనియ గురిసెన్. 546

ఉత్ప్రేక్షాలంకారము

చ. మెలఁత యురస్థలంబుపయి మెత్తిన గందపుఁ బూవుఁదేనెకై
యళియటు వ్రాలఁ దత్పదము లందు మునింగినఁ దాపవహ్ని వె
గ్గలమున గట్టిగా నెగయ గ్రక్కున ఱెక్కలు విచ్చి యొప్పెఁ బూ
విలుతుని తూపు వీఁపునను వెళ్లగఁ జిక్కిన పింజయో యనన్. 547

ముద్రాలంకారయుక్త తద్గుణాలంకారము

ఉ. ఏమని యెంచవచ్చుఁ బ్రసవేషు శరాసన తాపవేదనన్
వేమఱుఁ గుందుచో సఖులు వేగఁ బ్రపుల్ల సరోజమాలికా
స్తోమము మేనఁ దాల్ప నవితోడనె కంది విచిత్రభంగియై
భామ యురోజసీమఁ గనుపట్టెను నుత్పలమాలికాకృతిన్. 548

క. వనమున నిట్టివిధంబున
వనితకు నుపచారవిధులు వలన నొకింతై
నను శమియింపక విరహము
ఘనమగుటయుఁ జూచి యపుడు కాంతాజనముల్. 549

చ. తలిరుల నొత్తుచున్ మిగుల దట్టముగాఁగ పురంబొకింతమైఁ
గలయఁగఁ జల్లుచున్ మఱియుఁ గన్నుల గొజ్జఁగి నీటఁదోయుచున్
గలికి పదంబులం గరయుగంబులఁ బుప్పొడి మెత్తుచున్ గడున్
జెలు లుపచారముల్ వరుస జేయునెడన్ మలయానిలుం డొగిన్. 550

క. వడజల్లుగ జిలుఁగుంబా
వడ జల్లగ విసరునంత వనితకు మిగులన్
వడియైన తాపమెంతే
వడియైనను నిల్వలేక వగఁ గుందు తఱిన్. 551

ముద్రాలంకారము – త్రిపుట – మానినీవృత్తము

మానిని

నిబ్బరమైనది నెక్కొను వేదన నిల్పఁ దలంపుచు నేర్పులచే
నబ్బుర మంద రయాన కొనర్చిన వన్నియు నిష్పల మౌచునుబో
నుబ్బినకాఁకకు నోర్వక ఱెప్ప లబొయ్యన వ్రాల్చుచునుస్సురనన్
గబ్బిసఖుల్ తటకాపడి మానినిఁ గన్గొని పల్కిరి కర్జముగాన్. 552

ఆర్తి

ఉ. కాఁక శమింపఁ జేతుమనఁగాఁ గలకంఠరవంబు వీనులన్
సోఁకిన గుందెగాడ్పుమెయిఁజొచ్చుట గొందల మందె నంతలో
వ్రేఁకపుఁ జిల్క పల్కువడి వేఁడిమి రాయిడి నొందెమారు న
ఖ్ఖాఁకలఁ జెందెనెట్లు చెలియన్ వడజేర్చెదమంచు నెంచుచున్. 553

సీ. వనితకన్గవ నొత్తి వైచిన గలువపైఁ
గరమాని రేఱేని యురువు గందె
మగువ చేనిడి త్రోయు చిగురాని నాలుక
పొక్కపస్వరమునఁ బొగలెఁ బికము
పడఁతి యంఘ్రులనుంచి కడకుఁ ద్రోచిన తమ్మి
విరిసోఁకి సుడివడి తిరిగెఁ బవన
ముపిద చఁటనుఁ జేర్చి యవలఁబో మీటిన
సుమగుచ్ఛముల వ్రాలి కమలెఁ దేఁటి

తే. భామ బాహుల నిల్పి త్రోఁబడిన తూఁడుఁ
గమిచి రాయంచ పద్మాకరమున దుమికె
వేగఁ గపురపుహారంబు విరియబాఱె
వెలఁది నెమ్మేని విరహాగ్నివేఁడి ననుచు. 554

అత్యుక్త్యలంకారము

చ. కొలని కెలంకునన్ జెలులు కోమలి నిల్పిన మేనికాఁకచే
సలసలఁగాఁగె నీళ్లు జలజంబులు స్రుక్కెను దానఁ జిక్కితేఁ
టులు మొఱఁ బెట్టుచున్ గమలె దుక్కెబిసంబులు వ్రీలెఁ బత్రముల్
గలువలు వాఁడెఁ బుప్పొడులు కగ్గెఁ దొలంగెను జక్రవాకముల్.
555

అనుప్రాసవచనము

వ. ఇవ్విధంబున నక్కాంతాతిలకంబు భుజంగ గ్రామణి గ్రావరా డవలోకనజాత విరహభర సంచలిత మానసయై, వళక్షిక్షు కోదండ మాధురీ ధురీణత్వ సంబంధ బంధుర గంధాంధ పుష్పంధయ స్తనంధయ శింజినీ మంజు ఝంకార ఠంకార గంభీర దర్ప కందర్ప కర విముక్తాసార సారస నారాచ దారాక్షతలంబుల వలనను, అనుదిన విరహిణీ లోకభీకర శుక పిక శారికా నికర కలకలరవంబుల వలనను, యావలి యావలి యావలిక శిఖావళావళికి, నఖు లవలాళవళికి నల్లనల్లన నుల్లంబు డిల్లజెడి తల్లడమంది యప్పల్లవాధరి యొల్లంబోయి బరవశత్వంబునం గుందియున్న సమయంబున. 556

సీ. చక్రస్తనియటంచు జగడించకు శశాంకు
గురుతమో వేణి యీ కుందరదన
మధురాధర యటంచు మట్టు మీఱకు తేఁటి
చంపకనాస యీ జలజవదన
బిసబాహయని మారు మసలకు రాయంచ
జలధరచికుర యీ కలువకంటి
వల్లవకరయని త్రుళ్లకు కోయిల
శ్రీరామమూర్తి యీ కీరవాణి

తే. వదనకుంతల యాన సుస్వర సఖిత్వ
మొనసి యుండుట కతన మీకిత వొనర్చు
ననుచు నళిచంద్ర పరభృత హంసములకు
భయము నయమును దెలియఁగఁ బలికి మఱియు. 557

దైన్యము – చతుర్దశానుప్రాస ఘటిత చరణసీసము

సీ. అందమా లావణ్యకందమా యేచుట
చందమా పున్నమ చందమామ!

వైరమా ఫలసారహారమా వాచాల
కీరమా యీదారిబీరమూనఁ
గోపమా కృతవేణికోపమా సముదితా
టోపమాఁ కేకీకలాప మార్ప
నీతమా మలయాద్రి జాతమా సితమరు
జ్ఞాతమా నీమేలు సేఁత మాన

తే. సదనకదనోగ్రమదన యున్మదనమదన
సదన సదనారతాతత శరశరవ్య
కరణసముచితభావనిగాఢదాహ
వతికి నతి కిలకించితవతికి నలుగ. 558

రోషము – అపూర్వము

క. జుణుఁగకురా మదనా మా
యణుమధ్యను సామి యేలినంతనె నీపొం
గణఁగుటకుఁ దుంటవిల్లురు
వణఁచుచుఁ బిప్పిగను నేలపాల్ సేయింతున్. 559

తృతీయ చతుర్థ చరణాపూర్వ ప్రయోగము

క. అని చతురవచన రచనల
ననవిల్తుని నతనిబలము నగి సఖియౌ కాం
చనమాలిక నాంచారును
గని భయ మణఁగింపఁ దలచి కడకఁ దలిర్పన్. 560

కావ్యలింగాలంకారము

చ. మనసిజుఁ డంబకత్రయము మాటికి ముజ్జగమున్ జయింపఁగాఁ
బనిచి తదీయ శేషమగు బాణయుగంబున నిన్ననేయఁగా

ననువుఁ దలంచు నంతను నిశాధిపుఁ డొక్కటి భానుఁ డొక్కటిన్
బనివడి మొక్కఁబుచ్చి రల భావజుఢాకకు నేలఁజింతిలన్. 561

వక్రోక్తి

సీ. వనజాయతాక్షి వీరినిఁ గూర్చి భయమేల
నంగహీనుఁ డుమరుఁ డదియుఁగాక
గొదవెన్నఁగాఁ బుట్టు గ్రుడ్డులు కీరముల్
పెంపుడుగున్నలు పికకులములు
మధుపాన విభ్రమోన్మత్తముల్ తుమ్మెదల్
కోకాభియాతి దోషాకరుండు
మిగుల నాకులతను మీఱు నమ్మాధవుం
డలసాలసుఁడు దక్షిణానిలుండు

తే. ధాత భళి *'యధారాజా తథాప్రజా'* య
టన్నది ధరిత్రి నిజముగా మున్నుఁ దెలుప
దొరను బంట్లను దగఁ గూర్చె దొరయ ననుచుఁ
జతుర వాక్కులఁ బలుకుచు నతివఁ జూచి. 562

అపూర్వ ప్రయోగము

ఉ. అక్కట యేలపోయితిమి యావనకేళికిఁ బోయి యున్నచోఁ
బొక్కిడి వేంకటాచలవిభుండపు డేటికి వచ్చె వచ్చెఁ బో
నిక్కలకంఠి జీచ్చవడి యెందుకు దప్పకఁ జూచె జూచినన్
జక్కెరవింటివాఁ డదియ సందుగఁ దూపుల నేయ నాయమే. 563

తే. ఇట్టి వృత్తాంత మవనీశుఁ డెఱిఁగెనేని
మనల నేమని యెంచునో యని తలంచి
యేమి సేయంగఁ గలవార మెద్ది యుపమ
యేది తెఱఁగంచుఁ దమలోన నెంచుచుండ. 564

శబ్దపునరుక్తి త్రిస్తబక క్రమాలంకారసీసము

సీ. గోధర గోధర గోధర ప్రౌఢిమ
బాణబాణప సుమబాణ మహిమ
నాగారి నాగారి నాగారి విస్ఫూర్తి
కృష్ణ కృష్ణాధిప కృష్ణగరిమ
హరిభవ హరిభవ హరిభవ ప్రఖ్యాతి
రాజ రాజారీతి రాజరీతి
నగవిభు నగవిభు నగవిభు స్థితిలీల
వనపతి వనపతి వనపతిగతి

తే. ధీవిభవ దాన కవన భూతి తను బలజ
వ గతిశౌర్య సత్యావన వచననీతి
భక్తిధనచాపగాన భాభరణధృతి జ
యస్థితవిలాసముల గెల్చు నభ్రనృపుఁడు 565

గూఢషష్ఠిసీసము

సీ. బలభూతిశాంతి రూపవితీర్ణ రణరూఢి
మరుదీశ్వరకుమార మణిరుచిఁదగి
పటుమతి జవకీర్తి భాశ్రీదయాప్రౌఢి
కవిరాజసన్మాన గరిమగెలిచి
ధర్మగాన జయసంధాయాన గుణవృత్తి
నరరాజ రఘురామ హరిభృతి నగి
ధర్మధృతి శుచితా ధామ వాక్స్థితి రీతి
గోధర గాంగేయ గురుగతిఁగని

తే. బ్రబలు నతఁడతులిత తతరభస భయద
పరుషవిలయ సమయ పురహర కరధృత

డమరు ధమడమ రవసమసమర విజయ
పటహ నినదోగ్రుఁ డాకాశపార్థివుండు. 566

అపూర్వ ప్రయోగము

సీ. ఆధరాధీశ్వరుఁ డట వధూసహితుఁడై
చల్లవేళల విలాసంబు మీఱ
జనుదెంచి తనకూర్మి తనయ యున్నవిధంబు
గళవళమందు దొయ్యలులఁజూచి
యిదియేమి వృత్తాంత మెఱుఁగఁ బల్కరె నావు
డతిభీతచిత్తులై యనిరి చెలియ
లొలపక్షమింతలే కోదేవమునుపటి
వలె బాళివనకేళి సలుపఁబోవ

తే. నచటి కౌకడేగ వచ్చె నేమందఱమును
దఱిమిపట్టితి మపు డొకదండనాథుఁ
డాదటను వచ్చి తనశౌరి దనుచు నతని
కులము రూపంబు గుణమును దెలియఁబలికె. 567

సీ. ఒకదక్షిణాక్షిసూర్యునికిఁ బాలుగ నొక్క
డాకన్ను చంద్రున కాకరముగ
నొకచేయి చక్ర మెండకు బిడారుగ నొక్క
చేసంకు వెన్నెల చికిలి గూర్ప
నొకయంఘ్రి గగనగంగకు ఖళూరికనొక్క
యడుగు వేదములకు విడిదిఁజూప
నొకపుట్టువడుగు నాజ్ఞకు తక్కువుగ నొక్క
యవతార మఖిలంబు నాక్రమింప

తే. నొకమతి సురుల రక్షింప నొక్క తలఁప
సురుల శిక్షింప నొకదయ హరునిఁ బెనుప
నొక్కకృప నరునిఁ గావఁ బెల్లుల్లసిల్ల
పల్లు వాల్జెల్లు ఱాగట్టు పట్టు దిట్ట. 568

క. అతఁడఁటఁ తిరుపతికెల్లను
బతియట గరుఁడాఖ్య గోత్రపాలనుఁ డఁటఁ నీ
క్షితి వేంకటేశ్వరుండన
నుతి కెక్కినవాఁడ టంచు* నుడువుట నెంచున్. 569

అపూర్వ ప్రయోగము

క. ఆవే ళచటికి శేష
గ్రావనికాయుఁ డరుదేర రమణతని గనెన్
భూవర యది మొదలీ చెలి
యీవిధమున నున్న దనుచు నెంతయు మఱియున్. 570

దశావస్థలు – అపూర్వ ప్రయోగము

సీ. కనినంతఁ దలిరె రాకాచంద్రబిఁబాస్య
చింతించఁ దొడఁగె రాజీవనయన
కఱుదలు మాని సంకల్పించెఁ గలకంఠి
యెద విలపించెన న్నుదలమిన్న
లేశంబు నిద్దురలేక యుండె లతాంగి
యంగదచే డస్సె నలరుఁబోఁడి
చక్కటిఁ బుయిలోటిఁ దక్కె జక్కవచంటి
చేర నుంకించెఁ గర్పూరగంధి

* మిగులగ – పూర్వముద్రిత పాఠం – గణభంగం

తే. మోహమున సొమ్మసిల్లె నంభోజవదన
వరుస నీ తొమ్మిది యవస్థ లరసి యిప్పు
డలరుమేలు మంగమ యని పలికినంత
మదిని వెఱఁగంది ముదమంది మమతఁ జెంది. 571

షోడశరాజయుక్త కందము – మరుత్ అని విచిత్ర ప్రయోగము

క. భువి భరత భగీరథ భా
ర్గవ మాంధా త్రంబరీష రంతి శిబి సుహో
త్రవిభు దిలీప మరు ద్రా
ఘవ పృథ్వంగ శశిబిందు గయ నహుషు లనన్. 572

వ. మీఱిన యీనారాయణవనపాలకుండు మున్ను ముక్కంటిచేత విన్నవాఁడు గావునఁ దనముద్దుకూఁతురి మనోభిలాషంబునకు ననుకూల సంభ్రమాయత్తంబైన చిత్తంబునఁ దేజరిల్లి తల్లీలోద్యాన వనపద్మ సరోవరప్రాంతకేళీ సౌధాంతరంబునఁ బుత్రికారత్నంబు నుండ నియమించె నంతట. 573

అశ్రువు

ఉ. చూచి విరాళి జాలిఁ బడుచున్ బడుచున్ వగఁ బూపపాయపున్
రాచమిటారి తాల్మి వలరాచకటారికి నగ్గమౌటచే
లోచవి జిక్కి సారసవిలోచనముల్ ముకుళించి మెల్లనే
లేచుఁ బడున్ గలంగుఁ దరళీకృత బాష్పముఖారవిందయై. 574

మోహము

సీ. తరుణి యంతటనుండి తాపంబుచే మాట
లాడదు జెలులతో నాడఁ బోదు

గతి వేడఁ దొల్లింటిగతి వీణ మేళంబు
సేయదు బ్రేమఁ గైసేయఁ బోదు
సకియలు సంగీత సాహిత్య రీతులఁ
జదువఁగా వినదు దాఁ జదువఁ బోదు
సరస పదార్థముల్ సరవి జిహ్వాను రుచిఁ
గొనదు మోదంబును గొనఁగఁ బోదు

తే. ముకుర మంటదు గిన్నెర ముట్టఁ బోదు
బూలు దాల్పదు గంధంబుఁ బూయఁ బోదు
వీడెమును సేయ దొరులను జూడఁబోదు
విరహపరితాపభరమున వేఁగుచుండి. 575

ముద్రాలుప్తోపమా రూపకాతిశయోక్తి హేతూపమ రూపక సందేహ సంకర యథాసంఖ్యస్మృతి మత్ప్రత్యనీకయుక్త హేత్వాలంకారము

సీ. గోపికా కోపనాటోప భాగభిరామ
గ్రీష్మర్తు మిహిరభా భీష్మధామ
యాతపోద్ధారి మహాకౌస్తుభ సువక్ష
ఖల విదుంతుద శిరోదళన చక్ర
సాంకవ మృగమద పంకమేచకదేహ
ఫాలాక్ష సన్నుత పదసరోజ
యాదిమకుంభీనసానల్పతల్పక
యతులిత వజ్రహస్తానుజన్మ

తే. యను చెలికరాక్షి వచనముఖానిలములు
గాంచి కిసలయోత్పల శుక గంధపవన
ములఁ దలచి మధు విధు మార మలయములును
దనదు గన్నులఁ గట్టిన దారినుండి. 576

మంత్రవర్ణన వచనము

వ. ఆసమయంబున నిజకీర్తి ప్రకాశకరుండైన యాకాశరాజు నిఖిలతంత్ర ప్రవీణులగు మంత్రులం బిలిపించి దొలుత బుడుతనెలఁ దాలుపు ముదల పాలించిన తెఱంగెఱింగించి తమ్మికంటికిఁ గూఁతు నొసంగ సంగతంబేయని నా లోకనాయకుని కిచ్చుటకన్న నెన్నభాగ్యంబున్నదేయని యా ధీమంతులగు మంత్రులు మంతుకెక్కఁ బలికిన నానంద తరంగితాంతరంగుడైం, కులరూపగుణ విద్యా ధన బలరాజ్య తపంబు లనియెడు నష్టమదంబుల నహంకరింపక, శైవ వైష్ణవ శాక్త గాణాపత్య సౌర స్కాందంబులను షడ్దర్శన సముండై మీఱి, బ్రహ్మాండ విష్ణు బ్రహ్మ నారదీయ మార్కండేయ వామ నాగ్నేయ గారుడ భవిష్యద్భాగవత స్కాంద మాత్స్యలైంగ కౌర్మ వాయు పాద్మ వారాహ బ్రహ్మకైవ ర్తాష్టాదశపురాణ పారీణులైన మౌహూర్తికుల రావించి తద్వధూవరుల కానుకూల్యంబుగా నుభయ బలవచ్ఛుభముహూర్తంబు నిశ్చయంబు సేయించి, తత్కల్యాణ మహోత్సవమునకు జిరతనూర శృంగారవనంబలంకారంబు గావించి, దాను చిఱుత నూరక నొసంగం దలంచి, చతురంగబల సమేతుండై, తద్వనప్రాతంబున కవి బుధ గురు సేనామధ్యంబున, కవి బుధ గురు తారకానికరభాగంబున వెలుంగెడు రేవెలుంగు చందంబున నందంబుగానున్న భాస్వర కార్తస్వరగిరి పరివృఢధీరుని, నిజభుజ ప్రతాప దీపిత సమర వీరోధీరుని, హృదయ ముదయ దయోదయ పోషితా శేషధీరుని, శరధిశరపరిహృత శరధీరుని, పాలితనిరవధీరుని, సర్వగీర్వాణ క్రియమాణ స్వస్వలోక సంత్రావిధీరుని, ధీరుని, కింకరీకృతవానరుని, రక్షిత నరుని, నిరంతరగానకృద్గంధర్వ కిన్నరుని, భక్షితదావవైశ్వానరుని, రైపమానాభిదా నిదాన నిశాతచక్రుని, నిజకీర్తి పరిపూరిత దిశాచక్రుని, నూరీకృత తొండమాన్ చక్రవర్త్యాది భక్తసాత్కృత వైభవుని, అతులిత ప్రాభవుని, మురాసురహరుని, మైత్రీకృతహరుని, డాలెచ్చగండ్రగొడ్డంటబల్

చిక్కటా రెక్కటిని నుక్కడంచి వింంచిన మందరాగధరుని, యమందరాగంబునంగని యాసచే వెదకు దివ్యౌషధరాజంబు ముంగలం గనుపట్టిన తెఱంగున మదంగంబుఁ బావనంబుసేయ దీనులపాలిటి పెన్నిధివలె సన్నిధిం జేసితిరి, కర్తుమకర్తు మన్యథాకర్తు మతిసమర్థులైన దేవర తిరువడిగళు గొలిచిన దొరనై యోష్మాకీన వాల్లభ్య పరిలభ్య సౌఖ్యంబుఁజెంద నుర్వర వరనైపుణ్యంబునం బుణ్యంబుగా నెలఁతమే లెదుమే లెదుగ బడనీక నొక నిమేషంబున శోభన మిషోన్మేషంబున మీనమేషంబు లెంచక జకచకితమేచక వికచక రుచి నిచయంబుఁ గమిచి బ్రచురమగు శుచివిచికిల ఘుమఘుమ ద్గంధ బంధురోత్తమాంగంబుఁ దదరుణ తరుణ చరణ నాళీకంబు సోఁక జాగిడక జాఁగి, యర్ఘ్యపాద్యాదులం బూజించి, వరభక్తిచే దేవరకు మత్పుత్రిక నాహూయ కన్యాదానంబు నిదానంబుగా నొసంగెద నితోధిక భాగ్యంబు వేఱె యేమున్నదని యాత్మావచ్ఛిన్నతావకీనావతారంబులు గణియింప నాతరంబె, పాణిగ్రహణంబు నంగీకరింపవలయు, భవదీయ చిత్తంబె తెఱంగై యున్న యదియోగాని *'శుభస్య శీఘ్రంబు'* అన్నవిధంబున నిక్కార్యంబునకుఁ దామసంబు సేయక విచ్చేయ వలయునని సూచన యొనర్చి నచ్చిన ప్రేమ నిలిచిన నృపపుంగవునకు హృదయంగమంబుగా సమంచిత సుభాషితంబుల, మంచిది, మిగులసంతోష మాయెనని, రామేయామేయ సౌందర్యుండగు గోవిందుండు గజారూఢుఁడై, ముంగల నూఁదుట మీఁటుట, వ్రేయుట, కీయుట, కంచుపైకం, బాలావంబులను పంచమహావాద్యంబులతో ననుకరించి భూరిభేరీభాంకారంబులు భోరుకలంగ, సకల బిరుద ధ్వజంబులు జెలంగ, వందిమాగధ కైవారంబు లుప్పతిలంగఁ, దత్పురజనులు సేసలు జల్లంగఁ, జందనాగరు గురుసాంబ్రాణి ధూపము లిరుగడలఁ బ్రబలంగదొలగఁ ద్రోయరాని తన నలువగు నలువగల బలగంబులతోఁ గదలివచ్చునప్పు డప్పుడమి తేఁ

డీరేడులోకములు కడుపునఁగడపున నేరేడుబండు తీరుమేనున జొక్కపుఁ జక్కెరమొక్కు తెక్క పక్కెర పక్కి నొక్కు చక్కని మొక్కలిఁ గన్న వెన్నునిఁ గూర్చి మున్నుగాఁ దత్పద్మసరోవరంబు మహిమఁ దేటపడ విన్నపంబు సేయంగడంగె, మాతాపితృగురుదేవ వేదబ్రాహ్మణనిందకులును, దేవతా బ్రాహ్మణ ద్రవ్యాపహారకులును, మధుపానోన్మత్తమత్తకాశినీ మధురాధర పానం బొనర్చు దుష్కాముకులును, గోబ్రాహ్మణ బాలక స్త్రీహింసకులును, సాధుశీలయు యౌవనయునైన కులసతినిం బాసి కేళినిదారోదార వ్యాపారంబున నపారంబుగా వారాంగనా సంగమం బపేక్షించు వారును, లజ్జ యుజ్జగించి మగని కనుమొఱఁగి పెఱమగనిఁ దగులు మగువలును, బాలకుల సొమ్ము లొడుచువారును, దేవాలయ మఠప్రాకార తటాక వన ఘాతుకులును, అన్నవిక్రయులును దుర్దానప్రతిగ్రాహకులును, యెఱుఁగని ప్రాయశ్చిత్త విధు లేర్పరుచువారును, కొండీఁడును, కొండియంబు వినుతతండును, గరదుండును, గృహదాహకుండును, తన జీవనంబుకై పరులకార్యంబుఁ జెఱచునతండును, ఘనుల యందు గుణంబులు మాని యీషద్దోషంబులు బ్రకటనంబు సేయువారును, పైతృకంబు విడిచిన యతండును, నమ్మి గొలిచినవారిఁ గికురించి గ్రాసంబు లివ్వక వెలయు దుష్ప్రభుండును, స్వామిద్రోహియును, విశ్వాసఘాతుకుండును, వంచకుండును, లక్షణలక్ష్యరాహిత్య కవితానిబంధన ధవులగు కుకవులును, నేదొక నిమిత్తంబున నీ పద్మసరోవరంబున నిలవరంబున నొక్కపరి తానం బొనరించినఁ దత్పాపంబుల నెల్ల బాపఁగల దిష్టముదిష్టమీ మహిమ నుతిసేయఁ గలరసజ్ఞయనిన విని నిజతీర్థ నిమజ్జనాగత సజ్జన నభోభువ ద్దరిద్రతావిద్రాణంబును సౌఖ్య సమాచక్ర సాన్విత జంతు సంతాన కలకలోన్నిద్రాణంబును, తామరసిక దామ రసికాభ్యుదయా దరిద్రాణంబును, పయోరిరంసాయాత దేవకామినీ కుచకుంకుమ పంక ముద్రాణంబును, సమ్మత తపః ఫుల్ల హల్లకారుణారుణ ప్రభావిద్రావిత సమీపవనాంతరాధ్వ

కరణాంధకారంబును సంతత వసంత శ్రీజరీగృహ్యమాణామిత సితాబ్జ ప్రకారంబును, అగాధాధర ప్రదేశ పంకమాశబ్దికద్విరేఫజాజాయమాన ఝంకారంబును, చక్ర చంక్రమణ వర్తులాకారంబును, దురితవ్యవహారికై కాగారిక శరణ్యారణ్య నిసాధ్వసకారణ శ్రమ యుతాధ్వనీన జరీజృంభ్యమాణ నిష్టాప ముష్టింధయ సమీచీన వాచీన బాలపవ మానంబును, పశ్యల్లలాట జేగీయమాన నూన చరీదృశ్యమానంబును, ప్రతి ఫలిత గతాగత గంధర్వ విమాన రారజ్యమానంబును యోజనాయల మానంబును, చకాసత్కల్లోల హల్లీసక హల్లోహల తమసారంబును పరివసన్మద యుక్తకోకసార సంసారంబును, కేవల శేవల విభానిరస్తమ సారంబును, వారి మధురతాజిత సుధాసారంబును, నిరవత్కైరవ ప్రసారంబును, విధుకాంత కాంత సోపాన వికాసారంబును, నిరంతర పారదృశ్య విజఠి హృద్విసారంబును, మానసరసంసారంబును, నగు నాకాసారంబు దరిసి క్రిక్కిరిసిన సొంపున మెఱసి కరినిడిగ్గి హరియందు మంగళస్నానం బొనరించి చెంతనున్న నాప్త మంత్రనింగనుంగొనిన, స్వామి చిత్తంబెఱింగి తత్పావనుండయి, యాదండనాధాధ్యంభ విష్ణుండు విష్ణువు నలంకరించ నుద్యోగించి యంత. 577

- అలుమేలుమంగ వేంకటేశ్వరుల కల్యాణవైభవము -

క. క్రొవ్వాడి నఖంబులచే
దువ్వి హొయ లీఱవైచు తోరపుసికపై
జవ్వాజి తావిగట్టిన
పువ్వులసరుల తడు జుట్టి భుగభుగ వలువన్. 578

ఉపమోత్ప్రేక్షసాంకర్యము

సీ. తూర్పుగుబ్బలి మీదఁ దోఁచిన రవి భాతి
డాలీను బురుసా రుమాలుఁ గట్టి

కాటుకకొండపైఁ గప్పు లేయెండనాఁ
గటితటిఁ గాంచన పటముఁ జుట్టి
వదనసౌందర్యార్ణవస్ఫురన్మకరలీ
లల నఁగ మకరకుండలము లునిచి
కరుణారసంబు సాక్షాత్కార మయిన క
రణి మేన కుంకుమ రస మలంది

తే. దీక్ష జేసెను భక్తి సంరక్ష కనఁగఁ
గరము నందునఁ బూనిచి కంకణంబు
శివుఁడు జాబిల్లి రేఖఁ దాల్చిన విధాన
ఫాలమున ముంచి ముత్యాల బాసికంబు. 579

క. తొలుఁదొలుత నిలువు టద్దము
నెలకొన నిడి యెదుట వెన్నునికిఁ గస్తూరీ
తిలక మళికమునఁ దీర్చె
న్నలవడ శృంగారరస మహత్వం బనఁగన్. 580

క. ఈ రీతి మంత్రిచంద్రుఁడు
కూరిమిచే హరిని పెండ్లికొమరునిగా శృం
గారించిన నప్పట్టున
ధీరుం డాకాశరాజు తేజం బెసఁగన్. 581

సీ. రంగు మీఱిన యపరంజి గోడల చేత
మిన్న కుంకుమపువ్వు దిన్నియలును
జిలువమేపరి పచ్చపలకల చేతను
దొగసూడు ఱాజిగి దూలములును
విడి మగఱాల చెక్కడపు బోదెల చేత
బలు కప్పుఱాల కంబముల గములఁ

దమ్మి మానికపు సంతన పట్టియలచేతఁ
జొక్కపు ముత్తెపు సోబనములఁ

తే. జేగల మెకమ్ము కొమ్ములఁ జేసినట్టి
బోరుతలుపుల చేతఁ గస్తూరి మణుల
విరివి యరు గొప్పు గొప్ప యుప్పరిగ యందుఁ
బరఁగు చున్నట్టి ద్రాక్ష చప్పరము క్రింద. 582

సీ. రవి కిరణాళి దూరఁగ నీకఁ గార్మొని
తఱుచైన యుపవన తరులగములఁ
బూఁదేనెసోన తుంపురు జాలువాఱిన
గాల్వల నివమైన గప్పురంపు
టిసుము దిన్నెల మీఁద నెసఁగు గొజ్జంగుల
వలనైన వాలచ్చికొలనియందుఁ
గలహంస బక చక్ర కలరావముల్ తమ
వీనుల కింపుగా విని మనమ్ము

తే. లమ్మనమ్ములు చూపుదనమ్ము నమ్ము
కామినుల నవ్వు తేటలఁ గరఁగు గలువ
విందుఱా మెట్టులను గల పెండ్లి చవిక
లోన వెన్నుని నునిచి తోడ్తోనఁ గనఁగ. 583

ఉత్ప్రేక్షాలంకారము

క. మొదలన్ మదిగల చంద్రము
దుదయం బగువేళ నుదుట నుంచిన కావున్
గదయన హరిపేరెదపైఁ
బదలిగ శ్రీవత్స కౌస్తుభద్వయ మలరె. 584

వ. అని యబ్బురమంది చుట్టుల మందిగల నిలాతల పతిజతనంబునఁ దన కుమారికయైన యలమేల్మంగనాంచారును తోడి తెమ్మని బువ్వారుఁ బోండ్లఁ బంచిన వల్లెయని వచ్చి యచ్చేడియలు తమతమ యిచ్చలమెచ్చు వెచ్చ విచ్చలవిడి నచ్చెంగటనున్న మానికపు బొమ్మ మానినింగనుంగొని, ప్రేమాని యమ్మా నీకోర్కు లీడేఱె లెమ్మని నీనెమ్మదిందలంచిన వేంకటాచలపతి నీపతి యగుటకు నతివేగముగాఁ దోకొనివచ్చి పెండ్లిచవికలో వసియింపఁ జేసి నిన్ను వెన్నునకు సాకల్యముగాఁ గల్యాణంబు సేయందలంచి మీతండ్రి దయార్ద్రహృదయుండై ధృతినినున్ బిలుచుక రమ్మని ప్రేమమ్మున మముం బంపెనని పలుకునప్పట్టునఁ బట్టజాలని సంతోషంబు హల్లీసకంబు సలుప మందాక్ష మందాక్షియై యున్న నక్కన్నియను జెంతనున్న పుప్పొడి దిన్నెను వసింపన్ జేసి సంపంగినూనె నించిన రతనంపుగిన్నియఁ గర్పూరతాంబూలంబులు వికుచ ఫలంబులు శోభనాక్షతలు కుంకుమ రసంబునఁగదంబించిన పచ్చి పసపు నలుంగు నమర్చి బంగరు పళ్లెరం బెదుటనుంచి దీవించి నుదుట నక్షతలు గీలించి కుఱంగటను నైదువలు పాటలు పాడవేడుకమీఱ నప్పుడు. 585

మ. అలకల్ చిందులు ద్రొక్కఁగౌను వడకన్ హారాళి నర్తింపఁ జె
క్కులు పాలంబుఁ జెమర్పఁ బైఁట యెద వీడ్కోల్‌జెంద బంగారుగా
జులు టోకివ్వఁగ నూర్పులెచ్చఁ దరులచ్చోనిక్కుఁ దాళస్థితిన్
దలయంటెం గనుదోయి సొక్క నొకకాంతామౌళి మంగాంబకున్.
586

క. పల్లవపాణులు కొందఱు
బళ్ళెరములఁ బూని అవలబంగరు గాజుల్
ఘల్లురన సుంకుఁ జెరిగిరి
యల్లోనేరేడటంచు నయ్యిందిరకున్. 587

చ. అటునిటు జిక్కుగొన్నకుఱు లందముగాఁ గొనగోళ్ల దువ్వి మి
క్కుటముగ నూనెఁబో నెడను గొజ్జెఁగి నీరునఁ దోఁచిరాని యొ
క్కట నిరువాయఁగాఁ బిడిచి గొబ్బున విప్పి కదల్చి చందనం
బటకలిఁ బ్రామె నొక్క కుటిలాలక యంబరరాజు పట్టికిన్. 588

చతుర్విధశృంగారము

సీ. జలకమార్చి మడుంగు జిలుఁగు దువ్వలువను
దడి యొత్తి చిత్రవస్త్రంబు గట్టి
ఘనసార కుంకుమ కర్దమంబొకపాటి
నెఱిపూఁత గాఁగమై నిండనలది
వలపెచ్చ మొగలిఱేకులు కొంత గానరాఁ
గీలు కొప్పొకవంక గీలుకొలిపి
యాపాదమస్తకం బఖిల భూషణ మణీ
హారవల్లరులచే ననువు పఱచి

తే. కాంత లీరీతిఁ జతుర శృంగార గతుల
నలరి గైసేయ నొకవింత చెలువు గాంచి
మదన సామ్రాజ్య లక్ష్మినాఁ బొదల మిగుల
సార రుచిమించు నాంచారు సొరుఁ జూచి. 589

చతుర్థమకయుక్తాక్కిలివడి సీసము

సీ. దరము కంఠంబు మందరము చన్దోయి కం
దరము నాభి సుదసోదరము పలుకు
ఘనమువేనలి ఘనాఘనము నెన్నడ తటి
ద్ఘనము మేను ఖగలంఘనము చూపు
బింబ మధర మిందు బింబము మోము త
ద్బింబము బొట్టు శ్రీబింబము చెవు

లురులు ముంగుఱులు చివురులు వ్రేళ్లంట్ల స
వురులు కురువు లల యలలు వళులు

తే. తమ్ము లడుగులు చెక్కుటద్దమ్ము లతుల
తరుణ కుందము లలరు దంతముల జిగి
యిల కటీర తటంబు కోయిల స్వరంబు
గాఁగ మననాతి గమనాతిగరుచి గనియె. 590

వ. అని వినుతిసేయుచుఁ దనుఁ దోడితెచ్చు చేడియలం గూడుకొని. 591

ఉపమాలంకారము

సీ. క్రొమ్మొగుల్ వడగండ్లు గ్రుమ్మరించినరీతి
నఱజాఱుకొప్పులో విరులు రాల
శీతాంశు ముద్దిడఁజేరు రోహిణి వలె
మొగమున ముత్తెపు ముక్కఱమరఁ
దూఁదున గెందమ్మి దోఁచిన చాడ్పున
దళుకుటారంటి పొక్కిలి జెలంగ
జక్కవకవగూడ తెక్క లించుకవిప్పి
నగతిఁ జన్గవ మకరికలు మెఱయ

తే. నడుపులకు మూఁగు నంచ చప్పుడు లనంగ
బవరి మొలనూలి గంటల రవళి నిగుడ
దండ నెచ్చెలియిచ్చు కైదండఁ గొనుచు
వచ్చెఁ దనతండ్రి మ్రోలకు లచ్చి యంత. 592

తే. అచటి మణిపీఠమునను శ్రీహరి వసించు
సమయమునఁ జంద్రకళ యతిసంభ్రమమునఁ
గనక భృంగారు గొని యుదకములు బోయఁ
గడిఁక బదములు గడిగి భూకాంతుఁడపుడు. 593

తే. అర్చనలుజేసి గంధమాల్యాదు లొసఁగి
జీరకగుడంబు హరి వలచేతఁ దాల్ప
వైఖరి నొసంగి జలముల వార్వఁజేసి
యట సుఖాసీనుఁ గావించినట్టియెడను. 594

యమకము – అపూర్వ ప్రయోగము

తే. శోభనాభీష్టదానాభి శోభియైన
మోహనాభర భీరు మనోహరునకు
నాభినుతనాభి సారంగనాభిఁ దెచ్చి
నాభినామంబు నొక నతనాభి దీర్చె. 595

అపూర్వ ప్రయోగము

ఆ. ఇంతి యోర్తు సామి కెదసూటి నీటున
తేట తాళితగెభిదిర కరోప
లశకలంబు మంజులప్రభా దూర్వాద
ళమునఁ దొడఁగి విడని క్రమము దోఁప. 596

ఉత్ప్రేక్షాలంకారము

చ. అలవడ స్వారివచ్చి మరుఁడాత్మను బోవుచు బైట భృత్యులన్
నిలుమన వార లచ్చటను నిల్చి తదశ్వము నీలిత్రాటిచే
నెలకొనఁ గట్టి డాలెదుట నిల్చిరొ నా హరిదాల్చు వక్షమం
దలతిరుమాల రాజిలుక తాళయుఁ గస్తురిపట్టెలుం దగెన్. 597

వ. అంత. 598

క. ఒకచోఁ గచ సుమవాసన
యొకచోఁ దాంబూలచంద్రయుక్త పరిమలం
బొకచో మెయికుంకుమ స
జ్జికమగు నెత్తావి హరికిఁ జెలువం బెసగన్. 599

సీ. కలదు లేదనుకొను వలకేలఁ గీలించి
ప్రౌఢ యొక్కతె కాంతఁ దోడి తేగ
జెలువ పావడ నొక్క చెలిగంధ గజయాన
చిఱునవ్వు మోముపైఁ జెమటఁ దుడువఁ
గొమ్మయొక్కతె చాల గుబ్బపాల్లిండ్లపై
నిసుమంత జాఱు పయ్యెద నమర్ప
మృగనేత్రి యొక్కతె చిగురాకుఁ బోడినున్
గొప్పునఁ జెదరిన కురులు గూర్ప

తే. బిత్తరముజిమ్ము చూపుల మొత్త మంత్రు
లందు నీలాల యందెల నందమందఁ
బ్రేమయును సిగ్గు హర్షంబుఁ బెనఁగొనంగ
సరగ నాంచారు మును బెండ్లి చవికిఁ జేరె. 600

ఉపమానాలంకారము

క. నెలవుగఁ జేరిన నచ్చెలి
కెలనన్ దమిమీఱ నిలిచి కేశవుఁ డొప్పెన్
వలరాచయాక మామిడి
సెలగొమ్మను పండుడాయు చిలుకయుఁ బోలెన్. 601

క. అంతట భూసురకామిను
లంతంతను వివిధ భూషణాలంకృతలై
వింతలుగ మణుల నారతు
లెంతయుఁ బళ్ళెరములందు నిడికొని వేడ్కన్. 602

సకల యమకము – అపూర్వ ప్రయోగము

ఉ. వాలుమెఱుంగు మేని జిగివాలు చొకాటపు నూగుటారు మేల్
వాలుగడాలు రాయనిరవాలు మిటారపుఁ బల్కు చందు సాఁ

బాలు నొస ల్రబసూనముల వాలు వరాళులు చూపు నెమ్మి బల్
వాలుకచంబునౌ చెలియ వాలుగ నీయురవాలు నయ్యెడన్. 603

వ. అనుచు ననిచిన మనమ్ముల. 604

తే. వలయ నగవలయిత ధరావలయమునకుఁ
బతివి గమ్మన్ననీతి నారతులు ద్రిప్పి
భువిని నాచంద్రతారకంబుగ సుఖించి
యెపుడు మనుమనుక్రియఁ బొడవెత్తి రపుడు. 605

క. పుడిమిఁగల సాము లందఱు
వడి నితనికి సాటిఁ బోలవచ్చినవారి
న్నొడసి పడవైతుమను క్రియ
వడి నెఱ్ఱనిపూలఁ ద్రిప్పివైచిరి మిగులన్. 606

ముద్రాలంకారము

మత్తకోకిల.

గానవైఖరినందు గొందఱు కాంత లయ్యెడఁ జేరి సో
బానయంచొక పాటఁబాడఁగ బాడినంతనె వింతయై
గానుపింపఁగఁ బూర్వశోభన గాథలెల్లను మీఱఁగా
మాని నుల్కవగూడి పాడిరి మత్తకోకిల రీతులన్. 607

క. అంతటఁ గూరిమి యల్లుని
సంతసమున డాయఁజేరి జనపాలకుడున్
గాంతాయుతుఁడై మణిపీ
ఠాంతరమున నుంచి విప్రులనుమతి జేయన్. 608

తే. పసిడి చెఱఁగులు గల మధుపర్క మిచ్చి
సకల మణిమయ రుచిరభూషము లొసంగి

రమణ నిర్వుర గోత్రనామములు జెప్పి
యనుఁగు టల్లునిఁ బ్రార్థన మాచరించి. 609

క. సుముహూర్త మనుచు సాదు
క్రమమున భూసురులు బలుకఁగా భూ విభుఁడున్
రమణియు మనమున నడలొక
క్రమమున నడుపుచును గౌతుకము మెఱయంగన్. 610

- కన్యాదానం -

క. అభ్యంతరులగు దొరలున్
సభ్యులు వినుతింపఁ బెండ్లి జగతిన్నియతిన్
'తుభ్యం ప్రజాది సత్క్ర
మభ్యః ప్రదదామి' యని కరమ్మునఁ గన్యన్. 611

ఆ. *దారఁబోసి* యున్న తదనంతరంబున
బంధుజనులు మోద భరితులగుచు
నిరువురకును సిగ్గు తెరజాల దేయంచు
నవ్వుకొనుచుఁ దెర నొనర్చినంత. 612

క. మరుఁడా నడుమను నెలకొని
గరగిరి గరువగను దమ్మి కలువల కోరుల్
సమకూర్చి యేసె నోయన
నిరువుర నెఱిజూపు లమరె నిరువుర మీఁదన్. 613

- మాంగల్యధారణము -

శా. రాకా చంద్రముఖీజనంబులు మదిన్ రాగంబు లుప్పొంగఁగా
జోకల్‌గూడుక వర్ణభేదములచే సొంపుల్ జెలంగ న్బికా
నీకోదార రవంబు మీఱ బుధులెంతే సన్నుతు ల్సేయఁ *గౌ*
రీ కల్యాణముఁ బాడి రప్డు గరుడాద్రి స్వామికిం బొందగన్. 614

కన్యాదానం



క. చెంగటను జేరి ధవళము
రంగుగ వినుపింప నిజకరమ్ముల నలమేల్
మంగకుఁ బ్రేమన్గళమున
మంగళ సూత్రంబుఁ గట్టె మరు గురుఁడంతన్. 615

క. పుత్తడి పళ్లెరములఁ దెలి
ముత్తియపుం బ్రాలు నించి ముదమున మంత్రుల్
హత్తి యిరుగడల నుండఁగఁ
జిత్తమలర శౌరి బ్రాలు జెలితల నుంచెన్. 616

క. కొప్పున జాఱిన తలఁబ్రా
లప్పుడు సతి కొప్పె వింతయై చూపఱకున్
గప్పు మొగుల్ ముత్తెంబులు
కుప్పలుగా మేలు వాన గురిసిన భంగిన్. 617

వ. అట్టి సమయంబున 618

ఉపమాలంకారము – అపూర్వ ప్రయోగము

క. కులుకు వలిగబ్బి గుబ్బల
కలిమిచెలిన్ మరి కరమ్ముఁ గైకొను టొప్పెన్
వెలిదామర విరి మొగడలు
గలకమలిని గమిచినట్టి కలహంస బలెన్. 619

సప్తోపమానోపమేయ యథాసంఖ్యాలంకార సీసరాజము

సీ. ఘన శుకాబ్జ మృణాళకంబు శైలకరభ
కచవచఃపదభుజాగళ కుచోరు
భారీభ హరిరాజ పల్లవరాజీవ
నఖకటిగతి మధ్యముఖ కరాక్షి

మాంగల్యధారణ



అలమేల్‌మంగకుఁ బ్రేమన్గళమున
మంగళసూత్రంబుఁ గట్టెమరుగురుడు


శ్రీసుమాళివసు వాక్రీకుంద విద్రుమ
శ్రుతి తనుదృక్కాంతి మతిరదోష్ణ
రతిశివాకూర్మి పరభృత హీరార్ధేందు
జనిగుణశమవళిస్వరహృదళిక

తే. చంద్రికావర్త దర్పణ చంపకమణి
విషధరవకుళ హాసనాభీకపోల
నాసికాంగుళరోమ రాజీసుగంధ
యనుచు నలమేలు మంగమ యలరె నపుడు. 620

సీ. పడతితో శౌరి పుత్తడి పెండ్లిపీఁటపై
వసియించి వృద్ధతాపసపురంధ్రు
లిరువురు శుభవేది నిడినట్టి హవ్యవా
హంబున లాజహోమం బొనర్చి
ప్రేమానుబంధంబు పెంపునఁ గొంగు ము
ళ్లమరంగ సప్తపదములు నడచి
వనజగేహిని చేత సనికల్లు మెట్టించి
ధ్రువు నరుంధతి వేడ్కతోడఁ జూచి

తే. వేలుపులకెల్ల వేలుపై వెలయుదాను
మామయిలువేల్పు దర్శించి మధుర భక్ష్య
చోష్యపానీయ భోజ్య వస్తువులతోడ
హైమభాజనముల బువ్వ మారగించె. 621

క. ఈగతి నాలుగు దినములు
సాగిన మఱునాటి రేయి శాస్త్రోక్తముగా
నాగవళి కంబవల్లియు
నేగు న్బెండ్లియుఁ జెలంగె వృషగిరి పతికిన్. 622



అలమేలుమంగ - వేంకటనాథుల కళ్యాణము - నారాయణపురం

- ఆకాశరాజు నాంచారును వేంకటనాథుని వెంట పంపుట -

శుభలక్షణ వచనము

వ. అప్పు డన్నరపతి యొఱ పతిశయిల్లు కడలి యిల్లుగాన మరి తన కల్లుఁడైన గోవిందునకుఁ దన తనయపొత్తుననారగింపు జేయించి, తనకోర్కె సఫలంబాయెనని యెంచి యవ్విరించిజనకు నరణంబుగా మించులు, గండపెండెరంబులు, రాకట్టు మొలకట్టులుంగరంబులు ముంగై మురారు లంగదములు, చేసరులు, చేకట్టులు, హంవీరతాయెతులు, తాళీలు కంఠమాలికలు, కంఠసరు లుత్తరిగెలు, చౌకట్టు, లొంటులు, మురువులు, తురాలు, కిరీటంబులనం బరఁగు నాభరణంబులును, పీతాంబరంబులు, నీరాదులు, బురుసాలు, వన్నె మణుంగులు, చందురుకావులు, గంధకావులు, మాదళంబులు, తోఁపులు, మేఘ వర్ణంబులు, పచపట్టులు చీనీలు, శాలువలు, కబ్బాయిలు, నడికట్లు, చౌదగులు, హాసావళులు, ...గటిపాగలు చలి కప్పదంబులు సకలాతి గూడారములు బుర్నీసు బల్లా తెట్టులు తిప్పనక్క గోడసరాదుల పటవిశేషంబులు, పిరంగికత్తులు, బంభురగంధ సింధురసైంధవ శిబికాందోళికోష్ట్ర సందోహంబులు, సోకసన్నంపు గోమపేముటానియ బల్లిదంపుటల్లిక నాబరించు జిబునీజిబుకుతినీబపంతి వింతఁజూపట్టుకెంబట్టు చందవాపొందికఁ జెంది జనుల...జమ్ముఖానాలు జమకాళంబులు, తివాసీలు, పట్టుచాఁపలు, పగడాల కోళ్లమంచంబులు, కుంకుమ పువు, పరువుఁ బఱపులేకరంగీతలాడలును, సుళువుతాప్తా కురాడంబులు, పరంగిపీటలు, చదరంగంబులు, పగడసాలలు, హొన్నంచురు సురఁటులు, ఛత్రచామీకరముకుర వీటికాకరండ కర్కరికాకళాచికాబిరుద ధ్వజంబులు, జాలవల్లికలు, పింగాణిగిన్నియలు, పన్నీరు చెంబు, గందపు మ్రాకులు, జవ్వాదివంకులు, కస్తూరివీణెలు, పునుఁగుజట్టంబులు, కప్పురపుఁగ్రోవులు, లేటికొదమలు, పొట్టేళ్లు, వంచనర్ణముల, చిలుకలు, గోరవంకలు,

మయూరంబులు, పావురంబులు, డేగలు, పికిళులు, బచ్చికోళ్లు, రుద్రవీణియలు, స్వరమండలంబులు, తంబురలు, కిన్నెరలు, రావణహస్తంబులు, రబాబులు, మీటు సురతానులు, కామాక్షులు, ముఖ వీణెలు, పిల్లఁగ్రోవులు, దండెలు, ఢక్కీలు, చంద్రవలయంబులు, రతనంపు తంబిగలు, కుందనంపుబిందియలు, పైఁడికొప్పెరలు, వెండికొప్పెరలు, వెండిదివెగంబంబు, లుడుగరదిండ్లును, సంచపు రేకుబాగాలు, దంతపుబరణులును, మఱియు వినోదోచితంబులైన వస్తువులు సిస్తుగా నొసంగిన, నంతలోన నలమేలుమంగ తన తల్లిదండ్రులైన *జంద్రకళకు నాకాశరాజునకు* దండంబులువెట్టిన యప్పటికిఁ దగినరీతుల బుద్ధులు నమకొల్పి నవరత్నంపు టొడిబియ్యంబునించి, నానావిధాంబరా భరణంబులు బసపునకుం బసగలిగి యసంఖ్యంబులగు వస్తువు లొసంగి గ్రామంబు లాలమందలు దాసీజనంబులు సమర్పించిన యాపిమ్మట దత్పరిజనంబులకు వారయాత్రికులకు విందులకు విందులిడి భూమిదొరభబూమికఁగ నిగుడిప్రేమగనియుగు లచ్చిమగని నిగనిగనిమేచుగని పొగడని యెడతెగని పొగడిక నెసఁగనిలిచి నేఱొకతలఁ పురానీక నీకటాక్షసుధోర్మికా నీకమ్ముకమ్ముక మేనం గ్రుమ్మరించు మనుచు భావంబున సాష్టాంగ నమస్కారంబుతోఁ దదుచిత బహుమానంబు లొసంగి దనపట్టినిఁ బట్టుగాఁ జేబట్టుమని మనవిగాం బరికించి యెప్పించి బంపి జెలువంది వందిమాగధ కైవారంబులుమీఱ సమీరబలశాలియై యానాలోచనచేసి ఖలమదకల కేసరి తనకేసరియైన దేవేరితో బంధుయుతంబుగాఁ బరివారంబులుం దానును నిజపురంబుజేరి కొలుచువారిఁ దదావాసంబుల కనిచి చంద్రకళతులగల *చంద్రకళతో* నాకాశరాజనిభయశోవిశదుఁడగు *నాకాశరాజు* నందనునిభక్తి నిజనందనునిశక్తియుఁగలిగి యాశాతటినిన్తుల ప్రశస్త యశస్తరణీస్తనోపరిభాగాగ్రహారంబుల దాన శీధు సాగర శిక్యశీకర మద

ఘర్మ మేఘాష్ట మదధారావాహంబులకుం దావలంబగు దంతావళంబుల నమరుచు నభిమానవిధాత నుయోధనుండును నభియాతి చేతోభయదాయోధనుండును నఖిల సప్తాంగ సాధనుండును నహీన శయనానారతారాధనుండును నశ్రాంతతత్త్వబోధనుండును నపరిమిత శ్రీధనుండునునై యలంకృతుల మెఱయు చమత్కృతుల ముఖ్యకృతులు కృతులఁ దనుఁబొగడ సకల భోగంబులనుభవించుచునుండె.

నక్కడ శ్రీ వేంకటేశ్వరుం డలమేలుమంగ నాంచారుతో నపరంజి కుప్పెల నొప్పారు బికిలి పారుకుచ్చులు నింద్రగోపంబు రూపంబు జగజంబారికుచ్చులు జుట్టు సరిగపని సింగంపుఁ బ్రతిమల యల్లిక పసమించు ముసనాబును బొంకంబగు గుంకుమపువ్వునించిన పచ్చ తాప్తా పరపుగను పఱపును నిద్దంపుఁబసిమి హురుమంజిబిల్ల నేతపట్టు జూపట్టు పచ్చడంబును దళకులుగులుకు జీవదంతంపు గుత్తంపు గొడియలును గ్రొమ్మానిపండ్లకై మలసి చుట్టు వ్రాలిన రాచిలుకల తెఱంగున బచ్చఱాల కెంపురవల చెక్కడంబు రంగారు బంగారు చిలుకలదిండ్లును జీరానూలి త్రాళ్లును నేనుఁగు కొమ్ముపోటు పెరకు గఱినరుకులాకు జీరవెండలీటిక నులివంక యగ్గిసోఁకుడు పొక్కిడిపులుగు ముక్కునొక్కు పుప్పి చీమదిండి యేకలమ్ము సెలవు నిడుద గణుపులేఁతయు ముదురు సన్నము గమకంబు నీల ధవళరక్త హరిద్వర్ణంబులు మొదలుగాఁగల దుర్గుణంబులులేక వీఁ కగాఁబసపునిగ్గుచే మొదటినుండి సోయగమ్మునఁబెరిగి వెనుక నెనిమిది ముంగల తొమ్మిది నడుమ కుఱుచ గణుపు వీరైదు నొకటిగలిగి యోరశిరంబుగా తెఱగంటి దొరవింటి తెఱగంటిన కొమ్మునబికిలిపూ పన్నాంగమును సూర్యపుటపు టొఱుగునుగల యందలమ్మున నధివసించి యాత్మీయసేనా పరివృతుండై ముక్కుల తుదలఁ జుక్కబొట్టులు జెవులమూయు కుళ్ళాయిలు కటులనీలికాసెలు జొనిపిన కుఱుచ సిడెమ్ములు జంకలవ్రేలెడు తోస్తానంపుఁదిత్తులు బదంబుల బిగువారు

బిల్లమెట్లు నిరుకువీఁపులు సరిదిళ్ల గడియంబులుకాయలు గాచిన నెగుభుజంబులపైఁ తడిబట్ట పొత్తులు దనరుబెస్తలు సిస్తుగా మోచి నిబ్బడుగు ముండ్లడియంగాలజడుపు వైసరంబోరడి యడుగులో జతనము మోరడి బలిమికం బొద్దిక బొట్టడి చిట్టడిమోపన మించడుగు దువాళిసమాధాన జల్లిక యిప్పరము కిరడుపాద బెళుకడుగు లోదాటు నిల్బరము జడుకు లోజీవదానపాదొత్తుగల్లు కరెకప్పుపటము తాకుడు మైసుళుపుమారు వెంబడి మెదుగుడు సెలవుచోరుగొమ్ము మోపడుగు నీరడికండబలిమిలాగు మోపులహొయలు బిగువు మొల్లడిపదిలము హెచ్చరిక స్వామిపరాకన విని సంతసిల్లి కంసారి మునుపుసారి వెడలిన దారిని దుముగారిగా వేగంటిదునేదారి రాజసమ్మునగు మీసరమ్మునఁ దచ్చుభవాసరమ్మున వచ్చునప్పుడప్పుడవాళ్లేతెంచి సాష్టాంగదండంబు లాచరించిలేచి శంకలేక సంకలఁజేతులిడుకొని యందుఁగొందఱుకరమ్ముల వాలెఱలు మాటుకొని తగ్గిమెల్లనె సవినయంబుగా 'నో, లోకనాయకా యీయిక్క నొక్కమొక్కలంపు *బోయరాయిడి* సేయుచు దేవరకు గనుంగొనువాఁడైయున్నాఁ 'డనిన ననితరసాధారణ దారుణ భుజప్రతాపాటోపంబు దీపింప విజయభేరీ దంధణధ్వానంబులు దిక్కులదర రథగజతురగపదారులతోడఁ గదలి వచ్చునదియు జైత్రయాత్రా సంరంభంబని విజృంభించుచుఁ బాషండహృత్పుటభేదనంబగు నిజపుటభేదనంబునకుఁ జేరునయ్యభ్యంతరంబున. 623

- నాగదత్తోపాఖ్యానము -

ద్విరుక్తి రూపకనియమదళత్రయఘటిత చరణసీసము

సీ. రసరసాధికసంతమసమసారగవిహా
యసయసాధూన్నతి హర్ష్యకంబు
ధరధరార్చక మహీసురసురాజకవైశ్య
వరవరావరవర్ణ గురుతరంబు

మదమదావళబలాస్పదపదాత్యాజికో
విదవిదాశ్వశతాంగ విలసితంబు
నవనవామోదసూనవనవనవాపుత్థ కై
రవరవాన్విత బంభరవ్రజంబు

తే. వెలయుఁ బారావతారావ కలితలలిత
భావసంభవకేళికాప్రౌఢరూఢి
వారవారణయానాంఘ్రి వనజరణిత
విතత మణినూపురంబు *తిర్పతి పురంబు*. 624

- మాధవుడను బ్రాహ్మణుని కుటుంబము -

వ. ఆ పురవరంబున 625

మ. కలఁడభ్యస్త సమస్త శాస్త్రనిగమ గ్రంథార్థ సంఘర్షని
స్తుల వాచారభటీధురాధరితసింధుప్రోల్లసల్లోల ని
ర్మలకల్లోల ఘుమంఘుమారవయశోమాన్యస్వకీయప్రథా
కలనాధర్ముఁడు మాధవుం డనెడు సత్కర్ముండు ధాత్రీస్థలిన్. 626

- నాగదత్తుని జననాదికము -

తే. అతఁడె బహుకాలమున నొక్క సుతుఁడు గలుగ
జాతకర్మాది శుభవిధు ల్సంఘటించి
భూరియిడి *నాగడత్తు*ఁ డన్పేరుపెట్టి
ప్రేమఁ బోషించి వడుగును బెండ్లిసేయ. 627

తే. అక్కుమారుండు వినయవిద్యాతిశయము
నెనయఁ దిరుపతిపట్టణంబునఁ జరించుఁ
దండ్రికన్నను నెఱవాదితనము మించి
తనముగ్రామణి మనము వర్తనముఁ గలిగి. 628

సీ. అపఠితాగమమనభ్యస్తశాస్త్రక్రమం
బపరిశీలితనిగమాంత మనను
భూతషడంగ విఖ్యాతియనుపలబ్ధ
సాహితీమర్మ ప్రసంగమవిది
త ప్రౌఢకావ్య సందర్భ చాతుర్య బో
ధితగాన విద్యాప్రధితరహస్య
మకృతయాగాది క్రియాసత్కలాపమ
కాలోచిత పురాణ మననవరత

తే. కీర్తనీయహరిధ్యాన గీతలెందు
మందునకునైన లేక సమస్తమెపుడు
గరతలామలకంబుగాఁ బరగె నతని
ధరణిసురమాత్ర మాత్రుగా నెట్లు దలఁపవచ్చు. 629

- నాగదత్తుడు : దుర్జనసాంగత్యము - దొంగతనము చేయుట -

వ. అంత నాగదత్తుం డప్పురి యాళ్వారు తీర్థంబుచెంతఁగొంత కాలంబున 630

శా. వీతాచారుఁడు దుర్మదాంధుఁడగుచున్ వేశ్యాంగనావాటులన్
ద్యూత క్రీడలఁ జౌర్యవర్తనలచే దుస్సంగదోషంబులన్
జేతోజాతవశంవదుండయి జరించె న్లజ్జఁ బోనాడిన
ద్రావ్యతంబు న్దను జూచి రోయఁగ మహావ్రాత్యస్థితి న్మీఱుచున్. 631

సీ. గుడిగుడిగుంజాలు చిడిగుడిచింకణా
బిల్లగద్దెన బొడ్డి చిల్లగోటి
చిరిసింగణాబంతి తరుముడు జెండును
వెన్నెలకుప్పలు కన్నుకట్టు
చీటికిమొటికాయ చింతాకుచుణుదులు
బులియాటలును జిట్లబొట్లకాయ

దూరనదుంకముల్ దోపిడియాటలు
బంతియాలంకి దీపమ్మనములు.

తే. పొట్టగీరనగింజలు బొంగరములు
గచ్చకాయలు దాఁగిరి మ్రుచ్చులాట
బంతిమెకమాట జిందర పరపులాట
లనెడు శైశవ దుర్వృత్తి నధిగమించి. 632

క. సటలు దడవటలు నటనలు
మటుమాయలు జాటువగల మాటలవింత
ల్గుటిలతయుఁ దెలిసిపాఱుఁడు
విటవిద్యకు బిరుదువేసి వికవిక నగుచున్. 633

క. నిరతముఁ జదరంగంబున
గిరిజలసొగటాల నారికేళఫలములన్
సరిజేసి యొడ్డువిడుపులు
చెఱకులబందెమిడి గెలుపుఁ జేకొనియవలన్. 634

స్వభావోక్త్యలంకారము

సీ. పికిలిపిట్టలుమ లావుకలుబిచ్చుకలును
గాఱుపుల్గుల జేరి కేరిజములఁ
గైదుల వలిచలఁగాట్లాట విడుచుచుఁ
గోడిపుంజులఁదన్ను లాడనిడుచుఁ
బొట్టేళ్ల సన్నలఁబెట్టుచు గిజిగాండ్లఁ
బిలుపుదీయుచు జీనువులనుబైటఁ
బారాడఁజేయుచుఁ బారాలపల్లటీల్
గనుఁగొంచు రెయివేఁటలను దిరుగుచుఁ

తే. దీండ్రవయసెచ్చఁ జేకత్తికాండ్రఁ గూడి
గరడిమాష్టీల జెట్లతోఁ గత్తిసాము
పెనుఁగులాట లొనర్చుచు బేరజంపు
టారజమ్మునఁగడుగడి దేరఁ దలఁచి. 635

క. మల్లియలు సన్నజాజులు
మొల్లలు సంపెఁగలు మొగలిపూ ల్జేమంతుల్
మొల్లముగను వరుసగ రం
జిల్లెడు బువుదండఁ గోరసిగఁ జుట్టివడిన్. 636

అపూర్వప్రయోగము

సీ. మంచిసన్నంపు రుమాలు బిగ్గరజుట్టి
తొడిసన్నకసెల చల్లడము తమిని
*దేవపూజార్థమై దెచ్చి దాఁచినయట్టి
గంధముఁ బదనిచ్చి కలయనలఁది
నీర్కావిదోవతి నెఱిక గన్పడుఁగట్టి
వలిపెదుప్పటి వలెవాటువైచి
నునుగోపిచందనంబున నొనర్చిననూర్ధ్వ
పుండ్రంబు పైవ్రేల్మి బొట్టమర్చి

తే. కేలనున్నట్టి పొత్తంబు వేళముగనె
నేల నిదిమ్రోవ నింకని నేలవైచి
బాలపైఁ బ్రేమమిగుల దువాళిమీఱ
మదన పరితాపదోదూయమానుఁడగుచు. 637

---

* దేవతాపూజార్థమై – పూర్వముద్రిత ప్రతి – యతిభంగం

ప్రాసభేదము

ఉ. వ్రేలిమి వ్రేల్వఁడెప్పుడును వ్రేల్చుమొగంబు వధూలలామకై
చాలుగ సంధ్యవార్చఁడు ద్రిసంధ్యలవార్చును వంటవార్పులా
బాలికయింట దండ్రిపలుప న్గననొల్లఁడు దేవపూజ యే
వేళల లంజతల్లి యిలువేలుపుమాత కిడు స్ప్రణామముల్. 638

చ. ఒకవెలయాలిమీఁద నిలుపోపని కూరిమి గల్గియింటలో
సకలము దెచ్చియిచ్చినను జవ్వని యెవ్వని నిచ్చమెచ్చ కే
సకినెలతూఁగుటయ్యెలను జక్కనిసామిగ రారయంచు మా
రక దనచాతురి న్నిలువరమ్ముగఁ గూడి చెలంగె నయ్యెడిన్. 639

అచ్చతెనుఁగు

క. చికిచికి నఱసిన బొమలును
గొకిబికిమెడయెఱుఁగు మూతిగుంట నొసలు పా
పకడెమ్ము దోలుటడుగులు
బికిలిన బుట్టంబుఁ గూని వీఁపఱుచు సుడుల్. 640

సీ. పాడింటువలె సందుపట్టుఁ దప్పినమేను
గానుగఱోలు వీఁకఁదగుకౌను
కోవెలతముకుపై కొడుపులగతిఁబొట్ట
టోకిచ్చు వ్రేల్జండ్లు బోకినోరు
నంజివేసినతాటిగింజకై వడి తల
గచ్చకాయలవంటి కాయకండ్లు
వికలంపుఁ దెడ్లపోలిక డొంకుచేతులు
పందిటిగుంజల పగిదికాళ్లు

తే. మంటితలపట్టుకుంటి రాకంటివ్రేళ్లు
నొంటిపలునుంట తుంటలు గంటుముక్కు

వింటిరూపంబు బొగుచుట్ట విడుపుఁదిత్తి
గలిగిచెన్నొందు నవ్వెల వెలఁదితల్లి. 641

సీ. చిటిచాపక్రిందఁ జేర్చిన ముస్గుదామర
తెల్లజిల్లెడుప్రత్తి దివ్వెలెత్తి
యొక్కండు తోనూరు వక్కల బరణియు
గావుకరాటంబు గాటుటద్ద
మరుదైన తిపిరికిన్నెర తుమ్మపడిగంబు
వన్నెకోకిల చందువా పిరంగి
పనిగిండి చిటికెన పావురా ల్సొగటాలు
నుంజులు గొరవంక పంజరంబు

తే. గందవడిపువ్వు పొట్లముల్ గద్దెపీఁట
కాసెకంచెల గజ్జెలగ్గలపుటగరు
ధూపములు పుట్టములవేటి పాపబెత్త
మిడుపు విశ్వాసిగల పడకంటియందు. 642

ఉపరిసురతము

ఉ. దర్పకశాస్త్రమార్గమణితస్ఫుట గల్లచపేటమంఘ్రి యు
క్కూర్పరతాడనం బమిత గుంఫిత కంకణ కింకిణీరవం
బర్పితచుంబనోధ్యదధళామృతమీక్షణ పారవశ్యము
న్సర్పవరాఖ్యబంధగతిఁ జాతురి గల్గిన కూఁతు డాయుచున్. 643

క. రాజీవకేతనాదిమ
రాజీవాశుగమురీతి రాజిల్లక యా
రాజీవంజీవాక్షివి
టాజీవ భవద్విలాస మరుటగనుదురే. 644

జాతివార్త

సీ. ఇంతిరో మనవీట వింతగా మునుపెఱు
కెఱుకోయటంచొక యెఱుకసాని
యేతెంచె నడుగవే యోయవ్వ యొకసుద్ది
సెప్పెద బాగెపు సేయుసూపు
కొల్లాపురమ్మాన పొల్లాపులే దొండుఁ
దలఁచితి వదిగాదుదయవిటుండు
గడకేగు నిను బాసి కన్నది పెఱవాని
నిన్నుఁ జేర్చు నెఱుంగ నేరవీవు

తే. గానఁ దరకట బురకట గాదు మేలు
జేరుబురకని తోడితే తారుకాణ
యొండు రెండేదినాలలో దుండినాదు
మాటమఱువకుమని పోయె మఱచినావె. 645

మ. చెలుము ల్దప్పకమున్న గూర్మిలెదల న్జిట్టాడ కన్నున్నఁ బో
టులు బైకోకయ మున్న నెచ్చెలులు వీడ్కోల్ గాంచునన్ మున్న మా
టలు నీవే నను మున్నదన్ దొలఁగి దాటన్జూచు నమ్మున్నగాఁ
దొలఁగం గావలదే చెలు ల్విటులపొందుల్నీటి పైవ్రాఁతలే. 646

ఆ. ఇంతినీకుఁ దెల్ప నీరసం బగునేనిఁ
దెలివి పఱతు నింకఁ గల తెఱంగు
నన్నుఁ జేరబిలిచి నమ్మింప దామర
పాకు నీటి చందమయ్యె మనసు. 647

క. తెల్లని వెల్లను బాలని
యుల్లంబున నుండి గుడిని యుండియు గుడి త్రా
ళ్లెల్లఁ దెగగోఁయు టెఱుఁగక
గల్లదియై కుడిచి నింటి కడయే రెండున్. 648

అపూర్వప్రయోగము

క. *ఱాబొమ్మకు గిలిగింతలు*
నీ బోటిని బేలుపఱచి నేఁ డిదె చుట్టం
బై బమయించెను నన్నున్
సాబాసే బాలవాని సరసకుఁదియకే. 649

శా. ఓరామామణి! నీదుతోడి చెలు లయ్యో! సర్వ సౌఖ్యంబుల
న్మీఱన్నీ వొక తిత్తగాని వలకు న్మీనంబవై చిక్కితే
శ్రీరామా యని వీనుల న్గదియఁగాఁ జే దోయి గీలించి యె
వ్వారే మౌదురొ తమ్మిచూలి యిటుగా వ్రాసె న్లలాటంబునన్. 650

తే. నీ విలాసంబు రూపంబు నేర్పు నోర్పు
నడవిలోఁ గాయువెన్నెల లయ్యెనకట
యిట్టి మానిసి యే నిన్ను మట్టు మీఱ
నేలువాఁడు దయన్నీకు మేలువాఁడు. 651

క. నినువంటి వారి నెందఱిఁ
గను బ్రామిన వాఁడొ వీఁడు కటకట నీ చూ
పునకు నితఁడెట్టి వాఁడై
గనుపించెనొ నెట్టివేళఁ గలసితొ వీనిన్. 652

చ. అడిగినఁ దెచ్చు వాఁడొగడు నందమునన్గనన్నైన వాఁడొ మే
ల్నడవడి కాఁడొ వీటఁ దగు నాయకమై చరియించువాఁడొ చే
విడిముడిగల్గు వాఁడొ దలవెండ్రుక లందఱు రాకుమారకు
ల్ముడుపులు వానఁగాఁ గురియు ముట్టవు గారణమేమి కూతురా!
653

ఉ. ఏమని నీకుఁ దోచె నిదియేమని యూరకచూచియుందు నే
నేమని యొర్చుదాన నిదియేమని మానుపనేర్తు వీఁడు ని

న్నేమని గారవించె నిదియేమని నీకు సహించె నక్కటా
కోమలి వింతగాక మనకు న్దగునే యిటువంటి చైదముల్. 654

అపూర్వ ప్రయోగము

క. ఈ లాగు వానితో నవు
+టాలకుఁ బన్నిదమిడి సొగటా లాడఁగనో
టాలగు నీకర్దేందు ని
టాలా యని దక్కగొనుకటా! లలితాంగీ!! 655

క. ఓరమణి నీదు పిక్కలు
దారల నగు మోవి పంచదారల నగు స్వ
ర్దారల నగుఁ జెలు వమృతపు
దారల నగు నుడి నఖాళి దారల నవ్వున్. 656

యమకరూప త్రిప్రాసకందము

క. పున్నాగము నగు నీ యూ
ర్పున్నాగము గేరు నీదు పొక్కిలి బటువా
పున్నాగము నగు నీనడ
పున్నాగము నెనయ కథముఁ బొందితి తగవే. 657

కావ్యశ్లేష సీసము

సీ. తెఱవ నీతీయవాతెఱ మణిసారంబు
రమణి నీ నెన్నొసల్ *రసతిలకము*
పొలఁతి నీమోము *ప్రబోధ చంద్రోదయ*
మతివ నీనవ్వు *కావ్యప్రకాశ*

+ 1892 ముద్రిత ప్రతిపాఠం.
1977 ముద్రిత ప్రతిపాఠం నవులాటకు ప్రాస?

మబల నీచూపు టొయ్యారంబు కౌముది
కలికి నీమే నలంకారసరణి
కొమ నీ కనుంగవ కువలయానందంబు
మగువ నీ చన్దోయి మంజరిగతి

తే. [1]నెలఁత నీకొప్పు మేఘసందేశమయ్యె
గలికి నినుఁ జూచి నంతనె గలుగు నతను
విద్య రసికుల కెల్ల నుర్వీస్థలమును
గాఁగ నినువంటిజాణ కీ ఖలుఁడు దగునె. 658

సీ. జాజికాయయుఁ గురాసానియోమము వస
చెంగల్వమర్లు మాతంగి పచ్చ
యెన్ను లుమ్మెతవిత్తు లేనుఁగు మదము ప
చ్చికమంచుపుర్వుమై చెమటమన్ను
గఁబూర గుల్లసున్నంబుఁ గాల్మడిచేత
నూరి నీడనె దడియాఱినంతఁ
బసిరపుగొమ్ము మేల్బరణిలోపల నుంచి
విడి గురిగింజంత విడెములోన

తే. నిచ్చె గాఁబోలు లేదేని యింతవాని
పైఁదమాసున నేవేళఁ బ్రక్కఁ జేరి
గడియసే పెడతెగలేక కలసి మెలఁగఁ
గారణంబేమి దెల్పవే గలికి మిన్న. 659

తే. చాఱపప్పును గసగస ల్జాజికాయ
సెనగలను ములుపత్రియు మునుగపువ్వు

1. మెలఁత – పూర్వముద్రిత ప్రతిపాఠం – యతిభంగం

కొబ్బెరయు మందపాలతోఁ గూర్చి త్రావి
యుబ్బు దబ్బఱకాఁడు నీకబ్బుటగునె. 660

అపూర్వ ప్రయోగము

క. చెల్లఁబో హిందోళకథ
మ్మల్లకుఁ *దియమోవి గలుగు మదిరాక్షీ మ
త్తల్లికి పాణితవాణికి
వల్లెయె యీజూటుకూటు వల పొనరింపన్. 661

అపూర్వ ప్రయోగము

క. నాచిన్నిబిడ్డ విను తమ
శ్రీచిన్నముగలుగు దొరను జేర్పక వృధగాఁ
జూచుచు నోచెనొకో నీ
చేచిగురా కిట్టిబెట్ట చెట్టును బట్టన్. 662

క. కుటిలుఁ డపకారి జూదరి
లొటలొటకాఁ డాగడీఁడు లోభి ఖలుఁడు దు
ర్విటుఁడు బలురోగి తక్కరి
మొటిగిడి బాపన గరాసు ముట్టకు మబలా! 663

సీ. నీవుగల్గుటకుగా దేవళ్ళ గుళ్ళఁ బ్రా
ణాచార విధులెల్ల నలవరించి
నోములువే లెస్స నోఁచి వెన్నుఁడు దయ
చేసినయంతనే చీరజిక్కి
తెలుపెక్కి చెక్కులు వళు లుబ్బుఁగనిగౌను
బలసి నెన్నడ దొట్రుపాటుఁజెంది

* దీయ – పూర్వముద్రిత ప్రతిపాఠం – గణభంగం.

చను మొనల్కప్పాని మను దానిపై యాస
గలిగి వేవిళ్ళెచ్చి కనుల నలత

తే. బొడమి యిటుఁ దొమ్మిదినెలలు కడుపుమోచి
మంచిలగ్నంబునను నిన్నుఁ గాంచి నామ
కరణ మొనరించి సంతోషకలిత నగుచు
నేటఁబెంచిన దానిని న్బూటఁబెంచి. 664

మ. కొసరు న్బల్కులు తప్పులే యడుగులుగ్గ ల్గోరుట ల్చాచి దా
గు సుమాళంబులు మద్దికాయవగ పోగుల్గాజులు న్బొబ్బలున్
రసపు న్దాయెతుగజ్జ లందియలు దోరంబైన పుల్గోరు క్రొం
బసపు న్దాల్గుబుసంబు జెన్నలరు నీ బాల్యంబుఁ జూచంతటన్. 665

అపూర్వ ప్రయోగము

తే. వయసు గనుపట్టుచో నాదు వాంఛదీరె
ననుచు నెరియెంచి నిన్ను నన్మనుప నింక
భారమని దెల్పి నేను నీ బల్కుబడిని
నమ్మి మనజాతి నడవళ్లు నాయముగను 666

చ. తెలిపినవన్నియు న్దెలిసి తేఁకువ వేకువమోము మజ్జనం
బలవునఁ జేసి గన్నుఁగవయందునఁగాఁటుకరేకఁ దీర్చ మే
లాలికమునందుఁ జూఁదిడి యొయారపుగుబ్బలవాడఁ గుంకుమం
బలఁది కచంబు దిద్ది అవిక న్కముస్థరియించి వేడుకన్. 667

తే. వేగ భుజియించి పొగఁడ్రావి విడెముఁ జేసి
సఖులతోఁ బ్రొద్దుసుద్దుల జరిపి సంజ
వేళఁ బచ్చనగిల్కు పావాలు దొడిగి
బుడత కైదండఁబూని యిల్వెడలి బైట 668

వ. నిలిచిన. 669

చ. కని దొర లాసఁజేసి యుడిగంబులఁ బంపిన కీలెఱింగి మో
మునఁ జిగురొత్తు లేనగవు మోసుల సమ్మతియౌటఁ దెల్పి వెం
టనె యెదురేగిజూపు చికటారులఁగాను కొనర్చి వారిఁ దో
డ్కొని బువుసజ్జ నీవు తమిఁగూడక వీడఁగ నాడి యక్కటా. 670

తే. వలపు తలకెక్కి వాని మందులకు జిక్కి
జాత మెల్లను రోయు నీ జన్మమేల
యొక్కనికి దక్కి చౌకయైయున్న చెలిని
సూళగేరిని వెదకినఁ జూఁపగలవె. 671

క. ఏసొమ్ము లేటివస్త్రము
లేసుఖమే భోజనంబు లీవల పేలా
వేసమ్ములు గాసములకు
నాసలు రూకలకు గావె యదియట్లుండెన్. 672

అపూర్వ ప్రయోగము

క. తొఱఁగు తమి నిన్నుఁ జెలులం
దొఱు నలరతిదేవిరూపు తుల నీరేఖం
దురు గౌనులు జవ్వాడన్
*దురుము న్గదల వదలఁగ జనులు ద్రుతులును వడిగన్. 673

ఆ.వె. గుడికి ముద్రవేసుకొని కులమున వన్నె
వాసిఁగాంచి మాట వాసిఁబెఱిగి
సాని మగువలందు జాణవై మగనాలి
పాటు కోర్చి తెట్లు పద్మనయన! 674

తే. జక్కవలఁబోలు నీగుబ్బ చన్నులేడ
వీని యురమేడ యివి కొన్ని వెతలుగాక

కతలు నీబ్రతుకిఁక నేమిగలదు దూరి
కూళమారి విధాత చేకూర్చె నిటుల. 675

సీ. గుడిపామువలె బుసకొట్టిన న్వాకట్టు
మాట బన్ని నయట్టి మంత్రవాది
దనుఁ గనిపెంచు దల్లిని జోగురాలుగా
బంధుకట్టిన యట్టి పాఁపజాతి
కన్నుల జగమేలు గలికి కొమ్మను నిన్ను
మగనాలిఁగాఁ జేయు మాయలాఁడు
తరువాత నినుఁదెచ్చి దాసి జేయఁదలంచి
యదను వేచినయట్టి యాతతాయి

తే. గుఱుతు లొకకొన్ని మఱపులు కొన్నివెతలు
కొన్ని బాసలు కొన్ని యుంకువలు కొన్ని
వలపులని కొన్ని దనకుఁ దోడఱుకు మదిని
గలుగఁజేసె నితండు నా కన్నులాన. 676

ఉ. ఓర్పరియందు సత్యవిభ వోజ్జ్వలు నందు రసజ్ఞ లీలలన్
నేర్పరియందు భోగముల నెక్కొను జక్కని వానియందు, బెం
పేర్పడు శూరునందు, జగదేకవదాన్యుని యందు, మిక్కిలిన్
గూర్పుదు రింతులొక్క యెడఁ గూర్తురె వీనిని యేటి కూరుముల్. 677

మ. ఱుఱుము ల్మంతనముల్ విచారములు నిట్టూర్పు ల్విధిం దూరుట
ల్గుఱుతు ల్బాసలు దప్పు వావులు నునుం గుల్లోపము ల్నమ్మిక
ల్మరువు ల్మోహము లొడ్డనేరముల నేమంబుల్సహాయంబుగాఁ
బరల న్జిక్కులబెట్ట కొండు తెఱఁగు ల్బాటిల్లు నే యెల్లెడన్. 678

తే. ఏటి వెలయాలి తనము వీఁడేటి విటుఁడు
పాత పంచాంగ మెక్కడి పాతకంబు

వెలఁది కొకపూట జాలదే బెళుకులేని
మిండగినివాని కౌఁగిట నుండు సుఖము. 679

క. ఒకని పడుకింటి పొరువున
నొకని న్మజ్జనపు టింట నొక్కని మొగసా
లకు నొకని నుంచి తగులక
నొకని కొకం డెఱుఁగనీక నుండు కుమారీ! 680

క. ఇత్తెఱఁగునఁ దత్తరమున
బత్తి గలుగ బ్రోఁచు తల్లి బలికిన *'స్త్రీణాం*
*చిత్తం చలాచలం'*బను
నుత్తమవచనంబుఁ దలఁచి యువిద గలంగెన్. 681

క. కలఁగుచుఁ గాటుక కన్నుల
జలబిందువు లురుల నవరసాల కిసలయా
కుల కోకిల కాకలికా
కలనాకలనాద కంఠకాకు ధ్వనితోన్. 682

తే. గోరఁ గన్నీరు మీఁటుచుఁ జీర చెఱఁగు
మొగముపైఁ జేర్చి యేడ్చుచు మగువ బిగువు
గౌఁగిటను జేర్చి లాలించి గారవించి
విటుఁడ నీతోడ నేఁజెప్పినటుల మెలఁగు. 683

క. కాదనకుము పెరుమాళ్ల ప
సాదము బుచ్చుకొని యెండ జల్లబడిన యా
మీఁదట నీయిలు సేరుము
నీదయ నున్నార మిచట నెమ్మది ననినన్. 684

సీ. చెదరిన విరుల జార్సిగఁ జుట్టిన రుమాలు
బస పంటిన మిణుంగు వల్లెవాటు

గెమ్మోవిపైఁ జిన్ని గెంపుల చిమ చిమ
ల్దరళాక్షి బుక్కిటి తమ్మలంబు
గుంకుమ జనుగుబ్బ గెమ్మెడా ల్జిటుల గం
ధపు రొమ్ము నెలవంక కవురు చంక
జూపుల నిదురకుఁ జొక్కు గన్గవల కెం
జాయలు భుజముపై సానకత్తి

తే. వార రమణీమణీ క్షపావసర కుసుమ
కాండసంగ్రామ పరిచిత గ్లానివలన
నలయు నెమ్మేను దనర మధ్యాహ్నవేళ
వెడలెఁ బడకిల్లు భూసుర విటవరుండు. 685

క. కొంచక బిరబిర నడుచుచు
నించుక దలవాంచి వచ్చు నెడ నెడపక నే
త్రాంచలములు జలకణముల
మంచుగురిసినట్లు గురియ మార్గమునందున్. 686

అపూర్వ ప్రయోగము – చతురక్షరయమకము

తే. కంతుకంబు విలాసంబు గళము డంబు
కంతుకంబు విలాసంబు గనుకుచంబు
నెఱసరిని మించు మించు కేలొరపు బొడము
నెఱసరిని బెంపు జెంపుగా నెలతనడుము. 687

తే. హరిపదముఁ బోలు జవరాలి గౌనుకౌను
మిక్కుటద్దములను గొమ చెక్కుఁజెక్కు
గులుకు దేటుల కింతి ముంగురులు గురులు
గరిమ నిలకన్న కన్న జఘనము ఘనము 688

గూఢతృతీయసీసము

సీ. జవరాలి చిఱునవ్వు చవిమోవి నెమ్మోము
చంద్రబింబస్ఫూర్తి సవధరించు
దలిరాకుఁబోడి నున్బలుకులు హస్తము
ల్గళము సితాబ్జ వైఖరి ధరించు
చిలుకలకొల్కి చూపులు నెన్నడుముకుంత
లములు నీలాభ్ర విభ్రమము మీఱుఁ
గామినీమణి నాస కటి గుబ్బ చన్గవ
కనకాచలోన్నతి గరిమ మీఱు

తే. వెలఁది మైజిగి నఖములు వ్రేళ్ళు మెఱుఁగు
రిక్కలగు నింతి వీను లాకృతియు నూరు
లు నవరంభాస్థితి జయించు వనిత నడుపు
జడయు నూగారు నాగాళి సరణిగెల్చు. 689

క. అని పొగడి గడియ కల్లల
గనియుడు గని వలపుసెకల గని కలగనిగ నె
మ్మనమునఁ గినుక న్గొనక
న్గను సన్నబ్రసన్నత నిడి కటకట బడుచున్ 690

ఉ. తీరనికౌఁగిలింత లెడ త్రెవ్వని కోరిక లంగకంబులన్
బేరిన చెమ్మట ల్మఱుఁగు బెట్టని కూరుము లొండొకళ్ళువే
సారని జిట్టకంబులును శయ్యసమోపరి సంగమంబులన్
నూరటలొందు నెమ్మనము లొక్కటియైనది యెంచి వెండియున్. 691

సమసురతము

సీ. తలఁపు వెంబడిగాని వలకారి చిన్నెలు
కలకూజితము గాని పలుకుఁబడులు

పునరుక్తములుకాని పొందిక మాటలు
సొక్కించుటకుగాని చూపు వగలు
తమిసురతప్రేరణముగాని లేనవ్వు
లా చుంబితముగాని యధరములును
కౌఁగిళ్ల సడలింపుగానిమై పెనకువల్
కళరేచుటకుగాని బలుచెణకులు

తే. గాఢ సీత్కృతి సహితంబుగాని యూర్పు
లలయిక లెఱుంగమికిగాని యారజములు
నాత్మఁ దలఁచిన లేవయ్యె నౌర నేను
నాలతాంగియుఁ గ్రీడించు వేళలందు. 692

అపూర్వ ప్రయోగము

ఉ. బాలికఁ దల్లి బిల్వ నఁట బల్కకయుండిన గీలెఱింగి డా
కేలఁ గుచాంశుకాంచలము గీల్కొని మోవికి ద్రివ్వ వెన్కకున్
వ్రేలిన నాతలం పనెడి బేడసఁ బట్టదొడంగు మారుచే
గాలపుజివ్వ బోల్చెలి చొకామెయి యెమ్మెయి డాయ నబ్బునో. 693

వ. అనుచు ననిచిన మనంబున 694

క. ఇల్లాలి మేన సగమును
దల్లిపయి న్సగము గాఁగఁ దక్కిన యా[1] సొ
మ్మెల్లను పోకడ బెట్టిన
నిల్లని యొకటునికి డెంద మిటునటు కలఁగన్. 695

సీ. తందనాలునుబాడి యందమాయెనటర్న
వానిపై మీఁది దువ్వలువ వైచి

1. దక్కిన సొమెమ్మల్ల – పూర్వముద్రిత పాఠం – గణభంగం

యెడకారితనములు నడచు గత్తెరకాండ్ర
కిచ్చకమ్ములు గాఁగ మెచ్చు లొసఁగి
పిలుపుఁ జెప్పినరాక నిలిచిన బోఁటికి
రోవట్టుగా వేడురొక్కమిచ్చి
చడిదంబుల కొకింత జడియక నొకమాట
లోనని వెయ్యాఱులైన నొసఁగి

తే. వీటిలో మిడిమేలపు విటుని విధము
సాఁగ గొన్నాళ్ళు నిజపితృసంచితంబుఁ
బొల్లుగాఁ జల్లి యదియెల్ల సళ్ళుటయును
దల్లడిల్లుచు దుర్మార్గ తల్లజుండు. 696

అచ్చతెనుఁగు

క. బా కడిదము చేకత్తియు
బోకలు నాకులును బూని బుడత గొలువఁగా
మేకొని ఢీకెంచపయను
వాకటు చాలించి యింటి వాకిటి కవలన్. 697

క. వగదప్పి తిరిగి విఱిగిన
పగిది న్దలవాంచి యెల్లబంధులు దెగడ
న్మొగసాల వచ్చి నిలిచిన
వగసాలక జనని దొడుక వచ్చె న్వానిన్. 698

తే. ఇంటి యిల్లాలిచేఁ దలయంటఁజేసి
మజ్జనము భోజనంబు నమర్చి పిదప
వీడియ మొసంగి సాత్వీగ జాడనున్న
కొడుకు తలదువ్వుచును తల్లి నుడివె నిట్లు. 699

ఉ. గట్టులు వేదవిద్యలక గారము శాస్త్రవివాద రూఢికిన్
బుట్టినయిల్లు శీలతకు భూస్థలినట్టి గృహస్థునందు నీ
యట్టి కులైకపాంసనుఁడు నక్కట గల్గునె యాణిముత్యము
ల్బుట్టెడు దామ్రపర్ణి మఱి బుట్టకయున్నదె యోటిగుల్లయున్. 700

ఉ. సాధుతనంబున న్మెలఁగి సజ్జనుఁ డంచును మంచివారు ని
న్నాదరణం బొనర్ప వినునట్టిది మేలు గణింపఁ జెల్లదీ
జూదరియంచు బల్కు వినుచు న్జరియించుట లెల్ల వీతమ
ర్యాదములౌ ప్రయోజనము లర్హములే మహిదేవజాతికిన్. 701

నారికేలపాకము

శా. బంధుద్వేషదవాగ్ని గంధవహముల్ బాపావలంబాజ్ఞతా
గ్రంథుల్ సంచిత విత్తభూరుహకుఠారంబుల్ సుసంసారజీ
ర్ణాంధుప్రస్ఫుట పాతహేతువులు, వేదాంతజ్ఞధైర్యాబ్ధినీ
గంధేభంబులు వారకామినుల వీక్షల్ నీ వపేక్షింతువే. 702

సీ. ఉత్తముం డురుతత్త్వవేత్తయు నిర్జితేం
ద్రియుఁడు దుర్జన జయాధికుఁడు సర్వ
శాస్త్రార్థపారగుఁ డస్త్రశస్త్రవినోది
సకలభూతహితుండు శాంతచిత్తుఁ
డతిథిపూజాపరుం డార్తావనుఁడు దయా
శాలిసముండు సుజ్ఞాన నిష్ఠఁ
డర్థవంతుండు సదాచార సంపన్నుఁ
డీషణత్రయదూరుఁ డింగితజ్ఞుఁ

తే. డన్నదానచణుండు మహానుభావుఁ
డు పితృభక్తి కల్పుండు నిష్కపటగుణుఁడు

సత్యవచనుండు నిఖిల లక్షణ తనుండు
శౌరికీర్తనయుతుఁడు సజ్జనుఁడు గాని. 703

ధ్వని

సీ. అవివేకి యున్మత్తుఁ డలసాత్ముఁ డజ్ఞాని
యపకారి దుర్మార్గుఁడ ప్రసిద్ధుఁ
డనృతవాది పరాంగనాసక్తుఁ డల్పుఁడు
నాస్తికుఁ డధముఁ డన్యాయపరుఁడు
మూఢుఁ డపూజ్యుండు ముచ్చు జూదరి పంద
జాల్ముండు మిత్రవంచకుఁడు లోభి
గర్వాంధుఁడు శఠుండు కాముకుండు దరిద్రుఁ
డు మలినుండు పతితుండు కుజనుండు

తే. కొండియుఁడు హింసకుఁడు సాని దండగీఁడు
బంధుదూషణుఁ డసమర్థుఁ డంధుఁ డగుణి
తల్లిదండ్రిని విడనాడు తనయుఁ డిచట
నుండ రాదౌర! హరియాజ్ఞనో తనూజ! 704

ప్రాసభేదము

క. మిత్రుని తేజము విశ్వా
మిత్రునిశక్తి గలదంచు మెండుగ మిథ్యా
మిత్రస్తోత్రము వినను వి
ధాతృఁడు నీరీతి నీదు తలవ్రాసెనొకో! 705

అపూర్వ ప్రయోగము

క. నీనారిని వీడి యుదా
సీనతచే దాసిదాసి చెడి తిరుగకుమా

నానోము ఫలమ నిను నే
నో నాడఁగ లేనురా తనూజాతవరా! 706

ఆదియమకము – అపూర్వ ప్రయోగము

క. పారావారగభీర యు
దారోదారోర్జిత గుణత తతత విద్యా
మారామారాజిత గృహ
మేరా మేరాగవింత మెరమెర కొమరా! 707

క. మది రాగిలదోని ప్రే
మదిరానే డెంత వింతయయ్యెనుబైపై
మదిరాక్షికొసఁగ నాసొ
మ్మదిరా జూచుకొని వెడలు మను నినుతనయా. 708

ధ్వని – ప్రాసభేదము

క. లోకమునఁ దల్లిదండ్రుల
వాకొనరింపుచును పత్ని వదలక బంధుల్
లోకులు మేలని పొగడెడి
నీక్రియ సత్పుత్రకులు చరింతురు పుత్రా! 709

సమాసగతపూర్ణార్థి

క. చల్లదనంబును వితరణ
ముల్లాసము చక్కఁదనము నుర్వీస్థలిం రం
జిల్లి కళాభావుకుఁడై
హల్లక హితరీతి తనయ యలరుదువు గదా! 710

ప్రసాదము

సీ. బ్రహ్మచారి ద్విజపటలికి నీడంబు,
గృహి కుముదావళి కిందుబింబ,

మఖిల వానప్రస్థ హరిణాళి కుటజంబు,
యతిదేవత కి పుణ్యస్థలంబు,
బాంధవగణ పాదపములకు మధువేళ,
సజ్జనమణులకు సాగరంబు,
మార్గణ కమల సంహతికి భానూదయం,
బాశ్రితశిఖుల కబ్దాగమంబు,

తే. హరికథాదిమ నిగమాప్తి కగ్రభూమి,
సకల శుభ పరంపరలకు జన్మదేశ,
మమిత సత్కర్మఫలముల కాస్పదంబు,
నైన నీ యిల్వరుసనెంత రాకుమార! 711

దుష్కరప్రాసము

క. బాహ్లిక హయాధిరోహణ
యాహ్లాదకరోరు మానసాంబుజ భక్తి
ప్రహ్లాద స్వరజిత ఘన
నహ్లాస శరత్పూర్ణనాయని వదనా! 712

కాంతి

సీ. తులలేని దమయంతి గలవాని గలవాని
కొమరుని కొమరుని కొమరురూపు
మొన కిమ్ముకొను నెమ్మొన నయమ్మున నయమ్ము
ననయమ్ము గను మేటి యయ్య యోర్పు
తలకించు పసిడిమిన్న లమించు నలమించు
నలమించు నెనసిన యతని యీవి
రవణాలచేల చొక్కపురాల కపురాల
కపురాలమున గెల్చు కడిఁది యశముఁ

తే. బూని విలసిల్లు నీవంటివాని కిటుల
యింటలేనట్టి నడవడి యెట్టులొదవె
కొదలు దీరెను నీయట్టి కొడుకు గలుగc
దల్లిదండ్రుల కిపుడు వీతనయ తనయ! 713

తే. గునియు జాఱ్సిగ చెక్కిట గోరు మోవి
కెంపు లత్తు కనుదుర గఁధంపు చిటులు
వాడు పసపంటు వసువతో వచ్చినట్టి
పుత్ర యిది కాని నడతకు పులుగు గాదె! 714

శా. నామాట ల్విననేరకే నియతి నున్నన్భస్మ హవ్యంపుగా
కేమీ దానc బ్రయోజనంబు గలదే యేలన్నc బూర్వంబునన్
రామాదు ల్పితృవాక్యపాలకులుగారా వారు నీసాటి రా
రా మెం దొడ్డఁగ నేలరా తనయ రారా లేచి నా వెంబడిన్. 715

సీ. దీపితక్షాంతి ప్రదీపంబు కోపంబు
పాప సర్పాంధకూపంబు కోప
మా పూర్ణనయ కళాక్షేపంబు కోపంబు
బంధు సుస్నేహదీపంబు కోప
మాపాదిత ప్రభాలోపంబు కోపంబు
భయదవచోస్త్ర చాపంబు కోప
మాపదుగ్రానలాటోపంబు కోపంబు
పౌరుష్యగుణ కలాపంబు కోప

తే. మంబర సుమాత్యబద్ధ రూపంబు కోప
మంబుజాక్ష గృపాదురాపంబు కోప
మంబికావేళ ధూపంబు కోప
మగుట కోపంబు వలదు మాయన్న వినుము. 716

మ. అవివేకాస్పదమౌ పరాంగనల సఖ్యంబేడ నీయాయజూ
క విశిష్టాన్వయమేడ నిర్దయుఁడవై గారాబుటిల్లాలి శీ
ల వయోవిభ్రమ ధన్య నిట్లలచ మేలా తల్లినిం దండ్రినిన్
జివుక న్జేయుదె పుత్ర! నీవెపు డుదాసీన ప్రచారంబులన్. 717

తే. అన్న యేలయ్య నిను విన్న కన్నవారు
గానివాఁడనc దలవంచి యేనుమెలఁగ
నాఁడు నాటికి నీకాని నడతచేత
గులము నిల్లుని వేఱుకాc దలచినావు. 718

సీ. సాధువర్తన ననూచార సంతత గుణో
త్తరుఁడైన తండ్రినిc దలఁచవన్న
యాయజూక మహాన్వయావరేణ్యుఁడై
దగు మేనమామను దలఁచవన్న
సత్యవ్రతాచార నిత్యవర్తనల ను
త్తమనైన నిన్నెదc దలఁచవన్న
కుల రూప గుణములc దులలేని యౌవనో
జ్జ్వలయైన యిల్లాలిc దలఁచవన్న

తే. ప్రౌఢులగు తోడివాలc జూడవన్న
వాడలను సజ్జనశ్రేణిc గూడవన్న
యాడికల కోర్చుమతి విడనాడవన్న
నేఁడు మొదలుగc గీర్తిరా జూడవన్న. 719

ద్రాక్షాపాకము

క. పదునాలుగేండ్ల ప్రాయపు
జదురాలి న్ముద్దరాలిc జక్కని యాలిన్
వదలుదురె యకట! యది నా
పొదిగిఁటిలో నిదురఁబోవc బొసఁగునె తనయా! 720

ఉ. కొమ్మను నేలుకొమ్ము కడికుందన మీనిసుమమ్ముఁరెమ్మ రే
గుమ్మ తుపాసిరేక నిది కోపుజగా జిగిగ్రమ్ముతెమ్మె ర
త్నమ్ము బెడంగురంగు విడిదాల్చిన పైఁడిగనమ్ముబొమ్మ శ్రీ
లమ్మరునమ్మ యిట్టి నవలానవలా నొక బాలుబోలునే. 721

సుకర ప్రాసము

క. అరవిందాననదీధితి
కురువింద రదాంశకంబు కుఱుఁచు గనిన బల్
గురువిందగింజ వాతెఱ
సరవి న్దగు లికుచకుచను సడల న్దగునే! 722

శా. అన్నా నిన్గని యెత్తిపెంచి యుపవీతాన్వీతుఁగావించి యీ
కన్నెన్బెండ్లి యొనర్చి మీ రిరువురు న్గారాముచేనొప్పఁగాఁ
గన్నుల్లల్లగఁ జూతునంచు మదిఁ గాంక్షల్మీఱనేనుండఁగాఁ
జిన్నం బుచ్చితి విన్ని నాళ్ళు నను దుశ్శీలుండవై పుత్రకా. 723

శా. సారస్యంబునఁ దండ్రికన్న సుగుణ శ్లాఘుండవైభూమి భృ
ద్భారాదత్త సమస్త విత్తములచేతన్ సత్కళావిత్తముల్
జేరన్ సత్కృతిజేసి నీవలర నీక్షింపంగ మాబోటులౌ
వా రాసింపరె చందమామపొడుపా వారాశి చందంబునన్. 724

శా. ఏమీ పల్కపు నేను బిల్వ, దయలేదే నీకు నాయయ్య ని
న్నేమంటి న్సుకుమార నాయెడను దప్పేదీ కుమారాగ్రణీ!
నామీఁదన్ జలమేలరా తనయ! నన్మన్నించరా పెన్నిధీ!
నీ ముద్దుల్గన నోచినా గదర తండ్రీ! నీతిపారంగతా! 725

మ. అనిన న్మాటకు లోఁగి నట్టులనె వాడట్టిట్ట నా కూర కుం
డినఁ దా నెంతయు సంతసించి యనుమానింపందలంపేది పు

త్రునకున్ బ్రీతిఁగ వానిపై మమతయెంతోకాని మైనున్న సొ
మ్మును దాఁగోడలికిచ్చి సూను భవనంబున్ జేరఁగాఁ బంచినన్. 726

అపూర్వ ప్రయోగము

సీ. కొలని కెలంకునందలి గుజ్జులేమావి
చెంగటఁ జలువ గొజ్జఁగులఁదగిన
సురపొన్నదరికి నుత్తరపుఁ గప్రపుటనం
టులపజ్జఁ బొగడలంటులనెగడిన
బెనుమల్లెలఁగల సంపెఁగలఘుమఘుమ
ల్గలగొని సోరణగండ్లదారి
గని వచ్చు గరువలిఁ గదలు జంత్రంపుఁ బ్రతి
మలు వాయించు మద్దెలరవళికి

తే. దొలుత సుతి కోయిల యొసంగఁ దోడ గోర
వంక తాళము లుగ్గడింపంగ నెమలి
సకియ నటియింప మరునాట్యశాలలీల
పంతుపగ బొల్చు కేళీ గృహాంతరమున. 727

చ. చికిలి కిరీటపచ్చరవ జెక్కడుపుంబని పాదపట్టెలన్
రకమగు బూదిదాల్పువిడిరాజిగి చొక్కపు టెచ్చుకోళ్లపై
సకినల పల్కుగ న్బిరడ సంతన గూర్చిన జంటపోగుట
ల్లికగల కీలుమంచమున వేవడి బాడబుఁ డబ్బురంబునన్. 728

చ. చెఱఁగులు నాల్గు సుక్కెడలఁ జేసి బిగించి గడున్వెలార్చు పూ
పఱపున బవ్వలించి దన పైదలి రాకకుఁ గల్వనేస్తి బల్
చుఱుకు హొరంగు రంగుగల సోరణగండ్లను దృష్టినిల్పి ద
త్తఱపుదువాళి చూపు బెడిదంబునఁ జూచుచునుండి యయ్యెడన్. 729

భావశబలితము

మ. చెలిపల్కెప్పుడు విందునో నగరె నా శీలంబు గన్గొన్న గౌఁ
గిలి నాకెన్నఁ డొసంగునో సకి మృదూక్తిన్ దల్లిబోధింప మా
ర్మలయ న్దోసము గాదె నే మనుదు నాత్మన్దాతవ్రాల్దప్పనే
నలనా మోహినిఁ జూడకున్ననిక నాఁబ్రణంబు లెట్లోకదే! 730

స్వభావోక్త్యలంకారము

సీ. మొదటను రేక యొకుదురున గనుపించి
మొలకలై మొగ్గలై తళుకుఁ గలిగి
గఱిగట్టి పోకల కలమట్టులై బొన్న
కాయల యంతలై చాయలెసఁగి
తాళములంతలై దగనిమ్మపండుల
కొద్దులై బొంగరా లుద్దిగాంచి
తాళఫలంబుల తరములై బంగరు
కుండల జోడులై గండుమీఱి

తే. కొండలవిధమ్ములై తొమ్మునిండ దొరసి
సరిగ విరివిగ నొకటొక టొరసి మించి
మొగమునకు నెగయుచున్న బిగువు గబ్బి
గుబ్బ చన్నుల చెలికౌఁగి లబ్బు టెపుడొ. 731

ఔత్సుక్యము

సీ. తరియించు టేలాగు తలిరుటాకుంబోడి
వెలలేని సరసోక్తి వినకయున్న
వడదేరు టేలాగు వాలుఁగన్నుల కల్కి
వలిపపయ్యెద గాడ్పు సొలయకున్న

తమి బుట్టుటేలాగు కొమిరెపాయపు టన్ను
తలమానికపు దండ గలుగకున్న
నిదురించు టేలాగు నెలఁత వేడెపు గుబ్బ
నిండుకౌఁగిట నంటి యుండకున్న

తే. తాపమారుట యేలాగు తమ్మికంటి
గళరవమ్ములు మంజీర కలరవములు
మూల ఱాకమ్మి బెళుకులు మొలకనగవు
లెనయుఁ బైకొని రతి నలయించకున్న. 732

వ. అని దురంత చింతాశబళితాంతరంగుండై కులకాంత మీఁద నొలసి
యెల్లని తమి నున్న సమయంబున. 733

క. సుతు చెంతకుఁ దన కోడలి
సతతము గైసేసి పిలువ చలు వలరు మరు
త్పతదేలాలత నాలో
లత నాలతకూన తొట్రిలం బడ నగుచున్. 734

ఉ. తచ్చనలాడి బువ్వుటడిదంబు గ్రమంబున సన్నలెత్తఁగా
వచ్చిన రీతినంత గడువైపున గౌఁగిటఁ గ్రుచ్చి మెల్లనే
నచ్చెలి నంచలంచ లడు గామడగా దొడి తెచ్చి బిడ్డఁడు
న్నచ్చట నిల్పియేగెను రయంబున నొక్క నెపంబు తోడుతన్. 735

ఉ. ఎప్పుడు బ్రొద్దుగ్రుంకు సతియెప్పుడు జేరఁగవచ్చు దాని సొ
మ్మెప్పుడు నాదు చే దొరకు నెప్పుడు వారలతాంగి కిత్తున
న్నెప్పుడు గారవించు నిది యేక్రియ నోరుతునంచు నుండఁగా
నప్పుడె వచ్చె నింతి *మగఁడైన దురాత్ముని నమ్మవచ్చునే!* 736

క. వెలయాలిచైవు లెంతయుఁ
దలఁపుచుఁ దద్విరహ వహ్నితాపాలసుఁడై

గలఁగు బతిన్ రతిచింతా
విలమానస యగుచుఁ జేరి వినయం బెసఁగన్. 737

యతిభేదము – అపూర్వ ప్రయోగము

చ. మెలి ముకుకెంపు మేల్చిలువ మేపరి ఱాపనికీలు చిల్క సూ
రెల విడిదాచు కుందనపు ఱెక్కల చక్కని చెక్కుపండు టా
కులు కొనగోటఁ జీలిచి బుగుల్కొను గప్రపు సున్నముంచి య
చ్చెలి మడు పోరనుండి తమిసిగ్గున డగ్గరి వీడె మివ్వఁగన్. 738

క. మడుపుఁ గరమ్మునఁ గైకొను
వడుపునఁ జెలికేలు బట్టి వద్దికి దివియన్
బడఁతుకు యొదుగుచు మెల్లనఁ
దొడతొడ యొఱయ న్విరాళితో వసియింపన్. 739

క. అత్తఱిని నాగదత్తుఁడు
బత్తిగలుగు సతికి దనదు ప్రౌఢిమ జూపన్
జిత్తంబు గరఁగి మోహపుఁ
దత్తరపు దువాళి మీఱ దయ దైవాఱన్. 740

నవోఢా సంగమము

సీ. సాచీకృతాననోజ్జ్వల మందహాసంబు
సకటాక్షతాటంక చకచకంబు
హుంకార కంకణ క్రేంకార నినదంబు
స్ఫురిత వక్రీకృత భ్రూయగంబు
కరనిరుద్ధస్తనోపరిభాగ చేలంబు
హస్తి ద్వయీ కృతస్వస్థికంబు
కుంచితాంగక్రియా గుప్తనీవీ గ్రంథి
ధీరసంయుత కోమ లోరుయుగము

తే. విలసిత స్వేద వదనాబ్జ విలసనంబు
గాఢ పులకోద్గమంబును గలుగు సతిని
దొలుత రతిఁ దేల్చె నాగదత్తుండు దనదు
విలువ జవరాలి కూటమిఁ దలఁచి సజ్జ 741

తే. అపుడు నిట్టూర్పు నిగుడించి యలరు సజ్జ
నవ్వ లవ్వలి మొగమున బవ్వళించి
మెల్లనే చేతిగాజులు ఘల్లు రనఁగ
గృహిణి పాదంబు లొత్త నిద్రితుఁడువోలె. 742

క. ఉండునెడ నతని మంచము
దండఁ బదప్రాంత సరణిఁదన చెఱఁగు మహీ
మండలిఁ బఱచి శయించెను
నిండిన ప్రేమమునఁ దరుణి నిద్రాన్వితయై. 743

శా. అంతన్లేచి లతాంగి మై దొడవు లాద్యంతంబు సంతోషిత
స్వాంతుండై సతిసేయు భాగ్యవశతన్ జంపన్దలం పేది వాఁ
డెంతేనిన్ దయలేక పుచ్చుకొని తానిల్వెళ్లి యా వేళనే
చెంత న్నిల్వక వారకాంతయిలు జొచ్చె న్సిద్ధసంకల్పుఁడై. 744

తే. చొచ్చి తన నెయ్యురాలికిఁ జూపి దాని
తల్లి పాతరలాడ సొమ్మెల్ల నొసఁగె
దలఁచుకో నేరఁడయ్యె మీఁదటి తెఱంగు
నింక నిమ్మన్న నేరి సొమ్మివ్వఁ గలఁడొ. 745

– నాగదత్తుని దుష్టత్వములు –

క. ఇచ్చిన నా సొమ్మంతయు
మచ్చికరాఁ దీసి కొన్ని మాసంబుల కా

నెచ్చెలిని గన్న జంతటు
బచ్చెనమాటలను బయలుపందిలి యిడుచున్. 746

అపూర్వ ప్రయోగము

సీ. పడుచులచే వాని పాదము ల్గడిగించి
హొయలుఁ బావడఁ దడి యొత్తఁ జేసి
కైలా గొసంగి వేగంబె దోకొనిపోయి
తళుకుఁ గుంకుమ గంధ మలఁది చలువ
గట్టించి యొరయెత్తు కపురపు బాగాల
విడె మిచ్చె వరములు బడసి కన్న
లేజవరాలితో రాజసంబుగవాని
మంచంబు చెంగట మంచిచీని

తే. చాపపై నుండి యుచితసల్లాపగరిమ
నుబుసుఁ బోకల నొకకొంత యూరడించి
వెలల బన్నెడు దనకూళ తలఁపునేఁడు
గాన లేఁడని వెలనేస్తకానిఁ జూచి. 747

అపూర్వ ప్రయోగము

క. ముంటిమొన నిల్చినటు లే
ముంటిమి నినుఁ బాసినట్టి మొద లీవరకున్
వెంటనె నాఁగంటను నినుఁ
గంట నిదానంబు గంటకాదే చెలియా! 748

కాక్వాక్షిప్తము

క. ఇచ్చునెడఁ గనలు గర్జిలు
నిచ్చియు నచ్చియును జాఱు నేదెసకైనా

హెచ్చుగ నీవలె నిచ్చునె
యచ్చటి ఘనుఁ డెపుడు మాధవార్యుని తనయా? 749

చారుతావినోక్తి

ఉ. కోపముగాని చూపు నెలకొన్న వికారము లేని రూపు సం
తాపము రాని యేపు నిరంతంబును వేసట లేనిప్రాపు నె
ప్పాపమునేనిఁ బాపు కలబాగెపు నెమ్మదికోపు బూమిలో
వైపున నీకెగాక బెఱవారికి లేదుగదా ధరామరా! 750

పంచదశవర్ణ యుక్త పాదయమకము

క. ఔరా మాధవయజ్వ కు
మారా మను మదన సమర మాధుర్యుఁడవై
ధీరా విటార్య యేలితి
మారామను మదనసమర మాధుర్యుఁడవై. 751

ఏక నియము ద్విప్రాస లయగ్రాహి

ల. మాఘు వనకుంద కుసుమౌఘు వలదుత్కట ర
సౌఘువరణీయ జిత మాఘువచన శ్రీ
లాఘువ వచోవిభవ నాఘు వశమానస సు
మౌఘు వనజ వ్రజనిదాఘు వసుమూర్తీ!
మేఘువ దిభోత్తమ ఘటాఘువలయ ధ్వనిన
మోఘువసతీద్య శరలాఘువ భుజాజో
రాఘువ సమానకవి లాఘువనివృత్తికర
మాఘువన సాలవనమేఘువరదానా! 752

క. మెచ్చితి నన నిక్కముగా
నుచ్చాటన జేయఁదలఁచి యున్నదియని వాఁ

డచ్చెంగటఁ దత్సుతఁ గని
పచ్చని కాసునకు వెరవుబాయక యంతన్. 753

క. ఓరమణి! యిట్టులేటికి
హారమణీ భూషలిడక యసురుసు రనుచున్
దీరని చింతాభరమున
గూరెద విత్తెఱఁగు పేరుకొనుమా! తెలియన్. 754

చ. తొలురతి నీవు నన్గెలిచి తోడగు మోవికి కావిడాల్, కర
మ్ములకును బచ్చఱాకడియముల్, జనుదోయికి హారము, ల్కటి
స్థలికిని మేఖలంబును, బదంబునకందె యొసంగి పోరుటి
మ్ముల వెనకౌట కొప్పుజలమున్ ముడికట్టులఁ గట్టితే చెలీ! 755

ఉ. ఏటికి నన్నెదుర్కొన వదేటికి కౌఁగిఁట గ్రుచ్చి చేర విం
తేటికి విన్ననయ్యెద వదేటికి చూచెదు తిత్తచూపులన్
మాటితివెందు నీకులుకుమాటలు నీ నగుమోము తేటలో
పాటల పాటలాధర కృప న్గనుమా యనుమానమేటికిన్. 756

మోహము

సీ. భామినీ మోముఁ దప్పకజూచుమోహంబు
నెలఁత నీమైసోక నిలుచుబాళి
బాల నీమధురోక్తు లాలించఁ గలప్రేమ
పడఁతి నీమోవి ముద్దిడు తలంపు
చెలువ నీచన్గవఁ జేపట్టు తమకంబు
కలికి నిన్గిలిగింత గొలుపు వలపు
లలన నీయాడిగంబులకుఁ బాల్పడు మేలు
వనిత నీకౌఁగిటఁ బెనఁగెడు తమి

తే. వెలఁది నీయుపరతిమీఁద బొలుచు హాళి
కొమ్మ నిను దక్కి దక్కించుకొనెడి యాస
ముమ్మరమ్ముగ నన్నేచ మోడిదగునె
చలముఁ జాలించు పరిపూర్ణ చంద్రవదన! 757

త్రిప్రాసము – అపూర్వ ప్రయోగము

క. వెడవింటి జేనినేనియుఁ
గడకంటనె నేలుకొనఁగఁగల వెలనవలా
పడకింటిలోన వింతగు
కడకంట చరింతె నన్నుఁ గాదని యవలన్. 758

సీ. మేఁత లొసంగిన బూఁతలు బూసిన
గనుక ట్టొనర్చిన గాతలిడిన
మందులు బెట్టిన సందిటికడ నీవి
కట్లు గట్టొరులకుఁ గాకయుండఁ
జెరివిన బూవులు చేనంటనిచ్చిన
వాడెలు గూర్చిన భద్రకాళి
బంపిన మోహిని నంపిన మంత్రతం
త్రముల బన్నినగావుల మరిచినను

తే. మాయలాడివి యొకతృణప్రాయముగను
పడక లందుల గుట్టికబాళి బెనచి
చెలుపు నిధనంబు తల్లికిఁ జేర్చునటుల
గావు నీ నాయెడ తలంపులో వెలంది. 759

వృత్తప్రాస సంస్కృతి

సీ. ఇదిగదా కొన్ని పన్నిదములనే నీవు
నెత్తమ్ములాడు పొందికలకూట

మిదిగదా నీచేత హృదయంగమంబుగా
వీణానినాదంబు విన్న చవిక
యిదిగదా యానాటి కొదవిన పొలయల్క
వాదుదీర్చిన నెఱవాది చిలుక
యిదిగదా మనము సమ్మదకథాలాపముల్
మున్నుబల్కుచు నున్న వెన్నెలబయ

తే. లిదిగదా సంభ్రమారబ్ధ మదనకదన
సమయ సంజాత సమధిక శ్రమముదీర
వేడుకల విశ్రమించిన బైఁడి మేడ
మఱువ నీతోడు దయఁజూడు మందగమన! 760

కావ్యలింగాలంకార హేత్వలంకారద్వయ సాంకర్యము

సీ. కామినీ నీనెమ్మొగము పూర్ణచంద్రుండు
చెలువ నీ కనుబొమ లెఱుకువిండ్లు
చివురాకుఁ బోడి నీచెవులు చక్కిలములు
తొయ్యలి నీమోవి దొండపండు
తరుణి నీదంతము ల్దాడింబవిత్తులు
కలకంఠకంఠి నీపలుకు తేనె
యింతినీ నునుబుగ్గ లిప్పపూమొగ్గలు
బోటి నీ గుబ్బలు తాటిపండ్లు

తే. బాల నీవళుల్ సైకపు పాలతెరలు
వనిత నీకటి చక్కెరనునుపు దీవి
గనుక మధురాంగి నీమేను కమ్మతావి
విటహృదాకర్షణ విధాయి విద్యయయ్యె. 761

శ్లేషానుప్రాణిత రూపకాలంకార వ్యక్తోపమాధ్వని

సీ. పల్లవపాణిధమ్మిల్ల మభ్రచ్ఛాయ
మగువ సిబ్బెంపుచన్నుఁగవ సున్న
కంజాతనేత్రి వక్త్రము మహోదర్భము
మానవతీమణి కౌను బయలు
చిన్నారికన్నియ జిగినెన్నొసలు కల
చిలుకలకొల్కి పొక్కిలి భ్రమమ్ము
జవ్వని రూపంబు చంచలాప్రాయంబు
వారణయాన నూగారు జల్లి

తే. యైన నొకయింతి చూచిన యంతలోన
నెల్లవారల మిగుల మోహింపఁ జేయు
మహిమగల నీకు నఖిల భూమండలమున
మోహినీనామ మన్వర్థమునఁ జెలంగె. 762

ఉ. గ్రక్కున గౌఁగిలించి దెలిగన్నుల చల్లని చూపు జూచి నీ
చక్కెరమోవి తేనియ లొసంగి మనోజుని కేళిఁ దేల్చి నా
యక్కఱ బాపుమన్న వదనాబ్జమున న్జిఱునవ్వుఁ దెచ్చి యా
జక్కవ చంటి యిట్లనియె జక్కెర లొల్కెడు ముద్దుబల్కులన్. 763

సీ. చదువును గుడికొల్పు సాధనయును కడ
గోసరించిన యట్టి యునికిఁ దలఁచి
వీణాది సంగీత విద్యలొజ్జకు మళ్ల
నొప్పగించిన యట్టి యునికిఁ దలఁచి
యిల్లాలితోఁ బొందు నెడజేసి యిచట ని
న్నొంటి యుంచిన యట్టి యునికిఁ దలఁచి

తే. యేమి పలుక నీకు నెట్లుండునో యనె
డునికిఁ దలఁచియగడు మనికిఁ దలఁచి

యున్నదానగాని నిన్నెఱుంగకయుండఁ
గలదె చింతకొండు కారణంబు. 764

ఇష్టనిషేధాభాస రూపాక్షేపాలంకారము

సీ. తలఁపులోఁ బాయక నిలు తనపునరుక్తి
యంత నీ సొమ్మ ననార్యవృత్తి
నినువీడి మెలఁగ లేనన సనంభావ్యంబు
భర్త వీవన నభఃప్రసవకాంక్ష
తొలుదొల్ల నిందురావలె నన్న గర్వోక్తి
చనుదెంతు నేనన చపల గుణము
మరుఁ డేచునన సాక్షి బరఁగని వచనంబు
చలిగాడ్పు సెక యన జనవిరుద్ధ

తే. మరయ నీయధీనమగు నన్నలఁచు నాక
ళాధరుండన భవదుపాలంభరీతి
గనుక నే మాటలు నెఱుంగ నెనరు నిలుపు
సాగుబడి హత్తగుణవిత్త నాగదత్త. 765

తే. ఔర యన్నిఁటఁ బ్రౌఢ వీవౌట వింత
గలుగయో *నాగదత్తార్య!* తెలుపు మనిన
నౌర యన్నిఁట బ్రౌఢవీ వౌటవింత
గలదు మోహిని యిడని నన్గాచు టొకటి. 766

అపూర్వ ప్రయోగము

తే. సమయభేదంబు లాత్మరాగంబు గనక
చూచి యడుగని నినుమెచ్చ చూచినానె
దయకు రమ్మని చెసాఁచి పయఁట ద్రివ్వ
మోహిని తలంపులో నిను మోహరింప. 767

వార్త

తే. కరము గాజులు ఘుల్లన కంచె లొరయ
దత్తనిభ నాగదత్త నీదత్తరంపు
గుత్తగానితనం బెత్తు గుత్తగాను
పంజమాటలఁ గూడు నా లంజరికము. 768

మ. అవురా! యెంతకు దట్టిగట్టితివి మే లాహా బళా మంచి వాఁ
డవె పో వేఱొకచోటఁ గానవె కదా! *టాటా ల్గుణించంగ* నీ
ఠవళీవిద్యలు జూపనోర్చునది వీటన్లేదు మాబోంట్లతో
నవుగాము ల్గన నట్టి క్షుల్లకముగా కాపోశన ప్రాయమే. 769

వ. అని మధ్యధీర పల్కిన పల్కులు తన చెవులకు ములుకులు
గాఁగ బులుకు పులుకునం గనుంగొని యపుడు. 770

గుణీభూతవ్యంగ్యము

సీ. గాజుకుప్పెల వంటి గబ్బి సిబ్బెపుటుబ్బు
చిన్ని గుబ్బలు గోరఁ జెనక వెఱచి
చీనిచక్కెరవంటి చెంగావి వాతెఱ
యింత పల్మోన సోకనీయ కళికి
జిగిమల్లె పూవంటి చిన్నారి నెమ్మేను
బిగువు గౌఁగిఁట నాని పెనఁగఁ దలఁకి
హొసతమ్మి నూల్వంటి యసదు లే గౌనుపై
నోరగాఁగఁ బరుండి యెరగఁ గొంకి.

తే. మనసు దీరఁగ నొకనాటి యునికి లేక
మోసపోయితిఁ గసికాటు ముచ్చటలనె
నింతలో ననే నన్ను నీవింత సేయు
టెఱుఁగ నేరని కతన బూర్ణేందువదన! 771

ధ్వని

సీ. వడగండ్ల చేత దేవరగుళ్లు నిర్మింపఁ
బట్టి కన్నుండఁ గన్నాపఁ దివియ
నిసుము నన్నము సేయ నెండమావుల నీళ్లు
గావింప నేన్గుఁ గన్నాన లాఁగ
నీట ఱాల్ దేలింప నీళ్లు మూటగఁ గట్ట
నెడ పులిమీస లుయ్యెల లొనర్ప
బొమ్మల పోట్లాట పొనరింప వర్షధా
రల నెక్కి డిగఁబరల్ రాత్రి రాత్రిఁ

తే. బగ లొనర్ప మాధ్వలశాస్త్ర పటిమ దొరల
తలఁపు జంగాల బూటకంబులు గరీబు
కరుణ కోమటినిజమును గలికిచెలిమి
నేను దెలియంగ గలనె యోసాని యవల. 772

సీ. పొలఁతి బూరుగమాని పొడ వడవికిఁ గాయు
వెన్నెల చెప్పుడువిద్య బిరుదు
మాష్ణినిబీరంబు ముష్టి పండందంబు
పలనాటి గొల్లల పాటజాతి
దొమ్మరి పెద్దతనమ్ము ఱాబొమ్మ సిం
గారమ్ము బక్కయగారి బలివి
వెలమత మానమ్ము వెఱ్ఱిజాణతనమ్ము
రాచగబ్బితనమ్ము నాచురితవు.

తే. కోఁతుల శివమ్ము నాలవజాతి తపము
శ్రోత్రియుని తెలుఁగు కవిత కింశుకముతావి
జడునిచదువును బెస్తనేస్తమ్ము వలెను
జేసి తీజాడ నిఁకనేమి సేయువాఁడ. 773

తే. రావిపువ్వును బెండులోఁజేవ పిచ్చు
గుంటు పర్వును గుఱ్ఱపుకొమ్ము కాకి
తెలుపు రాయంచనలుపు మించుల నిలకడ
గలుగ వెలయాలి వల పిల గలదె యనుచు. 774

తే. *ఈయ గొరగాక యక్కొమ్మ బాయలేక
పణ్య వృద్ధాంగనా మహోపద్రవమున
నారివేరంబురీతి నిందందుఁ దిరిగి
గోచికాఁడయ్యె బాపన కోఁడెకాఁడు. 775

సీ. తలమాసి పువ్వుటిత్తులకు జిల్గురుమాలు
బట్టగట్టిన తల బట్టగట్టెఁ
బడవవాటున వాటుబడ్డ చన్గజనిమ్మ
కాయ గాచిన చెయి కాయగాచె
నాఁకటి పెక్కువ నతివ కౌఁగిటి నంది
చిక్కజారిన మేను చిక్కబారె
వెకలియై తిరుగ నేవేళను రతికేళి
కళలు దేరెడుమోము కళలుదేరె

తే. నిన్నియునుగాక యూరకే యేలమాను
వారకాంతల చెంతలఁ జేరెనేని
యేడకుల మేమివర్తన మెట్టినడక
యేటి గౌరవ మేమని యెన్నగలదు. 776

తే. తల్లిదండ్రులు వాని వర్తనము రోసి
ప్రాణములు దాఁచుకొనెడు లాభంబు గనిరి

---

* ఇవ్వ – పూ.ము.పా. యతిభంగం

వారి శుశ్రూషయందుఁ దద్వనిత యుండె
వాఁడు రెంటికిఁ జెడిన రేవణుని బోలి. 777

క. విచ్చలవిడి లంజల దిన
వెచ్చములకు జూదగాని వెచ్చములకు ని
ప్పచ్చరమై తనలాహిరి
వెచ్చములకు లేక మ్రుచ్చు విద్యకుఁ జొచ్చెన్. 778

వ. ఇత్తెఱంగున కన్నాగదత్త నిభుండగు నాగదత్తుండు ధీరశాంతనాయకత్వం బుద్వాసనంబు జేసి గానంబు, కవితయు, కొక్కోకంబు, జూదంబు, దేశభాష, లిపిజ్ఞానంబు, లిపిలేఖనంబు, చరాచరాన్యధాకరణంబు, విలువిద్యయు, సర్వశాస్త్ర పరిజ్ఞానంబు, శాకునంబు, సాముద్రికంబు, రత్నపరీక్ష, అరదంబుఁ బఱపుటయు, తురగారోహణంబు, మల్లశాస్త్రంబు, పాకచమత్కారంబు, దోహదప్రకారంబు, ధాతుగంధరసవాదంబులు, కుట్టపనుల, వినోదంబు, మహేంద్రజాలంబు, జాలాగ్నిస్తంభనంబులు, మెనకట్టు, వాకట్టు, వయస్తంభనంబు, వశ్యాకర్షణవ్యామోహనంబులు, విద్వేషణోచ్చాటన, నంహరణ, కాలవచనంబులు, పక్షిగతిభేదంబులు, యోగరాగంబు, వచనసిద్ధి, ఘుటికాసిద్ధి, యింద్రజాలంబు, అంజనంబు, ధ్వనివిశేషజ్ఞానంబు, వంచనంబు, స్వరవంచనంబు, మతిమంత్రౌషధక్రియలు, చోరత్వంబు, చిత్తరువు వ్రాయుటయు, లోహకారకత్వంబు, కాసెపనియు, కులాలకర్మంబు, వడ్లంగిపనియు, మేదరపనియు, జోళ్ళు నిర్మించుటయు, సాలెపనియు, నదృశ్యకరణి, దూత్యకరణి, వేఁటసన్నాహంబు బేరంబు, పాశుపాల్యంబు, కృషియు, మైరేయంబులుగూర్చు వగలు, లావుక కుక్కుట మేషాదులఁబోరు హత్తించుటయు ననెడు చౌషష్టివిద్యల లెఱింగి దత్తరమ్ముల కొదలేక యదరుబెదరు సోకనీక మదముమీఱ ముదముదేర నొంటికి నొంటిదప్పికి దప్పినిదుకానిదుర చేసి తనతోవాసికి నుర్వర నెవ్వరైన నాన

బూనుదురానుదురకన్నుగల దొర నెదురుకాక నిఁక నీదైవానుగ్రహంబున నిజదురాగ్రహంబునను నుగ్రారి విగ్రహంబులు విగ్రహంబున నిగ్రహంబుసేయు జాగ్రతనుండేరి కాదంబరీపానవాదంబున మోదంబుమీఱి జూదంబున చౌర్యవినోదంబున సంసారఖేదంబు విడిచి లజ్జగడచి మట్టువీడి గుట్టుఁబోనాడి రట్టునకు లోగి పెట్టునకు నాగి పెక్కుమాట లొక్కచోట పిక్కటిల్ల తక్కువెల్లజూటువగలు మాటతెగలు చాల దెలిసి లీలమలసి వడిసుళ్లనుబడి గుళ్ళను జరియింపుచు సిరిపెంపుచు నిజ జంజన్యమాన కైతవగాత్రుండును తంతన్యమానదురితచరిత్రుండును పాఠ్యమానాంబు స్వీకృతకలితముఖుండును రారజ్యమానదుష్టసఖుండును నగుచునగుచు నందునందు నందుఁజెన్నొందు వాసరమ్ములు మీసరమ్ములుగాఁ జాలకడపట గడపంజాలక. 779

తే. కావు ములుబంతి సికముళ్ళు గద్దగోరు
నల్లదట్టిసబిల్ల కన్నంపు కత్తి
బూది దివ్వార్పుపురు విసుమూదు గ్రోవి
తోలు నిచ్చెన మొదలు ముందుగ ధరించి. 780

అశుభశకునములు

సీ. ఎచట కేగదవని యెవ్వరు నడుగక
తంబళి బాపఁడు తారసిలక
తుమ్మెడు పులి నక్క తోడువచ్చెదనను
పలుకులు వీనుల వినక పిల్లి
యడ్డంబుగాకను గొడ్డురా లెదుటను
నిలువక జాగిలంబలుకు డిడక
పాలవెన్నకుఁబోక పక్కిపై రొప్పక
పొనుకుఁబడిన యగ్గి బొగ్గులు దిస

తే. మొలనరు పరపు మైలచీరలు దూది
కసవు తొండయు గుడ్డి మూగ కఱిచిలువ
విధవ కుందేలు పొగ నొంటిపిచ్చుగుంటు
సూనెతలవాని యెడురుగాఁ గానఁబడక. 781

శుభశకునములు

సీ. మునుక్షేమకారి యాడిన పాలకుడినుండి
యెడమ కేతెంచినఁ గుడి భుజమద
రిన వాయసంబు దీర్చిన పైడికంటె వే
కలయ బలికిన బంగారుకలళ
మెదురైన గుడిపల్కు లెనసినఁ గాడిద
లెలుగిడ వేశ్యల నెలమి గన్న
కలకల దక్షిణ గౌళి పల్కిన మేన
జల్లని గాడ్పు విసరినఁ గవగ

తే. బ్రాహ్మణు లెదిర్చినను ఘంట రవళి వినిన
నైదువలు పాటఁ బాడిన నశ్వహేష
వినఁబడినఁ బండ్లు గాన వచ్చినవి మొదలు
మేలుశకునంబు లెఱిఁగి యవ్వేళలందు. 782

క. ఆయన సేయని పాతక
మే యనువున లేకఁ బురికి నెడయై జని దా
బోయల గూడుక దెఱువుల
నాయకు లేతేర తాను నడుమ నడుచుచున్. 783

తే. ఎన్ని గోహింస లెన్ని స్త్రీహింస లెన్ని
విప్రహింసలు గురుల బాల హింస

లెన్ని గావించె నేమని యెన్నుకొనునొ
పోయె నీతంబు బాపన బోయ మదిని. 784

క. ఆజాడల మెలఁగుచు నే
యేజాడల గట్టి కొట్టి యెదలఁ గిరాతుల్
జేజేయని దనుఁ గొలువఁగ
రాజుల నగరములు జొచ్చి రాయిడిఁ జేయున్. 785

ఛప్పన్నదేశ నామధేయ సీసము

సీ. మాళవ మళయాళ మత్స్య చోళ విదేహ
కురు విదర్భ పులింద కొంకణాంగ
కర్ణాట చేది టెంకణ వత్స సింహళ
మద్ర భోట సుదేష్ణ మగధ యవన
కాశ విరాట కేకయ కుంత లావంతి
సౌరాష్ట్ర శబరాంధ్ర చేర పాండ్య
ఘూర్జర సాళ్వ కుకురుహూణ నేపాళ
బాహ్లీక శక వంగ పౌండ్ర లాట

తే. కోసల కరూశ పాంచాల కుత్స నిషధ
సింధు గాంధార కేరళ సింగళాట్ట
శూరసేనోత్క ళమరు కాశ్మీర బర్బ
ర కరహాటాఖ్య దేశముల్ బ్రబలి తిరిగి. 786

ఉ. కామగమైన రూపములు గాంచుక కాంచి గయాప్రయాగ మా
యా మధురా కవేర తనయా యమునా సరయూ మలాపహా
హైమవసుంధరాచల హిమాచల రాజిత శైలతామ్ర ప
ర్ణీముఖ వాహినీ పురవనీ నగము ల్జరియించు యావలన్. 787

క. లోవాడియు వావాడియు
చేవాడియుఁ గలిగి మిగుల సీమారామా
గ్రావాగ్రహార జనపద
దేవస్థానాటవులను ద్రిమ్మరు కతనన్. 788

సీ. వలుద గుబ్బలమీఁది చలువ ముత్తెపు పేరు
లిరుకు నిల్వుల దట్టి పొరలఁ జొనపి
సాగి మ్రొక్కటు జూపి పోగవ్రేళ్లను మట్టి
యలు జిమ్మి యంకుల నణఁచి తిగిచి
యవలి వానికి సున్న మందిచ్చి చేదీయు
ననువున కమ్మ లల్లంత మీటి
సందడి నలజడి నంద జేయిమ్మ ని
యుంగరంబులు లాగి చెంగ విడిచి

తే. గత్తెరల నొడ్డియాణముల్గత్తిరించి
కుంపటిసుముల సవరంపు కుప్పెలూడ్చి
కెడల యవిజూపి మెడనూలి కీలువాపి
వరుసవారల వెతలఁ బాల్పరచి రందు. 789

క. ఇరువురు మువ్వురు నలువురు
తెరువులఁ దెరువరులఁ దాము దెరువరు లగుచున్
చొరవగని నొంటి పాటున
మొఱపెట్టఁగఁ గొనిరి చేతి ముడుపులు కడిమిన్. 790

సీ. నిదురించు వారిలో నిదురించి నటులుండి
దొరకిన వెత్తుక జరుగువారు
మీవారు వేరె రమ్మా వెంట నన పిల్చి
పడుచుల నెగమీటి పరుచువారు

సున్నంబులోపల సొక్కుమందులు బెట్టి
కలిగిన వంకించి తలఁగు వారు
వెలయాండ్రఁ దప్పు చైవులు దార్చి బంతులు
నోటిలో నిడి దోచి దాటువారు

తే. కొంగురాలను పెడతలఁ గొట్టి కెడపి
సొమ్ము లాగించి సందడి జుణుఁగువారు
తారు దొంగలి దొంగలఁ దామె తఱిమి
పట్టు పట్టంచు నూడని బాడువారు. 791

వ. ఇట్లు దిరిగి తిరిగి యున్మత్తుఁ డైన నాగదత్తుఁడు తత్తడి కిత్తుమొత్తంబు మిణుగుర్లఁ బోలి, యంబరంబుల డంబరంబులు బంగారు సొమ్ముల సింగారంబులు, చూపులయేపులు, పిలుపు మెలపులు, నయమ్ము లభయమ్ములు, క్రొవ్వుల నవ్వులు, యిక్కువల మక్కువలు, గచ్చులమెచ్చులు గలిగి తద్భటులంత నంతర్గతంబున. 792

- నాగదత్తుడు వేంకటేశ్వరస్వామివారి రథమును అడ్డగించి యుద్ధము చేయుట -

క. అందులను దనివి చాలక
యందఱు నొకచోటఁ గూడి యదిరా మనకీ
సందడి జుణుఁగుల దీరునె
తుందుడుకుల సామిసొమ్ము దోఁచక యున్నన్. 793

చ. అని రథమార్గమం దరిగి యావల మావులతోటఁ బశ్చిమాం
బుధిని నినుండు గ్రుంకకయ మున్నుగ డగ్గరఁ జేరి యందఱున్
గనుకని వెన్ను బొక్కసము గ్రక్కున నడ్డము దూరి జూచి మో
చినటుల రత్నకాంచన విశేష సువస్తులు గొంచు వ్రేల్మిడిన్. 794

అపూర్వ ప్రయోగము

క. వెడల హరిభటులు పైకొని
కడువడి యాసొమ్ము తమవి కాన్కలిడు గతిన్
బడవైచి పోవఁగని వెం
బడి యార్పులఁ బొడుపొడుమని వడి నడరుటయున్. 795

అపూర్వ ప్రయోగము

క. నడచినఁ బాఱుం డప్పుడు
కడితల యరిగెయు ధరించి కఱివేలుపు బ
ల్లడములు దను నఱికినఁ గని
కుడియెడమలఁ దగ్గి యొడ్డుకొనుచు నెబ్బలుచన్. 796

వీరరసము

ఉ. గొంతులు నొవ్వఁగాఁ బరవఁ గూఁతలు గూసిన బంటులైతిరో
పంతములేల నాయెదుట బాఱులు దీరుఁడు మైలసంతలో
గంతులుసాగ వంతయును గానఁగ నయ్యెడు లెస్సఁగోసెఁగా
మంతరసాని బొడ్డు క్షణమాత్రములో మిము గెల్వకుండినన్. 797

అపూర్వ ప్రయోగము

క. ఏవాఁడు గలా డిందుల
నావడి జగడమున కెదుర నగరిపుసుతుఁడై
నా వెఱవక నిలఁగలఁడే
కావున నే నిపుడ గెల్పుఁ గైకొను చరయన్. 798

ప్రాసభేదము

క. నేతును మంత్రము లందఱ
నేతును దద్రిపుల ప్రేవు లీ రణమునకున్

నేతు బ్రియంపడు పొలుపుగ
నేత్రివిధమ్ములను మీర లెనయే తనకున్. 799

క. చెఱకులఁ బన్నిదమాడిన
తెఱఁగున మీరూపు లొక్కతేప నెనసి చే
నఱకుచు బేతాళున కే
డ్తెఱ నెత్తురు సాక సాక తీరున సేతున్. 800

భయానకము - ప్రాసభేదము

క. నాక్లుప్తకాఁచుఁ డంచును
చీకాకుఁగ రెండి మేల చెల్లా చెదరై
మూక బరతేర విసరుక
ఢాకన్ ఝూటు ధడయు ధ్వడ దుముకు మొనలన్. 801

అపూర్వ ప్రయోగము

క. మిడుగురులు రాలఁ బొడిచిన
కడువడి దప్పించి లేదుగాయని తారా
బడుగుంబాపని బాపని
యెడతెగ నియ్యకను జుట్టి యేసలవానిన్. 802

క. కేడెము కత్తి తుపాకీ
లౌడియు విండ్లమ్ము వీటెలం గొని తొలుతన్
జోడులు దాలిచి మేనులు
జోడులు తమకన్నలేదు సూసవి కినుకన్. 803

అపూర్వ ప్రయోగము

క. తనువులను చెక్కు చెమరక
యని చేసిన నాగదత్తుఁ డాసేనల బే

ర్కొనితూరుచు మార్కొని భో
రన గరిడిన్ సాముచేయు రహి నెఱ వేడ్కన్ 804

అద్భుతరసము

క. మొన చేసిన చోటన ధుము
కును ధుముకును సేయు తఱిని కొంచెపు మొనయున్
మొన ధుముకు ధుముకు మొనయును
గనుపించక జేసియంత కాంతాళమునన్. 805

క. పద్దుగ వెన్నుని బలముల
కుద్దుల టేర్పడి దిటమ్ము లొద్దిక యగుటన్
గద్దింపులచేఁ జప్పుడు
విద్దెలు వినుపించు రీతి వితతము మెఱయన్. 806

అపూర్వ ప్రయోగము

క. ఇదిమొన యిది నరు కిది పో
టిది మీటిది చూటిది ధుము కిదె యిదె యని తా
రుదిరిపడి బంట్లు గీటుచు
సదమదముగఁ గాలుఁ గేలు జంటఁ బెనంగన్. 807

క. హరులున్ హరులును గిరులున్
గిరులును గరులున్ గరులును గిరులున్ గిరులున్
మఱియు మఱి దుర మొనర్చిన
కరణిన్ సరిఁబోరి పోరిగరుసు దురుసునన్. 808

నవరసోపమాన యుద్ధవచనము

వ. ఆయెడ నాయెడ వయసుచాయ బోయలు చండితనంబునఁ జండింపుచు భ్రాంతం బుద్భ్రాంతం బాప్లుతం బావిప్లుతం బాహికం బవిధం

బకరం బవికరంబు, విశ్రుతంబు, మానుషంబు, నిర్మర్యాదంబు, చిత్రంబు, భిన్నంబు, సవ్యజానువు, జానువు, క్షిత్తంబు, ధృతంబు, గుడంబంబు, లంబనంబు, సవ్యబాహువు, వినిబాహువు, త్రిబాహువు, సవ్యోత్తరం, బుత్తరంబు, సవ్యకరంబు, తుంగబాహువు, ప్రదికంబు, యోధికం బాపృష్ఠత ప్రహారంబు, వల్గితంబు కుంచితంబు, స్వస్థికంబునను ద్వాత్రింశత్ప్రచారణ వ్యాపారంబుల బచారించి, పరిభ్రమించి, కొలిచిన బంటులవలె చొరవ గల్పించుకొని బిరుదుమాష్టీలయునికి దండ యేమరక, చోరులగతి హెచ్చరిక దప్పక, లోభుల కరణిఁ గేలు సడలక, వసంతము లాడెడు పెండ్లికొమరుల మాడ్కి యాస నెదురెక్కి పైన జిమ్మి, కోమట్ల వహిని లెక్కపెట్టక, బచ్చుల సరవి సరకుఁ గొనక, నిస్పృహుల విధంబునఁ దృణీకరించి, మాంత్రికుల పగిది హుంకృతులు నిగుడించి, విటుల వేరభయంబులు విడిచి, వీరావేశంబుల నట్టహాసంబులు సేసి, రోసంబులఁ గోరమీసంబులఁ దీఁటుచుఁ గలంగక, తొలంగక తిరుగుడుఁ బడక, నైదుఁబదిసేయక బీరంబులు చెడక బీఱువోక యోడక యొడ్డిగిలక వేసరక వెక్కసంబు వేడుకగదుర నసమసమరంబున సవ్యమండలముగా నుండినంబుండరీకాక్షుని గింకరులు సాహంకారులై శంకింపక కుడివంక పక్కళంబుగాని మొక్కలంబున డాసి కరాచూరులన ఝాటులు వ్రేసిన భిల్లవల్లభులత్తెఱంగునకుఁ జిత్తంబు హత్తనీక వడి దరగక, పాటింపక, యోలంబు జూపక, నోసరిలక సడలక, సందీక, వేగిరపడక, జిరచిరబరతెంచక, చలింపక, చాయదరుగనీక, గడిదలలూని ఝళిపించియును తాలించియు, మించియుఁ గమ్మియుఁ దేకువయుఁ దెలివియు మదంబును మచ్చరంబును వేరంబును వెరవును తెంపును సొంపును నింపుమీఱఁ బిడుగులు బిడుగులు గదిసిన చందంబున ముఖచాళిబూని వారలపై ధాణుధారలుం జూప నప్పట్టున జుట్ట పిట్టలావు నెట్టెంపుఁ దాలుపు బలగంబు స్వస్థికంబున నొడ్డుకొని తమకంబులఁ

గమకించుచు హురుమత్తున తూరి యంపరల పరంపరల వెంపరలాడిన
హుసియని దొందడిని పుళిందులు కఱకుమీఱి చుఱుకు చూపులు చూచి
యెందుబోయెదరు నిలునిలుడను కూతలుసేసి గడుసుగొన్న గడిదలలు
బిఱిందికిఁ జొనిపి మేనులు బయలుగాఁ జూచి గోవిందుని సేవకులు
చొరఁగూడక పేరములుబాఱి బారితుపాకులు సంధించిన మేనులువంచి
బొంకించి నాగదత్తుండు తనబలంబుల నెచ్చరించి పరుజులో నెడగండ్ర
పిడిపట్టుగా హత్తించి పరుఁజించుపూనికకై పరుజించి తగ్గితగ్గి డగ్గరి డిగ్గనం
త్రటిత నాట్యములోసేయు జగ్గునకుఁ దమ్మికంటి బలంబంటు వీడక
గంటిమి మేలుమేలని పొగడి గదలని గుడియెడ తెగకం బొడిచి వెంబడి
మొలపిడెమ్ములు రుఖరీన దిగిచి యత్తఱి మిడుక దఱిమిక్రుమ్మిన
చెమ్మటజెందక తడబడక బుడిబుడి నడల నొడళ్లు సోఁకనీకుండ చూచి
నిలుచుక కఫాలు కఫాలున చూరణిబడిబడి బెడాలున జొచ్చి బిడాబిడి
సరిబిత్తరుల మిడుక దఱిమి హత్తిన కడాకడి కరంబుల యడిదంబులు
బెడిదంబులుగా నొకటొకటొరసి ఝల్లుఝల్లున మిడుగురుల రాలుచు
వింజామరల క్రోవుల తేవఁ గోల మెఱుంగుల తెఱుంగునఁ గోలాటమ్ములాడు
బొమ్మలకై వడి మురహరునకుఁ బురవిజయేందిర రతనంపు టారతులెత్తిన
జోతులరీతిఁ గన్పట్టియుండ గండుమీఱి రెండుతెగల నంబులఁ జలంబుల
ద్వంద్వయుద్ధంబునకు సన్నద్ధులై యంతటంతట నందందు నక్కడక్కడ
నాడాడ జోడులుగూడి పాచికల చొప్పున జంటకరుళ్లపోలిక పాములదారి
తాళపుఁజిప్పలభంగి శస్త్రాశస్త్రి కుంతాకుంతి దండాదండి ఖాడ్గాఖడ్గి
గదాగది బాహాబాహి ముష్టాముష్టి కచాకచి యోహరిసాహరింబెనంగుచు
మేనులు వంచుచుఁ దటాలున నేదుఁబందుల చాడ్పున నెఱకలు
నిట్రబొడువ నొడళ్లు ఝాడించుచు సరుచు కొసరుచుఁ దిట్టుచుఁ
గొట్టుచుఁ బాయుచు డాయుచు జడియుచు నొడియుచుఁ గదలుచుఁ
బొదలుచు మిడుకుచు మెడుకుచు వ్రేయుచు రోయుచు విసరుచుఁ

గసరుచుఁ జిమ్ముచు రెమ్ముచుఁ బొడుచుచు వికుచుచు నఱుకుచు
బెరుకుచు నాఁబోతుల కుమ్ములాట మర్యాదను, జెబ్బులులు తారసించిన
వరుసను, లులాయంబులు తలపడిన వడువుననను, తగరులు
సన్నలదార్కొన్నవీఁక, తులువల పోట్లాటమాడ్కి, రక్కాముపుంజులు కఱచి
కాట్లజుట్టులు గఱచుక నారెలుడుస్సి పాఱువరుస వ్రేటులువ్రేసిన
మెరవడిని, చలముఁ గలిగిన పికిలిపిట్టల కిరకిర పెక్కులొక్కని మలపము
లిడుచుఁ గిలకొట్టుచు ఱెక్కలార్పుచు లవిటీలఁ ద్రిప్పుచుఁ బించములు
సేయుచుఁ దల లాడింపుచుఁ గటుకు గటుక్కునఁ బల్లుసోఁక బిరబిరం
జుట్టుకొని వెలియైన తావులు ముడిగిన సరసుక కఱచినకాటులు విడక
కాళ్ళుపట్టక పడి యెగరోజు సవతునను, పిచ్చుకలు కాట్లాడి పట్లుపట్టెడి
జోడున నొండొరువుల తనువులు జర్ఝరితంబులై చిఱిగి తరుణమున
నరుణమున జొత్తిల్లి జొత్తుపాపల వగను పూఁచిన మోదుగులాగున
రౌద్రరసము వెల్లిబర్విన యందంబునమించుచు మఱియుఁ
బెక్కువిన్నాణంబులు సేయుచుఁ బక్కటెమ్ములు వమ్ముగా మోకాళ్ల నూకుచు
తలతలం దాకుచు కేలుకేలునజుట్టి యందుకొనుచు రొమ్మురొమ్మునఁ
గదియించుచు భుజము భుజమున నొత్తుచు నడుగడుగునఁ దాటింపుచు
బీతిబోదులను బడాయింపుచు మదులనెదుగ రోసమ్ములఁ బెంపుచు బెదరి
బెదరి కాంచుచు నలసి సొలసి యలఁతజెంది చింతజెంది బడలికనొంది
వడమించి సేదగాంచి దిటముడిఁగి రుటముడిఁగి లావులు సడలుచుఁ
గొంతకొంత యడలుచు మిడిగ్రుడ్లు బిరబిర ద్రిప్పుచు చక్రమ్ముల నీటున
జిరజిరఁ దిరిగి దగల నెగరొప్పుచుఁ జమురు సడలిన దీపంబులకరణి
తాల్చిన ప్రత్తివత్తుల రూపున నలచిన నిమ్మపండ్లసూటి మధించిన రసము
విధానము దారుచు చూరుచు మెడలు నలసియు తొడలు బడసియు
మూపులు బగిలియు వీఁపులు నొగిలియు, ముక్కులు చదిసియు, చెక్కులు
గదిసియు, ప్రక్కలు వ్రీలియు, డొక్కలు చీలియు, భీభత్సాద్భుత రసంబులు

బెనంగొనఁ బరస్పర విజయేచ్ఛలఁ జిక్కుదీసినటుల, దాయాదుల పాళ్ళు బంచిన యుపమను, రాలుప్రీలిన హవణిక, సంజవేళ జక్కవలు కవ లెడబాసిన చందంబున, తెరప్రతిమలతులను, కాంతలు పొలయల్కల మాఱుమొగంబులు బెట్టిన సొగసున నిరువా గిరువాగై జోడుపట్లు వీడిన జాడ తోడనె నిజబలంబులఁ బద్మాక్షుండు జిఱునగవు మొగమునఁ జెంగలింప శాంతస్వాంతంబుతోదయ దైవాఱఁ గనుంగొని కాయంబుల గాయంబులు మాయంజేసి దొమ్మి కయ్యమునకు సెలవిచ్చిన మోహరమ్మగుననిమొనలో నావేళ దననేగుఁ బెండ్లి శృంగారరసంబు సంబరాల దినుసున దిక్కులు బిక్కటిల్ల నుల్లరపు బిరుదధ్వజ పటపటల పటపటాత్కారంబులు, స్యందనఘటిత ఘంటికాఘణఘణాత్కారంబులు మావంతుల హుంకారంబులు, రథికుల సింహనాదసారంబులు మదావళుల ఘీంకారంబులు, వాజిహేషాచమత్కారంబులు, రాహుత్తుల ఝాత్కారంబులు, వీరభట హుంకారపూర్వక కహకహారభటివారంబులు, దండిచారుల కలకలారావంబులు, క్రెక్కల కైవారంబులు, సింజనుల టంకారంబులు, నిస్సాణంబుల ధణంధణాలు, ధమామీల దిందిమ్ములు, విజయశంఖంబుల ఘుమంఘుమలు, ఫిరంగుం ధింధిమ్ములు జబరుజంగుల ఖంగురింగులు, గుంటిక్రోవుల డబ్బుడబ్బులు, తుపాకీల ఫెళఫెళలు, బాణముల చరచరలు, లకోరీల రింగురింగులు, పెట్లగ్రోవుల వరుసల ఖంగుపెఠీల్ ఢిమిరింగుకఠీల్ధమీల్ ఢాంగుఖణీల్ గుభుల్ చఠాల్ ఢాంధంకరణశబ్దంబు లబ్దంబుల గర్జలదర్జించి, యొక్కమొగి భూనభోంతరంబు భోరుకలంగ నక్కోలాహలంబు వినిమునుపనిచేసిన వీరుల వీరరసంబుగని యిఁక నిల్వరాదని యందు నాగదత్తుండు ముందుగాఁ గొందఱు పుళిందులుదక్కఁ దక్కిన బోయలు, మందిభయమంది భయానక కరుణారసంబులు కళవళమంద నదరిబెదరి, కన్బెదరి, యళికి, బిట్టుళికి, తలఁకి, దెసచెడి, కలగుండుబడి, హల్లకల్లోలమై, అతలకుతలమై, యట్టిట్టై, యుఱ్ఱూఁత లూఁ

గి, హఠాత్పలాయనంబుగా నెక్కడ నున్నవా రక్కడ నుంచి కలవస్తువులు డించి, లక్షోపలక్షలు కోటానకోట్లు, తండోపతండంబులు, పుంఖానుపుంఖంబులు, శాఖోపశాఖలు, నేలయీనిననటుల, మున్నీరు వెల్లివిరిసిన వైఖరి, పుట్టు యిసుళ్ల కరణి, కాకులజోక, కొండ మ్రుచ్చులచాగున, గాడ్పుచేఁ బోవు చొక్కాకులరేక, బుట్టివాయి వెడలు పులుగుల మట్టున, చట్టంబులనెగయు నాకాశబాణంబుల దురుసున, నిచ్చనిచ్చల విచ్చుమొగ్గ విరాలిమొగ్గగా కంచుమించై చిందరవందరై, చీకాకై, తారుమారై, పంచబంగాళమై, చెల్లాచెదరై, గజిబిజియై, బెండాబెడగై, కకావికలై, పటాపంచలై, యథాయథలై, జటకట్టెల తండంబులై, గొఱ్ఱెదాటులై, జిరుకు బండమీఁది పోకలై, జల్లించి యొకడుపోయిన త్రోవ నొకఁడు బోక, నొకనివెంట నొకఁడంటక, నొకనిపల్కు నొకడువినక, నొకని మొగం బొకఁడు సూడక, గొందఱు పిలపిలంబారి యీదారి దప్పిన బలుసాకుఁ దిని బ్రదుక వచ్చుననుచుఁ దిరిగి చూడక కాలికొద్ది వడిఁ జూపు బిరబిర గట్టులెక్కువారును, గొందఱు దొందుమేనల నిటునటు కదలలేక జీనిపందుల పొందికను రక్తార్ద్ర వస్త్రంబులతో బాణాచరంబులు మెళకువ నొదిగి తలక్రిందఁ జేతులిడికొని 'యోవడ్డికాసులస్వామి యీమాఱుగాచిన బిడ్డలంగని మీపేరుఁ బెట్టెద' మని మ్రొక్కుచుఁ గన్నులు మోడ్చుకొని యుండువారును, కొందఱు దొమ్మరుల గుఱుతన నహహాయని బడితీఁగెల వెంబడి నెగఁబ్రాకువారును, కొందఱు బెరుకు బాపనపిసాని బోయల నమ్మించి తోడుకవచ్చి లచ్చి మగనితోఁ బోరువెట్టుకొని యందఱఁ జంపనెసరుఁ బెట్టెనని మోమోటము లేక చుల్లరపు వాకు వాకుల దెప్పిచెప్పి శరబడులం జేరువారును, కొందఱా నాగదత్తునిం గనుంగొని "యోరి పాఱుబోయీ! నీ గొనం బోరబోయె బెండు మునుఁగుట, గుండు దేలుట, కప్పకాటు, బాపనపోటు గలదా, నీవు చింబోతు గంభీరంబున గూబజం కెనలు సేయుచు నిన్నాళ్లవలె

నిన్నాళ్లలో తెరవాటు గొట్టిపొట్టసాకుచుకక్కొవ మేరనీవలె దిరుగక పరుసుబుద్ధి పొడమి *కొఱవిఁదల రాచుకొనుచు వైపున, నగ్గితో మిడుత యొరసిన బద్ధతి, గొరుతో దోమ ఢీకొను త్రోవ, సింగంబుతో జాగిలంబు గవయుజాడ, బెబ్బులితోఁ నీఁగపులి యెదిరించిన పొలుపునఁ,* దమ్మికింటి బలంబుతోఁ గంటుబలాదూరని యెంచక బలాదూరనిన *నీనడుమంత్రపు దొరతనము* నీబంటునెఱతనము హాస్యరసంబున కాస్పదంబయ్యె, నీవే గెలుము పెగ్గెలు మునుపుగ వదలుము యింకనిను గొల్చిన వడిగలతనంబు దక్క" దని మిడిసిపడు మీను కరణి, నీటముంచి విడిచిన సొరకాయ యెగసిన నిక్కున, బిగిసి మిట్టిపడి కేరడంబులు బల్కు గారుడంబులు సాలించి, మెల్లమెల్లనే యవ్వలికి వచ్చి, యడిదంబులు విడిచి గరుడ గంబంబుల డంబున, గండారంబుల బొమ్మల రహిని, మౌనుల తేవను, చక్కఁగా మేనులు నిసుమంత గదలనీక నిలుచువారును, కొందఱు వంకసిగలూడ మొలఁజుట్టిన దట్టులు వీడ బిళ్లమెట్లవాళ్లు తునకలై చీరాడసొక్కు వీడెంబు చొంగలు సెలవులపైఁ జిందులాడ మిడిగదలికను కన్నెలేళ్లవలెఁ జెంగు చెంగున దాఁటి తమపరువులంటు వారిలఁగలరేయని కిలార్చి 'కొలిచిన కొలువులు వీట బోనిమ్మీపాటి గీములం జేరిన మేరలు దక్కు' నని గ్రక్కున నూడనిబాడువారునునై, తనబలంబు చదరంగ బలమువంటి హరి చతురంగ బలంబున కూరకయెదారసం బెగ్గడిలనెగ్గి వేఁటకాండ్రు చోపుడువెట్టఁ బొదలు వెల్వడి పిట్టలెగిరిపోవు చాడ్పున గట్టుల గుట్టల చెఱువుల కురువుల డొంకల వంకల నీరంబులఁ దీరంబులఁ గోనలఁ గానలఁ గలసినయందు కావంత వంతఁ జెందక బలవంతుండైన నాగదత్తుండు దన పొత్తున హత్తి సాహసంబుచేసి సాహసంబుగఁ గొలుచు బోయజాతంపు పెద్దవాండ్రతో 'మీరు కంటిరో కానలేదో పెక్కండ్రు జాతిబోయ' లీయెడ నీలాగాయెనైన నేమాయె నామాయలింక సూడుండీసూడు మీకు దిరుగ మీకొప్పని వారి క్రొవ్వని నణఁగింతు మీరున్నఁ జాలు' ననిన నామేటితో వారలోరప్ప రవ్వ నీయుప్పు

దిన్నవారము గావున తారు నీ తోటివారము యెందుకా కరుమవుసాకిరి లేకున్న నినువంటి జన్నిగట్టులు సాకిరియని సెప్పనేల నీనేల నీనేల చెఱువుతెగి వెల్లువఁ బోయెడి నీళ్లరిగట్టఁ గూడునాపోయిన ప్రాణంబులు మగుడునా యిత్తడి పుత్తడివలె యొఱకు వచ్చునా సామిదోగులై పాఱిపోయెడి వారు తిరుగ రానేర్తురా హరిదళంబు హరిదళంబు చాయ చూతుంతేయీతంతే యని పురికొని పలుకు పలుకుల కతండు నిచ్చమెచ్చి యీపరి యందఱ మొక్కచిదుమై వెంటనే గుంపులుడ్డలు తుటుములు మూకలుగా డాకలు మీఱ నాలుగు కోపులతో నీనిన పులుల బాళిని యూతలు గ్రమ్మిన లీలను పొంగుబారిన చాయను వలలు వేసిన పొందిగను, సుడిగాలి వీఁచుదెప్పరంబున, కొంగలకు దూఱుబైరి డేగలగతిని, కణితీరీగఁలు ముసురుకొను భాతిని చుల్లరంబుల మొత్తంబున, సివంగులు చుట్టుకొను హరువున సరవత్తుల వేగమున, రంజకంబు దినుసున, సురటి దప్పినట్లు, తోఁకచిచ్చునాఁగ నెదిర్చిన పగర గుండెలు చిద్రుపలుగ విదిర్చువలె నిలనద్రువ ననుచుఁ దమతమ ముస్తీదులతో సిస్తుగా దోస్తిని చుట్టుముట్టి కోపాటోపంబున – 809

ప్రాసభేదము – అపూర్వ ప్రయోగము

క. మీసలు మెలిబెట్టుచుఁ గడు
రోసమ్ములు గ్రమ్ముకొనఁ బురోభాగములం
దాశ లద్రువ కేకలిడుచు
దూసినకత్తులను త్రిప్పుడులు గుడుసువడన్. 810

ఉ. వ్రేసినలేదు బంతియని వ్రేటునవెంబడి జొచ్చి బిత్తఱిన్
డాసి బెళాన లాగెను తటాలున వ్రేసి గుణంబు రాటమున్
సీసము కత్తి చొంగణ నృసింహము కొక్కన కెల్లి బెట్టుయ
భ్యాసి విధంబు జూపుచుఁ గిలార్పుచు మేలెగజెట్లకైవడిన్. 811

ముద్రాలంకారము

ఆ. వింగళించి యాటవెలఁది చందంబున
కోపులందు మీఱి యేపుతోన
మిత్రగణము లతి విచిత్రతంబై కొన
దైవగణము లెదురఁ దారసించె. 812

బీభత్సరసము

ఉ. తారసమైన యంత బెడిదంబుగలో వెలిదప్పి తెప్పునన్
మోరలు బోరలల్ల చనుముక్కులు ముక్కులు చెక్కి కేలివాల్
దారులు దప్పనీకనని దారు లెఱింగి తమున్ బిరా, దునే
దారులు మెచ్చ శాత్రవవిదారులునై జయమంది యున్నెడన్. 813

క. తప్పినవారలు పాఱుడు
దప్పినవారలును గ్రోలి తల్లడ పడుచున్
దప్పుటడుగు లిడు చప్పుడు
తప్పుట బాగెము లటంచు దలఁపుచు మదులన్. 814

తే. సేకరించుక తక్కిన మూకనెల్ల
మాయలెడపగలుగు చుక్క బోయమిన్న
కొదమ సింగమ నాయక గూటికురుజ
ముచ్చుదొర కోలు సన్నాసి చిచ్చుపిడుగ. 815

క. అని యేసబాసఁ బిలుచుచు
ననికిన్ మరల బురికొల్పిన బలమ్ములు సొ
జనమించుక నెనరించుక
గనఁ గొంచములంచు నెంచకయె పికిలితమిన్. 816

ద్విరుక్తకందము

క. తొకతొకల నుడికి మిడుకుచుఁ
దికతికలై యొండొకళ్లు దెగుకత్తులబల్
చకచకలు నెసక మెసఁగన్
గకవికలుగ హరిబలంబు కళవళమందన్. 817

– నాగదత్తుడు అనుచరగణముతో పుష్కరిణిలో దుముకుట –

మ. శరధిధ్వాన సమానమై హలహల చ్ఛబ్దంబు రోధోంతరం
బరికట్టం గరిగట్టి దిట్టలయి బోయల్ దాయలై పాయక
ప్పురవీధిన్ బరవీరుల న్గదమ గుంపుల్ గూడి కైజీతముల్
దఱుమ న్బర్విడి స్వామిపుష్కరిణితీర్థంబందువేఁగ్రుంకినన్. 818

– నాగదత్తుడు, అనుచరులు పునీతులై స్వర్గమును జేరుట –

తే. అందుఁబడి వారి మేనులయందుఁ గలుగు
బోయనేతల పాపము ల్బోయెఁగనుక
విధుని పదమున కరిగిన విధుని దూత
మానవులు దెచ్చి రతుల విమానచయము. 819

క. ఆదివ్యవిమానంబులు
గైదండలు దేవకన్యకామణు లొసఁగన్
మోదమునఁ బారిజాతపుఁ
బూదండలు దాల్చి హరినిఁ బొందిరి వారల్. 820

తే. ప్రాణభయమున నంతటి పాపకర్ము
లతులగుహ పుష్కరణిఁ గ్రుంకి హరిఁ గలసిరి
కావలెనటంచుఁ గ్రుంకెడు ఘనులకెపుడు
భ్రాంతమే కామితార్థ వైభవము గనుట. 821

- సకల దేవతలు శ్రీనివాసుని బహువిధములుగ కీర్తించుట -

వ. అయ్యవసరంబున. 822

సవ్యాపసవ్య సప్తధా వృత్యష్టదిక్పాల తద్వాహన మత్తేభపంచపాది - అపూర్వ ప్రయోగము.

మ. హరికీలన్ శుచి వాసవుల్ రవిజుఁ గాలాగ్ని ద్యువుల్ కర్బురున్
నరఖాదార్కి శఖీంద్రు లవ్వరుణుకే నక్రవ్యభుగ్దండి బ
ర్హిరగారుల్ వలికాప్పదైత్య యమ వహ్నిస్వర్పతుల్ యక్షరై
వరపాబ్ధీశ నిశాట సౌరి జల భూవజ్రుల్ భవుంగూడి గో
హరి సారంగ సునక్ర మానవలు లా యా విద్విరూపాధులై. 823

త్రివిధదళయుక్త ప్రాససీసావకలి ప్రాససంసృష్టి సీసము - అపూర్వ ప్రయోగము

సీ. చలువ పుట్టువు లేని గెలువ పట్టగుమేని
చిలువగట్టునఁబూని నిలుచువాని
నలువ యోపికనేని నిలువ రూపగరాని
నలువగు రూపూని యలరువాని
కొలువ పోరిడు మౌని చెలువలరు కడాని
చెలువ పేరెదవాని వెలయువాని
కలువగొంగకు లేని బులువగంగను జీని
వలువరింగులు పైని గలుగువాని

తే. మొనయు వలి పిల్ల లావులా పుల్లమునకు
బొల్లి నెమ్మోము దనరారు పుల్గులేని
పల్లటీలను పెల్లుల్లసిల్లువాని
దాని వరదానిగని వేఱె తలఁపు మాని. 824

అద్భుతోపమ - ప్రాసభేదము

క. చీఁకటి వెన్నెల యెండయు
నేక ముహూర్తమునఁ గలసి యిల వెలసెననన్
శ్రీకాంతయుఁ గౌస్తుభమణి
యాకడ శ్రీవత్సమలరె హరినీయెదపై. 825

క. ప్రాలంబక భాగ్రీవా
రోలంబకటాక్షయుక్సరోజ గృహేశా!
సాలంబకాసురాంతక
యాలంబక హేమవై జయంతీధామా! 826

శృంఖలిత వచనరగడ

*శ్రీవిహార హారకీర్తి కీర్తి తాబ్జతాబ్జ పుణ్య
పుణ్యకాంతి కాంతి ధామ ధామ గోత్ర గోత్ర భూమ
భూమ హారి హారి చక్ర చక్రరాజ రాజరాజ
రాజరాజ రాజకంజ కంజపాన పాన వీన
వీనకాండ కాండభాగ భాగమంద మందరాగ
రాగధారి ధారిదాన దానలోక లోకపాల. 827

ఆది ద్విప్రాసదళమధ్య త్రిప్రాస నియమాంత్య ద్విప్రాసదళ చరణాక్కిలివడి సీసము

సీ. పురహరాదిక సురాసుర దురాసదధరా
ధర వరామిత భరా భరణ దారి
మదవదాకృతి ముదాస్పద మదావళ రదా
గ్రద గదా భుజవదా వదజనౌఘ

---

* యతిప్రాసరహిత తురగవల్గన రగడ

ఖల పలాశన బలాతుల బలాహకకులా
ఖిల పలాయన కలా నిల నిభాస్త్ర
భయరయానమదయాన్వయ నియామక జయా
లయ దయారస మయా శయ విలాస

తే. హేమభూమ సముజ్జ్వల క్షేమధామ
దీన మానస కృష్ణాభి మానదాన
నక్ర విక్రమ హర కరావక్ర చక్ర
పావనావన వేంకటగ్రావ దేవ. 828

భుజంగప్రయాత స్రగ్విణీవృత్త గర్భిత దండకరూప చిత్రసీసము - యెత్తుగీతిద్వ్యక్షరి

సీ. పూతనాదాసుర భ్రాతృ సంత్రాణ సూ
ర్యప్రకాశాకృతీ యప్రమేయ
శేషతల్పాకర స్ఫీత శంఖారి గాం
భీర్యవార్ధి స్థితాభీమవంద్య
దంతి రక్షావరాద్వైత మార్గ ప్రభా
వాత్త చిత్తాధి కాయద్రిధైర్య
కంజనేత్రాశరఖ్యాత జీమూత సం
కాశవర్ణాతిగా కంబుకంఠ

గీ. మున్ను ముని మననమ్మున నెమ్మి నోమి
నెమ్మ నమ్మున నిన్ననే నమ్మినాను
నేమమున నేమమున నెన్ను నీమనమున
మేన నున్నని నెమ్మేని మీనుమిన్న. 829

1. గర్భిత భుజంగప్రయాతము

సురభ్రాతృ సంత్రాణ సూర్యప్రకాశా
కరస్ఫీత శంభారి గాంభీర్య వార్ధీ
వరాద్వైతమార్గ ప్రభావాత్త చిత్తా
శరఖ్యాత జీమూత సంకాశవర్ణా.

2. గర్భిత స్రగ్విణీవృత్తము

భ్రాతృసంత్రాణ సూర్యప్రకాశాకృతీ
స్ఫీత శంఖారి గాంభీర్య వార్ధీ స్థితా
ద్వైతమార్గ ప్రభావాత్త చిత్తాధిశా
ఖ్యాతజీమూత సంకాశ వర్ణాతిగా.

బహువిధ చిత్రకంకణబంధ ద్విగుణిత సీనచరణ చతుష్టయ గర్భిత ద్విపద కందద్వయ సమవృత్తచౌపద యుగ ళాటవెలఁది తేటగీతి మదన విలసిత తురంగవృత్త బహువిధ తాళవృత్తాష్టక ధవళ శోభన గానారాత్రిక గాన జంపె త్రిపుటార్ధచంద్రిక సువ్వాల లాలిపదేలా మంజరి సమతా డిండిమ తాళవృత్త మణిగణనికర తురగవల్గన రగడోదాహరణ సంబుద్ధి కళికోత్కళికార్ధాహిరీ రాగదళ ముఖారి రాగాట తాళదళ కాంభోదిరాగ రూపకతాలదళ కాంభోదిరాగసమపద కన్నడరాగ సాంగత్య కొరవంజిదళరేవగుప్తి సమపద సావేరిరాగైక తాళదళ బిలహరిరాగాటతాళసమపద పుష్పమాలికాబంధ గోమూత్రికాబంధ, శార్ఙబంధ, షోడశదళపద్మబంధ, పాదుకాబంధ, నవరంగబంధ, ఖడ్గబంద, గుచ్ఛబంధ, ఛత్రబంధ, చామరబంధ, గదాబంధ, చక్రబంధ, శకటబంధ, నాగబంధ, రథబంధ, వీణాబంధ, శంఖబంధ, మృదంగబంధ, పాదభ్రమకబంధ, పాదార్ధ భ్రమక వింశతిబంధ భేదకందానుష్టుప్ శ్లోకాంతర్గత చతుర్భద్ర నవరంగ సర్వతోభద్రాందోళికాబంధ యుక్తానులోమ విలోమకంద భాషాశ్లేషకంద కందాటవెలఁది గర్భితాంత్య తేటగీతియుక్త చౌషష్టి భేద చిత్రసీసము.

సీ. సారాగ్ర్యసారస సమనేత్రయుగళ నా
రదరుచికాంతి నర ఘనపనిత
సారాగధీర విశదవీన తురగ భై
రవభవజైత్రభర శుభకరణ
సారాతిహోర విసరచారణహరిసా
రసహిత చంద్రశరజజయనుత
వారాశినారదవర పూజితపద గౌ
రవకటీ ఖడ్గ గరళగళ సఖ

తే. హరినగనిలయ గిరిధర యసురదశన
మణిమయమకుట సురమణి మధువిశరణ
కరివరదకు వరరుచిరతరవసవ న
రహరి లసితదర నిగమ విహరణహరి. 830
(పై పద్యమునందలి గర్భితములు)

1. ద్విపద

సారాగ్ర్యసారస – సమనేత్రయుగళ
నారదరుచికాంతి – నరఘనపనిత
సారాగధీర – విశదవినీతురగ
భైరవభవజైత్ర – భరశుభకరణ
సారాతిహోర వి – సరణ చారణహ
సారసహితచంద్ర – శరజజయనత
వారాశినారద – వరపూజితపద
కౌరటకటిఖడ్గ – గరళగళసఖ

2. ప్రథమ కందము

సారససమనేత్రయుగళ
నారదరుచికాంతినరఘనపనిత సారా

ధీరవిశద వీనతురగ
భైరవభవజైత్రభర శుభకరుణసారా!

3. ద్వితీయకందము

హోర విసరచారణ హరి!
సారసహితచంద్రశరజ జయనుతవారా!
నారదవరపూజితపద!
గౌరవకటి ఖడ్గగరళగళసఖ సారా!

4. సమవృత్తము

సారాసారస సమనేత్రయుగళ । సారాధీరవిశదవీనతురగ
సారాహోర విసరచారణహరి । వారా నారదవరపూజితపద.

5. ప్రథమ మహానవమి చౌపది

సారాగ్ర్యసారస – సమనేత్రయుగళ
నారదరుచికాంతి – నరఘనపనిత
సారాగధీర – విశదవీనతురగ
భైరవభవజైత్ర భవశుభకరణ.

6. ద్వితీయ మహానవమి చౌపది

సారాతిహోర వి – సరచారణ హరి
సారసహితచంద్ర – శరజ జయనుత
వారాశి నాకద – వర పూజితపద
గౌరవకటి ఖడ్గ – గరళ గళసఖ.

7. ఆటవెలఁది

నారదరుచికాంతి నరఘనపనితసా
భైరవభవజైత్ర భరశుభకర

సారసహితచంద్ర శరజజయనుతవా
గౌరవకటి ఖడ్గగరళ గళసఖ.

8. తేటగీతి

సారససమనేత్రయుగళ నారదరుచి
ధీరవిశదవీనతురగభైరవభవ
హారవిసరచారణహరిసారసహిత
నారదవరపూజితపద గౌరవకటి.

9. మదనవిలసిత వృత్తము

నరఘనపనితా
భరశుభకరణా
శరజజయనుతా
గరళగళసఖా.

10. తురంగవృత్తము

తానాతానన

సారస సమనేత్రయుగళ నారదరుచికాంతి నరఘనపనిత
ధీరవిశదవీనతురగ భైరవభవజైత్ర భరశుభకర
హారవిసరచారణహరి సారసహితచంద్ర శరజజయనుత
నారదవరపూజితపద గౌరవకటి ఖడ్గ గరళసఖ.

11. బహువిధతాళవృత్తము

తానాతందనతానా

నారదరుచి ధీరవిశద
భైరవ భవహారవిసర

చారణహరి సారసహిత
నారదవరగౌరవకటి.

12. అష్టకము

సారస సమనేత్రయుగళ । నారదరుచిరఘునవనితా
ధీరవిశద వీనతురగ । భైరవభవభరశుభా
హారవిసరచారణహరి । సారసహితజయనుతా
నారదవరపూజితపద । గౌరవకటిఖడ్గసా.

13. ధవళము

సారససమనేత్రయుగళ
నారద నరఘున పనిత
ధీరవిశద వీనతురగ
భైరవభర శుభకరణ.

14. శోభాన

సారససమనేత్రయుగళ
ధీరవిశద వీనతురగ
హారవిసర చారణహరి
నారదవరపూజితపద.

15. హారతి అనఁగా నారాత్రికము

సారాగ్యసారస సమనేత్రయుగళఘున
భైరవభవజైత్రభర శుభకర
సారాతిహార విసరచారణ హరిజయ
గౌరవకటి ఖడ్గ గరళ గళసఖ.

16. జంపె

సారాగ్ర్యసారస సమనేత్ర నరనుత
గౌరవకటి ఖడ్గ గరళ గళసఖ

17. త్రిపుట రేకులు

హారవిసరచారణ హరిసారసహిత చంద్ర జయనుత
నారదవర పూజితపద గౌరవకటి
నారద రుచికాంతి నరఘున సారస సమనేత్రయుగళ
ధీరవిశద వీన తురగ భైరవభవ.

18. అర్ధచంద్రికలు

కరి వరదకు వర – హరినగ నిలయ

19. సువ్వాల

సారససమనేత్రయుగళ
నారద రుచి నరఘున
ధీరవిశద వీనతురగ
భైరవభవ

20. లాలి

సారససమనేత్ర నారదరుచి
భైరవభవ జైత్రభర శుభకరణ

21. ఏల

ధీరవిశద వీన తురగ । సారసమనేత్రయుగళ
హార విసరచారణ హరి । సారసహిత నారదవరపూజితపద

22. మంజరి

నారదరుచి కాంతి – నరఘున పనిత
వీనతురగ హార – విసర శుభకర
సారస సమనేత్ర – చంద్ర జయనత
శరజవారాశి వి – శద పూజితపద
మధువిశరణ మణి – మయ మకుట హరి
కరివరద హరిన – గ నిలయనిగమ.

23. సమతాడిండిమతాళవృత్తము

తక్కతోంగ ధిక్కతోంగ, ధిమితతోంగ ధిమితతా
తనన తనన తనన తనన, తనన తనన తననానా
సారససమనేత్ర యుగళ, నారదరుచి నరఘునా
ధీరవిశద వీనతురగ, భైరవ భవ భరశుభా
హారవిసరచారణహరి, సారసహిత జయనుతా
నారదవర పూజితపద, గౌరవకటి ఖడ్గగా
హరిన, గనిల, యగిరి, ధరయ, సురద, ళనమ, ణిమయయా

24. మణిగణనికరము

నరఘుననుతభవ భరశుభకరణా
హరిజయనుత వరగరళ గళసఖా
సురమణిమధు విహహరినగ నిలయా
కరివరదకువర నరహరి నిగమా

25. తురగవల్గనరగద

హారవిసర చారణహరి సారసహిత చంద్రశరజ
నారదవర పూజిత పద గౌరవకటి గరళ గళస

ధీరవిశద వీనతురగ భైరవ భవభర శుభకర
సారస సమనేత్ర యుగళ నారదరుచి నరఘుననుత

26. ఉదాహరణ సంబుద్ధికళికార్ధము

గౌరవకటి గరళ గళస హారవిసర చారణహరి
. సారసహిత చంద్రశరజ నారదవర పూజితపద
భైరవభవ భర శుభకర సారస సమనేత్ర యుగళ
నారద రుచి నరఘుననుత ధీరవిశద వీనతురగ.

27. ఉత్కళికార్ధము

హరినగనిలయ గిరిధరయ । సురదళన మణిమయ మకుట
సురమణి కరివరదకువర । నరహరి లసిత దరనిగమ.

28. ఆహిరీరాగదరువు

సారాగ్రసారస సమనేత్ర యుగళ
సారాగధీర విశద వీనతురగ

29. ముఖారిరాగదరువు – ఆటతాళము

సారాగ్రసారస సమనేత్రయుగళ
భైరవభవజైత్ర భరశుభకరణా.

30. ఎఱుకల కాంభోదిరాగదరువు – రూపకతాళము

సారాతిహోర విసర చారణహరి
వారాశి నారదవర పూజిత పద.

31. కాంభోదిరాగ సమపద దరువు

సారస సమనేత్రయుగళ – నారదరుచి కాంతనరఘునపనిత
సారాగధీర విశద వీనతురగ – భైరవ భవజైత్రభర శుభకరణ

32. కన్నడరాగ సాంగత్యదరువు పదము

సారాగ్రసారస సమనేత్ర యుగళ
నారదరుచి కాంతి నరఘున పనిత
సారాగధీర విశద వీనతురగ
భైరవ భవజైత్ర భరశుభకరణ.

33. కొరవంజిదళ రేవగుప్తి రాగ సమపద దరువు

సారాతి హోర విసర చారణహరి – సారసహిత చంద్ర శరజ జయనుత
వారాశి నారదవర పూజితపద – గౌరవకటి ఖడ్గ గరళగళ సఖ.

34. సావేరి రాగైక తాళదరువు

హరినగనిలయ గిరిధర – యసుర దళన మణిమయ మకుట
సురమణిమధు విశరణ – కరివరద కువరలసితవర.


35. బిలహరిరాగటతాళ సమపద దరువు

సారాగధీర విశదవీన తురగ
నారదరుచి కాంతి నరఘున పనిత.


36. వింశతిబంధ కందము

సారవరహోర వారా
సారహరీనరహరి హర శరకర సారా
గౌరధర ధీరచారా
సారహరీ సురహరి నరసరసారభరా.


830-36 పుష్పమాలికా బంధచిత్రము - 1




830-36 గోమూత్రిక బంధచిత్రము - 2




830-36 శార్ఙ్గబంధ చిత్రము - 3




830-36 షోడశదళబంధ చిత్రము - 4




830-36 పాదుకాబంధ చిత్రము - 5




830-36 నవరంగబంధ చిత్రము - 6




830-36 ఖడ్గబంధ చిత్రము - 7




830-36 గుచ్ఛబంధ చిత్రము -8




830-36 ఛత్రబంధ చిత్రము - 9




830-36 చామరబంధ చిత్రము - 10




830-36 గదాబంధ చిత్రము - 11



830-36 చక్రబంధ చిత్రము - 12



830-36 శకటబంధ చిత్రము - 13




830-36 నాగబంధ చిత్రము - 14




830-36 రథబంధ చిత్రము - 15


రథబంధ చిత్రములోని మధ్యన గల నిలువుగళ్లలో **'సారసాహసాచారసర'** అని వున్నది. దీనీ అర్థం సా= శ్రీదేవి, రస = భూదేవిలతో, ఆ = దివ్య క్షేత్రమున, హ = హంస వాహనంపై, స = రథమార్గమున, అ = విష్ణువు, చార = తిరుగుచు, సర = సర్వవ్యాప్తు డయ్యెను.



830-36 వీణాబంధ చిత్రము - 16




830-36 శంఖబంధ చిత్రము - 17




830-36 మృదంగబంధ చిత్రము - 18



పాదార్ధభ్రమకము - 19




పాదార్ధభ్రమకము - 19 (మరొక రకము)




37. అనుష్టుప్‌శ్లోకము

సారాసారరసారాసా
రాగ హార రహాగరా
సాహాయసా సాయహాసా
రరసామమసారర.


చతుర్భద్ర బంధచిత్రము



నవరంగ బంధచిత్రము




సర్వతోభద్ర బంధము - 20



బహువిధ చిత్రకంకణ బంధచిత్రాలు


1. సామాన్య కంకణబంధ చిత్రము
2. ప్రతిపాదానులోమవిలోమ కంకణబంధ చిత్రము
3. ప్రతిపాదానులోమవిలోమ కంకణబంధభేద చిత్రము
4. ద్వాత్రింశత్ కంకణబంధ చిత్రములు









4. ద్వాత్రింశత్ (32) కంకణబంధ చిత్రములు


























9



10



11


12



13



14



15



16



17



18



19



20



21



22



23



24



25



26



27


28


29


30



31


32

38. అందోళికాబంధ యుక్తానులోమ విలోమకందము

మారామా సాదయభర
భారశరాసాజలజ సువదన నిజరసా
సారజనినదవసుజలజ
సారాశరభార భయద సామారామా.

అందోళికాబంధ చిత్రము



39. భాషాశ్లేషకందము

క. మేలా నాయక బలిరా
యేలా చలమానగాన దేరాలివల
న్నీలాగీ తీరగునా
వేలము దయ కావగదర వేంకటరమణా.

40. ఎత్తుగీతియందలి కందము

హరినగనిలయ గిరిధరయ
సురదళన మణిమయ మకుట సురమణి మధువీ
శరణ కరివరద కువరరు
చిరతర వసన నరహరి లసిత దరనిగమా.

41. ఎత్తుగీతియందలి ఆటవెలఁది

హరి నగనిలయ గిరిధరయసుర దళన
మణిమయమకుట సురమణి మధువిశ
రణకరి వరద కువర రుచితరవస
న నరహరిలసిత దరనిగమ విహ.

ఆది చతుశ్చరణ గర్భిత మత్తేభవిక్రీడితావృత్త తదంతర్గత షడక్షర సమవృత్తోత్తరగీతి గర్భిత కందవిభాసమాన సీసము

సీ. సవినయాచార విచార తత్పర మహా
వేదాంత విద్వందితాది దేవ
సుజనవర్యామిత శోభనైక ఘటనా
చాతుర్య లీలాస్పదాతతాత్మ
భవన చారిప్రతి పారికాంక్షి హృదయా
బ్జాతద్విరేఫాకృతీతగాత్ర
భువనరాశీశ్వర పుత్రికాభినుత స
ద్వస్తు ప్రదానోత్సవాత్యుదార

తే. గురుతర దయాసముజ్జ్వల యరిదరకర
దారితారిహస్తివరద వారిరుహన
యనవసుఘటి తాంబరధర ఘుననిభతను
విభ ఫణిగిరివాసా నిత్యశుభవిలాస! 831

1. గర్భితమత్తేభవిక్రీడితవృత్తము

మ. వినయాచార విచార! తత్పరమహా వేదాంతవిద్వందితా!
జనవర్యామిత శోభనైక ఘటనా! చాతుర్య లీలాస్పదా!
వనచారి ప్రతిపారికాంక్షి హృదయాబ్జాతద్విరేఫాకృతీ!
వనరాశీశ్వర పుత్రికాభినుత సద్వస్తు ప్రదానోత్సవా!

2. గర్భితషడక్షరసమవృత్తము

వినయాచారవి జనవర్యామిత
వనచారిప్రతి వనరాశీశ్వర

3. గర్భితకందము

గురుతరదయా సముజ్జ్వల
యరిదరకరదారితారి హస్తివ రదవా
రిరుహనయన సుఘటితాం
బరధర ఘననిభతనువిభ ఫణిగిరివాసా.

ఆది చతుశ్చరణ గర్భిత మత్తేభ విక్రీడితావృత్తోత్తరగీతి గర్భితకంద విభాసమాన సీసము

సీ. మహితనానాముని మండలీ విరచితా
హీనాతివేల్లత్సవానుషంగ
వితతజన్యాంగణ విక్రమక్రమ లస
త్క్రవ్యాద సంహారకానుభావ
వినత బర్హిర్ముఖ విస్ఫురన్మకుటర
త్నశ్రేణి రాజత్పదాభిరామ
విగతవిశ్రాణన విస్మయ స్మయదివౌ
కశ్యాఖి జైవాతృకాదిదాన

తే. నిరుపమకృపాపయోంబుధి నిరతశుభద
ధీరచరిత నిర్మలతర దేహరుచిజి
త సజల జలదాయురగేంద్ర ధరణిధరవ
రయురు సుగుణనిధీ పక్షిరాజవాహ!

1. గర్భిత మత్తేభవిక్రీడిత వృత్తము

మ. హిత నానాముని మండలీవిరచితా హీనాతివేల్లత్సవా
తతజన్యాంగణ విక్రమక్రమలస త్క్రవ్యాద సంహారకా
నతబర్హిర్ముఖ విస్ఫురన్మకుటరత్నశ్రేణి రాజత్పదా!
గతవిశ్రాణన విస్మయ స్మయదివౌకశ్శాలిజైవాతృకా!

2. గర్భితకందము

క. నిరుపమ కృపా పయోంబుధి
నిరత శుభద ధీరచరిత నిర్మలతర దే
హరుచిజిత సజలజలదా
యురగేంద్రధరణిధరవర యురుసుగుణనిధీ.

అత్యేత్యుత్వతురంగవృత్తఘటిత చతుశ్చరణ సీసము, అపూర్వ ప్రయోగము

సీ. పద్మసంభవ శక్రపర్వత వరధర్మ
ధర వచనస్తవ్యనరసహచర
సిరికిని క్షితికిని విరివిని జిగినించి
సిరిగిరి నిలిచితి చిత్క్షితినిధి
బుధులును గురులును పుణ్యులు మునులును
నుతులుంచు మురువుకు శ్రుతులు గుఱుతు
లుగ జగత్రయి ధగద్ధగల గత్ఖగవర
ధ్వజమరుద్ధతిఖల ధ్వజినిమ్రగ్గ

తే. నమరు మరుఁగన్న జియ్య దృప్తమరుజియ్య
జియ్య విశదాంతరీపని కాయ్య భుజగ
శయ్యాపావళీసమిద్ధాయ్య సమితి
శాయ్యనర్ఘ్యగుణాక్షయ్య చక్కనయ్య.

చిత్రసీసము

సీ. నీరజదేహకాన్తి రజనీకర వక్త్ర
జలధిశయన రవి శవినయనయు
గా రజనీచరవార దళారిక
రాఘణిపతికు ధరవర నిలయ
గరుడ తురంగ చంక్రమణ కౌతుకచిత్త
వారిజోదరనర వాసవనుత
మహిమ యలర్మేలుమంగా హృదంబుజ
భృంగాయరాధాంతరంగ కువర

తే. పారికాంక్షికరక్ష పంకేరుహాక్ష
చారుకౌస్తుభవక్ష జన్యారిశిక్ష
పుర హరణ సఖయమరకింపురుష గరుడ
సిద్ధసాధ్య విద్యాధరసేవితపద. 835

ఏకగణయుక్తైకనియమానుప్రాసషట్కఘటిత చరణాక్కిలివడిసీసము

సీ. తులలేని యలమేని కలవోని వలఱేని
సొలపాని కలనూని నిలఁగలాఁడ
అరిదాపు తరిరూపు కరిదాపు దరిజూపు
నరివైపు నెఱిప్రాపు కరమువాఁడ
పొగరొందు తొగవిందు సిగబొందు తగఁజెందు
మగపొందు సొగసొందు మగువతోడ
యలమించు నలమించు తలమించు తలమంచు
నలయించు చలముంచు వలపుఱేడ

తే. పాపరాపగ జిగిబిగి పక్కి జక్కి
నెక్కు నెక్కువఱేవ సొంపెక్కు దేవ
గిబ్బ గుబ్బలి నడదిబ్బ నుబ్బు కబ్బి
తమ్మిముద్దియ గద్దియ తాతతాత! 835

ముక్తపదగ్రస్త విశేషాక్కిలివడిసీసము

సీ. ఘనకీర్తి జితశరద్ఘనసారఘనసార
సారకుమార కాసారసార
సారభట్యుద్ధతా శరవారశరవార
వారణార్తి ప్రతీకారకార
కారారిదళిత శేఖరధీర ఖరదీర
ధీర భక్త శుభదోదారదార
దారదాతిక్రూర దవచార దవచార
చారచరాపదుద్ధారధార

తే. ధారణీధార దారరాడ్దైర్యహార
హారనుతిపారపారమ్యదారితార
తారకాకారకారణాత్మకవిహార
హారమతదూర మారశృంగారగార. 836

యతిభేదవిభక్తియుక్త సీసద్వయావకలివడి సీసము

సీ. అబ్ధి కన్యాతి భోగైక పారంగత
మాంసాశనేశ సంహారతేజ
రమ్యతరాది నారాయణ విగ్రహ
హారి వైణవకలాలాప నినద
హేవాక పాండురద్వీపమధ్యశయాన

ఋషికులవినుత వర్ధిష్ణుమహిమ
తజ్జత్వరహితాస్మదహన కారణనామ
నాస్తివాదజనచేతోబ్జదూర

తే. యిరువు గనుపట్టు చలువతెమ్మెర రతీబు
దాడితత్తడి సాది కడంగరియ్య
హయసఖ యలరుమేలు మంగమ్మఱేఁడ
హెచ్చు సొన్నంపువల్వ ధరించుమేటి. 837

సంస్కృత విభక్త్యంతసీసము

సీ. తావక నగజల స్నాత పాపహరాయ
నతిమాత్ర సాధన జ్ఞానదాయ
యాపద్దశాప్తి వేదండ భీదళనాయ
రాజిత శ్రీవత్స లక్షణాయ
వాఙ్మదు భవగీతలగ్న చేతస్కాయ
ముచికుంద ముఖభక్త పూజితాయ
తతవీచిమాలి బంధాగ్ర నాళీకాయ
పార్వతీ ప్రాణేశ వర్ణితాయ

తే. జలజ వాస్తవ్యకలశీ కుచ ప్రియాయ
పరశురామ విపాటనభంజనాయ
సవన ధారీశరీరాయ శంఖచక్ర
హస్త పద్మయుగ్మాయ తుభ్యం నమో - స్తు. 838

చతుర్విధ కందము

1. వనజాయతాక్ష వాసవ
వినుతా! యురగేంద్రశయన విశ్రుతచరితా!

వినతా సుతాశ్వశరజిత
వనధీ! తిరువేంకటేశ! వారణవరదా!

2. ఉరగేంద్రశయన! విశ్రుత
చరితా! వినతా సుతాశ్వ! శరనిధి వనధీ
తిరువేంకటేశ! వారణ
వరదా! వనజాయతాక్ష! వాసవ వినుతా!

3. వినతా సుతాశ్వశరజిత
వనధీ! తిరువేంకటేశ! వారణవరదా!
వనజాయతాక్ష! వాసవ
వినుతా! యురగేంద్రశయన! విశ్రుత చరితా!

4. తిరువేంకటేశ! వారణ
వరదా! వనజాయతాక్ష! వాసవవినుతా!
యురగేంద్రశయన! విశ్రుత
చరితా! వినతా సుతాశ్వ! శరజిత వనధీ! 839

నవాక్షర సమవృత్త కందద్వయ మణిగణనికరగర్భిత సజరసివృత్త పంచవిధవృత్తము

సరసిజవృత్తము

శ్రీలోలా చంద్రాలయ చేలాశ్రిత । సురచయ తనుజిత సజలఘనా
వ్యాళగ్రావావాల దయాళూ । హతదితి సుతపతిహరి సుమగమనా
బాలార్కాభాశైలదపాలా । ప్రతతభువనచయభరణ నరసఖా
జాలోద్వేలా ఖేలనశైలీ । సతతము గొలుతుము సరవి మనుపుమీ. 840

1. గర్భిత నవాక్షరపాద సమవృత్తము

శ్రీలోలా చంద్రాలయ చేలా
వ్యాళ గ్రావావాల దయాళూ
బాలార్కాభా శైలదపాలా
జాలోద్వేలా ఖేలనశైలీ.

2. గర్భిత ప్రథమకందము

శ్రీలోలా చంద్రాలయ
చేలాశ్రితసురచయ తనుజితసజలఘనా
వ్యాలగ్రావావాల ద
యాళూ హతదితి సుతపతి హరిసమగమనా.

3. గర్భిత ద్వితీయకందము

బాలార్కాభా శైలద
పాలా ప్రతత భువనచయ భరణ సరసఖా
జాలోద్వేలాఖేలన
శైలీ సతతము గొలుతుము సరవి మనుపుమీ.

4. గర్భిత మణిగణనికరవృత్తము

శ్రితసురచయ తనుజిత సజలఘనా
హతదితి సుతపతి హరిసమగమనా
ప్రతత భువనచయ భరణ నరసఖా
సతతము గొలుతుము సరవి మనుపుమీ.

ఏకసమాససీసము – అపూర్వ ప్రయోగము

సీ. కలిగెఁ గానిపు డబ్బదళ గళ న్మకరంద
ఝుల తుందిల మిళింద కుల నినాద
డిండిమ మండలీ ఢిమిఢిమి నిర్ఘోష
విలసిత శోణకువలయ ముకుళ
కైతవదిన దీపికాశ్రేణి కాద్యుతి
జాతవాతాహత చరితతుంగ
రంగత్తరంగ స్ఫురచ్చామరాదిమ
మంగళ బిరుదాంక మహిమకలిత

తే. వర్ణనీయాపగాధ్య సాత్వ ప్రభావ
దుర్యగంగాగ్రజన్మ హేతు ప్రశస్త
హలకులిశ మత్స్య పద్మాంకుశాత పత్ర
భవ్య మహనీయ తావక పాదసేవ. 841

అన్యోధ

సీ. కోరకైదువ గుంపు గురికాని దాఁగిలి
మూతలాటల కన్ను చేత మాటి
వారణేంద్రునిపైని నేరము ఘటియించి
చిఱునవ్వు మోడిచేఁ జెక్కుఁగొట్టి
దంష్ట్రిని బొలయల్క దారిజూపుచుఁ దనుఁ
బేరుకోవలదని నోరుమూసి
విమలకులాచలేంద్రము నెన్నక యఘున
స్థితి జెదరంగ గద్దించి చూచి

తే. కీర్తికాంతవిధాన నీ క్షితివధూటి
వలచి నీబాహు సంకేత తలముఁ జేరె
నిసుపు వలిపగరాపేరి నేలదారి
నడియు దిరి మేడ నడయాడు కొడిమెలాఁడ. 842

ద్విపద మత్తకోకిల కందగర్భిత సీసము

సీ. సారసోద్భవ శర్వ సన్నుత సారవా
రణ రక్షణావసు రమ్యనేత్ర
ధారుణీ తనయాది ధర్మవిధారి దా
రుణ శిక్షణాతత రూపసార
హారమానసయుక్త హారివిహార నీ
రజ వీక్షణా నిధిరాజదాన
పారికాంక్షిత సత్కృపారస భారపా
ర సులక్షణాపటు రమ్యకృతిస

ఆ. సవితృబింబ వసతి సౌర సమాదక
విజయ భూతరాజ విదితధీర
వేదవేద్యయ భవ వేదాంత తత్వజ్ఞ
యసురనాశ! వేంకటాచలేశ! 843

1. గర్భిత ద్విపదము

సారసోద్భవ శర్వ – సన్నుతసార!
వారణ రక్షణా – వసురమ్య నేత్ర!
ధారుణీ తనయాది – ధర్మవిదారి!
దారుణ శిక్షణా – తతరూపసార!
హారమానసయుక్త – హారివిహార!
నీరజవీక్షణా! – నిధిరాజదాన!
పారికాంక్షిత సత్కృ – పారసభార!
పారసులక్షణా! – పటురమ్యకృతిస!

2. గర్భిత మత్తకోకిలము

సారసోద్భవ శర్వసన్నుత సారవారణ రక్షణా!
ధారుణీ తనయాది ధర్మవిదారిదారుణ శిక్షణా!
హారమానసయుక్తహారి విహారనీరజ వీక్షణా!
పారికాంక్షిక సంత్కృపారసభార పారసులక్షణా!

3. గర్భిత కందము

వసురమ్యనేత్ర తతరూ
పసార నిధిరాజ దానపటు రమ్యకృతీ
ససవితృ బింబవసతి సౌ
రసమాదర విజయభూత రాజవినుత ధీ.

శ్లోకగర్భిత చంపకమాలికా వృత్తము

చ. నరసఖ *నారశాయి నరనాథ నతామర నారదస్తుతా
దరకర ధారదేహ ధరధారి ధరాధిపదారితా శరా
హరిబలహారి కంఠహర హారిహతాహితహార హృద్భిదా
స్థిరతర సీరపాణి శివ శీలజితాసుర సింధుబంధనా. 844

1. గర్భిత శ్లోకము

శ్లో. నరనాథనతామర నారదస్తుతా
ధరధారి ధరాధిప దారితా శరా
హరహారి హతాహిత హారహృద్భిదా
శివశీలజితాసుర సింధుబంధనా.

---

* నారశాయి= నీటిపై పవళించినవారు, నాగశాయి అనికూడ ఉండవచ్చు. వర్ణన రత్నాకరము V, సంపుటం III, పుట 107 పద్యం, నవ్యరూప : పాఠం.

2. గర్భితగీతి

నారదుస్తుత నరనాథ నారశాయి
దారితాశర ధరధారి ధారదేహ
హారహృద్భిదహర హారిహారికంఠ
సింధుబంధన శివశీల సీరపాణి.

అసంగత్యలంకారసీసము

సీ. స్తంభంబు లొదవెను దైత్యదేహంబులఁ
బ్రళయము ల్బొడమెఁ దత్పట్టణములఁ
రోమాంచములు మించె భీమవిక్రములెడఁ
బ్రభవిల్లె చెమటలు పందలందు
మొక్కలిదొరల మోముల వివర్ణతఁ దోఁచెఁ
బగటువాతెగలఁ గంపములు గలిగె
గడిమన్నెచెలుల కన్నవల నశ్రువు లూఱె
శత్రుల సూక్తులను వైస్వర్యమబ్బె

తే. వింత యిదిగాదె నినుఁజూచి విజయలక్ష్మి
పొందుగను సాత్వికోదయమందు నంత
కంటి విన్కలిదంట పేరింటి గంటి
నడుమ నెలకొన్న వేంకటనాథ శౌరి. 845

కార్యకారణ విపర్యయ రూపాతిశయోక్త్యలంకారైకావళి సంసృష్టిసీసము

సీ. భవదీయ బలరజఃపాళి సంధ్యకుమున్నె
తాఁగ్రుంకు దనుజప్రతాపహేళి
యాహేళి యస్తాగమందుఁ గ్రుంకకమున్నె
నలరుఁ దద్రిపు దుర్యశోంధకార

మాయాంధకారౌఘ మాక్రమించకమున్నె
బొడముఁ దావక కీర్తి పూర్ణచంద్రుఁ
డాచంద్రుఁ డుదయాద్రి నవతరించకమున్నె
కొమరొందు సజ్జనకుముద నివహ

తే. మహహ హిమధర బహుతట కుహర విహర
మాణ సురసరి దురతర మధురనినద
దళన చణజయదరరవకలిత హృదయ
మానిత శుభాకృతి విలాస! శ్రీనివాస! 846

కందద్వయగర్భిత భాస్కరవిలసితవృత్తము ముద్రాలంకారము

పంకజదళ నిభలోచన శంకాభావ మునిహృదయ సతతవిహారా
కుంకుమమృగమద సాంకవ పంకోరస్థలకృతపద వననిధి కన్యా
లంకృత మణిగణభూషణయం కీకృత మృదుగతి మరుదసితశరీరా
వేంకటగిరివర రుచ్యకలంకా భాస్కరవిలసితలగదరిహస్తా. 847

1. గర్భిత ప్రథమకందము

పంకజ దళనిభలోచన
శంకాభావముని హృదయ సతత విహారా
కుంకుమ మృగమద సాంకవ
పంకోరస్థలకృత పదవననిధి కన్యా.


2. గర్భితద్వితీయకందము

లంకృత మణిగణభూషణ
యంకీకృత మృదుగతి మరుదసిత శరీరా
వేంకటగిరివర రుచ్యక
లంకాభాస్కరవిలసితలగదరిహస్తా.

ప్రమితాక్షరవృత్త కందగర్భిత నాగబంధయుక్త చంపకమాలికావృత్తము

చ. ఘనఖగరాజమాన హయగాయగదస్థిరనాగ భోగహా
జనజగతీతలేనవర సారకనన్నిజ భోగమోదనా
ననగవాహలూన భయ న్యాయగ తీవ్రతరాగదీనపా
యన యగధీరమానజయదా యరిగర్వహరాగవాతిగా. 848

నాగబంధ చిత్రము



1. గర్భిత ప్రమితాక్షరవృత్తము

ఖగరాజ మానహయ గాయగదా
జగతీ తలేన వరసారకన
న్నగవాహలూన భయన్యాయగతీ
యగధీరమాన జయ దాయరిగా.


2. గర్భిత కందము

ఖగరాజమాన హయగా
యగద స్థిరనాగభోగహాజనజగతీ
నగవాహలూనభయన్యా
యగ తీవ్రతరాగ దీన పాయనయగధీ.

గోమూత్రికాబంధ చతుష్కందము


1. శరణాగత జనకాతర
వరదానవ కృష్ణ ఘనసుభతనూ వివరా
వరభోగరాజ భీకా
సురవార వినయ కృతఘన సువ్రతకవిరా.

గోమూత్రిక బంధచిత్రము (ప్రథమకందము)



2. వరభోగరాజభీకా
సురవార వినయ కృతఘన సువ్రతకవిరా
శరణాగత జనకాతర
వరదానవ కృష్ణఘనసుభతనూ వివరా.

గోమూత్రిక బంధచిత్రము (ద్వితీయకందము)



3. నవకృష్ణఘనసుభతనూ
వివరావర భోగరాజ భీకాసురవా
రవినయకృతఘన సువ్రత
కవిరాశరణాగత జనకాతర వరదా.

4. రవినయ కృతఘన సువ్రత
కవిరాశరణాగత జనకాతరవరదా
నవకృష్ణఘన సుభతనూ
వివరావర భోగరాజ భీకాసురవా. 849

ధ్వని

క. దీనులయెడ ముంగిళ్ల ని
దానమవై యన్యదేవత లొసంగఁగ లే
రేనాట నెంచి చూచిన
యానన దరహస వేంకటాచలవాసా. 850

వ్యతిరేకమాలికాలంకారసీసము


సీ. తెల్లనై తళతళ ల్జల్లునందమె గాని
చల్లనగాదు వజ్రంపుఁ బలక
చల్లనై వెలిమిన్న లుల్లసిల్లునె కాని
వాసన నీదు ముక్తాసరంబు
వాసనమించు చల్వయుఁ జూపునేకాని
యలరునె తియ్యనై మలయజంబు
తియ్యఁదనము చల్వ తెలినిగ్గుతావి జెం
దునెకాని యంతటఁ దనరునె సుధ

తే. చలువ వెలయించు దివ్యవాసనలు నించుఁ
దియ్యఁదన ముంచు జగముల తెలివిగాంచు
నవుర భవదీయ మహనీయ ధవళకీర్తి
శేషశైలనివాస లక్ష్మీనివాస. 851

కటారికాబంధకందము

క. సారతరశూరబుధమం
దారాహారాభిరామ దాక్షిణ్యనిధీ
ధీరాగ్రేసరరిపు సం
హారా భీమప్రతాప యసురవిరోధీ. 852

కటారికాబంధచిత్రము



మంజరీ గీతి గర్భితచరణవహ మహానాగబంధసీసము - అపూర్వ ప్రయోగము.

సీ. సురభిభావగరాగ సూరాగణితధామ
వర్ణితశాశ్వతైశ్వర్యధామ
వర్ధిత దానవ వారపారావార
మధ్యమస్థామహామత్తవార
నమ్రతామరజాత నవ్యభవ్యయుతాసి
రక్షిత తాపసరత్న వర్య
వర్ణిరూపారూఢ వాసవాదరలాప
హారగౌరద్యుతి సారహార

తే. వరమురజ దమితనుతహా సరసహాస
రాస లీలాభిలాష వరతమపార్థ
భద్రవస్ఫురవారణాపారభయద
ఫణివరాచల పాలప్రభాతిరమ్య. 853


గర్భితమంజరి

సురభిభావగరాగ సూరాగధామ
వర్ణిత దానవవార పారావార

గర్భిత ఆటవెలఁది

సురభి భావరాగ సూరాగణితధామ
నమ్రతారజాత నవ్యభవ్య
వర్యవర్ణిరూఢ వాసవాదర లాప
హీరగౌరసార హారమురజ.

మహానాగ / శేష బంధచిత్రము



దశావతారగర్భిత గుణిత వర్ణాచలజిహ్వాకోష్ఠ్య వర్ణ భుజంగ ప్రయాత వృత్తగర్భిత నిరోష్ఠ్యాచల జిహ్వాస్రగ్వినీ వృత్త గర్భితౌ ష్ఠ్యాచలజిహ్వా నిరోష్ఠ్యాచల జిహ్వా సంకీర్ణ వర్ణ

సమగణ దండకము

జయ హరిగిరిపా భవాకారబోద్ధాగమోద్ధారణా భానుభృద్ధుర్యభి న్నేతరాత్మీయ దంష్ట్రోధృతక్ష్మాతలా భీమరూపా భుజంగేంద్ర వాసస్థ దైతేయరాణ్మస్త విన్యస్త పాదాంబుజా భూరిరాజన్యమార్జ త్కుఠారప్రభా దేవచూడాతి భాస్వద్ధనుర్భంగ బాహాబలా భైరవాంగప్రలంబా శిరచ్ఛేద నోదారసీరాయుధా భోగ మోఘీకృత త్రైపురస్త్రైణ పాతివ్రతీభూమ భౌమప్రసూవైరి సంహారి గంధర్వ రూపాధికా భంజితస్థైర్య కంసాహి భర్మాంబరశ్రోణిభాగా పయోముగ్విభా భావ్య భాభాగ్వి భావావయో భావయుగ్గోపవామా విభావ్యా భయోగ్యోపమా కుంభి పాపాప భీమావయో గోపవాగ్భామ వాగ్భామ భూమీశరశ్చంద్ర చంద్రాళి సచ్చారదా నారదా దిత్యరాడ్దంతి సంతాన ధాత్రీజతారాద్రి తారాశతారేశ శారాచ్ఛనీరేజరాజిద్ధరాధార శక్రానిలార్కా శరాధీశ నీరేశ గంధాంతరాట్కిన్నరేశత్రినేత్రాది దిజ్నాథ చంచత్కిరీటాగ్ర నిర్యత్న రత్నచ్ఛటాసాంద్ర నిర్యద్రజస్సార నీరేజితేద్యాంఘ్రి నీరేజ నానారతాశ్రాంత నృత్యత్కటాక్షంచలా, నార దారాధనానారతాహ్లాదితా నీరదాళీలసన్నీల తేజశ్రితా, సారదైత్యచ్ఛిదా చండ చక్రాంచితా శ్రీరసాలంకృతా, శేషశైలస్థితా, భర్గవాగ్దేవతా వల్లభస్తవ్య నైపుణ్య పుణ్యాభిదా భక్తపారంపరీ భూరివాంఛాఫలా పాదిపాదాంబుజా త్వం సమస్తాపరాధం సహస్వాద్యమే భూయసీం దేహిభక్తిం భవత్పాదయోః స్థైర్య యుక్తాం విభూతీం నమస్తే నమస్తే నమస్తే హరే. 854

గర్భితాచలజిహ్వోకోష్ఠ్యవర్ణ భుజంగప్రయాత వృత్తము

పయోముగ్విభా భవ్య బాబాగ్ని భావా
వయోభావయుగ్గోప వామా విభావ్యా
భయోగ్యోపమాకుంభి పాపాపభీమా
వయో గోపవాగ్భామ వాగ్భామభూమీ.

గర్భిత నిరోష్ట్యాచలజ్జిహ్వోప్రగ్వణీవృత్తము

నారదా రాధనా నారతాహ్లాదితా
నీరదాశీల సన్నీల తేజఃశ్రితా
సారదైత్యచ్ఛిదా చండ చక్రాంచితా
శ్రీరసాలంకృతా శేషశైలస్థితా.

హరిహరాభేద వర్ణన శ్లేషయుక్త కావ్యలింగసీసము

సీ. రమణీయ కమల ధారణముచే రాణించి
యల వినాయకసేవ నతిశయించి
హృదయంబు శోభిల్ల శ్రీని వేడుకనాని
యబ్జశేఖరమున నందమంది
యచలశరాసన మమర సంతోషించి
కలధౌతమయవాస మలరఁ గాంచి
గంధగజాసురక్షణ దాన గతిమించి
పంచాననస్ఫూర్తిఁ బరిఢవిల్లి

తే. హరుఁడు మీరను భేదమే సరణిలేక
పూని లోకంబులకు నీశుఁడైన తండ్రి
కంటివిన్కలి దంట పేరింటిగుంటి
నడుమ నెలకొన్న వేంకటనాథ శరణు. 855

దశాద్యేకపర్యంత పదార్థసీసము

సీ. శ్రీమీన కమఠపోత్రి నృసింహ కుబ్జ భా
ర్గవరామ బలబుద్ధ కల్కులు నహి
మకర కుజ బుధ గురు కవి రవిజ తమఃకేతు లింద్రానలార్కి నృహిగుణిక
శివ సఖేశ్వరులు వసిష్ఠకౌశిక జమదగ్ని కశ్యప భరద్వాజ గౌత
మాత్రులు మధునిదా ఘూభ్ర శరద్ధిమ
శిశిరాగమము లిలా కుశ శుచి హరి

తే. ఖములు ధర్మార్థ కామ మోక్షములు విధి వి
ధు భవులు క్షరాక్షరము లాద్యుఁడును తుదయు
సత్తసత్తును వెలిలోను సగుణ నిర్గు
ణంబు లంతయు నీవెకా యంబుజాక్ష. 856

లయగ్రాహి నిండురుంపె

పంకజ తనూజహరి శంకర ముఖామరవి
శంకట నవీన నుతి సంకలితపాదా
లంకరణ జహ్నుతన యంకమని మానస వ
శంకర రణాంగణ నిరంకుశ పలాశా
తంకద ఖగేశ బిరుదాంక కమలాకుచ వి
టంకయుత సంకుమద కుంకుమ రసశ్రీ
పంకిల భుజాంతర మనోంకణమునందుఁ గల
సంకటముఁ బాపఁగదె వేంకటగిరిశా. 857

చతురక్షరాద్యంతైక నియమ యమకము

క. ధారాధర రుచివంశా
ధారాధరవైనతేయ ధారాధరరా
ధారాధరతా నిబిడసు
ధారాధర వచన సేవ్యధారాధరదా. 858

దుష్కరప్రాసము

శా. కుధ్రద్విట్ప్రతిమల్లకర్బురవర క్రూరాసు హృత్సాయకా
గృధ్రాద్యండజరాట్ప్రదీనగమన క్రీడా ప్రియంభావుకా
లోధ్రత్విణ్ణిభ కౌస్తుభాభరణ వల్గుమ్లక్షవక్షస్థలా
సధ్రాధిన్యసనోత్కటార్జున పటీస్థాయత్కిరీటాంచలా. 859

క. ఇందీవర తను విజితస
దిందీవర రాజరాజహితనుత వితతా
నందనిలయ కనకమయా
నందనిలయ మధ్యవాసనరవరవరదా. 860

పంచచామరము – అపూర్వ ప్రయోగము

కబంధరాశిధైర్యశౌర్య ఖండితాశరస్ఫుర
త్కబంధ గోత్రశత్రుపుత్ర గర్వహృద్భుజాపృష
త్కబంధకృత్తలేంద్ర జిద్భిదాముదావహానుజా
కబంధ గంధ సింధురప్రకాండ సింహకాండపా. 861

ద్విప్రాసము

విభవ రమణీయహాటక
విభవ సనకటీర శశి రవి భవన్నయనా
విభవావన మహి మహిమా
విభవా రచితస్తుతాంఘ్రివిభవ విలాసా! 862


కవిరాజ విరాజితము

త్రిభువనపావన సన్మునిభావన దీనజనావన ధీరగుణా
యభయ సుధీవన మాధవజీవనదాభమనోవన జాప్తఘృణా
యిభవిభు భావనటద్భయలావన హేత్యనుభావ నగోద్ధరణా
శుభజిత యావనయాశుగ దావన శోషితజీవనరాదగణా. 863

గోమూత్రికాబంధ విశేషయుక్త చక్రవాళ చంపకవృత్తము

హరిహరి భోగిభోగి శయనాశయనారజ చక్రచక్ర భృ
ద్ధర ధరధామధామ శరదాశరదారిత తారతారకా
ధరధరధారిధారి వరదా వరదానవదానదాన శే
ఖరఖరమారమారజనకాజనకావని ధీహరీహరీ. 864

గోమూత్రికాబంధచిత్రము



దుష్కరప్రాసము

క. దేధ్మాయిమానధరధర
సీధ్మల కమలాకుచాగ్రశీలిత కరపా
పేధ్మహుతాశనవసలీ
లాధ్మాతపయోదదేహ హరిగిరిదేహా. 865

క. హల్లక చరిష్ణు బంభర
మల్లకవిత దృగ్విలాస మంజులకమలా
పుల్ల కమలాంఘ్రిలాక్షా
యల్లకయుత హృదయవేంకటాచలనిలయా. 866

పాదాద్యంతాక్షర కావ్యకర్తృనామగుప్త పూర్వకవిగుప్తగీతిసీసము

సీ. **వె**ంటాడి యసురుల విదళించు దేవ **వేం**
కటరాజితాభిదగ్రావతిలక
టెక్కైనవేల్పుల సొక్కించు నెఱజూ**ట**
శయబలాతి శయాస్త శంభుచా**ప**
విబుధసుధాహృతి విశ్రుత నిజవీ**తి**
లావణ్యకారణ లలిత తిల**క**
సకలభక్తవ్రాత సారసోదితర**వి**
మునిజనానందకృన్ముఖ్యచరి**త**

తే. **వ్యా**సనిగమోక్త దశశతాహ్వయధురీ**ణ**
సమరభుజ్మాని కీర్తన సారరా**గ**
పువ్వుదీపించు విల్గల ప్రోధతా**త**
రావణాహిత దయమమ్ము బ్రబలఁగను**ము**. 867

సర్వత్రయమకము

మ. వలనాంచద్ద్విజ రాజగోత్రనియతి న్వ్యాపించు సీత్కర్తియున్
కలనాదద్విజరాజగోత్ర విహృతి న్గన్పట్టు విఖ్యాతియున్
జ్వలనాభద్విజ రాజగోత్ర వినుతి న్వర్తిల్లు కారుణ్యమున్
గల నిన్ను న్భజియింతు మెప్పుడు భుజంగక్ష్మాధరాధీశ్వరా. 868

భుజంగప్రయాతగర్భిత ప్రగ్విణీవృత్తము

1. పావనాత్మాళి సంపత్ప్రదానాశ్రయా
దేవతానాథ సందీప్త పూజోఢ్రయా
భావనామేయ సద్భవ్యరూపోదయా
సేవకవ్రాత దాక్షిణ్య శీలాజయా. 869

గర్భితభుజంగ ప్రయాతవృత్తము

2. జయపావనాత్మాళి సంపత్ప్రదానా
శ్రయాదేవతానాథసందీప్తపూజో
ఢ్రయాభావనామేయ సద్భవ్యరూపో
దయా సేవక త్రాతదాక్షిణ్యశీలా!

మణిగణనికరవృత్తగర్భిత కందము

1.క. ధరణిధర భరణతతకర
సరసా! శరవర విదళన చణనిశితశరా!
పురహరసుత నిజభుజబల
గరిమా! ఖరకరనిభ విభ గరుడగిరిపతీ! 870

గర్భిత మణిగణనికరవృత్తము

2. ధరణిధర భరణతతకరసరసా!
శరవర విదళనచణనిశితశరా!

పురహరనుత నిజభుజబలగరిమా!
ఖరకరనిభవిభ గరుడగిరిపతీ.

పాదభ్రమకకందము

క. మానుత ఘనౌఘ తనుమా
యానత సుజనావభావనాజసుతనయా
దీనఖదపాదఖనదీ
యానవిమదజయవిభావియజదమవినయా. 871


పాదగోపనకందము

క. వెలలి యుదార మధుర దయ
నిలుపు గుహన్ దత్తి నలరు నీవిడు భక్తిన్
గలని ఘనదేహ శౌరీ
వెలిదామరయలుఁగు దనరు విభుగనినహరీ. 872


పుష్పమాలికాబంధ, గోమూత్రికాబంధ, గుచ్చబంధ, హలబంధ, ఛత్రబంధపంచక నిరోష్ఠ్యకకందము

క. శ్రీనకనకనయనధన
జ్ఞానకనద్యాన సానసనకనదీనా
ధ్యాన జనన నగ నటన
స్థాన జనస్థాన హీన జనఘన హననా. 873


873- పుష్పమాలికాబంధ చిత్రము - 1




873- గోమూత్రికాబంధ చిత్రము - 2




873- గుచ్ఛబంధ చిత్రము - 3



873- హలబంధ చిత్రము - 4




873-చత్రబంధచిత్రము




చతుర్దళ గర్భిత ద్వాదశదళపద్మబంధ, పాదుకాబంధద్వయ మణిగణ ప్రవాళానుష్టుప్ శ్లోకము

రావదేప్రోవమాధారా । రాధామాహాత్మ్యసాగరా
రాగసాహిత్యవాజీరా । రాజీవాకారదేవరా । 874

చతుర్దళ గర్భిత ద్వాదశదళపద్మబంధచిత్రము



పాదుకాబంధద్వయ చిత్రములు - 2,3



శంఖబంధకందము

క. మరకత మణిమయ మహిమత
కర మలరుతను కళకలిమికలికి సతమ్మో
యురమును భుజగవరధరా
ధరమును నమరు హరి మదనదమననుత పదా. 875

శంఖబంధచిత్రము




రథబంధకందము

క. **శ్రీ** మీవెంట నూడుక
రా మకరిని **టె**క్కడంచి రమ్యగజేశ
గ్రామణి గావన్ లేదా
నీమాయాలీల సూ**వె** నీలనగప**తీ!** 876

రథబంధ చిత్రము


రథబంధచిత్రము మధ్యఉండే
నిలువుగళ్ళలో పై నుండి కిందికి
'శ్రీవెంకటేశనీవెగతి' అని ఉంది.



ఖడ్గబంధ కందము

క. సారసజాతస్తుతజయ
దారిద్ర్యాధీశదాసధరభరదమద
జ్యారజ్యాదసదాశర
వారావార శయచక్రవదన విలసా! 877


ఖడ్గబంధ చిత్రము



పట్టిసబంధోత్సాహవృత్తము

తారకారసారకీర్తిధార కారమారతా
తారకాచలేశసన్నుత ప్రసిద్ధి రాజితా
తారకాత్మ రావణాది దండనోగ్రధీరతా
తారకాసురాదివంద్య దంతి రక్షణోన్నతా. 878


పట్టిసబంధచిత్రము



మురజబంధ విద్వన్మాలావృత్తము

వీరోదారా వేదారాధ్యా । నారోదారానాదారాగా
గారోదానాకాదాధారా । వీరోదారా వేదాధామా. 879


మురజబంధచిత్రము



త్రిశూలబంధ పంచచామరము

సతీపతీ రసారసాను సారకా ఘనాయతా
నతాయనాఘ కారకా ఘనాయతానదాన సూ
తతాజయాజ తాతసూనదామ ధారతారకా
రతారధామ దాసదాజరాధి రాజదాసదా. 880


త్రిశూలబంధ చిత్రము



ఛత్రబంధకందము-1

క. సారకరధీర వరదా
తారావీనపనవీన తతతరిపరిప
క్షారూఢాగోరాధీ
ధీరాగోపతి దరవర ధీరాకరసా. 881

ఛత్రబంధ చిత్రము-2




అనుపాత్త వాచక సాధర్మ్యోపమానలుప్త గుణితయుక్త దశావతార మత్తేభవిక్రీడితవృత్తము

మ. కగరూపోన్నత కామరోద్ధ కిటిరేఖాకీర్తితోగ్రాంగ కు
బ్జగకూద్వాహనృకేసరి ప్రభవర క్షఃకైటభార్యాగ్రకో
పగుణోద్యజ్జినకౌశలార్వమణికం పర్యంక కర్ణాహిపా
నగభిద్వహ్నియమా శరాంబుప మరున్నా దేవముఖ్యార్చితా. 882

చక్రబంధ శార్దూలవృత్తము

*శా. సత్యాకల్పకప్రస్ఫుటాశరభిదా చారావిశంకక్రమా
మత్యావిష్కృత బంధురాదరణ భూమాజంతు కూటాశ్రితా
దిత్యావేంధన ధర్మసారరత మూర్తీముత్కరాద్రిక్షమా
మాత్యుల్లాసపదా మహావిదితధామా సాధుతారక్షమా. 883

షడరచక్రబంధ చిత్రము




బంధచిత్రము వెలుపల నుండి 3వ వలయంలో **'కవివేంకటాద్రి'** అని, 6వ వలయంలో **'ప్రబంధరాజము'** అని ఉన్నది.

నాగబంధచంపకమాలికావృత్తము

చ. కరివరదానశూరసుర గౌరవసజ్జిత పాదసారసా
ధరధరధారిసూరి నర తారకనిత్యనశోకదాసఖా
స్వరమదకౌశలారహర సారకుభృద్వర ధీరమౌనిభా
సురశుకగీతమారనిభ శోభనరమ్య శరీరసంభృతా. 884


నాగబంధచిత్రము



పుష్పమాలికాబంధయుక్త, కంద మదనవిలసిత శ్లోక గర్భిత స్రగ్ధరావృత్తము

శ్రీరామేరానురాగ స్థిరతరమురళీస్మేరసారస్వరశ్రీ
తారాదారాధరాస్యాదర భరహరణాదానితానిత్యనిష్ఠా
తారాపారాబ్జరా వాదరభరణరతా ద్రౌపదీపస్వపక్షా
సారాచారాభిరామాశరవరశరణా చారుకారుణ్యరుచ్యా 885

పుష్పమాలికాబంధ చిత్రము



1. గర్భితకందము

శ్రీరామే రారాగా
తారాదారాధరాస్య దరభరహరణా
దారాపారారావా
సారాచారాభిరామ శరవరశరణా.

2. గర్భిత మదనవిలసిత వృత్తము

స్థిరతరమురళీ
దరభరహరణా
దరభరణరతా
శరవరశరణా.

3. గర్భిత శ్లోకము

స్థిరతరమురళీ స్మేరసారస్వరశ్రీ
దరభరహరణా దానితానిత్యనిష్ఠా
దరభరణరతా ద్రౌపదీపస్వపక్షా
శరవరశరణా చారుకారుణ్యరుచ్యా.

దుష్కరప్రాసకందములు

క. దంష్ట్రీ శరీరమాధవ
దంష్ట్రభినవదంత చణవదన బింబఖరా
దంష్ట్రాశుగదశితాసుర
దంష్ట్రినగాధ్యక్ష వికచతామరసాక్షా. 886

క. వ్యగ్రాభరణధరరమా
సగ్రాయత సదయహృదయ సన్మునిచేతో
మగ్రాశయకుత్సితమత
భగ్రాకృతికృష్ణ రజ్ఞ్ర పద్మదళాక్షా. 887

క. ధృధనక్తంచర దరకర
దృధగోవర్ధనగిరి పరిబృధదృధవక్షో
దృధసింధూద్భవ చరణా
గ్రధ్రాకమానాభ్రగంగ గరుడతురంగా. 888

క. అర్ఛేచర వరదాయక
తర్ఛరదూషణముఖారిదళన పటీయో
వర్ఛరసాయకధారా
మూర్ఛజనాత్యంతదూర ముదిరశరీరా. 889

దుష్కరప్రాస శార్దూలవృత్తము

శా. సేర్ష్యాదిత్యవిరోధినాధదళనా హీనాహిచంచద్భుజా
వార్ష్యాధ్యక్షవర ప్రదాన చతురా వామార్ధజానిస్తుతా
సార్ష్యాంచ ద్విధుతుల్యమౌక్తిక విరాజత్కర్ణభూషాననా
తార్ష్యాశ్వోత్తమ వేంకటేశ్వరరమా దాంపత్యనిత్యోదయా. 890


మాలినీ వృత్తము

వరశుభదశ రాసా పల్లవీ హారిరాసా
సురుచిరదరహాసాసోల్లసచ్చంద్రహాసా
గరుడ తురగలాసా కంధిజాహృద్విలాసా
తిరుమలగిరివాసా దీపితస్వర్ణవాసా. 891

విద్యున్మాలావృత్తగర్భిత స్రగ్ధరాష్టదళపద్మబంధము

స్ర. రామారక్షోదలప్రాగ్ర్యదరకదననత్రాసపధ్యారమారా
రామారథ్యోపసత్రా ప్రకటగుణ సముద్రాపవిత్రాసమారా
రామా సత్రావిపద్రారవినిభకర చక్రాశరణ్యాగమారా
రామాగణ్యారశక్రారధితఖగవరా ప్రాలదక్షోరమారా. 892

అష్టదళపద్మబంధ చిత్రము



1. గర్భితవిద్యున్మాలావృత్తము

రామారక్షోరామారథ్యా
రామాసత్రారామాగణ్యా
రామారక్షోరామాగణ్యా
రామాసత్రా రామారాధ్యా

చౌపదములు

1. మునుల మనోంబుజముల నెఱదీవి
దనరు గుణమణులఁ దగు బలుఠీవి
మినుకు వీరులలో మెలఁగెడుతావి!
చెనఁటుల నని గెల్చిన మాయావీ.

2. దినమును వనిలోఁ దిరిగెడుబాళి
యెనయఁ జెంచెతల యెదల విరాళి
బెనచి యలుక లిడి వే బతిమాలి
తనియ నేలి దయఁ దగు వనమాలీ!

3. వహి గను బృందావనమున జాడ
విహరింపుచు వేవెలఁదులతోడ
రహికెక్కిన యల రాసక్రీడ
విహితముగాఁ దగవేడ్కఁగలాడ!

4. దిసమొలలుగ వ్రేతెలవనభూమి
దొసఁగిడి వలువలు దోఁచుక నోమి
పొసఁగ నెక్కి సురపొన్నను నోమి
ముసిముసినగుమొగమునఁ దగు సామీ! 893

తురగవల్గనరగడ

1. రామరామవారిచారి – రామరామసదవతార
ధామధామజైత్రచిత్ర – ధామధామ విదళితార

2. మారమార రక్షణక్ష – మారమారమణ్యధీశ
సారసారవాహిశోభి – సారసారహితసదేశ

3. కాంకాండ జఠరపిఠర – కాండకాండనతసముద్ర
దండదండనప్ర దీప్ర – దండదండ చక్రభద్ర

4. రాజరాజమానదాన – రాజరాజదాస్యమాన్య
రాజరాజ మానదాన – రాజరాజతావదాన్య

5. తారతారకాజిభోజి – తారతారకీర్తిదీప
వారవారకీలిహేళి – వారవారకప్రతాప

6. రాగరాగ సరళమురళ – రాగరాగ హృద్వికాస
నాగనాగవాహనేహ – నాగనాగతను విలాస

7. గోపగోపసేవ్య భవ్య – గోపగోప సదవభావ
గోపగోపనోపతాప – గోపగోపదప్రభావ

8. జాలజాల సాలసాల జాలజాల కవనఖేల
నీలనీల మణ్యగణ్య నీలనీల యుగహిశైల. 894

క. తుద కనుపడని మొగలిపూ
పొదిపాపనిజోడు వేల్పుబుడుత పగరతే
రదిమెదిరిన మూకలడఁచ
మదిగల యునికిఁ దగు ముదురుమాయల మనికిన్. 895

త్రిమూర్త్యాత్మక త్ర్యర్థికందము

క. స్థిరసత్యాసక్తాశయ
నరకచ్ఛేదనధురీణ నగరాజకరా
సరసాదరకమలోదయ
హరిహయతనయాయజాహ్వాయాపరమాత్మా! 896

చతుర్దళయమక చూర్ణిక

శ్రీహరే, సకలలోకశరణ్య కారుణ్యసింధో, ధీనబంధో, భక్తాగమ సందోహవసంతం భవంతం, కృష్ణాధిమాన సంరక్షణం సర్వశుభలక్షణం, కృష్ణాతి రామణీయకవిగ్రహం దైత్య నిగ్రహం, కృష్ణానుసారిణం మిత్ర విందామనోహారిణం, కృష్ణావతార మోహిత వల్లవీజనం శృంగారభాజనం, గోపజనక నాభీపంకేరుహం గోవర్ధనావహం, గోపకల్లోలమాలికాడోలికా ఘనవిహారం నిర్వికారం, గోపసోదరం వేణుగీతిసాదరం, గోపవేషధారిణం

కుమతవిదారణం, అబ్జసంకాశవదనం అంభోధిసదనం. అబ్జదళనోత్కంఠం అద్యుషితవైకుంఠం, అబ్జసఖచంద్రనేత్రం హైమనేత్రం, అబ్జప్రముఖ దిక్పాలకస్తూయమాన విజయవిలాసం భాసమాన దరహాసం, నాలీకబాణ జనకం, నాసాజితకనకం, నాళీకనిస్తుల కౌస్తుభ మణిరమణీయ క్రోడం పురాతన క్రోడంనాళీకవచన గోచరం నతఖేచరం, నాళీకదళిత సంక్రందన నందనం నిఖిలావయవలిప్త హరిచందనం, పుష్కరచరపాపథ్యమాన బిరుదాంకం, నిష్కళంకం, పుష్కర ధరప్రతిమానతనూవిలసనం ఆరచిత చాణూర నిరసనం, పుష్కరగంగాది సకలతీర్థ వితతీప్రతివర్ష సేవ్యమాన కౌమార నరనీతట నివాసినం శబరతరుణీ విలాసినం, పుష్కరసమానచరణం కుచేలశరణం, తారకావీననేత్రస్థ భీష్మసూజనన దేవపాదాంగుష్ఠనఖరం, ఖండితఖరం, తారకాధీశోద్భవ కారణహృదయం సదయహృదయం, తారకమంత్రసారం ధర్మాధారం, తారకాసురారాతి సేవితం తపోధన కదంబ సంభావితం, ధనంజయమవినమతాందదానం జగన్నిదానం ధనంజయతేజో మయస్వరూపం అప్రతిమప్రతాపం, ధనంజయప్రముఖ పురాతన సుకవికావ్యావలోకన ప్రౌఢిమ దస్మదీయ వాక్యసరణి పవిత్రీకరణ పారీణశుభచరిత్రం, మణిగణ దేదీప్యమాన ఫణి ఫణాయు తాతపత్రం ధనంజయు సారథిం బాణాగ్ర కీలికీలాలేహ్యమానవారిధిం, పుండరీక ప్రభృతి పరమభాగవత జేగీయమానానంతలీలా వితానం సేవకనితాంత నంతానం, పుండరీకామరహర సఖం అవ్యయసుఖం, పుండరీక నామకరికరోపమాన చతుర్భుజం రక్షితవజ్రం, పుండరీక విశాలేక్షణం కాళియశిక్షణం, భద్రకుంభినీ ప్రముఖస్తైణ భోగానుసంధాను భోగాభిరామం మురవిరామం, భద్రకుంభీనసాధిపశైలేశానం భుజంగపుంగవ శయానం, భద్రకుంభిచిరత్న రత్నసందానిత గోపుర ప్రాకారమంటపాలంక్రియమాణ నిజదివ్య

ప్రాసాదమధ్య మధ్యాసీనం పాలితానేక హరిసేనం, భద్రకుంభీంద్రావనం చరితబృందావనం, చంద్రకాంతదరభాసురకరం ప్రపన్న క్షేమంకరం, చంద్రకాంతఖచితవీథి రారజ్య మానకాంచన రథసంచారం నవనీతచోరం, చంద్రకాంత విభాసమాన బర్హావతంసం దండిత కంసం, చంద్రకాంత మనోనాథం నీలాసనాథం, కవిరాజమస్తన్యస్తైకపాదం శీతల తులసీదళ మాలికావాసం, కవిరాజర్షి నూయమాన త్రిలోకవిద్రావణ రావణబలఘనాఘన సంఘ విధ్వంస నాశుగదాసుగధారాహిండిత చండకోదండం కబంధ కోటికందర్ప, సౌందర్యం కవిరాజవిరాజిత ముఖవృత్తనిబంధన *ప్రబంధరాజవిలాసం* గోపికావిరచితరాసం, కమలాసనాథ బాహాంతరాళం సత్యామానసమరాళం, కమలాసనాతిన శాబకవిలోల లోచనోజ్జ్వలకళాగణేయ మహిళాసహస్ర పరివృతం యశోదోపలాలితం, కమలాసనర్తు మార్తాండ సాహాయదాయి బాహారథాంగం గరుడలింగం, కమలాసనాది నిర్మాణచణ ప్రభావం మహానుభావం కలాపాలికా విజ్ఞాన శాలినం, వనమాలినం కలాపాళీకాదంబినీ నీలక కలాపం భంజితశివచాపం, కలాపాళికాఘటిత భవ్యకావ్యరసానుభవ శోభినం రాధాధర సుధారస ధారాలోభినం, కళాపాళికాలంకృత సకలాంగం నిర్భిన్న కపటకనక సారంగం, హృదయవిసదలమేల్మంగం కరుణాతర...తాపాంగం, సనకసనందనాది ముని జనాంతరంగం వనజసారంగం, ఆనందనిలయ మానందనిలయ వాస్తవ్యం శివాస్తవ్యం, దివ్యం, శ్రీ వేంకటేశమతి విశంకట ప్రకాశం సకల దేవతాధీశం అమీవయం భజామః. 897

పాకృత శౌరసేని మాగధ పైశాచి చూళికా అపభ్రంశ సంస్కృత ఆంధ్రఅష్టభాషాసీసము.

సీ. ణాయమాణస్సిణీళో యదమ్మిళ్లపజ్జణ్ణయవిజ్జుళా సరిసపాయ
ఛాయ (నాకమనస్వి నీలోకధమ్మిల్ల పర్జన్యకవిద్యుతి సదృశపాద)
పురవదేవ్వవిదాణగరువమరట్టదుఃఖట్టజాద విజేయ కళనసీహ
ఛాయ (పూర్వదేవ వితాన గర్వమదోద్ధతగజజాత విజవన కలనసింహ)
చళన శాళశనిళంతళ భత్త చిందితపళశమస్తనకేళిపాళియాద
ఛాయ (చరణ సారస నిరంతర భక్త చింతిత ఫలసమర్ధనకేళి పారిజాత)
మతనసూతనధేరతిత శవళ్లహముహగ ననిజ్జగల్లానగు నదురీన
ఛాయ(మదనసూదనధాతృత్రిదశవల్లభముఖగణనీయకల్యాణగుణధురీణ)

తే. కందకచళాచ లఖ్ఖణపంధుళాళి
ఛాయ (గంధ గజరాజరక్షణ బంధురారి)
మహయముఖధి కరీ హేదు మహపడుర్ఖు
ఛాయ (మఘువ ముఖాశ్చర్య హేతు మహసమూహ)
ఆజవంజవ జలధి మగ్నాత్త తరణి
మబ్బు పూవుట్టువు బిడారు మగువఱేఁడ! 898

ఆది పాదైకైక చరణానులోమ ప్రతిలోమోష్ట్యాచలజిహ్వికా గోపన గోమూత్రికాబంధ తత్పాదార్ధభ్రమకగోమూత్రికాబంధ పతకబంధ పాదుకాబంధ నవరంగ సమపంచాక్షర ఖండ చతుష్టయాక్షయ దళోపరి నిరోష్ఠ్య పూర్వవిధ నియమద్విచరణ దళోపరి పూర్వోక్తానులోమవిలోమ నియమ నాతిక్రమ్య దళాద్యక్షర నియమపాదద్వయోపరిచరణద్వయ ప్రత్యేకానులోమ నియమోపరి దళచతుష్క ప్రత్యేక పాదద్వయ భ్రమక గోమూత్రికాబంధ తత్పాద గుప్త గోమూత్రికాబంధ షట్త్రింశచ్చక్రబంధుర ద్వాదశదళస్ఫుట సర్వలఘు ద్విరదగతిరగడము.

1. భువిభువిభ భవభవభ – భవభవభ భవిభువిభ
వివిభవివి విభవభవి – విభవభవి వివిభవివి

2. జయనయజ జలజలజ – జలజలజ జయనయజ
నయనయన నలదళన – నలదళన నయనయన

3. వసువసువ వనదనవ – వనదనవ వసువసువ
వసనసవ వలదలవ – వలదలవ వసనసవ

4. మహిమహిమ మదనదమ – మదనదమ మహిమహిమ
వహనహవ వరదరవ – వరదరవ వహనహవ

5. సరసరస జయదజయ – జయదజయ సరసరస
పరవరప వశితశివ – వశితశివ పరవవరప

6. పవనవప భసలసభ – భసలసభ పవనవప
కవనవక కరకరక – కరకరక కవనవక

7. కదనదక ఘనఘనఘు – ఘనఘనఘు కదనదక
పదకదప వసుదసువ – వసుదసువ పదకదప

8. నమనమన నవకవన – నవకవన నమనమన
యమనమయ హరియరిహ – హరియరిహ యమనమయ


9. జలజనయ నపవిజయ – సరసయశ గరదలహ
హలదరగ శయసరస – యజవిపన యనజలజ

10. పరహజని యమజనవ – భరకరభ దరసురవ
వరసురద భరకరభ – వనజమయ నిజహరప


11. కరకరక భరవసన – ఘనజసుత తరవరన
నరవరత తసుజనఘు – నసవరభ కరకరక

12. పరవిరస హరవరద – భవననగ గరిహరద
దరిహరిగ గననవభ – దరవరహ సరవిరప 899

899-1 ఓష్ట్యాచల జిహ్వాకాగోపన అనులోమవిలోమ పాదార్ధభ్రమక గోమూత్రికాబంధ చిత్రము




899-1-2 పతకబంధ చిత్రము




899-1-3 పాదుకాబంధ చిత్రము




899-1-4 నవరంగబంధ చిత్రము




899-2 పాదార్ధభ్రమక గోమూత్రికా బంధచిత్రము




899-3 పాదార్ధభ్రమక గోమూత్రికా బంధచిత్రము




899-4 పాదార్ధభ్రమక గోమూత్రికా బంధచిత్రము




899-5 పాదార్ధభ్రమక గోమూత్రికా బంధచిత్రము




899-6 పాదార్ధభ్రమక గోమూత్రికా బంధచిత్రము




899-7 పాదార్ధభ్రమక గోమూత్రికా బంధచిత్రము



899-8 పాదార్ధభ్రమక గోమూత్రికా బంధచిత్రము




899-9-1 అనులోమవిలోమ గోమూత్రికా బంధ చిత్రము




899-9-2 పతకబంధ చిత్రము


899-9-3 షట్త్రింశతిచక్రబంధ చిత్రము




899-10 అనులోమవిలోమగోమూత్రికా బంధచిత్రము



899-11 అనులోమవిలోమగోమూత్రికాబంధచిత్రము



899-12 అనులోమవిలోమగోమూత్రికాబంధచిత్రము



ఏక ద్వి త్రి చతుః పంచ షట్సప్తాష్టాక్షర క్రమపాద నియమ సీసము

సీ. రారార రారర రూరూరరేరార
రేరారరీరర రూరదార
భాభీరు భీభర భారభేరీరేభి
భూరిభాభాభీ భూభూ భరాభ
నలినీ నివనైక లలనాకళానూన
లాలనలోలా కళంకలీల
దరదారి దర ధర కరదదాదోదర
దార కాదర కరోదారవరద

గీ. గోపబాలక పాలక పాపలోప
సాలక విలాస వేంకటశైలవాస
భవ్యభావ భవాకారదివ్యరూప
రాధికాస్ఫుటదిక్కరి కాధరాంగ. 900

స్రగ్విణీవృత్త మంజరి ముక్తపదగ్రస్తద్విపద చండకవృత్తిదండక గర్భిత దుర్భర ద్విప్రాసత్రిస్త బకాంత్యనియమ సమధికపద చిత్రాస్పద చిత్రచరణ భాసమానసీసము

సీ. వారణావారణా వక్రసన్నక్రస
త్పాదనాపాదనాగ్రారధార
కారవాధార వాగ్వారణాకారణా
ర్హావనాధావనాయాసవాస
సారహంకార హంసారధామారధా
మానసాభ్యాసనా చాపచాప
మారసంహార సంభావ్యభానవ్యభా
గాగమాంతాగ మాంతాలవాల.

తే. పారదాపారతారాబ్ధ తారతార
శారదా శారదాభ్రకర్పూర పూర
హారనీహార నిర్భరఖ్యాతిరీతి
దీనపాదీన పాదీన దేవదేవ! 901

1. గర్భిత స్రగ్విణీవృత్తము

వారణావారణా వక్రసన్నక్ర స
త్కార వాధారవాగ్వారణాకారణా
సారహంకార హంసారధామారధా
మారసంహార సంభావ్య భానవ్యభా.

2. మంజరి

వక్రసన్నక్రసత్పాదనాపాద
కారవాధారవాధారణాకార

3. ముక్తపదగ్రస్త ద్విపదము

సారహంకార సం – సారధామార
మార సంహారసం – భావ్యభానవ్య.

4. చండకవృత్తి దండకము

వారణావారణా వక్రసన్నక్రసత్పాదనాపాదనాగ్రారధా
కారవాధార వాగ్వారణాకారణార్హావనాధావనాయాసవా
సారహంకార హంసారధామారధామానసాభ్యాసనా చాపచా
మారసంహార సంభావ్యభానవ్యభాగాగమాంతాగ మాంతాలవా.

నమస్కారశబ్దలక్షిత కందద్వయగర్భిత వచనము

వ. శ్రీవైకుంఠమందలి వాసుదేవునకు మ్రొక్కు, యామోదస్థలమందలి సంకర్షణునకుc జేమొగువు, ప్రమోదస్థలమందలి ప్రద్యుమ్నున కేడికోళ్లు,

నవ్మోదమందలి యనిరుద్ధునకు నలయు, నత్యలోకమందలి విష్ణునకేకిసలు, సూర్యమండల మందలి పద్మాక్షునకు జోడీలు, క్షీరాబ్ధియందలి శేషశయనునకుc జెంగనాలు, శ్వేతదీపమందలి తారకస్వామికి కన్నులమ్రొక్కు, బదరీవనమందలి నారాయణునకు జోతలు, నైమిశారణ్యమందలి హరికి జోహారు, హరిక్షేత్రమందలి సాలగ్రావస్వామికి సురతానిసలాము, అయోధ్యయందలి రఘూద్వహునకు దోయిలి, మధురనున్న బాలకృష్ణునకు సాcగిలి, మాయాస్థలమందలి మధుసూదనునకుcగోళిగి, కాశీక్షేత్రమందలి భోగిశయానునకు నివాళి, యవంతియందలి యవనివతికి వేలు, ద్వారవతియందలి యాదవేంద్రునకుc గొలువు, వ్రజస్థానమందలి గోపీజనప్రియునకు గొబ్బిళ్ళు, బృందావనమందలి నందనూనునకుc బొగడ్తలు, కాళి[1]హ్రదమందలి గోవిందునకు గొండీలు, గోవర్ధనమందలి గోపవేషునకుc డెంకనాలు, భక్తలోచనమందలి భవఘ్నస్వామికిc గౌడీలు, గోమత పర్వతమందలి శౌరికి మోడ్పుcగేలు, హరిద్వారమందలి జగత్పతికిc జేవిప్పు, ప్రయాగయందలి మాధవునకు సాంగుబలా, గయయందలి గదాధరునకు మోడ్పు, గంగాసాగరసంగమస్థలమందలి విష్ణువునకుc గైమాపు, చిత్రకూటమందలి రాఘవునకుc గిడిగిళ్ళు, నందిగ్రామమందలి రాక్షసఘ్నునకు జేజే. ప్రభాస్థలివిశ్వరూపున కల్లోనేరడల్లో, శ్రీకూర్మమందలి కూర్మమూర్తి కెరగుట, నీలాచలమందలి పురుషోత్తమునకుc జేసాపు, సింహాచలమందలి మహాసింహునకుc జిన్నిపువ్వు, తులసీ వనమందలి గదాధరునకుc గోణిగి, కృశశౌచమందలి పాపహరునకుc దెలియుట, శ్వేతగిరియందలి సింహలోచనునకు వెన్నెల, ధర్మపురియందలి యోగానందునకుc గొల్వుమ్రొక్కు, శ్రీకాకుళమందలి తెలుcగురాయనికి దండము, అహోబిల గరుడాద్రియందలి హిరణ్యాసురమర్దనునకు నమస్కారంబు, పాండురంగమందలి విఠలునకు సాష్టాంగంబు,

యాదవపర్వతమందలి నారాయణునకు నమస్కృతి, ఘటికాచలమందలి నృసింహునకు నమోనమో, వారణగిరియందలి వరదునకుc బ్రణుతి, కాంచియందలి కమలలోచనునకు వందనంబు, యధోక్తస్థలమందలి యధోక్తకారునకుc బ్రణామంబు, పరమస్థలియందలి పరమేశ్వరునకు ముకుళితహస్తంబు, పాండుభూస్థలి పాండవదూతకుc బ్రణీపాతంబు, విక్రమస్థలిc ద్రివిక్రమునకుc బుష్పాంజలి, కామాళియందలి నృసింహునకు సన్నుతి, అష్టభుజస్థలమందలి యష్టభుజునకానతి, ప్రవాళ స్థలమందలి ప్రవాళవర్ణునకు వినుతి, దీపాభస్థలమందలి దీపాభున కంజలి, గృధ్రస్థలమందలి విజయరాఘవునకు శిరోనమ్రత, వీక్షారణ్యమందలి శయానవీరరాఘవునకు శరణు, తోతాద్రియందలి తుంగశయానునకు నమోవాకంబు, గజస్థలమందలి గజార్తిఘ్ననకుశరణార్థి, బలిపురమందలి మహాబలునకు ఆరాధనంబు, భక్తసారమందలి మహాజగత్పతికిc బూజ, యింద్రస్థలమందలి దేవదేవునకు కైంకర్యంబు, గోపపురమందలి గోపపతికి నపర్య, అంతర్వేదివాసుండగు నారసింహునకు నమస్కారంబు, భద్రాచలమందలి కోదంబరామునకు భద్రంబు, శోభనాద్రివాసుcడగు సుబ్బరాయనికి క్షేమంబు, మంగళగిరి నరహరికి నిత్యసేవనంబు, శ్రీముష్ణమందలి యాదివరాహస్వామికి శుశ్రూష, మహితస్థలమందలి పద్మలోచనునకుc బరిచర్య, శ్రీరంగమందలి రంగస్వామికి నమస్య, శ్రీరామస్థలమందలి జానకీప్రియునకు నర్హణంబు, శ్రీనివాస స్థలమందలి పుణ్యమూర్తికభిస్తుతి, స్వర్ణమందిరమందలి స్వర్ణస్వామికి సంస్తుతి, వ్యాఘ్రపురమందలి మహాబాహునకు స్తవంబు, యాకాశనగరమందలి హరికి స్తోత్రంబు, యుత్పలావతకమందలి శౌరికి వినుతి, మణికూటమందలి మణిప్రభునకభివాదనంబు, విష్ణుపురమందలి మహావిష్ణునకు దాస్యంబు, భక్తస్థానమందలి భక్తిప్రదునకు దిగ్విజయంబు, శ్వేతహ్రదమందలి శాంతమూర్తికి విజయంబు, అగ్నిపురమందలి

మురద్విషునకు మంగళంబు, భార్గవస్థానమందలి భర్గునకుఁ గళ్యాణంబు, వైకుంఠమందలి మాధవునకు శుభంబు, పురుషోత్తమమందలి భక్తిసఖునకు భవ్యంబు, చక్రతీర్థమందలి సుదర్శనునకుఁ గుశలంబు, కుంభకోణమందలి శార్ఙ్గపాణికి క్షేమంబు, భూతస్థానమందలి శార్ఙ్గస్వామికి శోభనంబు, కపిస్థలమందలి గజేంద్రవరదునకు నిత్యోత్సవంబు, చిత్రకూటమందలి గోవిందునకు సేమంబు, యుత్తమ స్థలమందలి యుత్తమస్వామికి భద్రంబు, శ్వేతగ్రావమందలి పద్మలోచనునకు బరిణామంబు, పార్థస్థలమందలి పరబ్రహ్మునకుసేవ, కృష్ణకోట యందలి మధుధ్విషున కభివృద్ధి, నందిపురియందలి మహానందున కీడితంబు, వృద్ధపురియందలి వృషాద్రిశయునకుఁ బనితనంబు, సంగమగ్రామమందలి సంగమస్వామికి రీతంబు, శరణ్యమందలి శరణ్యునకు జయ జయ, సింహక్షేత్రమందలి మహాసింహునకు సన్మానంబు, మణిమంటప మందలి మల్లారి స్వామికి బహూకరణంబు, నిబిడ మందలి నిబిడా కారునకు దక్కెదము, ధానుష్కమందలి జగదీశ్వరునకు లెంకలమయ్యెదము, మాహురమందలి కాలమేఘునకు బంటుల మయ్యెదము, మధురయందలి సుందరరాజస్వామికి భక్తిసేసెదము, వృషభాద్రి యందలి యళఘరికి దాసానుదాసుల మయ్యెదము, వరగుణస్థల మందలి నాథస్వామినిఁ బ్రార్థించెదము, కురకయందలి రమాసఖుని భజించెదము, గోష్టి పురమందలి గోష్టపతి నుపాసించెదము, దర్భసంస్తరణమందలి శయానస్వామి నాశ్రయించెదము, ధ్వని మంగళక స్థలమందలి శౌరినిఁ గీర్తించెదము, భ్రమరస్థలమందలి బలాధ్యునిఁ గొల్చెదము. కురంగ స్థలమందలి పూర్ణస్వామి మమ్ము రక్షించుఁగాత, వటస్థలమందలి విష్ణుండు మదీప్సితంబు లొసంగుఁ గాత, క్షుద్రనది యందలి యచ్యుతుండు మా దృశుల దయాదృష్టి వీక్షించు గాఁత, అనంతశయనమందలి పద్మనాభుండు మత్తనువులు పావనత్వమొంద సమకూర్చుఁగాత, వేంకటశైలంబున శ్రీనివాసస్వామివై నూటయెనిమిది

దివ్యతిరుపతుల యందు నిన్ని రూపుల వెలయుచున్న నీకు ననంతనమస్కారంబులని పొగడి – కరిమేష మహిషనృమకర హరిణహయ వృషగతి యుతులు హరికయమనరా ద్వరుణకధన్యులు నగు తో మరిదండ్యుదశిగుణికేతు మద్గతి శూలుల్, నిజాంఘ్రి సేవకు లగుట నాదేవతలమీఁద నాదరమేదురంబైన తన వచనంబు వారల కందంబుగా – యమరప కుశలమె యనల శుభమె శమన సుఖంబె నిరృతి భద్రమె పరిణామమె జలపతి మంగళమె పవమాన భవ్యమె కుబేర స్వాగతమె హరా, యని కటాక్షవీక్షణమ్ముల నాలోకించి తదావాసమ్ముల కనిచి వారివారి కవ్వారిగా సేవయు సంపద లొసంగి రమాసంగి యంత నందలంబుడిగ్గి గరిమందిరంబైన యానందమందిరంబుఁ బ్రవేశించి క్రొమ్మూలఱాల మేలితమ్మి కెంపుమానికపు జగడంపు బొగడల నిగుడి విడంబించు పగడంపుఁ బట్టెల నిచ్చలపు పచ్చల గచ్చున హెచ్చుకట్టాణి ముత్తియంపుఁ జేరుల యొరలఁ జాచిన కప్పురాలదిండు తండంబుల డంబైన పిల్లికన్నులఁ బోలిన రతనంపు పీఁట నడుచక్కిఁ జెక్కిన చుక్కకెంపు టోవరాల నిగనిగల దెగడు నాలకడుపున బొడము పసుపువన్నియ చెన్నగుచున్న నెలఱాల రవల రవణంపు తూఁగుటుయ్యెల నలరు టలరుపై నెలకొన్న యన్నుఁ దల మిన్నతోఁ గూడ నధివసించి కస్తూరి గంబూర చాఁదు జవ్వాది యగరు పన్నీరు తట్టుపునుంగు శ్రీగంధంబులనియెడు యష్టగంధంబు లలందిన దివ్యమంగళ విగ్రహుండాభోగ భోగంబు లనుభవించి ప్రతిదినహేవాక మహోత్సవ నముత్సకుండై సకలలోకపాలనపరాయణుం డగుచు వెలయు శ్రీవేంకటేశ్వరు కరుణాకటాక్ష వీక్షణంబుల సకల కల్యాణ సమేతంబగు భక్త జనవ్రాతంబిట్లని స్తుతియించె.

902

1. గర్భిత ప్రథమకందము

‘కరిమేష మహిషనృమకర
హరిణహయ వృషగతి యుతులు హరికయమనరా

ద్వరుణకధన్యులు నగు తో
మరిదండ్యుదశిగుణికేతు మద్గతి శూలుల్'

2. గర్భిత ద్వితియకందము

'యమరప కుశలమె యనల శు
భమె శమన సుఖంబె నిర్ఋతి భద్రమె పరిణా
మమె జలపతి మంగళమె ప
వమాన భవ్యమె కుబేర స్వాగతమె హరా'

పంచరత్నములు

సీ. శ్రీమించు బంగరు చిఱుగజ్జె లడుగులు
వరదకరము కటివామ పాణి
పీతాంబరమ్మును పిడెము పొక్కిటి తమ్మి
విశ్వంబులిడు బొజ్జ వెడఁదయురము
చెంగట నలమేలుమంగ శ్రీవత్సంబు
శంఖచక్రాంక హస్తద్వయంబు
భుజకీర్తులును గళంబున తులసీదళ
మాలిక వీనుల మకరకుండ

తే. లములు నునుమోవి చెక్కులు కొమరుమిక్కు
తీఱు దయలీను కన్నులు తేటయగు మొ
గము కిరీటంబుగల మిమ్ముగంటి మిపుడు
జలజహితధామ వేంకట శైలధామ. 903

సీ. తోమని పళ్యాలతోడ చేఱుడు బియ్య
ము పసాదము మెసంగు ముదుగుఁ దలఁచి
యెడ్డెల బెదరించి యొడ్డికాసులతోన
కానుక ల్గొనెడి యాగడముఁ దలఁచి

శ్రీవైష్ణవాగ్రణి సేయు కుళమునకు
మనుమోయు నంబేదతనముఁ దలఁచి
తనయంత కులకాంత నెనసియు వేఱొక్క
మగనాలిఁ గైకొన్న యగడుఁ దలఁచి

తే. తాళునే యలమేల్మంగతాయి యిన్ని
దలఁచియే కాదె యనఁటి బొందెలను నీకు
బుద్ధి జెప్పించె బెండ్లిలోఁ బద్దుమీఱి
జలజహితధామ వేంకటశైల ధామ. 904

సీ. మునుపుగా నెంగిలిఁ దినిపించు శబరికిఁ
దండ్రివై నేరము ల్దలఁచి మనుప
నెన్ను లొసంగిన యెఱుకలగమికాని
కేమౌదువేఁ గోర్కెలెల్ల నొసఁగఁ
బడి తరంబులు కొంచపఱచి సొమ్ములు నాచు
పాదుషా నీసరి పాలివాఁడె
చూఱగా సీమంత పారుపత్యముసేయు
వాఁడు నీకును జెలికాఁడె తలఁప

తే. వారియేలిక వీవొ నీవంటి వేల్పు
వేఱొకఁడొ తెల్పవే కొల్పు వెదకవలయుఁ
దప్పులెన్నక రక్షించుదాత నొకని
జలజహితధామ వేంకటశైలధామ. 905

సీ. అతులితోన్నత తిరుపతి పరిపాలన
విభవోన్నతుండవై వెలసికాక
యేరిని నేరుపు నేరంబు లెంచక
నుభయలోకసుఖంబు లొసఁగి గాక
మహిమ యలర్మేలుమంగ ఇల్లాలుగా
మును నోచు పుణ్యవాసననుగాక
చేఁదోడువాఁదోడునై దయనెవరు బి
ల్చినతోడ మాటలాడననె గాక

తే. దేవుఁడ నటన్న నూఱక తీఱునెట్లు
చెల్లఁబో నీకు నొకనికి జెల్లుఁగాక
తండ్రి వీవలమేల్మంగతల్లి మాకు
జలజహితధామ! వేంకటశైలధామ! 906

సీ. ఆగమాంతార్థ రహస్యమావాలంబు
ప్రణవంబు కూఁకటి బలిమివేరు
పెనుమొదల్భువనమోహనమైన కాయంబు
కరచతుష్టయము శాఖాచయంబు
వనమాలికయుబల్లవశ్రేణి కౌస్తుభ
ముసుమంబు వినువాఁక పువ్వుదేనె
పయినల్లు లేతతీవియ యలమేల్మంగ
భక్తులఁ బ్రోచుట ఫలముగాఁగఁ

తే. గలుఁగు నీరవెలసిన కల్పకంబు
నా మనంబను నందనారామసీమ
పాదుకొనగాక సకలవైభవ సమృద్ధి
జలజహిత ధామ! వేంకట శైలధామ! 907

- ఫలశ్రుతి -

క. ఇది వేంకటేశు పేరిఁట
నొదవించు విలాస మెవ్వరొక దినమేనిన్
జదివిన వ్రాసిన వినినను
మదికోర్కులు సంఘటించు మనుజులకెల్లన్. 908

చ. గణపవరాన్వయాంబునిధి కైరవభాందవుఁ డప్పనార్య ల
క్షణకవి వేంకటార్యమణి సంతతశోభన కీర్తి సంతతుల్
గణనకు నెక్క వేంకటనగప్రభుపేర నొనర్చె సత్కవి
ప్రణుత విలాసరాజము ధరన్ దగ నా విధు తారకంబుగన్. 909

సంపూర్ణము


విజయోస్తు

అనుబంధాలు (1 నుండి 10)


అనుబంధం - 1

పూర్వ లిఖిత, ముద్రిత ప్రతుల ప్రథమపత్రాలు


1.1. శ్రీ వేంకటేశ్వర ప్రాచ్యలిఖిత పరిశోధన సంస్థ గ్రంథాలయం లోని ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసము తాళపత్ర ప్రతి (1291) - ప్రథమపత్రం




1.2. అడయార్ గ్రంథాలయం క్ష మద్రాసులోని ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసము తాళపత్ర ప్రతి (74785) లోని ప్రథమపత్రాలు



1.3. ప్రభుత్వ ప్రాచ్యలిఖిత భాండాగారం – మద్రాసులోని ప్రబంధ రాజీయ్యము (573) కాగితలిఖిత ప్రతిలోని ప్రథమపత్రం



1.4. అముద్రిత గ్రంథ చింతామణి పత్రికాధిపతి పూండ్ల రామకృష్ణయ్య గారు **1892**లో ప్రచురించిన ప్రబంధరాజ వేంకటేశ్వరవిజయవిలాసము–ముఖపత్రము)



శ్రీ శ్రీ శ్రీ రాయినమః.

శ్రీవేంకటనాథ వరప్రసాద ప్రసాదిత కవితావిలాసుఁడును
లక్షణకవివర్యుఁడును
గణపవరాన్వయాంబుసిధ్ధికైరవబాంధవుఁడును
అగు
వేంకటకవిచే రచియింపఁబడిన

శ్రీ
ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము
అను
లక్ష్యగ్రంథము.

ఇయ్యది
"శ్రీముద్రితగ్రంథచింతామణి" పత్రికాధిపతిచే
బరిష్కరింపఁబడి
శ్రీమత్సరస్వతీనిలయముద్రాక్షరశాలయందు
ముద్రిత మై
పత్రికాధిపతిచేఁబ్రకటింపఁబడియె.

నెల్లూరు.

1—8—92

క్రయంబు,రూప్యద్వయంబు.

శాపిరైటు-రిజిష్టరుచేయఁబడినది.

1.5. ఆం.ప్ర. సాహిత్య అకాడమి – హైదరాబాదు వారు **197**లో వేదము వేంకటరాయశాస్త్రి గారు సంపాదకత్వమున ప్రచురించిన శ్రీప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసము–ముఖపత్రము

Telugu Classics – Popular Edition Series.

శ్రీ

ప్రబంధరాజ వేంకటేశ్వర విజయ విలాసము

గణపవరపు వెంకటకవి
ప్రణీతము

సంపాదకుడు :
వేదము వేంకటరాయశాస్త్రి, ఎమ్.ఏ.



ప్రచురణ
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
కళాభవన్, సైఫాబాదు, హైదరాబాదు–500004.

అనుబంధము - 2

2.1. అముద్రితగ్రంథ చింతామణివారు 1892లో ప్రచురించిన పత్రిక పూండ్ల రామకృష్ణయ్య గారు సంతరించిన పీఠిక

శ్రీ ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాస పీఠిక

(1) ఈ ప్రబంధరాజ వేంకటేశ్వరవిజయ విలాసమునుగణపవర వేంకటకవి రచియించెను. ఇక్కవితల్లజునితల్లిమంగమాంబ. తండ్రి అప్పయార్యుండు. నందవరీకి. అమాత్యశిఖామణి, అనఁగానియోగి. వసిష్ఠ గోత్రుండు. అశ్వలాయనసూత్రుండు. శ్రీవేంకటనాథ వరప్రసాద ప్రసాదితకవితావిలాసుండు. కాటెపలీమజరా గ్రామమగు గణపవరగ్రామనివాసుండు. ఈకవిగ్రామణి తనపది రెండవయేటఁ దారావళులు, ముని ముని మీసము మొనయునేటయమశతకము, యిరువదవయేట శృంగారరసమంజరి, యిరువదియేనవయేటఁ గృష్ణమల్లకథ, యౌవనమునందు బాలరామాయణ ద్విపదము, చాటుపద్యములు, పాణినిలింగానుశాసనము, రామలింగకవి నిర్ణయమునుజేర్చి యొకగ్రంథము, తెలుఁగుప్రతాప రుద్రీయము, తెలుఁగురసమంజరి, అభినవాంధ్రనిఘంటువు, (యిదే వేంకటేశ్వరనిఘంటువు), ఆంధ్రకౌముది, గణయతిప్రాసలక్షణ సీసమాలిక, ఆంధ్రప్రయోగరత్నాకరము, రేఫఅకార నిర్ణయపద్ధతి, షట్ప్రత్యయము లప్రస్తారసరణి, యిర్వదాఱుఛందములవచనము, అలంకారసారము, పరమభాగవతచరిత్రము, ఆంధ్రద్విరూపకోశము, కల్పిత కల్పలత, తెలుంగువసంత తిలకభాణము, కఠినప్రాసశతకరాజము, ఆంధ్రప్రక్రియాకౌముది, జాంబవతీ విలాసమను చిత్రకావ్యము, చండవిద్యావతీదండక రాజము, చక్రవాళతారావళి, పురాణసారమను పేర్లంబరఁగు (25) నిరువదియైదు గ్రంథములరచియినిచినట్టును, యిట్టిగ్రంథ రచనవలనఁదన జిహ్వించలంబుతనివినొంద దనుకారణముచేఁగులదేవతా

వంతసమగు వేంకటేశ్వర చరణారవిందమహిమనవనవోన్మేషలేశ వర్ణనలచేనొప్పునీప్రబంధరాజవేంకటేశ్వర విజయవిలాసమును రచియించినట్టుగా నవతారికా పద్యములయందు వ్రాయఁబడియున్నది. ఇక్కవి కృతకృతులలోనొక్క వేంకటేశ్వర నిఘంటువుతప్పఁ దక్కినగ్రంథములు నామావశిష్టము లైయున్నయవి. ఈకవిచే రచియింపఁబడిన గ్రంథజాలమున్నై ప్రయత్నించఁగా వేంకటేశ్వర నిఘంటువుమాత్రములభించినది గాని తక్కినప్రబంధములు "ప్రాచ్యభాషాలిఖితగ్రంథ సరస్వతీభండారము" (ఓరియంటల్ లైబ్రరీ లోఁగూడా నేత్రములకగోచరములైయున్నవి. నేత్రగోచరమైన వేంకటేశ్వర నిఘంటువునుజూడుఁగా నీప్రబంధరాజమున నవతారిక యందలి 49వ పద్యమునఁజెప్పి యుండురీతి "బిరుదుగద్య" అనిఘంటు కడపట నివ్విధముగా వ్రాయఁబడియున్నది.

"ఇది శ్రీమత్వెరుంబుదూరి యతిరాజాచార్యవర్య కరుణాకటాక్ష సంప్రాప్తాంధ్రకవితా సామ్రాజ్య ధురంధర, నీతియుగంధర; నందవరకుల కలశజలధిపూర్ణిమాచంద్ర, సత్యహరిశ్చంద్ర; వాసిష్ఠగోత్ర పవిత్ర, ప్రశస్తాశ్వలాయనసూత్ర; కార్యఖడ్గప్రవీణ, కామినీజనపంచబాణ, కర్ణాటతుండీర పాండ్యమండలాధీశప్రముఖాఖిల మహీమండలా ఖండల దత్తమత్తసింధుర సైంధవాందోళికా చిరత్నరత్నాంబరాదివస్తు ప్రశస్తమందిర, నిరంతరవసంతేందిందిర; సకలకలావిచక్షణ, నిఖిలశుభలక్షణ; లక్షణకవి వేంకటపత్యమాత్య వరవిరచితమ్మును, మంగమాంబాసమేతగణపవరాప్ప యమంత్రిమణివిఖ్యాతవజ్జవక రూపాల్మేల్ మంగానాథ తిరువేంగళనాధాంకితంబును, నగువేంకటేశ్వరనిఘంటువు'

(2.) ఈ గ్రంథకర్త అధునాతనకవి వర్గములోనివాఁడు. శ్రీకృష్ణరాయల సభాసదులగుముక్కు తిమ్మనాదులఁదానవతారికయందలి 34వ పద్యమున నుదహరించిన కారణముచే నితను శ్రీకృష్ణరాయలకు నీవలి వాఁడగుటకు సందియములేదు. అనేక గ్రంథ శోధకుండగు కాకునూర్యప్పకవి వర్యుండు

తనలక్షణగ్రంథమగు "అప్పకవీయమున" నిట్టిగ్రంథమునుగూర్చి యెచ్చటనుదహరించనందున నితను అప్పకవికిని యీవలివాఁడని యూహకట్ట నవకాశమిచ్చుచున్నది. తనకుముందే వ్రాయఁబడియున్న "హరిశ్చంద్రనలోపాఖ్యానమును" నప్పకవి తన గ్రంథమున నుదహరించలేదని యొకకళంకమును నప్పకవీందునియందుఁ జూపుదురేమో, దానికేదేని మఱియొండు కారణముండుఁగాని, యిట్టిగొప్ప లక్షణగ్రంథమొకటి తనకుముందే యుండియుండిన నప్పకవి దానిఁదొకకమానఁడు గదా. ఇంతియగాదు. అప్పకవి తన గ్రంథమునందు ననేకలక్ష్యలక్షణాంశములఁ బ్రశంసించుతఱి నిదితనకుఁ బ్రాచీనగ్రంథమేయైయుండిన దీనినుదహరించి యుండునని మఱియొక యూహకట్టుచున్నది. అప్పకవికి నీవలి లాక్షణికులగు కూచిమంచితిమ్మనాదులు వ్రాసిన లక్షణగ్రంథములయందు దీనింబేర్కొనిరోలేదో నిర్ణయించి వ్రాయుటకు మాకాగ్రంథములలభించనందున మాయభిప్రాయముఁ బ్రస్తుతమువ్రాయ విరమించి మామిత్రసమితికిదీనిఁ దీర్మానించుటకుఁగా విడిచిపెట్టుచున్నాము. శ్రీమాన్-బ-సీతారామాచార్యులవారు తమనిఘంటువున "అప్పయ వేంకటపతి-ఇతండు ప్రబంధరాజవేంకటేశ్వర విజయవిలాసమను నొకపెద్ద లక్షణ గ్రంథమునువ్రాసినాఁడు" అని వ్రాసియున్నారు. ఇది లక్ష్యగ్రంథముగాని యాచార్యులవారు వ్రాసినరీతి లక్షణగ్రంథము గాదు.

(3) నన్నయ పెద్దన-యెఱ్ఱన-తిక్కన-వీరన-తిమ్మన-పెద్దనాదుల వలె నిక్కవిరాజాశ్రయుండై తన గ్రంథములనరాంకితములు జేయక నారాయణాంకితములుగాఁజేసి మనినధన్యుండు.

ఉ॥ ఇమ్మనుజేశ్వరాధములకిచ్చి, పురంబులువాహనంబులున్
సొమ్ములుగొన్నిపుచ్చుకొని, సొక్కి, శరీరమువాసి, కాలుచే
సమ్మెటవేటులంబడక, సమ్మతిశ్రీహరికిచ్చి చెప్పెనీ
బమ్మెరపోతరాజొకఁడు, భాగవతంబుజగద్ధితంబుగన్॥ 1

ఉ॥ బాలరసాలసాలనవపల్లవకోమల కావ్యకన్యకన్
గూళలకిచ్చియప్పడుపుగూడుభుజించుటకన్న, సత్కవుల్
హాళికులైననేమి, గహనాంతరసీమలఁగందమూలగౌ
ద్దాళికులైననేమి, నిజదారసుతోదరపోషణార్థమై ॥ 2

అని శాసించినబమ్మెరపోతనయు నొకానొకకారణముచే శ్రీవేంకటగిరి ప్రభువులలో నొక్కరగు సర్వజ్ఞచినసింగమనాయఁ డుంచుకొన్న వేశ్యనుగుఱించి "భోగినీదండకము" వ్రాసితద్రాజాంకితముజేసినట్టెనగను పడుచున్నదిగాని, యిక్కవి తనగ్రంథములనన్నిటిని వేంకటేశ్వరస్వామికినర్పించిన మహాపురుషుండు. లక్ష్మీసరస్వతులొక్కచోనుండరనునానుడియిక్కవి పట్టునదబ్బఱయైనది - ఎట్లనఁగానీగ్రంథమందలి యవతారికయందు వ్రాయబడిన 27వది యగువచనమందుఁజూడ" అని తలంపుచునొక్కనాఁడు... సత్యవాక్య ప్రతిష్ఠాగరిష్ఠుండును, కాశీసేతుమధ్యస్థలప్రసిద్ధనిజచరిత్రుండును, కృతసుధీజన స్తోత్రుండనగు నేనునిత్యకృత్యంబులుదీర్చి... బహువిధభోజనామూల్య జాంబూనదాంబరసారగంధసార రుచిరవిచికిల ఘనసారతాంబూల ప్రియకామినీసంగీతగోష్ఠి సుమశయ్యాష్టభోగా భోగ సంగతుండనైహంసతూలికా తల్పంబున వేకువఁ దేకువసుఖసుప్తినున్న సమయంబున" అని వ్రాసియుండుటఁబట్టి యిక్కవి మహీమండలాఖండలుండని జెప్పనొప్పుచున్నది. మనమువిన్నంత కన్నంతఁ దనుక కవులని పేరుఁ బెట్టుకొన్న వారందఱు నశనవసనములకు దూరస్థులైయుండు కారణముచేత నిక్కవి తనవిషయమైవ్రాసుకొన్న విషయమునుగూర్చి కొందఱికి నందియుంబుగలుఁగునేమో అట్లునందియుమపడబనిఁలేదు ప్రస్తుతమిక్కవివృత్తాంతము మనకు కర్ణగోచరముగానుండినను బ్రత్యక్ష ముగ నేత్రగోచరముగనుండున క్కాలపు పండితపామరులయెదుటనిట్టిబద్దులగు సుద్దులువ్రాసి తానులోకము ముఖమెట్లుఁజూచు చుండును. ఇట్టి బొంకులొకవేళఁ దాఁదెంపరితనముతోవ్రాసినను నూటికొక్కఁడైన దీని

నిజమును బయలుపరచియుండఁడా? ఎటుల దానినిజము బయలుపఱిచి యుందురందురేమో, భోజ చరిత్రమును, కృష్ణరాయలచరిత్రమును, వారివారి యాస్థానకవుల చారిత్రములను, వారువారు చేసిన చాటువులను జాటువులకు సంబంధించిన కథలను మనమిప్పుడెటుల "గతానుగతికోలోకఃు" అను సామెతరీతి వంశపారంపర్యముగాఁదెలిసికొనుచున్నామో యటులనే యిక్కవి వ్రాసినది నిజముగానిపక్షమున నితనికింత ప్రసిద్ధిరానేరదు. అట్టిచాటువులుగాని కథలుగాని యితనిసంబంధమైనవి మనము వినియుండలేదు. కాఁబట్టి యితనువ్రాసినదంతయు నిజమనినమ్మవలసియున్నది. ఇతని యైశ్వర్యమేనిజమని యొకవేళనొప్పుకొన్న వపక్షమున నిట్టిభోగాభోగమదాలధునకు విద్వత్తెటుల సంభవించినదందురేమొ, యింతకన్నమిన్నగ సుఖమనుభవించు రాజ్యపరిపాలకులగు వేంకటనాథుఁడు శ్రీభోజరాజ రేచెర్ల మాధవరాజు, శూద్రకుఁడు, శ్రీకృష్ణరాయలు, శ్రీబొబ్బిలిశ్వేతాచలపతి రంగారాయఁడులోనగువారు తాముపండితులుగాఁగవులు గానుండుటమనకు దెలిసినవిషయమేకదా. కాఁబట్టి యిక్కవియు నట్టివారిలో నొక్కఁడని నిస్సంశయముగఁజెప్పనొప్పు ఇంతియగాక నితఁడు ద్వాదశీవ్రతనిష్ఠాగరిష్ఠుండు – శ్రీదర్వీకరేంద్రాబ్రిరాయునికింబ్రీతిగ బ్రాహ్మణ సమారాధనము జేయువాఁడు. ఇట్టి సుభలక్షణల క్షితునకుఁగాక నితరులకిట్టి కవిత్వం బబ్బునన్న నబ్బురంబుగదా.

చ॥ నిరుపహతిస్థలంబు, రమణీప్రియదూతిక తెచ్చియిచ్చుక
ప్పురవిడెమాత్మకిం పయినభోజనమయ్యెలమంచ మొప్పుత
ప్పురయురసజ్ఞులూహఁ దెలియంగలపాఠకలేఖకోత్తముల్
దొరికినఁగాక యూరక, కృతుల్రచియించుమటున్న శక్యమే॥ 3

అని యల్లసానిపెద్దకవి నుడివినరీతి నీకవి యిట్టియైశ్వర్యవఁతుఁడు గను కనే యిట్టిప్రబంధలలామము నొనరించికీర్తిచే మించియున్నవాఁడు.

(4) ఇక్కవితన గ్రంథమునందుఁదననివాసగ్రామముతప్ప నితర వృత్తాంతమును వ్రాయనందున నితనిదేశమెద్దియైనదియు నేసంవత్సరమున నీప్రబంధమును వ్రాసినదియుఁజెప్పుటకుఁ గించిత్తైనను నాస్పదముగనుపడలేదు. గ్రంథమున నవతారికలో 41వ, పద్యసీసపాదమందు "కాటెపలీముఖ్య గణపవర గ్రామశేఖర శిష్టవసిష్ఠగోత్ర" మనిమాత్రము వ్రాయఁబడియున్నందునఁ గాటెపలీమజరాగ్రామమగు గణపవరమితని స్వగ్రామమని యేర్పడుచున్నది. ఈగణపవరమెచ్చటనున్నదని విచారించఁగా నీమండలములో నుదయగిరి తాలూకాలోనున్నట్టునునచ్చటఁబూర్వము కవులెవ్వరో నుండినట్టు కొందఱుబ్రాఁజులు చెప్పెదరేగాని, యిక్కవి యచ్చటజీవించియున్నట్టు వారుచెప్పుటఁగానము ఇంతియగాక కొన్ని తాళపత్రులయందు "గామెపలీముఖ్యగణపవరగ్రామ" మనివ్రాసియున్నది. ఆపక్షమునఁ గామెపలియనుగ్రామము అప్పకవి నివాసగ్రామమైయున్నది. ఇదిమామండలములోని కందుకూరు తాలూకాలోనిది. ఇనిదైనను నిక్కవి వృత్తాంతముఁ జెప్పువారులేరు. వెండియు గోదావరిజిల్లా తణుకువీరవాసమునందు గణపవరమని యొకగ్రామమున్నళిది గాని యచ్చటను నీవృత్తాంతమేమియుఁజిక్కినదికాదు. బట్టురామరాజ భూషణకవి వసుచరిత్రమునందుఁ దనవృత్తాంతమునువ్రాయక హరిశ్చంద్రనళోపాఖ్యానమున వ్రాసినట్టుగా నిక్కవియుఁ దక్కిన తనగ్రంథములయందుఁదనయుదంతమేమైన వ్రాసియుండునో విచారించుఁడు.

(5) ఈగ్రంథముయొక్క అవతారిక, 13వ పుటయందలి "వక్ష్యమాణలక్ష్యవిశేషోద్దేశవచనము" నందుదహరించినగ్రంథములును లోకమునకుఁదనగ్రంథోపయోగమును జూచిననప్రతిహతముగా నిట్లువ్రాయదొరకొన్నవారేరు నగుపడలేదు ఇంతయేల. వచనాంతమునందు "ఇదా నీంతనసత్కవి నికాయంబునకునహాయంబును, భవితవ్య కవికలాపంబునకు నాచార్యరూపంబును, సకలభాషావిసేషంబుల

కున్మేషణంబును, మూఢజాతులకు బోధహేతువును, ప్రౌఢతతికి సమ్మతియును, సర్వజనకరంబునకాశ్చర్యకరంబును" అనులోనగు సమాసకలాపమ్ములచేఁ దనకవి తాకన్యనలంకరించి యున్నాఁడు – కావ్యరత్నమనిపేర్మోచిన వసుచరిత్ర త్రయందు రామభూషణుఁడు "సనాతనాధునాతనాఖిలమహాకవి జనానుగ్రహంబునఁ బురాతనపుణ్యశ్లోక రాజర్షివర్ణనాకర్ణనోత్కంఠిత సకల జనసేవ్యంబగు వొక్కమహాకావ్యంబు రసోచిత చమత్క్రియాకల్పనాక ల్పభవ్యంబుగా నొనరింపఁబూని" అనియు, నరసభూపాలీయమునందు మూర్తిగారు "ఉదంచితవిరించి సంచితప్రపంచ చరదభంగబుధ పుంగవహృదయంగమంబు, గంభీరరసనముజ్జృంభిత కవితాంభోధిత రణకరణ ప్రగుణోపకరణపరిణత తరణిప్రకాండంబు నశేషగుణదోషవిశేషదుర్వార నీరక్షీరవివేచనోచిత ప్రశంసితహంసాయ మానప్రతిభాను బంధంబగు నొక్క ప్రబంధంబు నిర్మింపంబూనియున్న సమయంబున" ననియు వ్రాసి యున్నారు గాని, యీప్రబంధరాజములోని వచనమువలెనెవ్వరును శాసించియుండలేదు. ఈ గ్రంథద్వయమిప్పుడు మీకు హస్తామలకముగాన నిందలి గుణాగుణములను మీరేగ్రహించునది.

(6) ఈగ్రంథముయొక్క అవతారికయందలి 28వ, పద్యమునందు నిక్కవి సుఖసుప్తినున్న సమయంబున వేకువజామువేళ బాలవేంటశౌరి ప్రత్యక్షమై నీవొనరింపఁబూనిన ప్రబంధరాజమును దనకంకితముఁ జేయుమనినట్టునునందునకిక్క విసమ్మతించి శ్రీవేంకటేశ్వరునికి గ్రంథం బంకితంబిడినట్టు వ్రాయఁబడియున్నది. ఇట్లు సుషుప్తిసమయములఁ దమ తమ యుపాసనాదైవములు ప్రత్యక్షమైనట్లు నేకగ్రంథకర్తలు వ్రాసియున్నారు. విరాటపర్వమునందుఁదిక్కనయజ్వము, విష్ణుచిత్తీయమునందుశ్రీకృష్ణరాయలు, మొదలగువారు వ్రాసియున్నారు. ఇదంతయునిక్కాలపు వారికి హాస్యాస్పదముగానున్నందుకు మిగులఁజింతిల్లుచున్నాము. ఇది యొకరినిజూచియొకరు వ్రాసెదరేకాని నిక్కపుభక్తి తాత్పర్యముగాదని

కొందఱిదివఱకేవ్రాసి యచ్చొత్తించియున్నారు. అదిచూచినప్పుడెల్లను మామన మెఱియుచున్నది. ఎంతటిభక్తి పరత్వములేనిదే, యెంతటి దైవోపాసనలేనిదే, కేవలవిద్య కవితాంభోధిఁ దరింపలేదనియుఁ గించిత్తైనను దైవోపబలమవశ్యకమని మాయభిప్రాయము. ప్రశస్తులైన కవులందొఱు తమకొకయుపాసనాదైవమున్నట్టు వ్రాసియేయున్నారు. ఇట్లువ్రాసినవారి వ్రాత యంతయుననృతవ్రాతమని వ్రాసినవారికెట్లుచేయాడెనో తెలియదు. ఇంతయేల. ఇఁక సముఖమున రాయబారమెందుకు. శ్రీమాన్ బహుజనపల్లి సీతారామాచార్యులవారు తమనిఘంటువగు "శబ్దరత్నాకరమున" భాషావిషయమై ప్రశంసించుచు "అయినను వీరు కవిత్వంబుజెప్పఁ బ్రారంభించినచో గతానుగతికోలోకః అన్నట్లందఱు నొక్కమార్గమవలంబించి యున్నారు. అయ్యదిహాస్యాస్పదంబుగనున్నది. అదియనఁగా స్వప్నంబుగాంచుటలోనగునది. వారిభక్తితాత్పర్యమెట్టిదో అదియటుండనిండు" అని వ్రాసియున్నారు అరయుఁడు.

(7) ఆంధ్ర ప్రబంధములలో నాశ్వాసములనియునుచ్ఛ్వాసము లనియు నుల్లాసములనియుఁ దరంగములనియు నంశములనియు ననేకవిధములుగాఁ బ్రతికృతియువిభజించఁబడియున్నదిగాని యీప్రబంధరాజ వేంకటేశ్వర విజయ విలాసమువలె గ్రంథమునంతయు నేకాశ్వాసముగా విరచింపఁబడినది యిదివరకు దృష్టిగోచరముగాలేదు. అనేకవ్రాఁత ప్రతులఁజూచితిమిగాని యెన్నిప్రతులుజూచినను నేకాశ్వాసమనివ్రాసియేయున్నది. ఈగ్రంథమునందు 882 పద్యములున్నయవి. ఇన్ని పద్దియములను నొకయాశ్వాసమని చెప్పుటకంటే వీనివిభజించి వ్రాసియుండినఁ జదువువారలకుఁ గొంతగ్రుక్కఁ ద్రిప్పుటకు వసతిగలిఁగియుండును. అట్టివసతి నిసుమంతైన నిక్కవి కల్పించినవాఁడుకాఁడు. కారణమెయ్యెదియో విచారించుకొనుఁడు.

(8) తెలుఁగుఁ గబ్బములలో నాశ్వాసాంతములయందుఁదమ తమ వృత్తాంతమును దెలుపు గద్యములను గవులువ్రాసియున్నారు. అట్టిమార్గ

మవలంబించక యిక్కవి యేకాశ్వాసమగునీగ్రంథాంతమందు. 883 పద్యమగు "చ॥ గణపవరాన్వయాంబునిధికైరవబాంధవుఁడు" అనిపద్యముప్రాసి గద్యమును నితనికి నిట్లుప్రాయుట కుశరణమెయ్యదియని విచారించఁగా శ్రీకృష్ణరాయవిరచితమగు "ఆముక్తమాల్యద లేక విష్ణుచిత్తీయమను" కావ్యలలామమునందును, నాశ్వాసాంతములయందుఁ బద్యములే ప్రాయఁ బడియున్నందున గణపవర వేంకటకవిగ్రామణికి నాధారమగుపడినది – ఇట్లు ప్రాయుటకు వీరికేమియాధారమో విచారించునది – ఈనవల మామండలములోని శ్రీవేంకటగిరి సంస్థానమునందు నూతనముగ వెలువడిన "శ్రీరాధాకృష్ణసంవాదమను" నొకప్రౌఢకావ్యమందు బ్రహ్మశ్రీమండపాక పార్వతీశ్వరశాస్త్రులవారు, వారిగ్రంథమునందు గద్యమునుప్రాయుట విరమించియీ క్రిందప్రాసినవి ధముగఁబద్యమునేప్రాసియున్నారు.

మ॥ ఇదిశ్రీబొబ్బిలిరంగరాయవసుధాధీశోత్తమాకారశౌ
రిదయామండిత మండపాకకులజ శ్రీపార్వతీశాఖ్యమ
ద్వదనావిష్కృతగద్యపద్యమయరాధాకృష్ణ సంవాదసం
జ్ఞదిదృక్షుప్రియతకృత్కృతిందనరునాశ్వాసంబుదానాద్యమై॥ 4

(9) ఇక్కవి యొకగొప్ప లాక్షణికుఁడు. తాను నేర్పిన లక్షణములకన్నింటినికి లక్ష్యముల నీగ్రంథమునం దుదహరించియున్నాఁడు. ఆంధ్రభాషలో లక్ష్యలక్షణములను దెలుపుగ్రంథములొండు రెండుగా నివిశేషములులేవు. అవియనఁగా "కావ్యాలంకార చూడామణియు, నరస భూపాలీయము" అనునవి. ఇందుమొదటిగ్రంథమును విశ్వేశ్వరుఁడను ప్రభువుపై విన్నకోట పెద్దనయను మహాకవి యంకితంబిచ్చియున్నాఁడు. ఇద్ది బహుపురాతనగ్రంథము. ఇయ్యది పోతన శ్రీనాథాదుల కాలమునకు శ్రీకృష్ణరాయలవారి కాలమునకుఁ బూర్వమునప్రాయఁబడినది. ఇందువ్యాకరణ విషయము, అలంకారవిషయము, ఛందశ్శాస్త్రవిషయము, కావ్యలక్షణము, నాయక నాయికాది గుణములు, బంధకవిత్వ

గర్భకవిత్వచిత్రకవిత్వాదివిషయము ప్రాయఁబడియున్నది. ఇఁక రెండవ గ్రంథమున రసభూపాలీయ మిప్పుడు ముద్రితమైయున్నదిగాన దీనినిగుఱించి మేము విశేషముగ ప్రాయఁబనిలేదు. ఈరెండులక్షణగ్రంథములును నరాంకితములగుటచేనిక్కవి తానొక లక్షణగ్రంథమును ప్రాయఁదలపెట్టియు నిదివఱకే యిద్దఱులాక్షణికులు లక్ష్యలక్షణములు ప్రాసియున్నను లక్ష్యములగు పద్దియములు నరస్తుతులనియెంచి వానిని నోరగ్రుచ్చమనసురాక తాను మరలఁగ్రొత్తలక్ష్యములగు పద్యములనుమాత్రముప్రాసి, వానిని శ్రీవేంకటేశ్వర స్వామికి నంకితంబిచ్చి యీగ్రంథమునుప్రాసియున్నాఁడు – ఇది కవియభిప్రాయముగానినాడు తాఁదిరుగ లక్షణమును గ్రంథమునందు ప్రాసియేయుండును – కాఁబట్టి యీగ్రంథమందుండులలక్ష్యములగు పద్యములకన్నిటికి లక్షణమిదియని కవియేప్రాసియున్నాఁడు గాని, యాలక్షణమును వివరించియుండలేదు. కానమఱియొక గ్రంథమునుంచి లక్షణమునుదెలసికొని యిందలిలక్ష్యమును గ్రహించవలయును.

(10) ఈగ్రంథమునందు గర్భకవిత్వము బంధకవిత్వము చిత్రకవిత్వము – విశేషముగ ప్రాయఁబడియున్నది. ఆంధ్రగ్రంథములలోనీ విత్వసంబంధమగు పద్యములనేకములు ప్రాయఁబడి యున్నవిగాని వానికన్నింటికి లక్షణమెచ్చటను గానఁబడదు. కావ్యాలంకార చూడామణి యందుఁ గొన్నిబంధములకు లక్షణముప్రాయఁబడియున్నది. ఈగ్రంథమిప్పటికి నముద్రితమగుటచే దీనియందలి విషయములు లోకమునకందని మ్రాని పండ్లైయున్నయవి – ఇఁకముద్రింపఁబడియుండు నరసభూపాలీయమునందైనను నాలవ యాశ్వాసమునందు "అష్టదళపద్మబంధచక్రబంధములకుఁ" దప్పఁదక్కిన బంధములకు లక్షణమెచ్చటను గనుపడదు. ఈ ప్రబంధరాజమునందు బంధములన్నియు నఱువదికి (60) మించియున్నయవి. ఈ బంధముల నన్నిటిని యీకవి వానివాని స్వస్వరూపములతో లిఖించియున్నాఁడు. అయ్యవిముందు ముందుఁ బ్రకటింపఁబడు. ఈకవిత్వలక్షణము పండితులకే

తెలిసికొనుట కసాధ్యమగు పనియైనందున "బంధములు" అని పేర్కొనినపుడెల్లఁ బామరులు "రతిబంధములు" అనివాని నన్వయించుకొనుచున్నారు. మనుచరిత్రయందు నల్లసాని పెద్దన్నగారు గద్యమునందు "చతుర్విధకవితా మతల్లికాల్లసాని చొక్క యామాత్యపుత్ర పెద్దనార్యప్రణీతము" అనియు, వసుచరిత్రమునందు రామరాజభూషణకవి "సంస్కృతాంధ్ర భాషా సామ్రాజ్యసర్వం కషచతుర్విధ కవితా నిర్వాహకసాహిత్య రసపోషణ రామభూషణప్రణీతము" అని యువ్రాసుకొనియున్నారేగాని వారు వారివారి గ్రంథములం దొక్కరైనను బంధకవిత్వ గర్భకవిత్వములను గూర్చి యొకపద్యమైనను వ్రాసియుండరైరి. ఇందుకుఁగారణము విచారించుకొనునది.

(11) ఈగ్రంథము కథాప్రారంభము మొదలుకొని వెంకటాచల పట్టణవర్ణనము, నలిబిలిగోపురాదివర్ణనము, స్వామిపుష్కరిణివర్ణనము, బయకానికోనపాండు తీర్థాకాశగంగాదుల వర్ణనమును, వేంకటశైలవర్ణనమును, శ్రీవేంకటేశ్వర స్వామివర్ణనమును, శ్రీవారివాహ్యాళి వర్ణనమును, తిరునాళ్ల మహోత్సవాదివర్ణనమును, మొదటి 58 పద్యములవరకు వ్రాయఁబడియున్నది. అది మొదులుసాయంతనవర్ణనాదులు, జాతివార్తలు, స్వామివారియెదుట జరుగుసంగీతము మేళములవర్ణనములు, లోనగువృత్తాంతములు 112 పద్యములువరకు వ్రాయఁబడియున్నది. తర్వాత ప్రభాతవర్ణనాదులు చెంచునాయకులతో శ్రీవారివేటసన్నాహవర్ణనాదులు 240 పద్యములవఱకు వ్రాయఁబడియున్నవి. అవ్వలశ్రీవారికేలిడేగ యాకాశరాజచంద్రుని సుతయగు నాంచారుదేవియుపవనమునవ్రాలుటయుఁ దోడ్తోనశ్రీవారచ్చటికి మంత్రిసహితుఁడైవిచ్చేసియవ్వెలంది యుదంతమరయుటకు మత్రిఁబంపఁగా నతనివలనఁ దానావేవృత్తాంతమువిని యవ్వెలఁదినిజూచి వర్ణించుటయుఁ దర్వాత నాకాశరాజు మంత్రివలన వేంకటేశ్వరస్వామివారి యభిప్రాయమెఱింగి తనసుతనిచ్చి వివాహంబొనర్చి స్వగృహమునకు

నగతనయయగు దనతనయనుబంపునపుడు త్రోవలో స్వామివారికిని నాగదత్తుఁడను చోరునకునుయుద్ధము సంప్రాప్తమగుటయుఁజోరవ్రజంబు స్వామి పుష్కరిణింబడి సారూప్యం బందుటయు నష్టదిక్పాలకులు శ్రీవేంకటేశ్వర స్వామిని స్తుతించుటలో నగుపద్యములచేఁ దక్కినగ్రంథంబంతయు నొప్పుచున్నయది. ఈ గ్రంథమునందుఁగథవిశేషముగవ్రాయఁబడియుండలేదు. అయినను తననేర్పుఱితనమును లోకమునకుఁ దెలుపుటకై కవి యిదియొక వ్యాజముగల్పించుకొని యిట్టిలక్ష్యగ్రంథమును వ్రాసియున్నాఁడు.

(12) ఈగ్రంథమునం దచ్చటచ్చట రేఫశకటరేఫములకుయతిప్రాసములయందు మైత్రిజెప్పఁబడియున్నది. ఇక్కవి "నిఖిల రేఫఱకారనిర్ణయ పద్ధతి" అనుగ్రంథమును దావ్రాసి నట్లవతారికయందలి 37వ పద్యమందు వ్రాసియున్నాఁడు. నిఖిల రేఫఱకార నిర్ణయపద్ధతియను గ్రంథము మాకుఁ జిక్కనందునఁ గవియభిప్రాయమిదియని నిర్ణయించి వ్రాయుటకుననువు పడలేదు. అయినను నీగ్రంథమాద్యమంతమునుబరిశీలించఁగా నచ్చటచ్చట రేఫ శకటరేఫములకు యతిప్రాసములయందు మైత్రినిగలుఁగఁజేసియుండుటఁ బట్టి వీనిసాంకర్యమున కిష్టపడినవారిలో నీయనయునొక్కండనితోఁచుచున్నది. ఈవిషయమై మనమితని నిందింపఁబనిలేదు. గజకచ్ఛపోరుంబోలిన దీనిపోరుమొదటినుంచి మించియేయున్నది. "రయోస్తునిత్యంస్యాత్" అనినన్నయసూత్రము వ్రాసినదిమొదలుగ వేములవాడ భీమకవి దానికిమొదటి శత్రువుగనేర్పడె – అదిమొదలుకొని యిప్పటివఱకును రెండువిధంబులుగఁ గవులువ్రాయనవలంబించిరి. భీమమార్గావలంబకులు దీనిసాంకర్యమున కిష్టపడిరి. తదితరులునన్నయత్రోవంద్రొక్కిరి. కొందఱలాక్షణికులు వీని నియమమువలంబించుట కష్టతరంబగుటఁబట్టి భారతమునందు

క॥ తెంపునుబెంపునుగదురని లింపులు వెఱగందిజూడరిపుసైన్యములున్
గంపింపఁదమబలంబులు తీంపిలిచిట్టార్చిసింధురాజుండాఁకెన్॥

యిపద్యమున్నదనియుఁగూడావ్రాసియున్నారు. ఈపద్యముభారతము నందేపర్వమునన్నదియోవారుస్పష్టముగవ్రాయరైరి. మేమెన్నిపర్యాయములు భారతమువెతకిననువ్రాఁతయిందిదిగనుపడలేదు. ఒకవేళనున్నదనుకొన్నను సూత్రమువ్రాసినన్నయవ్రాసినపద్యముకాదు ఇదితిక్కనవ్రాసిన భాగములోనిదైయున్నది. సూత్రవిరోధముగ నన్నయరేఫసాంకర్యము చేసెననుమాట లోకులునమ్మరనికవిత్రయ మతమునందెందున్ననది యాదరణీయముగనుక యీపద్యము నితరులెవ్వరోవ్రాసి భారతమునఁ జేర్చి యుందురు. అట్లుగానిచోఅలలకు యతులయందొకపద్యమునందే సాంకర్యమగుపడుట మాకుమిగుల నబ్బురముగనున్నది. కొన్ని తెలుఁగు ప్రబంధములయందువీనిసాంకర్య మగుపడు కతన నిట్టివివాదసమయమున వానినుదహరించి వ్రాయుట యొక పాండిత్యాతిశయముగాదు. సూత్రవిరోధముగనుండు ప్రయోగములమిగులనూర్జితపరుచుటకన్న సూత్రానుసారముగనుండు ప్రయోగముల నూర్జితపరుచుట మేలు. ఇక్కవియును 442వ పద్యమునందు వ్రాసిన యనియతయతినిగుఱించి చింతించి యింతదూరము వ్రాయవలసివచ్చినది. ఇక్కాలపు పండితులలో నొకరిద్దఱు దీనింగూర్చి యివ్విధముగవ్రాసియున్నారు. ఎట్లనిన –

తే.గీ॥ అరసములశబ్దచిత్రంబులనియతద్వి
రేఫవృత్తులుదుష్కవికృతకృతితతు
లెండినకొలంకులంబలెనింపుఁగనమి
సుకవివారంబువానిఁగాంచునె యొకింత ॥ 5

క॥ అయ్యుద్విరేఫశిరోజులు చయ్యనవిగతద్విరేఫచర్చలగుదుర
య్యయ్యలుననులోచనులై యొయ్యననుద్విరేఫనిష్ఠనొందుదురిందున్॥ 6

(13) ఇక్కవి శబ్దములు ప్రయోగించుటయందు సర్వతంత్రస్వతంత్రుఁడైనందునఁగొన్నియప్రశస్తప్రయోగములు గ్రంథమునందగుపడుచున్నవి. 811వ సీసపద్యమునందు "బుధులునుగురులునుపుణ్యులుమునులును

నుతులుంచుమురువుకు శ్రుతులుగుఱుతు" అనుపాదమున "మురువుకు" అనిషష్ఠీవిభక్తియందు నజ్‌నువిడిచిపెట్టి వ్రాయఁబడియున్నది. "మురువునకు" అనియుండవలెను. అట్లయినచో మాత్రాధికమయ్యెడి ఇదివిచార్యము. వెండియు 493 పద్యమున "పెలుచగుశ్రీలువీలు" అని ప్రయోగింపఁబడియున్నది. "కుత్రచిన్నులోపశ్చ" యనుసూత్రవిధికిఁబడియున్నది. వీనులనియుండవలెను. ఇదియువిచార్యము. వెండియునిట్టియ ప్రశస్తప్రయోగములచటచటఁగనుబడుచున్నను పీఠికావిస్తరభీతిచేసిందు వివరించలేదు.

(14) రెండవకలమునందుదహరించిన విధముగా శ్రీకృష్ణరాయలవారి యాస్థానకవులకు నిక్కవి యీవలివాఁడుగనుక నక్కాలపు కవి చక్రవర్తియగు బట్టుమూర్తిగారివిరచితమగు "నరసభూపాలీయము" అను కావ్యాలంకార సంగ్రహమును నిక్కవి పూర్ణముగఁజదివి యందలి లక్ష్యములగుపద్యములం బోలిన పద్యములిందనేకములు వ్రాసియున్నాఁడు. ఇంతయేల. కొన్నికొన్ని పద్యములంబోల్చి యంకితాంకములువిడిచి చూచిననోనించుకయైనను భేదములేకయున్నవి. ఇదిచూచునప్పుడిక్కవికి సామర్థ్యములేక వానిని స్వీకరించినాఁడని యనవలసివచ్చుచున్నది. అట్లనుటకు మాకించుకయైనను ధైర్యముచాలదు. గుణగ్రహణపారీణులకుఁదెలియుటకుగా నాయాయి పద్యముల సంఖ్యను నిందుఁబోల్చిచూపుచున్నాముగాన నయ్యయి పద్యములను బోల్చిచదువుకొనుఁడు.

(నరసభూపాలీయము)	(ప్రబంధరాజము)	(నరసభూపాలీయము)		(ప్రబంధరాజము)	
ఆ4	ప78	ప139	*	ఆ2	ప155	ప140
~~5~~	~~51~~	~~141~~	*	~~2~~	~~92~~	~~100~~
5	76	147	*	5	22	149
2	89	152	*	2	63	192
5	225-9	212	*	3	24	215

5	181	298	*	3	31	306
5	83	351	*	4	77	352
2	131	353	*	5	102	356
5	232	357	*	5	165	349
5	59	362	*	5	49	363
5	98	368	*	5	160	369
5	234	370	*	5	59	371
2	129	380	*	2	82	423

పై పద్యముల సంఖ్యలనుమాత్రము పోల్చికొన్నింటి జూపితిమి. తక్కినవానిని మీరేపోల్చిచూచుకొనుఁడు. మఱియొక చిత్రము. కొన్ని నరసరాజీయము లోని పద్యములవలె యతిప్రాసములువిడువకనే యిందును వ్రాయఁబడి యున్నవి. ఎట్లనఁగాఁజూడుఁడు. నరసరాజీయము చతుర్థాశ్వాసమునందలి 89వ, వృత్త, కంద, గర్భ, సీసము

సీ॥ మహితవిద్వజ్జనమండలీవినుత సాహిత్యప్రియంభావుకాత్యుదార
వితతభీమాహవవిక్రమక్రమసముద్యద్వైరినిర్భేదనాభిరామ
వినుతవిశ్రాణనవిభ్రమాపహసీతా నూనామరక్ష్మారుహానృపేంద్ర
వినతభూపాలకవిస్ఫురన్మకుటరత్నద్యోతితాంచత్పదామహాత్మ
నిరుపమదయాపయోనిధినిరతభరిత । చారుచరితనిర్మలతర సత్యరుచిర
తరణికులమణీనరసింహధరణిరమణ । ఘనతరగుణనిధీమనుజనులువొగడ॥
7

ఇఁకయీప్రబంధరాజములోని పై పద్యమునుంబోలినపద్యమునుజూడుఁడు!

సీ॥ మహితనానాముమిమండలీ విరచితాహీనాతివేల్లత్పవానుషంగ
వితతజన్యాంగణవిక్రమక్రమ లసత్ఖ్యాదసంహారకానుభావ

వినతబర్హితర్ముఖవిస్ఫురన్మకుటరత్నశ్రేణి రాజత్పదాభిరామ
విగతవిశ్రాణనవిస్మయస్మయ దివౌకశ్శాఖిజైవాతృకాదిదాన

నిరుపమకృపాపయోంబుధినిరతశుభద । ధీరచరితనిర్మలతరదేహరుచిజి
తసజలజలదాయురగేంద్రధరణిధరవ । రయురుసుగుణనిధీపక్షీరాజవాహ॥
8

ఈ పైపద్యములోని "మహిత, వితత, వినత" అనుమూడుపదంబులు నరసరాజీమునందు సీసపద్యములో 1,2,4 సీసపాదాదుల యందుఁగూర్పఁ బడియున్నవి. నరనభూపాలీయమునందలి సీసపద్యములోని ''విద్వజ్జనమండలీ'' అను సమాసమును ''నానామునిమండలీ'' అనుసమాసము గాను "భీమాహవవిక్రమక్రమ" అను సమాసమును "జన్యాంగణవిక్రమక్రమ" అనుసమాసముగాను "భూపాలకవిస్ఫురన్మకుట రత్న" అనుసమాసమును "బర్హిర్ముఖివిస్ఫురన్మకుటరత్న" అనుసమాసముగా నిందు మార్పఁబడియున్నవి. ఇంతియకాదు. నరసరాజీయములో నిసీసతేటగీతియందలి ''నిరుపమదయాపయోనిధినిరతభరిత'' అనువాక్యమును "నిరుపకృపా పయోంబుధీనిరతశుభద" అనువాక్యముగాను "ఘనతరగుణనిధీ" అనుపదమును "ఉరుసుగుణనిధీ" అనుపదముగాను మార్పఁబడియున్నవి. ఇంకపైసీసములలోని గర్భితములను వ్రాసి పోల్చిచూపినమిగులస్పష్టంబగునని యిందువ్రాయుచున్నాము.

మ॥ హితవిద్వజ్జనమండలీ వినుతసాహిత్యప్రియంభావుకా
తతభీమాహవవిక్రమక్రమసముద్యద్వైరినిర్భేదనా
నుతవిశ్రాణనవిభ్రమాపహసితానూనామరక్ష్మారుహా
నతభూపాలకవిస్ఫురన్మకుటరత్నద్యోతితాంచత్పదా॥ (నరసరాజీయము)9

మ॥ హితనానాముమిమండలీ విరచితాహీనాతివేల్లత్పవా
తతజన్యాంగణవిక్రమక్రమలసత్ఖ్యాదసంహారకా

నతబర్హిర్ముఖవిస్ఫురన్మకుటరత్న శ్రేణిరాజత్పదా
గతవిశ్రాణనవిస్మయస్మయదివౌకశ్శాఖిజైవాతృకా॥ (ప్రబంధరాజము) 10

క॥ నిరుపమదయాపయోనిధి । నిరతభరితచారుచరితనిర్మలతరస
త్యరుచిరతరణికులమణీ । నరసింహధరణిరమణఘనతరగుణనిధీ ॥
(నరస) 11

క॥ నిరుపమకృపాపయోంబుధి । నిరతశుభదధీరచరితనిర్మలతరదే
హరుచిజితసజలజలదా । యురగేంద్రధరణిధరవరయురు సుగుణనిధీ॥
(ప్రబంధ) 12

వెండియు నరసభూపాలీయము నాలవయాశ్వాసములోని పాదయమకమగు 81వ, పద్యమునందలి 2-4 పాదములగు "మారామనుమదన సమరమాధుర్యుడవై" అనుపాదములే యీగ్రంథము యొక్క 730వ, పద్యమునందు 2-4 పాదములుగాఁ జేకొనఁబడియున్నవి. మఱియును నరసభూపాలీయమున నాల్గవ యాశ్వాసములోని 86వ పద్యమగు అష్టదళపద్మబంధస్రగ్ధరఁగనుఁడు.

రామాకశ్రీసమగ్రాతణకృతభయముద్రాససక్తారమారా
రామారక్తాససద్రాష్ట్ర భరణపటిమాత్రాసకున్తీకుమారా
రామాకున్తీకుసత్రాప్రకటతరవిచిత్రాపవిత్రాసమారా
రామాసత్రాపవిత్రాశ్రయనరసరుచిగ్రామసశ్రీకమారా ॥ 13

ఇఁక ప్రబంధరాజములోని అష్టదళ పద్మబంధమగు 870వ, స్రగ్ధరావృత్తముగనుఁడు.

రామారక్షోదలప్రాగ్ర్యదరకదనత్రాసపథ్యారమారా
రామారథ్యాపసత్రాప్రకటగుణసముద్రా పవిత్రాసమారా
రామాసత్రావిపద్రారవినిభకరచక్రాశరణ్యాగమారా
రామాగణ్యారశ క్రారథితఖగవరాప్రాలదక్షోరమారా ॥

ఈపైవృత్తమును నరసభూపాలీయమందలి వృత్తముయొక్క యతిప్రాసములరీతిగా నిందుఁబొందుపరచియున్నాఁడు. వెండియు "పవిత్రాసమారా" అను నరసరాజీయములోని సమాసమే యిందును వ్రాయఁబడియున్నది. అరయఁగా నరసభూపాలీయమును ముందిడుకొని యీగ్రంథమునందు కొన్ని పద్యములు వ్రాసినట్టెంచవలసియున్నది.

(15) ఈగ్రంథమునందు బంధకవిత్వ గర్భకవిత్వచిత్రకవిత్వములు విశేషముగ వ్రాయఁబడియున్నవి. ఇందుదహరింపఁబడిన గర్భకవిత్వ చిత్రకవిత్వ బంధకవిత్వములలో 808వ, సీసపద్యమును బోలినపద్యమిది వఱకు నాంధ్రగ్రంథములలో నెచ్చటను వ్రాయఁబడియుండలేదు. ఈపద్యము నందు గర్భితములన్నియు నఱువదికిఁబయిగానున్నయవి. ఈయఱువది గర్భితములును రకారప్రాసఘటితములైయున్నయవి. ఇందుఁగందములు, తేటగీతులు, ఆటవెలఁదులు, సోభానమంగళారతులు, శ్లోకములు, చౌపదములు, వృత్తములు, అష్టకములు, ధవళములు, అర్ధచంద్రికలు, ఉత్కళికలు, రగడలు, దరువులు, ఉభయభాషాకందములులోనగు గర్భితములు వ్రాయఁబడియున్నవి. ఇంతియగాక యీసీసతేటగీతియంతయు సర్వలఘువులతోఁ గూర్పఁబడియున్నది. వెండియునీసీసములోనుంచి వింశతి బంధకందమునుకూడా వ్రాయఁబడియున్నది. ముంజేతికడియమున కద్దమేల! ఇప్పుడీపద్యము ముద్రింపంబడి మీయెదటఁబెట్టఁబడి యున్నదిగాన మేము విసేషము దీనింగుఱించి వ్రాయఁబనిలేదు.

ఇట్టిపద్యమిదివఱకుఁ దెలుఁగుఁగబ్బములలో నెవ్వరును వ్రాసియుండలేదు. గర్భకవిత్వముచే నలంకరింపఁబడియున్న పద్యమిది యొక్కటియు గాదు, 807 - 809 - 810 - 817 - 818 - 821 - 822 - 825 - 826 - 827 - 831 - 832 - 847 - 850 - 863 - 870 లోనగుపద్యములు గర్భితములచేవెలయుటచూడఁగా నిక్కవిని జతుర్విధకవితా నిర్వాహకుండని చెప్పుటకు నించుకయైనను

సందియములేదు. బంధకవిత్వ చిత్రకవిత్వాదులకుఁ గొన్నిలక్షణములగు పడుచున్నవిగాని గర్భకవిత్వాదులకు లక్షణము బొత్తుగఁగనిపింపదు. అప్పకవి గర్భకవిత్వమునకు లక్షణమును వ్రాయకనే తానుకొన్ని గర్భితవృత్తములు వ్రాసియున్నాఁడు. ఒక్క చతుర్విధకందమునకుఁ దప్ప మఱిదేనికిని నప్పకవీయమునందు లక్షణమగుపడదు. గర్భకవిత్వ చిత్రకవ్వితములు కవియొక్క పాండిత్యాతిశయముపై నెక్కొనినట్లున్నయవి. అట్లుగానిచో పైనుదహరించిన సంఖ్యగల యీగ్రంథములోని గర్భితపద్యములు వ్రాయుటకీకవికి లక్షణమెట్లుండునని యూహఁ జేయగలము. అఱువదినాల్గుగర్భితములు మాత్రము వ్రాయవలసినట్టు లక్షణముండునా! ఉండదు. కాబట్టి వారివారి పాండిత్యప్రగల్భ్యతననుసరించి గర్భకవిత్వమును వ్రాయవచ్చునని యూహజేయుచున్నారము. ఇఁక చతుర్విధకందలక్షణమునకుఁగావ్యాంలంకార చూడామణియందు వ్రాయఁ బడినవిధమును జూడుఁడు –

తే॥ ప్రథమకందంబురెండవపాదయుగము
నందురెండవగణవర్ణమాదిగాఁగఁ ।
గడయుమొదలునువరుసతోఁగలిపిచదువ
నగుఁజతుర్విధకందమైయార్యసభల ॥ 15

ఇఁక అప్పకవీయములోని పద్యమునుగనుఁడు –

క॥ రెండవచరణంబునకున్ । రెండవగణమాదిగాఁగనిర్మించినచో
దండిచతుర్విధకందము । పాండవపక్షామెలంగుఁబ్రాజ్ఞులసభలన్ ॥ 16

ఈ గ్రంథమునందలి 220వ పద్యమగు గూఢచతుర్థపాదిపద్యమునకు లక్షణము కావ్యాలంకారచూడామణియందు నీక్రిందివిధముగ వ్రాయఁ బడియున్నది.

క॥ మొదలిచరణత్రయములోఁ । బదిలముగాఁగవితనంత్యపాదాక్షరముల్
గదియన్ గ్రమముననిల్పిన । నదిగూఢచతుర్థ మనఁగనద్భుతమయ్యెన్॥ 17

(16) ఇఁక చిత్రకవిత్వవిధమెట్టిదనఁగా ననులోమవిలోమము, ఓష్ఠ్యనిరోష్ఠ్యము, తలకట్టులు, గుడులు, శృంగములు, అక్షరవిలోమము, పదభ్రమకము, పద్యభ్రమకము, ఏకపది, ద్విపది, త్రిపది, యేకాక్షరి, ద్వ్యక్షరి, త్ర్యక్షరి, నిస్థాలవ్యము, నిష్కంత్యము, నిర్దంత్యము, నిర్మూర్ధన్యము, నిరంతస్థము, నిరూష్మకాదులచేఁబద్యములు వ్రాసిరేని యదిచిత్రకవిత్వ మనుపించుకొనును. ఈచిత్రకవిత్వమును నిక్కవియు నీగ్రంథమునందు 75 – 214 – 221 – 222 – 223 – 230 – 366 – 392 – 807 – 808 – (832లో 1–2) 849 – 877 – 878, యీ పద్యములలో వ్రాసియున్నాఁడు. వీనికిలక్షణములు అప్పకవీయాది తెలుఁగుగ్రంథములయందును సాహిత్యరత్నాకరములోనగు సంస్కృతగ్రంథముల యందును వ్రాయఁబడియున్నవి.

(17) ఈగ్రంథమునందు గోమూత్రికాబంధము, ఛత్రబంధము, నాగబంధము, ఖడ్గబంధము, చక్రబంధము, గుచ్ఛబంధము, హలబంధము, అష్టదళపద్మబంధము, రథబంధము, పట్టెసబంధము, త్రిశూలబంధము, మురజబంధము, పాదుకాబంధము, చతుర్దళగర్భిత ద్వాదశదళపద్మబంధము, పుష్పమాలికాబంధము, మహానాగబంధము, లోనగుబంధములు వ్రాయఁ బడియున్నవి. ఈబంధస్వరూపములు వ్రాయఁబడిన తాళీదళ సంపుటములు మాకుహస్తగతమై బంధస్వరూపములు తెలిసినను బంధలక్షణములు తెలిసికొనుటకై ప్రయత్నించఁగాఁగావ్యాలంకార చూడామణీ, నరసభూపాలీయములయందుఁ గొన్నిబంధములకు మాత్రమీక్రింద వ్రాయఁ బడినవిధముగ లక్షణమువివరించియున్నది.

(ఎ) కావ్యాలంకారచూడామణియందలి చక్రబంధలక్షణము.

తే॥ వలయదశకంబునాఱురేఖలులిఖించి । యందుశార్దూలవిక్రీడితాక్షరములు
పెట్టనడుచుట్లుగవికృతిపేళ్లరెండు। చక్రబంధమ్మునకునిడిచదువవలయు॥18

క॥ పదిచుట్లునాఱుతేకులు । పదిలపఱిచినుకవిపేరుపతిపేరునులోఁ
బొదలఁగ నేవంవిధగుణ । విదితంబగుచక్రబంధవిధమౌనెటనన్ ॥19

అని నరసభూపాలీయమునందును, వ్రాయఁబడియున్నది. ఈచక్రబంధమును వ్రాయుటకుఁబరిచుట్లు నాఱుతేకులు లిఖించి డానిలోఁ బతిపేరు సుకవిపేరునువ్రాసి, మధ్యను చుట్లను శార్దూలవిక్రీడితా క్షరములుంచి చదువఁగా నదిపద్మబంధమౌనని వ్రాసిన పైలక్షణకారుల పద్యములు చక్రస్వరూపమును తెలిసికొనుటకు చాలదని విచారించి సాహిత్య రత్నాకరమును చూడఁగాఁదద్వ్యాఖ్యానకర్తయగు బ్రహ్మశ్రీ మల్లాదిలక్ష్మణసూరి విరచితమగు మందరమను పేరుగల వ్యాఖ్యానమునఁ జక్రబంధ వ్యాఖ్యానమునందు నీ క్రిందిలక్షణమును శ్లోకరూపముగ వ్రాసియున్నది.

శ్లో॥ బధ్నతేషడరంచక్రంప్రత్యరంతన్నవాక్షరం
త్రయాణామపిపాదానాందశమంకర్ణికాక్షరం
ఆదితస్స్యస్తుర్యాద్యైస్త్రయఃపాదాశ్చతుర్థగాఃపర్ణాష్టమ్యంత్యమారభ్యసంపదంతేంతిమాక్షరైఃమధ్యేద్వౌద్వౌవిసంవాదౌషడరేషుక్రమాద్భవేత్చతుర్థైస్సప్తమైర్వర్ణైర్వర్ణనంకవివర్ణ్యయోః ॥

అని వ్రాసియుండుటవలనఁ జక్రబంధమునకు లక్షణము పూర్ణముగాఁ దెలిసినది. బంధములలోఁ గృతిపతిపేరు, కృతికర్త పేరు నిమిడియుండు బంధమిది యొకటియగాని మఱిగనుపడవు. బంధస్వరూపమునందెన్ని నియమము లగుపడుచున్నవో యవియన్నియు శ్లోకమునుగూర్పఁబడి యున్నవి. ఈచక్రబంధమునందు శార్దూలవృత్తము ప్రాయి..... తేకులు ప్రతితేకునకు మధ్య రెండేసి దళములు కలిఁగి ..... చుట్టిశార్దూల

వృత్తములోని మొదటి మూడుపాదములను మొదటినుంచి తుదవఱకు మూడురేఖలలో వ్రాసి, మిగిలిన నాలవపాడమును మూడవ పాదాంతాక్షరము మొదలు ప్రథమపాదాక్షరము వైపునదళమునకు రెండేసి యక్షరములుంచి చదివినచోఁ జక్రబంధమవుచున్నది. ఇట్లు వ్రాసినపక్షమున మొదటి మూడుపాదములలోని పదియవ యక్షరము మూడుపాదములకు సమానాక్షరమగుచున్నది. వెండియు నాలవపాదములోని 1-4-7-10-13-16-19- యీయక్షరములు, సంవాదాక్షర సంజ్ఞగలిఁగి మొదటి మూడుపాదముల నాద్యంతాక్షరములగుచున్నవి. తక్కిన 2-3-5-6-8-9-11-12-14-15-17-18వ యక్షరములు విసంవాద సంజ్ఞగలవి గనుక యీయక్షరములెందును గలియక కేవలపాదపూరకములై ప్రథమవలయమునదతమునకు రెండేసి యక్షరములైయుండును. ఇంతియగాక తృతీయపాదాంతాక్షరమును జతుర్థపాదాద్యంతాక్షరమును సమానాక్షరములై యుండవలెను. ఈవిధి ప్రకారముఁవ్రాసి చదివినయెడల మూడవవల యమునఁ గవిపేరును, ఆఱవవలయమునఁ గృతిపతిపేరును గోచరించును. ఈనియమము మఱికొన్ని చక్రబంధములలో మఱియొకవిధముగాఁ గనుపించుచున్నది గాని నాలవవలయము నందెక్కడను గృతిపతిపేరగు పడదు. ఇది, బ్రహ్మశ్రీ వావిలాల వాసుదేవశాస్త్రులు బి.యే. గారు విరచించిన "ఆంధ్రరఘువంశము" లో ముద్రింపంబడియుండుచక్రబంధమునందు "గ్రిగ్గదొరపతి" యని నాలవ వలయమున నగువడుచున్నది. పారిజాతాపహరణములోని చక్రబంధమునందు మూడవ వలయమున "కృష్ణరాయకృతి" యనియు, ఆఱవ వలయమున "నందితిమకవి" యనియు; కవిరాజమనోరంజనమున 3-6 వలయములయందు శ్రీగోపాలాంకితం - సుకవియబన్నయనియు, నరసభూపాలీయమున 3-6 వలయముల నారసింహాజ్కితం. మూర్తికవికృతియనియు; ముకుందవిలాసమున 3-6 వలయములయందు

పేదంనార్యకృతి – కేశవవినుతియనియు? ఆంధ్రబిల్వణీయమున 3-6 వలయములసింగరార్యకవి – చిన్నభూపకృతియనియు; రామరాజీయమున 3-6 వలయముల కోదండరామాంకం – సూరయ వేంగనయనియు; శకుంతలాపరిణయమున 3-6 వలయములయందు నారసింహకవి – రామదైవాధీనం యనియు; చమత్కారమంజరియందు 3-6 వలయముల భాష్యకారకృతి – వేంకటాఖ్యాకవియని వరుసగావ్రాయఁబడియున్నవి గాని ఆంధ్రరఘువంశమునందలి చక్రబంధమువలె గ్రిగ్గుదొరపతియని కృతిపతిపేరు నాలవవలయము ననెవ్వరునువ్రాసియుండలేదు. పైనుదహరించిన చక్రబంధలక్షణశ్లోకమున ''చతుర్థెస్సప్తమైర్వర్ణై ర్వర్ణనంకవివర్ణ్యయోః'' అనివ్రాసియుండుటవలన నాలుగవవర్ణము, ఏడవవర్ణము మొదలుగఁజదివిన కవియొక్క కావ్యముయొక్క పేర్లగుపడునని శ్లోకమునందుఁ జెప్పియుండుటను విచారించఁగా, సంవాదాక్షరమగు ప్రథమవలయములోని పద్య ప్రథమాక్షరమును రెండుగగణించినయెడల మూడవవలయమునందలి యక్షరము నాలవ సంఖ్యగలయక్షరమగుచున్నది. ఆపక్షమున నాలవయక్షరము మూడవవలయమునందును ఏడవయక్షరము ఆఱవవలయమునందును నేర్పడుచున్నది. ఇట్లుగణించినచో 3-6 వలయములయందు 4-7 సంఖ్యలు గల వర్ణములు నిలుచుచున్నవిగనుక "చతుర్థెస్సప్తమైర్వర్ణైఃు" యని శ్లోకమునందు వ్రాసియున్నది సార్థకమగుచున్నది. పైనవ్రాయఁబడిన చక్రబంధవద్యము లయందన్నిటను 3-6 వలయములయందే కవికృతులపేళ్ళగుపడుచున్నవి. వాసుదేవశాస్త్రులవారి చక్రబంధమునందు నాఱవవలయమునఁ, గవిపేరగుపడుచున్నను కృతిపతిపేరు 3వ వలయమునందగుపడుటకు బదులుగ 4వ వలయమునందగుపడుచున్నది. వెండియు సమస్తపుస్తకములయందుఁ జక్రబంధమందలి కృతిపతి కృతికర్తలపేర్లు ప్రదక్షిణముగఁ గనుపడుచుండనేలకో వాసుదేవశాస్త్రులవారు కృతిపతి నామమగు

"గ్రిగ్గుదొరపతి" యనిప్రదక్షిణంబుగను "వాసుదేవకృతి" యని తమ పేరప్రదక్షిణముగను బంధమున నెలకొల్పియున్నారు. ఇదిచింత్యము.

ఈ ప్రబంధరాజములోని 861వ, పద్యమగు చక్రబంధమునందు మూడవవలయమున "కవివేంకటాద్రి" యనియు, నాఱవవలయమున "ప్రబంధరాజము" యనియువ్రాసియున్నది. ఇట్లు వ్రాయుటకుఁగారణ మూహించునది. సాహిత్యరత్నాకరములోని యీక్రింద నుదహరించిన చక్రబంధశ్లోకమున మూడవవలయమునందు "ధర్మసూరికృతిః" యనియు, ఆఱవవలయమున "రామగుణనుతిః" యనియు, యెనిమిదవవలయమున ''రథపదబంధ'వ మనియు వ్రాయఁబడియున్నది. ఇదిచూడఁగా నీచక్రబంధమును నేర్పఱుచుటయందుఁబాండిత్యముననుసరించి చిత్రముగాఁ గవితనకిచ్చవచ్చినట్టు నేర్పఱుపవచ్చునని తోఁచుచున్నది.

ఇఁక సాహిత్యరత్నాకరములోని చక్రబంధశ్లోకమునుజూడుఁడు.

శ్లో॥ దర్పాంధప్రసరాసురస్థిరమదప్రాణప్రహారక్రియో
విష్ణుర్మన్మథమన్మథస్థిరశివంభానుక్షసాకృత్ప్రభాః
దత్తాంసూనృతగుర్విపద్ధరవిధస్ఫీతిః ప్రహేతిఃపరం
రమ్యేమేదయయావిరాధదమనోయోగీంద్రభావ్యశ్చిరం॥

ఆత్రతృతీయవలయే "ధర్మసూరికృతిః" షష్ఠే "రామగుణనుతిః" అష్టమే "రథపదబంధఃు" ఇతిచప్రతీయతే. బవయోరభేదాత్ ॥ అని సాహిత్య రత్నాకరములో వ్రాయఁబడియున్నది.

ఈచక్రబంధమును "షడరచక్రబంధము" అని మఱియొకనామమునఁ బిలుచుచున్నారు. 808వ, సీసపద్యములోని వింశతిభేదబంధకందము చక్రబంధముతోనిమిడ్చి వ్రాసియున్నది. ఇందులకుఁగారణము మృగ్యము – వెండియు, ద్విచతుష్కచక్రబంధమనియు, చతురస్ర చక్రబంధమనియు, గరుడగతిచక్రబంధమనియు, అష్టాక్షరచక్రబంధమనియు నీపేర్లం.....

వానివాని స్వరూపములను బళ్ళారిజిల్లాలోని ..... శ్రీమాన్ గోపాలాచార్యులవారు గురుమూర్తినాయనింగూర్చి వ్రాసియున్నారు. ఈబంధభేదములకు లక్షణమువిచారించునది. శ్రీమాన్ గోపాలాచార్యులు విరచించిన బంధములన్నియు వానినిజరూపములతో 1872 సంవత్సరమునందు ముద్రింపఁబడియున్నవి. గాన వాని స్వరూపముల నాపటమునందుఁజూచుకొనునది.

(బి) ఇఁక గోమూత్రికాబంధలక్షణము కావ్యాలంకార చూడామణియందు నివ్విధముగా వ్రాసియున్నది.

తే॥ వర్ణములుమూడుపఙ్క్తులవరుసవ్రాసి । మూ.....
నుక్తపద్యంబుదానగుచుండెనేనిఁ । .....

ఈగోమూత్రికాబంధమునకు లక్షణమితరగ్రంథములయందగుపడదు. సాహిత్యరత్నాకరమునందు గోమూత్రికాబంధ చక్రబంధ, మురజబంధ, అష్టదళపద్మబంధ, క్షురికాబంధ, ... ద్రబంధ, ఖడ్గబంధ, హలబంధ, చాపబంధ, గుచ్ఛబంధ, మత్స్యబంధములు వ్రాయఁబడియున్నవిగాని వ్యాఖ్యానమునందు లక్ష్మణసూరిగారు అష్టదళపద్మబంధ, నాగబంధ, చక్రబంధములకుఁదప్పఁదక్కిన బంధములకు లక్షణమువ్రాయరైరి. ప్రతాపరుద్రీయవ్యాఖ్యానమునందును నిమ్మూటికిమాత్రమే లక్షణము వ్రాయఁబడియున్నది.

(సి) ఇఁక అష్టదళ పద్మబంధమునకు నరసభూపాలీయముననివ్విధముగ లక్షణము వ్రాయఁబడియున్నది.

చ॥ కనుఁగొనఱేకులెన్మిదియుఁగర్ణికచుట్టిదిస్రగ్ధరాంఘ్రుల
న్మనుపటియేడువర్ణములునుంగడయేడుఁబ్రవేశనిర్గతు
ల్పనుపడనాల్గుదిగ్దళములన్లిఖియించివిదిగ్దళంబులం
దెనయఁగఁబాదమధ్యగములేడును వ్రాయఁగఁబద్మపంధమౌ॥ 21

ఇందుకుసమమగు శ్లోకము సాహిత్యరత్నాకరవ్యాఖ్యానమునందు నివ్విధముగ వ్రాయఁబడియున్నది.

శ్లో॥ కర్ణికాదిలిఖేద్వర్ణాన్ క్రమాద్దిక్షువిదిక్షుచ
సకర్ణికాంత్సప్తదిక్షు విదిక్షుతువికర్ణికాన్
ప్రవేశనిర్గమాభ్యాంచదిక్షు తేస్యుశ్చతుర్దశ
వ్యవధానేనతానాద్యేదశేన్యత్రత్వనంతరాన్ ॥

నరసభూపాలీయమున దీనిని స్రగ్ధరావృత్తముతో వ్రాయవలయునని విధించినను కావ్యప్రకాశికయందు నీయష్టదళపద్మబంధము స్రగ్ధరావృత్తముతో వ్రాయఁబడక అనుష్టుప్ శ్లోకముతో నివ్విధముగ వ్రాయఁబడియున్నది. ఎట్లనఁగా :

శ్లో॥ "భాసతేప్రతిభాసార । రసాభాతాహతావిభా
భావితాత్మాశుభావాదే । దేవాభావతతేసధా ॥

సాహిత్యరత్నాకరప్రతాపరుద్రీయములయందు స్రగ్ధరలతోఁ గూర్చఁబడియేయున్నది.

(డి) ఇఁక సాహిత్యరత్నాకరవ్యాఖ్యానమందు నాగబంధలక్షణము.

శో॥ రేఖాభ్యాంచతురాశ్రాణి చతుష్కోష్ఠానికల్పయేత్
రేఖాద్వయాంతరాశేస్యా ద్వధాకోష్ఠేగృహాష్టకం
విదిక్షుకుండలీకుర్యాత్తద్రేఖాగ్రైర్యధాక్రమం
దిగ్రేఖాగ్రాణిబాహ్యేని యోజయేద్దిక్షుయేమిథః ॥

శ్లో॥ ఏకత్రతుఫనాపుచ్ఛ మేళనంకల్పయేత్తధా
అంతరాణ్యక్షయాకుర్యాత్సందంశాస్స్యుర్యధామిథః
వర్ణావృత్తిస్థలాన్యత్ర కోష్ఠకోణానిషోడశ
సందంశానాంచతుష్కంచ కంఠేశ్చే త్యేకవింశతిః ॥

శ్లో॥ ఆవృత్తిర్యుగ్మవర్ణానాం నేతరేషామిహక్వచిత్
ఆర్కేశానదశబ్రహ్మ వర్ణాఃపాతచతుష్కగాఃఆవర్తేరన్నైరృతాదికుండలేష్వప్రదక్షిణం
యథైవంస్యాత్తధావర్ణ న్యణాతోవిన్యసేత్క్రమాత్ ॥

శ్లో॥ త్రింశదష్టావింశతిశ్చషడ్వింశతిరనుక్రమాత్
వేష్టనత్రితయేవర్ణ స్సమాప్తిస్తుగళాంతరే
సర్వమేతన్నిధాయాంతస్సంగృహీతంమహాత్మభిః ॥

శ్లో॥ విదిక్ఫలేకుండలితం స్వమంగంస్వేనత్రిరావేష్ట్యవిభంగిభంగం
క్షిప్త్వాగళేపుచ్ఛమహేస్థితస్యపార్శ్వఃఫణాతఃఫణిబంధఏషా ॥

అని నాగబంధలక్షణము సాహిత్యరత్నాకరమున వ్రాయఁబడియున్నది: ఆంధ్రలక్షణగ్రంథములలో నెచటను దీనిలక్షణమగుపడనందున సంస్కృత శ్లోకమునేవ్రాసితిమి. వాసుకిద్వయబంధమనియుఁ గృష్ణసర్పబంధమనియు నాగలింగబంధమనియుఁ గొన్న భేదములగుపడుచున్నవి. వీనికిని లక్షణము విచారించునది.

(ఇ.) రథబంధ కందమునకు సంస్కృతాంధ్రములయందు లక్షణమగుపడదు. ఈగ్రంథమునందలి 854వ పద్యమగు రథబంధ కందమునందలి 1-3-7-21-29-35-39-40 యీసంఖ్యలుగల యక్షరములను జేర్చి చదివినచో ''శ్రీవెంకటేశ నీవేగతీ'' అని బంధమధ్యమునందేర్పడుచున్నది. ఈరథబంధమును సీసపద్యముతోఁగూడా బ్రహ్మశ్రీ గోపినాధము వేంకయగారి కృతమగు శిశుపాలవధ మహాకావ్యమున వ్రాయఁబడియున్నది. అందలి నడిమియక్కరముల జేర్చిచదివినయెడల ''శ్రీరాజగోపాలకృష్ణయాచేంద్రమహీరమణ'' అని చిత్రము గనుపడుచున్నది. ఈరథబంధములు చన్నివిగను పెద్దవిగను నానావిధములుగఁ గవులు వ్రాసియున్నవి పెక్కులు గనుపడుచున్నవి. వీనికన్నిఁటికి లక్షనము విచారించునది.

(18.) ఇతర గ్రంథములలోని బంధకవిత్వ చిత్రకవిత్వ గర్భకవిత్వ పద్యముల నామములఁ దెలుపునట్టి పట్టిక.

1. పెద్దన ముకుందవిలాసమునందు వృత్త కింద గర్భితసీసము, ద్విపద చౌపదిలాలీశోభాన మంగళారతి సువ్వాలధవళాదివివిధభేదసీసము, కందద్వమ గర్భిత చంపకమాలికా వృత్తశేషబంధచిత్రము, శైలబంధ చిత్రకందము, పుష్పగుచ్ఛబంధచిత్రపంచచామరవృత్తము, చక్రబంధచిత్ర శార్దూలము, ఛత్రబంధచిత్రకందము, గోమూత్రికాబంధచిత్ర సుగంధివృత్తము, నిరోష్ఠ్యద్విపదకందము. 2. కనుపర్తిఅబ్బయకవి కవిరాజమనోరంజనములోనఁ గందద్వయరుగ్మవతీ కమలవిలసిత గర్భక్రాంచపదవృత్తము, గోమూత్రికాబంధ కందము, గోమూత్రికాబంధ ఉత్సాహనృత్తము, ఛత్రబంధకందము, చక్రబంధశార్దూలము, ఖడ్గబంధకందము, పుష్పమాలికాబంధచంపకమాల, నాగబంధచంపకమాల పాదభ్రమకకందము, ఓష్ఠ్యకందము, నిరోష్ఠ్యమహాస్రగ్ధర, సర్వతోభద్రబంధశ్లోకము, ద్వ్యక్షరకందము, ఆంధ్రగీర్వాణభాషాశ్లేషకందము. 3. పారిజాతాపహరణమునందుఁబాదభ్రమకకందము, గోమూత్రికా బంధకందము, నాగబంధచంపకమాల, ఛురికాబంధకందము, చక్రబంధశార్దూలము, ద్వ్యక్షరకందము, ద్వికందక్రౌంచపదవృత్తము, గర్భితభుజంగప్రయాతస్రగ్విణి. 4. బట్టుమూర్తిగారి నరసభూపాలీయము నందు అష్టదళపద్మబంధము, వృత్తకంద గర్భసీసము, చక్రబంధము. 5. భరతాభ్యుదయమునందుఁ బుష్పమాలికాబంధసీనము, పుష్పగుచ్ఛబంధవిద్యున్మాలావృత్తము, మత్తేభమణిగణనికరవృత్తద్వయగర్భిత సీనము, కందపద్యగర్భితచంపకము, చక్రబంధతరళవృత్తము, నిరోష్ఠ్యకందము, సర్వాష్ఠ్యకందము, అచలజుహ్వోక్తిగీతము, పాదభ్రమకకందము. 6. ఓగిరాల జగన్నాధముగారి సుమనోమనోభి రంజనమునందు నాగబంధచంపకమాల, ఛత్రబంధకందము,

మర్దలబంధకందము, పుష్పమాలికాబంధచంపకము, గోమూత్రికా బంధకందము, పుష్పగుచ్ఛబంధమాణవక వృత్తము. 7. సూరయ వేంగనగారి రామరాజీయమున చక్రబంధశార్దూలము, నాగబంధచంపకమాల, గోమూత్రికాబంధకందము, చతుశ్చరణగర్భకందము, ద్వికందగర్భక్రౌంచ పదవృత్తము, నవగ్రహాష్టదిక్పాలక దశావతార నామగర్భకందము. 8. కూచిమంచి తిమ్మన్నగారి రసికజనమనోభిరామమునందుఁ గందమణినికరవృత్తము, సగర్భ స్రగ్విణీ భుజంగ ప్రయాత ద్రుతవిలంబిత వృత్తసీసము, సగర్భమత్తేభకందసీసము. 9. పిండిప్రోలు లక్ష్మణకవిగారి లంకావిజయమున నాగబంధస్రగ్ధరావృత్తము, కందమణిగణనికరవృత్తము, చతుర్విధకందము, పుష్పగుచ్ఛస్రగ్ధరావృత్తము ఉభయభాషాకందము. 10. అడిదము సూరన్న కవిజనరంజనమునందుఁ జతుర్విధ కందగర్భిత మణిగణనికరవృత్తము, చతుర్విధకందగర్భితప్రమితాక్షరవృత్తము. 11. సుబ్రహ్మణ్యవిజయమను విద్వత్కర్ణామృతమున చిత్రగర్భిత వచనములో సీసగర్భితభాగము పుష్పమాలికాబంధభాగము నాగబంధభాగము లోనగునవియు, ముక్తపదగ్రస్తకందద్వయగర్భిత చంపకమాలికానాగ బంధము, శైలబంధకందము, మణిగణనికర గర్భితకందము, భుజంగ ప్రయాతగర్భితస్రగ్విణి, తరువోజసమపాదోత్సాహ వృత్తావతంస భుజంగప్రయాత స్రగ్విణీవృత్త ద్విపదమంజరీగర్భితదండకరూప చిత్రసీసానుచర చతురంగతురంగ నకలగృమవారప్రచార దేశికచిత్రగీతిసీసము, మణిగణనికరగర్భితకందపుష్పమాలికాబంధము, కాంభోజీరాగపదగర్భితచిత్రసీసము, సహనాఖ్యరాగపదగర్భితసీసము, హుసేనిరాగచరణద్వయవర్ణగర్భితసీసమాలిక, ఆనందభైరవిరాగకీర్తనాగర్భిత సీసము, ముఖారిరాగపదగర్భితసీసమాలిక, చతుర్థపాదగోపనకందము. 12. బహుజనపల్లిసీతారామాచార్యులవారి సుందర రాజశతకమునందు ఖడ్గబంధకందము. 13. మచ్చ వేంకటకవిగారి శుద్ధాంధ్రనిరోష్ఠ్య

నిర్వచనకుశ రాట్చరిత్రమునందుఁ బుష్పబంధచంపకమాల, కందగర్భ చంపకమాల. 14. వావిలాలవాసుదేవశాస్త్రులవారి "రుక్మిణీస్మరణము" అనుగ్రంథమునందుగోమూత్రికాబంధకందము, ఆంధ్రరఘువంశమునందుఁ జక్రబంధశార్దూలము. 15. గోపినాథము వేంకయ్యగారి శిశుపాలవధ మహాకావ్యమునందుఁ బుష్పమాలికాబంధచంపకమాల. 16. కంకంటి నారసింహకవిగారి ద్విపద విష్ణుమాయా విలాసమున నుత్తర భాగములో నైదవయాశ్వాసమునందుఁ గందగర్భితము, సీసగర్భితము, అనుష్టుప్ శ్లోకగర్భితము. 17. కాకునూర్యప్పకవిగారి అప్పకవీయమున వృత్తకందగీత గర్భసీసము, కందద్వయరుగ్మవతీ కమలవిలసిత గర్భక్రౌంచపదవృత్తము, కందగీతి, గర్భచంపకమాలవాణీ పద్మాంబారతీ దరధ్వనితాళమధురగతి గర్భోత్పలమాలికా వృత్తము. 18. కంకంటి పాపరాజుగారి యుత్తర రామాయణమున మత్తేభగర్భితసీసము. 19. పుష్పగిరితిమ్మన్నగారి సమీరకుమారవిజయమునందుఁ గందగర్భిత శార్దూలవిక్రీడితము, స్రగ్విణీభుజంగ ప్రయాతగర్భితవృత్తము, కందగర్భిత మణిగణనికరము, నాగబంధచంపకమాల, అనులోమవిలోమకందము, కందద్వయగర్భిత సరసీజవృత్తము, కందద్వయగర్భితభాస్కరవిలసితవృత్తము, మత్తేభకందగర్భితసీసము. 20. కందుకూరివీరేశలింగముగారి రసికజనమనోరంజనమునందుగో మూత్రికాబంధకందము, కందగర్భిత మణిగణనికరము. 21. ఆంధ్రబిల్హణీయమునందుఁ జక్రబంధము. 22. కూచిమంచి సోమసుందరకవిగారి లక్ష్మీప్రియవిలాసమునందుఁ జతుర్విధకందము. 23. పక్కివెంకట నరసయ్యగారి శకుంతలా పరిణయమునందు శకట బంధకందము, ప్రాసాదబంధసీసము, చక్రబంధశార్దూలము, ఖడ్గబంధసుగంధివృత్తము, సగర్భకందమణిగణని కరవృత్త తేటగీతి, సగర్భ మత్తకోకిలవృత్తసీసము, శకటబంధకందము, అనులోమ విలోమ కందము. 24. సింహాద్రివేంకటనామధేయ విరచితమగు

చమత్కారమంజరియందుఁబుష్పబంధప్రగ్ధరావృత్తము, చక్రబంధ శార్దూలము. 25. రామకృష్ణోపాఖ్యానమను శ్లేషకావ్యమునందుఁ గందగీతగర్భిత చంపకమాల, పుష్పమాలికా బంధచంపకము, ప్రగ్విణీగర్భభుజంగ ప్రయాతవృత్తము, కందగర్భ మణిగణ నికరవృత్తము. 26. ధరణీదేవుల నాగయ్య విరచితమగు దశావతారచరిత్రమున నోష్ఠ్యాచలజిహ్వాద్వ్యక్షరీకందము, పుష్పమాలికాబంధచంపకమాల, గోమూత్రికాబంధచంపకమాల, ఛత్రబంధకందము, నాగబంధప్రగ్ధరా వృత్తము, పాదగోపన చంపకమాల, అనులోమవిలోమకందము, అష్టదళపద్మబంధ ప్రగ్ధర, మంజుభాషిణీ గర్భయుత్పలమాల. 27. వేదాంతదేశిక విరచితమగు పాదుకాసహస్రమునందుత్తరభాగమున గోమూత్రికాబంధము, మురజబంధము, శరబంధము, గరుడగతిచక్రబంధము, ద్విశృంగాటక చక్రబంధము, ద్విచతుష్క చక్రబంధము, చతురరచక్రబంధము, అష్టదళపద్మబంధము, సకర్ణికషోడశ దళపద్మబంధము, చతురంగతురంగపదబంధము, సర్వతోభద్రబంధము యివి వ్రాయఁబడియున్నవి. వెండియు బ్రహ్మశ్రీ వత్యము పరబ్రహ్మశాస్త్రులవారనేక బంధములు సంస్కృతాంధ్రములయందు వ్రాసియున్నారు. వానిలోఁ గంకణబంధము మిగులఁజిత్రముగనుక నిందుఁబొందుపఱచుచున్నాము. ఈకంకణబంధమున నెచటనారంభించి చదివినను శ్లోకమేర్పడుచున్నదిగాన నిందు 64 విద్యున్మాలావృత్తములుగల కంకణబంధములగుపడుచున్నవి.

శ్లో॥ వ్యాసాద్యావాకామాన్యాయా । పాల్యాత్యాగాత్రీలాత్రాశా
స్రైధారాభాటీక్యాభ్యాప్యా । లీనామేహావైస్మాస్యాభా ॥

(విద్యున్మాలావృత్తాని 64 కంకణబంధోజతాని)

పైనుదహరించిన గోమూత్రికాబంధ పుష్పమాలికాబంధ పుష్పగుచ్ఛబంధ ఛత్రబంధ నాగబంధములు తెలుఁగుఁగబ్బములలో

నానావిధవద్యములతో వ్రాయఁబడి యున్నవి. ఎట్లనఁగా, గోమూత్రికాబంధము సుగంధివృత్తమునందును ఉత్సాహ వృత్తమునందును చంపకమునందును గందమునందును; పుష్పమాలికాబంధము సీసమునందును స్రగ్ధరయందును చంపకమునందును; రథబంధము కందమునందును సీనమునందును; పుష్పగుచ్ఛబంధము పంచచామరవృత్తమునందును విద్యున్మాలావృత్తము నందును మాణవకవృత్తమునందును స్రగ్ధరావృత్తమునందును; నాగబంధము చంపకమాలయందును స్రగ్ధరావృత్తమునందును నిమిడ్చివ్రాసియున్నవి. ఒకబంధమునే వివిధపద్యములతో వ్రాయుటకులక్షణమెయ్యెడయో విచారించునది.

(19) సర్వలఘుసీసము, అవకలివడిసీసము, అక్కిలివడిసీసము సర్వతఃప్రాససీసము, విషమసీనము, వడిసీసము, సమసీనము, అనునవ్వవిధసీనములలోనీగ్రంథమునందుఁగొన్ని భేదములు 1-12-47-75-221 -224-547-802-806-813-814 పద్యములలో వ్రాయఁబడియున్నవి. వీనికన్నింటికి లక్షణమప్పకవియము వ్రాయఁబడియున్నది. చూడుఁడు.

(20) హయప్రచారరగడ, తురగవల్గనరగడ, విజయమంగళరగడ, ద్విరదగతిరగడ, విజయభద్రరగడ, మధురగతిరగడ, హరిగతిరగడ, హరిణగతిరగడ, వృషభగతిరగడ, అనునీతొమ్మిదివిధములరగడములలో నీగ్రంథమునందు నైదువిధములగడలు మాత్రమే యుపయోగించియున్నాఁడు. అవియనఁగా ముప్పైతొమ్మిదవ పద్యమునందు హరిగతిని, 253వ పద్యమున మధురగతిని, 256-263 పద్మవీలలో వృషభగతిని, 369-808 లో గర్భితము (25) పద్యములలోఁ దురగవల్గనమును, 877వ పద్యములో ద్విరదగతిని మాత్రమునుపయోగించియున్నాఁడు. కొన్ని ప్రబంధములలో వీనిభేదములుగల పద్యములు వ్రాయఁబడియున్నవి. ఆయాయి భేదములకు

లక్షణము అప్పకవీయమునందు వ్రాయఁబడియున్నది. ఇంతియకాక నీగ్రంథమునందు 805వ పద్యమును శృంఖళిత వచన రగడమని వ్రాయఁ బడియున్నది గాన నీదాని లక్షణముఁవిచార్యము. దీనిలక్షణ మప్పకవీయమునఁగనుపడదు.

(21) కందము, పథ్య, విపుల, చపల, ముఖచపల, జఘనచపల, అని యప్పకవీయమునందుఁ జెప్పఁబడిన కందభేదములలోఁ గందముతప్ప దక్కిన కందభేదము లీగ్రంథమునం దొక్కటియైననగుపడదు. 372వ పద్యము మాత్రము ఛన్నకందమని వ్రాయఁబడియున్నది. దీనిలక్షణమెచ్చటను గన్పట్టదు గాన నిదివిచార్యము. ఈకందషట్కమునకు నప్పకవీయమున లక్షణము వ్రాసియున్నది. ఈకందభేదము లెచ్చటనుప్రయోగింపఁబడనికతన వానిలక్షణములనునిందువ్రాయుట ననుపయోగమనియెంచి పీఠికా విస్తరభీతిచే విరమించుచున్నాము.

(22) ఈగ్రంథమునందు 144వ పద్యము ఆర్యాగీతిరూపకందమని వ్రాయఁబడియున్నది. అప్పకవీయమున నుద్గీతి, యుపగీతి, ఆర్యాగీతి, కమలనగీతి, పవడగీతి, యని వ్రాయఁబడియున్నవి. ఈగీతిభేదము లెందును బ్రయోగింపఁ బడియుండుటగానము. ఇందుఁ బొందుపఱుపఁబడిన ఆర్యాగీతికి మాత్రము లక్షణము వ్రాయుచున్నాము –

సముదీరితపథ్యాకం । దముకన్ననునొక్క గురువుఁదాకించినచో
క్షమనార్యాగీతియగున్ । గమలాప్రాణేశ సహజకందంబదియే ॥ 22

ఇఁక పథ్యాకందలక్షణముజూడుఁడు.

ధరలోఁబథ్యాకందము ।
హరియగునాఱవయెడనలమాతింటించై
విరతియుఁగూడఁగమూటను ।
నెరయుఁజతు ర్గణములుగమునిలిచినచోటన్ ॥ 23

(23) నరసభూపాలీయమున నరసరాజుమూర్తి కవిచంద్రుని

సీ॥ బాణవేగంబునుభవభూతిసుకుమారతయుమాఘుశైత్యంబుదండిసమత
యలమయూరసువర్ణకలనచోరునియర్థసంగ్రహమ్ముమురారిశయ్యనేర్పు
సోమప్రసాదంబుసోమయాజులనియమంబుభాస్కరునిసన్మార్గఘటన
శ్రీనాథునిపదప్రసిద్ధధారాశుద్ధియమరేశ్వరునిసహస్రముఖదృష్టి
నీకకలదటుగాననేకవదన । సదనసంచారభేదంబుసడలుపఱచి
భారతీదేవినీజిహ్వాబాదుకొనియె । మూర్తికవిచంద్రవిఖ్యాతకీర్తిసాంద్ర॥24

అని వర్ణినిచినట్లుగా నీగ్రంథమున వేంకటేశ్వరుం డీకవిని యీక్రింది పద్యముచే వర్ణించినట్లుగాఁ గవి వ్రాసుకొని యున్నాఁడు. ఎద్దియనిన

సీ॥ అలవిన్నకోట పెద్దనలక్షణజ్ఞతశబ్దశాసనకవిశబ్దశుద్ధి
ప్రాబంధికపరమేశ్వరునర్థమహిమంబుభయకవిమిత్రునిపదలలితము
శ్రీనాథువార్తాప్రసిద్ధినాచనసోముభూరికాఠిన్యంబుపోతరాజు
యమకవిధముమల్లయమనీషి చిత్రంబుపింగళసూరికవివరుశ్లేష
నాంధ్రకవితాపితామహునల్లికబిగి । ముక్కుతిమ్మనతేటయు భూషణంబ
లంకృతియునీకకలదౌతలంప లక్ష । ణకవియప్పయవేంకటసుకవిచంద్ర॥25

ఈపోల్కింబోలినపద్యము లీరెండుగ్రంథములయందుఁదప్పదక్కిన గ్రంథములయందగుపడవు.

(24) ఈప్రబంధరాజములోని 806 వదియగు నాదిద్విప్రాసదళమధ్య త్రిప్రాసనియమాంత్య ద్విప్రాసదళచరణాక్కిలి వడిసీసమును బోలినపద్యము దశావతార చరిత్ర 8వ యాశ్వాసమున వ్రాయఁబడియున్నందున నిందు సూచించుచున్నారము.

సీ॥ స్మరహరాదికసురాసురమరాసదధరాధరవరాతిగరధోత్కరముతోడ
మదవదాయతనదాస్పదదావదఘనాంగదమదావళరాజఘటలతోడ

మృగహయాదికరయూహృతిజయూహతభయూపహహయాత్యుత్తమూపకులతోడ
నలికులానలవలాహకబలాహితబలార్ణవకులాచలభద్రతతులతోడ ॥ 26

ఈ పద్యమునకునుబైనుదహరించిన ప్రబంధరాజమునందలి పద్యమునకు నించుకపోలికయగు పడుచుండినందున దీనినిందుఁ బొందుపరచితిమిగాని వేఱొండు యభిప్రాయముచేఁగాదు.

(25) ఈగ్రంథమున 789వ పద్యము ప్రాసభేదమని స – శలకుఁ బ్రాసముజెప్పఁబడియున్నది. భారతాదులయందు నీప్రాసమగుపడదు. అప్పకవీయమునందును స – షలకు ప్రాసమైత్రియున్నట్టు చెప్పియున్నదిగాని స – శలకుఁజెప్పియుండలేదు. అయినను నీప్రబంధరాజమునందు దహరింపఁబడిన "ఆశలద్రువ" అనుపదమును "ఆసలద్రువ" నని వ్రాసినచో లక్షణవిరుద్ధములేకయుండును. వ్రాఁతప్రతులయందన్నిటను నీపద్యమునకుఁబ్రాసభేదమని నామమిడి వ్రాయఁబడియున్నందున సశలకునెచ్చటనైన ప్రాసముండునా యని విచారించఁగ మూర్తికృతమగు నరసభూపాలీయము తృతీయాశ్వాసమున నీక్రింది పద్య మగుపడుచున్నది.

మ॥ అసిఁజెందాడివిపక్షవృక్షములశౌర్యాగ్నిచ్ఛటంబేల్చిశ
స్త్రశరచ్ఛేదములవ్రణోర్వితలమున్సంక్షుణ్ణముంజేసివై
ర్యసృగార్ద్రంబొనరించిప్రోఁదిఁగొనకుద్యత్కీర్తిసస్యౌఘముల్
వెససిద్ధించునెయంచుఁబల్కునరసోర్వీనాథుయోధావళుల్ ॥ 27

మఱియు నల్లసాని పెద్దన్నగారి చాటువు అని చెప్పఁబడు యీక్రింది పద్యమునను గానఁబడుచున్నది. ఎట్లనిన

ఉ॥ కాశియునీకరాసికెనగాదునృసింహులకృష్ణరాయయా
కాశినిజచ్చువారలకుఁగల్గునుజేతికిఁబుట్టెనీమహో
గ్రానీనిఖండతుండములుగాఁబడిగూలినవైరికోట్లకున్
భాసురరంభకుంభపరి ... ... ॥ 28

(ఇట్టి ప్రాసపద్యములు పెద్దన్న గారి గ్రంథములయందెచటఁ గనుపడవు.)

క॥ ఈసరణిఁగామతంత్రా । భ్యాసపరిశ్రాంతిమిగులఁబరవశమైనన్
నాశిలి ధాతుక్షయమై । మాసములోపలనవాఁడుమరణమునొందున్॥
(జై.భా.) 29

అని ప్రయోగద్వయమగుపడుచున్నందున వీని కాధారమెయ్యదియని విచారించఁగా వేములవాడ భీమకవి విరచితమగు నీక్రింది చాటుపద్యము మాత్రమగుపడుచున్నది. ఎద్దియన

చ॥ బిసరుహగర్భవ్రాఁతయునువిష్ణునిచక్రము వజ్రివజ్రమున్
దెసలనురాముబాణముయుధిష్ఠి రుకోపముమౌనిశాపమున్
మసకపుఁబాముకాటునుగుమారునిశక్తియుఁగాలుదండమున్
బశుపతికంటిమంటయును బండితవాక్యమురిత్తవోవునే ॥ 30

అనునీపద్యము భీమనచెప్పినట్టు తెలియుచున్నది గాఁబట్టి పైచాటువును నాధారముజేసికొని సశలకుఁ బ్రాసమును గల్పించియున్నారు. అయినను నిట్టిప్రయోగములు భారతాదులయందగుపడని కారణమునుబట్టి దీనిఁబ్రశస్తప్రయోగమని జెప్పుటకు సంకోచించుచున్నాము.

(26) ఈగ్రంథమున 684–778 పద్యములు ప్రాసభేదమనివ్రాయఁబడియున్నవి. క్రారవట్రువసుడులకుఁ బ్రాసము భారతాదులయందగుపడుచున్నది.

ఉ॥ క్షత్రియవంశులైధరణిఁగావఁగయిట్టినవారుబ్రాహ్మణ
భత్రియవైశ్యశూద్రులనఁగాఁదనునాలుగుజాతులన్వచా
రిత్రముదప్పకుఁడఁగఁబరిక్షితుకాచినయట్లురామమాం
ధాతృరఘుక్షితీశులుముదంబునఁగాచిరెయేయుగంబునన్ ॥ 31

అని ప్రయోగమగుపడుచున్నది. మఱియు 688వ పద్యము ప్రాసభేదమని వ్రాయఁబడియున్నది. ఈప్రాసభేదమున కప్పకవీయమున

తే॥ రలలుతమక్రిందనుండఁబై గ్రాలువ్రాలు । ప్రాసవర్ణంబులై వానిఁబాసియైన
గూడియైననుబెఱయడుగులనునిలుచు । ... ... ॥32

అని లక్షణము వ్రాయఁబడియున్నదిగాన నీగ్రంథమునందలి 688వ పద్యములోని నాల్గవపాదమగు "నీక్రియసత్పుత్రకులు చరింతురుపుత్రా" అను ప్రాసమును సాధువని గ్రహించునది. వెండియు నిందు 781వ పద్యము ప్రాసభేదమని వ్రాయఁబడియున్నది. ఈలకారశ్లిష్ట ప్రాసమునకు రాఘవపాండవీయమునఁ బ్రయోగమగుపడుచున్నది. ఎద్దియనిన.

శా॥ లోకత్రాణరతిందదాదిమమహీలోకప్రవేశోత్కభా
షాక్లప్తప్రథమద్వితీయపదగుంజన్మంజుమంజీర గ
ర్జాకల్పాములరామభారతకథాసర్గంబులన్మించువా
ల్మీకివ్యాసులఁగొల్చెదందదుభయశ్లేషార్థసంసిద్ధికిన్ ॥ 33

అని ప్రయోగమగుపడుచున్నందున 781వ పద్యమునందలి "నాక్లప్తకాంచుఁడంచును" అను నీప్రయోగము సాధువని గ్రహించునది.

(27) ఈగ్రంథములోని 876వ పద్యము అష్టభాషాసీసమని వ్రాయఁబడియున్నది. సంస్కృతము – ప్రాకృతము – శౌరసేని – మాగధి – పైశాచి – చూళిక – అపభ్రంశము – ఆంధ్రము – యివి ఇష్టభాషలనఁబడును. వీనిలో సంస్కృతంబు ప్రకృతియనియుఁబ్రాకృతంబు వికృతియని వ్యవహరింపఁబడుచున్నది. ఇందు భారతీదేవిశైశవభాషితంబు ప్రాకృతమునాఁబడు. ప్రాకృతంబు – శౌరసేని – మాగధి పైశాచి – అపభ్రంశము అని ప్రాకృతంబు అయిదువిధములైనది. పైశాచిభాషయందు భేదమించుకంతగలిగిచూళికా పైశాచియననొప్పె ప్రాకృతాదులు చెడితద్భవములగుచు ననేక విధములుగఁదమలోఁ గలిసియుండు

కతననీయాంధ్రంబేర్పడెఁ గాఁబట్టి సంస్కృత ప్రాకృతాదులు రెండును, ప్రాకృతభేదములగు శౌరసేన్యాదులైదును నాంధ్రభాషయొకటియును జేరియష్టభాషలునాఁబడు. చక్కఁగ సంస్కరింపఁబడినది గాన సంస్కృత మనఁబడును. ఇదియెల్ల భాషలకుఁ దల్లియగు కతన స్వర్లోకప్రశస్తము. మహారాష్ట్రదేశీయంబు ప్రాకృతంబు. శూరసేనిదేశీయంబు శౌరసేని. మగధదేశియంబుమాగధి. పాండ్యకేకయబాహ్లికానూపగాంధార నేపాళకుంతల సుధేష్ణభోజకన్నోజకంబులఁ బొసఁగుమాటలు పైశాచిచూళికలనంబడు. ఆభీరవిషయజాతము అపభ్రంశము. ఇయ్యాంధ్ర దేశములోనిభాష ఆంధ్రమనంబడు. కావ్యనాటకాదులయందొక్కక తెగవారికి నొక్కకభాష విధింపఁబడియున్నది. అవ్విషయమిపుడిచటఁ బ్రస్తావింప ననావశ్యకమనియెంచి యిచట నుదహరింప విరమించుచున్నాము. పైనుదహరించిన భాషాష్టకోత్పత్తివిరణము అప్పకవీయము అహోబిల పండితీయమునుంచి యిందువ్రాయఁబడెఁగాన నందుఁజూచిన విశదముగ గోచరించును. దశావతారచరిత్రయందుఁ బ్రాకృతభాషాగ్రథితమగు నొక సీసపద్యముమాత్రము గనుపడుచున్నది. ఇయ్యష్టభాషా మిళితమగు పద్యములుగ్రంథములయందగుపడుటయరుదుగనున్నయది.

(28) ఈగ్రంథమందలి 880వ, నమస్కారశబ్దలక్షితకందద్వయ గర్భితవచనమున నూటయెనుబది దివ్యతిరుపతులను గుఱించి వ్రాయఁ బడియున్నది. ఇవ్వచనమునందు నమస్కారశబ్ద పర్యాయములుభయ భాషలలోనివి జేర్పఁబడినవి. ఇట్టి విషయములనుదెలుపు పద్యములెచటను గన్పట్టవుగాని యయ్యలు రాజునారాయణా మాత్యునిచేరచియింపఁబడిన "హంసవింశతి" పద్యకావ్యముచతుర్థాశ్వాసమున మంజుగ తిరగడయందు దివ్య తిరుపతులను గుఱించి వ్రాయఁబడియున్నది. ఈగ్రంథద్వయములోని నమస్కార శబ్దలక్షితములను దివ్యతిరుపతుల నామములను పోల్చిచూచిన నించుమించుగా సరిపోవుచున్నవిగాన నీగ్రంథములపార్వాపర్యమారయునది.

దివ్యతిరుపతియనఁగా వైష్ణవ యాళ్వారాదులచే మంగళాశాసనము చేయఁ బడిన శ్రీవైష్ణవ క్షేత్రమునకుఁబేరు. అనఁగాఁ దీర్థప్రసాదాదులకర్హక్షేత్రము.

(29) ఈగ్రంథమునందు 288వ పద్యము మొదలు 321 వఱకును, మఱియు 393 మొదలు 510 వఱకు నలమేలు మంగాభీవర్ణనము వివిధాలంకారములతో వ్రాయఁబడియున్నది. సమష్టిమీద నూఱు నూటయేఁబది స్త్రీవయవవర్ణమునకై వినియోగింపఁబడియున్నవి. తెలుఁగు ప్రబంధములయందన్నిటను నిట్టిపద్దియములు కవులు వ్రాసియున్నారు. ఒక తెలుఁగుఁ గబ్బములయందేగాదు. సంస్కృతమునందును వ్రాయఁబడేయున్నవి. ఇట్టివర్ణనాంశములనుగుఱించి కొందఱు నవనాగరికు లొక విధమగు యసూయతను గనుపరచియున్నారు. ప్రబంధ రచనాది విషయమునందేగాక లలితాదిస్తోత్రములయందును దూర్వాసమహర్షి ప్రణీతమగు "ఆర్యాద్విశతి" యందును నివ్విధముగ వర్ణింపఁబడియున్నది. ఇట్టి విషయమును దెలిసియుండియు శ్రీమాన్ బహుజనవల్లి సీతారామాచార్యులవారు తమనిఘంటువగు శబ్దరత్నాకరమున నివ్విధముగావ్రాసి ప్రకటించియుండుట మిగులఁదెంపరితనము. "వాఱి యొక్క విశేషంబు వినుండు. వీరు వర్ణనలుసేయ మొదలుపెట్టిరా మీరునమ్ముదురో నమ్మరో తల్లినేని కేశాది నఖపర్యంతమొక్కయంగమైనఁ జిక్కక సివమెత్తినట్లు వర్ణింపకమానరు. అదియెట్టిపారవశ్యమో యెఱుంగరాదు. మతస్థాపకులైన యాచార్యులో యిందులకును నాచార్యులే. ఇదియిప్పుడువచ్చినదిగాదు. పారంపర్యముగ సంస్కృత భాషా మహాపండితుల నన్నిధానమునుండివచ్చిన సంప్రదాయముగనున్నది'' అని ప్రకటించియున్నారు. పండితులార చూడుఁడు. ఆంధ్రకవులనేగాక సంస్కృతకవులనుసహా ఆచార్యులవారు తృణీకరించిరి. ఎల్లభాషలకుఁ దల్లియగు సంస్కృతమున నిట్టివర్ణన లున్నవని యాచార్యులవారొప్పుకొనుచు సంస్కృతకవులను సహా నిరశించినపుడిఁక యాచార్యులవారికి

శరణమెద్దియో విచారించఁదగ్గది. సకలకళల సంస్కృతమునుంచి నేర్చికొనుచుఁ దత్సంస్కృతకవితా కన్యాజనకులగుకవుల నాక్షేపించుట విచారించఁగా "పాలేత్రాఁగిఱొమ్మేగ్రుద్దివాఁడు" అనుసామెతం బోలియున్నది.

(30) ఈగ్రంథమునుమేము ప్రకటించనారంభించినది మొదలుగ ననేకయంతరాయంబులు సంభవించినను దైవానుగ్రహంబున నీదినముతోఁ బూర్ణముగా ముద్రింపించిప్రకటించితిమి. ఇయ్యదియొకగొప్ప ప్రౌఢకావ్యమగుటచేఁ బ్రతులు సమగ్రముగాఁ జిక్కినవికావు. మహారాజ రాజశ్రీ నూజవీడు రాజుగారనిచినప్రతిలోఁ గొన్ని పద్యములేలేవు. మఱియు నయ్యదియసమగ్రముగనుండె. తక్కినవి యెల్లసమగ్ర ప్రతులెయైనను మామండలములోని వేంకటగిరి ప్రభువుగారనిచిన ప్రతివలనను మఱియు బుచ్చిరెడ్డిపాలెము జమీన్‌నుంచివచ్చిన గ్రంథమువలనను బరిపూర్ణముగా ముద్రింపఁగడఁగితిమి. ఇట్టియుద్గ్రంథములు ముద్రించునపుడు ప్రథమమున నెట్టివారికైనఁ బొరబాట్లుండుననఁగా నావంటియలంతికిఁ దెలియక ననేక విషయములు జాఱియుండుఁగానవానినెల్లఁ బండితులు దయయుంచి తెలిపినమరల గ్రంథమును ద్వరలో ముద్రింపఁబోవుచున్నాను గానదానియందైన సవరించి ప్రకటింతునని పండితమండలమునకు విన్నవించునట్టి

నెల్లూరు
01-07-1992

పూండ్ల రామకృష్ణయ్య
శ్రీ "అముద్రితగ్రంథచింతామణి" పత్రికాధిపతి

2.2. ఆం.ప్ర. సాహిత్య అకాడమి వారు 1977లో ప్రచురించిన ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసమునకు వేదం వేంకటరాయశాస్త్రిగారు సంతరించిన ఉపోద్ఘాతము

ఉపోద్ఘాతము

ఆంధ్ర వాఙ్మయపరిణా బట్టి విమర్శకులు దాక్షిణాత్యాంధ్ర వాఙ్మయకాలమును క్షీణయుగ మనిరి గాని వాస్తవముగా మధుర తంజావూరు పుదుక్కోటమొదలైన ప్రదేశములలో తెలుగు పలుపలు విధముల వర్ధిల్లినది. ఆంధ్రభాషావధూటికి అలంకారప్రాయములైన అమూల్యాభరణములవంటి ప్రబంధరాజములను ప్రసాదించినది. అట్టి మహాకావ్యములలో నీ ప్రబంధరాజ వేంకటేశ్వరవిజయ విలాసమొకటి. భాషావధూటికి వట్టి అలంకారప్రాయము మాత్రమేగాదు శబ్దాలంకార అర్థాలంకార వాఙ్మయమునకు ఆదర్శప్రాయమై శిఖరమును తాకినది. చతుర్విధకవితలను గుఱించి ఎందఱో చెప్పియున్నారు. చేసినవారు చాల తక్కువ. వారి రచనలన్నియు మనకు దక్కనులేదు కాని ఇతఁడు చేసినంత గ్రంథము మఱియొకటి మనకు లభింపలేదు. చిత్రకవిత్వములో ఇంతటి కావ్యముగాని దీనికి ఇంచుమించు దగ్గరదిగానో రెండవదిగానో చెప్పదగిన కావ్యము గాని లేదు. తమ తమ కావ్యములలో ఎక్కడనో చిత్రబంధ కవిత్వములను రుచి చూపినవారున్నారుగాని ఈ విధముగా ఆంధ్రభాషలోనే ఆలంకారికులు చెప్పిన లక్షణములు కన్నిటికిని లక్ష్యసాగరముగా నొక కావ్యమును వ్రాసినవాడు ఇంకొకఁడు లేఁడు.

ఈ యపూర్వకావ్యమును నేటికి 88 సంవత్సరముల క్రింద నెల్లూరి శ్రీపూండ్లరామకృష్ణయ్యగారు సంపాదించి ఐదాఱు ప్రతులు తెప్పించి పరిశోధించి చక్కని పీఠికతో ప్రకటించినారు. ఆ ప్రతులు ఇప్పుడు దొరకవుసరిగదా ఆక్కడక్కడ మిగిలియుండు ఒకటిరెండు ప్రతులుకూడా

తాకిన పొడి పొడియై పోవు స్థితిలో నున్నందున ఇప్పుడు నా కోరికను మన్నించి ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీవారు దీని పునర్ముద్రణమునకు ఉద్యుక్తులగుటయేగాక ఆ సంపాదకకార్యమును కూడ నాకే అప్పగించినందున వారికి కృతజ్ఞుఁడను. ప్రౌఢమును అలంకారభూయిష్ఠమును అపూర్వపదప్రయోగభూయిష్ఠమునైన యీ ప్రబంధమునకు చక్కని వ్యాఖ్యయు చిత్రబంధాదులకు కావలసిన చిత్ర పటములు అత్యంతావశ్యకములేగాని ఆ పని వట్టి ధనమాత్రసాధ్యముకాదు. పాండిత్యమును కాలమును పరిశ్రమయు ఆవశ్యకములు. కాఁబట్టి ప్రస్తుతము అకాడమీవారు తమ సార్వజనీన ప్రచురణములలో (Popular edition) నొకటిగా ఈ గ్రంథము యొక్క ప్రతులు లభ్యము లగునట్లుగా దీనిని వెలువరించుట ముదావహము. ఇందువలన ఒక కొఱత తీరి సవ్యాఖ్యాముద్రణ భాగ్యము గ్రంథమునకు మున్ముందు కలుగునుగాక.

1. కవియొక్కకాలము

ఈకవియొక్క కాలము ఇప్పుడు చక్కఁగా క్రీ.శ. 1620 నుండి 1660 నడుమనని తేలియున్నది. ఇదివరలో చరిత్రకారులు పరి పరి విధముల నిర్ణయించినారు. (వివరములకు చూ. నేలటూరి వెంకటరమణయ్యగారి దాక్షిణా త్యాంధ్ర సాహిత్యము ద్వితీయ ముద్రణము పుట 54–61). (1) దీనిని మొదట ప్రకటించిన శ్రీపూండ్ల రామకృష్ణయ్యగారు ఇతనిని శ్రీకృష్ణరాయలకును అప్పకవి ఇతనిని ఉదాహరింపనందున అప్పకవికిని (1650) యీవలివాడని తలఁచిరి. (2) కందుకూరి వీరేశలింగము పంతులుగారు పదునేడవ శతాబ్దమునకు లోపలివాఁడు కాఁడనియు మఱికొన్ని యుదాహరణములచేత 17వ శతాబ్దము నకును పదునెనిమిదవ శతాబ్దమునకును కొనిపోయిరి. (3) క్రొత్తపల్లి సూర్యా రావుగారు 18వ, శతాబ్ద మనియ కూచిమంచి తిమ్మకవికి సమకాలికుఁడనియు 'కర్ణాటతుఁ డీర చోళపాండ్యమండల ప్రముఖాఖిల...' ఇత్యాదికములచే నిర్ణయించినారు.

వీనినెల్ల విమర్శించి శ్రీనేలటూరి వెంకటరమణయ్యగారు చారిత్ర కాధారములచేత ఈకవి కర్ణాటతుండీరమండలేశ్వరులచేత సత్కారము పొందినది క్రీ.శ. 1648-9 లకు ముందైయుండవలెననియు అందులకు సాక్ష్యము ఇతని చండవిద్యావతీదండకరాజమనియు తేల్చినారు. ఈ దండకము క్రీ.శ. 1673లో తంజాపురిని పాలించుచుండిన ముద్దళగిరిమీఁద చెప్పఁబడినది. తుండీర ప్రభువులలో వరదప్పనాయకుఁడు విద్యాప్రియుఁడు విద్యాపోషకుఁడు. కర్ణాటక రాజులలో పెదవేంకటపతిరాయలు 1630-1642 కవిజనాశ్రయుఁడు. "కావున గణపవరపు వేంకటకవిని సమ్మానించిన కర్ణాటక తుండీరప్రభువులు పెదవేంకటపతి దేవమహారాయలును చెంజివరదప్పనాయకుఁడునై యుందురు. అగునేని యతఁడు క్రీ.శ. 1620 మొదలు 1660వఱకును వర్ధిల్లెనని చెప్పవచ్చును." అని నిర్ణయించినారు. ఇందులకు ప్రబలకారణము కర్ణాటతుండీర మండలములలో క్రీ.శ. 1648-9 నాటికి హిందూరాజ్యములు పోయి మహమ్మదీయ రాజ్యములు వచ్చినవి. ఈ యభిప్రాయమునే పూర్తిగా వెలిబుచ్చుచు శ్రీఆరుద్ర గారు తమ సమగ్రాంధ్ర సాహిత్యములో (xi భా.పు165) "క్రీ.శ. 1659నుండి1682 దాకా మధురరాజ్యాన్ని చొక్కనాథనాయకుఁడు పాలించేవాఁడు. అతనికి ముద్దు అళగిరి అనే సవతి తమ్ముడు ఉండేవాఁడు.....వెంకటకవిని పోషించాడు". అని వ్రాసినారు. కాని వెంకటరమణయ్యగారు వ్రాసినట్లు క్రీ.శ. 1673 నాటికి ముద్దుఅళగిరి, చోళమండలము నాక్రమించుకొన్నందునను వెంకటకవిని చోళరాజులను పోషించి యుండినందున 1673 నాటికి ముందేయై యుండవలెను. అరుద్రగారి యభిప్రాయమును ఇదియే, 'ఈ విద్యావతీ దండకం అంతకుముందు వ్రాసినదే అవుతుంది' - అది (చూ. సమగ్రాం. xi పు 167).

2. కవియొక్క ఊరు-వంశము

గణపవరపు వేంకటకవియొక్క తండ్రి అప్పయార్యుఁడు. తల్లి మంగమ్మ; నందవరీకళాఖకు చెందిన యమాత్యుఁడు. అలసానిపెద్దన తాళ్లపాకవారు మున్నగువారందఱు నందవరీకులే పెద్దన తండ్రిచొక్క యామాత్యుఁడు నియోగులలో ఆఱువేల ప్రాజ్ఞాటి వారేగాక నందవరీకులు నుంటిరి కవి వసిష్ఠ గోత్రుఁడు. ఆశ్వలాయన సూత్రుఁడు. ఇతని యూరేదో తెలియదు. గణపవరము ఒకప్పుడు ఊరుగానుండి ఇంటిపేరుగా మాఱియుండును. అవతారిక 41వ పద్యములో 'కాటెపల్లీ ముఖ్య గణపవరగ్రామశేఖర' అని చెప్పుకొన్నాడు. శ్రీపూండ్ల రామకృష్ణయ్యగారు ఇట్లు వ్రాసియున్నారు 'కాటెపల్లీమజరా గ్రామమగు గణపవర మితని స్వగ్రామమని యేర్పడుచున్నది. ఈ గణపవర మెచ్చటనున్నదని విచారించఁగా నీమండలములో (నెల్లూరు) నుదయగిరి కొందఱు బ్రాహ్మలు చెప్పెదరేగాని యిక్కవి యచ్చట జీవించియున్నట్టు వారు చెప్పుటఁగానము. ఇంతియగాక కొన్ని తాళపత్రప్రతులయందు 'గామెపలి ముఖ్యగణపవర గ్రామ' మని వ్రాసియున్నది. ఆపక్షమునఁ గామెపలియనుగ్రామము అప్పకవి నివాస గ్రామమై యున్నది. ఇది మా మండలములోని కందుకూరు తాలూకాలోనిది. ఇందైనను నిక్కవివృత్తాంతముఁ జెప్పువారు లేరు వెండియు గోదావరిజిల్లా తణుకు వీరవాసరమునందు గణపవరమని యొక గ్రామమున్నదిగాని యచ్చటను నీవృత్తాంతవేమియుఁ జిక్కినదిగాదు. బట్టు రామరాజభూషణకవి వసుచరిత్రయందు దనవృత్తాంతమును వ్రాయక హరిశ్చంద్ర నళోపాఖ్యానమున వ్రాసినట్టుగా నిక్కవియుఁ దక్కిన తన గ్రంథముల యందుఁ దన యుదంతమేమైన వ్రాసియుండునో విచారించుఁడు." ఆరుద్రగారికిని ఎక్కువ దొరకలేదు "ఈఊరు ఎక్కడుందో సరిగ్గా చెప్పలేం. కామేపల్లినే పొరపాటున లేఖకులు కాటేపల్లి అని వ్రాసుకొని ఉంటారు. గుంటూరు జిల్లా నరసారావుపేట తాలూకాలో కామేపల్లి

గణపవరాలు ఉన్నాయి. కవి బహుశా అక్కడివాఁడే కావచ్చు.” ఇటీవల కందుకూరు శ్రీవిద్వాన్ కే. రామానుజాచార్యులను నాంధ్రపండితులు ఈకావ్యముపై నాసక్తి గలవారు ఈ గణపవరము చిలకలూరిపేట కడ నుండు గణపవరమని తమ యాశయమని తెలిపిరి. ఇతర ప్రమాణములు దొరకునంతవఱకు ఇది ఇంతే. ఇతఁడు గణపవరమువాఁడు. ‘గణప’ శబ్దముచే నిది కాకతీయ గణపతి చక్రవర్తియిచ్చిన యగ్రహారమేమో: కాని తాను జీతమును గడపినదంతయు దక్షిణదేశమునగదా చూడుఁడు ---

“ఇది శ్రీమత్పెరుంబూదూరి యతిరాజాచార్యవర్య కరుణాకటాక్ష సంప్రాప్తాంధ్రకవితా సామ్రాజ్యధురంధర నీతియుగంధర నందవరకుల కలశ జలధి పూర్ణిమాచంద్ర సత్యహరిశ్చంద్ర వాసిష్ఠ గోత్ర పవిత్రస్తాశ్వలాయ నసూత్ర కార్యఖడ్గప్రవీణ కామినీజన పంచబాణ కర్ణాట తుండీర పాండ్యమండలాధీశ ప్రముఖాఖిల మహీమండలాఖండలదత్త మత్తసింధుర సైంధవాందోశికా చిరత్నరత్నాంబరాదివస్తు ప్రశస్తమందిర నిరంతరవసంతేందిందిర సకల కలావిచక్షణ నిఖిలశుభలక్షణ లక్షణకవి వేంకటపత్యమాత్యవర విరచితంబును మంగమాం బాసమేత గణపరాప్పయమంత్రిమణి విఖ్యాతమజ్జనకరూ పాల్మేల్ మంగాసనాథ తిరువేంగళనాథాంకితంబును నగు వేంకటేశ్వర నిఘంటువు”

అని యున్న దానిని శ్రీపూండ్లవారు ఉదాహరించిరిగాని వ్యాఖ్యానింప లేదు. అరుద్రగారు దీనిని ఉదాహరింపనేలేదు. కాని దీనిని అరసిచూడఁ గా నీతఁడు తనకాలములోనో తండ్రికాలములోనో మదరాసు ప్రాంతమునకు వచ్చి యుండవలయును. మొదటివిషయము చరిత్రకారుని దృష్టినాకర్షించునది ‘నీతియుగంధర’ ‘అమాత్య’ ‘మంత్రి’ శబ్దములును ‘కార్యఖడ్గప్రవీణ’ యనునది. మొన్న మొన్న టివఱకును ఆంధ్రకవివరు లందఱును నియోగులే, రాజామాత్యులే. వారు ఎంతటి సాహితీసార్వభౌములో అంతటి సమరాంగణసార్వభౌములునుగా నుండిరి శ్రీకృష్ణరాయలవలె

నన్నయభట్టుకాదుగదా తత్పూర్వ మెంత కాలము నుండియో కొందఱు బ్రాహ్మణులు రాజమంత్రులుగానుండి అమాత్య శబ్దవాచ్యులై యుద్ధవీరులై తమ రాజులను దేశములను రక్షించుచుండిరి. ఈ ‘కార్యఖడ్గ ప్రవీణ’ శబ్దమునకు ఇదే యర్థము. తిక్కనామాత్యుని వంటివారు. ఈ విషయమునే మాతాతగారు తమ తిక్కనసోమయాజివిజయమను నుపన్యాసమున నిట్లు వ్రాసియున్నారు. (పుట 3) ‘కవులు రాజామాత్యులైన నియోగి బ్రాహ్మణులయందు క్షత్రియవీరోచితములయిన బలనీతి పరాక్రమ వైరిజయ శస్త్రాస్త్రప్రయోగ ప్రావీణ్యాది గుణవిశేషము లెల్లను విప్రోచితములైన వేదాది విద్యాధనత్వ కర్మఠత్వాది ప్రభావముం గూడను వర్ణింతురు’. ఇది వట్టి వర్ణన మాత్రము కాదనియు ఎందఱో నియోగులు యుద్ధవీరులై రణమరణము నంది యుండిరనియు నేటి చరిత్రపరిశోధనచే తెలియుచున్నది. ఖడ్గతిక్కన మనకు తెలిసినవాఁడే. అట్టివారెందఱో. పైగా వైదికుల కవిత బాగుండదను నభిప్రాయము గలవాఁడీకవి యనుట ‘శ్రోత్రియుని తెలుఁగుకవిత’ నీతడు నిరసించుటచే తెలియఁగలదు. (ప్రబం. 752)

కాని ఈ వేంకటకవి గాని, అతని తండ్రి అప్పయ మంత్రిగాని ఎవరి మంత్రులుగా నుండిరో తెలియదు వీరు నందవరీకులు. నియోగులలో ఆఱు వేలవారు, ప్రాఙ్నాటి (పాకనాటి) వారు మాత్రమేగాక నందవరీకులును నున్నారు. అల్లసాని పెద్దన చొక్కయామాత్యుని పుత్రుఁడు. కాఁబట్టి వేంకటకవి కుటుంబమువారు ఎప్పుడో గణపరము వదలి రాజామాత్యులై మదరాసు ప్రాంతమునకు వచ్చియుండవలెను.

నాఁడు ఇంత పెద్ద మదరాసు లేదు. 1640 ప్రాంతములో ఇంగ్లీషువార ప్పుడప్పుడే కోటను కట్టుకొని పైకి వచ్చుటకు ప్రయత్నించుచుండిరి. అందువలన నేటి మదరాసు ప్రాంతము నాఱి తుండీర మండలము (తొండై మండలము) అనఁగా చెంజి రాజ్యము. దాని పాలకుఁడు చెంజివరదప్ప నాయకుఁడనియు నాతని కాలము క్రీ.శ. 1620-1660 ప్రాంతమని

ముందుదాహరించితినిగదా. అతనికడ మంత్రులలో నొకఁడుగా నుండి యుండవలయును గణపవరపు అప్పయామాత్యుఁడు.

ఇందుల కనుగుణముగా వేంకటపతి యొక్క గురువు యతిరాజవర్యుఁడు శ్రీమత్పెరుంబూదూరివాఁడు. ఈ మూరు మదరాసునకును కంచికినినడుమ నుండు శ్రీపెరుంబూదూరు. వైష్ణవులకు ఉనికిపట్టు, శ్రీమద్రామానుజా చార్యులవారు జన్మించినచోటు; చెంజి (తుండీర) రాజ్యములోనిది. అంతటి అమాత్యుని కుమారుఁడు తమ రాజధానికి సమీపపుటూరిలోని సుప్రసిద్ధ పండితునికడ వట్టి విద్యాభ్యాసమే గాదు 'ఆంధ్ర కవిత'ను నేర్చుకొనుట ఏమాశ్చర్యము. పైగా నీతడు 'కర్ణాట తుండీర పాండ్యమండలాధీశ ప్రముఖాఖిల మహీమండలాఖండల దత్త వస్తు'వులు గలవాఁడు. అనఁగా పూర్తిగా మదరాసు నుండి రామేశ్వరము వఱకు నీతని విహారభూమి. రాజభోగములలో తేలుచుండినవాఁడు గాని సామాన్య గృహస్తుడుగాఁడు. కవిత చెప్పి ధనార్జన కుపక్రమింపవలసిన గ్రహచార మీతనికి లేదు. ఈతఁడు కరణము (అనఁగా నియోగి.) కవిత్వ మీతనికొక ఉపకరణము. రాచకార్యములకు రాజులు ఇట్టి వారినే రాయబారులుగా, సాంధివిగ్రహికులుగా పంపెడివారు. శ్రీనాథుఁడు అట్టివాఁడే. ఈతని తిరుపతి వేంకటేశ్వర భక్తి ఆప్రాంతవర్ణనయు ఈ ప్రాంతము తోడి సన్నిహిత సంబంధమునకు మఱియొక సాక్ష్యము. ఇదంతయు చూడగా, నీ కవి యొక్క పెద్దలు ఎక్కడివారై యుండినను, ఇతడు మాత్రము దాక్షిణాత్యుఁడనియే చెప్పవలెను.

3. ఈ కవి రచనలు

ఈ కవి, శ్రీనాథుఁడు ఆత్మస్తుతి చేసికొనినట్లుగా, తన రచనలనిట్లు పేర్కొన్నాఁడు. 'శ్రీకరంబుగఁ బదిరెండవయేట' సీసపద్యము చూడఁదగును. దీనినెల్ల సంగ్రహించి శ్రీ పూండ్ల రామకృష్ణయ్యగారు ఇట్లు వ్రాసినారు. 'ఈ కవి గ్రామణి తన పదిరెండవయేట దారావళులు, మునిముని మీసంబు

మొనయునేట యమశతకము, యిరువదవయేట శృంగార రసమంజరి, యిరువది యేనవయేటఁ గృష్ణమల్లకథ, యౌవనమందు బాల రామాయణ ద్విపదము, చాటు పద్యములు, పాణిని లింగానుశాసనము, రామకవి లింగనిర్ణయము*ను జేర్చి యొక గ్రంథము, తెలుగు ప్రతాపరుద్రీయము, తెలుఁగు రసమంజరి, అభినవాంధ్ర నిఘంటువు, (యిదే వేంకటేశ్వర నిఘంటువు) ఆంధ్రకౌముది. గణ యతి ప్రాస లక్షణ సీసమాలిక, ఆంధ్రప్రయోగ రత్నాకరము, రేఫఱకార నిర్ణయపద్ధతి, షట్ప్రిత్యయముల ప్రస్తారసరణి, యిర్వదాఱు ఛందముల వచనము, అలంకార సారము, పరమ భాగవత చరిత్రము, ఆంధ్ర ద్విరూపకోశము కల్పితకల్పలత, తెలుఁగు వసంతతిలకభాణము, కఠినప్రాస శతకరాజము, ఆంధ్రప్రక్రియా కౌముది, జాంబవతీ విలాసమను చిత్రకావ్యము, చండవిద్యావతీదండకరాజము, చక్రాతారావళి, పురాణసారమను పేర్లంబరఁగు (25) నిరువదియైదు గ్రంథముల రచియించినట్లును, యిట్టి గ్రంతరచనవలనఁ దన జిహ్వించలంబు తనవినొందదను కారణమునఁ గులదేవతావతంసమగు వేంకటేశ్వర చరణారవింద మహిమ నవనావోన్మేష వర్ణనలచేనొప్పు నీ ప్రబంధ రాజ వేంకటేశ్వరవిజయవిలాసమును రచియించినట్టుగా నవతారికా పద్యములయందు వ్రాయబడి యున్నది. ఇక్కవికృతులలో నొక్క వేంకటేశ్వర నిఘంటువు తప్పఁ దక్కిన గ్రంథములు నామావశిష్టములై యున్నవి. ఈ కవిచే రచియింపఁబడిన గ్రంథజాలమునకై ప్రయత్నించఁగా వేంకటేశ్వర నిఘంటువు మాత్రము లభించినదిగాని తక్కిన ప్రబంధములు 'ప్రాచ్యభాషా లిఖిత గ్రంథ సరస్వతీ భండారము' (ఓరియంటల్ లైబ్రరీ) లోఁ గూడా నేత్రముల కగోచరములై యున్నవి. నేత్రగోచరమైన వేంకటేశ్వర

* ఇది శ్రీ పూండ్లవారి యుపోద్ఘాతము పుట 1 లో రామలింగకవి నిర్ణయము' అని పొరపాటున పడినది. గ్రంథములో సరిగానే యున్నది. వీరి తప్పొప్పుల పట్టిక సమగ్రము కాదు.

నిఘంటువును జూడఁగా నీ ప్రబంధరాజమున నవతారిక యందలి 49వ పద్యమునఁ జెప్పియుండురీతి 'బిరుదుగద్య' ఆ నిఘంటు కడపట నివ్విధముగా వ్రాయఁబడియున్నది'' అని బిరుదుగద్య, 'ఇది శ్రీమత్పెరుంబూదూరు' ఇత్యాది ఉదాహరించినారు. ఇది ముందే ఇందుదాహృతము.

పై గ్రంథముల గూర్చి ఇంతకన్న నెక్కువ తెలియరాదు. "నన్నయ పెద్దన, యొఱ్ఱన, తిక్కన, వీరన, తిమ్మన, పెద్దనాదులవలె* నిక్కవిరాజాశ్రయుండై తన గ్రంథముల నరాంకితములు జేయక నారాయణాంకితములుగాఁజేసి మనిన ధన్యుండు'' అని వ్రాసి 'ఇమ్మనుజేశ్వరాధముల' 'బాలరసాలసాల' పద్యముల నుదాహరించి పోతనయొక్క భోగినీ దండకమును ఉదాహరించి 'యిక్కవి తన గ్రంథముల నన్నిటిని వేంకటేశ్వరస్వామికి నర్పించిన మహాపురుషుండు' అని వ్రాసినారు. వీరి కాలమునకు 'చండ విద్యావతీ దండకము' (పుష్పకోదండము) వెలువడలేదుగాన నిట్లు వ్రాసినారు గాని ఇతఁడును భోగినీ దండక రచయిత వలెనే, ఆ ఫక్కిలోనే తన దండకమును వ్రాసిన విషయము శ్రీ ఆరుద్రగారు విశదీకరించినారు. (చూ. సమ. సా. xi 166–7) ఈ కవి ఏ యే గ్రంథములను ఎవరెవరికిచ్చినాఁడో ఆ గ్రంథములు దొరకినగదా తెలియును. రాజాశ్రయము చేయనివాఁడుగాఁడు. వారివలన నెంతో ఐశ్వర్యమును పొందినాడు. పోతన కూడ సర్వజ్ఞ సింగమనాయని ఆశ్రితుఁడే: మనఁకు నాఁటి చరిత్ర చక్కఁగా తెలియరాలేదు గాని సింగమనాయుఁడు (మూఁ

* పెద్దనలను ఇరువురను పేర్కొనుచున్నారు శ్రీపూండ్లవారు. వరుసయు వ్యత్యస్తముగా తిక్కనకు ముందు ఎఱ్ఱనను పేర్కొనుచున్నారు. మొదట పెద్దన కావ్యాలంకారచూడామణికారుఁడు ప్రాచీనుఁడను నభిప్రాయము కాఁబోలు వారి కాలమునకు చరిత్ర చక్కఁగా తెలియదు గదా. కాని ఎఱ్ఱన తిక్కనల పౌర్వాపర్యమో: ఏదో అనాలోచితముగా వ్రాసినారేమో:

డవావాఁడు) తుది దినములలో చాలా బాధలుపడి ఓరుగల్లు తెలంగాణ ప్రాంతములను వదలి గుంటూరుసీమకు వచ్చినట్లున్నాఁడు. అతని మరణానంతరమే పోతరాజు భాగ వతమును రచించియుండును. భాగవతాంకితమును గూర్చిన కథలన్నియు పుక్కిడి పురాణములుగా తర్వాతివారు కల్పించి యుందురు. వాస్తవమునకు 'బాల రసాల' పద్యము మంచన కేయూరబాహు చరిత్రలో (కీ శ.1300), పోతన్నకు దాదాపు రెండువందల యేండ్లకు ముందుండియు, కనఁబడుచున్నది. 'ఇమ్మను జేశ్వరాధముల' పద్యము కూడ ఎవరిదో: 'కాటుక కంటినీరు' పద్యము కూడ సందేహాస్పదమే. సింగమనాయఁడు కర్ణాటకుఁడా: పైగా సర్వజ్ఞ బిరుదాం చితుఁడు అట్లు వ్యవహరించునా? ఈ రాజాంకిత నరాంకితాది విషయకమై పండితులు పరిశోధింప వలయును. త్యాగరాజు వంటివాఁడు మాత్రము కాఁడు. అట్లు చూచిన వీరెవరును కారు.

గణపవరపు వేంకటకవి తన కైశ్వర్యమబ్బిన విధమును స్పష్టీకరించి నాఁడుగదా. 'తానోకార్యఖడ్గప్రవీణుఁడు' కార్యఖడ్గ పటిమధురీణుండును. మంత్రి అనఁగా ఉద్యోగస్తుఁడు, రాజనియోగి. పరంపరగా రాజుల నాశ్రయించు వంశమువాఁడు. పైగా 'కామినీపంచబాణుఁడు' శ్రోత్రియుఁడుగాఁడు. 'కర్ణాటతుండీర పాండ్యమండలాధీశ ప్రముఖాఖిల మహీమండలాఖండలదత్త మత్త సింధురసైంధవాందోశికా చిరత్న రత్నాంబరాదివస్తు ప్రశస్త మందిరుఁడు.' మఱి వారినిగుఱించి ఒక మంచిమాటయైనను చెప్పక 'ఇమ్మనుజేశ్వరాధములు' అని నీతీరున నుండిన త్యాగరాజువంటివానికి ఈ యైశ్వర్యమంతయు ఆ యా రాజులవలన అబ్బునా?. తన యైశ్వర్యానుభవమును ఎంతో గొప్పగా చెప్పు కొన్నాఁడు గదా. (27వ వచనము.) శ్రీవేంకటేశ్వర చరణారవింద మహిమను వర్ణింపఁ దలంచుచుండ 'నొక్కనాఁడు' అని మరల (శ్రీ పెరుంబూదూరు – ఇత్యాది వంటి వచనమునే ఇంక కొంతమార్చి పెంచి) వ్రాసినాడు. 'కర్ణాట తుండీర

చోళపాండ్య దేశాధీశముఖ నిఖిల ధరణీవరమణిదత్త మత్తేభ ఖత్తలాణిక పల్యాంకి కాందోశికాది చిరత్నరత్నఖచిత రుచిరాభరణగణ ప్రకాశిత విభవుండును, సద్గుణప్రభవుండును, కార్యఖడ్గ పటిమధురీణుండును చతుష్షష్ఠి విద్యా ప్రవీణుండును, సనక్షత్రా త్రినేత్రోద్భవోపమానాచ్ఛ ముక్తా గుళుచ్ఛవి సంకీర్ణ కర్ణ భూషా విశేష వదనుండును, దిగంతాయాత విద్వత్కవి వ్రాతబంధు జనావన సదనుండును.....ప్రభుసందేశ సకల లోకోపకార కృత్ప్రచారుండును, ...అసాధారణ మేధా ఘటిత మంత్ర తంత్ర సంధానా బంధన గంధవాహ బాంధవ నిర్గంధిత గంధాంధ దండనాథ యూథ స్కంధాపార పారా వారుండును, ... *పరస్త్రీ పరధన పరాఙ్ముఖశీలుండును, ...నగునేను బహువిధభోజ నామూల్య జాంబూనదాంబర సార గంధసార రుచిర విచికిల ఘనసార తాంబూల ప్రియకామినీ సంగీత గోష్ఠి సుమశయ్యాష్ట భోగాభోగ సంగతుండనై, హంసతూలికా తల్పంబున వేకువఁదేకువ సుఖసుప్తినున్న సమయంబున" ఇదంతయు రాజాశ్రయము చేతను 'నరస్తుతి' వలనను వచ్చినదే.

అట్లనుటచేత దైవభక్తిలో ఎవరికిని తీసి పోయినవారు కారు కవులైన రాజామాత్యులు. ఈ వెంకటకవియు వేంకటేశ భక్తుఁడు. పైన చెప్పుకొన్న విధముగా నీతఁడు 'సుఖసుప్తి నున్న సమయంబున వేకువజామువేళ బాలవేంకటశారి ప్రత్యక్షమై' ప్రబంధరాజమును అంకితము కోరినట్లును ఈతఁడు పరమా నందభరితుఁడై అట్లే యొనరించినట్లును కలదు. తిక్కన మొదలు నేటివరకు కూడ మన యాంధ్రకవులకు ఇట్టి స్వప్నములు క్రొత్తకాదు. దీనిపై వ్యాఖ్యా యనవసరము. మన కవులలో భక్తులు లేరాయేమి?

* ముందు 'కామినీజన పంచ బాణుఁడ'ని చెప్పు కొన్నాఁడేయన్న, ఆకామినులు ఇందుచేత కులస్త్రీలు కారనియు, భోగకాంతలనియు, ఈయన భూర్జటివంటి వాఁడనియు, వేశ్యా సంపర్కము శ్రోత్రియునికి నిషిద్ధమే గాని అమాత్యునికి కాఁదనియు ఒక రహస్యము తోఁచుచున్నది.

4. కావ్యస్వరూపము – ఇందలికథ

ఇది ఏకాశ్వాస ప్రబంధము. సాధారణముగా కావ్యములు ఆశ్వాసములుగా విభక్తములగు చుండ నిది మాత్రమిట్లు వ్రాయఁ బడుట.అందును 882 పద్యములను ఒక్క గుక్కలో చెప్పుట, ఆలోచింపఁ దగినదే. శ్రీ పూండ్లవారు "ఈ కావ్యమువలె నేకాశ్వాసముగా విరచింపఁ బడినది యిదివఱకు దృష్టిగోచరముగా లేదు....విభజించి వ్రాసియుండిన జదువువారలకుఁ గొంత క్రుగ్గుఁద్రిప్పుటకు వసతిగల్గి యుండును ..... కారణమెయ్యదియో విచారించు కొనుఁడు" అని వ్రాసిరి. ఆరుద్రగారు ఏమియు వ్రాయలేదు వారికెట్టి శంకయు పొడమలేదు. కాని నాకిట్లు తోచుచున్నది. ఈయన కాలమున యక్షగానములు బహుళప్రచారమునకు వచ్చినవి. వానిలో, అవి ప్రదర్శన యోగ్యములైనను, అంక విభజన లేదు. పాత్ర ప్రవేశ నిర్గమనాదుల వలన కథజరిగి పోవుచుండును. రాత్రియంతయు నాటకమాడువారు. ఈయన కావ్యములో యక్షగాన రచనా ప్రక్రియలు చాలా గలవు. వట్టికావ్యముగాక, చిత్రకావ్యమునుగాక, సంగీత కావ్యముగా కూడ దీనిని గ్రహింపవలసియున్నది. కాఁగా, వానివలెనే, కవి దీనిని ఏకశ్వాసముగా వ్రాసెనేమో. ఇది నృత్యనాటికగా కూడ కొద్దిమార్పులతో ఆడదగినదిగా కనఁబడుచున్నది. హరికథా కాలక్షేపమునకు చాల తగియున్నది. సంగీతవిష యముల నెన్నిటనో కవియిందు చేర్చియున్నాడు.

పైగా పూండ్లవారు ఆశ్వాసాంతమున, అనగా నిచ్చట గ్రంథాంతమున గద్యవ్రాయక పద్యమే వ్రాసినాడు. ఇందులకు ఇతనికి మార్గదర్శకము ఆముక్తమాల్యదయనియు, ఆధునికులలో మండపాకవారొకరట్లు వ్రాసిరనియు తెలిసిరి. కాని వీరి కందఱికిని గురువు నైషధకావ్యకర్త, భట్ట శ్రీహర్షుఁడేల కారాదు? ఆతఁడు ప్రతియాశ్వాసముతుదను ఆముక్తమాల్యద పద్యములవంటి శ్లోకములు వ్రాసినాఁడు. పైగా నాటకములలో భరతవాక్యము శ్లోకమేగావున ఆస్వరూపము కలుగుటకు కూడ కవి యిట్లొనరించి

యుండును. ఈ భావముననే కాఁబోలు 'మునుపు నిపుడుఁ గవులొనర్చు ననువుఁ దెనుఁగుఁ

గబ్బములలోనఁ దెరనాటకంబు లెస్స
గా వినికి సేయుగతి నలంకార సరణి
వెలయ రచియించు యప్పయ వెంకటార్య'

ఇది 'వినికిసేయు' నాటకమా?

ఇందలికథ:- ''ఈ గ్రంథము కథాప్రారంభము మొదట కొని వేంకటాచల పట్టణవర్ణనము. నలిబిలిగోపురాది వర్ణనము, స్వామిపుష్కరిణి వర్ణనము, బయకానికోన పాండుతీర్థాకాశగంగాదుల వర్ణనము, వేంకటశైల వర్ణనము, శ్రీవేంకటేశ్వరస్వామి వర్ణనమును, శ్రీవారి వాహ్యాశి వర్ణనము, తిరునాళ్ల మహోత్సవాది వర్ణనమును, మొదటి 58 పద్యమునవఱకు వ్రాయబడియున్నది. అది మొదలు సాయంతనవర్ణనాదులు, జాతివార్తలు, స్వామివారి యెదుట జరుగు సంగీతమేళముల వర్ణనములు, లోనగు వృత్తాంతములు 112 పద్యముల వఱకు వ్రాయఁబడియున్నవి అవ్వల శ్రీవారి కేలిడేగ ఆకాశ రాజ చంద్రుని సుతయగు నాంచారుదేవి యుపవనమున వ్రాలుటయుఁ దోడ్తోన శ్రీవారచ్చటికి మంత్రి సహితుండైఁ విచ్చేసి యవ్వెలంది యుదంత మరయుటకు మంత్రిం బంపఁగా, నతనివలన దానామె వృత్తాంతము విని యవ్వెలఁదినిఁ జూచి వర్ణించుటయుఁ, దర్వాత నాకాశరాజు మంత్రివలన వేంకటేశ్వర స్వామివారి యభిప్రాయ మెఱింగి తనసుతనిచ్చి వివాహంబొనర్చి స్వగృహమునకు నగ తనయయగు దన తనయను బంపునపుడు త్రోవలో స్వామివారికిని, నాగదత్తుఁడను చోరునకును యుద్ధము సంప్రాప్త మగుటయుఁ జోరవ్రజంబు స్వామి పుష్కరిణింబడి సారూప్యం బందుటయు, నష్టదిక్పాలకులు శ్రీ వేంకటేశ్వర స్వామిని స్తుతించుటలోనగు పద్యములచేఁ దక్కిన గ్రంథంబంతయు నొప్పుచున్నది. ఈ గ్రంథమునందుఁ గథ విశేషముగ వ్రాయఁబడి

యుండలేదు. అయినను తన నేర్పఱితనమును లోకమొనకుఁ దెలుపుటకై కవియిది యొక వ్యాజము గల్పించుకొని యిట్టి లక్ష్యగ్రంథమును వ్రాసియున్నాఁడు" (పూ.రా).

నాగదత్తునికథ:- స్వామివారి కథకన్న పెద్దది, స్వారస్యమైనది. ఇతఁడు కందుకూరి రుద్రకవి యొక్క నిరంకుశునికి, తెనాలి రామకృష్ణయ్య నిగమశర్మకును అపరావతారము. ఏ మాత్రము మార్పులేదు. - తిరుపతి పురములో మాధవుఁడనెడు శ్రోత్రియుఁడు బాల్యములో చక్కగా చదివి, ''తండ్రికన్నను నెఱవాది తనము మంచితనము గ్రామణితనము వర్తనముగలిగి... కీర్తనీయుఁడై" యుండెను. వివాహము కూడనైనది. కాని యింతలో 'ఆశ్వారుతీర్థము చెంతఁ గొంతకాలంబు' ... 'వీతాచారుఁడు దుర్మదాంధుఁ డగుచున్ వేశ్యాంగనావాటులన్...చేతోజాత వశం వశంవదుండయి జరించెన్'. 'దుర్విత్తినధిగమించి ... విటవిద్యకు బిరుదవేసి' జూదమునేర్చి, 'తీండ్రవయసెచ్చఁ జే కత్తిగాండ్రఁ గూడి ...' చరించుచు 'ఒక వెల యాలిమీఁద నిలుపోపని కూరిమి గల్గి, యుండ,' ఆజవ్వనియ 'యెవ్వని నిచ్చమెచ్చకే' యితని తోడనే 'మారక, తన చాతురి న్నిలువరమ్ముగ గూడి చెలంగె నయ్యెడన్.' అది చూచి, వేశ్యా వృత్తి కిది పనికిరాదని వేశ్యమాతయు, కుమారైకు హితముపదేశించి, దానిమనసుమార్చి నాగదత్తుని ధనమంతయు నపహరించి, వెడలఁ గొట్టించినది. ఇంటికి మరలి వచ్చిన నాగదత్తునికి మర్యాద యెక్కడిది. అందఱును చీదరించుకున్న వారే. తల్లికి మాత్ర మట్లుండునా? ప్రేమతో, వచ్చినదే చాలునని, పిలుచుకొనిపోయి, సకలోపచారములు వాని భార్యచేత చేయించి, ఎంతోబుద్ధి చెప్పినది. కాని ఆతఁడు చలింపలేదు, ఒక్కమాట బదులాడలేదు. తల్లి చాల దుఃఖించినది. అది చూచి తాను మారి నట్లభినయించినాడు. తల్లి ఉబ్బిపోయినది. తన సొమ్ముల నన్నిటిని కోడలికి పెట్టి శృంగారించి కుమారుని పడుక టింటిక పంపినది. పాపము, మోసపోయినది. ఆ కుమారుఁడు ఆనగల నన్నిటిని

దోచుకొనిపోయి, రాత్రికి రాత్రియే, ఆ వెలయాలికి సమర్పించినాఁడు. త్వరలోనే ఆ సొమ్మంతయు ఐపోగా, వేశ్యమరల ఉద్వాసనము చెప్పగా, దారి దోపిడితనమునకు దిగి --

'ఆయన సేయనిపాతక
మేయనువున లేకఁ బురికి నెడయై జని దా
బోయల గూడుగ దెఱువుల
నాయకు లేతేర తాను నడుమ నడచుచున్'

.... రాజుల నగరములు జొచ్చిరాయిడి, జేయుచున్' ... 'తిరిగి తిరిగి యున్మత్తుఁడై నాగదత్తుఁడు ... ... తద్భటులంతరంగంబున ..... తుందుడుకు సామిసొమ్ము దోచు' టకు బొక్కసమును దోఁచగా హరిభటులుపై కొని యుద్ధమాయెను. దొంగలగుంపు ఓడిపోయి స్వామిపుష్కరిణి లోఁ బడి మరణింపగా వారికి, అందువలన, మోక్షమబ్బి దివ్యవిమానములు వచ్చి, కొని పోగా, వారందఱు 'విధునిపదముల కరిగిరి' అటు తర్వాతి గ్రంథమంతయు దేవతలు వేంకటేశ్వరస్వామిని స్తుతించుటతో సరిపోయినది.

ఈ విధముగా తక్కువకథతో కవి తన కావ్యమున తన పాండిత్యమును, లోకజ్ఞానమును, చిత్రకవిత్వ బంధకవిత్వాది సాముగరిడీల ప్రదర్శనమును, ఆంధ్రవాఙ్మయములోనే ఎవరును చేయని విధముగా చేసినాడు.

5. ఈ కవియొక్క లాక్షణికత

శ్రీ పూండ్లవారివ్రాత – "ఇక్కవి గొప్పలాక్షణికుఁడు, తాను నేర్చిన లక్షణముల కన్నింటికి లక్ష్యముల నీ గ్రంథమునం దుదాహరించియున్నాఁడు. ఆంధ్రభాషలో లక్ష్యలక్షణములనుదెలుపు గ్రంథము లొండురెండుగాని విశేషములు లేవు. అవి యనఁగా కావ్యాలంకార చూడామణియు, నరస భూపాలీయము అనునవి. ఇందు మొదటిగ్రంథమును విశ్వేశ్వరుఁడను ప్రభువుపై విన్నకోటపెద్దనయను మహాకవి యంకితం బిచ్చియున్నాఁడు.

ఇది బహు పురాతన గ్రంథము. ఇయ్యది పోతన శ్రీనాథుల కాలమునకు శ్రీకృష్ణరాయల వారి కాలమునకుఁ బూర్వముగ్రాయఁబడినది*. ఇందు వ్యాకరణ విషయము, అలంకార విషయము, ఛందశ్శాస్త్రవిషయము, కావ్యలక్షణము, నాయకనాయికాది గుణములు, బంధకవిత్వ గర్భకవిత్వ చిత్రకవిత్వాది విషయములు గ్రాయఁబడియున్నవి – ఇఁక రెండవ గ్రంథము నరసభూపాలీయము. ఇప్పుడు ముద్రితమైయ్యుదిగాన దీనిని గుఱించి మేము విశేషముగ గ్రాయఁ బనిలేదు. ఈ రెండు లక్షణ గ్రంథములును నరాంకితము లగుటచే నిక్కవి తానొక లక్షణగ్రంథమును గ్రాయఁ దలపెట్టియు నిదివఱకే యిద్దఱు లాక్షణికులు లక్ష్యలక్షణములు గ్రాసియున్న లక్ష్యములగు పద్దియములు నరస్తుతులు యెంచి వానిని నోరగ్రుచ్చ మనసురాక తాను మరలఁ గ్రొత్త లక్ష్యములగు పద్యములను మాత్రము గ్రాసి వానిని శ్రీవేంకటేశ్వర స్వామికి నంకితంబిచ్చి యీగ్రంథమును గ్రాసియున్నాఁడు. ఇది కవి యభిప్రాయము గానినాఁడు తాఁదిరుగ లక్షణమును గ్రంథమునందు గ్రాసియే యుండును. కాఁబట్టి యీగ్రంథమందుండు లక్ష్యములగు పద్యముల కన్నిటికి లక్షణమిదియని కవియే గ్రాసియున్నాఁడుగాని, యా లక్షణములను వివరించియుండలేదు. కావున మఱియొక గ్రంథమునుండి లక్షణములను దెలిసికొని యిందలి లక్ష్యములను గ్రహించ వలయును."

''ఈ గ్రంథమునందు గర్భ చిత్రకవిత్వము విశేషముగ గ్రాయబడియున్నది. ఆంధ్రగ్రంతములలో నీ కవిత్వసంబంధమగు పద్యము

---

* ఇది చరిత్ర తెలియని ఆనాటి వారి యభిప్రాయము. విన్నకోట పెద్దన శ్రీనాథునికి సమకాలికుఁడుగా నుండి క్రీ శ. 1402లో చిత్రభాను దీనిని గ్రాసినట్లు చరిత్రకారుని నిర్ణయము. ఈతఁడు విశాఖపట్టణ మండలముగ్రాఁడు. విశ్వేశ్వరుఁడు, అక్కడి యొక చాళుక్య శాఖకు చెందిన రాజు. ఈ కివయే 'అల విన్నకోట పెద్దన' అను పద్యములో పెద్దనను నన్నయకు ముందుపెట్టుటయే ఈ భ్రమకు కారణముగా నుండును. చూ. నా కావ్యాలంకార చూడామణ్యుపోద్ఘాతము.

లనేకములు వ్రాయఁబడియున్న విగాని వానికన్నింటికి లక్షణమెచ్చటను గానఁబడదు. కావ్యాలంకార చూడామణియందుఁ గొన్ని బందములకు లక్షణము వ్రాయఁబడియున్నది. ఈ గ్రంతమిప్పటికి* నముద్రితమగుటచే దీనియందలి విషయములు లోకమున కందనివ్రానిపండ్లై యున్నయవి. ఇఁక ముద్రింపఁబడియుండు నరస భూపాలీయమునందైనను నాలవ యాశ్వాసమునందు 'అష్టదశపద్మ బంద చక్రబందములకుఁ దప్పఁ దక్కిన బందములకు లక్షణమెచ్చటను గనుపడదు. ఈ ప్రబందరాజమునందు బంధములన్నియు నరువదికి మించి (60) యున్నయవి. ఈ బంధములనన్నిటిని యీకవి వానివాని స్వస్వరూపములతో, లిఖించియున్నాఁడు. అయ్యవి ముందు బ్రకటింపఁ బడు.....మనుచరిత్ర యందు అల్లసానిపెద్దనగారు గద్యమునందు "చతుర్విధకవితామతల్లి కాల్లసాని చొక్కయామాత్య పుత్ర పెద్దనార్యప్రణీతము" అనియు, వసుచరిత్రమునందు రామరాజభూషణకవి 'సంస్కృతాంధ్రభాషాసామ్రాజ్య సర్వంకష చతుర్విధ కవితా నిర్వాహక సాహిత్యరసపోషణ రామరాజ భూషణ ప్రణీతము' అనియు వ్రాసికొన్నారేగాని వారు వారివారి గ్రంథములందొక్కరైనను బందకవిత్వ గర్భకవిత్వములను గూర్చి యొక పద్యమైనను వ్రాసియుండరైరి. ఇందుకుఁ గారణము విచారించుకొనునది."

ఇదంతయు దాదాపు 85 సంవత్సరముల క్రింది పండితాభిప్రాయము. ఆంధ్రవాఙ్మయ చరిత్రకారులెవ్వరును ఆంధ్రవాఙ్మయ పరిణామమును గుఱించి గాని, అందులో చిత్రబంధ కవిత్వాదుల చరిత్రలను గుఱించిగాని నేటివఱకును వ్రాయలేదు. ఒక్కవంగూరి సుబ్బారావుగారు 1920 ప్రాంతములలో కొంత ప్రయత్నించిరిగాని తర్వాతి వారు, శ్రీ వీరేశలింగము

* కావ్యాలంకార చూడామణి నాటికి ముద్రణము కాలేదు. ఆ సంవత్సరమే 1892లో మా తాతగారు మొదటి ఏడుల్లాసములు దొరకఁగా ముద్రించిరి. తర్వాతి రెండుల్లాసములను నేను 1930లో చేర్చితిని.

పంతులు వారిని గూర్చి శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారు చెప్పినట్లు, 'తెలుఁగుకవుల జాతకములనే వ్రాసిరి. కవివెనుక కవి, ఆయా కవుల గ్రంథములనే జాపితాలుగా వ్రాయించుటయేగాని భావములలో మార్పు, ఆంధ్రవాఙ్మయములో రచనా ప్రక్రియలలో క్రొత్త పోకడలు, కావ్యనిర్మాణాలంకారాదిక రచనలలో నూతన వర్ణనా విధానములు, ఇత్యాదులను తలపెట్టిన వారేలేరు, 'గతానుగతికోలోక' కాఁబట్టి తెలుఁగులో చిత్రబంధకవిత్వాదుల చరిత్రను చూచుట యుక్తము.

అలంకారములపెంపకము

6. తెలుఁగులో చిత్రబందకవిత్వాదులు

వీని చరిత్రమును నేను నా నన్నెచోడుని కవిత్వ విమర్శలోను (1958) శృంగారనైషధ ద్వితీయ ముద్రణావతారికలోను (1961) చాలవఱకు వ్రాసిరయున్నాను. మరల సంగ్రహముగా వ్రాసెదను. నన్నయ వ్రాయలేదు. ఆయనది కథాకథన మార్గము. 'ప్రసన్న కథాకవితార్థయుక్తి, అక్షరరమ్యత' తాను 'నానారుచిరార్థ సూక్తినిధి.' తిక్కనయ అంతే. కథాకథన కుశలుఁడు 'రసాభ్యుచితబంధముగ' వ్రాసినవాఁడు. నన్నయ్య చతుర్విధ కవితలను ప్రస్తావించినాఁడని కొందఱు పెద్దలు తలంచి, నన్నయ భారతావతారికలో 'మృదుమధుర చిత్రవిస్తర నవరస భావభాసుర రచనా విశారదులైన మహాకవులు' అను పాఠ ముదాహరించిరి. (ఆ1-8) అట్లే శ్రీనాథునిలో 'మృదుమధుర చిత్రవిస్తరకవితా విలాస వాగీశ్వరులగు కవీశ్వరులును' అను వాక్యములకు మాతాతగారు నైషధవ్యాఖ్యలో చతుర్విధ కవితలపరముగా అర్థము చెప్పక వానిని విశేషణములుగా గ్రహింపఁగా, ఆక్షేపించిరి. దీనికి నేను సమాధానము వ్రాసితిని. నన్నయవాక్యములు - 'అఖిలజలధి వేలావలయిత .... మృదుమధుర రసభావభాసురనవార్థ వచనరచనా విశారదులైన మహాకవులును? ఈపాఠ మునే వంగూరి సుబ్బారావుగారు

గ్రహించినారు. వారు 'మృదుమధుర చిత్ర విస్తర' పాఠమును సూచింపనైనలేదు. ఈకవులెవ్వరని శ్రీసుబ్బారావుగారు తర్కించి 'తెలుఁగు కవులే' యని తేల్చినారు. 'అయినచో వారు వ్రాసిన కావ్యము లెవ్వి? కానఁ బడవు' అనియు వ్రాసినారు. (చూ. వారి ఆంధ్రవాఙ్మయ చరిత్రము.) అప్పకవి (క్రీ.శ. 1656) నాటినుండియు వీనికి ఆశుబంధ గర్భ చిత్రకవిత్వములను మత మేర్పడినది. నన్నయ శ్రీనాథు లిరువురును అశువునకు 'మృదు' వని వాడియున్నారు. మధురమో? ఆశువే మృదుమధురమై తర్వాత బంధకవిత్వమాంధ్రకవితా మధూటికొక బంధమైనదా? చూతము.

నన్నయ తర్వాత తిక్కన కేతన మారన మంచనలలో ఈ రీతులు కానరావు. శివకవులైన పండితారాధ్య పాల్కురికి సోమనాథాదులలో లేదు. శ్రీవంగూరి సుబ్బారావుగారి యాంధ్రవాఙ్మయ చరిత్రను పునర్ముద్రించుచు శ్రీనిడుదవోలు వెంకటరావుగారే ఇట్లు వ్రాసిరి. "చిత్రబంధకవిత్వము నన్నె చోడుని నాటినుండియు వెలసినది భారతకవులు – శ్రీనాథయుగమునాటి కవులు దీనిని చేపట్టలేదు. క్రీ.శ. 16వ శతాబ్దినుండియు విస్తరిల్లినది." వావిళ్లవారి నన్నెచోడ కుమారసంబవ ద్వితీయముద్రణమున "వాఙ్మయమున దొలుత బంధకవితను, గర్భకవితను, చిత్రకవితను ప్రవేశపెట్టినవాఁడు నన్నెచోడుఁడు" అనియు, "కావ్యాలంకార చూడామణి, కావ్యాలంకార సంగ్రహము, అప్ప కవీయము, మొదలగు నాలంకారిక గ్రంథముల యందీ బంధకవిత్వ ప్రస్తావమున్నది. తరువాతి ప్రబంధకవులు దీని నభివృద్ధిచేసిరి." అనియు వ్రాసిరి.

ఆంధ్రవాఙ్మయమున చాల తర్వాత వెలసినది ఈ చిత్రబంధకవిత్వ పద్ధతి. నన్నెచోడుఁడు ప్రాచీనుఁడని భ్రమపడి నన్నయకు ముందుండియు నీ మార్గమున్నదని తలంచి ఎందుచేతనో ప్రాచీనులు చేపట్టలేదని మనవారు తలఁచినారు, నన్నెచోడుఁడు ప్రాచీనుఁడు కాఁడని తిక్కనకు తర్వాతి వాఁడని నేను నిర్ణయించితిని. ప్రాచీనులెవరును 'చేపట్టని' చిత్రబంధ కవితా

రీతులను చేపట్టుట యొకటియే చాలును ఈతఁడు అర్వాచీనుండనుటకు, మిగిలిన యుపపతుల నటుంచి.

క్రీ.శ. 1402లో (శ్రీనాథుఁడు కొండవీటిలో విద్యాధికారియైన సంవత్సరము) వ్రాయఁబడిన కావ్యాలంకార చూడామణిలో కొంతలక్షణమున్నది. అంతకుముందే కవియు వ్రాసిన జాడలేదు. జయదేవ గోకర్ణాదుల ఛందో గ్రంథములు కనఁబడవు. కవి జనాశ్రయము వట్టి సాహీకవిత్వమునకు మాత్రమే. కావ్యాలంకార చూడామణికారుఁడు 'లవి నన్యోన్యముఖావలోకనము లీలంజేయఁగా లేని యా విలసత్కావ్యకళా చతుష్టములోలిం బర్వనేకస్థ లింబరఁరిం' చినాడు. లక్ష్యములనుఁ బట్టి లక్షణము లేర్పఁడుననుట పరిణామ మార్గము, లోక స్వభావము. కాని తెనుఁగునకు మాత్రమట్లుకాదు. కావ్యప్రక్రియలనన్నిటిని మనవారు సంస్కృతమునుండియే గ్రహించినందున ఆంధ్రవాఙ్మయ చరిత్రయంతయు సంస్కృత మర్యాదలను మనము తెచ్చుకొన్న విధపు చరిత్రయే. తెలుఁగులో మొదట మొదట పద్యరచనకు వలయు ఛందశాస్త్ర గ్రంథములు, తర్వాతవ్యాకరణము – కేతన యొక్క ఆంధ్రభాషాభూషణము మొదటిది – అటువెనుక అలంకార గ్రంథములు, తర్వాత భావరసాదులు, చిట్టచివర చిత్రబంధాది కవితలు, ఇవన్నియు కొంత కుదురుపాటునకు వచ్చునప్పటికి ఆంధ్రాలంకార గ్రంథములు వచ్చినవి గాని అందవఱకు సంస్కృతలక్షణ గ్రంథములే యాధారములు. తెలుఁగురచనలు అంకితమిచ్చి ధనము సంపాదించుటకేగాని సందేహములు తీర్చుటకు సంస్కృత గ్రంతములే. ఉదా – ధర్మశాస్త్ర వైద్య శాస్త్రాదులకు తెలుఁగు గ్రంతములు కలవా? ఆంధ్రులైన విద్యానాథామృతానందాదులు సంస్కృతమునందే వ్రాసిరి.

కాఁగా–ఆంధ్రవాఙ్మయ ప్రారంభ యుగపు కవులందఱును పౌరాణికులు, కథకులు, వారిది పురాణకథన శైలి. తమంతట దొరలిన యలంకారములేగాని ప్రయత్నపూర్వకముగా కూర్చుట కానరాదు. విన్న

కోటపెద్దన లక్షణము వ్రాసినను సమకాలికాంధ్రరచన కానరాదు. తన లక్షణములకు లక్ష్యములను తానే కల్పింపవలసివచ్చినది. ఆతఁడు అలంకార ప్రకరణములో అర్థాలంకార శబ్దాలంకారములతోనే చిత్రబంధ కివత్వమును కలిపినాఁడు.

కం. "శ్రీలింపవలయుమది శ
బ్దాలంకారంబులైన యమకాది విచి
త్రాలిఖిత బంధభేదము
లోలిన యొక కొన్ని వాని నొనరింతుఁదగన్."

అని చిత్రబంద కవిత్వములను ప్రత్యేకింపక ఒకటిగానే చెప్పినాడు. కవితారీతుల భేదములలో చతుర్విధములనిగాని మృదుమధుర చిత్రవిస్తరములని వ్రాయలేదు. కారణము నాటికి లేనందుననే.

*"మనతెలుఁగు ప్రబంధములలో మొట్టమొదట ఇట్టి విచిత్ర రచన చేసినవాడుగా ప్రసిద్ధుఁడు జక్కనతాత పెద్దయ. ఈతని రచన లేవియు కానరావు గాని ఈతనిం గూర్చి జక్కనయే తన విక్రమార్క చరిత్రమున నిట్లు వ్రాసినాఁడు. (సీసమాలిక)

సంస్కృత ప్రాకృత శౌరసేన్యాదుల । ఘటికలో నొకశతకంబుఁజెప్ప,
బ్రహసన ప్రకరణ భాణాదిబహువిధ। రూపకంబులయందు రూఢిమెఱయఁ,
జక్ర చతర్భద్ర చతురుత్త రాధిక । క్షుద్రకావ్యములు పెక్కులు రచింప,
నాంధ్ర కవిత్వంబునందుఁ బ్రబంధంబు ।మేలునాదజ్ఞులు మెచ్చుఁజెప్ప,
నిమ్ముల నేరీతి నే ధాతువులనేమి । రసమునైన వర్ణనము సేయ,
సరియేకసంధా, ద్విసంధా త్రిసంధల । దొడరినఁ బొరిఁబొరిఁగడవఁ జదువ,
నెవ్వఁడేయవధాన మెఱుఁగు నయ్యవధాన । మునవాని కించుములు సూప,
వృత్తాకందముఁ గందవృత్తంబునుఁజతు । ష్కుందంబు మొదలు గాఁ గలుగుగర్భ

* చూ. నా నన్నెచోడుని కవిత్వము.

కావ్యవర్గముఁ జెప్పఁగాఁ బ్రబంధంబులు । గ్రొత్తలు పుట్టించుకొని లిఖింపఁ
గా, నక్షరచ్యుతకంబు మాత్రాచ్యుత । కంబుబంధచ్యుతకంబు నాము
గోప్యంబులుం గ్రియా గోప్యంబులును భావ । గోప్యంబులుం జెప్పగోష్ఠియందుఁ
బద్యంబుగీతి కార్భటి నొగిఁజదువంగ । నెల్లవిద్యల నంచులెఱుఁగనేర్తు,

తే. ననుచు నెల్లూరి తిరుకాళమనుజ విభుని । సమ్ముఖమ్మున సాహిత్యసరణిమెరసి,
మహిమగాంచిన పెద్దయామాత్యసుకవి । మనుమఁడవు నీ వంశమహిమయొప్పు

ఈ పెద్దయ కాలమును శ్రీమల్లంపల్లి సోమశేఖరశర్మగారు తమ రెడ్డిరాజుల చరిత్రమున (History of the Reddy Kingdoms Andhra University) చక్కగా నిర్ణయించినారు. పెద్దయామాత్యుఁడు నెల్లూరి తిరు కాళమనుజ విభుని సమ్ముఖమ్మున నుండినవాఁడు. తిరుకాళరాజులు ఇరువురుండిరి. మొదటివాఁడు తిక్కనకు ప్రభువైన రెండవ మనుమసిద్ధికి తండ్రి చోడతిక్కరాజు, రెండవవాఁడు ఈ రెండవమనుమసిద్ధి కొమారుఁడు. మొదటి చోడతిక్కరాజునకు మనుమఁడు. ఈతఁడు పదమూఁడవ శతాబ్ది చివరి కాలమువాఁడు. జక్కన తాతయైన పెద్దయామాత్యుఁడు ఈ రెండవ తిక్కరాజు కాలమువాఁడని శ్రీ శర్మగారి యభిప్రాయము. క్రీ.శ. 1285 ప్రాంతము లేదా 1281.

దాదాపు 13వ. శతాబ్దిచివరికాలమున, గ్రంథస్థములు కాకపోయినను, కవితాగోష్ఠులలో బంధకవిత్వ చిత్రకవిత్వాదులుండినవని నిశ్చయింపనగును. మఱి పెద్దయ తెనుఁగునందా లేక సంస్కృతమందా తన కవితాశక్తిని చూపినది అను శంకకు అవకాశమే లేకుండునట్లు జక్కనయే 'ఆంధ్రకవిత్వంబునందు' అనిచెప్పినాఁడు. అప్పటి కింకను తిక్కనగతించి చాలకాలమై యుండదు. కవిత్రయమునందలి కవిద్వయమే వెలసియుండినది. అరణ్యపర్వశేషమును ఎఱ్ఱన యింకను పూరింపలేదు. అదియింకను పురాణకవిత్వములకాలమే. అట్టి కాలమున జక్కనతాత పెద్దయ 'ఆంధ్రకవిత్వంబునందుఁ బ్రబంధంబు, మేలునాఁదజ్ఞులు మెచ్చఁజెప్ప ..... గర్భకావ్యవర్గముఁజెప్పఁగాఁ బ్రబంధంబులు గ్రొత్తలు పుట్టించుకొని లిఖింపఁగా.... మహిమగాంచి'

యుండెను. సమకాలిక రాజస్థానములలో కవితా గోష్ఠులలో ప్రసిద్ధములగు నూతన కవితా రీతులు దేశమందు పర్వుటకు ఒక్కొక్కప్పుడు చాలకాలము పట్టదు. ఆంధ్రకవితక్రొత్త పోకడలు పోవుకాలమది. తిక్కనవంటివాఁడే కేతన సాహచర్యముచే షష్ట్యంతములను గ్రహించి వానికొక నూతన స్థానమేర్పఱచిపోయినాఁడు. అంకితముల పద్ధతియు మారినది. అప్పుడే కాకతీయ రాజధానియందు కవులును అలంకారికులను సంస్కృత మర్యాదల ననుసరించి అష్టాదశవర్ణనలను పేర్కొనిరి. నానారాజ సందర్శనము చేయు నమాత్యులకు కవిత్వమొక వినోదకరణము.

'అని మీతండ్రి మహత్వము । జనవినుత రసప్రసంగ సంగతకవితా
ఘనతేజులు కవిరాజులు । గొనియాడుదు రఖిలరాజకుండర సభలన్'

అని జక్కన తండ్రినే పొగుడువారు. తాతను పొగడకుందురా: తెనుఁగున ప్రబంధ పద్ధతి కీతఁడే జనకుఁడేమో: నాటి: కాకతీయ శాసన వాఙ్మయ మీ విషయమును ఈర్జితము సేయుచున్నది.

సమకాలిక కాకతీయ సామ్రాజ్యమందలి శాసనకవులలో క్రీ.శ. 1277 నాటికి ఈశ్వరభట్టోపాధ్యాయుఁడు లేక ఈశ్వర సూరి యనునాఁతడు చిత్ర బంధాదికవి కనఁబడుచున్నాఁడు. ఈయన రచించిన శాసనములు మూఁడు, క్రీ.శ. 1259, 1272, 1279 నాటివి మల్యాల వంశస్థులవి. బూదపూరు, (మహబూబునగరు) లో దొరికినవి. (Hyderabad Archaeological Series No 13-Inscriptions no 52, 51, 50).

'.....మల్యాల గుండదండాధీశ్వరుండు మంత్రిపురోహిత సేనాపతి దేవారిక మహాప్రధానానంతసుభట విషవిదూషక పాఠక పీఠమర్దనట నర్తక రసిక రంజక కవిగమకి వాది వాగ్మివందివై తాశిక హావకభావక గాయకాద్యనేక విద్వజ్జనంబులుం గొలువ సుఖోపవిష్టుండై యిష్ట కథావినోదంబులనుండి పాణి నీయ వ్యాకరణ విచిత్రకవిత్వతత్త్వజ్ఞుండును పదక్రమయుత యజుర్వేద

పారగుండును నాత్రేయగోత్ర పవిత్రుండును మయూరార్య పుత్రుండును నైన యీశ్వరసూరిం గారుణ్యదృష్టిం జూచి...'

శాసనమేమో తెనుఁగే శ్లోకములు మాత్రము సంస్కృతము. చిత్ర కవిత. ఈ శ్లోకములకు ముందు ఇట్లు నిర్దేశించినాఁడు – 'నిర్దంతము–ఆర్యాగర్భము–క్రియా పదభ్రమకము, పునరుక్తాభాస, పాదాదియమకము, క్రియాపదత్రయ గోపకము, ఇందు విభాషపదాలు ఆఱు, స్తబకావళి, మిథునావళి, నిరోష్ఠము, అక్షరముష్టిక నిర్మార్ధనము, అపశబ్దాబాష అనావృతాక్షరము, ఈపద్మబంధమునందు శ్రీగుండయ అనేది నామమున్నది. ఈశ్లోకము రెండు గోమూత్రికలు. ఈ రెండుంగూడ జాలబంధము, ఈ పద్మవృత్తమునందు వ్రాసినది గూఢ చతుర్థమైన పద్మవృత్తము. ఇది చదివేక్రమము ప్రమొదలుగాను రేకులు తుదల మొదలిఅక్షరాలు పాదము, ద్విమొదలైన మొదలి అక్షరాలు రెండువపాదము, విమొదలైన రెండవ అక్షరాలు మూడవ పాదము, నాల్గవపాదము ఈ మూఁడు పాదాలందునున్నది, ఈపాదము లరిత కౌతుక రసప్రభతోషిత కాచకమ్... 'చక్రబంధము.'

ఒక చిత్రమేమనఁగా పెద్దయామాత్యుఁడును ఈశ్వరభట్టో పాధ్యాయులును సమకాలికు లగుచున్నారు. ఏక కాలమున దేశమందు ఈ చిత్ర బందకవిత్వాదుల స్ఫురణమును విచిత్రమే. ఇట్లు తిక్కన చేయని, ఆయన శిష్యులును చేయని, యీచిత్రకవిత్వమును తిక్కనకు తర్వాత అచిరకాలములోనే తెనుఁగున కొందఱును, సంస్కృతమున సరే ఎట్లును పూర్వమార్గము ననుసరించిన కొందఱును చేయుచుండిరనఁగా నిదిదేశమందు కలిగినదే. సామర్థ్యముపై నాధారపడినందున అంతవ్యాప్తికి రాలేదని తెలియుచున్నది. జక్కన కాలము సుమారు క్రీ.శ. 1375. ఎఱ్ఱన కించు సమకాలికుఁడు, శ్రీనాథుని కన్నను పెద్దవాఁడు, తనకాలపు కవితారీతుల నిట్లు చెప్పినాఁడు.

"ప్రతిభాగుణధురీణ పౌరాణికత్రాణ, సకలపురాణశాస్త్రములయందు,
బరమార్థ చరితార్థ భారత రామాయణాది ప్రబంధకావ్యములయందు,

గల్పాంతరస్థాయి గద్యపద్యపాయకమనీయ చిత్రకావ్యములయందు,
రసిక జనానంద రససుధానిష్యంద విలసిత నాటకావలులయందు.

సకల దేశభాషా విశేషములయందు,
వంసఁబ్రఖ్యాత మనఁగ నుత్పాద్యమనఁగ
మిశ్రమననొప్పు సత్కథామేళనంబు
లెన్నియన్ని యువిన్నాఁడ బిన్ననాఁడు."

ఇవన్నియు సిద్ధయామాత్యుఁడు చెప్పినట్లు జక్కన వ్రాసినాఁడు. తెలుఁగునుగూర్చియా సంస్కృతమును గూర్చియా? తెలుఁగులో నాటకము లేవియుండినవి, నాఁడు లేవే: సంస్కృతాంధ్రములు రెంటిని కలిపి ఉమ్మడిగా చెప్పుటయా, రాజరాజ నరేంద్రుఁడు నన్నయ్యతో 'విమలమతింబు రాణములు వింటి ననేకములు....ఉదాత్తరసాన్వితమైన కావ్యనాటక క్రమములు పెక్కుచూచితి...' నని చెప్పినది తెలుఁగునుగూర్చి యుండదు. ఏలన నాటికి ఆంధ్రమహాభారతమే యింకను పుట్టలేదు. సంస్కృతమును గూర్చిచెప్పినదే. జక్కనదిగూడ గీతమునుండి 'సకలదేశభాషా' ఇత్యాదితెలుఁగును గుఱించినదిగా గ్రహింపవచ్చును. కాని క్రీ.శ. 1300కు చాల ముందుండియు ఇట్టి వాఙ్మయము ఆంధ్రదేశమందు (భారతదేశమందే) అభివృద్ధియగుచు వచ్చినది. వాఙ్మయ మందు కావ్యము ప్రఖ్యాతము ఉత్పాద్యము మిశ్రము అని మూఁ డుతెగలుగా విభక్తమైనది. ఇదికూడ తెనుఁగును గుఱించియా సంస్కృతమును గుఱించియా? చిత్రకావ్యములును గుఱించికూడ ప్రస్తావించియున్నాఁడుగదా, అవేవీ? ఏ వాఙ్మయములో, మఱి 1300 నాటికే ఇవి ఆంధ్రవాఙ్మయముననుండి యుండినయెడల కవిత్రయమువారిని వదిలిన ననను, శ్రీనాథ పోతనాదులు కూడ దీనిని చేపట్టక తర్వాతికవులే ఎక్కువగా చిత్రకవిత్వమందు విజృంభించినది పరిశోధనీయము గాదా?

జక్కనకు, ఎఱ్ఱనకును ముందువాఁడు మడికిసింగన సకలనీతి సమ్మతమున, తన నీతి తారావశినుండి యీక్రింది పద్యము నుదాహరించినాఁడు.

'పలుకుల తీపును సరసము
చెలువము నడఁబెడఁగు బంధచిత్రముసొబగున్
గలకలనఁ జూపవలదే
కలకంఠియుఁ బోలెఁగవిత కందనమంత్రీ.'

మఱితానేమి 'బంధచిత్రము' వ్రాసినాఁడు? కానరాదు.

ఎఱ్ఱననుగూర్చి జక్కన – 'ఈత్రయిఁదాఁ బ్రబంధపరమేశ్వరుఁడై... ఆచిత్రకవిత్వ వాగ్విభవజృంభితుఁ గొల్చెద'నని వ్రాసినాఁడుగదా, బంధచిత్ర కవిత్వ మీతని రచనలో లేనందున వట్టి రచనాధోరణినిగూర్చినదిగా తోఁచుచున్నది. తన నృసింహ పురాణము ప్రబంధమని చెప్పుకొన్నాఁడుగాని మను చరిత్ర వంటిదా? కాదు. 'చిత్రకవిత్వ' మనఁగా అర్థాలంకార శబ్దాలంకారములను పూర్వులకన్న నెక్కువగా వాడినాఁడనియే భావము.

మనకు మూలాధారమైన సంస్కృతవాఙ్మయమందన్ననో శిశుపాల వధాది కావ్యములయందు కనఁబడుచుండుటచేత మాఘుని కాలమునకే అనఁగా క్రీ.శ. 700 ప్రాంతముగాన ఎనిమిదవ శతాబ్దమునకే చిత్రబంధ రచన ప్రాముఖ్య మునకు వచ్చినది. ఇందులో సంప్రదాయభేదములు కవుల ప్రతిభచేతనో లేక దేశకాల వ్యత్యాసములచేతనో కనఁబడుచున్నవి. చక్రబందములు ఆంధ్రమున చాలవఱ కొక్కతీఱుఁగా నున్నవిగాని ఇటీవలివాడైన వావిలాల వాసుదేవశాస్త్రిగారు తామే మార్చిరో లేక ఏదైన సంప్రదాయ మనుసరించిరో తెలియదు. (చూ. ముందు)

అందరిని మించి మనకింకను చిక్కులు పెట్టుటకు నన్నెచోడుఁడు తన చక్రబంధమున కృతిపతి కృతికర్తృ నామములు వచ్చునట్లు వ్రాయలేదు. వలయమునందు మూఁడవ యక్షరములను చేర్చిన 'ములకం సేపైక' అనియు, ఆఱవ యక్షరములను చేర్చి చదవిన 'నామమందై దేవ' అనియు నగుచున్నవి. అర్థమేమో తెలియుటలేదు. ఇది నన్నెచోడును ప్రాచీనత కొక కారణము....

ఈవిధముగానే కవి రాజమార్గమను ప్రాచీన తమ కావ్యములో నీ నియతి కానరాదు. ఈ మర్యాద యిటీవల బుట్టెనని తోఁచుచున్నది' అని శ్రీ మానవల్లి రామకృష్ణ కవిగారు 1914లో (కు.సం.ద్వి.భాగ.పీఠిక) వ్రాసినారు. ఒకవిధముగా ప్రాచీనతను సూచించుట వాస్తవమేగాని ఏ కాలమును? ఇశ్వరభట్టోపాధ్యాయుని చక్రబంధమున కవియొక్కయు కృతిపతియొక్కయు నామములు గలవు కాని శ్లోకమది. సంస్కృతము శాసనముయొక్క తారీఖు క్రీ.శ. 1259 దీనినిబట్టి నన్నెచోడుడు సంప్రదాయమును ఎఱుగఁడని చెప్పవలయును. అట్లైన 1259కి ముందువాఁడగును అది కుదురదు. 1259 నాటి తిక్కన యున్నాడు. షష్ట్యంత సప్తసంతాన కృతిప్రారంభకర్త వ్యాద్యనేకవిషయములచేత ఇఁతడు తిక్కనకు తర్వాతివాఁడుగాని ముందువాఁడు కానేరడు. కాఁబట్టి ఈతఁడు భిన్న సంప్రదాయమైనను అనుసరించి యుండవలెను, లేదా ఈశ్వరభట్టుని సంప్రదాయ మింకను ఆంధ్రకవిత్వములోనికి ప్రవేశింపలేదని యైనను చెప్పుకొనవలయును కావ్యాలంకార చూడామణిలో ఈశ్వరసూరి పద్ధతియే యున్నది విద్యానాథుని లక్షణ లక్ష్యములలో ఈశ్వరసూరి పద్ధతి వచ్చిన తర్వాతనే ఆంధ్రకవు లీమార్గమును గ్రహించిరేమో: ఇందువలన నొక విషయము తెలియుచున్నది. గీర్వాణాలంకారికుల పద్ధతులు ఒక వాహినిగా ఒక్కుమ్మడిగా ప్రవేశింపలేదని నన్నెచోడుడిందువలన ఈశ్వరసూరి విద్యానాథుల నడిమివాఁడు కాఁదగును.

శ్రీ పూండ్ల రామకృష్ణయ్యగారు ఈ కవియొక్క బంధగర్భ చిత్ర కవిత్వాదులను గుఱించి చాల వ్రాసియున్నారు. వీరియుపోద్ఘాతముకూడ మరల నెప్పటికి పునర్ముద్రణభాగ్యము నొందునో తెలియదుగాన అందలి ప్రధానాంసములునైనను ఇచ్చట తెలుపుట మంచిదని వ్రాయుచున్నాను.– "ఈ గ్రంథము నందు బంధకవిత్వ గర్భకవిత్వ చిత్రకవిత్వములు విశేషముగ వ్రాయబడియున్నవి. ఇందుదహరింపఁబడిన గర్భకవిత్వ చిత్రకవిత్వ బంధకవిత్వములలో 808వ సీసపద్యమును బోలిన పద్యమిదివఱకు

నాంధ్రగ్రంథములలో నెచ్చటను వ్రాయబడియుండలేదు. ఈపద్యమునందు గర్భితములన్నియు నఱువదికిఁబయగా నున్నయవి. ఈ యఱువది గర్భితములును రకారప్రాసఘటితములై యున్న యవి. ఇందుఁ గంధములుఁ తేటగీతులు, ఆటవెలదులు శోభాన మంగళారతులు శ్లోకములు, చౌపదములు, వృత్తములు, అష్టకములు ధవళములు, అర్ధ చంద్రికలు, ఉత్కళికలు రగడలు, దరువులు, ఉభయభాషాకందములు లోనగు గర్భితములు వ్రాయబడియున్నవి. ఇంతియగాక యీ సీస తేటగీతి యంతయుసర్వ లఘువులతో గూర్పబడిఁ యున్నది. వెండియు సీసములలోనుండి వింశతిబంధకందము కూడ వ్రాయబడియున్నది. ముంజేతి కడియమున కద్దమేల: ఇప్పుడీ పద్యము ముద్రింపబఁడి మీ యెదుటఁ బెట్టబడియున్నదిగాన మేము విశేషము దీనింగుఱించి వ్రాయఁబనిలేదు.

"ఇట్టిపద్యమిదివరకుఁ దెలుగు గబ్బములలో నెవ్వరును వ్రాసియుండ లేదు... 807, 809, 810, 817, 818, 821, 822, 825, 826, 827, 831, 832, 847, 850, 863, 870లో నగు పద్యములు గర్భితములచే వెలయుట చూడగా నిక్కవిని చతుర్విధ కవితా నిర్వాహకుండని చెప్పుటకు నించుకయైనను సందియములేదు. బంద కవిత్వ చిత్రకవిత్వాదులకుఁ గొన్ని లక్షణములగపడుచున్న విగాని గర్భకవిత్వాదులకు లక్షణములు బొత్తుగఁ గనిపింపవు. అప్పకవి గర్భకవిత్వమునకు లక్షణమును వ్రాయకనే తాను కొన్ని గర్భితవృత్తములు వ్రాసియున్నాఁడు. ఒక్క చతుర్విధ కందమునకుఁ దప్ప మఱి దేనికిని నప్పకవీ యమునందు లక్షణమగపడదు గర్భకవిత్వ చిత్రకవిత్వములు కవియొక్క పాండిత్యాతిశయముపై నెక్కొనినట్లున్నయవి. అట్లుగానిచో పై నుదాహరించిన సంఖ్యగల యీ గ్రంథములోని గర్భిత పద్యములు వ్రాయుట కీకవికి లక్షణ మెట్లుండునని యూహజేయగలము. అఱువదినాల్గు గర్భితములు మాత్రము వ్రాయవలసినట్టు లక్షణముండునా? ఉండదు కాబట్టి వారివారి పాండిత్య ప్రగల్భత ననుసరించి గర్భకవిత్వమును వ్రాయవచ్చునని యూహజేయుచున్నారము.

"ఇంక చిత్రకవిత్వ విధమెట్టిదనంగా ననులోమ విలోమమము, ఓష్ఠ నిరోష్ఠ్యము, తలకట్టులు, గుడులు, శృంగములు, అక్షరవిలోమము, పద్యభ్రమకము, ఎకపది, ద్విపద, త్రిపది, యేకాక్షరి, ద్వక్షరి, నిస్తాలవ్యము, నిష్కంత్యము, నిర్దంత్యము, నిర్మూర్ధన్యము, నిరంతస్థము, నిర్మూష్మకాదులచేఁ బద్యములు వ్రాసిరేనియది చిత్రకవిత్వమనిపించుకొనును. ఈ చిత్రకవిత్వమును నిక్కువియు నీగ్రంథమునంధు 75, 214, 221, 222, 230, 366, 392, 807, 808, 832లో 1, 2, 849, 877, 878 యీ పద్యములలో వ్రాసియున్నాఁడు. వీనికి లక్షణములు అప్పకవీయాది తెలుగుగ్రంథములయందుండును సాహిత్య రత్నాకరము లోనగు సంస్కృత గ్రంథములయందును వ్రాయఁబడియున్నవి.

"ఈ గ్రంథమునందు గోమూత్రికాబంధము, ఛత్రబంధము, నాగబంధము, ఖడ్గబంధము, చక్రబంధము, గుచ్ఛ బంధము, హలబంధము, అష్టదళ పద్మబంధము, రథబంధము, పట్టిసబంధము, త్రిశూలబంధము, పాదకాబంధము, చతుర్దళగర్భితద్వాదశ దళపద్మబందము, పుష్పమాలికా బంధము, మహా నాగ బంధము, లో నగు బంధములు వ్రాయబడియన్నవి. ఈ బంధగ్రంథగ్రంథములు వ్రాయబడిన తళదళసంపుటములు మాకు హస్తగతమై, బంధస్వరూపములు తెలిసినను బంధ లక్షణములు తెలిసికొనుటకు ప్రయత్నించగా కావ్యాలంకార చూడామణి నరసభూపాలీయములయందుఁ గొన్ని బంధములకు మాత్రము ఈ క్రింద వ్రాయబడిన విధముగ లక్షణము వివరించి యున్నది.

(a) కావ్యాలంకార చూడామణియందు.....

(చూ. కావ్యా. 'వలయదశంబు' నర. భూ. పదిచుట్లు నాఱురేకులు...

"... పైలక్షణకారుల పద్యములు చక్రస్వరూపమును తెలిసికొనుటకు చాలదని విచారించి సాహిత్యరత్నాకరమును చూడగాఁదద్వాఖ్యాన కర్తయగు

బ్రహ్మశ్రీమల్లాది లక్ష్మణసూరి విరచితమగు మందరమను పేరుగల వ్యాఖ్యానము నందు నీ క్రింది లక్షణము శోకరూపముగ వ్రాసియున్నది.

శ్లో॥ బధ్యతే షడరం చక్రం ప్రత్యరం తన్నవాక్షరం
త్రయాణామపి పాదానాం దశమం కర్ణికాక్షరం
ఆదితస్స్వస్వతుర్యాద్యైస్త్రయః పాదాశ్చతుర్థగాః
వర్ణాః షష్ఠాణంత్యమారభ్య సంపదంతేంతి మాక్షరైః
మధ్యేద్వౌద్వౌవిసంవాదౌ షడరేషు క్రమాద్భవేత్
చతుర్థేసప్తమైర్వర్ణైర్వర్ణనం కవివర్ణ్యయోః"

అని వ్రాసియుండుటవలనఁ జక్రబందమునకు లక్షణము పూర్ణముగాఁ దెలిసినది. బంధములలోఁ గృతిపతిపేరు, కృతికర్తపేరు నిమిడియుండు బంధమిది యొకటి గాని మఱి గనుపడవు. బంధస్వరూపమునందెన్ని నియమములగువడుచున్నవో యవి యన్నియు శ్లోకమునఁ గూర్పబడియున్నవి. ఈ చక్రబంధమునందు శార్దూలవృత్తము ప్రాయికము... ఈ విధి ప్రకారము వ్రాసి చదివనయెడల మూఁడవలయమునఁ గవిపేరును, ఆఱవవలయమునఁ గృతిపతిపేరును గోచరించును. ఈ నియమము మఱికొన్ని చక్రబంధములలో మఱియొక విధముగా గనుపించుచున్న దిగాని నాల్గవ వలయమునందెక్కడను గృతిపతి పేరగుపడదు. ఇది బ్రహ్మశ్రీ వావిలాల వాసుదేవశాస్త్రులు బి.ఎ గారు విరచించిన "ఆంధ్ర రఘువంశము"లో ముద్రింపఁబడియుండు చక్రబంధమునందు 'గ్రిగ్గుదొరపతి' యని నాలవ వలయమున నగపడుచున్నది" తర్వాత వీరు ఆంధ్రవాఙ్మయము నందలి లెక్కలేని ప్రబంధములయందుండి ఉదాహరణములు చూపి... "నాలవ వలయమున నెవ్వరును వ్రాసియుండలేదు... పైన వ్రాయఁబడిన చక్రబంధ పద్యములయం దన్నిటను 3-6 వలయములయందు కవి కృతిపతుల పేళ్లగుపడుచున్నవి. వాసుదేవ శాస్త్రులవారి చక్రబంధమునంధు నాఱవ వలయమునఁ గవి

పేరగుపడుచున్నను...ఏలకో... 'వాసుదేవకృతి' యని తమపేర ప్రదక్షణంబుగను బంధమున నెలకొల్పియున్నారు ఇది. చింత్యము"

ఈ ప్రబంధరాజములోని 861వ పద్యమగు చక్రబందమునంధు మూడవ వలయమున 'కవి వేంకటాద్రి' యనియు, నాఱవ వలయమున 'ప్రబంధ రాజము' అనియు వ్రాసియున్నది. ఇట్లు వ్రాయుటకుఁ గారణ మూహించునది. సాహిత్యరత్నాకరములోని ఈ క్రింద నుదాహరించిన చక్రబంద శ్లోకమున మూఁడవ వలయమునందు 'ధర్మసూరికృతిః' అనియు, అఱవవలయమున 'రామ గుణ నుతిః' యనియు, 'రథపదబంధ' మనియు వ్రాయబడియున్నది. ఇది చూడగా నీ చక్రబంధము నేర్పఱచుటయందుఁ బాండిత్యము ననుసరించి చిత్ర ముగాఁ గవి తన కిచ్చవచ్చినట్లు నేర్పఱుపవచ్చునని తోఁచుచున్నది.

"ఇఁక సాహిత్యరత్నాకరములోని చక్రబంధ శ్లోకమున చూడుడు

శ్లో॥ "దర్పాంధ ప్రసరాసురస్థిరమద ప్రాణప్రహారక్రియో
విష్ణుర్మన్మథ మన్మథస్థిరశివం భానుక్షపాకృత్ప్రభాం
దత్తాం సూనృత గుర్విపద్ధర విధస్థితిః ప్రహేతిః పరం
మ్యోమే దయయా విరాధదమనో యోగీంద్ర భావ్యశ్చిరం

అత్ర తృతీయవలయే 'ధర్మసూరి కృతిః' షష్ఠే 'రామగుణనుతిః' అష్టమే 'రథపదబంధః' ఇతిచ ప్రతీయతే, బవయో రభేదాత్॥" అని సాహిత్యరత్నా కరములో వ్రాయఁబడియున్నది.

"ఈ చక్రబంధమును "షడరచక్రబందము' అని మఱియొక నామమున బిలుచుచున్నారు. 808వ సీసపద్యములోని వింశతిభేద బంధకందము చక్ర బంధముతో నిమిడ్చి వ్రాసియున్నది. ఇందులకుఁ గారణము మృగ్యము. వెండియు ద్విచతుష్క చక్రబంధమనియు, చతురస్ర చక్రబంధమనియు, గరుడ గతి చక్రబంధ మనియు అష్టాక్షర చక్రబంధమనియు నీ పేర్లం బరగు కొన్ని బంధములను వానివాని స్వరూపములను బళ్లారి జిల్లాలోని చినబల్లాపుర

వాస్తవ్యులగు శ్రీమాన్ గోపాలాచార్యులవారు గురుమూర్తి నాయనింగూర్చి వ్రాసియున్నారు ఈ బంధభేదములకు లక్షణమువిచారించునది. శ్రీమాన్ గోపాలాచార్యులు విరచించిన బంధములన్నియు వాని నిజరూపములతో 1872 సంవత్సరమునందు ముద్రింపబడియున్నవి గాన వాని స్వరూపముల నాపటములందుఁ జూచుకొనునది.

(b) ఇఁక గోమూత్రికాబంధ లక్షణము కావ్యాలంకార చూడామణి యందు నివ్విధముగా వ్రాసియున్నది.

20. తే. "వర్ణములుమూఁడు పంక్తుల వరుసవ్రాసి
మూలలం దోలి గోమూత్రలీలఁ జదువ
నుక్త్య పద్యంబు దానగు చుండెనేనిఁ
దనరు గోమూత్రికాఖ్య బంధంబుననగ."

ఈ గోమూత్రికాబంధనమునకు లక్షణ మితర గ్రంథములయం దగుపడదు. సాహిత్యరత్నాకరమునందు గోమూత్రికాబంధ, చక్రబంధ, మురజబంధ అష్టదళపద్మబంధ, క్షురికాబంధ, సర్వతోభద్రబంధ, ఖడ్గబంధ, హలబంధ, చాపబంధ, గుచ్ఛబంధ, మత్స్యబంధములు వ్రాయబడియున్న విగాని వ్యాఖ్యానమునందు లక్ష్మణసూరిగారు అష్టదళపద్మబంధ, నాగబంధ, చక్రబంధములకు దప్పఁ దక్కిన బంధములకు లక్షణము వ్రాయరైరి. ప్రతాపరుద్రీయ వ్యాఖ్యానమునందును నిమ్మూటికి మాత్రమే లక్షణము వ్రాయఁ బడియున్నది.

(c) ఇఁక అష్టదళ పద్మబంధమునకు నరసభూపాలీయమున నివ్విధముగ లక్షణము వ్రాయఁబడియున్నది.

21 చ. "కనుఁగొన తేకు లెన్మిదియుఁ
గర్ణిక చుట్టిడి స్రగ్ధరాంఘ్రుల
న్మనుపటి యేడువర్ణములు
నుంగడ యేడుఁ బ్రవేశనిర్గతు

ల్పనుపడ నాల్గు దిగ్దళము
లన్లిఖియించి విదిగ్ధళంబులం
దెనయఁగఁ బాదమధ్యగము
లేడును వ్రాయఁగఁ బద్మబంధమౌ."

ఇందుకు సమమగు శ్లోకము సాహిత్యరత్నాకర వాఖ్యానమునందు నివ్విధముగ వ్రాయబడియున్నది.

శ్లో॥ కర్ణికాది విభేద్వరాన్ క్రమాద్దిక్షు విదిక్షు చ
సకర్ణికాంత్సప్తదిక్షు విదితక్షుతువికర్ణికాన్
ప్రవేశనిర్గమాఖ్యాంచ దిక్షుతేస్యు శ్చతుర్దశ
వ్యవధానేన తానాద్యే దళేన్యత్రత్వనంతరాన్

నరసభూపాలీయము దీనిని స్రగ్ధరావృత్తముతో వ్రాయవలయునని విధించినను కావ్యప్రకాశికయందు నీ యష్టదళపద్మబంధము స్రగ్ధరావృత్తముతో వ్రాయఁబడక అనుష్టుప్ శ్లోకముతో నివ్విధముగ వ్రాయబడియున్నది ఎట్లనగా–

శ్లో॥ "భాసతే ప్రతిభాసార । రసాఖాతా హతావిభా
భావితాత్మ శుభావాదే । దేవా భావ తతేసభా"

సాహిత్యరత్నాకర ప్రతాపరుద్రీయముల యందు స్రగ్ధరలతోఁ గూర్చబడియే యున్నది,

(d) ఇఁక సాహిత్యరత్నాకర వ్యాఖ్యానమందు నాగబంధ లక్షణము

శ్లో॥ రేఖాభ్యాం చతురశ్రాణి చతుష్కోష్ఠాని కల్పయేత్
రేఖా ద్వయాంతరాళే స్వాద్యథాకోష్ఠే గృహష్టకం
విదిక్షు కుండలీకుర్వా త్తద్రేఖాగ్రైర్యథాక్రమం
దిగ్రేఖాగ్రాణి బాహ్యాని యోజయే ద్దిక్రుతేమిథః

శ్లో॥ ఏకత్రతు ఫణ పుచ్ఛమేళనం కల్పయేత్తథా
అంతరాణ్యక్షయీ కుర్యాత్సం దంశాస్యుర్యథామిథః

వర్ణావృత్తిస్థలాన్యత్ర కోష్ఠకోణాని షోడశ
సందంశానాం చతుష్కంచ కంఠశ్చేత్యేకవింశతిః.

శ్లో॥ ఆవృత్తిద్యుగ్మ వర్ణానాం నేతరేషా మిహక్వచిత్
అర్కేశానదశ బ్రహ్మ వర్ణాః పాదచతుష్కగాః
ఆవర్తేరన్నైరృతాది కుండలేష్య ప్రదక్షిణం
యద్వై వంస్యాత్తధావర్ణ స్ఫణాతో విన్యసేత్క్రమాత్

శ్లో॥ త్రింశదష్టావింశతిశ్చ షడ్వింశతిరను క్రమాజ్
వేష్టనత్రితయేవర్ణాస్స మాప్తిస్తు గుళాంతరే
సర్వమ్‌తన్ని ధాయాంత స్సంగృహీతం మహాత్మభిః.

శ్లో॥ విదిక్ష్వలే కుండలితం స్వమంగం
స్వేనత్రిరావేష్ట్య విభంగి భంగం
క్షిప్త్వాగళేపుచ్ఛమథాస్థితస్య
పాద్యుః ఫణాతః ఫణిబంధ ఏషా

అని నాగబంధలక్షణము సాహిత్య రత్నాకరమున వ్రాయబఁడియున్నది. ఆంధ్రలక్షణ గ్రంథములలో నెచటను దీని లక్షణమగు పదనందున సంస్కృత శ్లోకమునే వ్రాసితిమి, వాసుకిద్వయబంధమనియుఁ గృష్ణ సర్పద్వయ బంధమనియు నాగలింగబంధమనియుఁ గొన్ని భేదములగుపడుచున్నవి, వీనికి లక్షణము విచారించునది

(e) రథబంధకందమునకు సంస్కృతాంధ్రములయందు లక్షణ మగుపడదు. ఈ గ్రంథమునందలి 854 వ పద్యమగు రథబంధ కందమునంధలి 1, 3, 7, 21, 29, 35, 39, 40 యీ సంఖ్యలు గల యక్షరములను జేర్చి చదివినచో 'శ్రీవేంకటేశ నీవేగతీ' అని బంధ మధ్యమునం దేర్పడుచున్నది. ఈ రథబంధమును సీసపద్యముతోఁ గూడా బ్రహ్మశ్రీ గోపీనాధము వేంకయగారి కృతమగు శిశుపాల వధమహాకావ్యమున వ్రాయఁబడియున్నది. అందలి నడిమి

యక్కరములఁ జేర్చి చదివినయెడల “శ్రీరాజ గోపాలకృష్ణ యాచేంద్రమ హీరమణ” అని చిత్రము గనుపడుచున్నది. ఈ రథబందములు చిన్నవిగను పెద్దవిగకు నానావిధములుగఁ గవులు వ్రాసియున్నవి పెక్కులు గనుపడుచున్నవి. వీనికన్నిఁటికి లక్షణము విచారించునది.

18) ఇతర గ్రంథములలోని బంధకవిత్వ చిత్రకవిత్వ గర్భకవిత్వ పద్యముల నామములఁ దెలుపు పట్టిక.

1. పెద్దన ముకుందవిలాసమునందు వృత్త కంద గర్భిత సీసము. ద్విపద చౌపదలాలీశోభానమంగళారతి సువ్వాల ధవళాది వివిధ భేదసీసము కందద్వయ గర్భిత చంపకమాలికావృత్త విశేషబంధచిత్రకందము, శైలబంద చిత్ర కందము, పుష్పగుచ్ఛ బంధ చిత్ర పంచచామరవృత్తము, చక్రబంధ చిత్ర శార్దూలము, ఛత్రబంధ చిత్రకందము, గోమూత్రికాబంధ చిత్రసుగంధి వృత్తము, నిరోష్ఠ్య ద్విపదకందము.

2. కనుపర్తి అబ్బయకవి కవిరాజమనోరంజనములోనఁ గందద్వయ రుగ్మవతీ కమలవిలసితగర్భ క్రౌంచపద వృత్తము, గోమూత్రికా బంధకందము, గోమూత్రికాబంధ ఉత్సాహవృత్తము ఛత్రబంధకందము చక్ర బందశార్దూలము ఖడ్గబంధకందము, పుష్పమాలికాబంధ చంపకమాల, నాగబంద చంపకమాల, పాదభ్రమక కందము, ఓష్ఠ్యకందము, నిరోష్ఠ్య మహాస్రగ్ధర, సర్వతోభద్రంధశ్లోకము, ద్వ్యక్షరకందము, ఆంధ్ర గీర్వాణ భాషాశ్లోషకందము.

3. పారిజాతావహరణమునందుఁ బాదభ్రమకకంద, గోమూత్రికాబంధ కందము, నాగబంధ చంపకమాల, ఛురికాబంధకందము, చక్రబంధ శార్దూలము, ద్వ్యక్షరకందము, ద్విపద క్రౌంచపదవృత్తము, గర్భిత భుజంగప్రయాత స్రగ్విణి.

4. బట్టుమూర్తిగారి నరసభూపాలీయనందు అష్టదళ పద్మబంధము, వృత్తకంద గర్భసీసము, చక్రబంధము.

5. భరతాభ్యుదయమునందుఁ బుష్పమాలికా బంధసీసము, పుష్ప గుచ్ఛబంధ విద్యున్మాలావృత్తము, మత్తేభ మణిగణనికం వృత్తద్వయ గర్భితసీసము, కందపద్య గర్భిత చంపకము చక్రబంద తరళవృతము, నిరోష్ఠ్య కందము, సరోష్ఠ్యకందము, అచలజిహ్వోక్తిగీతము, పాదభ్రమక కందము.

6. ఓగిరాల జగన్నాధముగారి సుమనోమనోభిరంజనమునందు నాగబంధచంపకమాల, ఛత్రబంధకందము, మర్దలబంధకందము, పుష్పమాలి కొబంధ చంపకము, గోమూత్రికాబంధకందము, పుష్పగుచ్ఛ బంధమాణవక వృత్తము.

7. సూరయవేంగనగారి రామరాజీయమున చక్రబందశార్దూలము, నాగబంధ చంపకమాల, గోమూత్రికాబంధకందము, చతుశ్చరణ గర్భకందము, ద్వికంద గర్భక్రౌంచపద వృత్తము, నవగ్రహోష్ట దిక్పాలక దశావతారనామ గర్భకందము.

8. కూచిమంచి తిమ్మన్నగారి రసికజనమనోభిరామమునందుఁ గంద మణిగణ నికరవృత్తము సగర్భ స్రగ్విణీ భుజంగప్రయాత ద్రుతవిలంబిత వృత్తసీసము సగర్భమత్తేభకంద సీసము.

9. పిండప్రోలు లక్ష్మణకవిగారి లంకావిజయమున నాగబంధ స్రగ్ధరావృత్తము, కందమణి గణనికరవృత్తము, చతుర్విధ కందము, పుష్పగుచ్ఛ స్రగ్ధరా వృత్తము, ఉభయభాషాకందము.

10. అడిదము సూరన్న కవిజనరంజనము నందుఁ జతుర్విధ కంద గర్భిత మణిగణ నికరవృత్తము, చతుర్విధ కందగర్భిత ప్రమితాక్షరవృత్తము.

11. సుబ్రహ్మణ్య విజయమను విద్వత్కర్ణామృతమున చిత్ర గర్భిత వచనములో సీసగర్భిత పాదము, పుష్పమాలికాబంధ భాగము, నాగబంద భాగములోనగునవియు, ముక్తపదగ్రస్త కందద్వయ గర్భిత చంపకమాలికా నాగబంధము, శైలబంధకందము, మణిగణనికరగర్భిత కందము, భుజంగ

ప్రయాతగర్భిత స్రగ్విణి, తరువోజ సమపాదోత్సాహవృత్తావతంస భుజంగ ప్రయాత స్రగ్విణీవృత్త ద్విపదమంజరీగర్భిత దండకరూప చిత్ర సీసానుచర చతురంగతురంగ పుష్పమాలికాబంధము, కాంభోజీరాగ పదగర్భిత చిత్రసీసము, సహనాఖ్యరాగ పదగర్భితసీసము, ముఖారిరాగ పదగర్భిత సీసమాలిక, ఆనంద భైరవిరాగ కీర్తనాగర్భిత సీసము, ముఖారిరాగ పదగర్భిత సీసమాలిక, చతుర్థ పాద గోపనకందము.

12. బహుజనపల్లి సీతారామచార్యులవారి సుందరరాజ శతకమునందు ఖడ్గబంధకందము.

13. మచ్చ వేంకటకవిగారి శుద్ధాంధ్ర నిరోష్ఠ్యనిర్వచనకుశరాట్చరిత్ర మునందుఁ బుష్పబంధ చంపకమాల, కందగర్భ చంపకమాల.

14. వావిలాల వాసుదేవశాస్త్రులవారి "రుక్మిణీ స్మరణము" అను గ్రంథమునందు గోమూత్రికాబంధకందము, ఆంధ్ర రఘువంశమునందుఁ జక్ర బంధ శార్దూలము.

15. గోపీనాథము వెంకయ్యగారి శిశుపాలవధ మహాకావ్యమునందుఁ బుష్పమాలికాబంధ చంపకమాల.

16. కంకంటి నారసింహకవిగారి ద్విపద విష్ణుమాయా విలాసమున ఉత్తరభాగములో నైదవ యాశ్వాసమునందు కందగర్భితము, సీసగర్భితము, అనుష్టుప్‌శ్లోకగర్భితము.

17. కాకునూ ర్యప్పకవిగారి అప్పకవీయమున వృత్త కంద గీత గర్భసీసము, కందద్వయ రుగ్మవతీకమలవిలసిత గర్భక్రౌంచపద వృత్తము, కందగీతి, గర్భ చంపకమాల వాణీ పద్మాంబారతీదర ధ్వనితాళ మధురగతి గర్భోత్పల మాలికావృత్తము.

18. కంకంటి పాపరాజుగారి యుత్తర రామాయణమున మత్తేభగర్భిత సీసము.

19. పుష్పగిరి తిమ్మన్నగిరి తిమ్మన్నగారి సమీర కుమార విజయమునందుఁ గంద గర్భిత శార్దూల విక్రీడితము, స్రగ్విణీభుజంగ ప్రయాత గర్భితవృత్తము, కంద గర్భిత మణిగణనికరము, నాగబంద చంపకమాల, అనులోమ విలోమకందము, కందద్వయ గర్భిత సరసిజవృత్తము, కందద్వయగర్భిత భాస్కరవిలసిత వృత్తము, మత్తేభకందగర్భిత సీసము.

20. కందుకూరి వీరేశలింగముగారి రసికజనమనోరంజనమునందు గోమూత్రికాబంధకందము, కందగర్భిత మణిగణవికరము.

21. ఆంధ్ర బిల్వణీయమునందుఁ జక్రబంధము.

22. కూచిమంచి సోమసుందరకవిగారి లక్ష్మీప్రియవిలాసమునందు జతుర్విధ కందము.

23. పక్కి వెంకటనరసయ్యగారి శకుంతలా పరిణయమునందు శకటబంధ కందము, ప్రాసాదబంధ సీసము, చక్రబంధ శార్దూలము, ఖడ్గబంధ సుగంధివృత్తము, సగర్భకంద మణిగణనికరవృత్త తేటగీతి, సగర్భ మత్తకోకిల వృత్త సీసము, శకటబంధ కందము అనులోమ కందము.

24. సింహాద్రి వేంకటనామధేయ విరచితమగు చమత్కార మంజరి యందుఁ బుష్పబంధ స్రగ్ధరావృత్తము, చక్రబంధ శార్దూలము

25. రామకృష్ణోపాఖ్యానమను శ్లేషకావ్యమునందుఁ గందగీత గర్భిత చంపకమాల, పుష్పమాలికాబంధ చంపకము, స్రగ్విణీగర్భ భుజంగప్రయాత వృత్తము, కందగర్భ మణిగణ నికరవృత్తము.

26. ధరణిదేవుల నాగయ్య విరచితమగు దశావతారచరిత్రమున నోష్ఠ్యాచలజిహ్వాద్వ్యక్షరీ కందము, పుష్పమాలికాబంద చంపకమాల, గోమూత్రికాబంధ చంపకమాల, ఛత్రబంద కందము, నాగబంధ స్రగ్ధరావృత్తము, పాదగోపన చంపకమాల, అనులోమ విలోమకందము, అష్టదళ పద్మబంధ స్రగ్ధర మంజుభాషిణీగర్భ యుత్పలమాల.

27. వేదాంతదేశిక విరచితమగు పాదుకాసహస్రమునం దుత్తర భాగమున గోమూత్రికాబంధము, మురజబంధము, శరబంధము, గరుడగతిచక్ర బంధము, ద్విశృంగాటక చక్రబంధము, ద్విచతుష్క చక్రబంధము, చతురర్త చక్రబంధము, అష్టదళ పద్మబంధము, సకర్ణికషోడశ పద్మబంధము, చతురంగ తురంగ పదబంధము సర్వతోభద్ర యివి వ్రాయబడియున్నవి. వెంటియు బ్రహ్మశ్రీ వర్యము పరబ్రహ్మ శాస్త్రులవా రనేక బంధములు సంస్కృతాంధ్రముల యందు వ్రాసి యున్నారు. వానిలోఁ గంకణబంధము మిగులఁ జిత్రముగనుక నిందుఁ బొందు పఱుచుచున్నాము. ఈ కంకణబంధమున నెనిమిది నారంభించి చదివినను శ్లోకమేర్పడుచున్నది గాన నిందు 64 విద్యున్మాలా వృత్తములుగల కంకణ బంధము లగుపడుచున్నవి.

శ్లో॥ వ్యాసాద్యావా కామాధ్యాయా
పాల్యాత్వా గాత్రీలాత్రాశా
స్రోధారాభా టీక్యాభ్యాప్యా లీనామేహా వైస్మాస్యాభా
లీనామేహా వైస్మాస్యాభా

(విద్యున్మాలావృత్తాని 64 కంకణబంధోదితాని) పై నుదహరించిన గోమూత్రికాబంధ పుష్పమాలికాబంధ పుష్పగుచ్ఛబంధ ఛత్రబంధనాగబంధములు. తెలుఁగుఁ గబ్బములలో నానావిధ పద్యములతో వ్రాయఁబడియున్నవి – ఎట్లనఁగా గోమూత్రికాబంధము సుగంధివృత్తము నందును ఉత్సాహవృత్తము నందును చంపకము నందును గందము నందును; పుష్పమాలికాబంధము సీనమునందును స్రగ్ధర యందును, చంపకమునందును, రథబంధ కందమునందును సీసము నందును; పుష్పగుచ్ఛబంధము పంచచామర వృత్తమునందును, విద్యున్మాలా వృత్తమునందును మాణవక వృత్తమునందును స్రగ్ధరావృత్తము నందును. నాగ బంధము చంపకమాలయందును; నాగబంధము చంపకమాల యందును

స్రగ్ధరా వృత్తమునందును నిమిడ్చి వ్రాసియున్నది. ఒక బంధమునే వివిధపద్యములతో వ్రాయుటకు లక్షణ మెయ్యదియో విచారించునది.

(19) సర్వలఘుసీసము. అవకలివడిసీసము, అక్కిలివడి సీసము, సర్వతఃప్రాససీసము, విషమసీసము, వడసీసము, సమసీసము అను సప్తవిధ సీసములలో నీ గ్రంథమునందుఁ గొన్ని భేదములు 1 12-47-75-221-224 547-802-813-814- పద్యములలో వ్రాయఁబడియున్నవి. వీని కన్నింటికి లక్షణ మప్పకవీయములో వ్రాయఁబడియున్నది చూడుడు.

(20) హయప్రచారరగడ, తురగవల్లనరగడ, విజయమంగళ రగడ, ద్విరదగతి రగడ, విజయభద్ర రగడ, మధురగతి రగడ, హరిగతి రగడ, హరిణగతి రగడ, వృషభగతి రగడ అను నీ తొమ్మిదివిధముల రగడలలో, నీ గ్రంథమునందు నైదు విధముల రగడలు మాత్రమే యుపయోగించి యున్నాఁడు. అని యనఁగా ముప్పైతొమ్మిదవ పద్యమునందు హరిగతిని, 253వ పద్యమునందు మధురగతిని, 256-263 పద్యములలో వృషభగతిని, 369-808 లో గర్భితము (25) పద్యములలోఁ దురగవల్గనమును, 877వ పద్యములో ద్విరదగతిని మాత్రము నుపయోగించియున్నాఁడు. కొన్ని ప్రబంధములలో వీని భేదములు గల పద్యములు వ్రాయఁబడియున్నవి. ఆ యాఱుభేదములకు లక్షణము అప్పకవీయమునందు వ్రాయఁబడియున్నది. ఇంతియాకాక నీ గ్రంథము నందు 805 పద్యమును శృంఖలిఖిత రగడమని వ్రాయఁబడియున్న దిగాన నీదాని లక్షణము విచార్యము, దీని లక్షణ మప్పకవీయమునఁ గనుపడదు.

(21) కందము, పథ్య, విపుల, చపల, ముఖచపల, జఘనచపల, అని యప్పకవీయమునందుఁ చెప్పఁబడిన కందభేదములలోఁ గందము తప్పఁ దక్కిన కందభేదము లీ గ్రంథమునం దొక్కటియైన నగుపడదు. 372వ పద్యము మాత్రము ఛన్నకందమని వ్రాయఁబడియున్నది. దీనిలక్షణ మెచ్చటను గన్పట్టదుగాన నిది విచార్యము. ఈ కందషట్కమునకు నప్పకవీయమున

లక్షణము వ్రాసియున్నది. ఈ కందభేదము లెచ్చటను ప్రయోగింపఁబడని కతన వాని లక్షణములను నిందు వ్రాయుట ననుపయోగమని యెంచి పీఠికావిస్తరణ భీతిచే విరమించుచున్నారము.

(22) ఈ గ్రంథమునందు 144వ పద్యము ఆర్యాగీతిరూపకందమని వ్రాయఁబడియున్నది. అప్పకవీయమున నుద్గీతి, యుపగీతి, ఆర్యాగీతి, కమలనగీతి పవడగీతి యని వ్రాయఁబడియున్నవి. ఈ గీతి భేదము రెండును బ్రయోగింపఁ బడియుండుట గానము. ఇందుఁ బొందుపఱుపఁబడిన ఆర్యాగీతికి మాత్రము లక్షణము వ్రాయుచున్నాము.

22. "సమురిదీత పథ్యాకం
దముకన్నను నొక్క గురువుఁ దాఁకించినచో
క్షమనార్యగీతి యగున్
గమలాప్రాణేశ పహజ కందం బదియే."

23. "ధరలోఁ బథ్యాకందము
హరియగు నాఱవయెడ నల మాఱింటింబై
విరతియుఁ గూడఁగ మూటను
నెరయుఁ జతుర్గణములుగము నిలిచిన చోటన్

(23) నరసభూపాలీయమున నరసరాజు మూర్తికవిచంద్రుని

24. **సీ॥ బాణవేగంబును భవభూతి సుకుమార**
తయు మాఘుశైత్యంబు దండి సమత
యల మయూర సువర్ణకలన చోరుని యర్థ
సంగ్రహమ్ము మురారి శయ్యనేర్పు
సోమప్రసాదంబు సోమయాజుల నియ
మంబు భాస్కరుని సన్మార్గఘటన

శ్రీనాథుని పదప్రసిద్ధ ధారాశుద్ధి
యమరేశ్వరుని సహస్రముఖ దృష్టి

గీ॥ నీక కలదటుగాన ననేకవదన
సదన సంచారభేదంబు సడలుపఱచి
భారతీదేవి నీజిహ్వఁ బాదుకొనియె
మూర్తికవిచంద్ర విఖ్యాత కీర్తిసాంద్ర

అని వర్ణించినట్లుగా నీ గ్రంథముగ వేంకటేశ్వరుండీ కవిని యీ క్రిందిపద్యముచే వర్ణించినట్లుగాఁ గవి వ్రాసుకొనియున్నాఁడు. ఎద్దియనిన

25 **సీ అల విన్న కోటపెద్దన లక్షణజ్ఞత**
శబ్దశాసనకవి శబ్దశుద్ధి
ప్రాబంధిక పరమేశ్వరుని యర్థమహిమం
బుభయకవిమిత్రుని పదలలితము
శ్రీనాథు వార్తాప్రసిద్ధి నాచనసోము
భూరికాఠిన్యంబు పోతరాజు
యమకవిధము మల్లయమనీషిచిత్రంబు
పింగళ సూరకవి వరుశ్లేష

గీ॥ నాంధ్రకవితాపితామహు నల్లకబిగి
ముక్కుతిమ్మన తేటయు భూషణంబ
లంకృతియు నీకకలదౌ తలంప లక్ష
ణకవి యప్పయ వేంకట సుకవిచంద్ర

ఈ పోల్కింబోలిన పద్యము లీ రెండు గ్రంథములయందుఁ దప్ప దక్కిన గ్రంథములయం దగుపడవు.

నరసభూపాలీయమును ఈ కవి చక్కఁగా చదివి దానిని చాలవఱకు అనుకరించిన భాగములు శ్రీ పూండ్లవారు ఎంతో విపులముగా వ్రాసియున్నారు.

(24) ఈ ప్రబంధరాజములోని 806వది యగు నాది ద్విప్రాసదళ మధ్య త్రిప్రాసనియమాంత్య ద్విప్రాసదళ చరణాక్కిలివడి సీసమును బోలిన పద్యము దశావతారచరిత్ర 8వ యాశ్వాసమున వ్రాయఁబడియున్నందున నిందు సూచించుచున్నారము.

26. **సీ॥ స్మరహరాదిక సురాసుర దురాసద**
ధరాధరవరాతిగ రథోత్కరముతోడ
మదవదాయతనదాస్పద పదావదఘనాం
గదమదావళరాజ ఘటలతోడ
మృగహయాదికరయా హృతిజయాహతభయా
వహ హయాత్యుత్తమావళుల తోడ
నలికులానలవలాహకబలాహితబలా
ర్ణవకులాచల భద్రతతులతోడ

ఈ పద్యమునకును బైనుదహరించిన ప్రబంధరాజమునందలి పద్యము నందలి పద్యమునకు నించుక పోలిక యగుపడుచుండినందున దీని నిందు బొందుపరచితిమిగాని వేఱొండు యభిప్రాయముచేఁ గాదు.

(25) ఈ గ్రంథమున 789వ పద్యము ప్రాసభేదమని స-శలకు ప్రాసము చెప్పఁబడియున్నది, భారతాదులయందు నీ ప్రాస మగుపడదు. అప్ప కవీయమునందు స-ష ల ప్రాసమైత్రి యున్నట్లు చెప్పియున్నదిగాని స-శ లకు చెప్పియుండలేదు అయినను నీ ప్రబంధరాజమునం దుదహరింపఁ బడిన 'ఆశలద్రువ' అను పదమును 'ఆసలద్రువ' నని వ్రాసినచో లక్షణవిరుద్ధము లేక యుండును. వ్రాఁతప్రతులయం దన్నిటను నీ పద్యమునకుఁ బ్రాసభేదమని నామ మిడి వ్రాయఁబడియున్నందున స-శ లకు నెచ్చటనైన ప్రాసముండునా యని విచారించగ మూర్తికృతమగు నరసభూపాలీయము తృతీయాశ్వాసమున నీక్రింది పద్య మగుపడుచున్నది.

27. **మ॥ అసిజెండాడి విపక్షవృక్షముల శౌర్యాగ్నిచ్ఛటం బేల్చి శ**
స్త్రశరచ్ఛేదమున వ్రణోర్వితలము న్సంక్షుణ్ణముం జేసి వై
రృసృగార్భం బొనరించి ప్రోఁది గొన కుద్యత్కీర్తి సస్యోఘముల్
వెస సిద్ధించునె యంచుఁ బల్కు నరసోర్వీనాథు యోధావళుల్

మఱియు నల్లసాని పెద్దనగారి చాటువు అని చెప్పఁబడు యీ క్రింది పద్యమునను గానఁబడుచున్నది ఎల్లవిన,

28. **ఉ॥ కాశియు నీకరాసి కెనగాదు నృసింహుల కృష్ణరాయ యా**
కాశిని జచ్చువారలకుఁ గల్గును జేతికిఁ బుట్టె నీవహో
గ్రాసిని ఖండతుండములుగాఁ బడిగూలిన వైరికోట్లకున్
భాసురరంభకుంభ పరి.... ....

ఇట్టి ప్రాసములు పెద్దన్నగారి గ్రంథములయందెటనుఁ గనుపడవు.

29. **కం॥ ఈసరణిఁగామతంత్రా**
భ్యాస పరిశ్రాంతి మిగులఁ బరవశమైనన్
జనా శిలిధాతుక్షయమై
మాసములోపలన వాఁడు మరణమునొందున్. జై.భా.

అని ప్రయోగద్వయ మగుపడుచున్నందున వీని కాధారమెయ్య దియని విచారించఁగా వేములవాడ భీమకవి రచితమగు నీ క్రింది చాటుపద్యము మాత్రమగుపడుచున్నది. ఎద్దియన

30. **చ॥ బిసరుహ గర్భ్రవ్రాఁతయును విష్ణుని చక్రము వజ్రివజ్రమున్**
దెసలను రాముబాణము యుధిష్ఠిరు కోపము మౌనిశాపమున్
మసకపుఁ బాముకాటును గుమారుని శక్తియుఁ గాలుదండమున్
బశుపతి కంటిమంటయును బండితవాక్యము రిత్తపోవునే

అను నీ పద్యము భీమన చెప్పినట్టు తెలియుచున్నది గాఁబట్టి పై చాటువును నాధారము జేసికొని సశలకుఁ బ్రాసమును గల్పించినారు. అయినను నిట్టి

ప్రయోగములు భారతాదులయం దగుపడని కారణమును బట్టి దీనిఁ బ్రశస్తమైన ప్రయోగమని జెప్పుటకు సంకోచించుచున్నాము.

(26) ఈ గ్రంథమున 684-778 పద్యములు ప్రాసభేదమని వ్రాయఁబడియున్నవి. క్రొరవట్రువసుడులకుఁ బ్రాసము భారతాదులయం దగుపడుచున్నది.

31. **ఉ॥ క్షత్రియవంశులై ధరణిఁ గావఁగఁ బుట్టినవారు బ్రాహ్మణ**
క్షత్రియ వైశ్య శూద్రులనఁగాఁ దగు నాలుగు జాతుల న్వచా
రిత్రము దప్పకుండఁగ బరీక్షితు కాచినయట్లు రామమాం
ధాతృరఘుక్షితీశులు ముదంబునఁ గాచిరె యేయుగంబునన్

అని ప్రయోగ మగుపడుచున్నది. మఱియు 688వ పద్యము ప్రాస భేదము వ్రాయఁబడియున్నది. ఈ ప్రాసభేదమున కప్పకవీయమున

32. **తే॥ రలలు తమక్రిందనుండఁ బైగ్రాలు వ్రాలు**
ప్రాసవర్ణంబులై వానిఁ బాసియైన
గూడియైనను బెఱయడుగులను నిలుచు
....

అని లక్షణము వ్రాయఁబడి యున్నదిగాన నీ గ్రంథమునందలి 688వ పద్యములోని నాల్గవపాదమగు 'నీక్రియ సత్పుత్రకులు చరింతురుపుత్రా,' అను ప్రాసమును సాధువని గ్రహించునది, వెండియు నిందు 781వ పద్యము ప్రాసభేదమని వ్రాయబడియున్నది. ఈ లకారశ్లిష్ట ప్రాసమునకు రాఘవపాండవీయ మునఁ బ్రయోగమగుపడుచున్నది. ఎద్దియనిన

33. **శా॥ లోకత్రాణరతిం దదాదిమ మహీలోకప్రవేశోత్కభా**
షాక్లప్త ప్రథమ ద్వితీయపదగుం జన్మంజుమంజీర గ

* చూ. నా నన్నెచోడుని కవిత్వము.

ర్జాకల్పామల రామ భారతకథా సర్గంబుల న్మించు వా
ల్మీకి వ్యాసులఁ గొల్చెదం దదుభయ శ్లేషార్థ సంసిద్ధికిన్

అని ప్రయోగమగుపడుచున్నందున 781వ పద్యమునందలి "నాక్లప్తకాంచుడంచును" అను నీ ప్రయోగము సాధువని గ్రహించునది.

(27) ఈ గ్రంథములోని 876వ పద్యము అష్టభాషా సీసము వ్రాయఁ బడియున్నది. సంస్కృతము ప్రాకృతము శౌరసేవి, మాగధి, పైశాచి చూశిక, అపభ్రంశము, ఆంధ్రము ఇవి అష్టభాషలనఁబడును. వీనిలో సంస్కృతంబు ప్రకృతియనియుఁ బ్రాకృతంబు వికృతియని వ్యవహరింపఁబడుచున్నది. ఇందు భారతీదేవి శైశవభాషితంబు ప్రాకృతము నాఁబడు. ప్రాకృతంబు సౌరసేని మాగధి పైశాచి అపభ్రంశము అని ప్రాకృతంబు అయిదు విధములైనది. పైశాచియందు భేదమించుకంతగలిగి చూశికాపైశాచియన నొప్పె, ప్రాకృతాదులు చెడి తద్భవములగుచు ననేకవిధములుగఁ దమలోఁ గలసియుండుకతన నీ యాంధ్రం బేర్పడెగాఁబట్టి సంస్కృత ప్రాకృతాదులు రెండును, ప్రాకృత భేదములగు శౌరసేన్యాదులైదును నాంధ్రభాష యొకటియు జేరి యష్టభాషలు నాఁబడు. చక్కఁగ సంస్కరింపఁబడినదిగాన సంస్కృత మనఁబడును. ఇది యెల్లభాషలకుఁ దల్లియగుకతన స్వర్లోకప్రశస్తము. మహారాష్ట్రదేశీయంబు ప్రాకృతంబు. శూరసేని దేశీయంబు శౌరసేని. మగధ దేశీయంబు మాగధి పాండ్యకేకయబాహ్లికానుప గాంధార నేపాళకుంతల సుధేష్ణ భోజకన్నోజకంబులఁ బొసఁగు మాటలు పైశాచి చూశికలనంబడు. ఆభీరవిషయ జాతము అపభ్రంశము. ఇయ్యాంధ్రదేశములోని భాష ఆంధ్రమనఁ బడు, కావ్య నాటకాదులయం దొక్కక తెగవారికి నొకొక్క భాషవిధింపఁ బడియున్నది,... పైనుదాహరించిన భాషాష్టకోత్పత్తి వివరణము అప్పకవీయము, అహోబల పండితీయమునుంచి యిందు వ్రాయఁబడెనుగాన నందుఁ జూచిన విశదముగఁ గోచరించును. దశావతారచరిత్రయందుఁ బ్రాకృతభాషాగ్రధితమగు నొకసీస పద్యము మాత్రము గనుపడుచున్నది.

ఇయ్యష్టభాషామిశితమగు పద్యములు గ్రంథములయందు గుపడుట యరుదుగ నున్నయది.

(28) ఈ గ్రంథమునందలి 880వ, నమస్కారశబ్దలక్షిత కందద్వయ గర్భిత వచనమున నూటయెనుబది దివ్యతిరుపతులను గుఱించి వ్రాయబడియున్నది... నమస్కారశబ్దపర్యాయము లుభయభాషలలోనివి జేర్పఁ బడినవి. ఇట్టి విషయములన దెలుపు పద్యము లెచటను గన్పట్టవుగాని యయ్యలరాజు నారాయణామాత్యునిచే రచియింపఁ బడిన 'హంసవిశతి' పద్యకావ్యము చతుర్థాశ్వాసమున మంజుగతి రగడయందు దివ్యతిరుపతులను గుఱించి వ్రాయఁబడియున్నది. ఈ గ్రంథద్వయములోని నమస్కార శబ్దలక్షితములను దివ్య తిరుపతుల నామములను పోల్చిచూచిన నించుమించుగా సరిపోవుచున్నవి గాన నీ గ్రంథముల పౌర్వాపర్యము నరయునది. దివ్యతిరుపతియనఁగా వైష్ణవ ఆళ్వారాదులచే మంగళాశాసనము చేయఁబడిన శ్రీవైష్ణవ క్షేత్రమునకుఁ బేరు. అనఁగా దీర్ఘప్రసాదాదుల కర్హక్షేత్రము.

(29) ఈ గ్రంథమునందు 288వ పద్యము మొదలు 321 వఱకును మఱియు 393 మొదలు 510 వఱకును నలుమేలుమంగాభివర్ణనము వివిధాలంకారములతో వ్రాయఁబడియున్నది. సమిష్టిమీఁద నూఱు నూటయేఁ బదిస్త్రీ వయవవర్ణనమునకై వినియోగింపఁబడియున్నవి. తెలుఁగు ప్రబంధములయం దన్నిటను నిట్టి పద్దియములు కవులువ్రాసియే యున్నారు. ఒక తెలుఁగు గబ్బముల యందేగాదు సంస్కృతమునందును వ్రాయఁ బడియున్నవి.....

శ్రీపూఁడ్లవారి గ్రంథము దొకనందువలనను, ఇదంతయు మరల నెప్పుడు ఎవరు సేకరించి ముద్రింతురో యనుశంకచేతను, చక్కని విషయముండుటచేతను, చదువరులకు యథాతథముగా నుదాహరించితిని. ఇఁక శ్రీపూండ్లవారు హెచ్చరించి, వివరింపక విడిచినది, హంసవిశతితోడి

పోలిక. తెలుఁగుకవులకు నాచనసోముని కాలమునుండి ఒక అలవాటు కనఁబడుచున్నది. అదేదనఁగా అష్టాదశవర్ణనలలోగాని వాని అంతర్భాగములలో గాని తమకాలపు శాస్త్రవిషయములను, పర్యాయపదములను ప్రయోగించుచుండిరి. నాటన సోముని కోటవర్ణనాదికముల పదములకు నేడు అర్థముచెప్పుట సులువుగాదు. అట్లే వృత్తులు వచ్చినప్పుడుకూడ, ఈ ప్రబంధరాజకవి ప్రతివిషయమునందును తన కవితా నైపుణితో తన సకలశాస్త్ర కలావేత్తృతను వెల్లడించినాఁడు.

(1) తన కవిత్వములో గల గుణములనిట్లు చెప్పుకొన్నాఁడు – 'సీ. అలవిన్నకోట పెద్దనలక్షజ్ఞణత' ఇత్యాదిముందే యుదాహృతము.

ఒక్క సీసపద్యములో అంధ్రవాఙ్మయ చరిత్ర సారమునిమిడ్చి, ఆ గుణములన్నియు తనలో కలవన్నాడు. తెలుఁగులో నాటికేర్పడిన రచనా ప్రక్రియలన్నిటిని ఒకచేయి చూచినాడు.

(2) పెక్కువిషయముల కిది యొక నిఘంటువో లేకపోయిన జాపితావండిది. భగవంతునికి అంకితముగా తాను వ్రాయనీకావ్యమునకు గల సాహిత్యలక్షణములను మొదటి వచనమందే చెప్పినాడు – 'అంకితంబుఁగా శబ్దశాస్త్రరీతికి విఖ్యాతియును, ధ్వనులకునికియును, ఉక్తాత్యుక్తాదిగాఁగల యిరువదాఱు ఛందంబులకుఁ జందంబును, కావ్యాలంకార చూడామణికి కావ్యాలంకార సంగ్రహమ్మును, సకలా లంకారమ్ముల కలంకారంబును...' ఇత్యాదిగా కావ్య శాస్త్రవిషయమును గుప్పించినాఁడు.

వేంకటాచల పట్టణవర్ణనలో, వచనమున 'మఱియు నప్పురవరంబు మందాక్రాంతఫల సదవవన మంజరీ మందార సరజితోత్పలమాలికా...' అని యారంభించి 'మంగళమహాశ్రీ' వఱకుగల వృత్తములనన్నిటిని వరుసకూర్చినాఁడు.

78వ జాతివార్తా వచనమున స్వామి 'వేంచేయునవసరంబున గురుమహా ప్రధాన మాండలికసామంత...' ఇత్యాదిగా ప్రారంభించి రాజాస్థానముల యందలి దెబ్బదిరెండు నియోగాలవారిని చెప్పినాఁడు. ఆంధ్రవాఙ్మయములో వీనిని మొదట పేర్కొన్నవాడు పాల్కురికి సోమనాథుడు. (క్రీ.శ. 1300-1323) ఆ వచనమందే ఉత్సవయాత్రావర్ణనలో జనుల వేషభాషావైఖరుల వర్ణించుచు అపూర్వపదములను జాపితాగా గ్రుచ్చివాని సంఖ్యలను కూడ తెలిపినాడు. 'చౌశీతి బంధపు వ్రాతపని ప్రతిమల చుట్టంచు చందురుకావి దుప్పటి బంగరు చెఱఁగులవలె వాటులును' తర్వాత 'పదిరెండుదండ' లట, 'పదిరెండు పరువడు' లట 'గతులు పదిపండ్రె డట,' 'పదిరెండు గాయమానంబు' లట, 'పదిరెండుమొనలట' ఇట్టి వెన్నియో: సంగీతవర్ణన వచ్చినచోట సంగీతశాస్త్రోపన్యాసమే. నాట్యవర్ణనమునకు ప్రారంభించిన భరతనాట్య గ్రంథమునకు పునరుక్తియే. ఒక నాట్యప్రదర్శనమునే వర్ణించినాఁడు. భోజనాదినైవేద్య వర్ణనల సందర్భమున నాటి ధాన్యపు దినుసుల, జాపితాను, భక్షణముల పణ్యారముల జాపితాను, పండ్లదినుసులు, తేనెలదినుసులు, చక్కెర పిండివంటకముల దినుసుల జాపితాను, - ఈ విధముగా భాషకేగాక నాటిదైనందిన వ్యవహారమున నుండిన సకల వస్తుజాలమునకును, సకల విషయములకును సకలానుభవములకును, జాపితాలను తన కావ్యములోకూర్చి సాంఘిక చరిత్రకారులకు కావలసిన సాధన సామగ్రిని నిఘంటువువలె ఇచ్చినాఁడు. వీని నెల్లనొక యకారాది క్రమమున వ్రాసినయెడం అదియొక చక్కని సాంస్కృతిక విషయనిఘంటువగును.

ఇట్లెందైనను వ్రాయుటకు అవకాశముకలదు. ఆంధ్రవాఙ్మయ మందుగాని సంస్కృతవాఙ్మయమందుగాని ఈకవి యెఱఁగని లోతుపాతులు గాని, చెప్పని విషయములుగాని కానరావు. ఈతనిగుఱించి తమ దాక్షిణాత్యాంధ్ర సాహిత్య చరిత్రలో శ్రీ డా॥ నేలటూరి వేంకటరమణయ్య

గారిట్లు వ్రాసినారు. ''వేంకటపతిని కవియని పేరొక్కనుట కంటె శాస్త్రకర్తయనుట యుక్తము. పద్యములను ఛందోవ్యాకరణాది దోషములు లేక వ్రాసినంతటనె కవితాప్రతిభ లేనివాఁడు కవి కాజాలఁడు. వేంకటపతి వ్రాసిన గ్రంతములలో నేయల్పసంఖ్యా తముసోచర[1] చత్తినలన్నియి ఛందోవ్యాకరణాలంకార శాస్త్రములకు సంబంధించినవే. శాస్త్ర విచారమునందు కవితాప్రదీపనమునకుగాని భావవిలసనమునకుగాని యవకాశ మధి ముగనుండదు. ..... కాని ఎట్టి యుత్తమలక్షణ గ్రంతమైనను వేంకటపతి కవిత్వాతిశయమును నిర్ధారించుటకది సహకారి కాజాలదు...లభించిన గ్రంథములలో నితని ప్రబంధరాజవేంకటేశ్వర విజయవిలాసము గొప్పది. అదియు నమూల్యమైన లక్షణగ్రంథమేకాని, తన్మూలమున నతని కవితాశక్తిని కొంతవఱకు గనుగొనవచ్చును. అతఁడు మహాసమర్థఁడని యఱమరలేక పల్కవచ్చును. అతని పాండిత్య మద్వితీయము, శాస్త్రవిచారమున కొంతయెగుడు దిగుడు గానవచ్చుచున్నను శైలి మొత్తముమీద సాఫైనదే. పదముల కూర్పునను గర్భ చిత్రకవిత్వ రచనలయందితని నేర్పు మఱియెవ్వరికిని లేదు ..... బళిఃబళిఃయని మెచ్చదగదా యిట్టి యనన్యసామాన్య రచనా కౌశలమును. కాని ఇది యంతయు శతసహస్రావధాన కౌశలమువంటిదిగాని యుత్తమ జాతికవిత్వము కానేరదు.''

ఈ మహాకావ్యమునకు చక్కని విపులవ్యాఖ్యను మహాపండితు లెవరైనను వ్రాయుట దేశోపకారకము. ఈ విధముగానైనను ఈముద్రణమును ప్రకటించుటకు నాకీయవకాశమిచ్చిన ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమీవారికి చాల కృతజ్ఞుడను.

30-11-1976
మదరాసు - 1

వేదము వేంకటరాయశాస్త్రి

అనుబంధము - 3

1. పూండ్లరామకృష్ణయ్య

జననం
1860



మరణం
1904

పూండ్లరామకృష్ణయ్య జన్మస్థలం నెల్లూరు జిల్లాలోని దువ్వూరు. వీరు పాఠశాలలో అప్పర్‌ప్రైమరీ వరకే చదివినారు; స్వయంకృషిచేత సంస్కృతాంధ్రాలలో అఖండపాండిత్యాన్ని సంపాదించిన సాహిత్య ప్రతిభాసంపన్నుడు.

పూండ్లవారు నెల్లూరులో 'అముద్రితగ్రంథ చింతామణి' అనే పేర ఒక మాసపత్రికను తమ సంపాదకత్వాన ప్రారంభించి, 1885 నుండి 1904 వరకు పంతొమ్మిది సంవత్సరాలు నిరంతరాయంగ ప్రచురించినారు. ఈ పత్రికకు వేంకటగిరిరాజా మొదలయినవారు పోషకులుగా, దిగ్దంతులగు పండితప్రకాండులు, మహాకవులు పత్రికకు రచనలు అందించేవారుగ ఉండేవారు. అందువల్ల విద్వల్లోకాన్నీ, ప్రజానీకాన్నీ 'అముద్రితగ్రంథ చింతామణి' పత్రిక విశేషంగా ఆకర్షించేది. ఈ పత్రికకు రచనలు పంపేవారిలో అగ్రగణ్యులు కళాప్రపూర్ణ వేదంవేంకటరాయశాస్త్రిగారు. పూండ్లవారు వేదంగారిపై అపారస్నేహగౌరవాలు కలిగి ఉండేవారు.

హరిశ్చంద్రోపాఖ్యానము, చంద్రాంగదచరిత్ర, వైజయంతీవిలాసము, యాదవరాఘవపాండవీయము, మిత్రవిందాపరిణయము, శ్రీప్రబంధరాజ వేంకటేశ్వరవిజయవిలాసము మొదలయిన తెలుగు మహాకావ్యాలు అముద్రిత గ్రంథచింతామణియందే ప్రప్రథమంగా ప్రచురితాలు.

పూండ్లవారు విద్వత్ ప్రపంచంలో ఒక వాఙ్మయసంస్థలా వర్ధిల్లినారు. వాఙ్మయపరిశోధనకు పునాదులు వేసిన మహనీయులలో వీరొకరు. ప్రాచీన తాళపత్రగ్రంథాలను అన్వేషించి, సంపాదించి, చక్కగా పరిష్కరించి తెలుగు కావ్యాప్రపంచానికి వీరు చేసిన సేవ నిరుపమానమైనది, ప్రశంసనీయమైనది.


వీరు సేకరించిన పుస్తకాలు సుమారు రెండువేల వరకూ ఉండేవి. వాటిలో అధిక పుస్తకాలు నెల్లూరులోని హిందూహైస్కూలుకు విరాళంగా ఇస్తున్నట్లు 1904లో వీరు తమ 'మరణశాసనం'లో వ్రాసినారని విజ్ఞానసర్వస్వం (4వ సంపుటం) తెలుపుతోంది.

చిత్రకవిత్వంలో విశేష పరిశ్రమ చేసిన వీరు గణపవరపు వేంకటకవిగారి 'శ్రీప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము'ను ప్రప్రథమంగా ప్రచురించి, ఆ గ్రంథాన్ని జీవింపజేసినారు. అయితే వీరు సేకరించిన ప్రబంధరాజతాళపత్ర ప్రతులు, ప్రబంధరాజంలోని బంధకవిత్వ చిత్రాలు నేడు అలభ్యాలుగా ఉండటం విచారకరం.

"అల్పకవితల నడచి, ప్రౌఢకవితలనే తలయెత్తునట్లు చేసి, సాహిత్యరంగంలో చెత్తచెదారము పడకుండజూచి, ప్రాక్తన గ్రంథప్రీతి ప్రజలకు పుట్టించిన పూండ్లవారి ఉపకృతి మరువజాలనిది" అని కవిత్వవేదుల ఉవాచ.

* * *

2. వేదంవేంకటరాయశాస్త్రి (జూనియర్)



జననం
21-12-1912

మరణం
20-03-1993

తెలుగు సాహిత్యరంగంలో శ్రీవేదంవేంకటరాయశాస్త్రి పేరు తెలియనివారు ఉండరు. వారు ప్రప్రథమంగ 'కళాప్రపూర్ణ' గ్రహీతలు, మహామహోపాధ్యాయులు. బహుగ్రంథ ప్రణేత. ఆముక్తమాల్యద, శృంగారనైషధ మహాకావ్యాలకు వ్యాఖ్యానం రచించినవారు. వీరి కొడుకు-కోడలు పేర్లు శ్రీవేంకటరమణశాస్త్రి-శ్రీమతి సరస్వతమ్మ. ఈ దంపతుల తనయుడే (జూనియర్) వేదంవేంకటరాయశాస్త్రి.

వేదంవేంకటరాయశాస్త్రి (జూనియర్) తేది 21-12-1912నాడు చెన్నపురిలో జన్మించినారు. వీరు తన పదేళ్లవయసులో తండ్రి వేంకటరమణ శాస్త్రిని, పన్నెండేళ్లవయసులో తాత వేంకటరాయశాస్త్రిని కోల్పోయినాడు. అందువల్ల చిన్నవయసులోనే ఇంటిపెత్తనం వహించవలసివచ్చింది. వీరి చదువు అంతరాయాలతో గడిచింది. ఏది ఏమైనా 1936-1938 సం॥లో బి.ఏ., 1939-1940 సం॥లో ఎం.ఏ. పూర్తిచేసినారు.

మద్రాసు విశ్వవిద్యాలయంలో రీడర్‌గా ఉన్న డా॥ నేలటూరి వేంకటరమణయ్య కుమార్తె నర్మదతో వీరి వివాహం తేది 19-05-1940లో జరిగింది.

వేదంవేంకటరాయశాస్త్రి (జూనియర్) నిరంతరం సాహిత్యవ్యాసంగం కలవారు. వారి హృదయవైశాల్యం అనన్యసామాన్యం; వారి సాహితీసేవా పారమ్యం ప్రశంసనీయం. సాహితీసమరయోధుడు, చిరయశస్కుడు, వేంకటరాయ (జూనియర్) సుధీనిధి.

మద్రాసు విశ్వవిద్యాలయంలో 1940-1942 సంవత్సరాలలో కర్ణాటక కల్యాణ చాళుక్యులను గురించి పరిశోధనచేసి సిద్ధాంతవ్యాసం రచించినారు. కాని పట్టా పొందలేదు. తర్వాత రెండేండ్లు కర్ణాటకలోని 'బెల్గాం' లింగరాజ్ కళాశాలలోను, ఆవల ఒక సంవత్సరం 1944-45లో సేలం (తమిళనాడు) కళాశాలలోను చరిత్రోపన్యాసకులుగా పనిచేసినారు. అయితే ఉద్యోగానికి చరమగీతం పాడినారు.

మద్రాసులో ఆనాడు వావిళ్లవారి, వేదంవారి-ముద్రణాలయాలు బాగా పేరుగాంచినవి. అయితే వేదంవారి ప్రింటింగ్‌ప్రెస్సు నిర్వహణ సరిగాలేక కాలక్రమంలో మూతబడింది.

వేదంవారు (జూనియర్) మదరాసు పుదూరు ద్రావిడ (నూతన) బ్రాహ్మణసంఘానికి స్థాపకాధ్యక్షులు. వీరి సేవలను గుర్తించి ఆ సంఘం వేదం (జూనియర్) వారిని 1991లో ఘనంగ సన్మానించింది. డా॥ బెజవాడ గోపాలరెడ్డిగారు వేదం (జూనియర్) వారిని ఆ సంఘం మహాసభలో ఘనంగా సన్మానించి, పారితోషికాన్ని ప్రదానం చేసినారు.

వేదంవారు అనేక పుస్తకాలు, వ్యాసాలు రచించినారు. వీరు రచించిన 'నన్నెచోడుని కవిత్వము (విమర్శ' గ్రంథానికి ఆం.ప్ర.సా. అకాడమి

పురస్కారం (1958) లభించింది. వీరు తమ తాతగారిని గురించి తెలుగు, ఆంగ్లంలో రచించిన పుస్తకాలను కేంద్రసాహిత్య అకాడమివారు 'భారతీయ సాహిత్యనిర్మాతలు' స్కీంపక్షాన ప్రచురించినారు.

ఆముద్రితగ్రంథచింతామణి అధ్యక్షులు పూండ్లరామకృష్ణయ్యగారంటే వేదంవేంకటరాయశాస్త్రి (సీనియర్)కి చాలా అభిమానం, గౌరవం. అందునేమో! పూండ్లగారు ప్రచురించిన 'శ్రీప్రబంధరాజవేంకటేశ్వర విజయవిలాసము'ను వేదం (జూనియర్) కూడ తనసంపాదకత్వంతో విపుల ఆం.ప్ర.సా.అ. పక్షాన 1977లో ప్రచురింపజేసినారు. వేదం (జూనియర్) వారు చిత్రకవితాప్రియులు కావడం కూడ అందుకొక కారణం కావచ్చు.

వేదంవేంకటరాయశాస్త్రిగారు తేది 20-03-1993లో కీర్తిశేషులు, తెలుగుసాహిత్యరంగంలో అక్షరంగా నిత్యవిరాజితులు.

* * *

అనుబంధము - 4

వ్యాఖ్యానం ఉన్న పద్యాల సూచిక

ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసం సంపూర్ణ కావ్యానికి వ్యాఖానం లేదు. అయితే పూండ్ల రామకృష్ణయ్య గారు ప్రచురించిన (1892) గ్రంథంలో కొన్ని పద్యాలకు వ్యాఖ్య ఉంది. ఆ వ్యాఖ్య పూర్వతాళపత్ర ప్రతుల నుండి గ్రహీతం. కాగా దాసరి లక్ష్మణస్వామి గారు వర్ణనరత్నాకరము అనే పేరున వివిధ కావ్యాలనుంచి వివిధ వర్ణనలకు సంబంధించిన కొన్ని పద్యాలను గ్రహించి సంకలనంగ (1929-1930) ప్రచురించినారు. వర్ణన రత్నాకరాన్ని డా॥ బేతవోలు రామబ్రహ్మం గారు వ్యాఖ్యానంతో 23 సంపుటాలుగ (2012-2016) వెలువరించినారు. వాటిలో ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసంలోని కొన్ని పద్యాలకు టీక/భావం/వివరణ ఇచ్చినారు.

ప్ర.రా.వేం.వి.వి. వ్యాఖ్యల ఆకరాలు కింది సూచికలో ఉన్నాయి.

1) పూర్వకవుల వ్యాఖ్యలు గల పద్యాలు

(పూండ్ల రామకృష్ణయ్య గారు 1892లో ప్రచురించిన ప్రబంధరాజ వేంకటేశ్వర విజయ విలాసంలో వ్యాఖ్య ఉన్న పద్యాల సూచిక)

క్రమ సంఖ్య	1892లో ప్రచురితమైన గ్రంథంలోని పద్యసంఖ్య	ప్రస్తుత గ్రంథంలోని పద్య క్రమసంఖ్య	పద్యారంభం
1.	38 అవ.	39 అవ	సీ. కవనమా భువనమా
2.	1	1	సీ. సింధురచితపాన
3.	12	12	సీ. సురవైరి సోమకాసుర
4.	25	25	ఉ. స్వామితమోపహారి

క్రమ సంఖ్య	1892లో ప్రచురితమైన గ్రంథంలోనిసంఖ్య	ప్రస్తుత గ్రంథంలోని పద్య క్రమసంఖ్య	పద్యారంభం
5.	28	28	చ. కనకనగాధినాయక
6.	32	32	చ. అగమహిమావలోకన
7.	328	341	క. ఈధర చంద్రకగురు
8.	374	387	సీ. భండనజ్యాఖండ
9.	606	624	సీ. రసరసాధిక సంతమసమ
10.	731	752	లయగ్రాహి. మాఘవనకుంద
11.	808-36 గర్భ.	830-36 గర్భ.	క. సారవరహారవారా
12.	808-37	830-37	అనుష్టుప్: సారాసారరసారాసా
13.	808-38 గర్భ.	830-38	క. మారామా సాదయభర
14.	808-39	830-39	క. మేలానాయకబలిరా
15.	826	848	చ. ఘనఖగరాజమా
16.	849	871	క. మానుతఘనౌఘ
17.	851	873	క. శ్రీనకనకనయనధన
18.	852	874	అనుష్టుప్:రావదే ప్రోవమాధారా
19.	857	879	విద్యున్మాల: వీరోదారా
20.	558	880	పంచచామర: సతీపతీ
21.	859	881	క. సారకరధీరవరదా
22.	870	892	స్రగ్ధర: రామారక్షో
23.	870/1	893/1	విద్యున్మాల: రామారక్షో
24.	872	894	తురగవల్గరగడ:రామరామవారి
25.	874	896	క. స్థిరసత్వా
26.	877	899	దిరగదగతి రగడ: భవిభువి
27.	878	900	సీ. రారార రార

2) వర్ణనరత్నాకరంలో గ్రహించిన ప్ర.రా.వేం.వి.విలాసం పద్యాలకు ఆచార్య బేతవేలువారు వెలువరినిచిన వ్యాఖ్యాన సూచిక

క్రమ సంఖ్య	ప్రస్తుత ప్రతి ప్ర.రా.వే.వి.వి. పద్యక్రమసంఖ్య	వర్ణనరత్నాకరం సంపుటం-పద్యం	పద్యారంభం
1.	1	1-46	సీ. సిందురచితపాన
2.	62-4	1-47	సీ. రసరసాధిక
3.	58	3-110	మ. అపరాహ్ణంబను
4.	-	3-175	తే. రాజు సనుదెంచునని (లభిస్తున్న ప్ర.రా.వేం.వి.వి. ప్రతులలో ఈ పద్యం లేదు)
5.	500	5-96	మ. అవురా వాతెఱతేట
6.	20	5-99	సీ. సారవత్పారవోజ్జ్వల
7.	702	5-101	శా. బంధుద్వేషదవాగ్ని
8.	703	5-102	సీ. ఉత్తముండురుతత్త్వ
9.	393	5-108	శా. వేదోద్ధారక
10.	394	5-105	మ. కరిసంరక్షణ కామపాల
11.	844	5-107	చ. నరసఖ నవ్యరూప* (*పాఠభేదం)
12.	782	6-199	సీ. మునుక్షేమకారియాడిన
13.	125	7-225	ఉ. ఆభువనాప్తుఁడద్రిపయి
14.	83	12-92	సీ. కంబము కొణిదెలాగను
15.	84	12-93	తే. కడఁగి దిశలు ప్రతిధ్వనుల్
16.	86	12-95	క. భాయీ యిదెయొక నుడిలో

క్రమ సంఖ్య	ప్రస్తుత ప్రతి ప్ర.రా.వే.వి.వి. పద్యక్రమసంఖ్య	వర్ణనరత్నాకరం సంపుటం-పద్యం	పద్యారంభం
17.	87	12-96	సీ. అత్తఱిఁగలఁబడి బిత్తరులను
18.	88	12-97	ఉ. కొక్కెసచే బిగింప
19.	89	12-98	సీ. వడిగకర్లమునకు
20.	303	13-49	సీ. ఎదఁదమ్మి లేమొగ్గ లెనసి
21.	80	17-79	సీ. అలమేలుమంగా మనో - బ్జభృంగ
22.	875	22-326	క. మరకతమణిమయ
23.	876	22-327	క. శ్రీమీవెంటన్గూడుక
24.	883	22-332	శా. సత్యాకల్పకప్రస్ఫుటా
25.	884	22-329	చ. కరవరదానశూర
26.	233	22-344	క. లోలాళలాలలీలా
27.	232	22-350	క. ననునెమ్మనమున నమ్మన
28.	76	22-362	సీ. నఖలసురదనుజనకర మదత
29.	401	22-363	సీ. శ్రీమత్కటాక్ష రక్షత
30.	386	22-367	సీ. ఘనకీర్తిజిత శరత్
31.	61	22-370	క. వలసిన మేపులుగొని
32.	47	22-372	సీ. ఔరుగంధపు మెట్టుదారిఁ
33.	41	22-374	క. వనము నిఖిలజన
34.	322	22-377	క. చిందమ్ముల చందమ్ముల
35.	240	22-381	క. కలకంఠము కరపులుగును (పాఠభేదం-కరెపులుగు)

క్రమ సంఖ్య	ప్రస్తుత ప్రతి ప్ర.రా.వే.వి.వి. పద్యక్రమసంఖ్య	వర్ణనరత్నాకరం సంపుటం-పద్యం	పద్యారంభం
36.	50	22-381	క. నకనకని నడుమునక్కులు
37.	361	22-396	క. పక్షీశ్వర తుఖ్కార!
38.	465	22-397	క. అనిసంశయంబుతోఁదన
39.	-	22-398	క. మిత్రునితేజము విశ్వామిత్రుని (లభిస్తున్న ప్ర.రా.వేం.వి.వి. ప్రతులలో ఈ పద్యం లేదు)
40.	799	22-399	క. నేతును మంత్రములందఱ
41.	225	22-404	సీ. గుడుసవాల్మబ్బు ఱాపిడుగు
42.	403	22-405	సీ. శ్రీముఖప్రభవ సుస్మేరాభ
43.	900	22-406	సీ. రారార! రారర! రూరూరి! రేరార!
44.	32 అవ.	22-407	సీ. పద్మాప్త విద్రుమప్రభఁ గరుణఁగని
45.	841	22-413	సీ. కలిగెఁగా యిపుడబ్జదళ గళన్మకరంద

గమనిక : వర్ణన రత్నాకరంలోని 1,3,5,6,7,12,13,17,22 = మొత్తం 9 సంపుటాలలో మాత్రమే ప్ర.రా.వేం.వి.విలాసంలోని పద్యాలు ఉన్నాయి.

3. డా॥ ఏల్చూరి మురళీధరరావు గారు తమ వ్యాసాలలో వ్యాఖ్యానించిన ప్ర.రా.వేం.వి.వి.లోని పద్యాలసూచిక

క్రమ సంఖ్య	వ్యాసం పేరు	వ్యాసం ప్రచురించిన పత్రిక – కాలం	వ్యాఖ్యానించిన పద్యం– ప్ర.రా.వేం.వి.వి.లో పద్యసంఖ్య
1.	గణపవరపు వేంకటకవి శబ్దార్థచిత్రాలు కొన్ని	ఈ మాట అంతర్జాల పత్రిక మే–2014	సీ. ణాయమాణాస్సిణీ (876 పూ.ము) 898
2.	”	” ” ”	క. భువనజఠరు (360పూ.ము) 364
3.	”	” ” ”	సీ. వనితవేనలి (424 పూ.ము.) 438
4.	”	” ” ”	సీ. అలనృసింహుని యుద్ధి (6 పూ.ము) 6
5.	”	” ” ”	క. ఈధర (323 పూ.ము) 341

* * *

అనుబంధము - 5

ఛందస్సూచిక

(ఈ సూచికలో సంస్కృత, తెలుగు పద్యాలేగాక గేయ, వచనాలు కూడ ఉన్నవి)

శ్రీ ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసంలోని పద్యాది రచనలు ప్రధానంగా నాలుగు విభాగాలుగ వర్గీకరించవచ్చు. అవి I సంస్కృతచ్ఛందాలు, II దేశిచ్ఛందాలు, III గేయరచనలు, IV వచనాలు. వీటిలో మళ్లీ ఉపవర్గాలు ఉన్నాయి. అవి – I సంస్కృతచ్ఛందాలు : 1 సామాన్య వృత్తాలు, 2 విశేష వృత్తాలు, 3 ఉద్ధురమాలావృత్తాలు. II దేశిచ్ఛందాలు : 1 జాతులు, ఉపజాతులు, III గేయరచనలు, IV వచనాలు. ఉపవర్గాలలోను భేదాలు ఉన్నాయి. అవి ఆయా శీర్షికల దగ్గర ఉంటాయి.

ఇక ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసంలోని పద్యాదుల పేర్లు కింది పట్టికలో ఉన్నాయి. (గమనిక : పద్యం పేరు పక్కన గ. ఉంటే అది మరొక పద్యంలో గర్భితమైన పద్యమని సూచన)

I.1. సంస్కృతచ్ఛందాలు : సామాన్య వృత్తసూచిక

క్రమసంఖ్య	వృత్తం పేరు	మొత్తం	విశేషాలు
1	ఉత్పలమాలావృత్తం	67	
2	చంపకమాలావృత్తం	61	
3	శార్దూలవిక్రీడిత వృత్తం	19	
4	మత్తేభవిక్రీడిత వృత్తం	35	
	మొత్తం	182	

I.2. సంస్కృత విశేషవృత్త సూచిక			
క్రమసంఖ్య	వృత్తం పేరు	మొత్తం	విశేషాలు
1	అనుష్టుప్.గ.	1	
2	ఉత్సాహవృత్తం	1	సుగంధి
3	కవిరాజ విరాజితం	1	
4	డిండిమవృత్తం.గ.	1	
5	నవాక్షరపాదసమవృత్తం.గ.	1	
6	పంచచామరవృత్తం	4	1 త్రిశూలబంధం
7	ప్రమితాక్షర వృత్తం.గ.	2	
8	భాస్కరవిలసిత వృత్తం	1	
9	భుజంగప్రయాతవృత్తం.గ.	2	
10	మణిగణనికర వృత్తం.గ.	3	
11	మణిప్రవాళానుష్టుప్.గ.	1	
12	మత్తకోకిల వృత్తం	2	వీటిలో ఒకటి.గ.
13	మదనవిలసిత వృత్తం	1	
14	మానినీ వృత్తం	1	
15	మాలినీ వృత్తం	1	
16	వంశస్థ వృత్తం	1	
17	వనమయూర వృత్తం	1	
18	విద్యున్మాలా వృత్తం	2	రెండింటిలో ఒకటి.గ
19	శ్లోకం.గ.	1	అతిజగతి జాతం
20	శ్లోకం.గ.	1	శక్వరీజాతం
21	షడక్షర సమవృత్తం.గ.	1	

క్రమసంఖ్య	వృత్తం పేరు	మొత్తం	విశేషాలు
22	సమవృత్తం.గ.	1	
23	సరసిజవృత్తం	1	
24	స్రగ్ధరావృత్తం	1	
25	స్రగ్విణీవృత్తం	3	
	మొత్తం	35	

I.3. ఉద్ధురమాలా వృత్త సూచిక			
క్రమసంఖ్య	వృత్తం పేరు	మొత్తం	విశేషాలు
1	దండకం		
	అర్ణన దండకం	1	
	చండవృత్తిదండకం.గ.	1	
	చండవృత్తిదండకం.గ.	1	
	దండకం.గ.	1	
2	లయగ్రాహి	3	
3	లయవిభాతి	1	
	మొత్తం	8	

II. దేశిచ్ఛందాలు : 1 జాతులు - సూచిక			
క్రమసంఖ్య	వృత్తం పేరు	మొత్తం	విశేషాలు
1	కందం	348	
2	చౌపదులు	3	మూడుచోట్ల ఉన్నవి
3	వితాలచౌపది	1	
4	కర్ణాట చౌపది	1	
5	ద్విపద.గ.	3	
6	రగడలు :		
	1 తురగవల్గనరగడ.గ.	3	వీటిలో ఒకటి శృంఖలితవచన రగడ
	2 మనురగతి రగడ	1	
	3 హరిగతి రగడ	1	
	4 ద్విరదగతి రగడ	1	
	5 వృషభగతి రగడ	1	
	మొత్తం	364	

II. దేశిచ్ఛందాలు : 2 ఉపజాతులు - సూచిక			
క్రమసంఖ్య	వృత్తం పేరు	మొత్తం	విశేషాలు
1	ఆటవెలఁది	17	
2	తేటగీతి	101	
3	మంజరి.గ.	2	
4	సీసం	276	వీటిలో ఒకటి ఉత్సాహ మీద గీతపద్యం ఉన్న విషమ సీసం
	మొత్తం	396	

III. గేయచ్ఛందస్సు			
క్రమసంఖ్య	వృత్తం పేరు	మొత్తం	విశేషాలు
1	అర్ధచంద్రిక	1	
2	అష్టకం	1	
3	ఆహిరీరాగదరువు	1	
4	ఉత్కళికార్ధం	1	ఈ శీర్షికలో పేర్కొన
5	ఏల	1	22 గేయాలు కూడ
6	కన్నడరాగ సాంగత్య దరువు పదం	1	ప్రబంధరాజంలోని 830వ సీసపద్య
7	కాంభోదిరాగ సమపద దరువు	1	గర్భితంగా ఉన్నవి
8	కొఱవంజిదళ రేగుప్తి రాగ సమపద దరువు	1	
9	జంపె	1	

క్రమసంఖ్య	వృత్తం పేరు	మొత్తం	విశేషాలు
10	తురగం వృత్తం	1	
11	త్రిపుటరేకులు	1	
12	ధవళు	1	
13	బహువిధతాళవృత్తం	1	
14	బిళహరిరాగసమపదదరువు	1	
15	ముఖారిరాగ దరువు	1	
16	లాలి	1	
17	శోభాన	1	
18	సంబుద్ధి కళికార్థం	1	
19	సమతాడిండిమతాళవృత్తం	1	
20	సావేరిరాగైకతాళ దరువు	1	
21	సువ్వాల	1	
22	హారతి/నారాత్రికం	1	
	మొత్తం	22	

IV వచనాలు

క్రమసంఖ్య	గేయం పేరు	మొత్తం	విశేషం
1	గద్య	1	కైవారగద్య
2	చూర్ణిక	1	
3	వచనాలు	53	లఘు+అలఘువులు
	మొత్తం	55	

సామాన్య వృత్తాలు 182+విశేష వృత్తాలు 35+ఉద్ధురమాలా వృత్తాలు 8+ జాతులు 364+ఉపజాతులు 396+గేయాలు 22+వచనాలు 55= మొత్తం 1067 (ఇది గర్భిత పద్యాలతో కలిపి)

అనుబంధము - 6

గణపవరపు వేంకటకవి రచనలు –

వేంకటకవి సాహితీవ్యాసంగం గొప్పది. వారు ఇరవై అవధానాలు చేసినారు. ఆశు, మధుర, చిత్ర, విస్తారం అనే చతుర్విధ కవిత్వాలను రచించినారు. బహుగ్రంథాలనూ రచించినారు. ఇవన్నిటికీ ప్ర.వే.వి.వి. అవ 43వ పద్యం మొదలయినవి ఆధారం. వారి రచనల్లో తెలియవచ్చిన వాటిని సంక్షిప్త వివరాలతో కింద పొందుపరచడమైనది –

1. **తారావళి :** వేంకటకవి తన పన్నెండవ ఏట ఈ రచన చేసినాడు (ప్ర.వేం.వి.వి. అవ–7వ పద్యం). అయితే ఈ రచన అలభ్యం.
2. **యమక శతకము :** వేంకటకవి తన పదహారవ ఏట ఈ రచన చేసినవుంటాడు. (ప్ర.వేం.వి.వి. అవ–27వ పద్యం) అయితే ఈ శతకం అలభ్యం.*
3. **శృంగారమంజరి :** గణపవరం వారు తన ఇరువదియవ యేట ఈ రచనను చేసినాడు (ప్ర.వేం.వి.వి. అవ–27 పద్యం) అయితే ఈ రచన అలభ్యం.

---

* పూండ్ల రామకృష్ణయ్య 1892లో ప్రచురించిన ప్ర.వేం.వి.వి.లోని అవతారిక 26వ పద్యంలో 'మొనయునేటనె యమశతకమొనర్చి' అని అచ్చుతప్పుగా ఉంది. అదే అచ్చుతప్పును వేదం వేంకటరాయశాస్త్రి 1977 ముద్రితప్రతిలో యథాతథంగ గ్రహించినారు. తిరుపతి – ప్రాచ్యలిఖిత గ్రంథాలయంలోని తాళపత్ర ప్రతిలోను, మద్రాసు – అడయార్ గ్రంథాలయం తాళపత్ర ప్రతిలోను, మద్రాసు – ప్రాచ్యలిఖిత గ్రంథాలయంలోని కాగిత లిఖిత ప్రతిలోను 'మొనయునేట యమకశతకమ్మొనర్చి కౌశలముగన్న' – 27వ పద్యంలో యమకశతకమని ఉంది. కందుకూరివారు తమ కవుల చరిత్రలోనూ పూండ్లవారి ప్రతిని అనుసరించి 'యవశతకము' అని పేర్కొన్నారు. ఈ విషయాన్ని వంగూరి సుబ్బారావు పంతులుగారు తమ 'శతక' కవుల చరిత్రములో గణపవరము వేంకటకవిని గురించి చెప్పినప్పుడు 'ఇతని యమకశతక'మునిదివఱకుఁ గవుల చరిత్రమున 'యమశతక' మని రది పొరబాటు' అని (265వ పుట – 1957 ముద్రిత ప్రతి) చెప్పినారు.

4. **ఉదాహరణము :** వేంకటకవి తన 'ఇరువదియవ' ఏట ఈ రచనను చేసినాడు (ప్ర.వేం.వి.వి. అవ–27వ పద్యం) అయితే ఈ రచన అలభ్యం.

5. **కృష్ణమల్లకథ చతుర్భద్ర[+] :** వేంకటకవి తన 'ఇరువదియవ' ఏట ఈ రచనను చేసినాడు (ప్ర.వేం.వి.వి. అవ–27వ పద్యం).

6. **బాలరామాయణము ద్విపద :** గణపవరం వారు ఈ రచన చేసినట్లు తెలియవస్తోంది (ప్ర.వేం.వి.వి. అవ–27వ పద్యం). నేడు ఈ రచన అలభ్యం.

7. **బహువిధ చాటువులు :** గణపవరం వారి చాటువులు నేడు అలభ్యం. అయితే వారు బహువిధ చాటువులు చెప్పినట్లు ప్ర.వేం.వి.వి. అవ–27వ పద్యంలో ఉంది.

8. **శ్రీ ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసము :** లభ్యం, ప్రస్తుత గ్రంథమే.

9. **లింగానుశాసనము :** గణపవరంవారు ఈ రచన చేసినట్లు ప్ర.వేం.వి.వి. అవ–35వ పద్యం తెలుపుతోంది. అయితే ఈ రచన నేడు అలభ్యం.[#]

+ ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తి 'తెలుగు సాహిత్యచరిత్ర' పంచమభాగములో గణపవరమువారి కృతులను తెలుపుతూ 5వ క్రమసంఖ్యగా కృష్ణమల్ల కథ, 6వ క్రమసంఖ్యగా చతుర్భద్ర పేర్కొనబడింది. దీనినిబట్టి ఈ రెండు వేరు వేరు రచనలని కొర్లపాటివారి అభిప్రాయం.

ప్ర.వేం.వి.వి. అవ–35వ పద్యంలో మూడవపాదం 1892, 1977 ముద్రిత ప్రతులలో "జేరి తెనుగుగుబ్బంబు జేసితేర" అని ఛందోభంగంతో ముద్రితం. "జేర్చి తెనుఁగుగ గబ్బంబుజేసితౌర!" అనేది సరైన పాఠం.

10. **ప్రతాపరుద్రీయము :** ఈ రచనకు ఆంధ్రప్రతాపరుద్రీయము అనికూడ వ్యవహారం. గణపవరం వారు ఈ రచన చేసినట్లు ప్ర.వేం.వి.వి. అవ–36వ పద్యం స్పష్టీకరిస్తుంది. అయితే ఈ గ్రంథం అలభ్యం.

11. **తెలుగు రసమంజరి :** వేంకటకవి ఈ రచనను చేసినట్లు ప్ర.వేం.వి.వి. అవ–37వ పద్యంవల్ల తెలియవస్తోంది; అయితే గ్రంథం అలభ్యం.

12. **అభినవాంధ్ర నిఘంటువు :** గణపవరం వారు ఈ నిఘంటువును ప్ర.వేం.వి.వి. అవ–38వ పద్యంలో 'అభినవాంధ్రనిఘంటు' అనీ, ఈ నిఘంటువు చివరన గల గద్యలో 'ఆంధ్ర నిఘంటువు' అనీ పేర్కొన్నారు. అయితే 'వేంకటేశ' అనే మకుటంగల ఈ ఆంధ్రనిఘంటువుకు వేంకటేశాంధ్రము అని వ్యవహారరూఢమైంది. ఈ రచనలో మొత్తం 131 పద్యాలు ఉన్నాయి. మొదటి మూడు పద్యాలు అవతారికాపద్యాలు. కాగా మిగత 128 పద్యాలు నిఘంటువు. ఈ నిఘంటువు అమరకోశ నిర్మాణపద్ధతిని అనుసరించి రచితం. నిఘంటువు ఐదు సర్గలుగా విభజితం. నిఘంటువులోని సర్గలు, వాటిలోని పద్యాల సంఖ్య –

1. దేవవర్గువు – 22 పద్యాలు
2. మానవవర్గువు – 53 పద్యాలు
3. స్థావరవర్గువు – 13 పద్యాలు
4. తిర్యక్‌వర్గువు – 13 పద్యాలు
5. నానార్థవర్గువు – 27 పద్యాలు

ఐదు వర్గాలలో – 128 పద్యాలు

ఈ నిఘంటువు లిఖితప్రతులు తిరుపతిలోని ప్రాచ్యలిఖిత గ్రంథాలయంలో, కాకినాడ – సాహిత్య పరిషత్తు గ్రంథాలయంలో ఉన్నాయి.

'శ్రీవేంకటేశాంధ్రము' అనే పేరుతో ఈ నిఘంటు ప్రప్రథమంగా ..... లో ..... ఆ తర్వాత 1933లో వావిళ్ల – ముద్రాసువారు ముద్రించినారు.

ఈ నిఘంటువును గురించి 1. "తెలుగు నిఘంటువు – ఒక అధ్యయనము" అనే సిద్ధాంత గ్రంథంలో గ్రంథకర్త డా॥ పి.ఉషారాణి (పుటలు 138–148) 11 పుటలలో చేసింది. ఈ సిద్ధాంత గ్రంథం .... లో ముద్రితం.

'రత్నమాలిక' అనే పేరుతో 1996లో ప్రచురితమైన నిఘంటు విజ్ఞాన సరస్వతి విశేష సంచిక (86వ పుట)లో శ్రీ వేంకటేశాంధ్రాన్ని గురించి సంక్షిప్త సమీక్ష ఉంది.

13. ఆంధ్రకౌముది[+] : 'గణపవరంవారు' కౌముదికెన యాంధ్రకౌముదియును" అని ప్ర.వేం.వి.వి. అవ–38వ పద్యంలో ఈ గ్రంథనామం పేర్కొన్నారు. ఈ వ్యాకరణగ్రంథాన్ని సంస్కృత సిద్ధాంతకౌముదిలోని సిద్ధాంతాలను తెలుగుకు అనుగుణంగా మలచి, పూర్వాంధ్ర వైయాకరణులు విడిచిన లక్షణవిశేషాలను విపులంగ వివరినిచి రచించినారు గణపవరంవారు. వర్ణసమామ్నాయం, తత్సమాది భాషావిభాగం, అజంత హలంత శబ్ద స్వరూపాలు, కారక, సమాస, కృత్తద్ధిత, తిజంత వాచకరీతులు మొదలయిన సామాన్య వ్యాకరణాంశాలేగాక సతిసప్తమి, షడ్విధకారణాలలో త్రయోవింశతి విధాలు, ఆరుసమాసాలలో పంచవింశతి రీతులు, దశలకారాలు, నామధాతువు ప్రక్రియ మొదలయినవి సంస్కృత వ్యాకరణాలనుసారిగా లక్షణాలు ఈ రచనలో ఉండడం విశేషం.

+ ఈ పేరుతో రెండు రచనలు ఉన్నవి. రెండవది మండ లక్ష్మీనృసింహ కవిది.

ఈ వ్యాకరణ గ్రంథం వేయి చరణాల సీసమాలికలో విరచితం. ఆంధ్రసాహిత్య పరిషత్తు కాకినాడ గ్రంథాలయంలోని తాళపత్ర ప్రతుల ఆధారంగా ఈ రచన పరిషత్ పత్రికలో ప్రచురితమై ఆ తర్వాత 1935లో ప్రత్యేక పుస్తకంగా ప్రచురితం. ఈ ప్రచురణకు కొత్తపల్లి సూర్యారావు "గ్రంథప్రశంస"ను రచించినారు.

ఈ గ్రంథాత గద్యకుముందు పంచచామరవృత్తంలో త్రిశూలబంధం రచితం.

ఈ గ్రంథాన్ని గురించి ఆచార్య అమరేశం రాజేశ్వరశర్మ "ఆంధ్రవ్యాకరణ వికాసము" అనే తమ సిద్ధాంత గ్రంథంలో 41 పుటల విపుల సమీక్ష చేసినారు.

ప్రొ॥ జి.లలిత రచించిన "తెలుగు వ్యాకరణముల చరిత్ర" (పుట 132–133)లో సంక్షిప్త సమీక్ష ఉంది.

14. ఆంధ్ర ప్రయోగరత్నాకరము : ఈ గ్రంథాన్ని గణపవరంవారు రచించినట్లు ప్ర.వేం.వి.వి. అవ–38వ పద్యంలో ఉంది. ఈ గ్రంథం లభ్యం, అయితే అముద్రితం. దీన్ని లిఖితప్రతులు తంజావూరు సరస్వతి మహలునందు ఉన్నాయి. నె: డి.695, డి.1000కి. తిరుపతి ప్రాచ్యలిఖిత గ్రంథాలయంలో కూడ దీని లిఖితప్రతి ఉంది. (7284)

15. రేఫ అకారనిర్ణయ పద్ధతి : ప్ర.వేం.వి.వి. అవ–38వ పద్యంలో వేంకటకవి కృతులనామ ప్రస్తావనలు ఉన్నాయి. వాటిలో "నిఖిలరేఫ అకారనిర్ణయ పద్ధతి" అని ఉంది. రేఫ అకారనిర్ణయ పద్ధతికి "రేఫనిర్ణయతారావళి" అనే పేరుకూడ ఉన్నట్లు తెలుస్తోంది. దీని అసమగ్ర లిఖిత ప్రతి ఒకటి ఆంధ్ర సాహిత్య పరిషత్పుస్తక భాండాగారం – కాకినాడలో ఉంది; నెం.133. దీనిలోని ప్రారంభ పద్యం –

సీ. శ్రీకరముగఁబూర్వ కృతుల రేఫఱకార, ములకు నిర్ణయరీతి తెలివిడిగను
దెలిపెదఁ దద్భవముల దేశ్యములగ్రియా, పదముల కడపటి వర్ణములు బ
హ్రవ్రీహి లివియెల్లనొప్పునురేఫలై, కడమ అకారముల్‌గా దనర్చుఁ
గావున రెంటికిఁగల పెళ్లకారాది, తారావళి యొనర్చి దానివరుస

తే. నాదిమ కవీశ్వరులయుదా హరణలెల్ల, వ్రాసికవులకునుపకృతి చేసినాఁడ
పరమహంస పాల్‌నీళ్లు నేఱ్ఱరచినటులఁ, బంకజాతాప్తనీకాశ! వేంకటేశ!!

16. షట్ప్రత్యయముల ప్రస్తారసరళి : ఈ రచనను గణపవరం వారు చేసినట్లు ప్ర.వేం.వి.వి. అవ-38వ పద్యంవల్ల తెలియవస్తోంది, ఇది అలభ్యం.

17. ఇర్వదాఱు ఛందముల వచనము : గణపవరం వారు ఈ రచన చేసినట్లు ప్ర.వేం.వి.వి. అవ-38వ పద్యంవల్ల తెలియవస్తోంది. అయితే ఈ రచన అలభ్యం.

18. అలంకారసారము : గణపవరంవారు ఈ రచన చేసినట్లు ప్ర.వేం.వి.వి. అవ-38వ పద్యంవల్ల తెలియవస్తోంది. అయితే గ్రంథం అలభ్యం.

19. ద్విరూపకోశము : శ్రీహర్షుడు సంస్కృతంలో ద్విరూపకోశాన్ని రచించినాడు. దానివలె తెలుగులో కూడ వేంకటకవి ద్విరూపకోశ రచన చేసినారు. ఈ గ్రంథం లభ్యం, దీని తాళపత్రప్రతి తిరుపతి-ప్రాచ్యలిఖిత గ్రంథాలయంలో ఉంది, ఆర్: 134. అయితే ఈ గ్రంథం అముద్రితం.

ఈ ద్విరూపకోశమును గురించి డా।। పి.ఉషారాణి తమ సిద్ధాంతగ్రంథం "తెలుగు నిఘంటువులు - ఒక అధ్యయనంలో (148-151) నాలుగు పుటల సమీక్ష చేసినారు. మన తెలుగు నిఘంటు చరిత్రలో గల ఏకైక ద్విరూపకోశం అముద్రితంగా ఉండడం శోచనీయం అనికూడ ఆమె తన సమీక్షలో పేర్కొన్నారు.

20. కల్పిత కల్పలత : గణపవరంవారు చిత్రకవితావిలసితమైన వృత్త చతుష్టయంతో 'కల్పిత కల్పవల్లి' అనే రచనను చేసినట్లు ప్ర.వేం.వి.వి. అవ-47వ పద్యంవల్ల తెలియవస్తోంది. అయితే ఈ రచన నేడు అలభ్యం.

21. వసంత తిలకభాణము : ఈ గ్రంథాన్ని తెనిగించినట్లు గణపవరం వారు ప్ర.వేం.వి.వి. అవ-48వ పద్యంలో పేర్కొన్నారు. అయితే ఈ గ్రంథం అలభ్యం.

22. కఠినప్రాస శతకము : ఈ శతకాన్ని వేంకటకవి రచించినట్లు ప్ర.వేం.వి.వి. అవ-49వ పద్యంలో ఉంది. ఈ శతకం కూడ అలభ్యం.

23. యతిరాజు ద్విపద : గణపవరపు వేంకటకవి చేసినట్లు ప్ర.వేం.వి.వి. అవ-51వ పద్యం వల్ల తెలుస్తోంది. అయితే ఈ రచన అలభ్యం.

24. రమణద్విపద : గణపవరం వారు ఈ రచన చేసినట్లు ప్ర.వేం.వి.వి. అవ-51వ పద్యంలో ఉంది. అయితే ఈ రచన అలభ్యం.

25. బిరుదు గద్య : గణపవరం వారు ఈ రచన చేసినట్లు ప్ర.వేం.వి.వి. అవ-51వ పద్యంలో ఉంది. ఈ రచన అలభ్యం.*

26. జాంబవతీవిలాసము : గణపవరం వారు దీనిని చిత్రకావ్యంగా రచించినట్లు ప్ర.వేం.వి.వి. అవ-52వ పద్యంలో ఉంది. ఈ రచన అలభ్యం.

27. విద్యావతీదండకము : ఈ దండకానికి చండవిద్యావతీ దండకం అనికూడ వ్యవహారం. ప్ర.వేం.వి.వి. అవ-52వ పద్యంలో ఈ దండక ప్రస్తావన ఉంది. విద్యావతి-ముద్దళగిరి నాయకులను గురించిన శృంగార దండకం ఇది. ముద్దళగిరి నాయకుడు మధురను పాలించిన చొక్కనాథ నాయకునికి సవతి తమ్ముడు. ఇతడు క్రీ.శ. 1674

ప్రాంతంలో తంజావూరును పాలించినాడు. బమ్మెర పోతన రచించిన భోగినీదండకం వలె ఇతివృత్తం రచన విద్యావతీ దండకంలో గోచరిస్తుంది. మద్రాసు – ఓరియంటల్ లైబ్రరీవారి బులెటిన్ (1948లో) ఈ దండకం ప్రచురితం (Vol.I, No.1, పుటలు 88–102); దండకాన్ని బులెటిన్‌లో ప్రకటించినవారు నిడుదవేలు వేంకటరావు. ఇది 360 పాదాలుగల పెద్ద దండకం. దండకవాఙ్మయాన్ని గురించిన వ్యాసాలలో ఈ దండకప్రస్తావనలు ఉన్నాయి.

28. చక్రవాళ తారావళి : ఈ రచన ప్రస్తావన ప్ర.వేం.వి.వి. అవ–52వ పద్యంలో ఈ కృతి ప్రస్తావన ఉంది. అయితే ఈ రచన అలభ్యం.

29. అఖిల పురాణసారము : ఈ రచన గణపవరంవారు చేసినట్లు ప్ర.వేం.వి.వి. అవ–52వ పద్యం వల్ల తెలియవస్తోంది. అయితే ఈ గ్రంథం అలభ్యం.

30. పెద్దళగిరి విజయము : తంజావూరును క్రీ.శ. 1674లో పాలించిన పెద్దళగిరి ప్రభువుకు ముద్దళగిరి అనికూడ వ్యవహారం. గ.వేంకటకవి రచించిన విద్యావతీదండకంలోని నాయకుడు ముద్దళగిరి / పెద్దళగిరి ప్రభువే. పెద్దళగిరిపై మహారాష్ట్ర ప్రభువు ఏకోజీ దండెత్తగా, అతనిని ఓడించినాడు. పెద్దళగిరి విజయాన్ని పొగడుతూ గణపవరపు వేంకటకవి 'పెద్దళగిరి విజయము / పెద్దళ్గిరి విజయము' ను గ. వేంకటకవి రచించినాడని పరిశోధ పండితులు సముచితమైన ఉపపత్తులతో నిర్ణయించినారు.* పెద్దళ్గిరి విజయము నాలుగు

* "గణపవరపు వేంకటకవి కృతులు – పరిశీలన"లో పెద్దళగిరి విజయము శీర్షికలోని కర్తృతము ఉపశీర్షిక. కర్త ఆచార్య టి.యస్. గిరిప్రకాష్ గ్రంథం 2018లో ప్రచురితం.

మాలికలుగా విరచితం. ఆ మాలికలు ఉత్పలమాలావృత్తంలో విరచితం. తంజావూరు కోటకు ఉండే నాలుగు దిక్కులలో ఒక్కొక ద్వారం దగ్గర ఒక్కొక మాలికను వ్రాసినారు. తూర్పు ద్వాదం దగ్గరి మాలిక 'ట' ప్రాసతో 74 చరణాలుగ రచితం, పడమరదిక్కు ద్వారం దగ్గరి మాలిక 69 చరణాలు 'స' ప్రాసతో రచితం. ఉత్తరం దిక్కు ద్వారం దగ్గర ఉండే మాలిక 162 పాదాలు 'ల' ప్రాసతో రచితం. కాగా దక్షిణదిక్కు ద్వారం దగ్గర ఉండే మాలిక 119 చరణాలు 'ర' ప్రాసతో రచితం. నాలుగు ద్వారాలదంగర ఉండే ఉత్పలమాలికల చరణాల మొత్తం సంఖ్య 424. ఈ మాలికల కాగితపు లిఖితప్రతి శ్రీ వేంకటేశ్వర ప్రాచ్యలిఖిత గ్రంథాలయంలో ఉంది. (R126).

మద్రాసు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారం వారు పెద్దళగిరి విజయమును తమ బులెటిన్ 5 సంపుటం 2వ సంచికలో 51–63 పుటలలో 1952వ సం॥ ప్రచురించినారు. 'పెద్దళగిరి విజయము' ను గురించి ఆచార్య తిమ్మావజ్ఝల కోదండరామయ్య ఒక పరిశోధనావ్యాసాన్ని రచించినారు. నిడుదవోలువారు, నేలటూరివారు కూడా ఈ వ్యాసాన్ని గురించి తమ రచనలలో తెలిపినారు. నిడుదవోలువారు, గిరిప్రకాష్‌గారు తమ వ్యాసాలలో ఈ రచన గ.వేంకటకవిదని సోపపత్తికంగా తెలిపినారు.

కొందరు పండిత పరిశోధకులు (1. పూండ్ల రామకృష్ణయ్య – స్వీయ ప్రచురిత ప్ర.వేం.వి.వి. పీఠిక, 2.నేలటూరి వేంకటరమణయ్య – దాక్షిణాత్యాంధ్ర సాహిత్యము, 3. ఆరుద్ర – సమగ్రాంధ్ర సాహిత్యం) గణపవరం వారి రచనల సూచికలలో 'పరమభాగవత చరిత్ర' ను కూడ పేర్కొన్నారు. అయితే పరమభాగవత చరిత్రకర్త వేంకటకవి గారి తండ్రియగు అప్పయమంత్రిది. ఈ విషయం వేంకటకవి ప్ర.వేం.వి.వి. అవతారిక 43వ పద్యంలో –

"సీ. శోభితరామాయణోభయ పరమ భా
గవత చరిత్ర ముఖప్రబంధ
బంధుర రచనానుబంధ నందవరాన్య
యాబ్ధిచంద్రాయమానప్పనార్య
..... ,

అని 'పరమభాగవత చరిత్ర' తన తండ్రి అప్పనార్యుడు రచించినట్లు తెలిపినాడు. ఇదేగాక గ.వేంకటకవి ఆంధ్రప్రయోగరత్నాకరంలో అప్పన సంతరించిన పరమభాగవత చరిత్ర నుంచి లక్ష్యాలుగా నాలుగు పద్యాలు ఉదాహృతం. కనుక 'పరమభాగవత చరిత్ర' గ.వేంకటకవి రచన కాదు. ఈ విషయాన్ని ఆచార్య టి.యస్. గిరిప్రసాద్ తమ సిద్ధాంతగ్రంథంలో (పు.27లో) స్పష్టీకరించినారు.

పూండ్ల రామకృష్ణయ్యగారు ప్ర.వేం.వి.వి. పీఠిక (1892 ప్రతి) లోనూ, ఆరుద్రగారు సమగ్రాంధ్ర సాహిత్యంలోనూ, పుట 309 (7వ సంపుటం) ప్రజాశక్తి బుక్‌హౌస్ ప్రచురణలు : 1990), నేలటూరి వేంకటరమణయ్య దాక్షిత్యాంధ్ర సాహిత్యంలోనూ ఆంధ్రకౌముది పేరు, ఆంధ్రప్రక్రియా కౌముది అనే పేరు ఉంది. దీనినిబట్టి ఇవి వేర్వేరు రచనలని తెలియవస్తోంది. కాని ఇవి రెండూ ఒకే రచననే, 'కౌముదికెన ఆంధ్రకౌముది' అనీ, 'రహిగc బాణిని యాచార్యరహితమైన ప్రక్రియాకౌముదిని యాంధ్ర రచనచేత సీసమాలికఁజేసి ప్రసిద్ధి గాంచి' (ప్ర.వేం.వి.వి. అవతా 50 పద్యం) అని ఆంధ్రకౌముది సీసమాలికలో రచితమని వేంకటకవే స్వయంగా చెప్పినాడు. ఆంధ్రకౌముది – సంస్కృతకౌముది, సంస్కృత పాణిన్యాదులననుసరించి చేసిన రచన అని నిర్ధారితం. కనుక ఆంధ్రకౌముది, ఆంధ్రప్రక్రియాకౌముది వేరువేరు రచనలు కావు. ఈ రెండూ ఒకే రచనే సీసమాలికలో రచితం.

పూండ్లవారు, నేలటూరివారు, ఆరుద్రగారు ముగ్గురు కూడా 'గణయితి ప్రాససీసమాలికను వేంకటకవి గారి రచనల సూచికలో పేర్కొన్నారు. అది

వేంకటకవి గారి రచననే. అయితే 'ఆంధ్రప్రయోగ రత్నాకరం' లో ఈ గణయతిప్రాస సీసమాలిక ఉన్నది. కనుక ఆంధ్ర ప్రయోగరత్నాకరాన్ని సూచికలో పేర్కొని, మళ్లీ ప్రత్యేకంగా గణయతిప్రాస సీసమాలికను పేర్కొనడం రెండుసార్లు గణించడమే అవుతుంది. ఈ విషయాన్ని కూడ ఆచార్య టి.యస్.గిరిప్రకాష్ గారు తమ సిద్ధాంతగ్రంథంలో (పుట 28) వివరించి నిగ్గుతేల్చినారు.

పైన పేర్కొన్న అంశాలను పరిశీలించే పుర్యోక సూచికలో పరమభాగవత చరిత, ఆంధ్రప్రక్రియాకౌముదిని, గణపతి ప్రాససీసమాలికను చేర్చలేదు. ఆంధ్రప్రక్రియా కౌముది 'ఆంధ్రకౌముది' పేరున, గణపతి ప్రాససీసమాలిక ఆంధ్రప్రయోగరత్నాకరంలోనూ ఉంది.

పై అంశాలను, రచనలు పరిశీలించగా గ.వేంకటకవి గారి సాహిత్యం స్థూలంగా 20 సాహిత్య ప్రక్రియలకు చెందినదిగా గుర్తించడమైనది. ఆ వివరాలు –

1. అవధానాలు : 20
2. తారావళలు : తారావళి, చక్రవాళ తారావళి
3. శతకలు : యవశతకం, కఠినప్రాస శతకం
4. ద్విపదలు : బాలరామాయణము, యతిరాజు ద్విపద, రమణద్విపద.
5. ఉదాహరణ : (ఉదాహరణ పేరు తెలియదు)
6. మంజరి : శృంగారమంజరి
7. మాలికా : పెద్దళగిరి విజయం
8. చాటువులు : బహుచాటువులు
9. దండకం : విద్యావతీదండకం
10. గద్య : బిరుదుగద్య

11. చిత్రకవితలు : కృష్ణమల్ల కథ చతుర్భద్ర, కల్పిత కల్పవల్లి, జాంబవతీ విలాసము
12. బాణం : వసంత తిలకబాణము
13. వ్యాకరణం : లింగానుశాసనం, ఆంధ్రకౌముది, ఆంధ్రప్రయోగ రత్నాకరం
14. అలంకారం : అలంకారసారం
15. ఛందస్సు : ఇరువదారు ఛందముల వచనము, షట్ప్రత్యయముల ప్రస్తార సరళి, ఆంధ్రప్రయోగరత్నాకరం.
16. నిఘంటువు : అభినవాంధ్ర నిఘంటువు, ద్విరూపకోశం
17. రసం : తెలుగు రసమంజరి
18. పురాణం : అఖిలపురాణసారం
19. ప్రబంధం : శ్రీ ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసం
20. నాటకం : ప్రతాపరుద్రీయం

సర్వలక్షణ శిరోమణి

గణపవరపు వేంకటకవి గారు ఒక లక్షణగ్రంథం, ఒక లక్ష్యగ్రంథం రచించాలని ప్రణాళికను రూపొందించుకున్నారు. వారి ప్రణాళికలో భాగంగా లక్ష్యగ్రంథం ప్ర.రా.వేం. విలాసం కాగా లక్షణగ్రంథ సర్వరక్షణశిరోమణి, సర్వలక్షణ శిరోమణి గ్రంథం పది ఉల్లాసాలుగ వినిర్మించవలెనని వేంకటకవి గారి సంకల్పం. కవిగారి రచనలలో కొన్ని అలభ్యం. అందువల్ల సర్వలక్షణ శిరోమణి సమగ్రంగా రూపొందలేదు. వీరి లభించిన వివిధ రచనలను సర్వలక్షణ శిరోమణిలో భాగంగా ఇలా రూపొందించినారు పరిశోధకులు–

* * *

అనుబంధము - ౭

గణపవరపు వేంకటకవి సంబంధిత ప్రత్యేక / ప్రస్తావిత వ్యాసాదుల సూచిక (కాలానుక్రమంగ)

1956 గణపవరపువేంకటకవి (పుటలు 232–33), ఆంధ్రకవిసప్తశతి, బులుసువేంకటరమణయ్య.

1957 గణపవరపువేంకటకవి (పుటలు 263–65), శతకకవుల చరిత్రము, వంగూరి సుబ్బారావు.

1958 గణపవరపువేంకటకవి (పుటలు 231–242), ఆంధ్రకవి తరంగిణి, 12వ సంపుటం (పుటలు 326–328) చాగంటి శేషయ్య.

1960 దక్షిణదేశీయాంధ్ర వాఙ్మయము, నిడుదవోలు వేంకటరావు.

1961 అల్లోనేరేళ్లు (అనుబంధం పుటలు 311–312), ఆంధ్రయక్షగాన వాఙ్మయము, డా॥ యస్వీ జోగారావు.

1970 ఆంధ్రకౌముది (సమీక్ష 43 పుటలు), ఆంధ్రవ్యాకరణ వికాసము (సిద్ధాంతగ్రంథం), ఆచార్య అమరేశం రాజేశ్వరశర్మ.

1975 ముద్దళగిరి (పుట 187), మధురతంజాఊరు కవులు, డా॥ తెలుగువాణి, డా॥ జి.ఎన్.రెడ్డి.

1979 అకారాదిదేశీయాంధ్రనిఘంటువును గణపవరంవారు కూర్చినట్లు సూర్యరాయాంధ్ర నిఘంటువు పీఠికలో జయంతిరామయ్య పంతులు పేర్కొన్నారు. (బహుశా గణపవరంవారి పద్యనిఘంటువు లోని పదాలను తదనంతరంవారు అకారానుక్రమంగ కూర్చివుండవచ్చు).

1979– ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము, వేంకటేశాంధ్రము–

1982 వీటిలోని పదాలు కొన్ని గ్రహీతం, సూర్యరాయాంధ్ర నిఘంటువు సంపుటాలు (8)–జయంతిరామయ్య పంతులు.

1981 గణపవరపువేంకటకవి (94 పుట), తెలుగులో చాటుకవిత్వము, ప్రొ॥ జి.లలిత.

+1985 గణపవరపువేంకటకవి కృతులు సవిమర్శక పరిశీలనము, ఆచార్య టి.యస్.గిరిప్రకాష్ (2018 ము.)

1986 ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసములోని చిత్ర, బంధ, గర్భ కవిత్వాలను గురించి అక్కడక్కడ 57 పుటలలో ఉంది. తెలుగులో చిత్రకవిత్వము, గాదె ధర్వేశ్వరరావు.

1986 ఆంధ్రప్రయోగరత్నాకరము, సర్వలక్షణశిరోమణిని గురించి ఉంది (43 పుట). దాక్షిణాత్య దేశిచ్ఛందోరీతులు తులనాత్మక పరిశీలన, డా॥ కె.సర్వోత్తమరావు.

1987 ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసములోని వివిధ గర్భకవిత్వ పద్యాలు సోదాహరణగా వివరింపబడినవి, తెలుగులో గర్భకవిత్వము–లఘుసిద్ధాంత గ్రంథము, ఆర్.గణేశ్వరబాబ్జీ.

1988 అప్పయవేంకటపతి శబ్దరత్నాకరము–పీఠిక xiv, బహుజనపల్లి సీతారామాచార్యులు.

1989 చిత్రకవిత్వము కావ్యార్హత (పుటలు 35–36), బంధకవిత్వము (83పుట), నిరోష్ఠ్య, రచన : దాశరథి చరిత్ర (సిద్ధాంతగ్రంథం, డా॥ వుందేకోడు రత్నయ్య.

1989 శ్రీవేంకటేశాంధ్రము (పుటలు 234–236), అచ్చతెలుగుకృతులు పరిశీలనం (సిద్ధాంతగ్రంథం), డా॥ కె.వి.సుందరాచార్యులు.

1990 గణపవరపువేంకటకవి (పుటలు 293–310) సమగ్రాంధ్ర సాహిత్యం–నాయక రాజులయుగం–I, ఆరుద్ర.

1992 దండకాలచిత్రకవిత్వవిశేషాలు (పుటలు 15,113), విద్యావతీదండకము (128పుట), తెలుగుదండక సాహిత్యము (సిద్ధాంతగ్రంథం), డా॥ జి.యస్.భాస్కరరావు.

1994 గణపవరపువేంకటకవి ప్రబంధరాజవేంకటేశ్వరవిజయ విలాసము, సాహిత్యలక్షణ చిత్రకవిత్వానుశీలన (సిద్ధాంతగ్రంథం–అముద్రితం), ఏల్చూరి మురళీధరరావు.

1996 ఆంధ్రకౌముది, ఆంధ్రప్రయోగరత్నాకరము (పుటలు 132–134) తెలుగువ్యాకరణముల చరిత్ర, ప్రొ॥ జి.లలిత.

1998 గణపవరపువేంకటకవి (పుటలు 70–80), తెలుగుసాహిత్య చరిత్ర, పంచమభాగము, కొర్లపాటి శ్రీరామమూర్తి.

2004 శ్రీవేంకటేశాంధ్రము (పుటలు 138–148), ఆంధ్రద్విరూపకోశము (148–151), తెలుగునిఘంటువు–ఒక అధ్యయనము (సిద్ధాంతగ్రంథం), డా॥ పి.ఉషారాణి గోవిందరాజు.

2005 గణపవరపువేంకటకవి (పుటలు 853–863), ఆంధ్రకవుల చరిత్ర (తృతీయభాగము), కందుకూరి వీరేశలింగంపంతులు.

+2014 మే గణపవరపువేంకటకవి శబ్దార్థచిత్రపద్యాలు కొన్ని, ఏల్చూరి మురళీధరరావు, ఈమాట.

2015జూలై సాహిత్యంలో అపూర్వమైన పర్యాయకావ్యం గణపవరపు వేంకటకవి ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము, ఏల్చూరి మురళీధరరావు, ఈమాట.

2016 గణపవరపువేంకటకవి వింశత్యవధాని (పుట 90) అవధాన విద్యాసర్వస్వము-రాపాక ఏకాంబరాచార్యులు.

2012-

2016 ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసములోని 44 పద్యాలకు వ్యాఖ్యానం వాటిలో మూడుపద్యాలకు బంధచిత్రాలు, వర్ణనరత్నాకరము (1-23సంపుటాలు)-సంపాదకులు-బేతవోలు రామబ్రహ్మం.

2018 శ్రీవేంకటేశాంధ్రము (పుటలు-199-202), శ్రీవేంకటేశ్వర సాహిత్యనర్వస్వము (నాలుగవసంపుటము), డా।। కె.వి.రాఘువాచార్యులు.

2021 ఆంధ్రప్రయోగరత్నాకరము - తాళపత్రగ్రంథ పరిష్కరణము. డా।। చిప్పాడ సావిత్రి 'ఔచిత్యము' వ్యాసం, జూన్ 2021.

సంప్రదాయ తెలుగు వ్యాకరణములు, బూదాటి వేంకటేశ్వర్లు, ద్రావిడ విశ్వవిద్యాలయము.

(ఈ సూచికలో చేరవలసినవి ఇంకా ఉన్నవి)


* * *

అనుబంధము - 8
బంధచిత్రాలు


I. ప్రబంధరాజవేంకటేశ్వర విజయవిలాసంలోని 830 చౌషష్టిభేద చిత్రసీసములో గర్భితమైన 36 వింశతిబంధకంద సంబంధిత బంధాలు -

వింశతిబంధకంధం (830-36)లో నూతనంగా నాలుగు బంధాలు చిత్రితము. వింశతిబంధకంధంలో నాగబంధం వున్నది. ఆ పద్యానికి క్రింది విధంగా రెండు నాగబంధ చిత్రాలు. మరొక రెండు బంధాలు తాళవృంత, ద్వాదశదళపద్మ బంధాలు కూడా నూతనంగా చిత్రితము. ఆ బంధచిత్రాలు వరుసగా.


1. నాగబంధచిత్రము




2. నాగబంధచిత్రము



3. తాళవృంతబంధ చిత్రము



4. ద్వాదశదళ పద్మబంధ చిత్రము



II. సర్వలక్షణ శిరోమణిని 10 ఉల్లాసములుగా గణపవరపు వేంకటకవి గారు రచించినారు. అందులో ఆంధ్రకౌముది తృతీయోల్లాసము. ఆంధ్రకౌముది ప్రత్యేక పుస్తకంగా 1935లో కాకినాడ ఆంధ్రసాహిత్య పరిషత్ వారిచే ప్రచురితం. ఆ పుస్తకంలో గ్రంథాంత గద్యకు ముందు పంచచామర వృత్తములో త్రిశూల బంధము వున్నది.


ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసము లోను త్రిశూలబంధ చిత్రము ఉన్నది. అదికూడా పంచచామర వృత్తములోనే నిబంధితము. ఆ త్రిశూల బంధచిత్రము కూడా ప్రస్తుత త్రిశూల బంధచిత్రము వలె పద్యమును చిత్రంలో నిబంధించవచ్చు.

5.. త్రిశూలబంధ చిత్రము

పంచచామరవృత్తము

ఘనాఘనాతికాంతి కాంత కాంచనాక్షశాసనా
జనాసశాక్షనా చనాక్షశాసనాజ పాలకా
ఘనాఘనావనా ఘనాఘకాలపాకనాశనా
ఘనాఘనాఘనాశనాపారిఖండనా రమారవా

– ఆంధ్రకౌముది




సర్వలక్షణశిరోమణియందలి క్రింది పద్యము మరియు చిత్రాలు మద్రాసులోని ప్రాచ్యలిఖిత గ్రంథాలయంలోని ఒక లిఖిత ప్రతిలో వున్నవి. అవి సర్వలక్షణ శిరోమణిలో ఏ ఉల్లాసములోనివో తెలియదు. ఈ బంధాలు గణపవరపు వేంకటకవి గారివి కనుక ఇక్కడ సచిత్రంగా సముద్ధృతము.

6. ఛత్ర, పుష్పమాలికా, గోమూత్రిక, హల, గుచ్ఛ బంధకందము


క. ఘోర హరచార వార
స్వైరతరస్మేర హారవరకర సార
శ్రీరక్షారవరహర
స్ఫారశరక్షారధార భరధర భరణా!

– సర్వలక్షణసారము


7) 6.1. ఛత్రబంధ చిత్రము




8) 6.2. పుష్పమాలికాబంధ చిత్రము




9) 6.3. గోమూత్రికబంధ చిత్రము



10) 6.4. హలబంధ చిత్రము



11) 6.5. గుచ్ఛ బంధబంధము




12. ప్రబంధరాజీయము




13. గుచ్ఛబంధం



14. ఖడ్గబంధం



15. రథబంధం



అనుబంధము - 9

చిత్రకవిత్వ, అలంకారలక్ష్యాదిక

పద్యానుక్రమ సూచిక*

అ

అంత్యచరణ యతిభేద ఏకాక్షర కందము 220

అంత్యప్రాసనియమ చరణగుప్త ద్విపదతాళవృత్తగీతి 399

అంత్యప్రాసము - ఆటతాళార్ధపురేకు 471

అచుంబిత రుచిత చతుర్దశ య కాంతనియమభరణచరణ - గరిష్ఠ నిరోష్ఠ విరాజిత రగడరాజము 268

అచ్చతెనుఁగు 640, 697

అచ్చతెనుఁగు పంచరత్నసీసములు 223 - 227

అచ్చతెనుఁగు ప్రాసకందము 267

అచ్చతెనుఁగు యమకము 313

అజహల్ల క్షణము 197

అత్యుక్త్యలంకారము 555

అత్వోత్వోత్వ తురగవృత్తఘటిత చతుశ్చరణసీసము 833

అధికాద్యేకాధ్యక్షర యోగోపమానగోపన చరణసీసము 330

అద్భుతరసము 805

అద్భుతోపమ - ప్రాసభేదము 825

అనుపాత్త వాచక సాదర్శ్యోపమానలుప్త గుణితయుక్త - దశావతార మత్తేభవిక్రీడితవృత్తము 882

అనుపాత్త వాచక ధర్మోపమానలుప్త వృత్తప్రాససీసము 154

* సంఖ్యప్రక్కన (అ) గుర్తు ఉంటే, ఆ పద్యం అవతారికలోనిది

అనుప్రాస కందము 310

అనుప్రాస గీతి 409

అనుప్రాస దళ వచనము 40

అనుప్రాస ద్వయమధ్య యమకవృత్తము 433

అనుప్రాస వచనము 556

అనుప్రాసవర్ణ వృత్తి నియమ వృత్తము 523

అనుభావము 469

అనుమానాలంకారము 311, 503

అనేకాక్షర ఘటిత దుర్ఘటన యమక విఖ్యాతగీతి 440

అపహ్నవానుప్రాణిత కార్యలింగము 385

అపూర్వ ప్రయోగము 17, 66, 67, 77, 82, 114, 128, 134, 142, 150, 158, 159, 164, 179, 182, 252, 268, 275, 298, 299, 301, 308, 316, 320, 347, 349, 398, 454, 456, 460, 497, 508, 516, 526, 531, 538, 559, 563, 567, 570, 571, 595, 596, 604, 637, 649, 655, 661, 662, 666, 673, 687, 693, 706, 707, 727, 738, 747, 758, 767, 795, 796, 798, 802, 804

అభంగశ్లేషధ్వయాను ప్రాణితాభేద రూపకాలంకారము 473

అభేదప్రాసము 351

అభేదభేదాతిశయోక్తి 150

అభేదరూపకాలంకారము 228

అలంకారకృతవస్తుధ్వని 259

అశుభశకునములు 781

అశ్రువు 574
అశ్లిష్టమాలికాపరంపరితము 377
అసంఘుత్వలంకారసీసము 845
అస్ఫుటకందము 145

ఆ

ఆదిచరణద్వయగుప్త గీత్యుపరిచరణద్వయ సంబుద్ధికలికా
తురగవల్గన రగడసంయుక్త
సర్వలఘ్వంతనియమకలితసీసము 38
ఆది చతుశ్చరణగర్భిత మత్తేభ విక్రీడితావృత్త తదంతర్గత
షడక్షర సమవృత్తోత్తరగీతి గర్భిత
కందభాసమానసీసము 831
ఆదియమకము 516
ఆది చతుశ్చరణగర్భిత మత్తేభవిక్రీడితావృత్తోత్తర
గీతిగర్భిత కందభాసమాన సీసము 832
ఆది ద్విప్రాసదళమధ్య త్రిప్రాస నియమాంత్య
ద్విప్రాసదళ చరణాక్కిలివడి సీసము 828
ఆదిపాదైక చరణానులోమ ప్రతిలోమోష్ట్యాచల
జిహ్వికా గోపన గోమూత్రికాబంధ తత్పాదార్ధ
భ్రమక గోమూత్రికాబంధ పతకబంధ పాదుకా
బంధ నవరంగ సమపంచాక్షరఖండ చతుష్టయాక్షయ
దళోపరి నిరోష్ఠ్య పూర్వవిధ నియమద్విచరణదళోపరి
పూర్వోక్తానులోమ విలోమనియమనాతిక్రమ్య దళాద్య
క్షరనియమ పాదద్వయోపరి పరిచరణ ద్వయ ప్రత్యేకానులోమ
నియమోపరి దళచతుష్క ప్రత్యేక పాదద్వయ భ్రమక
గోమూత్రికాబంధ తత్పాదగుప్త గోమూత్రికాబంధ

షట్త్రింశచ్చక్ర బంధుర ద్వాదశదళస్ఫుట సర్వలఘు
ద్విరదగతి రగడము 899
ఆదియమకము 707
ఆదివర్ణ వృత్తికందము 424
ఆద్యంత ద్విప్రాసైక నియమముక పదగ్రస్తా నందకరకందము 333
ఆద్యంత రమణీయ దుర్ఘటాను ప్రాసభాసిత కందము 532
ఆద్యంత యమకరూపముక్తపదగ్రస్తగీతి 488
ఆద్యంతైకనియమ ఛేకానుప్రాస యమక రూపకందము 176
ఆద్యంతైక నియమ ముక్తపదగ్రస్త నిస్తులకందము 478
ఆద్యేకాక్షరలోప ప్రాణితోపమేయభావ భావితోపమాన గర్భిత
చరణ దుర్ఘటసీసము 334
ఆరభటీ వృత్తి 400
ఆర్తి 553
ఆర్యాగీతికందము 149
ఆశీర్వచనము 8 (అ)

ఇ

ఇష్ట నిషేధాభాస రూపాక్షేపాలంకారము 765

ఉ

ఉత్సాహయుక్త గీతి 287
ఉత్ప్రేక్షాలంకారము 9, 62, 126,
277, 540, 584, 597
ఉద్దీపన విభావైకనియమ దుర్ఘటన చరణ సీసము 536
ఉపమాలంకారము 24(అ), 4,

125, 305, 309, 592, 601

ఉపమోత్ప్రేక్ష సాంకర్యము 579

ఉపమేయోపమానవాచక నకారాదిపద గుణితాసాధ్య మత్తేభ విక్రీడితము 494

ఉపరిసురతము 643

ఉపాత్తక్రియా నిమిత్త జాతిభావ స్వరూపోత్ప్రేక్ష 147

ఉభయ చిత్రోత్ప్రేక్షాలంకారము 491

ఉభయ స్ఫురణము 519

ఉభయ చిత్రసీసము 515

ఉభయ స్ఫురతము 28

ఏ

ఏకగణయుక్తైక నియమానుప్రాస షట్కఘటిత చరణాక్కిలివడి సీసము 835

ఏకద్విత్రి చతుఃపంచ షట్సప్తాక్షర క్రమపాద నియమ సీసము 900

ఏకనియమ త్ర్యక్షర యమక సంధానితకందము 533

ఏకనియమ ద్విప్రాస లయగ్రాహి 752

ఏకవింశతి వర్ణయుక్త మధ్యాంత యమకవృత్తము 342

ఏక సమాస సీసము 841

ఏకాక్షరనామ కందము 233

ఏకార్థప్రతిపాదక పదవిముక్త ప్రాథమిక వర్ణార్థాంతర నిరూపక పదఘటిత సీసము 503

ఔ

ఔత్సుక్యము 732

క

కందగర్భిత ప్రమితాక్షర వృత్తము 375

కందద్వయగర్భిత భాస్కరవిలసిత వృత్తము 847

ककారాద్యక్షర కందము 240

కటారికా బంధము 852

కవి ప్రౌఢోక్తి సిద్ధార్థ శక్తిమూల వస్తుకృత వస్తుధ్వని 402

కవి ప్రౌఢోక్తి సిద్ధార్థ శక్తిమూల వస్తుకృతాలంకారధ్వని 367

కాంతి 713

కాక్వాక్షిప్తము

కార్యాకరణ విపర్యయరూపాతిశయోక్త్యలంకారైకావళి సంసృష్టిసీసము 846

కావ్యలింగాలంకారము 561

కావ్యలింగాకారద్వయ సాంకర్యము 761

కావ్యశ్లేషసీసము 658

కైశికీవృత్తి 427, 499, 502, 509, 511, 512

ఖ

ఖడ్గబంధ కందము 877

గ

గుణరూపోత్ప్రేక్ష 365

గుణితాసాధారణానుపమాన కందము 153

గుణీభూతవ్యంగ్యము 771

గూఢ చతుర్థపాది 230

గూఢతృతీయ సీసము 689

గూఢదశకందము 341
గూఢదశమి 362
గూఢషష్ఠి సీసము 566
గూఢాష్టమిగీతి 344
గోమూత్రికాబంధచతుష్కందము 849
గోమూత్రికాబంధవిశేషయుక్త చక్రవాళ చంపకవృత్తము 864
గౌడరీతి 32

చ

చక్రవాళము 314
చక్రబంధశార్దూల వృత్తము 883
చతురక్షర యమకము 687
చతురక్షరాద్యంతైక నియమ యమకము 858
చతుర్దళ గర్భిత ద్వాదశదళ పద్మబంధ, పాదుకాబంధ
ద్వయమణిగణ ప్రవాళానుష్టుప్ శ్లోకము 874
చతుర్దళయమకచూర్ణిక 897
చతుర్విధ కందము 839
చతుర్విధ శృంగారము 589
చతుర్యమకయుక్తాక్కిలివడిసీకము 590
చతుర్వర్ణయమకగీతి 340
చతుష్పాద్యమకము 416
చారుతావినోక్తి 750
చిత్రసీసము 834
చౌపదములు 36, 257, 893

బహువిధ చిత్రకంకణబంధ ద్విగుణిత సీనచరణ చతుష్టయ గర్భిత ద్విపద కందద్వయ సమవృత్తచౌపద యుగ ళాటవెలఁది తేటగీతి మదన విలసిత తురంగవృత్త బహువిధ తాళవృత్తాష్టక ధవళ శోభన గానారాత్రిక గాన జంపె త్రిపుటార్ధచంద్రిక సువ్వాల లాలిపదైలా మంజరి సమతా డిండిమ తాళవృత్త మణిగణనికర తురగవల్గన రగడోదాహరణ సంబుద్ధి కళికోత్కళికార్ధాహిరీ రాగదళ ముఖారి రాగాట తాళదళ కాంభోదిరాగ రూపకతాలదళ కాంభోదిరాగసమపద కన్నడరాగ సాంగత్య కొరవంజిదళరేవగుప్తి సమపద సావేరిరాగైక తాళదళ బిలహరిరాగాటతాళసమపద పుష్పమాలికాబంధ గోమూత్రికాబంధ, శార్ఙ్గబంధ, షోడశదళపద్మబంధ, పాదుకాబంధ, నవరంగబంధ, ఖడ్గబంద, గుచ్ఛబంధ, ఛత్రబంధ, చామరబంధ, గదాబంధ, చక్రబంధ, శకటబంధ, నాగబంధ, రథబంధ, వీణాబంధ, శంఖబంధ, మృదంగబంధ, పాదభ్రమకబంధ, పాదార్ధ భ్రమక వింశతిబంధ భేదకందానుష్టుప్ శ్లోకాంతర్గత చతుర్భద్ర నవరంగ సర్వతోభద్రాందోళికాబంధ యుక్తానులోమ విలోమకంద భాషాశ్లేషకంద కందాటవెలఁది గర్భితాంత్య తేటగీతియుక్త చౌషష్టి భేద చిత్రసీసము.

షష్ఠిభేద చిత్రసీసము 830

ఛ

ఛత్రబంధము 881
ఛన్న కందము 386
ఛప్పన్న దేశనామధేయ సీసము 786
ఛేకానుప్రాస నియమద్వయ యమకవృత్తము 329
ఛేకానుప్రాస పంచచామరము 378

జ

జలక్రీడాభివర్ణనము ప్రాసభేదము 270
జాతి 135, 139, 185,196,644

జాతివార్త
జాతివార్తలు 160, 172
జాతివార్తా వచనము 79
జాతిసీసము 53
జాత్యభావ ఫలోపేక్ష 152

డ

డిండిమవృత్తయుక్త కర్ణాట చౌపది 259

త

తర్కము 356
తాద్రూప్యాభేదరూపక సంసృష్టి 371
తురగవల్గన రగడ 894
తృతీయ చతుర్థచరణా పూర్వప్రయోగము 560
తెనుఁగు మఱుగు 158
తెనుఁగు సమాసము 130
త్రిదళయుక్త కందము 417, 529
త్రిదళయుక్త చతుర్థి ప్రాసార్థకందము 525
త్రివిధ దళయుక్త ప్రాససీసావకలిప్రాస సంసృష్టిసీసము 824
త్రివిధాపహ్నవ లక్షణము 376
త్రిప్రాసకందము 448
త్రిప్రాసము 322, 758
త్రిప్రాసయమక కందము 314
త్రిప్రాసాద్యంతైక నియమ యమక కందళిత కందము 442
త్రిమూర్త్యాత్మక త్ర్యర్థికందము 890

త్రివర్గనియమ యుక్త ముక్త పదగ్రస్తము 429
త్రివర్గ యమక వృత్తము 522
త్రిశూలబంధము 880
త్రిస్తుబక ముక్తపదగ్రస్తచరణ యోజాలంకారసీసము 387

ద

దకారప్రాస కందద్వయగర్భిత త్రిస్తుబకరూపక లయవిభాతి 381
దశదోహదయుక్త కందము 263
దశావతారగర్భిత గుణిత వర్ణాచల జిహ్వోకోష్ఠ్యవర్ణ భుజంగప్రయాత వృత్త గర్భిత నిరోష్ఠ్యాచల జిహ్వ్యసగ్వినీవృత్త గర్భితోష్ఠ్యాచల జిహ్వానిరోష్ఠ్యాచల జిహ్వాసంకీర్ణవర్ణ సమగణ దండకము 854
దశాద్యేక పర్యంత పదార్థసీసము 856
దుష్కరప్రాస శార్దూలవృత్తము 890
దుష్కరప్రాసకందములు 886, 887, 888, 889,712
దుష్కరప్రాసము 859, 865
దేశ్యపు తెనుగువచనము 222
దైన్యము – చతుర్దశానుప్రాసఘటిత చరణసీసము 558
ద్రాక్షాపాకము 3, 40 (అ), 301, 500, 720
ద్వంద్వప్రాసకందము 41
ద్వంద్వప్రాసము 466
ద్వాత్రింశదనుప్రాసయుక్త ప్రాససీసావకలిప్రాస సీససంసృష్టి 234

ద్వాత్రింశదవయవ వర్ణనరూపకాలంకారము	412
ద్విపదకందగుప్తగీతి	143
ద్విపద మత్తకోకిల కందగర్భితసీసము	843
ద్విపాద పంచమవర్ణ యమకము	434
ద్విప్రాసము	862
ద్విరుక్త కందము	355, 506, 817
ద్విరుక్తి త్రికనితాంతానుప్రాసైక ప్రాససీసము	363
ద్విరుక్తి రూపకనియమ దళత్రయఘటితచరణ సీసము	624
ద్వ్యక్షరి	232

ధ

ధ్వని	151, 398, 426, 704, 772, 850.
ధ్వని ప్రాసభేదము	709

న

నమస్కార శబ్దలక్షిత కందద్వయగర్జిత వచనము	902
నవగ్రహ నవరత్న నవనిధి నవరస ప్రతిపాదక ప్రతాపసతీర్థి సీసము	32(అ)
నవరసోపమాన యుద్ధవచనము	809
నవాక్షర సమవృత్త కందద్వయ మణిగణనికర గర్భిత సరసిజవృత్త సరసిజవృత్తము	840
నవోఢా సంగమము	741
నాగబంధ చంపక మాలికావృత్తము	884

నారికేళపాకము	22, 702
నియమయుక్త శ్లేషానుప్రాణితోపమాన విఖ్యాతగీతి	326

ప

పంచదశ వర్ణయుక్త పాదయమకము	751
పంచధారా యుక్తసీసము	190
పంచపాదిసీసము	27 (అ)
పంచరత్నములు	903–907
పట్టిస బంధోత్సాహవృత్తము	878
పరికరాలంకార సహితాశీర్వచనము	10(అ)
పరిణామము	146
పాదగోపన కందము	872
పాదత్రయ యమకోదాహరణము – అపూర్వప్రయోగము	316
పాదభ్రమక కందము	871
పాదాద్యంతాక్షర కావ్యకర్తనామగుప్త పూర్వ కవిగుప్త – గీతిసీసము	866
పుష్పమాలికా, గోమూత్రికా, గుచ్ఛ, హల, ఛత్ర బంధపంచక నిరోష్ఠ్య కందము	873
పుష్పమాలికా బంధయుక్త, కంద, మదన విలసిత, శ్లోకగర్భిత స్రగ్ధరావృత్తము	885
పూర్వగీతి శబ్దచిత్రయమకము	319
ప్రకృతాప్రకృతశ్లేష	6, 67
ప్రకృతాప్రకృతశ్లేష వ్యతిరేకయుక్తహేతూత్ప్రేక్షాలంకారము	71
ప్రకృతా ప్రకృతశ్లేషయుక్త సాగరోపమాన వనవర్ణనసీసము	43

ప్రజ్ఞాదికము 18 (అ)
ప్రతిచరణ త్రిస్తుబకయుకైకనియమ భాసమానసీసము 39 (అ)
ప్రతిభేదధ్వని ద్వయయుక్త సంభావనాలంకారము 315
ప్రతీపానుప్రాణిత శబ్దచిత్ర రూపకోపనీతప్రతిపద
దీపితోపమాలంకార సంసృష్టి చరణసీసము 441
ప్రతీపాలంకారము 497
ప్రతిమాక్షరవృత్త కందగర్భిత నాగబంధయుక్త
చంపకమాలికా వృత్తము 848
ప్రసాదము 711
ప్రాకృత, శేరసేని, మాగధ, పైశాచి, చూళికా, అపభ్రంశ,
సంస్కృత, ఆంధ్ర-భాషా సీసము 898
ప్రాసబేధము 361, 465,
638, 705, 799, 810
ప్రాససీసము 47
ప్రాసానుప్రాసగీతి 455

ఫ

ఫలోత్ప్రేక్షాలంకారము 496

బ

బహువిధ శబ్దచిత్రము 438
బహువిధోల్లేఖాలంకారము 123
బిబ్బోకము 450
బీభత్సరసము 813

భ

భయానకము - ప్రాసభేదము 801
భుజంగప్రయాత గర్భిత స్రగ్విణీతవృత్తము 869
భుజంగప్రయాత స్రగ్విణీ వృత్త గర్భిత దండకరూప -
సీసము - ఎత్తుగీతి ద్వ్యక్షరి 829
భ్రాంతిమదద్యుక్తి సంబంధాతిశయోక్తి రూపకాలంకార -
సంసృష్టిసీసము 11 (అ)

మ

మంజరీగీతిగర్భిత చరణవహ మహానాగబంధ సీసము 853
మంత్రవర్ణన వచనము 577
మణిగణ నికరవృత్తగర్భిత కందము 870
మధ్యచరణ యమకసీసము 542
మధ్యయమకము 312, 467
మధ్యయమకద్వయ ఘటితచరణసీసము 521
మనోజపూజాభివర్ణనము 252
మాధుర్యము 272
మాలినీ వృత్తము 891
ముక్త పదగ్రస్తఘటిత మధ్యవృత్తము 462
ముక్తపదగ్రస్త ఘటిత చరణసీసము 425
ముక్తపదగ్రస్త నిస్తులకైవారగద్య 392
ముక్తపదగ్రస్త విశేష్యాకిలివడిసీసం 836
ముక్తపదగ్రస్తసీసము 401
ముద్రాలంకారము 275, 278,
607

ముద్రాలంకారయుక్త తద్గుణాలంకారము 548
ముద్రాలంకారము – త్రిపుట – మానినీ వృత్తము 552
ముద్రాలంకారయుక్త వింశత్యుత్తర శతవృత్తగోపనోదాత్తవచనము 2
ముద్రాలంకార రూపార్ణవ దండకము 148
ముద్రాలుప్తోపమా రూపకాతిశయోక్తి హేతూపరు రూపక – సందేహ సంకర యాధాసంఖ్య స్మృతి మత్యనీక యుక్త – హేత్యలంకారము 576
మురజబంధము 879
మోసము 575, 577

య

యతి 195
యతిభేద విభక్తియుక్త సీసద్వయావకలివడిసీసము 837
యథార్థప్రతిపాదకపద తదాద్యక్షర నిర్ముక్తార్థాంతర – సూచక పద్య తదాక్షర వినిర్ముక్త వర్ణాంతరగ్రాహిసీసము 320
యమకము 299, 301, 411, 541, 595
యమకత్రయగోపనోపమాన యమకయుక్త వృత్తము 476
యమకత్రయఘటిత చరణసీసము 460
యమకరూప త్రిప్రాస కందము 657
యమకగీతి 501
యమకాను ప్రాణిత రూపక ఘటక దుర్ఘట చరణసీసము 439

ర

రత్నావళ్యలంకారయుక్త కేశాది మధ్య పర్యంత పాదాది మధ్య పర్యంతావయవ వర్ణనము 458

రథబంధ కందము 876
రసప్రాధాన్యరూప ద్విరుక్తి సీసము 18
రూపకచిత్రము 473
రూపకశ్లేషముద్రా సంసృష్టి 384
రూపకాతిశయోక్త్యను ప్రాణితగమ్యోత్ప్రేక్షాలంకారము 321
రూపకాను ప్రాణితోత్ప్రేక్షాలంకారము 127
రూపకాలంకారము 10, 16, 44, 279
రోమాంచము 470
రోషము 559

ల

లయగ్రాహి నిండు ఝంపె 857
లాటానుప్రాసము 144
లాటీరీత్యదాహరణము 428
లాటీరీత్యుదాహరణోపమాలంకారము 430

వ

వకారాది నియమ శబ్దార్థాలంకారశ్లేష 374
వక్రోక్తి 562
వరవృత్తి ముక్తపదగ్రస్తగీతి 317
వర్ణవృత్తి వృత్తములు, కదళీపాకము, ప్రాసభేదము 393
విజయచిత్ర యమకత్రయ దీపితోపమాద్వయ నియమోదాత్త వృత్తము 331
వితాళచౌపది 258

విద్యున్మాలావృత్త గర్భిత ప్రగ్ధరాష్టదళపద్మబంధము 892
విప్రలంభోదాహరణసీసము 535
విభావనాలంకారము 508
విరోధాభాసాలంకారము 372, 489
విలాసము 109, 468
విశేషాద్యక్షరనామకందము 364
విషమాలంకారము 504
విస్మయము 221
వీరరసము 797
వృత్తకందగీత శ్లోకగోపన వచనము 528
వృత్తప్రాస సంస్మృతి 760
వృత్యనుప్రాసము 23, 366
వ్యతిరేకమాలికాలంకారసీసము 851
వ్యతిరేకరూపసంభావనాలంకారము 383

శ

శంఖబంధము 875
శబ్ద చిత్రకందము 323
శబ్ద చిత్రము 328, 435, 493
శబ్ద చిత్రసీసము 31 (అ)
శబ్ద పునరుక్తి త్రిస్తుబక క్రమాలంకారసీసము 565
శబ్ద భ్రమకానుప్రాణితనియమ గీతి గర్భిత చరణదుర్ఘటసీసము
శబ్దశక్తి మూలాలంకారధ్వని 443
శబ్దశక్తి వస్తుమూలధ్వని 367

శబ్దార్థోభయ శ్లేష 31
శబ్దచిత్ర సీసము 49
శబ్ద స్ఫురణము 77
శయ్య 157
శుభలక్షణ వచనము 623
శుభ శకునములు 782
శృంఖలిత వచనరగడ 827
శ్లోకగర్భిత చంపకమాలికా వృత్తము 844
శ్లేషపరికరాంకురహేత్వర్థాంతరన్యాసాలంకార సంసృష్టిసీసము 517
శ్లేషముక్తవైదర్భిరీతి 437
శ్లేషరూపవైదర్భిరీతి భేదవృత్తము 431
శ్లేషవిశేషఘటక చరణసీసము
శ్లేషవిశేష పోషిత పాదాదికేశాంత కేశాదిపాదాంత –
ఉపమేయావయవతద్గుణఘటనభాసుర సీసరాజము 327
శ్లేషానుప్రాణిత కార్యకారణ విపర్యయతిశయోక్త్యలంకారము 370
శ్లేషానుప్రాణిత రూపకాలంకార వక్తోపమాధ్వని 762
శ్లేషానుప్రాణితోపమాలంకార విశేషఘటన చరణసీసము 477
శ్లేషానుప్రాణితాసంబంధాతిశక్త్యలంకార కందము 475
శ్లేషోద్భావితోపమాలంకార విశేషఘటక దుర్ఘట చరణసీసము 325

ష

షట్చక్రవర్తి షోడశరాజనామాభిరామ ప్రాసభేదభాసమానవృత్తము 235
షడ్రుతూపమానాద్యంత యమక వచనము 52
షోడశరాజయుక్త కందము 572

స

సంబంధాతిశయోక్తి 369
సంబంధోసంబంధాతిశయోక్తి 382
సంవత్సరయుక్త సీసము 403
సంశయాలంకారము 464
సంస్కృత విభక్త్యంత సీసము 838
సకల యమకము 604
సప్తానుప్రాసచరణసీసము 45
సప్తోపమానోపమేయ యథాసంఖ్యాలంకార సీసరాజము 620
సంభంగాభంగశ్లేషానుప్రాణితోపమాలంకారాత్య నియమ – ఘటక పాదసీసము 332
సకల యమకము 604
సప్తానుప్రాస చరణసీసము 45
సప్తోపమానోపమేయ యథాసంఖ్యాలంకారసీసరాజము 620
సభంగాభంగశ్లేషానుప్రాణితోపమాలంకారము 413
సభంగాభంగశ్లేషానుప్రాణితోపమాలంకారాంత్య నియమఘటక సీసము 332
సమత 156
సమానాక్షర నకారయుక్త ప్రాసావకలిప్రాససీసానుప్రాణిత – సర్వలఘుసీసము 231
సమాసగత పూర్ణార్థి 710
సమాసాలంకారము 513
సమాసోక్త్యలంకారము 70

సర్వత్రయమకము 868
సర్వయమక రూపత్రిప్రాసకందము 409
సర్వలఘు రూపసమసీసము 70
సర్వగురువచనము 463
సర్వలఘు వచనము 406
సవ్యాపసవ్య సప్తధావృత్యష్టదిక్పాల తద్వాహన మత్తేభపంచపాది 823
సారాలంకారాను ప్రాణితైకారళ్యంకారము 218
సార్వత్రికనియమ తత్పూర్వోపరి యమకరూప నియమక ద్వయఘట వృత్తము 481
సార్వత్రికనియము యమకాంత్యప్రాసభాసమానవృత్తము 487
సావయవ రూపకాలంకారము 423
సుకరప్రాసము 722
స్తంభము 461
స్రగ్విణీవృత్త మంజరిముక్తపదగ్రస్త ద్విపద చండకవృత్తి దండక గర్భిత దుర్భర ద్విప్రాస త్రిస్తబకాంత్యనియమసమధికపద చిత్రాస్పద చిత్రచరణ భాసమాన సీసము 901
స్వభావోక్త్యలంకారము 132,303, 731
స్వరూపోత్ప్రేక్ష 64, 66

హ

హరిహరాభేద వర్ణన శ్లేషయుక్త కావ్యలింగసీసము 855
హరిహరాభేదసీసము 360
హరిహర వర్ణనాయుక్తానులోమ ప్రతిలోమ కందద్వయము 379
హేత్వలంకారము 68

అనుబంధం - 10

పద్యాది అనుక్రమణిక

శ్రీ ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసములోని పద్య, గద్య, వచన, వైతాళీయ గీత / గేయాదులన్నీ ఈ సూచికలో ఉన్నవి.
సాంకేతికాక్షర వివరణ : పద్యాదిక్రమ సంఖ్యప్రక్కన అ. ఉంటే అది అవతారికలోనిది, గ. ఉంటే గర్భిత పద్య / గేయాదికము, పా. ఉంటే పాఠాంతర పద్యము (పాదసూచికలో ఉంటుంది)

అ

అంకితంబుగాఁ – 64అ
అంటితో గొరు – 315
అంత – 250
అంత – 598
అంతట – 73
అంతటఁ గూరిమి – 608
అంతట నిఖిల – 211
అంతట భూసుర – 602
అంతనయ్యెఱుకలు గల – 201
అంత నాగదత్తుండప్పురి – 630
అంతనే కాంతంబున – 115
అంత న్లేచి లతాంగి – 744
అంతముదిత – 46
అందపు జడ – 529
అందమా లావణ్య – 558
అందమైన కీలుగొప్పు – 286
అందునొక కొందఱడవుల – 133
అందుబడి వారి – 81
అందులను దనివి – 793
అంభోజోత్పల – 271
అక్కటయేల పోయితిమి – 563
అక్కుమారుండు – 628
అక్కొలను జేరి – 273
అఖిల ప్రపంచమహాభూత – 60
అగ మహిమావలోకన – 32
అచటి మణిపీఠము – 593
అటునిటు జిక్కుగొన్న – 588
అటుముందట – 213
అటులనెంతైన – 473
అట్టి గట్టును – 40
అట్టి విశాలంబగు – 5
అట్టి సమయంబున – 618
అట్టి సలిమల – 161
అడిగినఁ దెచ్చువాఁడొకఁడు – 653
అతఁడట తిరుపతి – 569
అతుల పురజన – 39–17
అతుల బహిర్ద్వార – 39–26

అతులిత మహేంద్ర – 368
అతులిత విద్యానాథ – 37 అ.
అతులితోన్నత తిరుపతి – 906
అత్తఱిఁగల – 87
అత్తఱిని నాగదత్తుఁడు – 740
అదనిదెమము – 257
అనయ పుళింద – 39–30
అనవుడు మంత్రివర్యుఁడు – 354
అనవుడు వానివాక్యముల – 180
అనిచతుర వచన – 560
అని చిరుతనూరి – 294
అని తన మనమున – 300
అని నిఖిల దైవతా – 18 అ.
అని నీదు కోపంబు – 380
అని తలంపుచు – 28 అ.
అని పొగడిగడియ – 690
అనివార్య స్థితి – 53 అ.
అనియానతిచ్చినను – 41 అ.
అని వినుతిసేయు – 591
అని మధ్యధీర – 770
అనియెఁదన స్వామి – 348
అని రథమార్గమందరిగి – 794
అని వినుతించి – 260
అని వెండియు – 255
అని సంశయంబుతో – 465
అనుచు ననిచిన – 604
అనుచు మఱియు – 450
అనుచు సకలోపచారంబు – 254
అనుచు సచివుఁడిట్టు – 345
అని యబ్బురమంది – 585
అని యేసుబాసఁ – 816
అనినన్మాటకు లోఁగి – 726
అన్నమున సున్నమున – 7
అన్న యేలయ్య – 718
అన్నా నిన్గని – 723
అన్నువతల – 196
అపరాహ్ణంబను – 58
అపుడు నిట్టూర్పునిగుడించి – 742
అపుడు సచివుఁడు – 406
అప్పుడప్పన్నగ నగ – 52
అప్పుడన్నరపతి – 623
అప్పుడయ్యాటవిక – 191
అభయంబులిచ్చు – 56
అభ్ధికన్యా భోగైక – 837
అమరమునకు బడులభినవాంధ్ర–38 అ.
అమర లక్షణములను – 14
అమితమృగాటన – 398
అమితాశువు మృదుమధురము– 44అ.
అయ్యహి మహీధరంబు – 35
అయ్యెడ నడవిని – 182
అరబాలు సంజకెంపున – 62
అరయనపరంజి ప్రతిమకు – 284
అరవిందానన – 722
అరికుచ జంఘుల – 323

అరికుచ తావిమోవి – 433
అర్చనలు జేసి – 594
అర్ధేచర వరదాయక – 889
అలకల్ చిందులు – 586
అలకలె జాలసూత్రములు – 16
అలగౌను కలిమి – 489
అలనృసింహుని – 6
అలమేలు మంగామనోజ్ఞ – 80
అలయిక వెన్కయీత – 277
అలవడ స్వారివచ్చి – 597
అలవిన్నకోట పెద్దన –35 అ.
అలుగువహిన్ వెలార్చ – 17
అళికచ కుల్కుపల్కులు – 476
అళికచ పాదద్వయము – 327
అవిరళ నిజకీర్తి – 371
అవిరళ రుచి – 360
అవివేకాస్పదమౌ – 717
అవివేకియున్మత్తు – 704
అవురా! యెంతకు – 769
అవురా వాతెఱతేట – 500
అశ్రాంతసోమ స్సామోద – 43

ఆ

ఆగమాంతార్థ – 907
ఆ చూతము చెంగట – 290
ఆ జగడాలు – 431
ఆ జాడల మెలఁగుచు – 785
ఆ దివ్యవిమానంబులు – 820
ఆ ధరాధీశ్వరుఁడట – 567
ఆనన తేటిమ్రోతయె – 48
ఆ నిమ్మపండ్ల నలచుట – 486
ఆ మోమాకురులానొసలా – 424
ఆయన సేయని పాతక – 783
ఆయెడ నాయెడ – 809
ఆరవి రశ్మిచేత – 457
ఆరీతిన్వీను వీథి – 248
ఆ లలితాంగి – 432
ఆ లావణ్యమగణ్య – 437
ఆ వనజాప్తుఁడద్రిపయి – 125
ఆవులు దివ్యవస్త్రములు – 54
ఆవేళచటికి శేష – 570
ఆ వేళం దాశ్చర్యారూఢా – 463
ఆ సమయంబున – 74
ఆ సమయంబున నిజకీర్తి – 577
ఆ సమయంబున నొకశుభ – 183
ఆ సవములు చవిగ్రోలెడి – 262

ఇ

ఇంటి యిల్లాలిచే – 699
ఇంతి నీకుఁదెల్ప – 647
ఇంతియోర్తు సామి కెద – 596
ఇంతిరో మనవీట – 645
ఇందీవర తనువిజిత – 860
ఇందురమ్మనుచు – 21
ఇచ్చిన నా సొమ్మంతయు – 746
ఇచ్చునెడఁగనలు – 749

ఇటు గిబ్బతేజి – 154
ఇట్టి వృత్తాంతమవనీశు – 564
ఇడుమలబడి – 178
ఇత్తెఱంగున – 779
ఇత్తెఱఁగున – 681
ఇది గదా కొన్ని – 760
ఇది పొలమిది బిలమిది – 173
ఇది మొన యిదినరుకిది – 807
ఇది వేంకటేశుపేరిఁట – 908
ఇనుఁడుగప్పడ – 64
ఇనుమణియవిగా – 171
ఇన్నాళ్లను – 545
ఇపుడు హరిస్వాంతంబొక – 359
ఇరుదెసల వెలఁది – 468
ఇలకోయిలకో – 533
ఇల్లాలిమేన సగమును – 695
ఇవ్విధంబున – 358
ఇవిధంబున – 556

ఈ

ఈ గతి నాలుగు దినములు – 622
ఈ దివసంబునందు – 162
ఈ ధరచంద్రకగురు – 341
ఈ రీతివారిభూరి – 287
ఈలాగు వానితో – 655
ఈలేమ నెఱిగొప్పు – 474
ఈ విధమొనరఁగ – 239

ఉ

ఉండునెడ నతని – 743
ఉఱుముల్మంతనముల్ – 678
ఉత్తముండురుతత్త్వవేత్త – 703

ఋ

ఋతుబలాజిహాయ – 362

ఎ

ఎకతాళంబున – 96
ఎచటి కేగదవని – 781
ఎడదమ్మి లేమొగ్గ – 303
ఎదట కురుజులగని – 136
ఎనయఁగ డేగ – 445
ఎసకమెసఁగ దిశ – 39–36
ఎక్కడకాంతి – 436
ఎన్నఁడెనుఁగునకు – 51అ.
ఎన్ని గోహింసలెన్ని – 784
ఎప్పుడు బ్రోద్దు గ్రంకు – 736
ఎఱజర్ల మిడిగుడ్లు – 138
ఎవ్వరిదొక్కా – 293

ఏ

ఏటికి నన్నెదుర్కొన – 756
ఏటి వెలయాలితనము – 679
ఏణీలోచన – 114
ఏతాదృశ విభవమ్ముల – 33

ఏనాదిరాయ – 198
ఏమని నీకుఁదోచె – 654
ఏమని యెంచవచ్చు – 548
ఏమని యెంతునో – 449
ఏలాలతలుదూర – 269
ఏవాఁడుగలాడిందుల – 798
ఏవిధమున – 339
ఏ సొమ్ములేటివస్త్రము – 672

ఒ

ఒకచోట మునికూట – 81
ఒకటి తొలువేఁట – 204
ఒక దక్షిణాక్షి సూర్యునికి – 568
ఒకని పడుకింటి – 68
ఒకమేర మృదు సౌరభ – 45
ఒదవుఁ బోనొకచక్కిఁ – 508

ఓ

ఓ రమణి! నీదుపిక్కలు – 656
ఓ రమణి! యిట్టు లేటికి – 754
ఓ రామామణి! – 650
ఓర్వరియందు – 677

ఔ

ఔ నెలో నానాట – 521
ఔర గంధపుమెట్టుదారి – 47
ఔరా మాధవయజ్వ – 751
ఓరా! హారివచోరసస్థితి – 40అ

క

కంటివిన్కలిదంట – 222
కంతు కంబువిలాసంబు – 687
కంతు సమంధన –39–10
కందమ్ముల చిందమ్ముల – 423
కంద ధమ్మిల నఖశ్రేణి – 458
కందరబృంద – 39–25
కందుబలుకాపుఁబెట్టుక – 72
కంబముకొణిదెలాగను – 83
కంబుకంధర – 441
కాండపాండిమ హారి – 30
కాండవికాండ తరీకృత – 39–18
కాండకాండజఠరపెఠర – 894–3
కాంత నగవెంచదిల – 488
కాంతవిలాస వైఖరుల – 336
కాంతలలో నభోవిభు – 292
కాంభోజియును – 98
కుందమ్ములు పలుకుదురున – 514
కుందరమా విలసనమున – 416
కొంచక బిరబిర – 686
కొండలరాయనిఁగొలుచు – 24
కొంచపువాలముల్ – 194
కొంచెపువేళ్ల సోయగము – 427
కొంతతడవుండి – 528
ककుబంత నిరంతర –39–15
కగరూపోన్నత కామరోద్ధ – 882
కడకుల్జిమ్మెడు మేను – 490

కడఁగి దిశలు ప్రతిధ్వనుల్ – 84
కదనదక ఘనఘనగ – 899–7
కనకనగాధి నాయక – 28
కనినంతఁ దలిరె – 571
కని చిరిగింతయున్ – 206
కని దొరలాసఁజేసి – 67
కనుఁగవ విందుగమును – 459
కనుఁగొని యచ్చటవ్రాలుట – 249
కనునెడ మంత్రియో – 214
కనుము కందురు – 207
కన్నెనాసిక చంపకము – 314
కప్పురాలమించు – 420
కబంధరాశిధైర్య – 861
కమనీయ యంత్రతంత్ర – 4
కమలములకు కుముదంబును – 68
కమలభవాకర – 39–27
కమలాకరాంతర – 535
కమలాసనాది – 56అ.
కమ్మని చిటిపొటి – 258
కమ్మలు కైరాత – 181
కయ్యెడ కట్టిన – 113
కరముగాఱులు ఘల్లున – 768
కరివరదకు వర – 830–18గ.
కరివర దానశూర – 884
కరిసంరక్షణ – 394
కలఁగుచుఁగాటుక కన్నులు – 682
కలఁడభ్యస్త సమస్త – 626
కలకంఠము కరెపులుగును – 240
కలకోమల కోకిల కోటుల – 532
కలఁగని లేచి తాఁగలికి – 356
కలచిసంద్రము బయల్ – 228
కలదు లేదను కౌను – 60
కలరవశుకీ శిఖావళి – 528–2
కలహంస రత్నంబు – 536
కలికి కలికితనాన – 268
కలికాల కలుషాంధకార – 37
కలికి కంఠము సొరు – 519
కలికి మెయిమఱుంగు – 440
కలికి వదనాంఘ్రి – 483
కలికి వేనలి సోగ – 325
కలిగెఁగా నిపుడబ్జ – 841
కలిత భువన యోగ – 148
కలిమి వాల్గంటితో – 223
కలియుగమునఁజే కాన్కల – 36–4
కలువలదొరమానికముల – 143
కలువలదొరమానికముల – 143–1
కళుకుటద్దము మోము – 504
కవనమా భువనమా – 39అ.
కాకశమింపజేతుమనఁగా – 553
కాకోదర తతిపతి – 39–23
కాకోల ఘనాఘనఘన – 63
కాదనకుము పెరుమాళ్ల – 684
కానుకలొసంగి – 142
కామగమైన రూపములు – 787

కామినీ నీ నెమ్మొగము – 761
కాయంబులు గాయములై – 209
కాళ్లు కైదులు – 247
కినియనది రాజదేశమున – 438
క్షితిలోన రాజగోపతి – 33అ.
కీరసహకార సహకార – 528–3
క్షీబాళి కబరి చెందిర – 448
కుటిలుఁడపకారి జూదరి – 663
కుద్రద్విట్ప్రతిమల్ల – 859
కులుకు వలిగబ్బి – 619
కురంగటన్ఫిరంగి – 8
కెడెము కత్తి తుపాకీ – 803
కేలన్ గూఁతలువెట్టు – 159
కేళికాశారి కాసురసాల – 455
కేవలమైన నుంజిగురు – 289
కొక్కెస చేబిగింప – 88
కొప్పున జాఱిన – 617
కొమగళ శంఖము – 451
కొమగుబ్బలతో – 435
కొమ్మను నేలుకొమ్మ – 721
కొలని కెలంకునందలి – 727
కొలని కెలంకులన్ – 555
కొలిచిన వారల – 39–40
కొసరున్బల్కులు తప్పునే – 665
కోనమున్వెలువడి – 172
కోపముగాని చూపు – 750
కోరకైదువ గుంపు – 842
కోరి చకోరక – 116
కైకోకీకా కెకుకై – 220
కైదుబారెగరిపోగనుగొని – 246
కైవాలు పండుపంటల – 174
కొనుహొరంగు – 523
క్రొమ్మొగుల్ వడగండ్లు – 592

ఖ

ఖగరాజమానహయ – 848–1గ.
ఖగరాజమానహయ – 848–2గ.
ఖరకరుండంబరమధ్య – 453

గ

గండపుమ్రాఁకుల – 140
గంధజాసుర – 11
గొంతులు నొవఁగాఁ – 797
గట్టులు వేదవిద్యల – 700
గడిగాటపు గిరిగీముల – 153
గణపవరాన్వయాంబునిధి – 909
గజహయ పుష్కల – 39–39
గఱులు చుఱుక్కున – 60
గాజు కుప్పెలవంటి – 771
గానంబునకుఁ బ్రతి – 100
గానవైఖరినందు – 607
గిరికలు కిరులనుబంచుచు – 218
గుడిగుడి గుంజాలు – 632
గుడికి ముద్రలు వేసుకొని – 674
గుడిపామువలె బుసకొట్టిన – 676

గుడుగువాల్ మబ్బు – 225
గునియుజాఱ్సిగ – 714
గురుతరదయా సముజ్జ్వల –831–3గ.
గురుదరీముఖ ఝరీ – 38
గెలుపు పేరు వజీరు – 165
గొరిజల యుబ్బు – 185
గోధర గోధర గోధర – 565
గోపగోప సేవ్యభవ్య – 894
గోపికా కోపనాటోప – 576
గోరఁగన్నీరు మీటుచు – 683
గోల కొను నభంబు – 318
గౌరవకటిగరళ – 830–26గ.
గ్రక్కున గొఁగిలించి – 763
గ్రావవసరు – 119

ఘ

ఘనకీర్తిజిత – 836
ఘనఖగరాజమాన – 848
ఘనఖగరాజమాన – 848–1గ.
ఘనశుకాబ్జమృణాళకంబు – 620
ఘనాఘనాభిరామ – 378
ఘుమఘుమ మధుర – 102
ఘృణికిన్ ఘృణిజిత – 60

చ

చండగతి పెన్నెఱులు – 278
చండమయూఖ – 400
చందన హరిచందన – 366
చిందమ్ముల చందమ్ముల – 322
చెంగటజేరి ధవళము – 615
చెంగావిచాయహొరంగు – 243
చక్కని నునుముక్కు – 505
చక్కని బొక్కువెన్నెల – 117
చక్రస్తనియటంచు – 557
చక్రిదంష్ట్రాదృత – 29అ.
చదువును గుడికొల్పు – 764
చనియచట సరసి – 447
చమరీవాలజపవన – 39–22
చమరుంగాలికి – 245పా.
చలిగాలి దిండిమేతల – 160
చలువపవలు గమించ – 276
చలువలఁదెచ్చియిచ్చె – 283
చలువ పుట్టువు లేని – 824
చల్లదనంబును వితరణ – 710
చికిలి కిరీట పచ్చరవ – 728
చికిచికి నఱసిన బొమలును – 640
చిటిచాపక్రిందఁజేర్చిన – 642
చిత్రచరిత్రుఁడైన – 6అ.
చిలుకల కొలికి తొయ్యలి – 280
చిలుకల కొలుకలబిత్తరి – 267
చీఁకటివెన్నెల యెండయు – 825
చూచివిరాళి జాలిఁబడుచున్ – 574
చెదరిన విరులజార్సిగ – 685
చెలికి రతనాలకమ్మలు – 319
చెలిపల్కులెప్పుడు – 73

చెలుముల్దప్పకమున్న – 646
చెల్లఁబొ హిందోళకథ – 661
చెఱకులఁ బన్నిదమాడిన – 800
చెఱఁగులు నాల్గుసుక్కెడల – 729
చొచ్చి తన నెయ్యురాలికి – 745

జ

జంపు సూరెపుటంబు – 53
జక్కవలఁ బోలు నీ గుబ్బ – 675
జగతి నరుండుబొంకి – 349
జగతిఁబాణిని లింగానుశాసనంబు–36అ.
జగతి న్వృత్త చతుష్టయ – 47
జగదాశాబహుదైన్య – 126
జనభోజన దర్శన – 39–17
జయ నయజ జలజలజ – 899–2
జయపావనాత్మాళి – 869–2గ.
జయహరి గిరిపా – 854
జలకమార్చి మడుంగుజిలుఁగు–588
జలజనయనపవిజయ – 899–9
జలజాక్ష నీదుతేజో – 367
జలదంబు పయి – 320
జలయంత్ర ఘనాఘన – 39–2
జలరుహ మిత్రుఁడయ్యుదయ – 129
జల్లిమాటలు నపశబ్దములును– 17అ
జవరాలి చిఱునవ్వు – 689
జాజికాయయుఁ గురాసాని – 659
జాతపాపనాశన – 39–5
జాతితొగల్ నలంగ – 121
జాతులమించి పల్లవ – 3
జానకీరఘురామచంద్ర – 12అ.
జాలమ్ము వెడలశబరీ – 238
జిగిమోము నెత్తమ్మి – 321
జిలుఁగు వలిపెంపు – 282
జీవరత్న ప్రభజెలఁగు – 75
జుఱుఁగకురామదనా – 559
జేజే నయనజ – 379–2
జేజేయక్ష శరాగునా – 256
జేజేల సభను రంజిలు – 123
జొత్తుదళ్కొత్తు జుంజరు – 132

ఢ

డంబెచ్చు తపని కన్నుంబాప – 167

ణ

ణాయమాణిస్సిణీళో – 898

త

తందనాలును బాడి – 690
తక్కతోంగ ధిక్కతోంగ – 830–23
తగవరు లిలలో – 152
తగినట్టి మాష్టీని – 186
తగునె నృపాల కన్యలకు – 524
తచ్చనలాడి బువ్వుటడిదంబు – 735
తదనంతరంబు – 94
తనమోల డిండిమధ్వని – 104

తనయుఁడు గలిగిన – 69
తన సుదర్శనలీల – 49
తనులావు ల్పకటించుచున్ – 31
తనువును దనువును – 231
తనువులను చెక్కు చెమరక – 804
తప్పినవారలు పాఱుడు – 814
తప్పుగలిగిన చోటనె యొప్పు – 206
తప్పలని తోచునవియెల్ల – 21అ.
తమివయసు వచ్చుటకు – 307
తమిహెచ్చ పొదలకైదుల – 245
తమ్ముల కెల్లవిందగు – 8అ.
తమ్ములండును గాజుట్టమ్ములండు–501
తమ్ముల ఘనవిద్రుమ – 526
తరము గుబ్బలు ధరాధరము – 479
తరియించుటేలాగు – 741
తరుణి చన్దోయి సొరు – 485
తరుణి యంతట – 575
తరుణీరత్నము పద్మిని – 443
తర్కింపఁజక్కని తలిరాకు – 330
తలఁపు వెంబడిగాని – 692
తలఁపులోఁబాయక – 765
తలమాసి పువ్వుటిత్తులకు – 776
తలయెత్తుటకు గల్గె – 151
తలిరులనొత్తుచున్ – 550
తల్లిదండ్రులు వాని – 777
తళతళమని జెక్కుల – 355
తళుకుగులుకంగ – 296
తళుకు చిలువ చెలువ – 317
తళుకులుగని చిలుకల – 310
తళుకు పెన్నెరిముంగురులు – 279
తళుకుబదమ్ములందపు – 498
తవులఁగఁ గనరేల – 39–32
తానయని – 412
తామర బిడారుకొమ్మ – 428
తారకముల గోరకముల – 525
తారలగోరుగేరు – 329
తారకారసార కీర్తిధార – 878
తారతారకాజిభోజి – 894–5
తారసమైన యంత – 813
తాల తమలక్రముక – 39–3
తావకనగజలస్నాత – 838
తిరువేంకటేశ! – 839–4
తిలకంబునొకతె – 265
తిలకంబుములికి – 507
తీరని కౌఁగిలింత – 691
తీరైన మెయితావి – 385
తుద కనపడని మొగపులి – 895
తురగావరూఢుఁడై – 50
తుఱుమహిమోము చంద్రుఁడు–412
తులకించు వాలుగన్నులు – 439
తులలేని దమయంతి – 713
తులలేని పెందళ్కు – 224
తులలేనియలమేని కలవోని – 836
తులకించు జిలుఁగు దువ్వలువ–19

తూర్పుగుబ్బలి మీఁద – 579
తెరయించుక పంచిన – 108
తెఱవ నీతీయవాతెర – 658
తెలిదళము రూపుఁజూపుట – 326
తెలిపితి వన్నియున్దెలిసి – 667
తెల్లనివన్నియు బాలని – 648
తెల్లనై తళతళల్జల్లు – 851
తొకతొకల నుడికి – 817
తొగరు జుంజరుకులు – 217
తొలిబల్కు చెలులాడు – 128
తొలిమలగుహయను – 124
తొలుతటి శ్రీవర్ణంబులు – 306
తొలుతఁ దావచ్చు తెఱఁగెల్ల – 466
తొలుఁదొలుత నిలువుటద్దము – 580
తొలురతి నీవుననెలిచి – 755
తొఱఁగు తమినిన్నుఁ – 673
తోఁచి చూపులఁజెలులను – 537
తోడి చేడియలందుల – 347
తోమని పళ్యాలతోడ – 904
త్రిభువన పావన – 863

ద

దంష్ట్రిశరీర మాధవ – 886
దక్షాహిత రక్షాయత – 62అ.
దమిత కంసవిపక్ష – 399
దరకుందరకుఁ గందరము – 503
దరము కంఠంబు మందరము – 590
దర్పకశాస్త్ర మార్గమణిత – 643
దారఁబోసినయున్న – 612
దినమునువనిలో – 893–1
దిరదిరఁజక్రము దిరుగు – 112
దీనులయెడ ముంగిళ్ల – 850
దీపితక్షాంతి ప్రదీపంబు –
దులదులమించు కన్దోగల – 462
దృఢనక్తంచర – 888
దేధ్మాయి మానధర ధర – 865
దేవరచూడని వేఁటలు – 236
దేవరపంపున నీవేళ – 405

ధ

ధరణిధరభరణ – 870–1గ.
ధరణిధరభరణ – 870–2గ.
ధరణిభరణదీక్షకు – 147
ధరణి శత్రుఘ్ను – 344
ధవశిఖి ధూమిత – 39–16
ధారాధరరుచివంశా – 858
ధీర విశదమీన – 830–21
ధ్యానమాత్మభవు – 253

న

నకనకని నడుము – 50
నకులమ్ము లుత్సుక – 34
నడచినఁ బాఱుండప్పుడు – 796
నదర జలజభవపాలన – 381–2గ.
ననలన్నాగము నుప్పునీళ్లు – 494

నమనమన నవకవన – 899–8
నమ్రాదిత్యాధీశా – 366
నరసఖ నవ్యరూప – 396
నరఘున నుతభవ – 830–24
నరఘున పనితా – 830–9
నరసఖ నారశాయి – 844
నలిననయన సదయజలధి – 381
నరనాథన తామర – 844–1గ.
నలువనలిన కువలయ – 328
నలువతమ్ముఁడు ముక్కంటి – 499
నా క్లప్తకాఁచుఁడంచున – 801
నా చిన్ని బిడ్డవిను –
నానాసూన రసోద్భవ – 39–4
నామాటల్విననేరకే – 715
నారదరుచికాంతి – 830–22
నారదరుచి ధీరవిశద – 830–11
నారదస్తుత నరనాథ – 844–2గ.
నారదారాధనా నారతా – 854–2గ.
నారీమణిముఖంబు – 324
నార్ఖాదాధిపు పట్టిన – 39–35
నాళీకవనాళీ – 299
నావిని యావనితలమున – 467
నిక్కుతమశ్శాఖి నెగసి – 66
నిక్కునెఱికొప్పు కందము – 492
నిఖిలసుర దనుజ – 76
నిగమకవి పవిహరణ – 379
నిగరాలగుమగఱాలను – 417
నిగుడెడిభూకాంతి – 342
నిదురించువారిలో – 791
నిద్దంపు నెమ్మోము – 423
నినుగను కన్నులు కన్నులు – 144
నిను నెమ్మనమున నమ్మిన – 232
నినువంటివారి నెందరి – 652
నిరతముఁజదరంగంబున – 634
నిలుచున్ నిల్చినచోట – 357
నిబ్బరమైనది – 552
నీకును నాకును – 274
నీ నారిని వీడి – 706
నీయాదరోన్నతి నిఖిల – 384
నీరజ దేహకాన్తి – 835
నీలాంబరాన్విత – 67
నీవింతదాఁక నెన్నడు – 540
నీవు గల్గుటకుగా దేవళ్ల – 664
నీవు మహానుభావుఁడవు – 353
నెలఁత కొమిరెవయసు – 414
నెలఁతుక వేంకటేశ్వరుని – 461
నెమ్ములు గమనమ్ములు – 411
నెలరాతీనియ సంతసంపు – 130
నేనిక నేనిక యౌదల – 176
నేతును మంత్రము – 799
నేవచ్చి చూచి మీహరి – 352

ప

పంకజ తనూజ హరి – 857
పంకజ దళనిభలోచన – 847

పంకజదళనిభలోచన – 847–1గ.
పంకజభవ భార్యాకర – 45అ.
పక్షీశ్వర తఖ్ఖార – 361
పచ్చవింటిచే పంతముతోడ – 258–2
పడతుక పొక్కిలి నుడియొనానేగదా – 473
పడఁతిదేహము కుసుంభము – 515
పడఁతితో శౌరిపుత్తడి – 624
పడుచులచేవాని పాదము – 747
పదములంబుజభవ – 430
పదునాలుగేండ్ల ప్రాయపు – 720
పద్దుగ వెన్నుని బలముల – 806
పద్మసంభవశక్ర – 834
పద్మాప్త తనయా కబంధ – 71
పద్మాప్తవిద్రుమ ప్రభ – 32అ.
పయోముగ్విభాభవ్య – 854–1గ.
పయ్యెరమేపరి నెయ్యంపు – 158
పరవిరస హరవరద – 899–10
పరహాజనియమ –899–10
పరికింప జాతరూపము – 495
పరిఖను వార్ధిలోఁగలయ – 10
పరిఖాజలగత కైరవ – 9
పలుక కొరవిగోగిర – 263
పలుకులఁదేనెలు జిలుక – 471
పలుకు నమ్మంత్రికూడుక – 215
పలుచనగాకమిన్నదయి –
పలుచనియడుగుల – 513
పల్లవపాణి – 762
పల్లవ పాణులు – 587
పవనవప భనసలభ – 899–6
పసిఁడి చెఱఁగు – 609
పాడింటువలెసందు – 641
పాదులును దీము – 203
పాయము బాలికలకు – 541
పారదాపారతారాబ్ధ – 901
పారావార గభీర – 707
పావనాతాత్మాళి – 869
పికిలి పిట్టలు – 632
పిట్టపిట్టకు – 247పా.
పుడవి గరికడుగని – 58అ.
పుడమిగల సాములందఱు – 606
పుత్తడి పల్లెరముల – 616
పున్నాగమునకు – 657
పురిమీసలనెపుడే – 164
పురహరాదిక – 828
పులుయొలుగు పొడల – 192
పువ్వుజేసి – 264
పుష్కర స్ఫూర్తి – 13
పూతనాదాసుర – 829
పూర్వశైలాస్త – 127
పృథివిఁబురూరవు – 235
పొదలుచు నొండొరు – 91
పొలఁతిబూరుగమాని – 773
పొలఁతుక కొనుహరి – 331
పొలతోరచూపు – 333
పెన్నిధానంబు – 470
పేర్చికరంబు – 531
ప్రకటితకుంద – 39–7
ప్రణవంబు రమణీయ – 51
ప్రతినచేఁ గృష్ణసర్పమును – 517
ప్రతిపద్యంబుఁ జమత్కృతి – 22అ.
ప్రళయ వైభవహస్త – 78
ప్రాకట చతురాస్యోక్త – 39–34
ప్రాగ్దిశాపరివృఢ – 390
ప్రాణభయమున – 821
ప్రాభవభవ – 39–24
ప్రాలంబకభాగ్రీవా – 826
ప్రాసాదకేతువులు – 11
ప్రియమొనరించెను – 304

ఫ

ఫుల్లారవిందలోచన – 538

బ

బంగరు జల్లులున్ బికిలి – 187
బంధుద్వేష దవాగ్ని – 702
బంధుర శిఖరోపరి – 39–8
బలభూతి శాంతిరూప – 566
బలితంపు వణఁకుగుబ్బలి – 166
బలితంపువలపు దాల్పరి – 277
బలునీచుకంపుమేనుల – 496
బలుపంది పంది కదుపులు – 175
బలువిండ్లు – 193
బహువిధాలంకార – 24అ.
బాకడిదము చేకత్తియు – 697
బాలాదృగీక్షణాలక – 484
బాలార్కాభా – 840–3గ.
బాలికఁదల్లి బిల్పనఁట – 693
బాలిక సిబ్బెపు గుబ్బలు – 434
బాసఁదప్పక బూమి – 179
బాహ్లిక హయాది – 712
బిగువు పదిలంబు – 189
బిత్తరి నెమ్మోము – 311
బిరుదుగల తులువ – 90
బెళికియు బెళుకని – 301
బోటివిచారమేల – 544
బ్రహ్మచారి ద్విజపటలి – 711

భ

భండనజ్యా ఖండ – 387
భవదీయ బలరజఃపాళి – 846
భవనములందు – 122
భాగ్యములయిక్క – 444
భామినీమోము – 757
భాయీ యిదెయొక – 86
భార్గోపమాన కంధర – 61అ.
భావత్కథానాంబుభవ – 388
భువన జఠరజయ – 364
భువిభరత భగీరథ – 572
భువిభువిభ భవభవభ – 899–1
భూరి పున్నాగంబు – 320

భూరి శృంగారంబు - 34అ.
భోగీంద్రశైల - 389
భైరవ శ్రీరాగ - 97
భ్రాతృసంతాన - 829-1గ.

మ

మంచిగంధంబుఁగనుట - 480
మందగమన నెమ్మోమున - 418
మించును జూపు చూపు - 481
మించులందునమించు - 428
ముంటిమొన నిల్చి - 748
ముందుగ తావకీన - 351
మకరీపత్ర కనద్రామామణి - 39-21
మదనుని యిట్లు - 261
మదుపుఁగరమ్మున - 739
మధూక మూలూర - 528-1గ.
మనసిజుఁ డంబకత్రయము - 561
మరకతమణిమయ - 875
మరుఁడా నడుమను - 613
మఱియు నప్పురవరంబు - 2
మహితనానాముని - 832
మహిమమహిమ మదనదమ - 899-4
మాఘవనకుంద - 752
మాటల తేనెగాఱు - 502
మానినికి సునితంబంబు - 334
మానుతఘనౌఘ - 871
మారనరేంద్రుఁడు - 510
మారమార రక్షణ క్షమా - 894-2
మారవిభావా భవన - 379-1
మారామా సాదయభర - 830-38
మాలతీలతికాంగి - 543
మాళవ మళయాళ -
మావిభుండు యశస్థ - 340
మిడుగురులు రాలఁ - 802
మిన్నా నడుమల - 313
మీసలు మెలి బెట్టుచు - 810
ముచ్చుసన్నంపు - 637
మునివచనంబులు - 23అ.
మునుక్షేమకారియాడిన - 782
మునుపుగానెంగిలి - 905
మును పుష్యరాగంబు - 212
మునుముమ్ను భువన - 107
మునుల మనోహర - 893-1
మునువని తలమున - 520
మునుశ్రీహర్షుఁడు - 46అ.
మురహరతారక - 382
మెలఁగిన బాలికన్ - 230
మెలఁత యురస్థలంబు - 547
మెలిముకు కెంపు - 738
మేఁతలొసంగిన - 759
మేలానాయక - 830-39
మొదటన రేకయొ - 731
మొదలన్ మదిగల - 584
మొదలైనట్టి - 241
మొనచేసిన - 805
మొలకవలెనింత - 305
మ్రోఁతలకు సొక్కు - 212

య

యమరప కుశలమె - 902-2గ.
యువతీమణి తనురచి - 316

ర

రంగు మీఱిన యపరంజి - 582
రతికి భారతికి - 3అ.
రతినాథుఁడో కాదు - 464
రతిరాజ జనక - 13అ.
రమణీయ కమల - 855
రమణీ హీరమణీ - 522
రవికిరణాళిదూరఁగ - 583
రవిచంద్రనేత్ర - 375-2గ.
రవినయన కృతఘన - 849-4
రవియస్తాద్రికిజెరె - 70
రసరసాధిక - 62-4
రాకాచంద్రముఖీ - 614
రాకేందుముఖి - 477
రాగరాగ సరళ - 894-6
రాజరాజమాన - 894-4
రాజిత రాజీవ - 39-13
రాజీవ కేతనా - 641
రామన్ గూడుక - 539
రామరామవారి చారి - 894-1
రామవేనలి మాద్రి - 497
రామారక్షోదల - 892
రామారక్షోరామా - 892-1గ.
రారార రారరరూర - 900
రావి పువ్వును బెండులోఁ - 774
రీతి గౌళయు - 99
రేలుఁ బగళ్లు - 460
రోమలతా రాహువదన - 308
ఱాబొమ్మకు గిలిగింతలు - 649

ల

లంకృతమణిగణభూషణ - 847-2గ.
లంకానాయక - 63అ.
లంబుగ నెలకొన - 39-37
లఘుపదాహతి - 11అ.
లయకోపుదృష్టి - 111
లలనా మణులావేళనె - 291
లావుక పసిరిక లకుముకి - 244
లోకమునఁ దల్లిదండ్రుల - 709
లోలాళిలాలిలీలా - 233
లోవాడియువావాడియు - 788

వ

వక్రసన్నక్ర - 901-2గ.
వక్త్రాభరణ - 887
వగదప్పి తిరిగి - 698
వజ్రి భిన్నగరుచి - 374

వడగండ్లచేత - 772
వడజల్లుగ జిలుగుం - 551
వడిగ కల్లమునకు - 89
వడిపెద్ద రెక్కలు - 137
వనజాక్షియురోజ - 275
వనజాయతాక్ష - 839-1
వనజాయతాక్షి వీరిని - 562
వనధినొంచిన - 343
వనమహీస్థలి - 44
వనమున నిట్టి విధంబున - 549
వనమునిఖిలజన - 41
వనమేల వనమేల - 229
వనిత కన్నవ - 554
వనిత మెయిరకమ్ము - 482
వనితవేనలిఁజూచి - 438
వనితాదృక్కుముదేందు - 377
వయసు గనుపట్టుచో - 666
వరద వరాహరూప - 397
వరభోగరాజ భీకా - 849-2
వరవనతుందిల - 39-28
వరశుభరాసా - 891
వలనాంచద్ద్విజ - 868
వలయ నగనలయిత - 605
వలయాద్రి పరిమిత - 190
వలరాజట కొమరుఁడు - 57
వలలుం గాలంబులు - 199
వలలు వేయించి - 202
వలసిన మేపులు - 61
వలుద గుబ్బల మీఁది - 789
వల్లికతట్ట మారువము - 200
వలెవాటు వైచిన - 456
వసువసువ - 899-3
వహిగను బృందావనమున - 893-3
వాగ్వధూభోగినీ - 15
వాడఁగనీక - 20
వాణీవీణా నిక్వణ - 48
వారణా వారణా - 901
వారణా వారణా - 901-1గ.
వారణా వారణా వక్ర - 901-4గ.
వాలమ్మున నొకచమరీ - 237
వాలుమీలు డాలు - 410
వాలు మెఱుంగు మేని - 604
వింగళించియాట వెలఁది - 812
విచ్చలవిడి - 778
విడిచిన యంత - 85
వితరణంబులు లేవె - 156
విద్యాగరిమ - 54
వినయాచార విచార - 832
వినతాప్త చిరదాస్య - 5
వినతాసుతాశ్వ - 839-3
వినయాచార - 832-1గ.
విమలరుచి - 419
విభవ రమణీయ - 862
విరివిగా నెలపండు - 259
విరివియౌ తరువుల - 252
వీణాసరోజ పుస్తక - 9
వీతాచార్యుఁడు - 631
వీరోదారా వేదారాధ్యా - 879
వెంటాడి - 867
వెడల హరిభటులు - 795
వెడవింటి ఱేని - 758
వెన్కజిక్కిన - 216
వెలసిపూదేనె - 27
వెలయాలిచైవు - 737
వెలయుందత్రు దేశంబున - 120
వెలయుజవ్య -36-3
వెలలియుదార - 872
వెలితిగనవ్విన - 426
వేంకటశైలము - 39-43
వేంకటశైల భర్త - 77
వేంచేయు నవసరంబున - 79
వేగమె మదినెంచి - 298
వేదోద్ధారక - 393
వేయేలజియ్య - 170
వేలుపుటింతుల - 140
వేళంబెసలిల - 281
వ్యాళాధిప - 149
వ్రీడావతులయ్యెడ - 270
వ్రేసినలేదు బంతి - 811

శ

శృంగారరసము - 404
శక్రవిలాస - 369
శరధిశయాన - 395
శార్దూల గజసింహ - 208
శోభనాభీష్ట - 395
శోభిత విద్వత్కవి - 39-38
శోభితి రామాయణోభయ - 43
శ్యేనానూనాళీఖగ - 39-9
శ్రితహిత - 7
శ్రితసుర చయ - 840-4
శ్రీకరంబుగ - 27
శ్రీకరభోగంబు - 4
శ్రీకరమైన - 373
శ్రీన కనక - 873
శ్రీనాయక తావక - 145
శ్రీమత్కటాక్ష - 401
శ్రీమద్రమారమణీ - 392
శ్రీమించు బంగరు - 903
శ్రీమీన కమఠ - 850
శ్రీమీ వెంటన్గూడుక - 876
శ్రీముఖ ప్రభవ - 403
శ్రీరామానయనోత్పలోత్సవ - 1
శ్రీరామే రారాగా - 885-1గ.
శ్రీరామే రానురాగ - 885
శ్రీలలనా రమణీ - 2

శ్రీలసదలమేల్మంగా – 39-1
శ్రీలోలా చంద్రా – 840
శ్రీలోలాచంద్రా – 840-1గ.
శ్రీలోలాచంద్రా – 840-2గ.
శ్రీవిహార హార కీర్తి కీర్తి – 827
శ్రీవైకుంఠ – 902
శ్రీసతి సన్నపు – 429
శ్రీహరే సకల – 896

స

సంగీతఁపు మేళంపు – 95
సంతత పనిత – 29
సంపంగి కావులు – 285
సంసారబ్ధుల – 39-6
సుందరి గళకుచనాభీ – 312
సుందరి పొక్కిలి – 332
సింధుర కందర – 39-29
సింధురచిత పాన – 1
సకియవేణి ఘనాళి – 413
సటలు దడవటలు – 633
సతతంబు – 383
సతత భక్తియు – 36-1
సతికి వనజ దర్పణ – 493
సతీపతీరసార – 880
సత్యాకల్ప – 883
సదయ జలధి – 380-1గ.
సమయ భేదంబు – 767
సరమా కేలనఁటికి – 409
సరసామృతాహార – 372
సరిగ సలాముచేసి – 82
సలలిత కాలసింహ – 118
సవరాలఁ దెగడి – 466
సవినయాచార – 831
సాచీకృతాననోజ్జ్వల – 741
సాధుతనంబున – 701
సాధువర్తన – 719
సామి కిటికటము – 210
సామినీయసపు – 219
సామీసల్లని పొద్దున – 163
సారకర ధీర వరదా – 881
సారతరశూర – 852
సార రసాభవ – 39-14
సారవత్పౌరవోజ్జ్వల – 20
సారవరహార – 830-36గ.
సారసజాతస్తుత – 877
సారసవదనలు – 266
సారససమనేత్ర – 830-2గ.
సారససమనేత్ర – 830-8గ.
సారససమనేత్ర – 830-10గ.
సారససమనేత్ర – 830-12గ.
సారససమనేత్ర – 830-13గ.
సారససమనేత్ర – 830-14గ.
సారససమనేత్ర – 830-19గ.

సారససమనేత్ర – 830-20గ.
సారససమనేత్ర – 830-31గ.
సారసోద్భవశర్వ – 843
సారసోద్భవశర్వ – 843-1గ.
సారసోద్భవశర్వ – 843-2గ.
సారస్యంబున దండ్రి – 724
సారహంకార – 901-3గ.
సారాగధీర విశద – 830-35గ.
సారాగ్ర్యసారస – 830
సారాగ్ర్యసారస – 830-1గ.
సారాగ్ర్యసారస – 830-5గ.
సారాగ్ర్యసారస – 830-16గ.
సారాగ్ర్యసారస – 830-28గ.
సారాగ్ర్యసారస – 830-29గ.
సారాగ్ర్యసారస – 830-15గ.
సారాగ్ర్యసారస – 830-32గ.
సారాతిహార – 830-6గ.
సారాతిహార – 830-30గ.
సారాతిహార – 830-33గ.
సారాసారససమ – 830-4గ.
సారాసారరసారాసా – 830-37గ.
సాహసమునఁగృతి – 19అ.
సిరిమొగమునను – 491
సీతావరుఁడూర్జితముగ – 36-2
సుకవిరాజులుగాని – 31అ.
సుకవులు పొగడంగను – 49అ.
సుతుచెంతకు – 734
సుముహూర్తమనుచు – 610
సురభిభావగరాగ – 853
సురభిభావగరాగ – 853-1గ.
సురభిభావగరాగ – 830
సురవైరి సోమకాసుర – 12
సెలకట్టెల్ తడువిండ్లు – 195
సెలవిండేనుఁగు – 141
సేకరించుక – 815
సేక్ష్యాదిత్య – 890
సొగసు తెలివాలు – 109
సొలపుగ నిర్వ్రైదు – 103
సోఁకిన గగ్గుమేను – 512
స్తంభంబు లొదవెను – 845
స్థిరచక్రంబిదిగా – 376
స్థిరతరమురళీ – 885-2గ.
స్థిరతరమురళీ – 885-3గ.
స్థిరసత్యాసక్తా – 896
స్నేహగ్రాత్మకత్వ – 59అ.
స్మరియింతునారదు – 14అ.
స్వామి తమోపహారి – 25

హ

హరయే దుష్టక్రవ్యాద – 391
హరికీలన్ శుచివాసనల్ – 823
హరి దురువాసిత – 39-20
హరినగనిలయ – 830-27గ.

హరినగనిలయ	– 830–34గ.	హరిహరి భోగిభోగి	– 864
హరినగనిలయ	– 40గ.	హరులున్ హరులును	– 808
హరినగనిలయ	– 830–41గ.	హల్లక చరిష్ణు బంభర	– 866
హరినతఫాలము	– 39–42	హార విసరచారణ	– 830–3గ.
హరినీదు ప్రతాపాతప	– 221	హార విసర	– 830–17గ.
హరినీదు భాగ్యసూచన	– 365	హార విసర	– 830–25గ.
హరిపదముఁబోలు	– 688	హారికిరినేత్ర	– 26
హరియు హరియును	– 23	హితనానాముని	– 832–1గ.

* * *